సమావేశము - VII
వాల్యూము - II
నెం. 4

వెల : రూ. 60-00
23 మార్చి, 2017
గురువారము,
(శక సం. 1939,
చైత్రం -2)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | పేజి నెం. |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | ... | 1 |
| 2. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 2 |
| 3. | సభా కార్యక్రమము<br>వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 15 |
| 4. | 2017-2018 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)<br>గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ప్రతిపాదించబడినవి) | ... | 15 |
| 5. | కోత తీర్మానముల ప్రతిపాదన (అనుబంధం -1) | ... | 16 |
| 6. | 2017-2018 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)<br>గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు | ... | 21 |
| 7. | 2017-2018 సం. పు. వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)<br>గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ఆమోదించబడినవి) (అనుబంధం-2) | ... | 106 |
| 8. | ప్రభుత్వ బిల్లులు : | ... | 118 |
| | 1. తెలంగాణ జీతాలు , పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు,<br>( ఎల్. ఎ. బిల్లు నెం. 1/2017) | | |
| | 2. తెలంగాణ భూదాన మరియు గ్రామదాన (సవరణ) బిల్లు, 2017<br>( ఎల్. ఎ. బిల్లు నెం. 2/2017) (ఆమోదించబడినవి) | ... | 120 |

# తెలంగాణ శాసన సభ కార్యాకలాపాలు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్<br>శ్రీ పి. బాబు మోహన్<br>శ్రీమతి కొండ సురేఖ<br>డా. (శ్రీమతి) జె. గీత |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

*****

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(ఏడవ సమావేశము – పదవ రోజు)

## గురువారం, మార్చి 23, 2017

(సభ ఉ. గం. 11.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### సభా కార్యక్రమము

***MR. SPEAKER:*** Please resume your seats.

**శ్రీ జి. జగదీష్ రెడ్డి:–** నిన్న శాసనసభలో పద్దుల మీద జరిగిన చర్చ సందర్భంగా గౌరవ సభ్యులు మాట్లాడిన తరువాత క్లారిఫికేషన్ల విషయంలో గౌరవ బి.జె.పి. శాసన సభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ గారు కొన్ని సందేహాలను లేవనెత్తినప్పుడు, ప్రభుత్వం తరఫున నేను సమాధానం ఇస్తూ, జరిగిన విషయాలను, ప్రభుత్వ ఉద్దేశాలను వివరిస్తున్న సందర్భంలో నేను కొన్ని అనుచితమైన వ్యాఖ్యలు చేసినట్లుగా, గౌరవ ప్రధాన మంత్రి గారి పట్ల వేరే భావన వచ్చే విధంగా మాట్లాడానని వారు ఫీల్ అయి కొంత సమయం సభా వ్యవహారాలను స్తంభింప చేసిన సందర్భం నిన్న జరిగింది. ఆ వ్యవహారాలను సభ చూసింది, ప్రజలు కూడా చూసారు. ఈ సందర్భంగా నేను ఒక్క అక్షరం కూడా పొరపాటుగా, అనుచితంగా మాట్లాడ లేదు. చాలా కాన్సెస్‌లో ఉండే మాట్లాడాను. నేను పదే పదే విజ్ఞప్తి చేసినప్పటికీ వాళ్లు వినిపించుకోలేదు. పదాలు వినిపించకవారు పొరపాటు పడ్డారో, లేక ఊహించుకున్నారో తెలియదు. కానీ నేనే స్వయంగా ముందుకు వచ్చి ఒకవేళ నేను మాట్లాడిన దాంట్లో తప్పు ఉంటే క్షమాపణలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని అప్పీల్ చేశాను.

గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు, శాసన సభా వ్యవహారాల మంత్రి వర్యులు సీనియర్ సభ్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు కూడా పదే పదే విజ్ఞప్తి చేశారు. కానీ ఎందుకో వారు శాంతించ లేదు. ఆ తరువాత కూడా సభా వ్యవహారాలు కొనసాగాయి. నేను ఏ అనుచిత పదాన్ని వాడానో మైకు తీసుకుని చెప్పండి, విత్ డ్రా చేసుకుంటానని పదే పదే అడిగినా వారు స్పందించలేదు. రికార్డులు వెరిఫై చేసి అనుచిత పదాలు ఏమైనా ఉంటే తొలగిస్తామని గౌరవ ఉప సభాపతి గారు చెప్పడం జరిగింది. నా ఆబ్‌సెన్స్‌లో గౌరవ శాసన సభ్యులు, గౌరవ మంత్రివర్యుల సమక్షంలో, తమరి స్థానంలో ఉన్న ఉప సభాపతి గారి ఆధ్వర్యంలో రికార్డులను పరిశీలించినట్లు నాకు తెలియ వచ్చింది. ఆ రికార్డుల్లో ఏమైనా అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయా? సభకు నేను హామీ ఇచ్చినందున, ఒకవేళ నా వైపు నుంచి ఏమైనా పొరపాటు జరిగి ఉంటే ఉపసంహరించుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఆ రికార్డుల్లో నేను మాట్లాడినట్లుగా అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నట్లైతే నేను బాధ్యత వహిస్తూ, వాటిని ఉపసంహరించుకోవాల్సిన అవసరం ఉందా? లేదా వాటిని తొలగించాల్సిన అవసరం ఉందా? తమరు తెలియజేయాలని అభ్యర్థిస్తున్నాను.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** గత 13 సంవత్సరాల నుంచి సభలో ఉన్నప్పటికీ నేను నిన్న వెల్‌లోకి రావడం మొదటిసారి. ఈ విషయంతో రాత్రి నాకు నిద్ర పట్టలేదు. మంత్రి గారు ఈ విషయాన్ని లేవనెత్తకపోయినా నేను పశ్చాతాపాన్ని తెలియజేయాలనుకున్నాను. రాజశేఖర్ రెడ్డి గారు, రోశయ్య గారు, కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్య మంత్రులుగా ఉన్నప్పుడు గౌరవ టి.ఆర్.ఎస్. శాసన సభ్యులతో కలిసి నేను ఏ రకంగా ప్రభుత్వాన్ని నిలదీశానో, ప్రభుత్వంతో ఏ విధంగా పోరాటం చేశానో వారందరికీ కూడా తెలుసు. నిన్న నరేంద్ర మోదీ గారు అన్నారనే మాటతో నేను తొందర పడి, వెల్‌లోకి వచ్చినందుకు పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నాను. నిన్న పూర్తిగా నేను వినలేదు, మా వాళ్లు చెప్పిన విషయాన్ని చెబుతున్నాను. 7 మండలాలను చంద్రబాబు గారికి మోదీ గారు అప్పగించారని అన్నారు. ఎవరు అప్పగించారనేది మేనిఫెస్టోలో ఉంది.

**శ్రీ టి.హరీష్ రావు:–** కిషన్ రెడ్డి గారు నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. మీరు హుందాగా పశ్చాత్తాపం వ్యక్తం చేయడంతో సభ యొక్క హుందాతనాన్ని, గౌరవాన్ని ఒక సీనియర్ సభ్యుడిగా మీరు చాలా బాగా పెంచారు. ప్రభుత్వం తరఫు నుంచి I am appreciating. కిషన్ రెడ్డి గారికి ఒక్కటే విజ్ఞప్తి మీరు మళ్లీ సబ్జెక్టులోకి వెళితే ఇంత గొప్ప హుందాతనాన్ని మనం తగ్గించుకున్నట్టు అవుతుంది. మీరు మాట్లాడితే మళ్లీ మా గౌరవ మంత్రి గారు మాట్లాడాలి. ఏదైనా ఉంటే దయచేసి వేరే ఫామ్‌లో మాట్లాడదాము. మొదటి ప్రశ్న కూడా మీదే ఉంది. ఈ విషయాన్ని ఇక్కడితో వదిలిపెట్టి మనం క్వశ్చన్ హవర్‌లోకి వెళదామని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, ఎన్.టి.పి.సి. నుంచి విద్యుత్తు అడిగితే మార్వాడీలాగా బేరమాడారని అన్నారు. మార్వాడీ అని సంభోదిస్తూ ఒక సమాజాన్ని అగౌరవ పరిచారు. కాబట్టి ఆ మార్వాడీ అనే పదాన్ని రికార్డుల నుంచి తొలగించాల్సిందిగా మీ ద్వారా మనవి చేస్తున్నాను. 7 మండలాలకు ఆర్డినెన్స్ ఎవరు తీశారు?

**మిస్టర్ స్పీకర్:–** కిషన్ రెడ్డి గారు సభను స్మూత్‌గా నడుపుకుందాము. ప్రతి విషయాన్ని వేరే కోణంలో చూడకుండా నా అప్పీల్‌ను ఒకసారి వినండి. మంత్రి గారు తన ఫీలింగ్స్‌ను చెప్పారు. మీరు కూడా చాలా గొప్పగా ముందుకు వచ్చారు, I am very happy. I am appreciating your spirit. మీ స్పిరిట్‌ను ఈ సభ హుందాతనాన్ని ఇనుమడింప చేయడంలో భాగంగా మీరు ప్రదర్శించిన తీరును హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. వ్యక్తిగతంగా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని ఇంతటితో ముగిద్దాము. మిగతా విషయాలు మాట్లాడుకుందాము. నిన్న క్లిప్పింగ్స్ చూశాము, అందులో ఇబ్బందికరంగా మాట్లాడినవి తొలగించాల్సినటువంటివి ఏమీ లేవు. However, once again I will verify the record.

**శ్రీ జి. జగదీష్ రెడ్డి:–** నేను ఉపయోగించిన మార్వాడి అన్న పదాన్ని ఉపసంహరించుకుంటున్నాను. నిన్న నా నోటి నుంచి ఆ పదం రాగానే గుమనించి, వ్యాపారం లాగా చేశారని చెప్పాలనే ఉద్దేశంతో ఈ మార్వాడీ అనే పదం నా నోటి నుంచి వచ్చింది. ఆ పదం సరైనది కాదు. ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకుంటూ, రికార్డుల నుంచి వెంటనే తొలగించాలని కోరుకుంటున్నాను.

***MR. SPEAKER:*** Thank you. Thanks to all the Members.

**10.10 ఉ.**

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### స్థానిక సంస్థలకు నిధులు

2407.Q.- శ్రీ జి. కిషన్ రెడ్డి, డా. కె. లక్ష్మణ్, సర్వశ్రీ చింతల రామచంద్రా రెడ్డి, ఎన్. వి. ఎస్. ఎస్. ప్రభాకర్, టి. రాజాసింగ్:– గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) కేంద్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలలో గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు కేటాయించిన నిధుల పరిమాణం ఎంత; ఆ నిధులను స్థానిక సంస్థలు పొందిన విషయం వాస్తవమేనా;

బి) రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు కేటాయించిన, విడుదల చేసిన నిధుల వివరాలేమిటి;

సి) ప్రణాళికా సంఘం ద్వారా పొందిన నిధులను ఖర్చు చేయడానికి కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను మన రాష్ట్రం అనుసరిస్తున్నాదా; అయితే, ఆ వివరాలేమిటి?

2407.A.- పంచాయితీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):– ఎ)

| పి. ఆర్ శాఖ (రూ. కోట్లలో) | | ఎం. ఎ యుడి శాఖ (రూ. కోట్లలో) | | | |
|---|---|---|---|---|---|
| కేటాయింపులు | విడుదలలు | శాఖ పేరు | రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ కేటాయింపులు | రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ విడుదలలు | యు ఎల్ బిలకు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వ వాటా |
| 4265.11 | 3610.28 | 13వ & 14వ ఆర్థిక సంఘం | 1720.96 | 1117.18 | 1117.18 |

బి)

| పి.ఆర్ శాఖ (రూ. కోట్లలో) | | ఎం. ఎ & యుడి శాఖ (రూ. కోట్లలో) | | |
|---|---|---|---|---|
| కేటాయింపులు | విడుదలలు | రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపులు | రాష్ట్ర ప్రభుత్వ విడుదలలు | యు ఎల్ బిలకు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం |
| 1074.93 | 551.69 | 2121.41 | 1176.57 | 732.59 |

సి) అవునండీ. ఆయా పథకాల మార్గదర్శకాల ప్రకారం నిధులను వినియోగించడమవుతున్నది.

**శ్రీ జి. కిషన్‌రెడి:–** అధ్యక్షా, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం నిధులు ఇవ్వాలని గతంలో అనేకసార్లు చర్చించుకున్నాము. మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సర్పంచ్‌లుగా ఎన్నికైన వారు రాజకీయాలకు

అతీతంగా సంఘంగా ఏర్పడి ధర్నాలు చేయవలసిన పరిస్థితి వచ్చింది. వారికి నిధులు అందడం లేదని బాధను వ్యక్తం చేస్తున్నారు.

ఒక్కొక్క గ్రామ పంచాయితీకి, ఒక్కో మున్సిపాలిటీకి, పద్నాలుగొవ ఆర్థిక సంఘం ద్వారా 1.4.2015 నుండి 31.3.2020 వరకు ఎంత మేరకు మనకు నిధులు వస్తాయి? 14వ ఆర్థిక సంఘం ప్రకారం మన రాష్ట్రం వాటా 2.44 శాతం . ఐదు సంవత్సరాలకు గాను మన గ్రామ పంచాయితీలకు ఎంత కేటాయించారు? మున్సిపాలిటీలకు ఎంత కేటాయించారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. స్మార్ట్‌సిటీ క్రింద ఇప్పటి వరకు కేంద్రం నుండి ఎంత వచ్చింది? ఇంకా ఎంత రానుంది? స్మార్ట్‌సిటీ క్రింద ఏఏ సిటీలున్నాయి? మన రాష్ట్రంలో కొన్నింటిని హెరిటేజ్‌సిటీల క్రింద తీసుకున్నారని వార్తలు వచ్చాయి. అవేమిటి? దాని క్రింద ఏ ఏ సిటీలున్నాయి? దానికి నిధులు ఎలా కేటాయిస్తున్నారు? అమృత్ పథకం క్రింద ఏ సిటీలను కేంద్ర ప్రభుత్వం తీసుకున్నది? దానికి నిధులు కేటాయించ బోతున్నారా? అదే విధంగా స్వచ్ఛభారత్ క్రింద మున్సిపాలిటీలకు నిధులేమైనా ఇచ్చారా?

గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని ఒక్కొక్క గ్రామ పంచాయితీకి, మున్సిపాలిటీలకు బడ్జెట్‌లో ఎంత నిధులు కేటాయించారు? జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించారా? గ్రేడ్ ఆధారంగా నిధులు కేటాయించారా?

**డా. కె. లక్ష్మణ్:–** అధ్యక్షా, స్థానిక సంస్థలను పటిష్టం చేయడానికి 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం నిధులు, విధులు బదలాయింపు ప్రక్రియ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం కానీ, జిల్లా స్థాయిలో కాని అటు కలెక్టర్ నేతృత్వంలో లేదా రాష్ట్రస్థాయిలో విధిగా నెలకొకసారి సమావేశం జరగవలసి ఉంది అది ఏ మేరకు జరుగుతుందనే విషయం మీద ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి. కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం 14వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు తెలంగాణలోని ప్రతి గ్రామ పంచాయితీకి కూడా రూ.80 లక్షలు నేరుగా గ్రామాలకు అందేలా, మున్సిపాలిటీలకు లేదా నగర పంచాయితీకి రూ.21 కోట్లు నిధులను బదలాయించే విధంగా పెద్ద పీట వేసింది.

దాదాపు దేశం మొత్తం మీద వంద నగరాలను ఆకర్షణీయ నగరాలుగా తీర్చి దిద్దాలని చెప్పినప్పుడు మన వరంగల్‌కు కూడా ఆ స్థానం దక్కింది. తెలంగాణలో 12 నగరాలు హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, రామగుండం, మహబూబ్‌నగర్, నల్గొండ, నిజామాబాద్, ఆదిలాబాద్, సూర్యాపేట, మిర్యాలగూడా, ఖమ్మం, సిద్ధిపేట అమృత నగరాలుగా గుర్తించి రూ. 100 కోట్లు ఈ నగరాలను తీర్చి దిద్దడానికి కేంద్రం సహాయం చేయడం జరిగింది. గత ఆర్థిక సంఘం సిఫారసు మేరకు 2.49 శాతం పెట్టడం వల్ల రూ. 14,500 కోట్ల నుండి రూ.16,790 కోట్లు మన రాష్ట్రానికి అదనంగా బడ్జెట్‌లో పెరగడం జరిగింది. నేరుగా దేశానికి పల్లెలే పట్టుగొమ్మలని భావించే మన ప్రధానమంత్రి నరేంద్రమోడీగారు విధిగా పల్లెల కోసం, పట్టణాల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నారు. ఇంతకుముందు మా సభ్యులు కిషన్ రెడ్డిగారు చెప్పిన విధంగా సర్పంచ్‌లు, ఎమ్.పి.టి.సి.లు, జెడ్.పి.టి.సి.లు నిధులు లేక కనీసమైన అభివృద్ధికి నోచుకోక నిర్వీర్యం అయిపోతున్నాయని అన్నారు. కాబట్టి ఈ రోజు ఎమ్‌పిటిసి, జెడ్‌పిటిసి వ్యవస్థ ఒక ప్రశ్నార్థకంగా మారింది. వాళ్లకు నిధులు, విధులు లేవు. గెలిచిన తరువాత వారు సమాజంలో ప్రజలకు జవాబు చెప్పలేని పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా రాష్ట్రప్రభుత్వం నుండి ఈ స్థానిక సంస్థలకు రావలసిన మైనింగ్ సీనరేజ్ వారికి రావడం లేదు. దాదాపు రూ. 4500 కోట్లు రాష్ట్రం నుండి స్థానిక సంస్థలకు అందాలి. ఏ గ్రామాలలో మైనింగ్ యాక్టివిటీ జరుగుతుందో ఆ గ్రామాలకు ఆ పంచాయితీలకు జి.ఓ.255 ప్రకారం, సినరేజ్ అందచేయాలి. రాష్ట్రం పంచాయతీలకు బదిలీ చేయకుండా రాష్ట్రప్రభుత్వం తీసుకోవడం వల్ల పంచాయితీలు నిర్వీర్యం అయిపోతున్నాయి.

ఈ పార్టీ, ఆ పార్టీ అని కాకుండా సర్పంచ్‌లుగా గెలిచిన వారందరూ గెలిచిన తరువాత మేము ఏమి చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 73, 74 రాజ్యాంగసవరణకు అనుగుణంగా స్థానిక సంస్థలను పటిష్టం చేయడానికి ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో కమిటీలు వేసి, జిల్లా స్థాయిలో కలెక్టర్ నేతృత్వంలో సమీక్షలు చేయడానికి చర్యలు తీసుకుంటుందా? జి.ఓ.నెం .255 ప్రకారం మైనింగ్ సీనరేజ్ నిధులు ఆయొక్క గ్రామాలకు పంచుతుందా? ఇప్పటి వరకు రాష్ట్రంలో కూడా రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు చేయకపోవడం వల్ల స్థానిక సంస్థలకు రావలసిన నిధులు రావడం లేదు. ఎప్పటిలోగా ఈ ఆర్థిక సంఘం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందో చెప్పాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ చింతల రామచంద్రా రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ మంత్రిగారు తన సమాధానంలో కేంద్ర ప్రభుత్వం నుండి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద కొన్ని రోడ్లకు నిధులు వచ్చాయి. ఇప్పటి వరకు మన గ్రామాలలోని ఎన్ని రోడ్లకు జిల్లా నుండి మండలానికి, మండలం నుండి గ్రామానికి ప్రధానమంత్రి సడక్ యోజన క్రింద ఎన్ని నిధులువచ్చాయి? ఎన్ని కిలోమీటర్ల రోడ్డు ఇప్పటి వరకు వేశారు?

అదేరకంగా కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామాలకు వచ్చిన నిధులను ఆయా గ్రామాలకు నిధులు పంపిణీ చేశారా? గ్రామాలు పరిపుష్టంగా ఉండాలని 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం పంపిన నిధులు మనం డైరెక్ట్‌గా వాళ్లకు ఇవ్వకుండా దానిలో నుండి కరంట్ బిల్ బకాయిలు, నీళ్ల బిల్లు బకాయిలని, బిల్డింగ్ కిరాయికి ఉన్న బిల్డింగ్స్ రెంట్ క్రింద అడ్జస్ట్ చేసుకొని వాళ్లకు ఇవ్వకుండా ఇప్పటి వరకు ఉన్న విషయం వాస్తవమా, కాదా? లేకుంటే కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన డైరెక్ట్ నిధులు వారు వాడుకోవడానికి అవకాశం కల్పించారా?

10.20 ఉ. **శ్రీ జూపల్లి కృష్ణారావు:** అధ్యక్షా, కిషన్ రెడ్డి గారు, లక్ష్మణ్ గారు, చింతల రామచంద్రారెడ్డి గారు ప్రశ్నలు అడిగారు. 14వ ఫైనాన్స్ కమీషన్ ద్వారా గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వలేదా అని అడిగారు. వాస్తవంగా, గ్రామ పంచాయతీలకు, రాష్ట్రప్రభుత్వం డైరెక్ట్‌గా కొన్ని నిధులు, ఇన్‌డైరెక్ట్‌గా కొన్ని నిధులు ఇస్తుంది. అదే విధంగా భారతప్రభుత్వం కూడా కొన్ని నిధులు ఇస్తుంది. అన్ని నిధులతో గ్రామ పంచాయతీలను బలోపేతం చేయవలసిన అవసరం ఉంది. 13వ ఫైనాన్స్ కమీషన్‌కి సంబంధించి 2010–11 నుండి 2014–15 వరకూ ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ రిలీజ్ కాలేదు. 2011–12 సంవత్సరానికి సంబంధించి కేంద్రప్రభుత్వం నుండి రావలసిన సెకెండ్ ఇన్‌స్టాల్‌మెంట్ రూ. 230/ కోట్లు రిలీజ్ కాలేదు. 13వ ఫైనాన్స్ కమీషన్‌కి సంబంధించి 2012–13 లో నిధులు రిలీజ్ కాలేదు, 2013–14లో మాత్రం రూ. 394 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. జనాభా ప్రాతిపదికన, రాష్ట్రానికి రావాలసిన వాటా మొత్తం రూ. 2330.74 కోట్లు . ఇందులో 2010–11లో రూ. 102 కోట్లు, 2011–12 లో రూ. 230 కోట్లు, 2012–13లో 0, 2013–14లో రూ. 394 కోట్లు, 2014–15లో రూ. 984 కోట్లు ఈ విధంగా సుమారు రూ. 2330 కోట్లు వాస్తవంగా రావలసి ఉండగా రూ. 1826 కోట్లు వచ్చాయి. 13వ ఫైనాన్స్ కమీషన్‌కి సంబంధించి రావాల్సిన మిగిలిన రూ.504/ కోట్లు రాలేదు. ఈ నిధులను గైడ్‌లైన్స్ ప్రకారం విడుదల చేశారా అని గౌరవ సభ్యులు అడిగారు. గైడ్‌లైన్స్‌ను పాటించి ఆ నిధులను ఖర్చు పెట్టే ఏర్పాటు చేస్తున్నాము. గతంలో ఉమ్మడి రాష్ట్రంలోని తెలంగాణలోని 9 జిల్లాలకు బీ.ఆర్.జీ.ఎఫ్ ద్వారా నిధులు వచ్చేవి. అన్‌ఫార్చునేట్‌గా ఈ బీ.ఆర్.జీ.ఎఫ్ నిధులను నిలుపుదల చేయడం జరిగింది. గ్రామ పంచాయతీలకు, మండలాలకు రావలసిన నిధులు రాని కారణంగా కొంత ఇబ్బంది వాతావరణం ఏర్పడింది. 14వ ఫైనాన్స్ కమీషన్‌కి సంబంధించి 2015–16 లో రూ. 580/ కోట్లకు గానూ రూ. 580/ కోట్లు రిలీజ్ చెయ్యడం జరిగింది. 2016–17 లో రూ. 908.99 కోట్లు రిలీజ్ చెయ్యడం జరిగింది. కేంద్రప్రభుత్వం నుండి రాగానే రాష్ట్ర ప్రభుత్వం 1015 రోజులలోనే అసెస్‌మెంట్ చేయడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం నిధులను వాడుకొని ఆలస్యం చేసిన మాట వాస్తవం కాదు. గ్రామ పంచాయతీలకు సంబంధించి, ఆ పరిధిలో వంద శాతం ట్యాక్స్ కలెక్ట్‌చేసి, వాటిని ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమం జరుగుతోంది. అట్లాగే మున్సిపాలిటీలకు సంబంధించి ప్రస్తావించడం జరిగింది. అమృత విలేజెస్‌కి సంబంధించి 2014–15, 2015–16 లలో రూ. 96.29 కోట్లు ఇవ్వడం జరిగింది. స్మార్ట్ సిటీకి సంబంధించి రూ. 94/ కోట్లు రిలీజ్ చెయ్యడం జరిగింది. ఈ మున్సిపాలిటీలు, ఇతర అంశాలకు సంబంధించి అథర్ ఫార్మ్‌లో వస్తే డీటెయిల్డ్‌గా సమాధానం వస్తుంది. అదే విధంగా సభ్యులు పి.యం.జి.ఎస్.వైకి సంబంధించి కూడా ప్రశ్నించడం జరిగింది. టోటల్‌గా 2963 వర్క్స్ రూ. 2716 కోట్లుతో చేయవలసి ఉంది. మొత్తం 10,390 కి.మి లెంగ్త్ మేరకు రోడ్లకు సంబంధించిన పనులకు గానూ 2836 వర్క్స్‌ను పూర్తి చెయ్యడం జరిగింది. అట్లాగే రూ. 2167/ కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 9870 కి.మి వర్క్ అయ్యింది. రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. సంబంధిత రూరల్ డెవలప్‌మెంట్ మినిస్టర్ గారు సుమారుగా రూ.2900/ కోట్లను ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ రోడ్స్ అదే విధంగా అన్‌కనెక్టెడ్ గ్రామ పంచాయతీలకు సంబంధించిన రోడ్ల నిర్మాణానికి ఇచ్చారు. అదే విధంగా 2001, 2002లో గత సమైక్య రాష్ట్రంలో ఉన్న సందర్భంలో అన్‌కనెక్టెడ్ విలేజెస్‌తో, హ్యాబిటేషన్ కనెక్ట్ అయినట్లుగా రాంగ్ గా రిపోర్ట్ చేసినందుకు, రూ.900/ కోట్లు అడగడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయడం జరిగింది. అవన్నీ ప్రాసెస్‌లో ఉన్నాయి. ఇప్పటికే రెండు పర్యాయాలు కేంద్రమంత్రిని కలవడం జరిగింది. ఆ నిధులను శాంక్షన్ తీసుకోడానికి రాష్ట్రప్రభుత్వం తమ వంతు ప్రయత్నం చేస్తోంది. అట్లాగే రాష్ట్రప్రభుత్వం ఏ విధమైన కార్యక్రమాలు చేస్తున్నారు, గ్రామ పంచాయతీలకు ఏ రకమైన నిధులు ఇస్తున్నారని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సీనరేజ్ రిలీజెస్‌కి సంబంధించి, గత పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వంలో ఏవిధంగా అయితే ఏ పద్ధతిలో ఈ సీనరేజ్, ట్యాక్సెస్‌కి సంబంధించి ఇతర అంశాలకు సంబంధించి చేశారో ఆ విధంగానే చేయడం జరుగుతోంది. ఒక సారి ఫిగర్స్ చెబుతాను. రాష్ట్రప్రభుత్వం, ఎస్.ఎఫ్.ఎస్, పర్‌క్యాపిటా ఇన్ ప్రొఫెషనల్ ట్యాక్స్, అన్నీ కలిపి టోటల్‌గా రూ. 928 కోట్లు, రూ. 550/ కోట్లు గ్రామ పంచాయతీలకు ఈ నిధులను కేటాయించడం జరిగింది. ఇవి

ప్రత్యక్షంగా ఇచ్చే నిధులు. పరోక్షంగా గ్రామ పంచాయతీలను బలోపేతం చెయ్యాలని, గ్రామ పంచాయతీలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కావాలని వివిధ రకాల కార్యక్రమాలను చేపడుతున్నాము. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే ఆదాయంలో యాభై శాతం వాటర్‌సప్లైకి గ్రామపంచాయతీలలో ఖర్చుపెడతారు. బోర్‌వెల్స్ వేయడం, ట్రాన్స్‌పోర్టేషన్, లీకేజెస్, కాలిపోయిన మోటార్లను రిపేర్స్ చేయించడం వంటి కార్యక్రమాలు ఆల్‌మోస్ట్ అన్ని గ్రామ పంచాయతీలలో, ఉన్న నిధులలోనుండి 4050 శాతం ఖర్చు పెట్టి చేస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో పవర్ కట్స్ లేని గ్రామాలను చూస్తున్నాము. గ్రామ పంచాయతీలలో వాటర్ సమస్యను తగ్గించడం జరిగింది. ఆ విధంగా సేవింగ్స్ రావడం జరిగింది. వాటిని ఇతర కార్యక్రమాలకు వాడుకోవడం జరిగింది. ఎన్.ఆర్.ఈ.జీ.ఏ, కేంద్రప్రభుత్వ నిధులు, రాష్ట్రప్రభుత్వ నిధులతో సి.సి రోడ్లు ఏర్పాటుచేస్తున్నారు. పెద్దఎత్తున రూ.600/ కోట్లతో సి.సి రోడ్లను ఏర్పాటు చేస్తున్నాము. సి.ఆర్.ఎఫ్ ద్వారా మనం పెద్దఎత్తున సి.సి రోడ్లను మంజూరుచేయడం జరిగింది. గ్రామగ్రామాలను అనుసంధానం చేయాలని, రోడ్ల మరమ్మతులకు , రూ. 6811 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. గ్రామీణ వ్యవస్థను బాగు చెయ్యాలనే ఆలోచనతో గ్రామాలలో అవసరమైన శ్యానిటేషన్‌కి సంబంధించి కేంద్రప్రభుత్వ నిధులను ఉపయోగించుకొని డంపింగ్ యార్డ్స్, టాయిలెట్స్ నిర్మాణాలను చేస్తున్నాము. గ్రామ పంచాయతీ బిల్డింగ్స్ అద్దె భవనాలలో ఉంటున్నాయని అన్నారు. కొత్తగా 2000 గ్రామ పంచాయతీలకు నూతన బిల్డింగ్స్ మంజూరు చెయ్యడం జరిగింది. ఒక్కొక్క గ్రామ పంచాయతీ బిల్డింగ్‌కి సుమారు రూ.13 లక్షలను మంజూరు చెయ్యడం జరిగింది. ఎన్.ఆర్.ఈ.జీ.ఏ ఫండ్స్‌తో వైకుంఠ ద్వారాలు నిర్మాణం చేసే కార్యక్రమాలు చేస్తున్నాము. గ్రామ పంచాయతీలలోని ప్రజలకు ఇబ్బంది కలుగకుండా, వైకుంఠ ద్వారాలను నిర్మించే కార్యక్రమాన్ని రెండు సంవత్సరాలలో పూర్తి చేయమని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. రాష్ట్రప్రభుత్వం వివిధ కార్యక్రమాల గ్రామ పంచాయతీలను బలోపేతం చేసే కార్యక్రమాలు చేస్తుంది.

**10.30 ఉ.** అట్లాగే గ్రామ పంచాయతీల్లో ప్రజాప్రతినిధులకు సర్పంచుల నుంచి జిల్లా పరిషత్ ఛైర్మన్ వరకు వేతనాలు పెంచడం జరిగింది. అంటే అన్ని మార్గాల ద్వారా గ్రామ పంచాయతీలను పరిపుష్టం చేసే కార్యక్రం చేస్తున్నాము. ఎక్కడ కూడా ల్యాప్సెస్ లేకుండా నీటన్నింటిని పునర్నిర్మాణం చేసే కార్యక్రమం ద్వారా వాటిని బలోపేతం చేస్తున్నాము.

**డా. కె. లక్ష్మణ్:–** అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ గ్రామాలు వాటి ఆర్థిక అవసరాల కోసం గ్రామ ప్రజల మీద పన్నులు వేసి స్వయం సమృద్ధి సాధించుకోవాలి, పెద్దగా రాష్ట్రం నుంచి ఆశించకూడని రీతిలో గౌరవ మంత్రిగారు మాట్లాడుతున్నారు. నేను ఇందాక చెప్పినట్లుగా కేంద్రం ఒకవైపు ఉదారంగా గ్రామీణ ప్రాంతాలలో కూడా పట్టణ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టి కేవలం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలాన్ని ఎంచుకొని రూ.100 కోట్లు ఇచ్చింది. ఈ రకంగా ఎప్పటివరకైతే తెలంగాణ రాష్ట్రంలోని పల్లెలు అభివృద్ధి చెందవో అది సమగ్రమైన అభివృద్ధి కాదనే విషయాన్ని గమనించాలి. ఇవ్వాళ ఏ సర్పంచును చూసినా ఏ గ్రామాన్ని చూసినా అక్కడ ప్రజలు పూర్తిగా అసంతృప్తితో ఉన్నారు. మైనింగ్ సీనరేజ్ గానీ లేదంటే ఇతరత్రా సెస్ గానీ గ్రామాలకు రావలసిన నిధులు సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం అందజేయలేకపోతున్నందున అభివృద్ధికి నోచుకోలేకపోతున్నారని చెప్పినప్పుడు గత పది సంవత్సరాలుగా ఉన్న బకాయిలు రూ.900 కోట్లలో రూ.520 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు సమకూర్చామని చెబుతున్నారు. కానీ ప్రభుత్వం చెబుతున్న లెక్కలు చూసినట్లైతే ఇంకా రూ.400 కోట్లు గ్రామపంచాయతీలకు రావలసి ఉన్నది. కాబట్టి రూ.400 కోట్ల నిధులను పంచాయతీలకు అందజేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

రాష్ట్ర స్థాయిలో ఆర్థిక సంఘం ఏర్పాటు చేయకపోవడం వల్ల గ్రామాలకు రావలసిన నిధులు రాలేకపోతున్నాయి, ఈ రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేయబోతున్నారు? ఎందుకంటే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచింది. ఆర్థిక సంఘం లేకపోతే క్రమశిక్షణ లేకుండా రాష్ట్రానికి చేరాల్సిన నిధులు స్థానిక సంస్థలకు పోకపోవడం వల్ల గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయి. పర్యవేక్షణ సంస్థగా ఉండటానికి దోహదపడే ఆర్థిక సంస్థ గురించి నేను ప్రశ్నిస్తే దాని గురించి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. ఎందుకంటే పంచాయతీలు, మండలాలు, జిల్లా పరిషత్‌లన్నీ నీళ్లు లేని బావులుగా మారిపోతున్నాయి. మొత్తం పంచాయతీలు, జడ్‌పిటిసీలు, జిల్లా పరిషత్‌లకు నిధులు లేవు, అధికారాలు లేకుండా కేవలం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు రాష్ట్రస్థాయిలో ఆర్థిక సంఘం ఏర్పాటుకు ఏ సందర్భంలో ఏ రకంగా చర్యలు తీసుకుంటున్నారో అదే మాదిరిగా కలెక్టర్ నేతృత్వంలో ప్రతినెలా జరగాల్సిన సమావేశాలు ఏ మేరకు జరుగుతున్నాయనేది స్పష్టంగా చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:** అధ్యక్షా, సర్పంచులకు, ప్రభుత్వానికి కన్ఫిటీ లేనట్లుగా ఉన్నది. ఎందుకంటే స్టాంపు డ్యూటీల మీద వచ్చిన ఆదాయంలో గ్రామ పంచాయతీల వాటా ఇంతవరకు ఇవ్వలేదు. అదే విధంగా బోర్ మెకానిక్‌లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఢిల్లీ నుంచి వచ్చిన XIV ఫైనాన్స్ కమిషన్ నిధులు బలవంతంగా ఇప్పిస్తున్నారు. IV స్టేట్ ఫైనాన్స్ కమిషన్‌ను ఇంతవరకు ప్రభుత్వం ఎందుకు కాన్‌స్టిట్యూట్ చేయలేదు? అదే విధంగా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు ఇస్తామన్న పారితోషికం ఇప్పటివరకు ఇవ్వలేదు. ఉదాహరణకు నారాయణ్‌పేట మునిసిపాలిటీలో ట్రాక్టర్ల ద్వారా నీళ్లు సరఫరా చేస్తుంటే వారికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వలేదు. ఎందుకంటే నారాయణ్‌పేట అత్యల్ప వర్షపాతం నమోదైన ప్రాంతం. నేను కోరేదేమిటంటే గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుంచి ఏమైనా నిధులు కేటాయించారా? కేటాయిస్తే ఏ ప్రాతిపదికన కేటాయించారు?

**శ్రీ జూపల్లి కృష్ణారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు XIV ఫైనాన్స్ కమిషన్ గురించి మళ్లీ ప్రస్తావించారు. నేను స్పష్టంగా తేదీలవారీగా చెప్పాను. నిన్న కూడా చెప్పాను. మళ్లీ చెప్పమంటే కూడా చెబుతాను. ఏ రోజున కేంద్రం నుంచి నిధులు విడుదలయ్యాయి, ఏ రోజున రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందనేది స్పష్టంగా చెప్పాను. తేది.29.07.2015 రోజున కేంద్రం నుంచి నిధులు వస్తే తేది.7.8.2015 రోజున విడుదల చేయడం జరిగింది. అలాగే రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ తేది.2.8.2016 రోజున విడుదలైతే తేది.15.02.2016 రోజున విడుదల చేయడం జరిగింది. 2016–17లో కూడా తేది.8.11.2016 రోజున విడుదలైతే రాష్ట్ర ప్రభుత్వం తేది.10.11.2016 రోజున విడుదల చేయడం జరిగింది. అట్లాగే తేది.9.2.2016 రోజున కేంద్రం నుండి విడుదలైతే తేది.10.02.2016 రోజున రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. అంటే ఎక్కడ కూడా గ్యాప్ ఎక్కువ లేదని సభ్యులకు తెలియజేస్తున్నాను.

సీనరేజికి సంబంధించి గడచిన పది సంవత్సరాలలో ఏ విధంగానైతే వీటికి సంబంధించిన పర్ క్యాపిటా గానీ హానరోరియం గానీ సి.సి ట్యాక్స్‌లు గానీ ప్రొఫెషనల్ ట్యాక్స్‌లు గానీ గ్రామపంచాయతీలకు విడుదల చేయడం జరిగింది. ఇంకా కొంత బ్యాలెన్స్ ఉన్న మాట వాస్తవమే. అది కూడా వెంటనే విడుదల చేసే ప్రయత్నం చేస్తాము. గౌరవ సభ్యులు లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం విరివిగా నిధులిస్తున్నదని చెప్పారు. XVI ఫైనాన్స్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి దా.మా.ష ప్రాతిపదికన రావలసిన నిధుల్లో రూ. 500 కోట్లు ఇప్పటివరకు ఇవ్వలేదు. BRGFకి సంబంధించి సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు చెందిన పది జిల్లాలలో 9 జిల్లాలకు ఆ గ్రాంటు కింద నిధులొచ్చేవి. దానిని కూడా తీసివేయడం జరిగింది. ఆ BRGF నిధులు కంటిన్యూ చేసి ఉంటే ఈనాడు గ్రామ పంచాయతీలకు ఈ పరిస్థితి వచ్చేది కాదు.

అట్లాగే రూర్బన్ పథకం గురించి మాట్లాడారు. వంద శాతం కేంద్రప్రభుత్వం కాదు, ఇందులో కూడా 40, 60 రేషియో ఉన్నది. ఇది రూ.660 కోట్ల స్కీము అయితే అందులో 10 శాతం మాత్రమే కేంద్రప్రభుత్వం ఇస్తున్నది. మిగతా 90 శాతం నిధులను వివిధ రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా అంటే అది త్రాగునీరు, శానిటేషన్ వంటి డిఫరెంట్ స్కీముల ద్వారా గ్యాప్ ఫిలప్ చేస్తూ రాష్ట్రప్రభుత్వం కూడా 40 శాతం నిధులను కాంట్రిబ్యూట్ చేస్తున్నది. సభ్యులు కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు రాష్ట్రప్రభుత్వానికి సంబంధం ఉండటం లేదని చెప్పారు. అది సత్యదూరం . స్వాతంత్ర్యం వచ్చిన 60 సంవత్సరాల తరువాత కూడా ఈనాడు ఈ పరిస్థితి గురించి మనం మాట్లాడుకుంటున్నాము. ప్రజలకు కావలసిన త్రాగునీరు, శానిటేషన్ వంటి వాటికి వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, నిరంతర విద్యుత్‌నిస్తూ, త్రాగునీటిని ఏర్పాటు చేస్తున్నప్పుడు సభ్యులు గమనంలోకి తీసుకోకపోతే ఎలా? అంటే రాష్ట్రప్రభుత్వం ఖర్చు పెట్టిన వేల కోట్ల రూపాయలు లెక్కకు లేవు గానీ కేంద్రమిచ్చిన రూ.50 నుంచి రూ.100 కోట్లకు లెక్కకు ఉన్నాయా? గ్రామాలలో అన్ని కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రభుత్వం గ్రామాల పట్ల ఎంత శ్రద్ధ వహిస్తున్నది, గ్రామాలలోని సమస్యల పరిష్కారం కోసం ఏ రకమైన కార్యక్రమాలు చేస్తున్నామో తెలుస్తుంది. అట్లాగే ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామపంచాయతీలకు పారితోషికం ఇవ్వలేదని చెప్పారు. అది కరెక్ట్ కాదు. ఇప్పటికే వారికి ఇవ్వాల్సిన పారితోషికాన్ని ఇవ్వడం జరిగింది. ఎక్కడ కూడా పెండింగు లేదని ఈ సభ ద్వారా మనవి చేస్తున్నాను. నారాయణపేట మున్సిపాలిటీకి సంబంధించి మాట్లాడారు. మున్సిపాలిటీకి సంబంధించి ఇంకొక ఫాంలో వస్తే సంబంధిత మంత్రివర్యులు సరైన గణాంకాలు వివరిస్తారు. కాబట్టి ఆ విధంగా రావాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR.SPEAKER: Question No.2587 Dy.C.M. Minister for Revenue.

## ఏ ప్రాంతం నుండైనా రిజిస్ట్రేషను

ప్రశ్న నెం.72(2587)

Sri V. Srinivas Goud - will the Deputy Chief Minister(Revenue) be pleased to state.

a) The quantum of loss sustained by the Government for registering non-agriculture lands as agriculture lands as part of anywhere registration;

b) The details of Government ULC and Wakf lands registered illegally under this Programme;

c) Whether any benami registrations have taken place under this programme; if so the details;

d) The steps taken to curb illegal registrations taking place in the name of anywhere Registrations?

DEPUTY CHIEF MINISTER (REVENUE) (SRI MOHAMMAD MOHAMOOD ALI):

a) NIL

b) 183 documents were registered which were found prima facie containing prohibited properties. The final number of documents involving prohibited Category of land will be known soon after enquiry.

c) NIL

d) A system is being introduced wherein the verification by the concerned Sub Registrar with respect to the prohibitory registry will be done and only after that Registration will be done.

**10.40 ఉ.** శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:– అధ్యక్షా, మన ప్రభుత్వానికి అత్యధికంగా నిధులు అందించే మూడో అతి పెద్ద శాఖ రిజిస్ట్రేషన్లు మరియు స్టాంపులు. తెలంగాణ ఉద్యమ తరుణంలో, సకలజనుల సమ్మె తరువాత హైదరాబాద్ భూములను విజయవాడ, విశాఖ, కర్నూలు మరియు కడప ప్రాంతాల నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవడానికే ఈ ఎనీవేర్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. జీ.ఓ.నెం.74,72లు 31.1.2013, జీ.ఓ.నెం.119,120లు 27.2.2013న విడుదల చేయడం జరిగింది. హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాల భూములను రాష్ట్రంలోని 23 జిల్లాల్లో ఎక్కడి నుంచైనా రిజిస్ట్రేషన్ చేసుకోవడమే ఈ జీ.ఓ.ల లక్ష్యం. హైదరాబాద్‌లోని విలువైన భూములను వాళ్ల ప్రాంతం నుంచి రిజిస్ట్రేషన్ చేయడం కోసమే ఈ విధానాన్ని తీసుకువచ్చారు. ఈ నాలుగు జీ.ఓలు వచ్చిన తరువాత గొడవ చేస్తే వాళ్లు పారదర్శకంగా ఉన్నామని చెప్పడానికి ఈ విధానాన్ని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించారు. హైదరాబాద్‌లోని విలువైన భూములను ఎటువంటి వెరిఫికేషన్ లేకుండా ఎక్కడి నుంచైనా రిజిస్ట్రేషన్ చేసుకోవడమే ఈ ఎనీవేర్ ఉద్దేశం. అధికారులు కొంత మేరకు తప్పుడు సమాచారం ఇచ్చినదానికి ప్రూఫ్ ఉన్నది. గచ్చిబౌలిలో 2.19 ఎకరాల భూమి ఉన్నది.

మొబైల్ సొసైటీ అనే పేరుపెట్టుకొని 80 నుంచి 85 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొని అమ్మేసుకున్నారు. ఈ విషయం ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణ మొదలైన అన్ని వార్తాపత్రికల్లో మోసం ఊరు అనే వార్త వచ్చేవరకు మోసం జరిగిందని అధికారులకు తెలియదు. భూమిని కొనుగోలు పేదలు, మధ్య తరగతి వారు తాము కొనుగోలు చేసిన భూమిని చూద్దామని అక్కడికి వెళ్లి చూస్తే అక్కడ ప్లాటు లేవు, భూమి లేదు కేవలం 2.19 ఎకరాలభూమి మాత్రమే ఉంది. బీబీనగర్‌లో ఎన్ఆర్ఐ ప్రాపర్టీ కొనుగోలు చేస్తే అది వేరేచోట రిజిస్ట్రేషన్ అయింది. అతను అమెరికా నుంచి వచ్చి ఈ విషయమై కేసు పెట్టడం జరిగింది. ఈ విషయమై కూడా ఎంక్వైరి చేయాలి. గండిపేట వక్ఫ్ ల్యాండ్‌ను అత్తాపూర్ రిజిస్ట్రార్ వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయాలని వక్ఫ్ ల్యాండ్‌లను రిజిస్ట్రేషన్ చేయలేమని తెలుపగా, బాలానగర్ రిజిస్ట్రార్ వద్దకు వెళ్లి ఇమ్మీడియేట్‌గా రిజిస్టర్ చేయించుకున్నారు. వక్ఫ్ భూమి రిజిస్ట్రేషన్‌పై ఎంక్వైరి వేస్తామని చెప్పిన విధంగా ఎంక్వైరి వేశారా, వారిపై ఏ రకమైనా చర్యలు చేపట్టారు. ఏ ప్రాంత భూములు ఆ ప్రాంత సబ్ రిజిస్ట్రార్ దగ్గర రిజిస్టర్ చేయించుకోవడమే కష్టంగా ఉంటుంది. అలా కాకుండా ఎక్కడ నుంచైనా రిజిస్ట్రేషన్ అంటే విత్‌ఔట్ వెరిఫికేషన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడమనేది దీని ఉద్దేశం. ఎనీవేర్ రిజిస్ట్రేషన్ ఉద్దేశమే దురుద్దేశం.

ఈరోజు బినామీల ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అగ్రికల్చర్ ల్యాండ్‌ను ప్లాట్స్‌గా, ప్లాట్స్‌ను అగ్రికల్చర్ ల్యాండ్‌గా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. బంజారాహిల్స్ పెద్ద భవంతికి తక్కువ డబ్బులు కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. బిల్డింగ్ ప్లాట్‌గా మారుతుంది, ప్లాట్ అగ్రికల్చర్ ఏరియాగా మారుతుంది. ఒకసర్వే నెంబర్ ఉన్నప్పుడు దానికి ఒకటే మార్కెట్ విలువ ఉండాలి. అధ్యక్షా, మొన్న నమస్తే తెలంగాణలో కొంప కొల్లేరు అనే పెద్ద శీర్షికను వ్రాయడం జరిగింది. ముందరవైపు కమర్షియల్‌గా, వెనుకవైపు రెసిడెన్షియల్ పెట్టి రిజిస్ట్రేషన్స్ అవుతున్నాయి. యాక్చువల్‌గా డైరక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ అప్రూవుడ్ లే అవుట్ ఉండటం వల్ల ప్లాట్ రిజిస్ట్రేషన్ అయితే రెవెన్యూకు నాలా కన్వర్షేషన్ ట్యాక్స్ వస్తుంది, మున్సిపాలిటికి బెటర్‌మెంట్ ఛార్జీలు, పది శాతం ల్యాండ్ మిగులుతుంది, రోడ్లు, పార్కులు, ప్లే గ్రౌండ్స్ ఉండటం వల్ల కొనుగోలుదారులకు రక్షణ ఉంటుంది. ఈ విధమైన విధానమే కొనసాగినట్లైతే చార్మినార్, గోల్కొండలు రిజిస్ట్రేషన్ అవుతాయి. 2013వ సంవత్సరంలో తెలంగాణ ఉద్యమం జరుగుతున్న తరుణంలో వచ్చిన జీ.ఓ.లను అధ్యయనం చేయాలి.

ఎనీవేర్ జీ.ఒ ద్వారా ఎన్ని భూములు రిజిస్ట్రేషన్లు జరిగాయనే విషయమై ఒక ప్రత్యేక కమిటీని వేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయమై హైకోర్టు ఇచ్చిన డైరెక్షన్స్‌ను తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఈవిధంగా చేయడం వల్ల మనకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతోంది.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారు చెప్పిన ఎనీవేర్ రిజిస్ట్రేషన్ అనేది 2013వ సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రావడం జరిగింది.

اور anywhere registration میں کہیں بھی ایسا کھیلا نہیں ہوا۔ Anywhere registration میں 48 hours پہلے ضلع کے اندر رجسٹری آفیس میں inform کرتا ہے۔ Anywhere کا مطلب یہاں سے کوئی جا کر کو نہیں کروا سکتا، یہاں سے کوئی جا کر محبوب نگر نہیں کروا سکتا۔ جہاں 31 اضلاع ہیں، اس ضلع کے اندر ہی رجسٹری کرنا پڑتا۔ اس میں سہولت ہے، جہاں بھی رجسٹری کروانا ہے اس کا ایک area رہتا ہے، وہ دوسرے رجسٹری آفیس میں گئے تو مقامی رجسٹرار کو inform کرنے کے بعد 48 hours میں وہاں پر رپورٹ آنے کے بعد رجسٹری کی جاتی ہے۔ تلنگانہ بننے کے بعد جملہ 28,90,730 registrations ہوئے۔ اس میں 183 registrations کا ہمارے پاس information آیا۔ اس کے بارے میں ایکشن بھی لیا گیا۔ ان تمام Registrars کے بارے میں انکوائری کی جا رہی ہے۔ ہر ضلع میں ایک District Registrar ہوتا ہے۔ رجسٹری آفیس کا دورہ کرتے ہوئے برابر جہاں بھی کھیلا ہو سکتا، اس کی انکوائری کرتے ہیں اور اس کے خلاف ایکشن لیتے ہیں۔ اور Anywhere registration سے کوئی زیادہ نقصان نہیں ہوا۔ جملہ 28,90,730 میں 3,52,758 Anywhere registrations ہوئے۔ یہ لوگوں کی سہولت کے لئے ہے۔ آج full time registry بھی ہو رہی ہے، صبح آٹھ بجے سے رات آٹھ بجے تک بھی ایسے دو آفیس کھولے گئے۔ ہمارے پاس registration کے لئے آتے ہیں، ہم انہیں زیادہ سے زیادہ سہولت دینے کی کوشش کرتے ہیں۔ جہاں بھی کوئی کھیلا ہوتا تو وہاں ضرور District Registrar inspection کرنے کے بعد اس پر رپورٹ لینے کے بعد اس کے خلاف ایکشن لیا جاتا۔ اب تک کئی documents ... Registrars کو suspend کیا گیا۔ جہاں بھی غلطی ہوتی ہے وہاں اس کی اصلاح کی جاتی ہے۔ ڈسٹرکٹ رجسٹرار cancel بھی کرتا ہے۔ اگر کسی اوقافی جائیداد کی رجسٹری ہوتی ہے تو وقف بورڈ کے CEO صاحب کے لیٹر لکھنے پر کمشنر صاحب کئی رجسٹریوں کو cancel کر چکے ہیں۔ ہر جگہ ایسا نہیں ہوتا۔ جہاں بھی ہوتا ہے اس کی انکوائری کی جاتی ہے۔ اس کے بعد جو قانونی کاروائی ہے وہ برابر کی جاتی ہے۔ اور بے نامی رجسٹری کے بارے میں کہا گیا، ہمارے پاس کوئی بے نامی نہیں ہوتا۔ وہ پارٹیاں آتے ہیں، ایک پارٹی پیچھے رہتی، دوسری پارٹی رجسٹری کرواتی۔ بے نامی رجسٹری جو بھی کرتے، اس کی انکوائری کرنا انکم ٹیکس ڈپارٹمنٹ کا کام ہے۔ رجسٹریشن ڈپارٹمنٹ کا نہیں ہے۔ اور یہ بات کی جاتی ہے کہ قلعہ گولکنڈہ کی رجسٹری ہوتی، چارمینار کی رجسٹری ہوتی، وہ پہلے کی بات تھی۔ آج ایسا کچھ بھی نہیں ہے۔ پورے South India میں ہمارا ڈپارٹمنٹ No.1 ہے۔ نوٹ بندی سے پہلے 33% growth آیا تھا۔ اس کے باوجود بھی آپ دیکھئے کہ آندھرا پردیش میں minus 2.26، کرناٹک میں minus 2.26 ہے، کیرالا میں minus 0.42 ہے، مہاراشٹرا میں minus 17.32 ہے، اور تلنگانہ میں plus 13.63 ہے۔ بہت سارا ہم کنٹرول کر رہے ہیں۔ ایسی بات نہیں ہے۔ جہاں بھی ایسے واقعات ہو رہے ہیں، برابر ان کی انکوائری کرتے ہوئے اس کو suspend کرتے ہیں اور وہ رجسٹری cancel کرتے ہیں۔ ایسا نہیں ہے کہ جو آتے ہیں سامنے کی رجسٹری کر دے۔ agricultural land کی رجسٹری non agricultural land کے طور پر آپ نے بتایا کہ non agricultural land کی agricultural land میں رجسٹری کرتے۔ ایسا totally نہیں ہے۔ جو agricultural land ہوتا ہے اس کے land کے title deed ہے، پٹہ پاس بک ہوتا ہے اسی کی ہم agricultural land کے طور پر رجسٹری کرتے ہیں۔ جس کے پاس title deed and patta pass book نہیں ہوتا، اس کے حساب سے رجسٹری کرتے ہیں۔ Registration Department زیادہ سے زیادہ آمدنی بڑھانے کی کوشش کرتا ہے لیکن ہم کسی کا title خراب نہیں کرتے۔ پہلے کچھ registrations ہوتے تھے۔ میں نے خود ہمارے آفیسرس سے بات کی اور کہا کہ ہمارے محکمہ کو ایسی آمدنی نہیں ہونا جس سے لوگوں کو نقصان پہنچے۔ 6-7% کے لئے کسی آدمی کو تکلیف دینا ہم نہیں چاہتے۔ اور تلنگانہ میں 141 Offices میں May I help you counter لگایا گیا۔ جہاں پر بھی counter پر آدمی نہیں ہوتا تو اس کے خلاف ایکشن لیا جاتا ہے۔ May I help you counter پر کوئی بھی document لا کر بتاتا ہے تو ہمارے پاس ایک آفیسر ہوتا ہے جو اس document کو دیکھ کر اصلاح و مشورہ دیتا ہے۔ Amount تھوڑا کم زیادہ ڈالنے رجسٹریشن کے ریٹ fix ہیں۔ جو ریٹ حکومت کی طرف سے fix ہے اس کے حساب سے ڈالا جاتا ہے۔ تلنگانہ بننے کے بعد اس میں کوئی اضافہ نہیں کیا گیا۔ جہاں تک ہو سکے ہم ہمارے customers کو respect دینا چاہتے ہیں، سہولت دینا چاہتے ہیں اور زیادہ سے زیادہ لوگوں کو سہولت دینے کے لئے ہی Anywhere registration اور صبح آٹھ بجے سے شام آٹھ بجے تک رجسٹری کی جا رہی ہے۔ بعض لوگ صبح نوکری کو جاتے ہیں، ان کو مشکل ہوتی ہے۔ ہمارا محکمہ honesty سے کام کرتا ہے۔ یہ بات پہلے زمانہ میں لوگ بولتے تھے کہ چارمینار کی رجسٹری ہو جاتی، گولکنڈہ کی ہو جاتی، ایسا نہیں ہے۔ کافی انکوائری کے بعد رجسٹری کرتے۔ جو بھی اس میں غلطی کرتا ہے تو Section 26(1) کے تحت اس کی رجسٹری بھی cancel کی جاتی اور اس کے خلاف سخت کاروائی بھی کی جاتی ہے۔ خاص طور سے سرکاری، endowment, wakf, bhoodan جائیدادوں میں جو بھی جائیدادیں ایسی ہیں جن میں litigations ہیں یا سرکاری جائیدادیں ہیں، online بھی اس کے documents چیک کئے جا سکتے ہیں۔ جہاں بھی ایسی غلطی ہو تو آپ inform کیجئے، ہم اس پر انکوائری کرتے ہوئے ایکشن لیں گے۔

10.50 ఉ. శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :– అధ్యక్షా, కొన్ని పద్ధతులు అవలంబిస్తే ఇంకా గ్రోత్ పెరుగుతుంది. గతంలో కన్నా బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. కానీ, ఇంకా ఈ గ్యాప్స్ ఫిలప్ చేయడం వలన రెవెన్యూ పెరగడానికి అవకాశం ఉంది. ప్రతి జిల్లాలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు కోసం సొంత భవనాలు నిర్మాణం చేశాము. అది ఒక పెద్ద సంస్కరణ. కాకపోతే దీనిలో గచ్చిబౌలిలో మొబైల్ సొసైటీకి 2ఎకరాల 14 గుంటల స్థలం 85 ఎకరాలకు రిజిస్ట్రేషన్ అయిపోయాయి. కేసు రిజిస్టర్ అయ్యింది. ప్లాట్ ఉందా లేదా అని సబ్ రిజిస్ట్రార్ వెరిఫికేషన్ చేస్తే 85ఎకరాలు ఏ విధంగా రిజిస్ట్రేషన్ అయిందీ బీబీ నగర్‌లో ఎన్.ఆర్.ఐ. ల్యాండ్ ఏ విధంగా రిజిస్ట్రేషన్ అయ్యింది, రిజిస్టర్ అయిన కేసులను మీరు ఎందుకు ఎంక్వైరీ చేయడం లేదు? వీటన్నింటినీ 3నెలలకు ఒకసారి ఆడిట్ చేయాలి. ఐదు సంవత్సరాల నుండి నాలుగైదు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో మొత్తం ఎన్ని కేసులు రిజిస్టర్ అవుతాయో అంటే మూడు ప్రాంతాల్లో కూడా ఎక్కడా కాకపోయినా మేము చేస్తాము రండి అని రిజిస్ట్రేషన్ చేస్తారు. ఆ విధంగా 80 శాతం రిజిస్ట్రేషన్స్ అయ్యాయి. అందువల్ల మూడు నుండి నాలుగు వేల కోట్ల రూపాయల నష్టం ప్రభుత్వానికి జరిగింది. ప్రభుత్వానికి పబ్లిక్‌కి జరిగిన నష్టానికి ఆధారాలు ఉన్నాయి.

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): اسپیکر صاحب! جہاں بھی اچھی service دیتے ہیں، آپ دکان لگا کر بیٹھو، جو اچھی بات کرتے، جو پیار سے بات کرتے، جو اچھا مال دیتے، وہاں برابر کوئی بھی گاہک جاتا۔ Registration Department میں بھی لوگوں کو جہاں اچھی service دی جاتی ہے، لوگ وہاں پر جا کر کرا لیتے ہیں۔ کسی رجسٹری آفیس میں زیادہ ہو رہا ہے تو کیا ہوتا؟ پیسہ تو حکومت ہی کو آ رہا ہے۔ اس میں کوئی گھپلا نہیں ہے۔ اور دوسری چیز، پچی باؤلی اور بی پی نگر کے بارے میں جو بات بتائی گئی ہے، already کیس چل رہا ہے۔ وہاں انکوائری کرتے ہوئے ضرور ایکشن لیا جائے گا۔

## వార్షిక విద్యా పరిస్థితి నివేదిక

ప్రశ్న నెం.73(2284)

Sri Challa Vamshichand Reddy, Sri S.A. Sampath Kumar, Sri Tammannagari Ram Mohan Reddy, Dr. Jetty Geetha, Dr. G. Chinna Reddy, Sri Thatiparthi Jeevan Reddy – will the Deputy Chief Minister(Education) be pleased to state.

a) Whether it is fact that the Annual Status of Education Report for the year 2016 for rural areas in India has been released;

b) Whether it is a fact that 60 per cent of 3rd class students in Telangana State are unable to read the 1st class Telugu text book properly as per the report and similarly other class students in other subjects;

c) Whether it is a fact that the Government has failed to implement the Right to Education Act properly in the State;

d) If so, the measures taken in this regard?

DEPUTY CHIEF MINISTER (EDUCATION) (SRI KADIAM SRIHARI):

a) Yes, Sir. Released on 18th January, 2017.

b) Yes, Sir. The Annual Status of Education Reports (ASERs) cover Private/Government/Local Body Schools in the Rural Areas. However, the ASER, 2016 also indicates that there is an improvement in the reading Performance of Class III Students of Government Schools in Telangana when compared to ASER, 2014.

c & d) The Government is continuously and sincerely making all efforts to improve learning outcomes of the children in the State with particular emphasis on Bio-metric Attendance, Qualitative Training to the Teachers and regular Academic monitoring by the State Level Teams in the Government/Local Body Schools.

**శ్రీ సి.హెచ్. వంశీ చంద్ రెడ్డి :–** అధ్యక్షా, మొదటగా ఉప ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. సభ్యులు అక్బరుద్దీన్ ఒవైసీ గారు మాట్లాడినప్పుడు గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు లేరు. గత 25 నుండి 30 సంవత్సరాల్లో క్వశ్చన్ అవర్‌లో సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ క్లారిటీతో సమాధానం చెప్పే వ్యక్తులు ఇద్దరే ఇద్దరు. అందులో ఒకరు మాజీ ముఖ్యమంత్రి రోశయ్య గారు, మరొకరు ప్రస్తుతం ఉన్న గౌరవ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారని అక్బరుద్దీన్ ఒవైసీ గారు సభలో చెప్పడం జరిగింది. రోశయ్య గారు అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పి అసెంబ్లీ నుండి ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఎలాగూ మన రాష్ట్రంలో దళిత ముఖ్యమంత్రి పదవికి సంబంధించిన హామీ పెండింగ్‌లో ఉంది. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు కూడా ముఖ్యమంత్రి కావాలని నేను కోరుకుంటున్నాను.

అధ్యక్షా, యాన్యువల్ స్టేటస్ రిపోర్టుకు సంబంధించి మన రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యా వ్యవస్థపైన చాలా వివరమైన రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. ఈ రిపోర్టును బట్టి మన రాష్ట్రంలోని విద్యా ప్రమాణాలు తగ్గిపోయాయనే విషయం స్పష్టంగా అర్థమౌతుంది. మూడవ తరగతికి సంబందించి ఇంప్రూవ్‌మెంట్ ఉందని గౌరవ మంత్రి గారు చెప్పడం జరిగింది. మంత్రి గారు చెప్పిన విషయం వాస్తవమే. 2014–15 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడవ తరగతిలో ఇంప్రూవ్‌మెంట్ ఉన్నప్పటికీ 2012–13 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం మరియు ప్రైవేటు పాఠశాలల్లో మొత్తం విద్యార్థుల సంఖ్య 21.6 శాతం ఉంటే, 2014–15లో 19.9 శాతానికి, 2015–16లో 18.6 శాతానికి తగ్గిపోయింది.

మిగిలిన విషయాలు ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులను గురించి మాత్రమే ప్రస్తావిస్తాను. ఎందుకంటే మంత్రి గారి సమాధానంలో మూడవ తరగతికి సంబంధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఐదవ తరగతికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలల్లో చాలా గణనీయమైన లోపం ఉంది. 2012 విద్యా సంవత్సరంలో 53.3 శాతం ఉంటే, 2014లో 53.7 ఉంది. 2016 సంవత్సరానికి వచ్చే సరికి అంటే మన ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో 13.7 శాతానికి తగ్గిపోయాము. 2014లో 53.7 శాతం నుండి 2016లో 40శాతం వరకు పడిపోయాము. ఎనిమిదవ తరగతికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలల్లో 2012లో 83.6శాతం ఉంటే 2014లో అది తగ్గి 73.9 అయ్యింది. 2016లో మరింత తగ్గి 71.7శాతం అయ్యింది. అంటే మూడవ తరగతిలో స్వల్పంగా పెరిగినప్పటికీ ఐదు మరియు ఎనిమిదవ తరగతుల్లో చాలా గణనీయంగా విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది.

ప్రభుత్వ పాఠశాలల్లో అర్థమెటిక్‌కి సంబంధించి 2014 సంవత్సరంలో 29.5శాతం ఉంటే 2016 సంవత్సరంలో తగ్గి 26శాతానికి వచ్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఐదవ తరగతి, ఆరవ తరగతి, ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థుల అర్థమెటిక్ మరియు రీడింగ్ ఎబిలిటీ సంపూర్ణంగా లేదు.

ప్రతి ఒక్క విద్యార్థికి రూ.38వేలు చొప్పున ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. కానీ, రిజల్ట్ మాత్రం ఈ విధంగా ఉంది. నిజంగా ఎక్కడ తప్పు జరిగింది, ఎక్కడ లోపం ఉందనే విషయమై మనం దృష్టి పెట్టాలి. పాఠశాలలో విద్యార్థులకు చదువు చెప్పే టీచర్లను సక్రమంగా నియమిస్తే తప్ప వాళ్లు సరిగా చదువుకునే పరిస్థితి ఉండదు. అక్టోబర్ 2015లో రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం it is obligatory on the part of the State to see that teachers are appointed in the schools అని సుప్రీం కోర్టు జడ్జీలు జస్టిస్ దీపక్ మిశ్రా మరియు జస్టిస్ ప్రఫుల్లా సి పంథ్ గారు చెప్పారు. మేము విద్యా వాలంటీర్లను అపాయింట్ చేస్తున్నామని ప్రభుత్వం తన సమాధానంగా చెప్పింది. విద్యా వాలంటీర్లను అపాయింట్ చేయడాన్ని తప్పు పడుతూ this is a state of absolute adhochism which can never be appreciated అని చెప్తూ మూడు వారాల్లో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని సుప్రీం కోర్టు చెప్తే డిసెంబర్‌లో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసినప్పుడు 15,628 మంది టీచర్ పోస్టులను రిక్రూట్ చేయడానికి క్యాబినెట్ ఆమోదం పొందింది. 2015 సంవత్సరంలో క్యాబినెట్‌లో ఆమోదం పొందినప్పటికీ . . ..

(మైక్ కట్ చేయబడింది.)

11.00 ఉ.

**మిస్టర్ స్పీకర్:–** ఇది ప్రశ్నోత్తరాల సమయం. మీరు ప్రశ్నోత్తరాల సమయంలో సిగ్నటరీస్ నలుగురు ఉన్నారు. మీరు సంధిస్తున్న ప్రశ్నల పరంపరను చూస్తే మొత్తం రెండు రోజుల ప్రశ్నోత్తరాల సమయం మీ సమాధానానికే అయ్యే పరిస్థితి ఉంది. మంత్రి గారు సమాధానం చెప్పిన తరువాత తృప్తి చెందకుంటే మరల అవకాశాన్ని ఇస్తాను.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, ఈ రోజు విద్యాశాఖ పద్దులపై కూడా చర్చ ఉంది. వంశీ చంద్ రెడ్డిగారు అన్ని విషయాలపై చాలా హోం వర్క్ చేశారు. ప్రథమ్ నివేదిక ఆధారంగా చాలా ప్రశ్నలను లేవనెత్తడం జరిగింది. వాటన్నిటికీ కూడా పద్దుల గురించి మాట్లాడే సమయంలో వివరంగా వివరిస్తాను. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు, సాధించిన ప్రగతి, ఇంకా చేయవలసిన కార్యక్రమాలను వివరిస్తాను.

ప్రధానంగా ప్రథమ్ అనే ఎన్.జి.ఓ. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, లోకల్ బాడీస్‌కి సంబంధించిన పాఠశాలలు ఏ రకంగా పనిచేస్తున్నాయో, అదే విధంగా విద్య పరంగా లర్నింగ్ లెవెల్ స్టాండర్డ్స్ ఏ రకంగా ఉంటున్నాయనే విషయాలపై ఒక సమగ్రమైన సమాచారాన్ని సేకరించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు, ఇతర రాష్ట్రాలకు తమ నివేదికలను అందజేస్తారు. దానిని ఆధారంగా చేసుకుని పాఠశాలల్లో learning levels ను, achievement levelsని improve చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటాయి. తమరు అనుమతిస్తే, ఒక విషయాన్ని సభ్యుడు వంశీచంద్ రెడ్డిగారికి చదివి వినిపించాలి అనుకుంటున్నాను.

Page No.43 of the Pratham report says that nationally the proportion of children in Standard III are able to reach to the first position. అంటే ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే, తెలంగాణ రాష్ట్రంలో అఛీవ్‌మెంట్ లెవెల్స్ 3వ తరగతిలో గణనీయంగా పెరిగాయని ప్రథమ్ నివేదిక చాలా స్పష్టంగా పేర్కొనడం జరిగింది. అదే విధంగా All these states show the improvement of more than seven percent. 2014వ సంవత్సరంతో పోల్చుకుంటే, 7 శాతం మెరుగుదల కనిపించిందని తెలియజేశారు.

Page No. 44 of the Pratham report says that in almost all the states, there is some improvement in arithmetic levels of children enrolling in Government Schools, especially in Standard III. The States with 5% increase or more since 2014 include Himachal Pradesh, Uttarakand, Gujarat, Andhra Pradesh and Telangana. ఇంకా చాలా పని చేయాల్సిన అవసరం ఉంది. మన achievement levelsని standardsను పెంచవలసిన అవసరం ఉందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:–** డిమాండ్స్‌పై మాట్లాడే అవకాశం ఉంటుంది. వంశీ చంద్ రెడ్డిగారు మీరు అడిగిన ప్రశ్నకు మంత్రిగారు క్లారిఫై చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నకు సమాధానం అడగాలి, తప్ప మీరు అంత వివరణాత్మక స్పీచ్‌లు ఇస్తే ఎలా? Question hour is not for making speeches.

**శ్రీ సిహెచ్. వంశీ చంద్ రెడ్డి:–** అధ్యక్షా, ఇలాంటి ప్రశ్నలకు ఎప్పుడైనా Yes or No అనే సమాధానం వస్తోంది. అదే విధంగా రెండు ప్రశ్నలకు సంబంధించి సి.డిలను కలుపుతూ, సి. ప్రశ్నకు సమాధానం ఎగరకొట్టి, డి. ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. Whether it is a fact that the Government has failed to

implement the Right to Education Act అంటే, Yes or No అనే విషయాన్ని గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను. Right to Education Act ని రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేస్తున్నారా, లేదా అనే విషయానికి మంత్రి గారు సమాధానం ఇవ్వలేదు. అదే విధంగా మన రాష్ట్రానికి సంబంధించి హైకోర్టు ఏప్రిల్ 2016వ సంవత్సరం చాలా క్లియర్‌గా said that "It is the responsibility of both Telangana and Andhra Pradesh Governments to implement the Right to Education Act".

(మైక్ కట్ చేయబడింది.)

**శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్:–** అధ్యక్షా, సహచర సభ్యుడు వంశీచంద్ చాలా విషయాలు ప్రస్థావించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పెద్ద ఎత్తున సంక్షేమ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తూ ముందుకు వెళుతున్న మాట వాస్తవం. అపారమైన అనుభవం, అత్యంత ప్రావీణ్యత గల మంచి పట్టున్న వారే, విద్యా శాఖ మంత్రిగా ఉన్నారు. ప్రధానంగా 5వతరగతి నుంచి 10వ తరగతి వరకు, అదే విధంగా రెసిడెన్షియల్ పాఠశాలల్లో 12వ తరగతి వరకు చాలా పకడ్బందీగా ప్రణాళికలతో ముందుకు వెళుతున్నందుకు, బాధ్యత గల శాసన సభ్యుడిగా ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రి గారిని అభినందిస్తున్నాను.

కానీ, ప్రథమ్ నివేదికలో ఉన్న గణాంకాలను గమనిస్తే, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మీద మచ్చో, మరకనో అంటుతున్నదంటే, అది 5వ తరగతిలోపు చదువుతున్న విద్యార్థులే ఎక్కువగా ఉన్నారన్న విషయాన్ని ప్రభుత్వం, అదే విధంగా మంత్రి గారు ఈ విషయాన్ని గుర్తించవలసిన అవసరం ఉంది. 5వ తరగతి నుంచి standard education, quality education, all infrastructure-oriented education ఇస్తున్నాము. కానీ, 5వ తరగతికి విద్యార్థి వెళ్లేలోపు ఆ స్టాండర్డ్‌ని తట్టుకునే విధంగా 1, 2 తరగతుల నుంచి ఆ స్టాండర్డ్ ఉండవలసిన అవసరం ఉంది. కానీ, ఆ స్టాండర్డ్ లేనందునే, ప్రథమ్ నివేదిక కానీ, అసర్ కానీ, మరియు వివిధ ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మనం వెనుకబడి ఉన్నాము. The attitude of this Government towards the education department should be concentrated mainly on primary education below V Class. కే.జీ. టు పి.జి అనే పాలసీని రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్నది. కానీ, కే.జి నుంచి 5వ తరగతి వరకు వదిలేశాము. యూనివర్సిటీల్లో పి.జి. కూడా నిర్లక్ష్యం కావించబడింది. కనుక నివేదికలన్నిటిలో మన రాష్ట్రానికి తలవంపులు వస్తున్నాయి.

మీరు తెలిపిన స్టాటిస్టిక్‌లోని విషయంలో, 30.4శాతం విద్యార్థులు సింపుల్ డివియేషన్‌ను కూడా చేయలేదు. అదే విధంగా వివిధ రాష్ట్రాలతో పోల్చి చూస్తూ విద్యా ప్రమాణాలను పెంచడంలో తెలంగాణ రాష్ట్రం ఏ స్థాయిలో ఉన్నదనే విషయాన్ని తెలిపారు.

**11.10 ఉ.** మొత్తం భారతదేశంలో విద్యాపరంగా దక్షిణాది రాష్ట్రాలు కాస్త ముందు ఉంటాయి. అందులో కేరళ అగ్రగామిగా ఉన్నది. అత్యంత లీస్ట్ మన తెలంగాణ రాష్ట్రం ఉన్నది. బాలికలు అత్యధికంగా చదువుకున్న రాష్ట్రాలను చూసినట్లయితే, కేరళ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, వాటన్నింటి తర్వాతనే మన తెలంగాణ రాష్ట్రం ఉన్నది. అంటే ఈ రాష్ట్రం విద్యాపరంగా వెనుకబడిపోయింది. సమాజంలో సగభాగమైనటువంటి మహిళలు, విద్యార్థినులు, లేకుండా మనం అనుకున్న టార్గెట్‌ను అచీవ్ కాలేమనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. మూడవ ప్రశ్నను ఎగ్గొట్టారని మా సభ్యులు చెప్పారు. నాలుగవ ప్రశ్నకు సంబంధించి సమాధానం స్థానిక సంస్థల పాఠశాలల్లో బయోమెట్రిక్, రాష్ట్ర స్థాయి బృందాల ద్వారా టీచర్లకు నాణ్యమైన శిక్షణ అందిస్తామన్నారు. సమాజంలో పవిత్రమైన హుందాక ఉన్నటువంటి వృత్తి ఏదన్నా ఉందంటే అది ఉపాధ్యాయ వృత్తి మాత్రమే. గత వారం రోజులుగా నిరంతంగా ఈ ప్రభుత్వంలో ఉన్నటువంటి మంత్రులందరూ టీచర్ల వ్యవస్థకే కళంకం వచ్చే విధంగా, విబేధాలు వచ్చే విధంగా రాజకీయాలు చేసి ఎం.ఎల్.సి సీటు కొరకు టీచర్లను వాడుకుంటున్నారు. ఈ విషయాలన్నీ మనం పేపర్లలో చూస్తుంటాము.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ప్రైమరీ ఎడ్యుకేషన్ మీద ఎక్కువ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని సంపత్‌గారు అన్నారు. ఈ విషయంతో నేను ఏకీభవిస్తాను. పౌండేషన్‌ను స్ట్రాంగ్‌గా వేయాల్సిన అవసరం ఉన్నది. రెండు రోజుల క్రితం తెలంగాణలో ప్రతిపాదించిన కే.జి.టు పి.జి.లో భాగంగా ప్లే స్కూళ్లను, ప్రైమరీ పాఠశాల్లో మొదలు పెట్టాలనే ఉద్దేశంతో ఉమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుగారితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొన్నాము. 2017–2018 విద్యాసంవత్సరం నుంచి ఎక్కడైతే స్థలం అందుబాటులో ఉంటుందో అక్కడ అంగన్‌వాడీ సెంటర్లను ప్రాథమిక పాఠశాలల్లోకి తీసుకు రావాలని ఆ అంగన్‌వాడీ సెంటర్లను ప్లే స్కూల్స్‌గా మార్చాలనే ఆలోచన చేస్తున్నాము. కే.జి. టు నాలుగవ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలల్లో ఉండే విధంగా అక్కడ పిల్లలు ఆడుతూ, పాడుతూ, విద్యను అభ్యసించే విధంగా మేము మా విద్యా విధానాన్ని రూపొందించబోతున్నాము.

బాలికల విద్యా విషయంలో తెలంగాణ ప్రభుత్వం వెనుకబడి ఉందన్న మాటను సభ్యులు సంపత్ కుమార్‌గారు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఏ గురుకుల పాఠశాలను అయితే ప్రభుత్వం ప్రారంభిస్తుందో 2016–2017,2017–2018 విద్యాసంవత్సరాలకు గాను 529 గురుకుల పాఠశాలలను అదనంగా ప్రభుత్వం ప్రారంభిస్తున్నది. గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్.గారు ఒకసారి తన నియోజకవర్గంలో ఒకసభలో పాల్గొంటున్న సందర్భంగా కెజిబివి విద్యార్థి ఒక అమ్మాయి వచ్చి పదవ తరగతి తర్వాత మా పరిస్థితి ఏమిటి, మాకు దిక్కుతోచని పరిస్థితి ఉంది. తల్లిదండ్రులు లేని పరిస్థితుల్లో మేము సమాజంలో ఆగమైపోతున్నామంటే ముఖ్యమంత్రిగారు స్పందించి వెంటనే ఆ సభ నుంచి రాగానే మమ్మల్ని పిలిపించి, మీరు ఏమి చేస్తారో నాకు తెలియదు. కెజిబివిలో చదివే బిడ్డలందరికి కూడా మనం రెసిడెన్షియల్ స్కూల్‌లో చదివే అవకాశం కల్పించాలని చెప్పి, పెద్దఎత్తున 529 గురుకుల పాఠశాలలు కొత్తగా ప్రారంభిస్తే, అందులో 300 గురుకుల పాఠశాలలు ప్రత్యేకించి బాలికల కొరకే ఈ ప్రభుత్వం ప్రారంభిస్తున్నది. సంపత్ కుమార్ గారికి మరో విషయం కూడా చెప్పాలి. మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా షెడ్యూల్డ్ కులాల బాలికల కొరకు రాష్ట్రంలో 30 డిగ్రి కళాశాలను ప్రారంభించాము. దానికి తోడుగా ఒక చారిత్రాత్మకమైన బిల్ నిన్న మంత్రిగారు జగదీశ్ రెడ్డిగారు సభలో ప్రవేశపెట్టారు. షెడ్యూల్డ్ క్యాస్ట్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్, ఆ నిధులను ఎట్లా వినియోగించాలనే విషయంలో కూడా ముఖ్యమంత్రిగారు మాకు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. ప్రతి రెవెన్యూ డివిజన్‌కు ఒకమహిళా డిగ్రి కళాశాల పెట్టండి, ఆడపిల్లల విద్యను ప్రోత్సహించండని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

సోదరులు వంశీచంద్ రెడ్డిగారు మాట్లాడుతూ, మీరు రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్‌ను అమలు పరచడం లేదని చెప్పారు. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్‌ను మేము ఇంప్లిమెంట్ చేస్తున్నాము. ప్రైవేటు స్కూల్స్‌లో ఉన్న 25శాతం విద్యార్థులు, ప్రభుత్వానికి సపోర్ట్ చేయాలనే ఒక్క ప్రొవిజన్‌ను మాత్రం మేము ఇంప్లిమెంట్ చేయడం లేదు. మేమే కాదు దేశంలో చాలా రాష్ట్రాలు కూడా ఆ ప్రొవిజన్‌ను ఇంప్లిమెంట్ చేయడం లేదు. కారణమేమంటే ఆ ప్రొవిజన్‌ను ఇంప్లిమెంట్ చేస్తే ఫర్దర్‌గా మన ప్రభుత్వ పాఠశాలల ఎన్‌రోల్‌మెంట్ పడిపోయే పరిస్థితి ఉన్నది. కాబట్టి ఒక వైపు ప్రమాణాలను పెంచుకుంటూ విద్యాసంస్థలను మెరుగుపరుస్తూ బేసిక్ సౌకర్యాలను క్రియేట్ చేసే ప్రయత్నం చేస్తున్నాము.

మీరు టీచర్ రిక్రూట్‌మెంట్ చేయలేదని చెబుతున్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న రెసిడెన్షియల్ స్కూల్స్‌ల్లో 8వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడానికి పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. విద్యార్హతలను కొన్ని మార్చవలసి వచ్చినందు వలన ఆ నోటిఫికేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నాము. మళ్లీ అవన్నీ రివైజ్డ్ చేసి తెలంగాణస్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు పంపించడం జరిగింది. అదీ కాకుండా తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో జరగబోయే రిక్రూట్‌మెంట్ కాకుండా దానికి అదనంగా ఇటీవలే ఈ నెల 20.03.2017నాడు 7872 ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వ పాఠశాల్లో నియమించడానికి కూడా అనుమతులు ఇస్తూ నోటిఫై ఇవ్వమని చెప్పి టిఎస్‌పిఎస్సీకి తెలియజేయడం జరిగింది. ఆ రకంగా దాదాపుగా అటు రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇటు రెగ్యులర్ పాఠశాలలను కలుపుకొని ఈ సంవత్సరం 17వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయబోతున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలో రూర్బన్ క్లస్టర్లు

ప్రశ్న నెం.74 ( 2339)

సర్వశ్రీ హన్మంత్ షిండే, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, అంజయ్య యెల్గనమోని – పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) తెలంగాణ రాష్ట్రానికి మంజూరైన రూర్బన్ క్లస్టర్ల సంఖ్య ఎంత?

ఆ) ప్రతి క్లస్టరు ప్రాజెక్టు వ్యయం ఎంత?

ఇ) దాని క్రింద చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ఏమిటి?

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (జూపల్లి క్రిష్ణారావు):**

అ) 1వ దశ 2015–16 సంవత్సరంలో 4 క్లస్టర్లు (3గిరిజనేతర, 1గిరిజన), 2వ దశ క్రింద 2016–2017 సంవత్సరంలో 3 క్లస్టర్లు (1గిరిజనేతర, 2 గిరిజన)

ఆ) 1వ దశ క్లస్టర్ల (4) క్లస్టర్ల కోసం రూపొందించిన, మంజూరైన మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.662.31 కోట్లు. 4 క్లస్టర్ల కోసం ఐసిఏపి (సమీకృత క్లస్టరు కార్యాచరణ ప్రణాళికలు)లను కేంద్రప్రభుత్వం, ఎంఓఆర్‌డి, జాతీయ సాధికారత కమిటీ రూపొందించి, మంజూరు చేసింది. 2వ దశ కోసం క్లస్టర్లను (3) గుర్తించి, కేంద్రప్రభుత్వ ఆమోదం కోసం పంపడమయింది. కేంద్రప్రభుత్వ ఎంఓఆర్‌డి నుండి ఆమోదం అందవలసి ఉంది.

ఇ) ఎంపిక చేసిన క్లస్టర్లలో చేపట్టాలని సూచించిన అభివృద్ధి పనులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1) ఆర్థిక కార్యకలాపాలకు అనుసంధానించిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ

2) అగ్రో ప్రాసెసింగు, వ్యవసాయ సర్వీసుల నిల్వ, గిడ్డంగులు

3) పూర్తిగా పరికరాలతో సమకూర్చిన సంచార ఆరోగ్య యూనిట్.

4) పాఠశాల/ఉన్నత విద్యను తాజాపరచడం

5) పారిశుద్ధ్యం

6) పైపుల ద్వారా నీటి సరఫరాను సమకూర్చడం

7) ఘన, ద్రవ రూప వ్యర్థాల నిర్వహణ

8) గ్రామ వీధులు,కాలువలు

9) వీధి దీపాలు

10) అంతర్గత గ్రామీణ రోడ్డు అనుసంధానం

11) ప్రభుత్వ రవాణా

12) డిజిటల్ అక్షరాస్యత

13) సేవల ఎలక్ట్రానిక్ డెలివరీ కోసం పౌర సేవల కేంద్రాలు

14) ఎల్పిజి కనెక్షను

**శ్రీ హన్మంత్ షిండే :–** అధ్యక్షా, మంత్రిగారికి ధన్యవాదాలు. శ్యాంప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్‌ను కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మిషన్ క్రింద జుక్కాల నియోజకవర్గంలో జుక్కల్ మండలాన్ని ఎంపిక చేయడం జరిగింది. ఈ మిషన్ క్రింద నాకు తెలిసిన సమాచారం ఏమంటే రాష్ట్రప్రభుత్వం వాటాగా 70శాతం ఇవ్వాలి. కేంద్రప్రభుత్వం 30శాతం ఇవ్వాలని తెలిసింది. బడ్జెట్ పుస్తకాల్లో చూస్తే 60శాతం రాష్ట్రప్రభుత్వం, 40శాతం కేంద్రప్రభుత్వం ఇవ్వాలని ఉంది. ఏది వాస్తవమనే విషయాన్ని మంత్రిగారు తెలియజేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ఒక్కొక్క క్లస్టర్ ప్రాజెక్టు ఖర్చు ఎంత, దానికి ప్రాతిపదిక కానీ, లిమిట్ కానీ ఉందా అనే విషయాన్ని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టులో ఏ మండలాన్ని అయితే ఎంపిక చేసుకోవడం జరిగిందో ఆ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే ఆస్కారం ఏమైనా ఉందా అనే విషయాన్ని తెలియజేయాలి. అంటే వ్యవసాయ రంగంలో మన రాష్ట్రప్రభుత్వం వ్యవసాయదారులకు కావలిసినంత కరెంటును ఇచ్చింది. మిషన్‌కాకతీయ క్రింద చెరువులన్నీ బాగుచేసి అన్ని విధాలుగా మనం సపోర్ట్ చేయడం జరుగుతుంది. వ్యవసాయ ఉత్పత్తులను స్టోర్ చేసుకోవడం కోసం దీని క్రింద గోడౌన్‌లు కానీ, కోల్డ్‌స్టోరేజీలకు ఏమైనా ఆస్కారం ఉందా అనే విషయాన్ని తెలియజేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

11.20 ఉ. పాడి పరిశ్రమ రంగాన్ని కూడా గ్రామీణ స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నందున, అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్లే అవకాశం ఏమైనా ఉందా? "RURBAN" అంటే రూరల్ ఏరియాల్లో అర్బన్ ఫెసిలిటీలను ప్రొవైడ్ చేయాలనే కాన్సెప్ట్ ఈ మిషన్ క్రింద ఉంది. కాబట్టి 4, 5 గ్రామాలను ఒక క్లస్టర్ క్రింద చేసి అక్కడ జాతీయ బ్యాంకులు ఏర్పాటు చేసే అవకాశం ఏమైనా ఈ మిషన్ క్రింద ఉందా అనే విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గారిని అడుగుతున్నాను. అభివృద్ధి అంటే గ్రామాల్లో సి.సి. రోడ్లు, డ్రెయిన్లు, ఆ గ్రామానికి బి.టి. రోడ్ల కనెక్టివిటీ అనే ఒక కాన్సెప్ట్ ప్రజల్లో ఉంది. ఆ విధంగా జుక్కల్ మండలాన్ని, ఈ మిషన్ క్రింద తీసుకున్న అన్ని గ్రామాలను శాచురేషన్ మోడ్‌లో అభివృద్ధి చేసే ఆస్కారం ఏమైనా ఉందా? అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి:–** పల్లెలను పట్టణాలుగా తీర్చి దిద్దాలనే ఉద్దేశంతో శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారు రూర్బన్ క్లస్టర్ స్కీమ్‌ను తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా మన ప్రభుత్వం నుంచి మొదటి దఫాగా, అదే విధంగా, రెండవ దఫాగా కొన్ని క్లస్టర్లను కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అలా పంపిన లిస్ట్‌లో మా దగ్గర నుంచి కూడా ఒకటి పంపితే బాగుంటుందనే ఆలోచన మాలో ఉంది. హెచ్.ఎమ్.డి.ఎ. పరిధిలో ఉన్న చౌటుప్పల్ మండలంలో ఉన్న అంకిరెడ్డి గూడెం అనే గ్రామానికి రాష్ట్రపతి అవార్డు రావడం జరిగింది. ఏ క్రైటేరియాతో ఈ క్లస్టర్లను పంపించడం జరుగుతోందో ఆ క్రైటేరియా క్రిందకు ఈ గ్రామం వస్తుందని నేను అనుకుంటున్నాను. కాబట్టి అంకిరెడ్డి గూడెం గ్రామాన్ని క్లస్టర్‌గా తీసుకొని, చౌటుప్పల్ మండలాన్ని మొత్తాన్ని కూడా ఈ పరిధి క్రిందకు చేర్చి అభివృద్ధి చేస్తే బాగుంటుందనే ఆలోచనతో, కనీసం మూడవ దశలో అయినా ఈ మండలాన్ని పంపించే విధంగా చూడాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అక్కడ వంద శాతం డిజిటల్ విద్య, ఐ.హెచ్.ఎస్.ఎల్.ఒ. కార్యక్రమం, అక్షరాశ్యత అన్నీ ఉన్నాయి. దీన్ని మిగతా డిపార్ట్‌మెంట్లతో కూడా అనుసంధానం చేసి పల్లెలుగా ఉన్న ప్రాంతాన్ని పట్టణాలుగా మారిస్తే బాగుంటుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి మంజూరు అయిన రూర్బన్ క్లస్టర్లు ఎన్ని? అవి మా ప్రాంతానికి వస్తే బాగుంటుందనే కోరికతో మంత్రి గారిని ఒక్కటే అడుగుతున్నాను. ఈ క్లస్టర్‌కు ఖర్చు ఎంత అవుతోంది? మిత్రుడు

చెప్పినట్లుగా అయ్యే ఖర్చులో 60 శాతం రాష్ట్రం నుంచి, 40 శాతం కేంద్రం నుంచి అనే దాని మీద క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. దాని క్రింద చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి గారు చెప్పినప్పటికీ ఇంకా వివరంగా తెలియజేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పై అంజయ్య:–** అధ్యక్ష, ఏ ప్రాతిపదికన ఈ రూర్బన్ క్లస్టర్లను ఎంపిక చేశారని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించిందా? లేదా కేంద్ర ప్రభుత్వమే డైరక్టుగా ఈ క్లస్టర్లను ఎంపిక చేసిందా? ట్రైబల్ ఏరియాలకు రూ.15 కోట్లు, ట్రైబలేతర ఏరియాలకు రూ.30 కోట్లు ఇచ్చే విధానం ఏదైనా ఉందా? అంతేకాకుండా ఆన్ గోయింగ్ వర్కుల మీద డబ్బులు ఖర్చు పెట్టమన్నారు. మిషన్ భగీరథ ఇంకా కొన్ని కార్యక్రమాలు నడుస్తున్నాయి. కాబట్టి వాటి కోసం ఈ డబ్బులను ఖర్చు పెడతారా? దీన్ని ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.కు టై అప్ చేయాలనుకుంటున్నారు. అలా చేయడం ద్వారా దీనిని ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయాలనుకుంటున్నారో గౌరవ మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను.

**శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:–** అధ్యక్ష, మీ ద్వారా మంత్రి గారికి ఒక సూటి ప్రశ్న. గతంలో ఈ రూర్బన్ పథకం క్రింద అవిభాజ్య పది జిల్లాలు ఉన్నప్పుడు, అవిభాజ్య ఖమ్మం జిల్లాలో ఒక మండలాన్ని సజెస్ట్ చేయాల్సిందిగా ఖమ్మం అర్బన్ మండలం, భద్రాచలం, బూర్గంపాడు ఈ మూడు మండలాలను కేంద్ర ప్రభుత్వం సజెస్ట్ చేసి, ఈ మూడు మండలాల్లో ఏదో ఒక మండలాన్ని రూర్బన్ పథకం క్రింద సెలెక్ట్ చేసి పంపించమని మా ఖమ్మం జిల్లా కలెక్టర్ గారికి పంపించడం జరిగింది. అందులో భద్రాచలం మండలం ఆంధ్రప్రదేశ్‌లోకి వెళ్లిపోయింది. బూర్గంపాడు మండలం మా ఖమ్మం జిల్లాలో లేదు. విభజన జరిగిన తరువాత కేవలం ఖమ్మం అర్బన్ మండలం మాత్రం మా ఖమ్మం జిల్లాలో ఉంది. అయితే కలెక్టర్ గారు దాని మీద ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా, జిల్లాల విభజన జరిగి, మొత్తం 31 జిల్లాలు ఏర్పడినందున వాటి దరిమిలా నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని దాన్ని వెనక్కు పంపించడం జరిగింది. మీ ద్వారా మంత్రి గారిని కోరేదేమిటంటే, గతంలో ఉన్న నా ఖమ్మం అర్బన్ మండలం, ఇప్పుడు రఘునాథపల్లి మండలం అయింది. గతంలో కేంద్ర ప్రభుత్వం పంపించిన ప్రతిపాదనల ప్రకారం ఖమ్మంలో ఉన్న రఘునాథపురం మండలానికి ఈ రూర్బన్ పథకం అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ జూపల్లి కృష్ణారావు:–** అధ్యక్ష, శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారి పేరు మీద ఈ రూర్బన్ మిషన్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశము, గ్రామీణ ప్రాంతంలో పట్టణ వసతులు కల్పించి, గ్రామీణ వాతావరణాన్ని మార్చాలనేది దీని ఉద్దేశము. దీనికి సంబంధించి ఇంతకు ముందే జవాబులు చెప్పిన విధంగా వివిధ కార్యక్రమాలు అంటే, త్రాగునీరు, పారిశుద్ధ్యం మొదలైనవి ఇందులో వస్తాయి. దీనికి సంబంధించి మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం 4 క్లస్టర్లను నిర్ణయించి పంపించడం జరిగింది. అందులో అల్లాపూర్, తాండూరు, వికారాబాద్ జిల్లా, రాయ్‌కల్ సంగారెడ్డి జిల్లా, జుక్కల్, చెర్లగుంట అశ్వాబాద్‌లను మొదటి దశలో నిర్ణయించడం జరిగింది. సుల్తానా బాగ్, పెద్ద పల్లి, నాగారం జయశంకర్ జిల్లా, వెన్నచర్ల నాగర్ కర్నూల్ జిల్లా, వీటికి రెండవ ఫేజ్‌లో ప్రపోజల్స్‌ను పంపించడం జరిగింది. దీనికి సెలక్షన్ క్రైటేరియా ప్రధానంగా 3, 4 అంశాలు ఉన్నాయి. అంటే ఆ పద్ధతిలో, ఆ ప్రాసెస్‌లో వీటిని సెలక్ట్ చేయడం జరుగుతుంది.

ట్రైబల్ పాపులేషన్ గ్రోత్ 35 శాతం అనేది ఒక ప్రాతిపదిక. లిటరసీ రేటు 35 శాతం కూడా ఒక ప్రాతిపదిక. ఫార్మ వర్క్ ఫోర్స్ పార్టిసిపేషన్ అనేది 30 శాతం. దీన్ని క్రైటేరియాగా తీసుకుని ఇందులో 50 సెంటర్ల ప్రపోజ్‌ను సెలక్ట్ చేయమని చెప్పడం జరిగింది. ఆ విధంగా సెలక్ట్ చేయడం జరిగింది. నాన్ ట్రైబల్స్‌కు సంబంధించి పాపులేషన్ గ్రోత్ 20 శాతం, రైజింగ్ ల్యాండ్ వాల్యూ 20 శాతం, నాన్ ఫార్మ వర్క్ ఫోర్స్ పార్టిసిపేషన్ 20 శాతం, ఎన్‌రోల్‌మెంట్ ఆఫ్ గర్ల్స్ ఇన్ సెకండరీ స్కూల్స్ 20 శాతం, percentage of households with bank accounts under Prime Minister's Jandhan Yojana ఇటువంటి నార్మ్స్ పెట్టుకొని ఆ నార్మ్స్ ప్రకారం సెలక్ట్ చేయడం జరిగింది. దీనికి సంబంధించి టోటల్ స్కీమ్ యూనిట్ కాస్ట్ ఎంత ఎలా అని అడిగారు. ఈ స్కీమ్ యూనిట్ కాస్ట్‌కు సంబంధించి అల్లాపూర్ రూ.163.92 కోట్లు. రాయ్‌కల్ రూ. 182 కోట్లు. జుక్కల్ రూ. 180.24 కోట్లు. చెర్లగుంట రూ. 135.56 కోట్లు. ఇందులో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక్క క్లస్టర్‌కు సంబంధించి రూ.30 కోట్లు కేటాయిస్తుంది. మొదటి ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ. 5.4 కోట్లు, మొత్తం రూ.18.9 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది.

ఈ మధ్యనే నారాయణ్‌ఖేడ్ నియోజక వర్గంలోని రాయ్‌కల్‌లో ఈ రూర్బన్ మిషన్ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది. దీనికి

సంబంధించి most of the funds అది మిషన్ భగీరథ, నరేగా ఫండ్స్, సెంట్రల్ మరియు స్టేట్ డిఫరెంట్ స్కీమ్స్ క్రింద కన్వర్ట్ చేసి గ్రామీణ ప్రాంతాల్లో ఈ యొక్క వసతులు కల్పించాలనే ఉద్దేశంతో జరుగుతోంది. ఇప్పటికే ఈ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. ఓవరాల్‌గా చూస్తే మొత్తం రూ. 662.3 కోట్లలో ఒక కన్వర్‌జెన్సీ కాకుండా ఒక యూనిట్ రూ.30 కోట్లు. ఇందులో నాలుగింటికి సంబంధించి రూ.105 కోట్లు అవుతుంది. ఇందులో again State and Central అంటే రూ.662 కోట్లలో కేంద్రం నుంచి మొత్తంగా రూ. 66 కోట్లు వస్తుంది.

11.30 ఉ. It amounts to about 10%. గతంలో కూడా పురా (Providing Urban facilities in Rural Areas) అనే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం హయాంలో ఉండేది. సరే అది ఏమైందో తెలియదు. ఈ స్కీమ్‌కు సంబంధించి ఫార్చునేట్‌గా గౌరవ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాల యొక్క పర్పస్ నెరవేరుతుంది. గ్రామీణ ప్రాంతాలలో శానిటేషన్, సిసిరోడ్స్, డ్రింకింగ్ వాటర్ సప్లై, వంద శాతం పవర్ సప్లై కావచ్చు. అలాగే ఎడ్యుకేషనల్‌కు సంబంధించి ఈ లక్ష్యం నెరవేరడానికి మాత్రం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జాతీయ రూ అర్బన్ లక్ష్యం ఏదైతే ఉందో మెజారిటీగా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా, స్కీమ్స్ ద్వారా ఈ లక్ష్యాలను నెరవేర్చే కార్యక్రమాలు చేస్తున్నాము.

గౌరవ సభ్యులు అడిగిన వాటికి క్లస్టర్ ఏ విధంగా చేస్తారనే దానికి సమాధానం చెప్పడం జరిగింది. గౌరవ షిండేగారు డెయిరీ, బ్యాంక్స్ గురించి అడగడం జరిగింది. డెయిరీ చేసుకోవచ్చు. గ్రామీణులలో వారి యొక్క ఆర్థికంగా ఎదుగుదల కోసం పరిపుష్టం చేయడం కోసం, శానిటేషన్ కోసం అంటే అర్బన్ ఫెసిలిటీస్ గ్రామాలలో ఉండాలని ఇస్తున్నాము. ఈ రెండింటిని కంబైన్ చేసి లక్ష్యాన్ని నెరవేర్చే కార్యక్రమం చేస్తున్నాము. సభ్యులు అంజయ్యగారు కూడా అడిగారు ఈ గ్రామాలను ఏ విధంగా తీసుకున్నారని అడిగారు. దానికి సమాధానం ఏ ప్రాతిపదికన అనేది చెప్పడం జరిగింది. అజయ్‌గారు ఖమ్మంలో రూరల్‌ను సెలక్ట్ చేస్తారా అని చెప్పడం జరిగింది. ప్రస్తుతం ఆల్‌రెడీ ఇప్పటికే ఆ క్రయిటేరియా ప్రకారం పంపడం జరిగింది. తరువాతి స్కీమ్‌లో వీటిని ఇంకో రూపంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ చేయడానికి చేస్తాము. వారిని కూడా satisfy చేయడానికి కార్యక్రమాలు చేస్తాము.

MR.SPEAKER: Question Hour is over. Now, Adjournment Motions…

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

శ్రీ కె. జానారెడ్డిగారు మరియు ఇతర సభ్యులు – పదవ తరగతి పరీక్షా ప్రశ్నాపత్రాల లీకేజ్ మరియు, మాస్ కాపీయింగ్ గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ జి. కిషన్‌రెడ్డిగారు , భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు మరియు ఇతర బిజెపి నాయకులపై పెట్టిన కేసుల గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ సున్నం రాజయ్యగారు ప్రభుత్వ శాఖలలో ఖాళీ పోస్టుల గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

MR.SPEAKER: Now Tea break for 15 minutes.

(The House then adjourned at 11.33 AM., for 15 minutes)

12.10 మ.

(The House re-assembled at 12.12 Noon with the Hon'ble Speaker in the Chair)

## 2017–2018 సం.పు వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ప్రతిపాదించబడినవి)

***MR. SPEAKER:*** Please resume your seats.

I request the Ministers concerned to move their respective Demands.

***ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2017-2018***

***SRI K. TARAKARAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT, INDUSTRIES & COMMERCE, INFORMATION TECHNOLOGY AND PUBLIC ENTERPRISES) (DEPUTIZING THE MINISTER FOR HOME, LABOUR AND EMPLOYMENT):*** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 625,57,97,000/- under Demand No. XX (20) – Labour and Employment."

***SRI A. INDRA KARAN REDDY (MINISTER FOR HOUSING, LAW & ENDOWMENTS):*** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.134,69,17,000/- under Demand No. XXVI (26) – Administration of Religious Endowments."

***SRI K. TARAKARAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT, INDUSTRIES & COMMERCE, INFORMATION TECHNOLOGY AND PUBLIC ENTERPRISES) (DEPUTIZING THE MINISTER FOR FOREST & ENVIRONMENT):*** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 331,60,57,000/- under Demand No. XX IX (29) – Forest, Science, Technology and Environment."

***SRI K. TARAKARAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT, INDUSTRIES & COMMERCE, INFORMATION TECHNOLOGY AND PUBLIC ENTERPRISES):*** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 985,14,79,000/- under Demand No. XXXVI (36) – Industries and Commerce."

"That the Government be granted a sum not exceeding Rs. 252,88,53,000/- under Demand No. XXXIX (39) – Information Technology and Communications."

"That the Government be granted a sum not exceeding Rs. 1,39,97,000/- under Demand No. XL (40) – Public Enterprises."

***SRI K. TARAKARAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT, INDUSTRIES & COMMERCE, INFORMATION TECHNOLOGY AND PUBLIC ENTERPRISES) (DEPUTIZING THE MINISTER FOR SCHEDULED TRIBE DEVELOPMENT, TOURISM AND CULTURE):*** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 331,60,57,000/- under Demand No. XXXVII (37) – Tourism, Art and Culture."

## కోత తీర్మానముల ప్రతిపాదన (అనుబంధం-1)

Smt. N. Padmavathi Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

అసంఘటిత రంగంల పనిచేస్తున్న అనేక మంది కార్మకులకు కనీస వేతనాల చెల్లిపు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించలేక పోతున్నందుకు నిరసనగా.

Sri Donthi Madhava Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న వివిధ కేటగిరీల పోస్టుల భర్తీకి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మహిళా కూలీలకు పురుష కూలీలతో సమానంగా వేతనాలను చెల్లించే ప్రక్రియను సమర్థవంతంగా అమలు పరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

రాష్ట్రంలో బి.డి. తయారీ రంగంలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలు సమర్థవంతంగా అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

రాష్ట్రంలో పెద్ద పెద్ద సూపర్ మార్కెట్లు, మరియు బట్టల దుకాణాల్లో పనిచేసే కార్మికులకు అనేక చోట్ల పనివేళలు మరియు కనీస వేతనాల చెల్లింపు చట్టాలు సక్రమంగా అమలు కానప్పటికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

రాష్ట్రంలోని పలు హోటల్స్ మరియు దుకాణాల్లో Child Labour తో పనిచేయిస్తున్నప్పటికి అట్టి సంఘటనల నియంత్రణకు ఎటువంటి చర్యలను తీసుకోనందుకు కారణంగా.

To reduce the allotment of Rs.625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రయివేట్ పరిశ్రమల్లో కార్మికులకు తక్షణ వైద్య అవసరాలకు సంబంధించిన సౌకర్యాల కల్పన లేనప్పటికీ ప్రభుత్వం ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri G. Kishan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

నిర్మల్ జిల్లా యందు హోళి విషయంలో ముస్లింలకు వ్యతిరేంగా పండుగ నిర్వస్తున్నారంటు అరెస్ట్ చేసినందుకు.

Sri Sunnam Rajaiah: Sir, I move:

To reduce the allotment of Rs.625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

జనగామ పట్టణంలోని 2వ వార్డు సూర్యాపేట రోడ్డులో గల ఏసిరెడ్డి గుడిసె వాసులకు పట్టాలిచ్చి గుడిసె వాసులను అదుకోవాలని కోరుతున్నా యివ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నా దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

తునికాకు సేకరిస్తూ మరణించిన లేదా అటవీ జంతువుల భారిన పడి నుండి మరణించిన వారి కుటుంబలను ఆదుకునేందుకు 5 లక్షలు, గాయపడ్డ వరికి 1 లక్ష రూపాయలు చెల్లించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

తునికాకు కూలీలకు పెండింగ్‌లో వున్న బోనస్ బకాయి వేల కోట్లు ఒక్క ఖమ్మం జిల్లాలో 70 కోట్లు యివ్వనందుకు నిరసనగా.

## DEMAND No. XXVI
## ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS

Smt. N. Padmavathi Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.134,69,17,000/- for Administration of Religious Endowments. Rs. 100/-

రాష్ట్రంలో జీర్ణావస్థలో ఉన్న అనేక పురాతన దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.134,69,17,000/- for Administration of Religious Endowments. Rs. 100/-

రాష్ట్రంలో అన్యాక్రాంతం అయిన వివిధ దేవాలయాలకు చెందిన భూముల స్వాధీనానికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Ch. Vamshichand Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.134,69,17,000/- for Administration of Religious Endowments. Rs. 100/-

రాష్ట్రంలోని దేవాలయ మరియు ధర్మాదాయ శాఖలో కాంట్రాక్ట్ మరియు out sourcing ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసులను క్రమ బద్ధీకరించేందుకు ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.134,69,17,000/- for Administration of Religious Endowments. Rs. 100/-

రాష్ట్రంలోని అనేక దేవాలయాల్లో ధూప, దీప నైవేద్య కార్యక్రమాలు సక్రమంగా అమలు పరచనందుకు నిరసనగా.

Sri Ch. Vamshichand Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.134,69,17,000/- for Administration of Religious Endowments. Rs. 100/-

రాష్ట్రంలోని దేవాదాయ, ధర్మదాయ అధీనంలోని అనేక సత్రాలలో మౌలిక సదుపాయాల పెంపుకు తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

SriG. Kishan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.134,69,17,000/- for Administration of Religious Endowments. Rs. 100/-

రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో డబల్ బెడ్ రూంలు కట్టిస్తామని చెప్పి కట్టించనందుకు.

## DEMAND No. XXIX FOREST, SCIENCE TECHNOLOGY AND ENVIRONMENT

Sri T. Ram Mohan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Science Technology and Environment Rs. 100/-

పారిశ్రామిక వ్యర్థాల కారణంగా GHMC పరిధిలోని అనేక నీటి వనరులు కలుషితం అవుతున్నప్పటికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Ch. Vamshichand Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Science Technology and Environment Rs. 100/-

రాష్ట్రంలోని అటవీ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా చెట్లు నరికివేత, కలప అక్రమ రవాణా వంటి సంఘటనలను అరికట్టలేక పోతున్నందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Science Technology and Environment Rs. 100/-

రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో హరితహారం కార్యక్రమం క్రింద నాటిన మొక్కల పర్యవేక్షణకు సరైన ఏర్పాట్లను చేయనందుకు నిరసనగా.

Sri Ch. Vamshichand Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Science Technology and Environment Rs. 100/-

G.H.M.C. పరిధిలోని పలు కర్మాగారాలు నిబంధనలకు విరుద్ధంగా వదులుతున్న విషవాయువుల కారణంగా పర్యావరణానికి హాని కలుగుతున్నప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Science Technology and Environment Rs. 100/-

రాష్ట్రంలోని అటవి శాఖకు చెందిన అనేక చెక్‌పోస్టులలో మౌలిక సదుపాయాల కొరత ఉన్నప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Science Technology and Environment Rs. 100/-

రాష్ట్రంలోని అటవిశాఖ పరిధిలో అనేక చెక్‌పోస్టుల నిర్వహణకు సంబంధించిన పర్యవేక్షణ లోపం ఉన్నప్పటికి ఎటువంటి చర్యలను తసుకోనందుకు నిరసనగా.

Sri Ch. Vamshichand Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Science Technology and Environment Rs. 100/-

రాష్ట్రంలోని వర్షాబావ పరిస్థితులు ఉన్న అనేక ప్రాంతాలలో సామాజిక అడవుల పెంపకానికి సంబంధించిన కార్యాక్రమాలను అమలు చేయనందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Science Technology and Environment Rs. 100/-

పొరుగు రాష్ట్రాల ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం కారణంగా ముంపుకు గురవుతున్న తెలంగాణా రాష్ట్రంలోని అటవీ భూముల పరిరక్షణకు మరియు ప్రత్యామ్నాయాలకు ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri G. Kishan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Science Technology and Environment Rs. 100/-

భువనగిరి యాదాద్రి జిల్లా పోచంపల్లి మండల పరిధిలోని కాలుష్య పరిశ్రమలపై చర్య తీసుకోనందుకు.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Science Technology and Environment Rs. 100/-

భువనగిరి యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలో గల పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టనందుకు.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Science Technology and Environment Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని మాడ్గుల మండలం, కొల్కుల పల్లి గ్రామ పరిధిలోని కాలుష్య పరిశ్రమలపై చర్య తీసుకోనందుకు.

Sri Sunnam Rajaiah: Sir, I move:

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Science Technology and Environment Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గం, వెంకటాపురం మండలం, సీతారాంపురం, తిప్పాపురం, ముత్తారం, కొత్తగుంపు గ్రామాల గిరిజనులు పోడు భూములను 30 సంవత్సారాలుగా సాగుచేసు కుంటున్న వారిపై ఫారెస్టు, పోలీసుల నిర్బంధాన్ని ఆపాలని విన్నవించుకున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Science Technology and Environment Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గం, చర్ల మండలం, సుందరయ్యకాలనీ, రామంజాపురం గిరజన గ్రామాల ప్రజలు 30 సంవత్సారాల నుండి పోడు సాగు చేస్తున్న గిరిజనులను వ్యవసాయం చేయకుండా భూములను ఖాళీ చేయాలని ఫారెస్తు, ఐ.టి.డి.ఎ అధికారులు బెదిరిస్తున్నారు. ఫారెస్టు ఐ.టి.డి. ఎ అధికారుల నిర్బంధాన్ని ఆపాలని విన్నవించుకున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Science Technology and Environment Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గం, వాజేడు మండలం, కొప్పునూరు గ్రామ పరిధిలో 7 గ్రామాల గిరిజనులు 40 సంవత్సరాల నుండి సాగు చేస్తూ గిరిజన యితర పేదలు 800 ఎకరాలు సాగుచేస్తున్న రైతులను భూముల నుండి ఖళీ చేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. రైతులు లిప్టు ఇరిగేషన్ స్కీం, బోరు మొటార్లు ఏర్పాటు చేసుకొని వ్యవసాయం చేస్తున్నారు అయినా అధికారులు భూములను ఖాళీ చేయాలని బెదిరిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Science Technology and Environment Rs. 100/-

గిరిజనులు సాగుచేస్తున్న పోడు భూముల పోడు సాగుదారులపై పెట్టిన కేసులు ఎత్తివేసి, ఫారెస్టు, పోలీసుల నిర్భంధాన్ని ఆపాలని కోరుతున్నా అటవీ హక్కుల చట్టాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

**DEMAND No. XXXVI**

**INDUSTRIES AND COMMERCE**

Sri Ch. Vamshichand Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs. 100/-

నిజాం షుగర్ కార్మాగారం పునరుద్ధరణకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs. 100/-

సిర్‌పూర్ – కగజ్‌నగర్‌లో కాగిత పరిశ్రమ బలోపేతానికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs. 100/-

రాష్ట్రంలో ఖాయిలా పడుతున్న అనేక చిన్న మధ్య తరహా పరిశ్రమల పునరుద్ధరణకు ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పరిశ్రమలలో కార్మిక చట్టాల అమలుకు సంబంధించిన ఉల్లంఘనలు జరుగుతున్నప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

Sri Ch. Vamshichand Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పరిశ్రమలు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నిభంధనల అమలుకు తిలోదకాలను ఇస్తున్నప్పటికి ఎంటువటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs. 100/-

రాష్ట్రంలోని పరిశ్రమల శాఖలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పరిశ్రమలలో ప్రమాదకరమైన ప్రదేశాలలో వృద్ధుల్లు, మహిళలను పనిచేయుస్తున్నప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Donthi Madhava Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs. 100/-

రాష్ట్రంలోని పలు పెద్ద పరిశ్రమలకు అనుబంధంగా చిన్న పరిశ్రమల స్థాపనకు తగిన ప్రోత్సాహకాలను అందించనందుకు నిరసనగా.

Dr. K. Laxman: Sir, I move:

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs. 100/-

For not releasing Library Cess due to City Central Library by GHMC in Musheerabad.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs. 100/-

For not sanctioning Community Hall at Bheema Maidan slum, Kavadiguda, Musheerabad.

Sri G. Kishan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs. 100/-

వరంగల్ నగరంలోని పారిశ్రామికవాడలో సరైన మౌలిక వసతుల కల్పన తేనందుకు/కల్పించనందుకు.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs. 100/-

వరంగల్ రూరల్ జిల్లా (సూచన) భీమదేవరపల్లి ఐరన్ ఒర్ ఆధారిత పరిశ్రమలు స్థాపించనందుకు.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs. 100/-

మల్కాజ్‌గిరి సఫిల్ గూడ ప్రాంతంలో స్ట్రీట్ లైట్స్ లేనందుకున 200/- తగ్గిస్తున్నాము.

Sri Sunnam Rajaiah: Sir, I move:

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో నిజాం షుగర్స్, సిర్పూర్ పేపర్ మిల్లు, తదితర అనేక ఖయిలా పరిశ్రమలను తెరిపించి ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ కార్మికులను పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs. 100/-

చేనేత, టెక్స్‌టైల్స్ రంగాలకు వేరువేరు పాలసీలను రూపొందించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించనందుకు నిరసనగా.

**DEMAND No. XXXVII**

**TOURISM, ART AND CULTURE**

Sri T. Jeevan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.93,73,12,000/- for Tourism, Art and Culture. Rs. 100/-

తెలంగాణ గ్రామీణ ప్రాంతానికి చెందిన కళల అభివృద్ధికి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,73,12,000/- for Tourism, Art and Culture. Rs. 100/-

రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల గురించి విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలను చేప్టనందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.93,73,12,000/- for Tourism, Art and Culture. Rs. 100/-

పర్యాటక రంగ విభాగంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించనందుకు నిరసనగా.

Sri T. Jeevan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.93,73,12,000/- for Tourism, Art and Culture. Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పర్యాటక ప్రాంతాలలో పార్యాటకులకు సరైన సౌకర్యాలను కల్పించలేనందుకు నిరసనగా.

Sri T. Jeevan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.93,73,12,000/- for Tourism, Art and Culture. Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పర్యాటక ప్రాంతాలకు సరైన రవాణా సౌకర్యాలను కల్పించేందుకు తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri G. Kishan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.93,73,12,000/- for Tourism, Art and Culture. Rs. 100/-

జనగాము జిల్లా పాలకుర్తి గ్రామంలో దేవాలయ సందర్శనకు వచ్చే పర్యాటకులకు సరైన వసతులు కల్పించనందుకు.

**DEMAND No. XXXIX**
**INFORMATION TECHNOLOGY AND COMMUNICATIONS**

Sri Ch. Vamshichand Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.252,88,53,000/- for Information Technology and Commerce

Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్‌నెట్ మరియు వైఫై సౌకర్యాన్ని కల్పించనందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.252,88,53,000/- for Information Technology and Commerce

Rs. 100/-

ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖల వ్యవహార కార్యకలాపాలను పూర్తి స్థాయిలో కంప్యూటరీకరణ చేయనందుకు.

Sri T. Ram Mohan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.252,88,53,000/- for Information Technology and Commerce

Rs. 100/-

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో I.T. వినియోగానికి సంబంధించిన అవగాహన సదస్సులను నిర్వహించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.252,88,53,000/- for Information Technology and Commerce

Rs. 100/-

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉచిత వైఫై మరియు ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.252,88,53,000/- for Information Technology and Commerce

Rs. 100/-

ప్రభుత్వానికి చెందిన అనేక వెబ్‌సైట్‌లలో అధికార తెలుగు భాషలో పూర్తి స్థాయిలో సమాచారాన్ని ఉంచనందుకు నిరసనగా.

Sri G. Kishan Reddy: Sir, I move:

To reduce the allotment of Rs.252,88,53,000/- for Information Technology and Commerce

Rs. 100/-

నిర్మల్ జిల్లాలో మార్కెట్ పరిధిలో రోడ్లు సరిగ్గా లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.252,88,53,000/- for Information Technology and Commerce

Rs. 100/-

నిర్మల్ జిల్లాలో ప్రధానమైన అన్ని ఏరియాల్లో సానిటేషన్ లేనందుకు నిరసనగా.

MR. SPEAKER; Cut Motions moved.

***MR. SPEAKER:*** Demands moved. Cut Motion Nos. 396 to 456 deemed to have been moved.

***MR. SPEAKER:*** The Bills will be taken up after Lunch. Amendments to Bills will be received upto 2.00 PM today.

**శ్రీ టి. హరీష్ రావు :–** అధ్యక్షా, నిన్నటి ఎడ్యుకేషన్, హెల్త్ అదే విధంగా మిగిలిన డిమాండ్స్ ఈరోజుకి స్విచ్ ఓవర్ అయ్యాయి. గౌరవ ప్రతిపక్షనాయకుల విన్నపం మేరకు ఇరిగేషన్‌కి సంబంధించిన డిమాండ్స్‌పైన నిన్న కూడా చర్చించుకున్నాము. కాబట్టి నిన్నటి డిమాండ్స్, ఈరోజు డిమాండ్స్ రెండింటి పైనా కలిపి డిస్కస్ చేస్తే బాగుంటుంది.

## 2017–2018 సం.పు వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ

మిస్టర్ స్పీకర్ : నిన్నటి, ఈరోజు డిమాండ్స్ రెండింటిపైనా కలిపి మాట్లాడండి.

**శ్రీమతి డి.కె. అరుణ :–** అధ్యక్షా, విద్యాశాఖకు సంబంధించిన పద్దులపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సమాజంలో మానవవనరులు, మానవవనరుల పెరుగుదల అదే విధంగా విద్య ద్వారా మానవ వనరులను పెంపొందించడమే కాకుండా, సమాజ రుగ్మతులను రూపుమాపడంలో విద్యకు మించినటువంటి ప్రత్యామ్నాయం లేదని భావించిన వారిలో నేను ఒకరిని. అధ్యక్షా, మానవవనరుల పెరుగుదలకు విద్య ఒక భూమిక. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యాప్తికి, విద్యా ప్రమాణాల పెరుగుదలకు, వివిధ ఉపపద్దుల కింద ఈ సభకు సమర్పించిన పద్దులపైన దృష్టిసారించే ముందు సమగ్ర విద్యా విధానం పైన చర్చ అవసరం అధ్యక్షా. 2014 ఎన్నికలకు ముందు ఈ రాష్ట్రంలో విద్యావ్యవస్థ పైన తెలంగాణ రాష్ట్ర సమితి, ప్రజల ముందు ఉంచినటువంటి ఎన్నికల హామీ పత్రం ప్రస్తావన లేకుండా ఉంటే, ఈ చర్చ అసంపూర్ణంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా కేజి టు పీజి ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అమలుపరుస్తామని అన్నారు.విశాల ప్రాంగణాలలో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తామన్నారు. నూతన యూనివర్శిటీలను నిర్మిస్తామని అన్నారు. పాఠ్యపుస్తకాలలో తెలంగాణ చరిత్ర, సంస్కృతి, భౌగోళిక అంశాలను చేర్చి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి టీ.ఆర్.ఎస్ పార్టీ నిర్ణయించిందని ఆ రోజు పేర్కొన్నారు. ప్రస్తుతమున్నటువంటి పరిస్థితులలో మనకు అనేక వనరులున్నాయి. విద్యార్థుల సమగ్ర వికాసానికి, కులమతాలకు అతీతంగా, వారు ఒకే చోట జీవించే విధంగా విద్యావ్యవస్థను రూపకల్పన చేస్తామని ప్రకటించారు. 15 ఎకరాల విశాల ప్రాంగణంలో 5–6 గ్రామాలకు ఒక పాఠశాల చొప్పున నెలకొల్పుతామని అన్నారు. మినిమమ్ 600 స్టూడెంట్స్‌ని మ్యాక్సిమమ్ వెయ్యి మంది స్టూడెంట్స్‌ని చేర్చుకొని, అటాచ్డ్ బాత్‌రూమ్స్, ప్లేగ్రౌండ్స్, రన్నింగ్ పార్క్స్, ఈతకొలనులు, పచ్చనిచెట్లు, పరిశుభ్రతతో క్రమశిక్షణకు మారుపేరుగా విద్యావ్యవస్థను నెలకొల్పుతామని ప్రకటించారు. అదే విధంగా ప్రతి నియోజకవర్గానికి ఒక పాలిటెక్నిక్ కాలేజ్, ప్రతి జిల్లాకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజ్‌ని నెలకొల్పుతామని ఎన్నికల హామీలో పేర్కొన్నారు. ప్రజలు ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి ఈ ప్రభుత్వానికి అధికారాన్ని అప్పజెప్పారు. కాని, గడచిన మూడు సంవత్సరాలలో ఈ దిశగా చేపట్టినటువంటి చర్యలు శూన్యమని చెప్పడానికి బాధ పడుతున్నాను. వివిధ స్థాయిలలో ఉన్నటువంటి నూతన విద్యావిధానంపైన చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ రకంగా గారడీ చేయడం తప్ప నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. స్వయంగా ముఖ్యమంత్రి గారే, కేజి టు పీజి పథకం తప్ప మిగిలిన ఎన్నికల హామీలను నెరవేర్చడం ప్రారంభమైనదని ప్రకటించడాన్ని బట్టి చూస్తే, తెలంగాణ రాష్ట్రంలో నేటివరకూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అన్న చందంగా ఉంది.

**12.20 మ.** రాష్ట్రంలో గత ప్రభుత్వమే ప్రారంభించిన రెసిడెన్షియల్ పాఠశాలల సంఖ్యను పెంచి కేజి టు పీజిలో భాగంగా ఈ విద్యా సంస్థలను నెలకొల్పబోతున్నాము. సమాజంలోని నూతన పాఠశాలలను మా పార్టీ తరపున నేను పూర్తిగా స్వాగతిస్తున్నాను. గత ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం కేజి టు పీజి విద్యా సంస్థల ఏర్పాటును ఈ ప్రభుత్వం మర్చిపోయిందనే విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను. ఒక మినిస్టర్, ఒక కలెక్టర్, ఒక అటెండర్ ఎవరి పిల్లలైనా ఆ పాఠశాలలోనే చదివే విధంగా ఏర్పాటు చేస్తామని చెప్పిన మాటను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కేజీ టు పీజిలో భాగంగా ప్రారంభించిన పాఠశాలలన్నీ విద్యాశాఖకు గానీ, విద్యా శాఖ మంత్రిగారికి గానీ సంబంధం లేని విషయాన్ని తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో మొత్తం పాఠశాలలు 25,966 ఉంటే వాటిల్లో ఈరోజుకు కూడా 17,332 పాఠశాలల్లో ఇంకా టాయిలెట్లు లేవు. అదే విధంగా 11,334 పాఠశాలల్లో ప్లే గ్రౌండ్లు లేవు. 16వేల పాఠశాలల్లోని టాయిలెట్లకు ఇంకా నీటిసౌకర్యం లేదు. అదే విధంగా 2415 పాఠశాలలో ఇప్పటికీ పవర్ సప్లై లేదు. 1349 ప్రైమరీ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 3,144 సెకండరీ

పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 444 MEO పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 44 డెప్యూటీ డి.ఇ.ఓల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికి కూడా 40 నుంచి 50 శాతం మంది పిల్లలకు తెలుగులో చదవడం గానీ రాయడం గానీ రాని పరిస్థితి ఉన్నది. 70 శాతం మంది పిల్లలకు ఇంకా ఇంగ్లీష్‌లో రాయడం, చదవడం రాని పరిస్థితి ఉన్నది. అదే విధంగా తరగతి గదులను చూస్తే 33 వేల తరగతి గదులలో కూర్చునే పరిస్థితి లేకుండా ఉన్నది. అదే విధంగా 23,749 క్లాస్ రూములు గత మూడు సంవత్సరాల నుంచి వాడుకలో లేని పరిస్థితి ఉన్నది.

దేశ వ్యాప్తంగా అక్షరాస్యతా శాతం చూస్తే మనం 25వ స్థానంలో ఉన్నాము. జాతీయ స్థాయిలో జాతీయ సగటు 74.4% ఉంటే మన రాష్ట్ర అక్షరాస్యత 66.46 శాతంగా ఉన్నది. దీనిని దృష్టిలో ఉంచుకుని పాఠశాల విద్యకు నిధుల కేటాయింపు పెద్దయెత్తున చేపట్టడమే కాకుండా సంస్థాగతమైన మార్పులు వ్యవస్థాపక సౌకర్యాలకు పెద్దయెత్తున చేపట్టాల్సి ఉంది. కానీ ఆ దిశలో చర్యలు చేపట్టలేదని చెప్పడానికి నేను బాధ పడుతున్నాను. నిర్వహణా వ్యయం రూ.8157 కోట్లు, అభివృద్ధి వ్యయం రూ. 2058 కోట్లు అంటే, మొత్తం రూ.10,215 కోట్లు మాత్రమే పాఠశాల విద్యకు కేటాయించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా గణాంకాలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలు మొత్తం 25,966 ఉంటే దాంట్లో 28 లక్షలా 33 వేల 69 మంది విద్యార్థులున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో 11 లక్షలా 732 ఉంటే, వాటిలో 30 లక్షలా 33వేలా 717 మంది విద్యార్థులున్నారు. అంటే ప్రైవేట్ పాఠశాలల్లోనే విద్యార్థులు ఇంకా ఎక్కువ శాతం మంది చదువుతున్నారంటే దాని పరిస్థితిని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకురాదల్చాను.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తీసుకొస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకు ఆవైపు ప్రయత్నమే చేయలేదు. ఎన్‌రోల్‌మెంట్ పర్సెంటేజీకి సంబంధించి 2011లో 50.10% ఉంటే 2015కు వచ్చేసరికి 40.06 అయింది. 2011లో ప్రైవేట్ పాఠశాలల్లో 49.90 ఉన్న పర్సెంటేజీని 2015కు వచ్చేసరికి 53.94 అయింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్పోరేట్ పాఠశాలలను రాష్ట్రం నుంచి పారదోలుతామని చెప్పారు. కానీ ఇప్పుడు పరిస్థితి చూస్తుంటే దానికి విరుద్ధంగా ఉన్నది. గత సంవత్సరాన్ని పరిశీలిస్తే DSC స్టాటిస్టిక్స్ ప్రకారంగా 2016-17 సంవత్సరంతో పోల్చుకుంటే 2017-18 సంవత్సరానికి వచ్చేసరికి 54,449 మంది విద్యార్థుల ఎన్‌రోల్‌మెంటు తగ్గింది. గత సంవత్సరం 24 లక్షలా 12వేలా 84 మంది విద్యార్థులు ఎన్‌రోల్‌మెంటు అయితే ఈ సంవత్సరం 23 లక్షలా 57 వేలా 615 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో ఎన్‌రోల్‌మెంటు చేసుకున్నారు. ఇదంతా చూస్తుంటే చాలా ఆందోళనకరంగా ఉన్నదని తెలియజేస్తున్నాను. ఎన్‌రోల్‌మెంటు తగ్గడానికి గల కారణాలను గౌరవ మంత్రిగారు వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం లేకపోవడం వంటి కారణాలను వివరించారు. కానీ వాటికి సంబంధించి నిర్దిష్టమైన చర్యలు ఏ రకంగా తీసుకుంటుందనేది తెలియజేయాలని కోరుతున్నాను.

ఒక్కొక్క విద్యార్థిపైన రూ.37,538 మనం ఖర్చు పెడుతున్నాము. కానీ ఆ మేరకు మాత్రం రిజల్ట్స్ రావడం లేదు. కేంద్రప్రభుత్వ పథకాలైన మధ్యాహ్న భోజన పథకం గానీ సర్వశిక్షా అభియాన్ గానీ రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ గానీ మోడల్ స్కూల్స్ వంటి వాటన్నింటికి సహాయం అందిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యను నిర్లక్ష్యం చేస్తోందనే భావన సర్వత్రా వ్యక్తమవుతున్నది.

భాషా పండితులకు సంబంధించిన పోస్టులు చాలావరకు ఖాళీలున్నాయి. 6వేలకు పైగా భాషా పండితుల పోస్టులు అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంటే కేవలం 487 పండిట్‌లు, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేశారు. దీనివల్ల భాషా నైపుణ్యంలో కూడా విద్యార్థులకు పూర్తిస్థాయిలో అన్యాయం జరుగుతున్నది. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషను బోధించడానికి అర్హత కలిగిన భాషాపండితుల నియామకాలను వెంటనే చేపట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా డ్రాయింగ్ టీచరు, క్రాఫ్ట్ టీచర్లను కాంట్రాక్టు బేసిస్‌లో తీసుకుంటున్నారు. వాటిని కూడా శాశ్వత ప్రాతిపదికన చేపట్టడానికి ప్రత్యేక డిఎస్‌సిని నిర్వహించాలని కోరుతున్నాను. కంప్యూటర్ విద్యకు సంబంధించి ప్రత్యేకమైన టీచర్లు లేక గత సంవత్సరం నుంచి కంప్యూటర్ విద్య మొత్తం కుంటుపడి పోయింది.

**12.30 మ.** అనేక పాఠశాలల్లోని కంప్యూటర్లు నిరుపయోగంగా మారిపోయాయి. కంప్యూటర్ టీచర్ల నియామకాలను మరియు అన్ని పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లను పునరుద్ధరించాలని, విద్యుత్ కనెక్షన్లు లేని 2115 పాఠశాలల్లో గల కంప్యూటర్స్‌ని, రేడియోలను, టేప్‌రికార్డులను ఉపయోగించు కోవడానికి ప్రతి పాఠశాలకు ఉచిత విద్యుత్‌ని అందించాలని కోరుతున్నాను. పాఠశాలల్లో నాణ్యమైన బోధన లభించాలంటే పూర్తి స్థాయిలో మౌలికసదుపాయాలతోబాటుగా పూర్తి స్థాయిలో అర్హులైన ఉపాధ్యాయులు కూడా ఉండాలి.

(బెల్)

అధ్యక్షా, నేను రాజకీయాల గురించి మాట్లాడటం లేదు, విమర్శించడం లేదు, కేవలం సబ్జెక్టుగురించే మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్: సమయాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలి. ఇప్పటికే 15 నిమిషాలు అయింది. ఐదు నిమిషాల్లో ముగించండి.

**శ్రీమతి డి.కె. అరుణ:–** అధ్యక్షా, అర్హులైన లక్షలాది మంది నిరుద్యోగులు ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ కోసమై ఎదురు చూస్తున్నప్పటికీ డీఎస్సీని నిర్వహించడానికి ప్రభుత్వానికి చేతులు రావడం లేదు. హేతుబద్ధీకరణ, కేంద్ర ప్రభుత్వ నూతన మార్గదర్శకాల పేరుతో డీఎస్సీని నిర్వహించడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు. మూడు సంవత్సరాలుగా లక్షలాది మంది నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నప్పటికీ, మరోవైపు ఉపాధ్యాయులు లేక పాఠశాలలు మూతపడుతున్నప్పటికీ, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం 30 నెలల కాలంలో డీఎస్సీ అభ్యర్థులకు 300 ప్రకటనలు చేసింది. జూన్ నాటికి టీచర్లను భర్తీ చేస్తామని, కొత్త ఉపాధ్యాయులు వస్తున్నారని ముఖ్యమంత్రి గారు కూడా సభలో చెప్పడం జరిగింది.

అనేక సందర్భాల్లో డీఎస్సీ గురించి చెప్పినప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్ల గ్రామీణ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోవడం, పెద్ద ఎత్తున ఖాళీలు ఉండటం వల్ల ప్రాథమిక విద్యలో వెనకబడి నాణ్యత లేకుండా పోతోంది. తెలంగాణ ఉద్యమం పీక్ మూమెంట్‌లో ఉన్న సమయంలోనూ, డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని మా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకూ ఈ నోటిఫికేషన్లను వేయకూడదని, రాష్ట్రం వచ్చిన తరువాత మనమే వాటిని భర్తీ చేసుకోవాలనే పట్టుదలతోనే ఆ రోజు విడుదల చేయలేదు. ఒకవైపు క్వాలిటీ ఎడ్యుకేషన్, మరోవైపు రెసిడెన్షియల్ స్కూల్స్ అని చెబుతున్నారు. కానీ, ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలైనప్పటికీ, డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఎందుకు వేయడం లేదు? రెసిడెన్షియల్ స్కూల్స్ అని చెబుతున్నప్పటి నుంచి డీఎస్సీని నిర్వహించకపోవడం వల్ల డే స్కాలర్ పాఠశాలలు మూతపడుతాయనే వార్తలు వస్తున్నందున ఉపాధ్యాయులు ఆందోళనలో ఉన్నారు.

గురుకుల పాఠశాలల్లో 2200 పోస్టుల భర్తీకై నోటిఫికేషన్‌ను సరిగా జారీ చేయనందున ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేశారు, డీఎస్సీ నోటిఫికేషన్ వేయకుండా ఆలస్యం చేస్తున్నారు. ఈరోజు గురుకుల పాఠశాలల్లో టీచర్లను నియమించడానికి నోటిఫికేషన్ వస్తున్నందున సాధారణ డీఎస్సీ లేదనే ఆందోళన చాలా మంది అభ్యర్థుల్లో వస్తోందని మనవి చేస్తున్నాను. 2014వ సంవత్సరం వరకు 879 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. కానీ, మొన్న ముఖ్యమంత్రిగారు సభలో మాట్లాడుతూ, 69 రెసిడెన్షియల్ పాఠశాలలే ఉన్నాయని, ఇంతవరకు ఏమీ జరగలేదనే విధంగా మాట్లాడారు. 2014వ సంవత్సరం వరకు సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు-139, ట్రైబల్ వెల్ఫేర్-97, బిసి వెల్ఫేర్-74, కస్తూర్బగాంధీ-380, అదే విధంగా మోడల్‌స్కూల్స్-194 ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నాలుగైదు గ్రామాలకు కలిపి 15 ఎకరాల విస్తీర్ణంలో ఒక గురుకుల పాఠశాలను(మైక్ కట్ చేయబడింది)

**మిస్టర్ స్పీకర్:–** రెండు నిమిషాల్లో పూర్తి చేయండి.

**శ్రీమతి డి.కె. అరుణ:–** అధ్యక్షా, ఉన్నత విద్య, యూనివర్సిటీ విద్య గురించి మాట్లాడాల్సి ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 529 గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తున్నామని కొన్ని ట్రైబల్ వెల్ఫేర్, కొన్ని సోషల్ వెల్ఫేర్ మరియు కొన్ని బిసి రెసిడెన్షియల్ పాఠశాలలకు అనుమతి ఇచ్చారు. నా నియోజకవర్గంలో శాంక్షన్ ఇచ్చిన సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలకు భవనాన్ని ఏర్పాటు చేయలేదు మరియు ఆ పాఠశాలను ప్రారంభించలేదు. ఈ సంవత్సరం శాంక్షన్ ఇచ్చిన బిసి రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలను ఇమ్మీడియెట్‌గా ఆ మండలంలో ప్రారంభించడానికి కావాల్సిన భవనం కానీ ఇతర అనుకూల పరిస్థితులు లేవు. ఈ సంవత్సరం పాఠశాలను ప్రారంభించాలంటే ప్రవేశాలకై ప్రకటన కూడా ఇవ్వాలి.

**మిస్టర్ స్పీకర్:–** ప్లీజ్ కంక్లూడ్. సమయాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలి కదా.

**శ్రీమతి డి.కె. అరుణ:–** అధ్యక్షా, సబ్జెక్టే మాట్లాడుతున్నాను. గ్రామ స్థాయిలో పాఠశాలల పరిస్థితి గురించి మంత్రి గారికి తెలియాలి. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మోడల్ స్కూల్స్‌ని శాంక్షన్స్ ఇచ్చిన సమయంలో భవనాలను, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు అన్నిరకాల సదుపాయాలను కేటాయించి, ప్రవేశాలను చేపట్టడం జరిగింది. మారుమూల గ్రామాల్లోని రైతుల, పేదవర్గాల పిల్లలు మోడల్ స్కూల్స్ ద్వారా ఆంగ్ల మాధ్యమంలో విద్యాభ్యాసం చేస్తున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఇంకా బాగా చేస్తుందంటే అందరూ ఆశపడ్డాము. తెలంగాణలో లిటరేసీ రేటు, విద్యా ప్రమాణాలు పెంచేందుకు అన్నిరకాల సదుపాయలను కల్పిస్తూ పాఠశాలలనుఏర్పాటు చేయాలని కోరుతున్నాను. భవనాలు,

ఉపాధ్యాయులు, సిబ్బంది మొదలైన కనీస సదుపాయాలు లేకుండా పాఠశాలలకు శాంక్షన్స్ ఇవ్వడం,

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్: సమయాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలి కదా.

శ్రీమతి డి.కె. అరుణ: అధ్యక్షా, ఇన్ని సార్లు ఆటంకం ఏర్పడం న్యాయం కాదు. మాకేనా సమయ పాలన.

మిస్టర్ స్పీకర్: సమయ పాలన ముఖ్యమని గుర్తు చేస్తున్నాను. అందరి విషయంలోనూ ఒకే వైఖరి ఉంటుంది. రెండు నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీమతి డి.కె. అరుణ: అధ్యక్షా, నాకు పది నిమిషాలు కావాలి. మానపాడు మండలం మరియు మరో మండల రెసిడెన్షియల్ స్కూల్స్ గట్టు గురుకుల పాఠశాలలోనే పని చేస్తున్నాయి. ఈరోజు మైనారిటి రెసిడెన్షియల్ హాస్టల్‌ను ఏర్పాటు చేయటకై వసతి లేనందున ఒక హాస్టల్‌లోని పిల్లలను వేరే హాస్టల్‌కి పంపించి అక్కడ మైనారిటి రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభించాము. రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించడానికి ముందే భవనాలు, స్టాఫ్ మరియు పూర్తిస్థాయి మౌలికవసతులు కల్పించిన తరువాతనే ప్రవేశాలను చేపట్టినప్పుడే నాణ్యమైన విద్యను అందించాలనే మన లక్ష్యం నెరవేరుతుందని మనవి చేస్తున్నాను.

12.40 మ. 12.50 మాట్లాడితే గతంలో మీరేమి చేశారని, ఎన్ని స్కూళ్లు ఇచ్చారని, గతం గురించి మాట్లాడతారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చి మూడేళ్లు అయ్యింది. దయ చేసి గతం గురించి మాట్లాడ్డం మానేసి మనం ఏం చేయాలనే విషయం మాట్లాడితే బాగుంటుంది. మరో రెండు సంవత్సరాల తర్వాత మీరు ఓడిపోయిన రోజు ఇక్కడ కూర్చుని మాట్లాడితే, మేము కూడా అదే విషయం చెప్పాల్సి వస్తుంది. అది సరైనది కాదు.

(మైక్ కట్ చేయబడింది.)

(సభ్యురాలు డి.కె. అరుణ గారు మాట్లాడేందుకు అవకాశం అడిగారు.)

**MR. SPEAKER :-** Last one minute.

**శ్రీమతి డి.కె. అరుణ :-** అధ్యక్షా, ఇంకా పూర్తి కాక ముందే మైక్ కట్ చేస్తే ఎలా? మన దగ్గర మొత్తం 406 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వాటిలో 246 కాలేజీల్లో ప్రిన్సిపాల్స్ లేరు. మీరు అధికారంలోకి రాక ముందు ఇచ్చిన పాత కాలేజీలు గాని, మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన కొత్త కాలేజీల్లో గాని ఇప్పటి వరకు స్టాఫ్ లేరు. అందరూ కాంట్రాక్ట్ ఉద్యోగులే పని చేస్తున్నారు. పూర్తి స్థాయిలో జూనియర్ కళాశాలల్లోని స్టాఫ్‌ను భర్తీ చేయాలని కోరుతున్నాను. చాలా కాలేజీలకు భవనాలు కూడా లేవు కాబట్టి, భవనాల నిర్మాణం కూడా చేపట్టాలని కోరుతున్నాను. డిగ్రీ కాలేజీలకు కూడా భవనాలను ఏర్పాటు చేయాలని, భవనాలు లేకపోతే మనకు ఫండ్స్ రావడంలో ఇబ్బంది ఉంటుందనే విషయం మంత్రి గారికి తెలిసిందే. వెనువెంటనే ఆ కాలేజీలకు భవన నిర్మాణాలు చేపట్టాలని కోరుతున్నాను. టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయానికి వస్తే ........

(మైక్ కట్ చేయబడింది.)

(సభ్యురాలు డి.కె. అరుణ గారు మాట్లాడేందుకు అవకాశం అడిగారు.)

**Mr. Speaker:** Mozam Khan garu.

**SRI MOHD. MOZAM KHAN:** Mr. Speaker, Sir, I speak on the batch of Demands relating to School Education, Higher Education, Technical Education, Sports & Youth Affairs and Medical and Health Services.

Sir, for School Education the total allocation in the State Budget for the financial year is Rs. 10,215 crores. However, almost 80 per cent of the allocation for School Education goes towards establishment expenditure of Rs. 8,157 crores such as salaries and allowances of the staff and office expenses. The scheme expenditure will account for only 20 per cent ie, Rs. 2,058 crores.

A big share of the establishment and scheme expenditure is allotted for the schools run by the Government and the local bodies such as Mandal and Zilla Praja Parishads.

The latest details show that there are 41,337 schools in the State and almost 29,605 are run by the Government and the local bodies. There are 11,732 private schools also.

The total enrolment is 58 lakhs in all the schools including 28 lakhs in Government and local body schools and 30 lakhs in private schools. The average number of students comes to only 90 per cent Government and local body schools compared to 258 private schools.

**శ్రీ కె. జానా రెడ్డి :-** అధ్యక్షా, అరుణ గారికి మూడు నిమిషాలు సమయం ఇవ్వండి. సభ్యురాలు మిగిలిన విషయాలను చెప్పి పూర్తి చేస్తారు.

**మిస్టర్ స్పీకర్ :–** జానా రెడ్డి గారూ, వారికి రిపీటెడ్‌గా నాలుగు సార్లు అప్పీల్ చేస్తూనే, ఒకట్రెండు సార్లు మైక్ కట్ చేసినప్పటికీ మరల అదే కంటిన్యుయేషన్‌లో మాట్లాడడం సరైనది కాదు. అరుణ గారూ, రెండు నిమిషాల్లో పూర్తి చేయండి.

**శ్రీమతి డి.కె. అరుణ:–** అధ్యక్షా, టెక్నికల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి చాలా కాలేజీలు మూత పడడం వలన మన విద్యార్థులు వేరే రాష్ట్రాలకు వెళ్లిపోతున్న పరిస్థితి ఏర్పడుతోంది. ఎమ్.సెట్‌లో ర్యాంక్ పొందిన తెలంగాణ విద్యార్థులకు సీట్లు కేటాయించిన తర్వాత ఇంకా లెఫ్ట్-ఓవర్ సీట్లు ఉంటే ఎ-కేటగిరీ క్రింద ఆయా కాలేజీల్లో అడ్మిషన్లు తీసుకోవడం కోసం వేరే రాష్ట్రాల విద్యార్థులకు కూడా వెసులుబాటు కల్పించాలని కోరుతున్నాను. ప్రస్తుతం మేనేజ్‌మెంట్ కోటాలోనే అడ్మిషన్ విధానం కొనసాగుతోంది. కాబట్టి, మిగిలిపోయిన సీట్లను మేనేజ్‌మెంట్ విధానంలో అయినా సరే వేరే రాష్ట్రాల విద్యార్థులను జాయిన్ చేసుకోవాలని కోరుతున్నాను.

యూనివర్సిటీల్లో ఆలస్యంగా వైస్ ఛాన్స్‌లర్లను నియమించారు. ఇప్పటికీ ఖాళీగా ఉన్న దాదాపు 2527 వేకెన్సీలను భర్తీ చేయాలని కోరుతున్నాను. మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎప్పుడు చేస్తారు, ఎక్కడ చేస్తారనే విషయం మంత్రి గారు తెలపాలని కోరుతున్నాను. 14లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ అందకుండా ఉండే పరిస్థితి ఉంది. దాదాపు రూ.5వేల కోట్ల బకాయిలు ఉన్నాయి. ఈ సంవత్సర బడ్జెట్‌లో రూ.19వందల కోట్లు మాత్రమే పెట్టారు. ఇప్పటి వరకు ఉన్న బకాయిలే రూ.5వేల కోట్లు ఉన్నప్పుడు బడ్జెట్‌లో రూ.19వందల కోట్లు మాత్రమే పెడితే ఏ విధంగా ఫీజు బకాయిలను తీరుస్తారు? మార్చ్ 31వ తేదీ లోపు 2016-17 విద్యా సంవత్సరానికి తప్ప మిగిలిన బకాయిలన్నీ చెల్లించేస్తామని గత సమావేశాల్లోనే ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటను ఒకసారి గుర్తు చేస్తున్నాను. ఆ ఫీజు బకాయిలను చెల్లించారా లేదా అనే విషయం తెలపాలి. గద్వాల నియోజకవర్గంలో ముస్లిం కుటుంబాలు ఎక్కువ ఉన్నాయి కాబట్టి, ఒక ఉర్దూ మీడియం జూనియర్ కాలేజీని గద్వాలకు శాంక్షన్ చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. రెసిడెన్షియల్ స్కూళ్లపై మంత్రి గారు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నాను. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా వందల స్కూళ్లను శాంక్షన్ చేస్తోంది. సంతోషం. కానీ, ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసిన తర్వాత అడ్మిషన్లు టేకప్ చేయాల్సిందిగా నేను మనవి చేస్తున్నాను.

హెల్త్ విషయానికి సంబంధించి అన్ని జిల్లా కేంద్రాల్లోని ఏరియా ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా తీర్చిదిదుతామని అన్నారు. మా గద్వాల కూడా జిల్లా కేంద్రం అయ్యింది. మా జిల్లా కేంద్రంలో ఉన్న ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతూ, ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేస్తూ ఒక మెడికల్ కాలేజీకి ఒక ఇంజనీరింగ్ కాలేజీకి కూడా శాంక్షన్ ఇవ్వాలని కోరుతున్నాను.

SRI MOHD. MOZAM KHAN: Sir, the reason for higher enrolment in private schools compared to Government run schools is the perception among the people that the Government schools lack basic facilities and sufficient staff.

In reality the conditions in private schools are not up to the mark and they may not have the basic facilities and sufficient trained staff.

Only the residential schools and the model schools run by the Government have better facilities.

The gender disparities persist in rural areas, particularly among the SCs, STs, BCs and Minorities. Significant gaps are visible in enrolment of girls at the upper primary and secondary levels as compared to boys.

Incidentally, there are single classroom and single teacher schools also, which mean that all the children of all primary classes have to sit in a single classroom and a single teacher has to teach the children of all the primary classes.

A number of Government and even private schools do not have boys and girls toilets, water supply, electricity, playground facility, boundary wall etc. The Government is providing these facilities under Sarva Siksha Abhiyaan and other schemes. However, higher allocations shall be provided to ensure that all these schools get these facilities at the earliest so that the retention rates in these schools can go up and the drop-out rate is reduced.

Our Party welcomes the initiatives of the TRS Government for establishment of the residential schools for minorities and backward classes in addition to the SCs and the STs. From next year 201 minority residential schools and 119 B.C residential schools will be functioning.

I would request the Government to take all steps for construction of hostel and school buildings for these residential schools so that they are on par with and even better than prestigious private schools.

We thank the Deputy Chief Minister, Kadiam Srihari Sahib for launching a new initiative by

seeking financial support of the city legislators for upgrading the infrastructural facilities in Government schools in Hyderabad District.

Sir, as you are aware, the City MLAs have contributed one crore rupees each from their Constituency Development Fund for Government schools and the Deputy Chief Minister Sahib has provided matching grant of one crore rupees from Education Department and one crore rupees from the Government taking the total amount to Rs. 3 crores per Constituency.

Another factor affecting the functioning of the Government and the local body schools is the large number of vacancies of teachers and non-teaching staff. There are scores of vacancies of teachers, especially in the Urdu medium schools and these remain unfilled for many years.

I would urge the Deputy Chief Minister Sahib to constitute the new District Selection Committees for filling up vacancies of teachers and a special DSC for recruitment of Urdu teachers. The services of Vidya volunteers also need to be regularized.

The budgetary allocation for higher education in the coming year is Rs. 2,110 crores including Rs. 846 crores for Universities, Rs. 635 crores for Intermediate Education and Rs. 625 crores for Collegiate Education.

I compliment the Chief Minister Sahib for organizing the Centenary celebrations of Osmania University on a grand scale. I also compliment the Government for sanctioning Rs. 200 crores for the Centenary celebrations of Osmania University including construction of a centenary block.

The State has 404 Government Junior Colleges and 130 Government Degree Colleges. I thank the Chief Minister Sahib for sanctioning two new Government degree colleges at Falaknuma and Chanchalguda from the coming academic year.

Our Party, AIMIM, has been requesting for opening three degree colleges in the Old City and the Government had sanctioned the new degree college for women at Golconda in October, 2014. A G.O has been issued in February this year for starting the degree colleges at Falaknuma and Chanchalguda.

صاحب! میں خاص طور پر ایک چیز منسٹر صاحب کے سامنے رکھنا چاہ رہا ہوں کہ ایم آئی ایم پارٹی اور ہمارے فلور لیڈر اکبرالدین اویسی صاحب کی نمائندگی پر حکومت نے ڈگری کالجس sanction کیا ہے۔ پرانے شہر کے ڈگری کالجس میں جو داخلے ہونے والے ہیں، وہ online کے ذریعہ ہونے والے ہیں۔ اور online کے ذریعہ وہاں پر جو بچے داخلہ لے رہے ہیں، تقریباً سکندرآباد اور دور دور کے طلباء یہاں داخلہ لے رہے ہیں۔ اور یہاں پرانے شہر کے جو بچے پڑھنا چاہ رہے ہیں، ان کی سہولت کے واسطے مجلس کی نمائندگی پر جو ڈگری کالج کھولا جا رہا ہے، اس میں یہاں کے طلباء کو داخلہ نہیں مل رہا ہے، دور کے علاقوں میں داخلہ مل رہا ہے۔ میں ہمارے منسٹر صاحب سے خاص طور پر گزارش کرنا چاہ رہا ہوں کہ پرانے شہر میں جو کالجس کھل رہے ہیں، وہیں پرانے شہر کے طلباء کو ان میں داخلہ دینا چاہئے تاکہ وہاں کے طلباء کو سہولت ہو سکے۔ اور خاص طور سے جب سکندرآباد اور دور دور کے علاقوں کے بچے یہاں پرانے شہر میں آکر پڑھتے ہیں اور یہاں کے بچے وہاں جاتے ہیں تو اسکولس میں ان کو meals دیتے ہیں۔ مگر ڈگری کالج کے بچے جب صبح اپنے گھروں سے نکلتے ہیں تو شام میں ان کی واپسی ہوتی ہے۔ Attendance میں جو فیصد کم ہو رہا ہے، وہ اس لئے ہو رہا ہے کہ وہاں پر بچوں کو کھانے کا problem ہو رہا ہے۔ تو میری حکومت سے یہ گزارش ہے کہ جونیر اور ڈگری کالجس میں بھی حکومت کی جانب سے meals دئے جانے چاہئیں تاکہ وہاں پر بچوں کو سہولت مل سکے، اور جن بچوں کو پڑھنے کا شوق ہے، وہ اپنے مستقبل کے راستہ پر چلتے ہیں۔ صاحب، ایک اور چیز یہ ہے کہ۔۔۔

Sir, the Government has allotted Rs. 571 crores for Government Junior Colleges towards establishment charges, including salaries of staff and Rs. 64 crores for expenditure on schemes. Similarly, Rs. 546 crores have been allotted for establishment expenditure and Rs. 78 crores for schemes in the Government Degree Colleges. The allocation is not sufficient to meet the needs of Government Junior and Degree Colleges.

I would request the Government to upgrade the facilities in all the Government Junior Colleges and Degree Colleges so that they are able to offer facilities on par with the well-known private colleges. There is an urgent need to fill up the vacancies of Junior Lecturers and Lecturers in the Government Junior and Degree Colleges so as to improve the results of these institutions. There are a total of 5,394 sanctioned posts of Junior Lecturers but only 1,074 regular lecturers are working and 4,320 posts are vacant. To fill the gap, 3,687 contract junior lecturers are working. The services of the contract junior lecturers should be regularized at the earliest. Similarly, all the vacancies of lecturers in Government Degree Colleges should be filled up and services of contract lecturers should be regularized.

The Government runs 41 Polytechnics and three technical universities including JNTU, Architecture & Fine Arts University and Rajiv Gandhi University of Knowledge Technology. The budgetary

allocation is Rs. 380 crores in 2017-18 including Rs. 319 crores for establishment expenditure and Rs. 61 crores for scheme expenditure.

Overall, Telangana is at the bottom of other states in terms of percentage of the total budget spent on education sector. Other neighboring States such as Andhra Pradesh, Kerala, Karnataka, Maharastra and Madhya Pradesh ear-mark higher percentage of their budget for education sector.

The TRS Government has made electoral promise to offer free education from KG to PG and this would require providing higher quantum of allocations for education sector in the coming years.

Sir, star players like P.V. Sindhu, Sania Mirza, V.V.N. Laxman, Azharuddin and Saina Nehwal should be facilitated suitably.

The Telangana Government has taken up the construction of stadia and sports infrastructure in all the 119 Assembly Constituencies in the 31 districts in the State. However, out of the 15 Assembly Constituencies in Hyderabad District the stadia and sports complexes have been sanctioned in only six Assembly segments. I would urge the Sports Minister to take steps for construction of stadia in the remaining 9 Assembly segments at the earliest.

صاحب! میں خاص طور پر یہاں پر اسمبلی میں ٹھہر کر آپ اور ہم تمام کی طرف سے آج ہمارے تلنگانہ میں جو اچھے sportsmen نکل کر ہماری ریاست کا نام روشن کر رہے ہیں، جیسا پی وی سندھو ہے، ثانیہ مرزا ہے، وی وی ایس لکشمن ہے، اظہر الدین ہے، سائنا نہوال وغیرہ ہیں، میں ان سارے لوگوں کو مبارکباد دینا چاہتا ہوں کہ یہ لوگ ریاست کا نام روشن کر رہے ہیں۔ اور ان کو دیکھتے ہوئے ہماری نوجوان نسل sports میں آگے بڑھنا چاہ رہی ہے اس لئے کہ ان کو ایک اچھا نام ملتا ہے۔ تو آپ خاص طور سے ہر constituency میں ایک stadium اور ایک sports complex قائم کیجئے۔ ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب already اس اسمبلی میں مطالبہ کر چکے ہیں کہ ان کی constituency میں بنڈلہ گوڑہ میں ایک stadium کی ضرورت ہے، لیکن آج تک وہ کام نہیں ہوا ہے۔ آج میری constituency میں چندولال بارادری میں ایک sports complex ہے جو پرانے شہر میں ایک ہی sports complex ہے۔ ہمارے constituencies میں زمینات ہیں۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہ رہا ہوں کہ ہمارے جو بچے کھیل کود میں آگے بڑھنا چاہ رہے ہیں، آپ کو ان کے لئے ہر constituency میں ایک sports complex اور ایک پلے گراؤنڈ بنانا چاہئے۔ آج بنڈلہ گوڑہ میں ایک sports complex ہونا چاہئے۔ پرانے شہر میں قلی قطب شاہ اسٹیڈیم ایک بہترین اسٹیڈیم بنا ہوا ہے، مگر کوئی بھی اس کو develop کرنے اور اچھا کرنے کی کوشش نہیں کر رہے ہیں۔ جب یہاں کی منسٹری اس پر غور کرے گی تو وہ ایک اچھی جگہ بنے گی۔ اور خاص طور پر نامپلی constituency میں کئی طرح کے چھوٹے چھوٹے گراؤنڈس اور sports complexes ہیں۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہ رہا ہوں کہ آپ سارے sports complexes and stadiums کو بنائیے تا کہ ہمارے نوجوان کھیل کود میں آگے بڑھ سکیں۔

Sir, the Department of Youth Services runs the skill development programmes including the SETWIN. In fact, the SETWIN was established in 1978 to provide training and employment to the school and college drop-outs particularly in the Old City.

The Government has provided only Rs. 9 crores for SETWIN in 2017-18, out of which, salaries and wages and establishment charges take away Rs. 7.75 crores leaving only Rs. 1.25 crores for materials and upgrading of training centres.

Sir, the SETWIN has only 50 regular employees and 200 contract and outsourced employees. The services of contract employees need to be regularized and the outsourced employees should be provided with higher wages.

I welcome the decision of the Government to set up an overseas placement cell for placement opportunities in the Gulf countries for youth trained by SETWIN. The existing placement cell for local placements should, also, be strengthened.

There are 99 SETWIN mini-buses plying on city routes which carry 50,000 passengers every day. SETWIN bus services should, also, be expanded to provide more job opportunities to the youth.

**1.00 మ.**

For the Medical and Health sector, the budget has provided an allocation of Rs.5,976 crores in 2017-18. As a percentage of total expenditure, the allocation for medical and health sector in Telangana is lower than the allocations in neighboring states, such as Andhra Pradesh, Kerala, Karnataka, Maharashtra and Madhya Pradesh.

Sir, even though some initiatives have been taken to upgrade the facilities in the Government-run hospitals and Primary Health Centers, the conditions in the Teaching Hospitals continue to cause a great concern.

صاحب! پچھلے ہفتہ جیسا کہ اخبارات کے اندر آیا تھا کہ عثمانیہ دواخانہ ہے آج تک عثمانیہ دواخانہ کی عمارت کے کاموں کو نظرانداز کیا جارہا ہے۔ کئی مرتبہ ہر سیاسی پارٹی نے حکومت سے مطالبہ کیا ہے کہ یہ old heritage ہے اور حیدرآباد کی ایک پرانی اور تاریخی عمارت ہے۔ عثمانیہ دواخانہ کی عمارت کے کاموں کو فوری take up کرنا چاہئے اور اس کو اچھے طریقے سے بنا کر وہاں پر لوگوں کا اچھا علاج کرنا چاہئے۔ گاندھی ہاسپٹل میں حال ہی میں incidents ہوئے۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہ رہا ہوں کہ آپ خاص طور پر توجہ دیجئے۔ اس میں حکومت کا بھی اچھا نام ہوگا۔ اور پیٹلہ برج میں Maternity Hospital ہے آپ جا کر دیکھ سکتے ہیں کہ حکومت نے اچھے طریقے سے تقریباً چار یا پانچ فلور کی بلڈنگ بنائی ہے۔ مگر وہاں پر ڈاکٹرس نہ رہنے کی وجہ سے اور negligence کی وجہ سے کئی لوگوں کی موت ہو رہی ہے اور جو بچے پیدا ہو رہے ہیں ان کو تکلیفیں ہو رہی ہیں تو میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہ رہا ہوں کہ آپ کو فوری سارے دواخانوں کو چیک کرنا چاہئے اور حکومت کا اچھا نام کرنا چاہئے۔

Speaker Sir, I may point out that the major Government Hospitals in city were in the news in recent weeks for all the wrong reasons. The spate of deaths due to botched operations in Gandhi, Osmania, Niloufer and Chest Hospitals as well as the Maternity Hospitals at Petla Burj and Sultan Bazar have brought focus on the worsening condition of these hospitals.

For three years in a row, the Finance Minister Sahab had announced an additional allocations of Rs.100-00 crores each for Osmania and Gandhi Hospital and substantial amounts for all other teaching hospitals in Hyderabad. However, not a single rupee of the allocated funds was actually spent because the Finance Department did not release these funds. Again, for the second consecutive year, the Finance Minister Sahab has announced that three more multi-specialty hospitals would be established in Hyderabad but this remained only on paper.

Most of our Government Hospitals continue to be overcrowded, under-staffed and lacking sanitation. The authorities are ready to deploy more security personnel at the hospitals but ignore the need for improving the infrastructure and basic facilities, which can help prevent the death of patients due to lack of adequate care.

As our cities and towns lack proper sanitation and garbage clearance and suffer from environmental pollution, there is a sharp increase in cases of vector-borne diseases such as malaria, brain fever, dengue, chickengunya and philaria. About 1,100 persons have been affected with swine flue since August, 2016 and 21 persons have died. The civic authorities and health officials must take all steps to check the menace of all sorts of viral fevers.

Sir, Arogyasri has been a very popular scheme providing quality medical care to the BPL families in the State by allowing them access to the private hospitals. The Government has allotted Rs.503 crores for Arogyasri scheme in the next year's budget. Additional allocations need to be made since the number of BPL persons seeking treatment under the scheme has gone up substantially now.

Apart from the general hospitals and specialty hospitals, the Government should improve the conditions of the Area Hospitals, Primary Health Centers, Urban Health Posts and as well as Unani and Ayurveda hospitals in the State.

We welcome the cash benefit transfer scheme for pregnant women and the scheme for providing new born baby kits being introduced by the Hon'ble Chief Minister Sahab. About 2.5 lakh pregnant women will be provided with Rs.12,000 in cash and 2.5 lakh new born babies will be provided with kits worth Rs.2,000.

Sir, before I conclude, I would like to say that there is a need to enhance the allocations for the medical and health sector so that the facilities in the Government-run dispensaries, Primary Health Centers, Area Hospitals, District Hospitals and Teaching Hospitals are upgraded and the required medical and para-medical staff is recruited to ensure effective functioning of these hospitals so as to restore the confidence of the poorer sections that they can get good treatment in the government hospitals on par with the private hospitals.

Speaker sir, I thank you for giving me this opportunity.

**డా.కె.లక్ష్మణ్:–** అధ్యక్షా, ఎడ్యుకేషన్ హెల్త్, అండ్ స్పోర్ట్స్ డిమాండ్లపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. స్కూల్ ఎడ్యుకేషన్ గురించి గత సమావేశాల్లో పూర్తి స్థాయిలో చర్చించుకున్నాము. వాస్తవంగా ప్రభుత్వం అనుకున్న దిశలో పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించే విధంగా అడుగులు వేయటం లేదనేది మనకు స్పష్టంగా కనపడుతుంది. ఏ రాష్ట్రమైన ప్రధానంగా ప్రజలు అక్షరాస్యులై, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపితేనే అది నిజమైనటువంటి అభివృద్ధిగా భావిస్తుంది. విద్య మీద పెట్టే పెట్టుబడి అది ఒక సంక్షేమం క్రింద, ఇతరత్రా భావించకుండా భవిష్యత్ కోసం పెడుతున్నటువంటి పెట్టుబడిగా మనం భావించాలి. గతంలో అనేక కమీషన్లు సిఫార్సులు చేశాయి. విద్య కోసం 25 నుంచి 30శాతం బడ్జెట్‌లో కేటాయింపులు జరిగితే కానీ, ఒక నాణ్యమైనటువంటి విద్య పేదవాడికి అందుబాటులో రాదని చెబుతున్నాను. కానీ, దురదృష్టవశాత్తు, మనం రాష్ట్రం సాధించుకున్న తర్వాత కూడా ఆ కోణంలో ఆలోచన చేయకుండా ఇప్పటికి మనం 6నుంచి 7శాతం అలకేషన్లు విద్య కోసం బడ్జెట్‌లో పెడుతున్నాము.

ఎడ్యుకేషన్ టు ఆల్ అనేది ఒక పాత నానుడి. ఇప్పుడు క్వాలిటీ ఎడ్యుకేషన్ టు ఆల్ అనేది ప్రస్తుత పరిస్థితి. ఈ మూడు సంవత్సరాల కాలంలో స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్‌గారు గొప్ప మేధావి, విద్యా వికాశానికి మొత్తం తమ జీవితాన్నే ధారపోసినటువంటి వ్యక్తి, తెలంగాణ సాధించుకున్నట్లయితే విద్యావంతులతో, మేధావులతో ఈ రాష్ట్రాన్ని మనం అభివృద్ధి చేసుకుందామని భావించారు. ఈ మూడు

సంవత్సరాలను మనం ఒకసారి పరిశీలించినట్లయితే ఎక్కడ వేసిన గొంగళి అక్కడ ఉందని చెప్పాల్సి వస్తుంది. రాష్ట్రం సిద్ధించే నాటికి ఈ రాష్ట్రంలో 34శాతం నిరక్షరాస్యత కొనసాగుతున్నది. నిరక్షరాస్యత విషయంలో రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం 32 స్థానంలో ఉన్నదంటే ఇది నిజంగా చాలా బాధాకరం. ఈ మూడు సంవత్సరాల్లో 32 స్థానం నుంచి కనీసం 30 స్థానానికన్నా తీసుకొచ్చే ప్రయత్నాలు ఏవైనా జరిగాయా అంటే , ఏమి జరగలేదు. ఎప్పుడైతే వంద శాతం అక్షరాస్యత సాధిస్తామో, అంటే 34శాతం జనాభాను విస్మరించి, బంగారు తెలంగాణ నిర్మాణం చేస్తామంటే బంగారు తెలంగాణ కొందరికే పరిమితమవుతుంది తప్పితే ఈ సమాజంలో ఉన్నటువంటి పేద, బలహీన , బడుగు వర్గాల, వారికి కనీసమైనటువంటి విద్యను అందుబాటులోకి రాకుండా చేసే ప్రయత్నాలు ఏ మాత్రం సఫలీకృతం కావని చెబుతున్నాను. గత సమావేశంలో ఫీజు నియంత్రణ గురించి చర్చించుకున్నాము. నేను ఆ రోజు కూడా సంబంధిత మంత్రిగారు గౌరవనీయులు కడియం శ్రీహరి గారిని అడిగాను. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రైవేటు పాఠశాలల్లో అత్యధిక ఫీజులు హైదరాబాద్‌లో కొనసాగుతున్నాని దాన్ని అరికట్టే ప్రయత్నాలు ఏమైన చేశామా. ఢిల్లీ లాంటి దేశ రాజధానిలో లేనటువంటి ఫీజులు హైదరాబాద్‌లో అనేక రకరకాలైనటువంటి పాఠశాలలు ఓలంపియాడ్ స్కూల్స్, ఇంటర్నేషనల్ స్కూల్స్ అని రకరకాల పేర్లతో ప్రజలను భ్రమలోకి తీసుకెళ్లి లక్షల రూపాయల ఫీజులు వాళ్ల వసూలు చేస్తున్నారు.

1.10 మ. ప్రొఫెసర్ తిరుపతి రావు గారితో కమిటీ వేసినట్లుగా ఈ రోజు పేపర్లో చూశాను. ఈ సారి మార్చి 21 నుంచే విద్యా సంవత్సరం మొదలైంది. అలాంటిది ఈ రోజు మీరు కమిటీ వేస్తే, ఏ సంవత్సరం నుంచి ఫీజులను నియంత్రించాలనుకుంటున్నారు? గత సంవత్సరమే ఈ ఫీజుల నియంత్రణ గురించి మనం డిస్కస్ చేసుకున్నాము. డిస్ట్రిక్ట్ లెవల్లో ఉండే ఫీజు రెగ్యులేటరీ కమిటీలు ఏమి చేస్తున్నాయి? రాష్ట్ర స్థాయిలో ఉన్న ఫీజు రెగ్యులేటరీ కమిటీ ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారనే దాని మీద ఇప్పటి వరకు స్పష్టత లేదు. ఆ రోజు మంత్రి గారు 12 పాఠశాలలకు నోటీస్ ఇచ్చామని చెప్పారు. ఇప్పటి వరకు ఏ ఒక్క పాఠశాల మీదైనా మీరు చర్యలు తీసుకుని ఉంటే కనుక, ఆ తీసుకున్న చర్యలేమిటి? ఆనాడు తెలంగాణ ఉద్యమంలో కార్పొరేట్ విద్యా వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రధాన అంశంగా తీసుకుని మనం ఉద్యమించాము. అలాంటిది ఈ రోజు తెలంగాణలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలను ఏమైనా కట్టడి చేశామా? అంతేకాకుండా ప్రజలను మభ్యపెట్టే రీతిలో వారు ఒక ఫుల్ పేజీ అడ్వర్‌టైజ్‌మెంట్‌లు ఇచ్చి, ఆ పాఠశాలలకు మీరు అనుమతి ఇచ్చింది 3,779 విద్యార్థులకు అయితే వారు 9,781 మంది విద్యార్థులకు గాను, 10 ఔట్ ఆఫ్ 10 ర్యాంకులు 3779 మంది విద్యర్థులకు వచ్చాయని బాహాటంగా, పెద్ద ఎత్తున లక్షలు, కోట్ల రూపాయలను ఖర్చు చేసి అడ్వర్‌టైజ్‌మెంట్‌లు ఇస్తుంటే, అలాంటి వారిపై మన విద్యా శాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటోంది?

ఆర్.టి.ఐ. ద్వారా మన మిత్రులు సేకరించిన సమాచారాన్ని మీకు పంపిస్తున్నాను. భాష్యం హై స్కూల్, హైదరాబాద్‌లో 3,779 విద్యార్థుల సంఖ్య కాగా వారు బాహాటంగా, అన్ని పత్రికల్లో ఫుల్ పేజీ అడ్వర్‌టైజ్‌మెంట్‌లో 10 ఔట్ ఆఫ్ 10 ర్యాంకులు 9,781 మంది విద్యార్థులకు వచ్చాయనడం మోసం కాదా? ఈ మోసాన్ని అరికట్టే చర్యలకు ప్రభుత్వం ఎందుకు జంకుతోంది? ఈ రకమైన మోసపూరిత చర్యలతో పేద విద్యార్థులను బలి చేస్తుంటే మనం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నాము? గ్రామీణ ప్రాంతంలో ఉన్న పాఠశాలలకు రూ.7,800, పట్టణాల్లో ఉన్న పాఠశాలలకు రూ.12వేల చొప్పున చొప్పున ఫీజు వసూలు చేయాల్సి ఉండగా, ఈరోజు లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు. దాని మీద ఎలాంటి చర్యలు లేవు.

జూనియర్ కాలేజీల విషయానికి వస్తే, ఇక చెప్పాల్సిన అవసరం లేదు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలు, కేవలం ఇంటర్మీడియట్ చదువుకు లక్ష, 3 లక్షలు, 4 లక్షలు ఈ రకంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. విద్యార్థులను గదుల్లో బంధించి యంత్రాల్లా తయారు చేస్తున్నారు, తప్పితే ఇతరత్రా నాణ్యమైన విద్యను అందించకపోవడం, లేదా ఈ పోటీ ప్రపంచంలో తట్టుకునేందుకు వీలైన విద్యా విధానం కొనసాగకుండా తెలంగాణలో పెద్ద పీట వేస్తుంటే, ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం ఏ మాత్రం సమంజసం కాదు. ఇంటర్మీడియట్ విద్యా విధానంలో ప్రభుత్వం తరఫు నుంచి కూడా జూనియర్ కాలేజీలు చాలా రావాల్సిన అవసరం ఉంది. మీరు నా నియోజక వర్గం ముషీరాబాద్‌కు వచ్చినప్పుడు కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ సమక్షంలో అక్కడ ఒక జూనియర్ కాలేజీని అనౌన్స్ చేసి సంవత్సరం కావొస్తున్నా, ఆ దిశగా మన శాఖ ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, మంత్రి హోదాలో ఉన్న మీ నిర్ణయాలే అమలుకు నోచుకోకపోవడం నిజంగా చాలా బాధాకరంగా ఉంది. అనేక రకాలైన విద్యా సంస్థలు కొనసాగుతున్నాయి, విద్యా వ్యవస్థను అంతా ఒక గొడుగు క్రిందకు తీసుకు రావాలని ఆ రోజు ముఖ్యమంత్రి గారు అన్నారు.

మానసిక వికలాంగులు, దివ్యాంగులు అయిన పిల్లల కోసం సర్వ శిక్ష అభియాన్ క్రింద చేపడుతున్న బోధన కోసం ఐ.ఇ.ఆర్.పి.అనే కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న వారికి ఇంత వరకు జీతాల పెరుగుదల లేక పోయినా, కనీసం సకాలంలో జీతాలు కూడా చెల్లించ లేని పరిస్థితి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని లక్షల మంది దివ్యాంగులు, స్పెషల్లీ ఛాలెంజ్డ్ చిల్డ్రన్ కోసం ప్రత్యేక పాఠశాలలు, ప్రత్యేక బోధనా సిబ్బందిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నా, ఎటువంటి సౌకర్యాలు లేకుండా అవి పని చేస్తున్నాయి. స్పెషల్లీ ఛాలెంజ్డ్ పిల్లల కోసం మా వద్ద "భవిత" పేరు మీద ఒక స్కూల్ నడుస్తోంది. తలిదండ్రులు ఎంతో దూరం నుంచి తీసుకు వచ్చి అందులో ఈ పిల్లలను చేరుస్తుంటే, ఒకరిద్దరు తప్ప బోధకులు ఉండరు. ఇతర దేశాల్లో చూసినట్లైతే, స్పెషల్లీ ఛాలెంజ్డ్ పిల్లలకు ఇంటి వద్దకే ట్యూటర్లు వస్తారు. వారికి ప్రత్యేకమైన థెరపీతో టీచింగ్ మెథడ్స్ ఉంటాయి. కానీ మన సమాజంలో దురదృష్టవశాత్తు అలాంటి పిల్లలకు కనీస విద్యకు కూడా అవకాశం కల్పించలేని పరిస్థితి ఉందంటే ప్రభుత్వం దాని మీద కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది.

ఇంజనీరింగ్ కాలేజీల విషయంలో స్పష్టంగా ఒక గ్రేడింగ్ ఇచ్చి స్పెసిఫిక్‌గా ఫీజు నిర్ధారణ చేశారు. ఆ రకంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అక్కడున్న ఫ్యాకల్టీ, వ్యవస్థను బట్టి మీరు ఫీజులను నిర్ధారించారు. ఇంజనీరింగ్ కాలేజీలకు ఫీజు నిర్ధారించగలిగినప్పుడు, జూనియర్ కాలేజీలకు, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ఎందుకు ఫీజు నియంత్రించ లేకపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద రైతులు కూడా అప్పులు చేసుకొని, ఆస్తులు, భూములు అమ్ముకొని ఈ రకంగా విద్య మీద పెట్టుబడి పెడుతున్నారు. ప్రభుత్వం కే.జీ. టు పీ.జీ. ఉచిత నిర్బంధ విద్యను సి.బి.ఎస్.ఇ. సిలబస్ ద్వారా ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశ పెడతామని చెప్పి మూడు సంవత్సరాలు దాటింది. ఇది నాలుగో సంవత్సరం. మీరు రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించామన్నారు. సంతోషం. రెసిడెన్షియల్ పాఠశాలల్లో 5వ తరగతి నుంచి క్లాసులు మొదలు పెడుతున్నారు. మరి ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి విషయాన్ని అడిగినప్పుడు ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే, ఈ అంగన్ వాడీ స్కూళ్లను ప్రైమరీ స్కూళ్లకు అనుసంధానం చేస్తూ, ఆ రకంగా ప్లే స్కూళ్లను కూడా అనుసంధానం చేస్తామని చెప్పారు.

ప్లే స్కూళ్లు ప్రీ ప్రైమరీ స్కూళ్లకు అవసరమైన టీచర్ల నియామకం జరగకుండా, స్కూళ్లకు కావాల్సిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పొందుపరచకుండా ప్రైమరీ స్కూళ్లకు అనుసంధానం చేస్తే ఎలా? అంగన్‌వాడీ సంస్థలు అనేవి పిల్లల పౌష్టికాహారం కోసం 2, 3 సంవత్సరాలు చేర్పించే కార్యక్రమం. ప్రైమరీ స్కూళ్లకు కావాల్సింది టీచర్లు. ఈరోజు తెలంగాణలో డైట్‌కు సంబంధించిన కాలేజీలకు అనుమతి లేదు. ఇంగ్లీష్ టీచర్లు లేరు. ఎవ్వరినీ రిక్రూట్‌మెంట్ చేసుకోవడం లేదు. డైట్ కాలేజీలకు అనుమతి ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం ఎన్.సి.ఇ.ఆర్.టి. నుంచి ఏమైనా అనుమతి తీసుకుందా? ఈ డైట్ కాలేజీల్లో విద్యా బోధన ఇంగ్లీష్‌మీడియంలో సాగే పరిస్థితి లేదు. ఆంగ్ల బోధన కోసం కావాల్సినటువంటి టీచింగ్ ఫెసిలిటీ లేకుండా కే.జీ. టు పీ.జీ. విద్య ఆంగ్లమాధ్యమంలో కల్పిస్తామని చెప్పారు. అది ఏ రకంగా సాధ్యమౌతుంది. ఎన్.సి.ఇ.ఆర్.టి. నుంచి అనుమతి వచ్చే సంవత్సరం వస్తే, ఆ టీచర్లు డైట్ కోర్స్ పూర్తి చేయడానికి రెండు సంవత్సరాలు పడుతుంది. టీచర్లు అందుబాటులోకి వచ్చే సరికి, ఎన్ని సంవత్సరాల్లో ఈ ఆంగ్ల మాధ్యమంలో నిర్బంధ విద్యను ప్రవేశ పెడతారో దయచేసి మీరు ఆలోచించాల్సిందిగా నేను కోరుతున్నాను. కే.జీ. టు పీ.జీ. అని నినాదం ఇచ్చినప్పుడు దానికి మంచి పాలసీ ఉండాలి. ఇప్పటికే ఒక విధానాన్ని రూపొందించాలి. ఆ విధంగా చేయకుండా ఎప్పటికప్పుడు రెసిడెన్షియల్ పాఠశాలలను లేదా ప్లే స్కూళ్లను అందులో మర్జ్ చేస్తున్నామని చెప్పడం ఏ మాత్రం భావ్యం కాదు.

మంత్రి గారు చెప్పినట్లుగా రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ క్రింద, ప్రైవేట్ స్కూళ్లలో ఏవైతే టాలెంటెడ్ ప్రైవేట్ స్కూళ్లు ఉన్నాయో, ఆ స్కూళ్లలో సమాజంలో ఉన్న పేదవారు ఎస్.సి., ఎస్.టి. వారిని 25 శాతం చేర్పించడానికి ఆస్కారం ఉన్నప్పుడు దాన్ని అమలు చేయకుండా ప్రభుత్వం పాఠశాలలు మూత పడతాయని అక్కడ ఇబ్బంది కలుగుతుందని చెప్పడం భావ్యం కాదు. ప్రక్క రాష్ట్రంలో కొన్నిటిని అమలు చేయనందున మనం కూడా అమలు చేయకపోవడం అనేది ఎంత మాత్రం భావ్యం కాదు, సబబు కూడా కాదని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

మీరు ఈ వ్యవస్థాపరమైన సమస్యలతో పాటు సిబ్బంది లోటును కూడా గుమనించాలి. ఈ మూడు సంవత్సరాల్లో ఇప్పటిమీరు ఒక్కసారి కూడా డి.ఎస్.సి. నియామకం నోటిఫై చేయలేదు. 23వేల పై చిలుకు టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ముఖ్యమంత్రి గారే స్వయంగా ప్రకటించారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలనే సంకల్పమే కనుక మీకు ఉన్నట్లైతే, కనీసం వంతుల వారీగా అయినా సంవత్సరానికి 8వేలో, 10వేలో టీచర్ల నియామకం చేసి ఉండాల్సింది. మీరు ఏమన్నారు, సుప్రీంకోర్టు చెప్పింది, హైకోర్టు చెప్పింది, పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను నోటిఫై చేయమని చెప్పామని

అన్నారు. ఖాళీలను భర్తీ చేయకుండా నాణ్యమైన విద్యను పేదవారికి అందుబాటులోకి తీసుకువస్తామంటే అది సాధ్యమయ్యే పని కాదు.

డి.ఎస్.సి.2003 ఉపాధ్యాయుల పాత పింఛన్ విధానంలో కూడా మీరు ఆలోచన చెయ్యాలి. అదే విధంగా టీచర్లకు సంబంధించి 10వ పి.ఆర్.సి. బకాయిల విషయాన్ని కూడా మీరు దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఉస్మానియా యూనివర్సిటీ వంద సంవత్సరాల ఉత్సవాలు జరుపుకుంటున్నాము. ఆ యూనివర్సిటీ పరిస్థితిని చూస్తుంటే, ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థిగా నాకు చాలా ఆవేదన కలుగుతోంది. ఇటీవల పూర్వ విద్యార్థులు అందరం కలిసి "నేషనలిస్ట్ అల్యూమిని" అనే ఒక ఫోరమ్‌ను తయారు చేసి అందర్నీ రప్పిస్తే, దాదాపు మూడు వేల మంది, అన్ని అధికార స్థాయిల్లో ఉన్న అనేక మంది రాజకీయ నాయకులు ఆ యూనివర్సిటీలో చదివిన వారంతా కూడా they feel proud that they are products of Osmania University. అటువంటి ఉస్మానియా యూనివర్సిటీ దాదాపు శిథిలావస్థకు చేరుకుంది. 30 సంవత్సరాల క్రితం నిర్ధారించిన 1,267 బడ్జెటరీ పోస్టుల్లో, 553 పోస్టులు ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయి, వాటిని కూడా భర్తీ చేయలేక పోయాము. ఇది 30 సంవత్సరాల క్రింద మాట. ఆ తరువాత అనేక డిపార్ట్‌మెంట్లు, పి.జి. సెంటర్లు, వచ్చాయి. కొత్త కోర్సులు తెచ్చారు. ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా డిమాండ్ కనుక చూసినట్లైతే 3,500 మంది టీచింగ్ ఫ్యాకల్టీ అవసరం ఉంది. ఆ లెక్కన చూస్తే 2,500 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విశ్వ విద్యాలయాలు అంటే అక్కడ పరిశోధనలు, అధ్యయనాలు జరగాలి. ఈ యూనివర్సిటీలో చక్కటి ల్యాబ్ ఫెసిలిటీలు కూడా ఉన్నాయి. ఉస్మానియా యూనివర్సిటీలో గతంలో ఏర్పాటు చేసిన ల్యాబ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏవైతే ఉన్నాయో, నాకు తెలిసి ఈ దక్షిణ భారత దేశంలో అలాంటి బిల్డింగ్‌లు కానీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కానీ లేదు.

**1.20 ప.** కానీ ఈ రోజు పరిస్థితి చాలా దారుణంగా మారింది. విశ్వ విద్యాలయంలోని ఐదు డిపార్ట్‌మెంట్స్‌ను పరిశీలిస్తే ఒక్కొక్క డిపార్ట్‌మెంట్‌లో ఒక్క ప్రొఫెసర్ కూడా లేని పరిస్థితి నెలకొన్నది. అలా అయితే ఏ రకంగా ఆయా డిపార్ట్‌మెంట్స్ కొనసాగుతాయి. పిహెచ్‌డి అడ్మిషన్స్ లేవు. గైడ్స్‌కు కూడా అర్హతలు లేకుండా కొనసాగుతున్నారు. ఈ విధమైన పరిస్థితి ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యంగా సిద్దిపేట, నర్సాపూర్, జోగిపేట ప్రాంతాలలో 75 టీచింగ్ పోస్టులు బడ్జెటరీ పోస్ట్ క్రింద అనౌన్స్ చేస్తే, ఒక సింగిల్ పోస్ట్‌కు సంబంధించి ఒక్క నియామకం కూడా చేయలేదు.

తెలంగాణ యూనివర్సిటీలలో 3085 పోస్టులుంటే అందులో 1927 మంది పనిచేస్తున్నారు. అంటే 62 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇది తెలంగాణలో విశ్వవిద్యాలయం పరిస్థితి. అనేక సందర్భాలలో మన ప్రభుత్వం బడ్జెట్‌లో పెద్ద ఎత్తున కేటాయింపులు చేస్తామని చెప్పింది. గత సంవత్సరం బడ్జెట్‌లో రూ.238కోట్లు ఇచ్చారు. అదే రకంగా ఈ సంవత్సరం రూ.200 కోట్లు ఇచ్చారు. వాస్తవంగా అక్కడున్న డిమాండ్ చూస్తే రూ.400కోట్లు కేవలం జీతాలు, పెన్షన్స్, మిగతా మినిమమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పవర్ లాంటి వాటికి ఖర్చు పెట్టే పరిస్థితి ఉంది. విశ్వవిద్యాలయాలకు రూ.400కోట్లు అవసరమైతే కేవలం రూ.200కోట్లు కేటాయిస్తే ఎలా సరిపోతాయి? వంద సంవత్సరాల సెంటినరీ సెలబ్రేషన్స్ సందర్భంగా నిజాం కాలేజీకి, యూనివర్సిటీ కాలేజీ ఫర్ ఉమెన్‌లకు కూడా ప్రత్యేక గుర్తింపు ఇస్తే బాగుంటుంది. ఆ సెలబ్రేషన్స్‌ను వైభవంగా జరపడానికి పూర్వ విద్యార్థులుగా మా వంతు సహకారం అందించడానికి, చాలమంది విదేశాలలోని వారు కూడా ముందుకు వస్తున్నారు. ఇతోధికంగా యూనివర్సిటీని కాపాడడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ప్రభుత్వం కనీసం మాతో సంప్రదిస్తే బాగుంటుంది. మమ్మల్ని అందులో ఇన్‌వాల్వ్ చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఇప్పటికైనా మంత్రిగారు దయచేసి చొరవ తీసుకోండి. ఇప్పటికే మేము గవర్నర్‌గారిని కలిశాము. తప్పకుండా మీటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉస్మానియా యునివర్సిటీ వంద సంవత్సరాల సెలబ్రేషన్స్ ఉన్నాయని వారికి చెప్పడం జరిగింది.

కేంద్రప్రభుత్వం సర్వ శిక్ష అభయాన్ క్రింద, రాష్ట్రీయ ఉచిత శిక్ష అభయాన్ క్రింద, రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభయాన్ క్రింద, 391 కస్తూరిబా పాఠశాలల విషయంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర విద్యాభివృద్ధి కోసం ఎంతో సహాయ సహకారాలు అందిస్తోంది. దానికి తగ్గట్టుగా రాష్ట్రం కూడా స్పందించవలసి వస్తుంది. ఇటీవల మన జిల్లాల సంఖ్య పెరిగినప్పుడు, మండలాల సంఖ్య పెరిగినప్పుడు మేము స్వయంగా వెళ్లి మా రాష్ట్ర బిజెపి పార్టీ ఎమ్ఎల్ఏలు, రాష్ట్ర నాయకులందరం కలిసి స్వయంగా కేంద్రానికి విజ్ఞప్తి చేశాము. మాకు పెరిగిన మండలాలకు అనుగుణంగా ఈరోజు మాకు కేజీబివి, కస్తూరిబా పాఠశాలలు కల్పించాలి. అమ్మాయిలకు నాణ్యమైన విద్యనందించాలి. చాలామంది విద్యార్థినులు ఐఐటిలలో, ట్రిబుల్ ఐటిలలో, ఎమ్ఐటిలలో, ఐఐఎమ్ఎస్‌లలో అడ్మిషన్స్ పొందుతున్నారు. కాబట్టి అటువంటి స్కూల్స్‌ను నెలకొల్పే అవకాశం మాకు కల్పించాలంటే వారు సానుకూలంగా స్పందించారు. నేను మరల కేంద్ర మంత్రిగారికి

ఉత్తరం వ్రాశాను. కేంద్ర మంత్రిగారు మండల వైజ్ ఫిమేల్ లిట్రసీ రేటు చెప్పమని, వాటిని పరిగణనలోకి తీసుకొని చేస్తామని, ఫిమేల్ లిట్రసీ రేటు తక్కువగా ఉంటే కేంద్ర ప్రభుత్వం మండలాల వారీగా ఎక్కడ అవసరం అనుకుంటే అక్కడ ఈ యొక్క కస్తూరిబా గాంధీ పాఠశాలలు తెరవడానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు మంత్రిగారి నుండి, కేంద్రానికి ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినట్లుగా నాకు సమాచారం లేదు. మరియొకసారి మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిలో ప్రత్యేక చర్య తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

తెలంగాణకు ట్రైబల్ యూనివర్సిటీ అవసరమని స్వయంగా మంత్రిగారు ఉత్తరం వ్రాస్తే కేంద్ర మంత్రిగారు స్పందించారు. వారు తప్పకుండా ఈ యొక్క తెలంగాణకు ట్రైబల్ యూనివర్సిటీ శాంక్షన్ చేస్తున్నట్టు చెప్పడం జరిగింది. మన ప్రభుత్వం కూడా దాదాపు 600 ఎకరాలలో రెండు సైట్స్ ఆఫర్ చేశామని చెప్పారు. ఇంకా దానికి రిలవెంట్ సమాచారం కావాలి. ఆ సమాచారం వస్తే ఆ ట్రైబల్ యూనివర్సిటీని మేము తీసుకువస్తామని స్వయంగా మంత్రిగారు వ్రాసిన లేఖలు మీ దృష్టికి తీసుకువస్తున్నాను. వెంటనే రాష్ట్రప్రభుత్వం స్పందిస్తే బాగుంటుంది. ఏ మాత్రం ఆలస్యం జరిగినా రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. అది మంచిది కాదని మేము భావిస్తూ ఒక బాధ్యతాయుతమైన పార్టీగా మేము ఈ రాష్ట్రానికి కేంద్రం నుండి రావలసిన అన్ని సహాయ సహకారాలు పొందడానికి మేము కృషి చేస్తున్నాము. మంత్రిగారు స్వయంగా కలిశారు. మాకు కేంద్రమంత్రిగారు చెప్పారు కాబట్టి మీరు దీనిని పాజిటివ్‌కోణంలో తీసుకోవాలని కోరుతున్నాము.

వరంగల్‌లో సైనిక్ పాఠశాల ఏర్పాటు చేయడానికి కేంద్రం అంగీకరించింది. దీనికి తోడు విద్యాశాఖలో గతంలో 2016-17లో రూ.10,738వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. ఈసారి బడ్జెట్‌లో రూ.12,705 వేల కోట్లు అని పొందుపరచడం జరిగింది. ప్రగతి పద్దు క్రింద రూ.2682 కోట్లు మాత్రమే పెట్టారు. ఈ నిధులలో పాఠశాల విద్యాశాఖకు కేవలం రూ.2058 కోట్లు రాగా, రూ.563 కోట్లు ఉన్నత విద్యాశాఖకు, రూ.60.85 కోట్లు సాంకేతిక విద్యకు కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.25,994 ప్రభుత్వ పాఠశాలలుంటే ఇందులో 3091 కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలు, 192 ఆదర్శ పాఠశాలలు వీటన్నిటికి కనీసమైన ప్రాథమిక సదుపాయాలు కల్పించడానికి ఏమాత్రం ఈ బడ్జెట్ సరిపోదు. కాబట్టి పునరాలోచించి విద్యాశాఖకు బడ్జెట్ పెంచడానికి ఖచ్చితంగా తగు చర్యలు తీసుకోవలసిందని కోరుతున్నాను.

2016-17వ సంవత్సరంలో శాతవాహన యూనివర్సిటీలో వేతనాల కోసం రూ.21 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ.28కోట్లు ప్రతిపాదించారు. ఈరోజు ప్రయివేటు పాఠశాలలు భారీయెత్తున పెట్టుబడులతో వచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పుడు మన ప్రభుత్వ పరిధిలో ఉండేటువంటి ఈ విశ్వ విద్యాలయాలను పటిష్టం చేయకపోతే రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులకు భంగం కలుగుతుంది. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ప్రయివేటు పాఠశాలలో, ప్రయివేటు యూనివర్సిటీలలో అవకాశాలు లేవు కాబట్టి ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగే వాటిని పటిష్టం చేస్తేనే వారికి న్యాయం జరుగుతుంది. ఆ రకంగా దీనికి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని ముందుకు పోతేనే సాధ్యమవుతుంది .ప్రభుత్వం వచ్చిన మూడు సంవత్సరాల తరువాత రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్లే స్కూల్ అనే విధానంతో మనం అనుకున్న దిశలో దానిని సాధించలేము.

పైపెచ్చు ఉన్నత విద్యకోసం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే పేద విద్యార్థులకు ఫీ రీఇంబర్స్‌మెంట్ పథకం కూడా పూర్తిగా నీరు కారి పోతోంది . ప్రతి సంవత్సరం ఇది బకాయిల పథకంగా మారుతోంది. ఈపాటికి రూ.3250 కోట్లు బకాయిలుంటే ఈ బడ్జెట్‌లో పెట్టింది రూ.1900కోట్లు అంటే మరలా బకాయిలుంటాయి, ఈ సంవత్సరం చదివే పిల్లలకు ఏ రకంగా మనం ఉన్నత విద్యను కల్పిస్తున్నామనేది ఆలోచించాలి. మేనేజ్‌మెంట్ మాత్రం పూర్తి స్థాయిలో ఫీజు కట్టిన వారికి మాత్రమే టిసిలు ఇస్తామంటున్నారు. అందువల్ల వారు కొంతమంది ఉన్నత విద్యకు నోచుకోలేకపోతున్నారు, కొంత మంది ఉద్యోగావకాశాలు కోల్పోతున్నారు. చాలామంది వీధులలోకి వచ్చి పోరాటం చేసే పరిస్థితి వస్తుంది. గతంలో ముఖ్యమంత్రిగారు నిండు సభలో హామీ ఇచ్చారు. ఏప్రిల్ నెలకల్లా జీరో డౌన్ చేస్తాను, ఫీ రీఇంబర్స్‌మెంట్ ప్రసక్తే లేదు, ఫీ రీఇంబర్స్‌మెంట్ బకాయిలు కట్టమని అడిగే పరిస్థితి లేకుండా పూర్తిగా పే చేస్తామన్నారు. మూడు నెలలకు ఒకసారి ఫీజు కట్టే విధానాన్ని ప్రవేశపెడతామని చెప్పారు. అది కూడా మనకు అమలుకాలేదు. దీనిని సీరియస్‌గా పరిగణించండి. లేనట్లయితే చాలా మంది గ్రామీణ ప్రాంతాలలో నుండి వచ్చే పిల్లలందరూ తమ విలువైన విద్యను కోల్పోయే ప్రమాదం ఉంది. డిగ్రీ కాలేజీలలో రూ.8వేలకు కాంట్రాక్ట్‌పద్ధతిన పని చేస్తున్నారు. జూనియర్ లెక్చరర్స్‌కు దాదాపు వేల రూపాయలు వస్తున్నాయి. కాని కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు కూడా పెంచితే బాగుంటుంది. గతంలో నేను ఈ సభలో స్కూల్ అసిస్టెంట్స్‌కు సంబంధించి చెప్పాను. 18 సంవత్సరాలవుతున్నా ప్రమోషన్స్ లేవని చెప్పాను. మీ ద్వారా మీ ఛాంబర్‌లో కూడా దీని

గురించి డిస్కస్ చేశాము. న్యాయం చేయమని మీరు కూడా అన్నారు. దయచేసి దాని గురించి ఈ సభలో స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

ఎయిడెడ్ టీచర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ వ్యవస్థను బలోపేతం చేయండి . ఆ రకంగా కొంతమంది ఫిలాంత్రఫిస్టులు ముందుకు వచ్చి విద్య నిమిత్తం పార్షియల్‌గా స్కూల్ పెట్టుకుంటామంటే కనీసం ఎయిడెడ్ సపోర్ట్ కనుక ఇచ్చినట్లయితే చాలామందికి ఈ రోజు నాణ్యమైన విద్యకు అవకాశం కల్పించినట్లు అవుతుంది. ఇప్పటికైనా అ దిశలో ఆలోచన చేస్తారని నేను భావిస్తున్నాను. అక్షరాస్యత, గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియా, విశ్వ విద్యాలయలలో రీసెర్చ్, ఎడ్యుకేషన్ స్టాండర్డ్స్ విషయంలో చాలా వెనుకబడి ఉన్నామని మంత్రిగారు ఒప్పుకున్నారు. వారి నిజాయితీని అభినందిస్తున్నాను. మీరు ఒప్పుకున్న తరువాత బడ్జెట్‌లో కేటాయింపులు పెంచకుండా, ఇవన్నీ పెరగాలంటే చాలా కష్టము. అక్షరాస్యత, ఎన్‌రోల్‌మెంట్ రేషియా, విశ్వ విద్యాలయాలలో రీసెర్చ్ పెరగాలన్నా బడ్జెట్‌లేకుండా సాధ్యం కాదు కాబట్టి దానిని మరొకసారి పరిశీలించండి. ప్రభుత్వ స్కూల్సులో 46 శాతం, ప్రయివేటు స్కూల్సులో 54 శాతం ఎన్‌రోల్‌మెంట్ అనేది మాత్రం భావ్యం కాదు.

**1.30 మ.** ఎం.ఎల్.ఏల సీడీఏఫ్ బడ్జెట్ నుండి కోటి రూపాయలు ఇస్తే, మ్యాచింగ్ గ్రాంట్ క్రింద రెండు కోట్ల రూపాయలు ఇస్తామని అన్నారు. అందుకు మీరు ప్రొసీడింగ్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్స్, డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్ ఫర్ గర్ల్స్ వంటి కార్యక్రమాలను చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ విషయం గురించి ఆలోచించాలి.

అధ్యక్షా, మెడికల్ అండ్ హెల్త్ విషయానికి సంబంధించి 23 విషయాలు చెప్పాలి. నిన్న కూడా చర్చ చేశాము. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులలో పరిస్థితి ఏ విధంగా ఉందంటే, డాక్టర్లు ఉంటే నర్సులుండరు, నర్సులుంటే డాక్టర్లుండరు, ఇద్దరూ ఉంటే ఫెసిలిటీస్ ఉండవు. అదే విధంగా బెడ్స్ ఉంటే బెడ్‌షీట్స్ ఉండవు, బెడ్‌షీట్స్ ఉంటే బెడ్స్ ఉండవు, బెడ్స్, బెడ్‌షీట్స్ ఉంటే కాట్స్ ఉండవు. హృదయవిదారకమైన పరిస్థితి అధ్యక్షా. నిన్న వీల్‌ఛైర్ కోసం ఒక వ్యక్తి అడిగితే లంచం ఇస్తే కాని వీల్ ఛైర్ ఇవ్వమన్న సంఘటనచూశాము. మంత్రి గారికి కూడా ఈ విషయం తెలుసు. గాంధీ, ఉస్మానియా, నిమ్స్ ఆసుపత్రులన్నీ అవినీతితో పేట్రేగిపోతున్నాయి. మీరు నాలుగు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులనిస్తామన్నారు. హైదరాబాద్‌లో స్వైన్‌ఫ్లూ ఒక మహమ్మారిగా తయారయ్యింది. హైదరాబాదులోని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గత సంవత్సరం ఈ రంగానికి కేవలం రూ. 956/- కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం రూ. 5976/- కోట్లు కేటాయించారు. వైద్య రంగానికి ఈ నిధులు ఏ రకంగా సరిపోతాయి? మంత్రి గారు ఆలోచన చెయ్యాలి. అరకొర నిధులతో మండలానికి ఒక ఆసుపత్రి, జిల్లాకు ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎలా సాధ్యం అవుతుందో దయచేసి మంత్రి గారు చెప్పాలి. కొత్త ఆసుపత్రుల సంగతి దేవుడెరుగు, ఉన్న ఆసుపత్రులలో ఎక్స్‌రే, ఈసీజి ఎక్విప్‌మెంట్స్ ఉండడం లేదు. హైదరాబాదులో ఉన్నటువంటి ప్రాథమిక ఆసుపత్రులలో పరిస్థితి ఈ విధంగా ఉంది. మెడికల్ కాలేజీని ఇస్తామని ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. అది ఏ దశలో ఉంది? ఆరోగ్యశ్రీ పథకం అనారోగ్యం పాలయ్యింది. వైద్యానికి సంబంధించిన విషయంలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌ని కేంద్రం మనకు కేటాయించింది. ఇది ఒక మచ్చుకు మాత్రమే. కేంద్రప్రభుత్వం ఉదారంగా తెలంగాణ రాష్ట్రం కోసం అన్ని రంగాలలో సహాయం చేస్తోంది. ప్రతి సంవత్సరం కేంద్రప్రభుత్వం, రెండు ఎయిమ్స్‌లకు బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారు. మొన్న రాష్ట్రప్రభుత్వం అడిగిన వెంటనే కేంద్రం మనకు దాన్ని మంజూరు చేసింది. కేంద్రప్రభుత్వంలోని మోదీ గారికి చిత్తశుద్ధి ఉందని తెలియజేస్తున్నాను. స్పోర్ట్స్ విషయం గురించి మంత్రి గారు చెప్పారు. 690 ప్రభుత్వ పాఠశాలల్లో పీ.ఈ.టీలు లేరు. కేవలం 119 పీ.ఈ.టీలు మాత్రమే ఉన్నారు. అనేక పాఠశాలల్లో గ్రౌండ్స్ లేవు. దేశ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేసే హైదరాబాదులోని ఒక్క పాఠశాలకు కూడా మైదానం లేదు. క్రీడా మైదానాల ఆధునికీకరణ కోసం రూ. 10/- కోట్లు, శ్యాప్ కోసం రూ. 20/- కోట్లు కేటాయించడం జరిగింది. ఆ డబ్బు ఏ మేరకు సరిపోతుంది? ఎల్.బి. స్టేడియం చుట్టుపక్కల కమర్షియల్ కాంప్లెక్సులు, కార్ షెడ్స్ రిపేరింగ్ సెంటర్లు వచ్చాయి. ఈ విషయమై మంత్రి గారు దృష్టి సారించాలి. జీ.ఓ.ఎం.ఎస్.నెం. 4 ను కేవలం పది జిల్లాలకు పరిమితం చేశారు, ఆ జీఓను మార్పు చేసి కచ్చితంగా ఒక అకాడమీని 5-6 క్యాంపులను ఎస్టాబ్లిష్ చేయవలసిన అవసరం ఉంది. దయచేసి అన్ని జిల్లాలలో స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, క్వాలిటీ స్పోర్ట్స్ మెటీరియల్‌ను అందించవలసిన అవసరం ఉంది. సెట్విన్ బిల్డింగ్‌ని మంత్రి గారు నా నియోజకవర్గంలో ఇనాగరేట్ చేశారు. 30-35 ట్రేడ్స్‌కి మనం అవకాశం కల్పించాలి. సెట్విన్‌లో పనిచేసే ఎంప్లాయిస్‌కు 2015 పీ.ఆర్.సిని అమలు చేయడం లేదు. అదే విధంగా 12 నెలల తెలంగాణ ఇంక్రిమెంట్ అరియర్స్ ఇవ్వలేదు. ప్రభుత్వం చెప్పే దానికి, చేసే దానికి పొంతన లేదు. మూడు సంవత్సరాలు అయ్యింది. విద్య, వైద్య రంగాలకు

బడ్జెట్ కేటాయింపులు జరుపకుండా సభలో కేవలం హామీలిస్తున్నారు. తెలంగాణలో నాణ్యమైన విద్య అందుబాటులో లేక పరిస్థితి దారుణంగా మారే ప్రమాదం ఉంది. మంత్రి గారు పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి. కేంద్రం ద్వారా అన్ని రకాల సహాయం పొందుతున్నాము. కేజీ టు పీజి రెసిడెన్షియల్ స్కూల్స్‌ని మొదలుకొని విద్యకు సంబంధించిన అన్ని అంశాలను ఒక గొడుగు కిందకి తీసుకొచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలకు సంబంధించిన పేద వారికి పూర్తి స్థాయిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని కోరుతున్నాను. డి.ఎస్.సి రిక్రూట్‌మెంట్‌కి ప్రయత్నం చేయండి. ప్రభుత్వ పాఠశాలలోని ఖాళీలను నింపండి. రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను తగ్గిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే నెపంతో మీరు చెయ్యడం లేదు. విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రయత్నం చెయ్యాలి. అందుకు ఎం.ఎల్.ఏలుగా మా వంతు కృషిని మేము చేస్తాము. మీ వైపు నుండి రావలసిన సపోర్ట్ అందడం లేదు. విద్యాశాఖలో ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేసి, తెలంగాణాలోని విద్యావ్యవస్థను కాపాడవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గాదరి కిషోర్ కుమార్ : అధ్యక్షా, విద్యా డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, వాటి గురించి ఆలోచించి, ముందుకు పోయే నాయకుడు రాజకీయ నాయకుడు. కాని భావితరాలను దృష్టిలో పెట్టుకొని వారి ప్రణాళికలను సిద్ధం చేసి ముందుకు వెళ్లే నాయకుడు రాజనీతజ్ఞుడు. రాజనీతజ్ఞుడైన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, మనకు ముఖ్యమంత్రిగా ఉండడం మన అదృష్టం. కమిట్‌మెంట్, కన్విక్షన్‌తో, ఉద్యమ కాలంలో చెప్పిన మాటలను, విద్య యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని, స్పష్టమైన అవగాహనతో కేజి టు పీజీ ద్వారా ముందుకు వెళ్తామని పదే పదే ముఖ్యమంత్రి గారు చెప్పిన సందర్భాన్ని గుర్తుచేస్తున్నాను.

**1.40 ము.** వాస్తవానికి విద్య యొక్క ప్రాముఖ్యతను చాలామంది పెద్దలు చెప్పారు. ఇప్పుడు మాట్లాడిన శాసనసభ్యులు కూడా అదే సందర్భాన్ని ప్రస్తావిస్తూ విద్యా వ్యవస్థను ఇంకా పటిష్టం చేయాలనే మాటను కూడా గుర్తుచేస్తున్నారు. విద్య లేనిదే విత్తు లేదు, విత్తు లేనిదే వివేకము లేదు, వివేకము లేనిదే ఆలోచన లేదు, ఆలోచన లేకపోతే ఆత్మగౌరవం లేదని చెప్పి నినదించిన మహాత్మా జ్యోతీరావ్ పూలే గారి నినాదాన్ని పదేపదే గుండెల్లో గుర్తు పెట్టుకొని ముందుకు పోతున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రప్రభుత్వమనే విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను. ఒక మనిషి మనుగడ సాగించాలంటే గతంలో చదువుకు కూడా నోచుకోని సందర్భం. మహిళలను అసలు బయటకు రానీయని సందర్భం. భర్త మరణిస్తే అతనితోబాటు కాష్టంలో వేసి కాల్చే సతీసహగమనం సందర్భం నుంచి ఈరోజు అందరం బాహాటంగా బయటికొచ్చి విద్యలో ఈ స్థాయికి చేరుకోవడంలో నిరక్షరాస్యతను నిర్మూలిస్తూ విద్యను పెంచడం ద్వారానే సాధించుకున్న తెలంగాణను ప్రపంచంతో పోటీపడే విధంగా తయారు చేయాలంటే ఎల్లకాలం మనమే బ్రతికుండం కాబట్టి భావి తరాలు ఆ దిశగా అడుగులు ముందుకు వేయాలంటే అది విద్యతోనే సాధ్యమవుతుంది. The only weapon to change the world is education అని నెల్సన్ మండేలా చెప్పిన మాటను గుర్తుచేసుకొని ముందుకు సాగుతున్న పరిస్థితి మన కళ్లకు కనబడుతున్నది. ఆ క్రమంలోనే రాత్రికి రాత్రే మారిపోవాలి, ఛూ మంత్రం అనగానే మారిపోయే పరిస్థితి కళ్లముందు సాక్షాత్కారం కావాలనే మాటలు ప్రజలు గమనించుకోవాలని తెలియజేస్తున్నాను.

ప్రతి సందర్భంలో ఏదైనా పార్టీ అధికారంలోకి రాగానే, ఇది చేస్తాం, అది చేస్తామని చేతులు దులుపుకునే విధంగా కాకుండా ఒక హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంటును ముందుకు తీసుకెళితే, వారికి కావలసిన అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తే ప్రపంచంతో పోటీపడే నిపుణతతో కూడిన నైపుణ్యాన్ని తెలంగాణ విద్యార్థులు ప్రదర్శిస్తారనే నమ్మకం ఈ బడ్జెట్ చూస్తే అర్థమవుతున్నది. సభ్యులు, గతంలో ఉన్న పద్దులను ఈసారి ఉన్న పద్దులను గమనించాల్సిన అవసరమున్నది. గత రెండు, మూడు సంవత్సరాలుగా విద్య కోసం కేటాయించిన నిధులు గానీ ఈ సంవత్సరం కేటాయించిన నిధులు గానీ గమనించుకుని మాట్లాడితే ఇంకా బాగుంటుంది. ఎందుకంటే ఒక ప్రణాళికను రూపొందించుకొని రాష్ట్రప్రభుత్వం ముందుకు పోతున్నది. మొదట కేజీ టు పీజీకి సంబంధించి గౌరవ మంత్రి ఈటల రాజేందర్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. విద్యాశాఖకు కేటాయించిన రూ.12వేల కోట్లు కాకుండా మిగతా సొసైటీల ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలకు కేటాయించిన బడ్జెట్‌ను కూడా విద్యాశాఖకు కేటాయించిన బడ్జెట్‌గానే పరిగణించాలని చెప్పారు. సభ్యులు మాట్లాడిన తీరు చూస్తుంటే ఒక అవగాహనతో ముందుకు పోవాల్సిన అనివార్యత మనకు కనబడుతున్నది. కేవలం విమర్శ కోసం మాట్లాడటం కాకుండా, జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకొని ప్రభుత్వం మంచి నిర్ణయంతో ముందుకు పోతుంటే సహకరించాల్సిన అవసరమున్నది.

ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకునే విధంగా కేజీ టు పీజీ అంటే మొదట చిన్న పాఠశాలలను ప్రారంభించుకుంటే అక్కడికి

వచ్చిన విద్యార్థులు మరుసటి తరగతికి వెళ్లినప్పుడు ఆ క్లాసెస్‌ను పెంచుకోవాలి. ఇంటర్మీడియట్‌కి వెళ్లినప్పుడు డిగ్రీ స్థాయి పెంచుకోవాలి. దాని తరువాత విశ్వ విద్యాలయాల స్థాయిని పెంచుకోవాలి. ఒకటేసారి అన్ని స్థాయిల ఇన్‌స్టిట్యూషన్‌లను పెంచుకున్నంత మాత్రాన అందులో విద్యార్థులు వచ్చి చేరేది ఉండదు. కాబట్టి కేజీ టు పీజీ అనేది రాత్రికి రాత్రి జరిగే ప్రక్రియ కాదు, అది దశలవారీగా నిర్మితమయ్యే ప్రక్రియ కాబట్టి దయచేసి గౌరవసభ్యులు దానిని అర్థం చేసుకోవాలి. ఆ క్రమంలోనే మొట్టమొదటగా అంబేద్కర్ గారి 125వ జయంతిని పురస్కరించుకొని వారు చెప్పిన మాటలను గుర్తు పెట్టుకొని కేసీఆర్ గారు వారి జయంతి సందర్భంగా సోషల్ వెల్ఫేర్ శాఖలో ముందుగా కేజీ టు పీజీని ప్రారంభించుకుందామని, రెసిడెన్షియల్ పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాలని 130 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటుచేసుకొని దాంట్లో 103 పాఠశాలలను, 25 డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసుకున్నాము. ఇంటర్మీడియట్‌కు వచ్చిన విద్యార్థినులు తదనంతరం పైచదువులు చదువుకునే పరిస్థితి కనబడటం లేదు. వారికి సరైన వసతులు లేనందున డ్రాపవుట్స్ ఎక్కువగా ఉంటున్నాయని గమనించి 30 డిగ్రీ కళాశాలలను కేవలం బాలికల కోసమే ఏర్పాటు చేయడం జరిగింది. ఇవ్వాళ ఉదయం ఒక క్వశ్చన్ వచ్చిన సందర్భంలో కేసీఆర్ గారు మాట్లాడుతూ చాలా స్పష్టంగా చెప్పారు. ఇంకా అవసరమైతే ప్రతి రెవెన్యూ డివిజన్‌కొక మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేసి బాలికల విద్యను మనం ప్రోత్సహించాలని అనుకుంటున్నామని గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు చెప్పారు. అదే సందర్భంలో కేంద్రంలో బాలికల విద్యకు సంబంధించిన దానిమీద ఒక కమిటీని వేసుకుంటే కూడా తెలంగాణ రాష్ట్రంలో విద్యకు సంబంధించి అద్భుతమైన ప్రణాళికతో ముందుకు పోతున్నారు కాబట్టి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిగారిని కేంద్రంలో ఏర్పాటు చేసుకున్న కమిటీలో ఛైర్మన్‌గా నియమించారంటే మన ప్రభుత్వ పనితీరును కేంద్రం అర్థం చేసుకున్నదని తెలియజేస్తున్నాను.

బీసి వెల్ఫేర్‌లో గతంలో చాలా తక్కువ పాఠశాలలు ఉండేవి. కానీ ఇప్పుడు ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున 119 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటుచేసి వాటిని ఈ సంవత్సరం ప్రారంభిస్తామని చెప్పారు. దాని గురించి మాట్లాడుతూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ కాలేదు, భవనాలు లేవు, స్టాఫ్ లేకుండా పాఠశాలలు ఎలా నడిపిస్తారని అన్నారు. 5,6,7వ తరగతులకు సంబంధించిన విద్యార్థులకు ఈ సంవత్సరం అడ్మిషన్‌లు తీసుకోవాలని నిర్దేశించగా నోటిఫికేషన్ వచ్చింది, విద్యార్థులు అప్లై కూడా చేసుకుంటున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఉన్న పాఠశాలలు ఎన్ని? ఎక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు, ఉన్నటువంటి దాంట్లో స్టాఫ్ ఎంత తక్కువ ఉన్నారనేది మాట్లాడారు. అంటే గతంలో కూడా పాఠశాలలు గానీ కళాశాలలు గానీ ముందుగా మంజూరు తెచ్చుకొని నడిపించుకుంటున్న సందర్భంలో అక్కడున్న వెసులుబాటును బట్టి స్ట్రెంగ్త్‌ను బట్టి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసుకుంటాము. ఈ ప్రభుత్వం కూడా దానినే ప్రాథమికంగా తీసుకొని అదే పద్ధతిని అవలంభిస్తూ ఉన్నటువంటి అవకాశాన్ని అందిపుచ్చుకొని 5,6,7వ తరగతులకు దాదాపు వేల మంది విద్యార్థులకు మంచి గురుకులాలలో అవకాశమిచ్చిన సందర్భం మనకు కనబడుతున్నది. ప్రతిపక్షసభ్యులు మాట్లాడుతూ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించిన తరువాతనే అడ్మిషన్లు ప్రారంభించమని చెబుతుంటే విద్యార్థులకు అన్యాయం చేసే పరిస్థితి కనబడుతున్నది తప్పితే వారియొక్క బాగు కోరుతున్నట్లుగా లేదు.

సభ్యులు ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి మాట్లాడారు. దీని గురించి ముఖ్యమంత్రిగారు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంటు స్కీమును గత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక మంచి పథకాన్ని ప్రవేశపెడితే అది ఏ ప్రభుత్వమైనా సరే దానిని కొనసాగించాలి. కాబట్టి ఎంత ఇబ్బంది అయినా దానిని కొనసాగిస్తామని చెప్పారు. అదే సందర్భంలో ఫీజు రీయింబర్స్‌మెంటుకు సంబంధించిన ఒక వ్యక్తి అకాడమిక్ ఇయర్‌ను పూర్తి చేసిన తరువాత అతనికి 75 శాతం అటెండెన్స్ ఉన్నదని నిర్ధారించిన తరువాత ఆ మొత్తం బిల్స్‌ను తీసుకొచ్చి సబ్‌మిట్ చేస్తేనే బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ ఇవ్వడానికి అవకాశమున్నది. ఇది గత ప్రభుత్వం విధించిన నియమ నిబంధన. కాబట్టి ప్రతి సంవత్సరం కూడా ఈ సంవత్సరానికి సంబంధించిన బకాయిలు మరుసటి సంవత్సరానికి ట్రాన్స్‌ఫర్ అవుతూ బకాయిల మాదిరిగా కనబడుతున్నాయి గానీ ప్రభుత్వం కావాలని బకాయిలు పెట్టడం లేదనే విషయాన్ని విద్యార్థులు, వారియొక్క తల్లిదండ్రులు కూడా గమనిస్తారు. కానీ రాజకీయాల కోసం ఈ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు ఇవ్వడం లేదనే విధంగా ప్రతిపక్ష సభ్యులు మాట్లాడటం తగదు. ఒక చర్య చేపడుతున్న క్రమంలో మంచి సూచనలు చేసి దానిని అధిగమించి టెక్నికల్‌గా ఉండే ఇబ్బందులను పూర్తి చేసుకొని ముందుకు పోవడానికి మనం వాటిని ఏ విధంగా అధిగమించవచ్చుననే అభిప్రాయాన్ని చెబితే బాగుండేది. గతంలో ఉన్నటువంటి సుమారు రూ.4వేల కోట్ల బకాయిలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే ఇచ్చిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నాను. ప్రతిపక్షసభ్యులు మాట్లాడుతూ గతంలో 800 గురుకుల పాఠశాలలు అనగా కస్తూర్బా, మోడల్ స్కూల్స్ ఉండేవని చెప్పారు. వాస్తవానికి కస్తూర్బా గానీ మోడల్ స్కూల్స్

గానీ కేంద్రం ఏర్పాటు చేసిన విద్యాసంస్థలు. దానికి కొద్దిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున కాంట్రిబ్యూషన్ అడిగేది. అవన్నీ ఏర్పాటు చేసినా కూడా కేంద్రం నుంచి నేరుగా మనకు ఎన్ని ఇన్‌స్టిట్యూషన్‌లు వచ్చాయో వాటన్నింటిని ఇక్కడ ఎస్టాబ్లిష్ చేసిన సందర్భాలు లేవు. మనం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వక, సహాయ సహకారాలు అందించక అప్పటి ప్రభుత్వాలు చేసిన పొరపాటుకు మండలానికొకటి రావలసిన మోడల్ స్కూల్స్ మొత్తానికి మొత్తం తగ్గిపోయాయి. అవన్నీ గురుకుల పాఠశాలలుగా ఉన్నాయని మాట్లాడుతున్నారు. మోడల్ స్కూల్స్ ఎక్కడ కూడా గురుకుల పాఠశాలలుగా లేవు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత వాటిని రెసిడెన్షియల్ స్కూల్స్‌గా తీసుకోవడం కోసం కేవలం వంద శాతం మందికి మాత్రమే పరిమితం చేశారు. కానీ అదే మోడల్ స్కూల్ ఏర్పాటు చేసినప్పుడు 25 శాతం రాష్ట్రప్రభుత్వం 75 శాతం కేంద్ర ప్రభుత్వం, ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం, కేంద్ర ప్రభుత్వం 50 శాతం, మూడో సంవత్సరం రాగానే కేవలం 25 శాతం ఇస్తాము, రాష్ట్రాన్ని 75 శాతం పెట్టమన్నారు.

మన రాష్ట్రప్రభుత్వం ఏర్పడేనాటికి కేంద్రం పూర్తిగా చేతులెత్తేసి మోడల్‌స్కూల్స్ నిర్వహణ విషయంలో మాకు సంబంధం లేదు, రాష్ట్ర ప్రభుత్వమే నడిపించుకోవాలని వదిలేశారు. అయినా సరే ఈ స్కూల్స్‌ను రన్ చేయాల్సిన ఆవశ్యకత మనకున్నదని గుమనించి ఈ రాష్ట్ర ప్రభుత్వం మోడల్ స్కూల్ వ్యవస్థను ఒక సొసైటీగా తీసుకొని అందులో ఉన్నటువంటి ఉద్యోగులను ఎక్కడ నియమించాలనే క్లారిటీ లేకుండా వారు కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తారా లేదంటే రాష్ట్రప్రభుత్వ పరిధిలోకి వస్తారా అనే విధంగా ఉన్న వారితో చర్చించి వారికి రాష్ట్ర ప్రభుత్వం రూల్స్‌ను క్రియేట్‌చేసి వారిని మన పరిధిలోకి తీసుకొని ఈరోజు అత్యద్భుతమైన జీతాలనిస్తూ మోడల్ స్కూల్స్ చాలా అద్భుతంగా ముందుకు సాగడానికి నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. కస్తూర్బా స్కూల్స్ గానీ, మోడల్ స్కూల్స్ గానీ బిసి రెసిడెన్షియల్ స్కూల్స్ గానీ ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీల విషయంలో గానీ గురుకుల సొసైటీల విషయంలో గానీ మైనారిటీ సొసైటీల స్కూల్స్ విషయంలో గానీ ఏ పాఠశాలలైనా సరే తీసుకొని వచ్చి ప్రజలకు ప్రజలకు దీనివల్ల లబ్ధి చేకూరుతుందనే స్పష్టత వచ్చిన తరువాతనే అత్యద్భుతంగా ముందుకు పోతున్నాము. దాదాపు 600 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసుకునే దిశగా మన రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తున్నది. దీనికంతటికీ ఉప ముఖ్యమంత్రిగారు మరియు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కారణం. వారు విద్య మీద పెడుతున్న కాన్‌సంట్రేషన్ గురించి నేను చెబుతున్నాను. బడ్జెట్‌లో విద్యకు కేటాయించిన రూ.12వేల కోట్లు. ఆ బడ్జెట్ మాత్రమే చూడకుండా మిగతా సొసైటీలలో ప్రభుత్వం విద్యార్థులకు కల్పించే అవకాశాలు, ఇక్కడ ఏర్పడుతున్న ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం ఇస్తున్నటువంటి నోటిఫికేషన్స్ వంటి వాటన్నింటి కోసం పెడుతున్న పెట్టుబడి విద్య కోసం పెడుతున్న పెట్టుబడిగా చూడగలిగితేనే రాష్ట్ర ప్రభుత్వం చేసే కార్యాచరణ పూర్తిగా అర్థమవుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

**1.50 మ.** లక్ష నుంచి లక్షన్నర మంది విద్యార్థులు డ్రాపౌట్స్‌గా వెళ్లిపోతున్నారు. గత సంవత్సరం లక్షన్నరగా ఉన్న డ్రాపౌట్స్‌ను యాభై వేలకు తగ్గించి లక్షమంది విద్యార్థులను డ్రాపౌట్స్ కాకుండా కాపాడినాము. కాపాడిన సంఖ్యను విస్మరించి, తగ్గిన యాభై వేలసంఖ్యను చూపించి ఎందుకు 50,000 మంది తగ్గారని మాట్లాడుతున్నారు. పది సంవత్సరాల డ్రాపౌట్స్‌ని మనం గమనించినట్లైతే, గతంలో ఉన్న డ్రాపౌట్స్‌ను తగ్గిస్తూ, మొన్న ప్రొ. జయశంకర్ గారి పేరుపై బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, ప్రజాప్రతినిధులందరమూ గ్రామాల్లోకి వెళ్లి సన్న బియ్యం ద్వారా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం వల్ల, కడుపు నిండా ఆహారం లభిస్తుందనీ, ప్రభుత్వ పాఠశాలల్లో మేలైన విద్యను అందిస్తారని చెప్పడం వల్ల ఎన్‌రోల్‌మెంట్ కూడా పెరిగిందని తెలియజేస్తున్నారు. స్టాటిస్టిక్స్‌లో తగ్గిన తగ్గుదలను చూడకుండా గతంలో తగ్గిన దానికి ప్రస్తుతం తగ్గిన దానిని చూస్తే మనం ఎంత మేరకు ఎనరోల్‌మెంట్ పెంచామనే విషయం వారికి అర్థం అవుతుంది.

గత బడ్జెట్‌కన్నా ఈ సంవత్సరం రూ.2357.01 కోట్లు అధికంగా కేటాయించుకోవడం జరిగింది. ప్లాన్ మరియు నాన్‌ప్లాన్‌ల నుంచి నిర్వహణ పద్దుకు వచ్చాము. ఈ అంశాలను గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు వారి ఉపన్యాసంలో చాలా వివరంగా చెప్పారు. 2017-18వ సంవత్సరానికి రూ.2357.01 కోట్లను ప్రగతి పద్దు కింద పెట్టడం మరియు నిర్వహణ పద్దు క్రింద పది వేల కోట్ల రూపాయలను, మధ్యాహ్న భోజనం క్రింద దాదాపు మరో వెయ్యి కోట్ల రూపాయలను కేటాయించుకోవడం జరిగింది.

ఏప్రిల్ నెల 26,27,28వ తేదీల్లో ఉస్మానియా యూనివర్సిటి శతాబ్ది ఉత్సవాలు జరుపుటకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 200 కోట్లను కేటాయించిన విషయాన్ని మీ అందరికి తెలియజేస్తున్నాను. శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న బనారస్, అలీఘడ్ యూనివర్సిటీలకు

కేంద్ర ప్రభుత్వం రూ.100 కేటాయించిన విధంగానే ఉస్మానియాకు రూ.100 కోట్ల రూపాయలు కేటాయించి ఉంటే బాగుండేది. ఈ రెండు వందల కోట్లకు మ్యాచింగ్ గ్రాంట్‌గా మరో 800 కోట్ల రూపాయలను కేటాయించి ఉస్మానియా యూనివర్సిటి స్టాఫ్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, విద్యార్థులకు కావాల్సిన ఇతర టెక్నికల్ కోర్సులు, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను ప్రవేశపెట్టి 100 సంవత్సరాల ఉస్మానియా యూనివర్సిటీని అద్భుతంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తే బాగుంటుందనే విషయంలో నేను కూడా ఉస్మానియా ఆర్ట్ కళాశాల పూర్వ విద్యార్థిగా, తెలంగాణ ఉద్యమాల ద్వారా యూనివర్సిటి నుంచి నేరుగా శాసనసభలో అడుగుపెట్టిన విద్యార్థిగా ఉస్మానియా యూనివర్సిటిపై నాకు కూడా ప్రేమ ఉంటుంది, మనందరం ఆ దిశగా ప్రయత్నం చేద్దాము. వర్షా కాలంలో ఆర్ట్స్ కళాశాల భవనం నుంచి నీళ్లు కారడం జరుగుతోంది. దాదాపు పది, పదిహేను కోట్లైన కేటాయించి ఆ కళాశాల హెరిటేజ్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన ఉస్మానియా యూనివర్సిటిని కాపాడుకోవాల్సి ఉంది. విద్యార్థులకు స్టైఫండ్ తక్కువ రావడం వల్ల గత 1982వ సంవత్సరం నుంచి విద్యార్థుల ట్యూషన్ ఫీజులు మరియు మెస్ ఛార్జీ బకాయిలు మొత్తం కలిపి రూ.70 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఈ రూ.70 కోట్లను చెల్లించినట్లైతే విద్యార్థులు ఫ్రీ అయిపోతారు. గతంలో ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీకి వెళ్లిన విద్యార్థులకు భోజనానికై రూ.850 స్కాలర్‌షిప్ మరియు ఇంటర్మీడియట్ నుంచి ఇంజనీరింగ్‌కు వెళ్లిన విద్యార్థులకు భోజనానికై రూ.1200 స్కాలర్‌షిప్స్‌ను చెల్లించేవారు. ఒకే ఏజ్ గ్రూప్‌లో ఉన్న విద్యార్థి డిగ్రీ చదివినా, ఇంజనీరింగ్ చదివినా తినే పరిమాణం సమానమే కాబట్టి, దయచేసి ఇలాంటి గత ప్రభుత్వ టెక్నికల్ పొరబాట్లను సరిదిద్దుకొని ముందుకుపోవాలని కోరుతున్నాను. ఉదాహరణకు ఉస్మానియా యూనివర్సిటీల్లో విద్యార్థులకు నెలకు రూ.1500 మెస్ బిల్లు అవుతుండగా రూ.850 మాత్రమే స్టైఫండ్ వస్తున్నందున ప్రతి నెలకు రూ.750 బకాయి పడుతూ, సంవత్సరం తరువాత దాదాపుగా పన్నెండు వేల రూపాయల బకాయిలు కనిపించే పరిస్థితి ఉంది. అవకాశం ఉంటే యూనివర్సిటి లెవల్ వరకూ ప్రతి విద్యార్థికి నెలకు రూ.3000 స్టైఫండ్ ఇవ్వగలిగినట్లైతే ఇలాంటి బాధలు తలెత్తకుండా ప్రపంచం పోటీ పడి చదువుకొని గొప్ప విద్యార్థులుగా తయారయ్యే అవకాశం ఉంది.

శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఉపముఖ్యమంత్రి గారు నిర్వహించిన సమావేశంలో బకాయిల అంశాన్ని ప్రస్తావించినప్పుడు 100 శాతం బకాయిలను చెల్లిస్తామనే మాట చెప్పడమంటే ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందని చెప్పడానికే ఈ విషయాలను సభ ముందు పెట్టే ప్రయత్నం చేస్తున్నాని మీ అందరికి తెలియజేస్తున్నాను.

ఇంటర్మీడియట్, కళాశాలల బడ్జెట్‌లను గత బడ్జెట్లతో పోల్చినట్లైతే బ్రహ్మాండంగా ఉన్నాయనే విషయం మనకు కనబడుతోంది. జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయగలిగినట్లైతే అర్థాకలితో వచ్చి మధ్యాహ్నం వరకే క్లాస్‌రూముల్లో ఉండి మధ్యాహ్నం ఇంటికిపోయే పరిస్థితి కాకుండా జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తే విద్యార్థులకు వంద శాతం లబ్ధి చేకూరే అవకాశం ఉంటుంది. ఈ సంవత్సరం ఆ కార్యక్రమాన్ని సెటిల్ చేస్తామని తెలియజేసిన అంశాన్ని ఈ సందర్భంగా సభకు గుర్తుచేస్తున్నాను.

కాంట్రాక్టు లెక్చరర్ల జీతభత్యాల పెంపునకు సంబంధించిన రూ.1175 కోట్ల రూపాయలను ఈ బడ్జెట్‌లో కేటాయించుకోవడం జరిగింది. రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్‌కు రూ.600 కోట్లు మరియు ఆర్ఎమ్ఎస్ఏ క్రింద ఉన్న మధ్యాహ్న భోజన పథకానికి, సివిల్ వర్క్స్ మరియు మౌలికవసతులకు రూ.2000 కోట్లు , ఉన్నత విద్యకు రూ.1546 కోట్లు, సాంకేతిక విద్యకు రూ.318 కోట్లు అన్ని పద్దులకు గతం కన్నా అధికంగా కేటాయించిన విషయం మనకు కనబడుతోందిని మీ అందరికి తెలియజేస్తున్నాను.

బిసి,ఎస్సీ, ఎస్టీ,మైనారిటీల గురుకుల పాఠశాలలకు సంబంధించిన రిక్రూట్‌మెంట్ గురించి ఉపముఖ్యమంత్రి గారు ఉదయం సవివరంగా తెలియజేశారు. ఇప్పటికే టిఎస్‌పిఎస్‌కి అప్పగించిన దాదాపు 8000పై చిలుకు పోస్టులకు త్వరలోనే రిక్రూట్‌మెంట్ జరుగనుంది. రెగ్యులర్ పాఠశాలలకు కూడా 8000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించి, వాటిని టిఎస్‌పిఎస్‌కి అప్పగిస్తామని చెప్పడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన ప్రణాళిక మరియు బడ్జెట్‌తో ముందుకు పోయే సమయంలో సరైన సూచనలు, సలహాలు ఇచ్చి సహకరించాలని తెలియజేస్తున్నాను.

విదేశాల్లో విద్యను అభ్యసించేందుకు ఉద్దేశించిన అంబేద్కర్ ఓవర్‌సీస్ పథకం ద్వారా గతంలో కన్నా అధికంగా అనగా రూ.20 లక్షల రూపాయల స్కాలర్‌షిప్స్‌ను అందించడం జరుగుతోంది. బిసి విద్యార్థుల విదేశీ విద్యకు సంబంధించిన మహాత్మజ్యోతిరావుపులే పథకం క్రింద ఇచ్చే స్కాలర్ షిప్స్‌ని పెంచాలని, పరిమితి లేకుండా విద్యార్థులకు అందజేయాలనే విషయంలో మంచిగా చదువుకునే విద్యార్థులు ఎక్కడ

ఉన్నా వారికి సరైన అవకాశాలు కల్పించాలని, రిసోర్సెస్ క్రియేట్ చేయాలని విద్యార్థుల సంఖ్యలో పరిమితి విధించకుండా ఎంతమందికి అవకాశం ఉంటే అంత మందికి ఇవ్వమని ముఖ్యమంత్రి గారు తెలియజేయడం జరిగింది.

సార్, మీరు సామెతలు, సాహిత్యం బాగా చెబుతారు, మీకెలా సాధ్యమైందని కేసీఆర్ గారిని అడుగగా, మాది బుక్స్ కాలం, మేము ఏ విషయాన్ని నేర్చుకోవాలన్నా పుస్తకాలు తీసుకొని చదువుకొనే వాళ్లము, కానీ, మీది లుక్స్ కాలం, మీరు అన్నీ చూసి నేర్చు కుంటున్నారే, కానీ పుస్తకాలు తీసి చదువుకోవడం లేదు దృశ్య పరికరాల ద్వారా వచ్చే ఇంపాక్ట్ అధికంగా ఉంటుంది. మొత్తం విద్యా వ్యవస్థ, ప్రజలు ఆ దిశగా అడుగులు వేస్తున్నందున ఆదిశగా అభివృద్ధి చేయాలని రాష్ట్రప్రభుత్వం డిజిటల్‌క్లాస్ దిశగా చర్యలు చేపడుతోంది. రాష్ట్రం అంతటా, ప్రతి పాఠశాలలో నవంబర్ 16న ఒక డిజిటల్‌క్లాస్‌ను ప్రారంభించుకోవడం జరిగింది. ఆంగ్లమాధ్యమం పై మక్కువతో ప్రజలందరూ ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నందున ప్రభుత్వం కూడా ఆ దిశగా ముందుకు పోతోందని మీకందరికి తెలియజేస్తున్నాను.

**2.00 మ.** ఏమాత్రం అవకాశం ఉన్నా డిజిటల్ క్లాస్ రూమ్స్ మరియు ఇంగ్లీషు విద్యా వ్యవస్థను మార్చే ప్రయత్నం చేస్తే బాగుంటుంది. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన పాఠశాలల్లో పని చేస్తున్న వారు బి.ఇడి., టెట్, డి.ఎస్.సి వంటి పరీక్షలు వ్రాసి అన్ని అర్హతలు ఉన్న వారు ఉంటారు. ప్రైవేటు పాఠశాలల్లో అన్ని అర్హతలు ఉన్న వారు ఉండరు. అయినప్పటికీ తల్లిదండ్రులు వారి పిల్లలను ఎందుకు ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించే మక్కువ చూపుతున్నారనే విషయం పట్ల, ఈ సిస్టమ్‌లో రావాల్సిన మార్పుల పట్ల మనం అవగాహన చేసుకోగలిగినట్లైతే వంద శాతం సక్సెస్‌ఫుల్‌గా ముందుకుపోయే అవకాశం ఉంది.

అవసరమైతే అంగన్‌వాడీలను ప్లేస్కూల్స్‌గా పరిగణించి, ఎక్కడైనా ప్రైమరీ స్కూల్స్ కనిపిస్తే వారి యొక్క ఆవరణలోనే విద్యార్థులను ముందుకు తీసుకుపోయే అవకాశం ఉంటుందనే చర్చ చేసి, ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారు, తుమ్మల నాగేశ్వరరావు గారు రివ్యూ కూడా పెట్టుకుని, గతంలో కొన్ని స్కూళ్లను ప్రారంభించాము ఇప్పుడు కూడా కొన్ని స్కూళ్లను ప్రారభిస్తామని చెప్పారు. ఐదు సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే విద్యార్థిని స్కూలుకి పంపించాలి అని గతంలో విద్యకు సంబంధించిన అధికారులు చట్టం చేశారు. ఇప్పుడు ఉన్న విద్యా వ్యవస్థలో మూడు సంవత్సరాలు దాటగానే ప్రైవేటు స్కూళ్లో ఎల్.కే.జి., యు.కే.జి.కి పంపించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐదు సంవత్సరాలు దాటితేనే జాయిన్ చేసుకుంటామనే నియమాన్ని పెడుతూ, ప్రైవేటు పాఠశాలల్లో మూడు సంవత్సరాలైనా జాయిన్ చేసే వెసులుబాటు కల్పిస్తున్నారు. ఈ విధమైన విధానం వలన ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నది. కాబట్టి, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించడానికి ఒకే నియమాన్ని పెడితే వంద శాతం ప్రభుత్వ విద్యా వ్యవస్థ మెరుగుపడే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్‌కి సంబంధించి గతంలో తెలంగాణ బ్రాండ్ అని ఒక సినిమా హీరోయిన్‌ని పెట్టే పరిస్థితి ఉండేది. కానీ, ఈరోజు తెలంగాణ బ్రాండ్ పేరుతో ఒక స్పోర్ట్స్ మాన్ అయిన సానియా మీర్జా గారిని పెట్టే పరిస్థితి ఉంది. ఈ మధ్య కాలంలో ఒలింపిక్స్‌లో మెడల్ సాధించుకు వచ్చిన సింధూను ఎంకరేజ్ చేసే విధంగా, మిగతా వారు ఆమెని చూసి స్ఫూర్తి పొందే విధంగా అవకాశం ఇచ్చే పరిస్థితి తెలంగాణ రాష్ట్రప్రభుత్వంలో కనిపిస్తున్నది. ఇండోర్ మరియు ఔట్‌డోర్ స్టేడియంలు, అకాడమీలు ఒక స్పష్టమైన క్రీడా ప్రాంగణాలు తయారు చేస్తామని మంత్రి గారు చెప్పారు. మా నియోజక వర్గంలో కూడా స్టేడియం శాంక్షన్ చేస్తామని చెప్పారు. ఉన్నటువంటి క్రీడా రంగాన్ని, క్రీడల ద్వారా వచ్చే అవకాశాలను మానసిక పరిపక్వతతోబాటు శారీరక పెరుగుదలను ప్రోత్సహించే విధంగా అవకాశాలు ఇచ్చి గ్రామీణ క్రీడా రంగాన్ని ప్రోత్సహించే విధంగా ముందుకు సాగాలి.

మెడికల్ అండ్ హెల్త్‌కి సంబంధించి 108కి సంబంధించిన 140 కొత్తవాహనాలను తీసుకువచ్చారు. శవాన్ని తరలించే వాహనం రోడ్డు మీద పోతుంటే అవసరమైతే అమెరికా ప్రెసిడెంట్ అయినా ఆపేసి ఆ వాహనానికి దారి ఇచ్చే పరిస్థితి అమెరికా వంటి దేశాల్లో కనిపిస్తుంది. ఆ దేశంలో వాహనంలో శవం పోతుంటే అంతగా గౌరవిస్తారు. కానీ మన దగ్గర పార్థివ దేహాన్ని బయటకు తీసుకుపోయే సమయంలో ఉన్న ఇబ్బందులను చూసిన మంత్రి లక్ష్మారెడ్డి గారు, ఇప్పటి వరకూ ఎవరూ చేయని విధంగా సాహసం చేసి శవాలను ఇంటికి చేర్చే ప్రక్రియలో బాగంగా దాదాపు 50 నూతన వాహనాలను ఏర్పాటు చేసే ప్రయత్నానికి నాంది పలుకుతూ ముందుకు పోయే పరిస్థితి ఉంది. జిల్లా కేంద్రాల్లో, ఏరియా ఆసుపత్రుల్లో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను అప్‌గ్రేడ్ చేసే విధంగా ఒక ప్రణాళిక రూపొందిస్తున్నారు. అందుగాను రూ.5996కోట్ల రూపాయలను బడ్జెట్‌లో పెట్టుకున్నాము. మా నియోజక వర్గంలోని తుంగతుర్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ని గతంలో వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తామని

చెప్పారు. అందుకు గాను ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో ప్రస్తావించాలని మంత్రి లక్ష్మా రెడ్డిగారిని వ్యక్తిగతంగా రిక్వెస్ట్ చేస్తున్నాను. గిరిజన గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తరలించడం కోసం హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో 39 వాహనాలను ఏర్పాటు చేసి విప్లవాత్మకమైన నాంది పలికి ముందుకు సాగుతున్నాము.

పరిశ్రమలకు సంబంధించి దాదాపు 2,20,000 మందికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టి ముందుకు పోతున్నామని బడ్జెట్‌లో చూపించారు. దాదాపు రూ.58,341కోట్ల పెట్టుబడితో 3,451 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చిన పరిస్థితి కనిపిస్తోంది. అందులో 11వందల పరిశ్రమలు ఉత్పత్తులు కూడా ప్రారంభించాయి. వాటిలో ఇప్పటికే 43,000 మందికి ఉపాధి కల్పించినట్లు తెలుస్తోంది. ఈ విధంగా పరిశ్రమలు, మెడికల్ అండ్ హెల్త్, స్పోర్ట్స్ అన్ని విభాగాలు ముందుకు పోతున్నాయి. టూరిజం, హరితహారం, అటవీ శాఖకు సంబంధించిన వాటిని ముందుకు తీసుకుపోయే ప్రయత్నం జరుగుతోంది. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో టూరిజంకి సంబంధించి ఒక ప్రణాళిక రూపొందించుకుని ఒకసారి తెలంగాణకు వచ్చిన వ్యక్తి అన్ని ప్రదేశాలను పర్యటించే విధంగా, పర్యాటక రంగాన్ని ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేయాలి. దాదాపు రూ.200కోట్లు కేటాయించుకుని ముందుకు పోతున్నారు. మా నియోజక వర్గంలో తిరుమలగిరిలో ఉన్న కనిగిరి క్షేత్రాన్ని కూడా టూరిజం ప్యాకేజిలో వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని గౌరవ టూరిజం శాఖా మంత్రి గారిని కోరుతున్నాను.

అటవీ శాఖకు సంబంధించిన పద్దుల విషయంలో హరితహారానికి సంబంధించి దాదాపు 230 కోట్ల మొక్కలను పెట్టే ప్రయత్నం చేయాలని ఇప్పటి వరకు రూ.47.53కోట్లకు సంబంధించిన మొక్కలను పెట్టాము. కేసీఆర్ గారు వానలు వాపసు రావాలి, వానరాలు వనాలను చేరాలి అని చెప్పిన నినాదానికి కట్టుబడి ఉండి ముందుకు పోయే ప్రయత్నంలో భాగంగా అటవీ శాఖకు సంబంధించిన పద్దులు మనకు కనబడుతున్నాయి. చివరిగా పద్దులకు సంబంధించి అన్ని విషయాలు చెప్పి ముగించే సందర్భంలో మన కోసం జీవిస్తే మన వద్దే నిలిచిపోతాం, జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతామనే అంబేద్కర్ మాటను గుర్తు పెట్టుకుని కేసీఆర్ గారు జనం కోసం జీవించే నేతగా ముందుకు సాగుతున్నారు. వారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ పునర్నిర్మాణ దిశలో ముందుకు సాగుతుందని ఆశిస్తూ, దానికి అందరి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆశిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మరొకసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**శ్రీ ఆర్ కృష్ణయ్య :-** అధ్యక్షా, ఈరోజు చాలా ముఖ్యమైన 12 పద్దుల మీద చర్చ పెట్టారు. ఇది చాలా సమయం తీసుకున్న అంశం అయినప్పటికీ, ఈ పద్దుల మీద లోతైన, గుణాత్మకమైన చర్చ జరిగితే బాగుంటుంది. ఒక్కొక్క పద్దు మీద మనం మాట్లాడేటప్పుడు విద్య అనేది ఒక దేశం యొక్క ఔన్నత్యాన్ని, చరిత్రను చూసినట్లైతే ఆ దేశంలో ఉన్నటువంటి సంపద, ఖనిజ వనరులను చూడరు. దేశం యొక్క స్థాయిని చూడాలన్నప్పుడు ఆ దేశం యొక్క విద్యనే పారామీటర్‌గా తీసుకుంటారు. అమెరికా, ఇంగ్లాండ్, జపాన్, జర్మనీ వంటి దేశాల్లో ఆ విధంగానే ఉంటుంది. మన దేశ అభివృద్ధి కూడా విద్య సంస్కృతి, నాగరికత మీదనే ఆధారపడి ఉంది. అటువంటి విద్యకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. దీనిలో బడ్జెట్ కేటాయింపుల లోపల 10శాతం కంటే తక్కువ ఉంది. ప్రధానంగా ఎక్కడైనా కొన్ని సంవత్సరాల వరకు 20శాతం నుండి 30శాతం మధ్యలో బడ్జెట్ కేటాయింపులు ఉంటే ఆ దేశ విద్యా స్వభావం పెరిగి ఆ దేశం శీఘ్రగతిన అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. ప్రధానంగా విద్య మీద చర్చించినప్పుడు లోతుగా కాకుండా మన సోదరులందరూ కేటాయింపులు మరియు ఇతర విషయాల్లో ఫిగర్స్ మాత్రం చెప్పారు. విద్యా రంగాన్ని పటిష్టం చేయడానికి చర్యలు ఏ విధంగా తీసుకుంటే బాగుంటుందనే విషయమై మనం ఫోకస్ పెట్టాలి.

**2.10 మ.** విద్యా రంగాన్ని పటిష్టం చేయడానికి ఏ విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుదనే విషయంలో దృష్టి పెట్టాలి. ముఖ్యమంత్రి గారు విద్య పట్ల ఆసక్తి కనపరుస్తున్నారనే విషయం తెలుసు. అదే విధంగా విద్యా వ్యవస్థకి సైన్యాధిపతులను మంచిగా ఇచ్చారు. సైన్యం లేని సైన్యాధిపతులను ఇచ్చారు. అంటే, మంత్రులు కానీ, అధికారులు కానీ, ఇతర శాఖల కంటే చాలా చక్కగా ఉన్నారు. కానీ, సైన్యం సరిగా లేరు. అంటే, విద్యను బోధించడానికి టీచర్లు, లెక్చరర్లు, యూనివర్సిటీల్లో ప్రొఫెసర్స్ లేరు. ఈ విధంగా సైన్యం లేని సైన్యాధిపతిగా విద్యాశాఖ మిగిలింది. అదే విధంగా క్రింది స్థాయిలో డి.ఇ.ఓలు, డిప్యూటీ డి.ఇ.ఓలు, ఎమ్.ఇ.ఓలు, ఎక్కడ చూసిన 50 నుంచి 70 శాతం వెకెన్సీలు ఉండిపోయాయి.

ప్రధానంగా టీచర్స్ పోస్టుల విషయానికి వస్తే, ఇదే శాసనసభలో మొట్టమొదటిసారిగా అప్పటి విద్యా, ఆర్థిక శాఖ మంత్రి గారు మాట్లాడుతూ, 25వేల ట్రైనర్ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని

చెప్పారు. కానీ ఈ రోజు ఉదయం మంత్రిగారు 8వేలకు పైగా వెకెన్సీలు ఉన్నాయని చెప్పారు. దాదాపు నాలుగు సంవత్సరాల్లో ఎంతమంది ఎయిడెడ్, ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఎంతమంది రిటైర్డ్ అయ్యారనేవాటితో పోల్చితే, దాదాపు 40వేల పైచిలుకు టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటాయని తెలియజేస్తున్నాను. టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే విషయం అర్థం కావడం లేదు. అదే విధంగా ఒకసారి రేషనలైజేషన్ అని, మరోసారి కోర్టుల్లో కేసులు ఉన్నాయని చెబుతున్నారు. అదే విధంగా సుప్రీం కోర్టు టీచర్ పోస్టులు భర్తీ చేయమని జడ్జిమెంట్ ఇచ్చింది. అయినప్పటికీ, ప్రభుత్వం నియామకాలు సర్వీస్ కమీషన్ ద్వారా భర్తీ చేయాలా, లేక జిల్లా కమీషనర్ల ద్వారా భర్తీ చేయాలా, లేదా ఆ తరువాత జిల్లాల విభజన జరిగాక నియామకాలు చేస్తామని అన్నారు, కానీ ఆ విషయాలు కూడా ఒడిసాయి. ఎలాంటి అవరోధాలు, అడ్డంకులు లేకున్నా కూడా నియామకాలు జరగడం లేదు.

గౌరవ శాసనసభ్యులం జిల్లాల్లోని నియోజక వర్గాలకు వెళ్లినప్పుడు, రాష్ట్రంలో ఉన్న 5 లక్షల మంది నిరుద్యోగులు బి.ఇడి, డి.ఇడి, భాషా పండితులు ఎప్పుడు నియామకాలు చేపడతారని నిలదీస్తున్నారు. కనుక ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని, ప్రస్తుతం ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలల్లో గల 8వేలకు పైగా, ప్రభుత్వ పాఠశాలల్లో గల 7వేలకుపైగా ఉన్న పోస్టులు కాకుండా, ఇంకా ఎన్ని ఎయిడెడ్, మోడల్ పాఠశాలల్లో, కస్తూర్బా పాఠశాలల్లో మొత్తం 40 నుంచి 50వేల మధ్య ఉన్న ఈ పోస్టులను ఒకేసారి భర్తీ చేసినట్లైతే బాగుంటుంది.

అదే విధంగా ఎస్.ఏలు, ఎస్.జి.టిలు, పి.ఇ.టి.లు భాషాపండితులతోపాటు, పి.ఇ.టి, క్రాఫ్ట్, డ్రాయింగ్, లైబ్రేరియన్, నాన్ టీచింగ్ పోస్టులు కూడా చాలా మొత్తంలో ఖాళీగా ఉన్నాయి. కనుక ఈ పోస్టులను భర్తీ చేస్తేనే పాఠశాలల్లో ఒక పటిష్టమైన వ్యవస్థ ఏర్పడుతుంది. కొన్నింటిని భర్తీ చేసి, కొన్నింటిని భర్తీ చేయకుంటే కుదరదు. చాలా పాఠశాలల్లో గంట కొట్టేందుకు, పాఠశాలకు తాళాలు వేయడానికి అటెండరు కూడా లేని పాఠశాలలు ఉన్నాయి. కనుక ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయడానికి, యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకుంటే తప్ప పాఠశాలలను పటిష్టం చేయలేము.

రోజు రోజుకి ప్రభుత్వ పాఠశాలల కంటే, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల సంఖ్య పెరిగిపోతున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్, అటెండర్లు, స్వీపర్లు, లేకపోతే పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందని, ప్రజలు ఆస్తులు అమ్మి అప్పులు చేసి, డబ్బులు వెచ్చిస్తూ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు. ఎదుగుతున్నటువంటి వ్యవస్థకు ఈ పరిణామాలు మంచివి కావు. పేద కులాలు ఎక్కువగా ఉన్న వ్యవస్థలో ఈ విధంగా ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేయడం సరైనటువంటిది కాదు. కనుక పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు పెంచుకోవాల్సిన అవసరం ఉంది. పాఠశాలలను పర్యటించినప్పుడు ప్రహారి గోడలు, కొన్నింటికి కిటికీలు లేవు, అదే విధంగా సర్వశిక్షా అభియాన్ మరియు ప్రభుత్వం తరపు నుంచి మరుగుదొడ్లు నిర్మించాము, కానీ నీటి సదుపాయం లేదు. అదే విధంగా ల్యాబ్స్ ఉంటే ల్యాబ్‌లో కెమికల్స్ లేవు, ఈ విధమైన పరిస్థితులు కాకుండా ఈ విషయాల్లో ప్రత్యేకమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు మూడు నుంచి నాలుగు నెలలకు ఒకసారి ఓరియంటేషన్ తరగతులను చేపట్టి, వారి సేవలను మనం ఉపయోగించుకోవాలి. పిల్లలు చదువుకునే మంచి వాతావరణాన్ని నెలకొల్పి, దేశ భక్తిని, జాతీయ భావాలను, మంచి భావజాలంతో విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి, ప్రభుత్వ పాఠశాలల పట్ల ఆసక్తి పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి మంచిది కాదు. కనుక టీచింగ్, నాన్ టీచింగ్ మరియు మౌలిక సదుపాయాలను కల్పించి, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, పాఠశాల భవనాలు, ఆటస్థలాలు ఉన్నాయి. కనుక చిన్న చిన్న మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసినట్లైతే బాగుంటుంది. గౌరవ శాసన సభ్యులం చాలా మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, యూనివర్సిటీల్లో ర్యాంకులు, గోల్డ్‌మెడల్స్‌ను సాధించిన వారము. కనుక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంతోపాటు, విద్యను పటిష్టం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

అదే విధంగా గతంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో సెమినార్‌లు పెట్టి, ప్రభుత్వ విద్యను పటిష్టం చేయాలనేవాటిపై సెమినార్స్ కూడా పెట్టారు. ఆ చర్చల పరంపరను, ఆ ఆలోచనల పరంపరను కొనసాగించుకుంటే తప్ప ప్రభుత్వ పాఠశాలల విద్యను, రెసిడెన్షియల్ పాఠశాలలు, కార్పొరేట్ పాఠశాల విద్యకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేసే విధంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను. పాఠశాలల విద్యను పటిష్టం చేసేందుకు ఎం.ఎల్.ఏల ఫండ్స్‌ను కేటాయించుకోవడం, అదే

విధంగా అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు, వాలంటరీ ఆర్గనైజేషన్స్ ముందుకు రావడానికి అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయుల్లో నిద్రణంగా, నిగూఢంగా నిక్షిప్తమై ఉన్న శక్తియుక్తులకు పదునుపెట్టే విధంగా బయటకు తీసుకురావలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల విషయంలో, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్లు, యూనివర్సిటీల్లో 70శాతం టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ అన్ని విషయాలపై ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి మధ్యమార్గాలు ఆలోచించాలి. నిరుద్యోగులు నియామకాలు జరగాలంటారు, కాంట్రాక్టు పద్ధతిలో 5 నుంచి 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న లెక్చరర్లు, రెగ్యులరైజ్ చేయాలంటున్నారు. ఈ విధంగా చేసుకుంటూ పోతే ఒక కథలాగా అవుతుంది. కనుక ఆ విధంగా కాకుండా వీరందర్ని కూర్చోబెట్టి 50శాతం కాంట్రాక్టు వారికి, 50శాతం కొత్త వారికి విభజించే విధంగా లేదంటే, మధ్యమార్గాన్ని ఆలోచించినట్లైతే అటు నిరుద్యోగులకు లాభం జరుగుతుంది, ఇటు కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం ఉంటుంది.

స్కిల్స్ డెవలప్‌మెంట్ విషయమై డిగ్రీ కళాశాలల్లో మెంటార్స్‌ని నియమించారు. కానీ, కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లకు రూ. 32000, డిగ్రీ లెక్చరర్లకు రూ. 42000 వరకు వేతనాలను పెంచారు. కానీ, మెంటార్స్‌కి రూ. 8000 మాత్రమే ఇస్తున్నారు. వారు మొత్తం 80 నుంచి 85 మంది ఉంటారు. వాళ్లు విద్యార్థుల్లో ప్రోత్సాహాన్ని పెంపొందిస్తూ ఎక్కడ విద్యావకాశాలు ఉంటాయి, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించే అంశాలను చూస్తున్నందున వీరికి కూడా వేతనాలను, కాంట్రాక్టు లెక్చరర్లతో సమానంగా వేతనాలను పెంచినట్లైతే మరింత బాగుంటుందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా ప్రభుత్వం జూనియర్ డిగ్రీ, కళాశాలల్లో సంస్కరణలు తీసుకువస్తున్నది. అయినప్పటికీ ప్రజలు కార్పొరేట్ విద్యవైపు మొగ్గు చూపుతున్నారు. కార్పొరేట్ పాఠశాలలు, కార్పొరేట్ కళాశాలలు విచ్చలవిడిగా రూ. 70000ల నుంచి రూ. 1,50000ల దాకా ఫీజులు తీసుకుంటూ ప్రజల్ని పీల్చి పిప్పి చేస్తున్నారు. విద్యా వ్యవస్థను వ్యాపార వ్యవస్థగా మార్చారు. కనుక ఫీజుల నియంత్రణ చట్టాన్ని కూడా ప్రభుత్వం తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఒకటవ తరగతి విద్యార్థికి రూ. 70,000ల నుంచి రూ. 1,50,000ల వరకు ఫీజు ఉంటే వ్యవస్థ ఎటు పోతున్నదనే విషయాన్ని గమనించాలి. కనుక ఈ విషయంలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం యొక్క గొప్పదనాన్ని విద్యా వ్యవస్థ ద్వారా గుర్తిస్తారు. కనుక ఆ దిశగా వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించి, ఈ వ్యవస్థను సరిగా చేయాలని కోరుకుంటున్నాను.

అదే విధంగా క్వాలిఫైడ్ టీచర్ల నియామకాలు 1996, 1998, 2002, 2008, 2012 సంవత్సరాల్లో ఉన్న వీరికి టీచర్ పోస్టులు ఇవ్వాలని అనేక దఫాలుగా ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. ఈ సమస్యకు చిన్న చిన్న సాంకేతిక లోపాలున్నా వాటిని సరిచేయాలని, ఎందుకంటే వారికి ఏజ్ బార్ అవుతుంది. తరువాత వారికి ఉద్యోగాలు వచ్చే పరిస్థితులు కూడా లేవు.

**2.20 మ.** వాళ్లకు ఉద్యోగ అవకాశాలు వచ్చే పరిస్థితి లేదు. మానవతా దృక్పథంతో వాళ్లకు ఉద్యోగం ఇస్తే బాగుంటుంది. క్వాలిఫైడ్ టీచర్లలందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లయితే, వాళ్లు మరింత విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతారని తెలియజేస్తున్నాను. యూనివర్శిటీల్లో 70శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొన్ని డిపార్టుమెంట్లలో ప్రొఫెసర్ పోస్టులు లేనటువంటి పరిస్థితి ఉన్నది. కాబట్టి యూనివర్శిటీలకు యుద్ధప్రాతిపదిక మీద టీచింగ్, నాన్ టీచింగ్ విషయంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేసినట్లయితే యూనివర్శిటి పాలన, యూనివర్శిటి యంత్రాంగం పటిష్టంగా ఉంటుంది. కాబట్టి ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించి పటిష్టం చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

వైద్య శాఖకు కేటాయింపులు ఉన్నా, వైద్య శాఖ ఆలోచనంతా రోగాలు వచ్చిన వారిపైన ఎక్కువ దృష్టి పెడుతుంది. వైద్య ఆరోగ్య శాఖ ఆబ్జెక్టివ్ ఏ విధంగా ఉండాలంటే రోగాలు రాకుండా ఆరోగ్య స్పృహను ప్రజల్లో కలుగజేసే విధంగా ఉండాలి. సామాజిక స్పృహ అని మనం ఏ విధంగా అనుకుంటామో, ప్రజల్లో ఆరోగ్య స్పృహ ఎంత ఎక్కువగా ఉంటే ప్రజల్లో రోగాలు అంత తక్కువ వస్తాయి. రోగాలు రాకుండా చూసుకోవడం మీదవైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. వైద్య ఆరోగ్య శాఖ ఆసుపత్రికి ఎవరు వస్తారు, ఏమి మందులు ఇవ్వాలి, ఎలా ట్రీట్‌మెంట్ ఇవ్వాలనే దానిపైన దృష్టిపెడుతున్నది. అంటురోగాలు, సీజనల్‌వ్యాధులు అనేక రోగాలు తరచూ వస్తుంటాయి. ప్రభుత్వంలో పారామెడికల్‌సిబ్బంది ఉంది. ఆ రోగాలు రాకుండా ప్రజల్లో పరిశుభ్రత ఎలా పాటించాలి. అంటురోగాలు రాకుండా ఏ విధంగా చర్యలు తీసుకోవాలి అని ఎప్పటికప్పుడు ఓరియేంటేషన్ క్లాసులు పెట్టి ప్యారామెడికల్ సిబ్బందితో, డాక్టర్లతో హెల్త్ క్యాంపులు పెట్టి గ్రామాల్లో అవగాహన

కల్పించి రోగాలు రాకుండా నివారణ చర్యలు, ఆహారపు అలవాట్లు, అనేక విషయాల మీద ప్రజల్లో స్పృహ కల్పించాల్సినటువంటి బాధ్యత వైద్య ఆరోగ్య శాఖ తీసుకోవాలి. మన భారతదేశం యోగ, నియమ నిష్టలకు, అనేక సాంప్రదాయలకు పుట్టినిల్లు. యోగా , ఆయుర్వేదము, యునాని, ఈ విద్యల ద్వారా వైద్యాన్ని అభివృద్ధి చేయాల్సినటువంటి అవసరం ఉంది.

(ప్యానల్ ఛైర్మన్ శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

వైద్య శాఖ అంటే ఒక్క అలోపతి మాత్రమే కాదు. ఆయుర్వేదం, యునాని, హోమియో పతి, ఈ కాన్సెప్ట్‌తో ఈ శాఖలను పటిష్టం చేయాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్టు పద్ధతిలో పారామెడికల్ సిబ్బంది ఏళ్ల తరబడి పని చేస్తున్నారు. నర్సులు, ఎ.ఎన్.ఎమ్‌లు, మేల్ హెల్త్ అసిస్టెంట్లు దాదాపు15 సంవత్సరాల నుంచి పని ఇదే పద్ధతిలో చేస్తున్నారు. ఎలాంటి కండీషన్ పెట్టకుండా వీళ్లందరిని పర్మినెంట్ చేయాలని మీ ద్వారా హెల్త్ డిపార్ట్‌మెంట్‌ను, మంత్రిగారిని కోరుతున్నాను. డిపార్ట్‌మెంట్‌లో పని చేసే వారందరూ వీరిని ఎలా ఎలిమినేట్ చేయాలి అని చూస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రిగారు అందరిని పర్మినెంట్ చేస్తానని అంటున్నారు. ఇటీవల ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌లో 24వేల మందిని పర్మినెంట్ చేస్తామని చెప్పారు. అది చాలా హిస్టారికల్ ఈవెంట్. వైద్య, ఆరోగ్య శాఖలో కనీసం 2000 మంది కూడా లేని సిబ్బందిని, పర్మినెంట్ చేయడానికి మీనమేషాలు లెక్కపెట్టుకుంటూ పోతుంటే, వాళ్లు ఏ విధంగా పని చేస్తారు? ప్రివెంటీవ్ మెడిసిన్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో అప్పాయింట్ అయిన 8మంది ఉద్యోగులను, ఇప్పుడు ఔట్ సోర్సింగ్ పద్ధతిలోకి మార్చారని అంటున్నారు. ఈ విధంగా వాళ్లను పక్కకు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వాళ్లందరిని ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, అని చూడకుండా పర్మనెంట్ చేయాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రపంచ దేశాల్లో మన దేశం క్రీడలకు పుట్టినిల్లు. దేశంలో ఎక్కడ క్రీడలు పుట్టనప్పుడు మన దేశంలో భారతీయ క్రీడలు పుట్టాయి. ఈ మధ్య కాలంలో మనకు గోల్డ్‌మెడల్స్ చాలా తక్కువగా వస్తున్నాయి. కాబట్టి మన దగ్గర స్పోర్ట్స్ హాస్టళ్లు పెట్టడం, స్పోర్ట్స్‌పై ఆసక్తి ఉన్న వాళ్లను మరింత ముందుకు తీసుకొని పోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కాలేజీల్లో, స్కూళ్లల్లో ప్రతి డిపార్ట్‌మెంట్లలో పిఇటి పోస్టులు, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులను ఖాళీలు లేకుండా వాటన్నింటిని భర్తీ చేసి క్రీడలపై ఆసక్తి, క్రీడలల్లో విద్యార్థులను పాల్గొనేట్లు చేయాలి. ఈ రెండింటి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లయితే ఆ శాఖ మరింత పటిష్టమవుతుంది. క్రీడలకు సంబంధించి బడ్జెట్‌లో కేటాయింపులు ఎక్కువగా పెట్టాలి. పిఇటి కాలేజీలు మన దగ్గర చాలా తక్కువగా ఉన్నాయి. కొంత మంది అవసరాన్ని బట్టి వేరే రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. ఒకటి రెండు కాలేజీలకు పర్మిషన్లు ఇచ్చి అయినా అదనపు సెక్షన్లు తెరచి అయినా పిఇటి క్లాసులు పెట్టాలి. పాఠశాలల్లో, కాలేజీల్లో పిఇటి టీచర్లు, ఫిజికల్ డైరెక్టర్ల నియామకంపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టడం లేదు. మంత్రిగారు దాని మీద శ్రద్ధ పెట్టి ఆ పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కార్మిక ఉపాధి శాఖకు సంబంధించి కార్మిక శాఖకు పవర్స్ ఉన్నా ఉపాధి శాఖ ఉత్సవ విగ్రహం లాగ తయారైంది. ఎంప్లాయిమెంట్ శాఖ ఉంటుంది కానీ, ఎవ్వరికి ఎంప్లాయిమెంట్ చూపించరు. పేరుకే ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్. అందులో కొన్ని మార్పులు తీసుకురావల్సినటువంటి అవసరం ఉన్నది. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలైతే కమర్షియల్‌గా తయారయ్యాయి. ఈ శాఖ కమీషన్ల శాఖగా మారిపోయింది. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలకు ఇచ్చే పద్ధతి మార్చి ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్ ద్వారా ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రిక్రూట్ చేస్తే బాగుంటుందని, దీని మీద ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలి. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను తీసేయాలి. బోగస్ ఉద్యోగులు లేకుండా, బోగస్ క్లైమ్ లేకుండా ఎంప్లాయిమెంట్ ద్వారా రిక్రూట్ చేసినట్లయితే బాగుంటుంది. ట్రాన్స్‌పరెంట్‌గా ఉండి మిస్‌యూజ్‌ని అరికట్టడానికి ఉపయోగపడుతుంది. ఎందుకంటే ప్రభుత్వ ఏజన్సీ బాగా పని చేస్తుంది కాబట్టి ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు, దేవాలయాలకు వచ్చిన కలెక్షన్ల నుంచే పూజారులకు జీతాలు ఇవ్వమని అంటున్నారు. ఆ పద్ధతి కాకుండా ప్రభుత్వ యక్సచెకర్ ద్వారా పూజారులకు జీతాలు ఇచ్చేటట్లు యూనిఫామ్‌గా జీతాలు ఇచ్చేటట్లు చూడాలి. మారుతున్న సమాజానికి దీటుగా భక్తి ఉద్యమాన్ని ప్రభుత్వం పోషించాల్సినటువంటి అవసరం ఉన్నది. హిందు దేవాలయాలను, క్రైస్తవ మిషనరీలను, ముస్లీమ్ మసీదులను వాటన్నింటిని అప్‌డేట్ చేసి దేవాలయ వ్యవస్థను మారిస్తే బాగుంటుంది. భక్తి ఉద్యమ ద్వారా ప్రజల్లో నైతిక విలువలు, నీతి నియమాలు పెరిగి, సమాజంలో శాంతి భద్రతలు, మరింత బలపడుతాయి. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించాలి. పాత దేవాలయాలన్నింటిని నూతన పద్ధతిలో అప్‌డేట్ చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అడవుల విషయానికి వస్తే ప్రభుత్వం చెట్లు నాటే కార్యక్రమాన్ని చేస్తున్నది. ఇది చాలా మంచి పద్ధతి. వేపచెట్లు, రావిచెట్లు, మామిడి చెట్లు, అల్లనేరేడు చెట్లు, ఈతచెట్లు, తాటిచెట్లు వంటి ఉపయోగపడే చెట్లను నాటితే బాగుంటుంది.

2.30 ప. పళ్లు, ఫలాలు ఇచ్చే మొక్కలను నాటి ఆ మొక్కలకు కాపలాగా అక్కడో మనిషిని పెట్టి, వాటికి ఆ గ్రామ పంచాయతీలను బాధ్యుల్ని చేయాలి. మొక్కలను పెడుతున్నాము, కానీ అవి ఉపయోగపడకుండా పోతున్నాయి. ప్రభుత్వ భూములు, అటవీ భూముల్లోనే కాకుండా ప్రైవేట్ భూముల్లో కూడా అడిగిన వారికి ఉపయోగకరమైన మొక్కలను ఇచ్చి, వారు పెంచేలే చూస్తే బాగుంటుంది. ఆ దిశగా ఈ కార్యక్రమాన్ని మరింత స్పిరిట్‌తో, ఇంటెన్సిఫై చేసే ఆలోచనలతో, సంకల్ప బలంతో చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ ఎస్. రాజేందర్ రెడ్డి:-** నిన్న సభలో ప్రవేశ పెట్టిన పద్దుల మీద ఈ రోజు మాట్లాడ్డానికి నాకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో ప్రభుత్వ వైద్య వ్యవస్థను తీవ్రంగా నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు ప్రభుత్వ వైద్య శాలల మీద విశ్వాసం కోల్పోయిన పరిస్థితుల నుంచి, ఈ రోజు మళ్లీ వాటి మీద నమ్మకం పెరిగే విధంగా ఈ ప్రభుత్వం గత మూడు బడ్జెట్ల నుంచి ప్రభుత్వ వైద్యానికి ఎక్కువ నిదులు కేటాయించడం ద్వారా తగిన ప్రాధాన్యత కల్పిస్తోంది. గత బడ్జెట్‌లో రూ.5,432 కోట్లను రివైజ్డ్ బడ్జెట్‌గా ప్రవేశ పెడితే, ఈ సారి దాన్ని పది శాతం పెంచి రూ. 5,976 కోట్లు కేటాయించడం జరిగింది. దాంట్లో అర్బన్ హెల్త్ కోసం రూ.2,353 కోట్లు కేటాయిస్తే, రూరల్ సర్వీస్‌ల కోసం దాదాపు రూ.3,567 కోట్లు కేటాయించి మొత్తంగా రూ. 5,920 కోట్లు ఈ పద్దు మీద ఖర్చు చేయడం చాలా సంతోషం. ఇందులో భాగంగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వరకు అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌కు నేరుగా నిధులను అందించి, వర్కింగ్ అట్మాస్ఫియర్‌ను పెంచడం జరిగిందని చెప్పడానికి సంతోషంగా ఉంది.

దాదాపు 5వేల సబ్ సెంటర్లు, 698 ప్రైమరీ హెల్త్ సెంటర్లు, 120 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 42 ఏరియా హాస్పిటల్స్ అన్నింటికీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రిపేర్‌లు చేయించి, రంగులు వేయించి, ఫర్నిచర్, ఎక్విప్‌మెంట్, లాబొరేటరీ పరికరాలు, డిజిటల్ ఎక్స్‌రేలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లు అన్ని అధునాతన పరికరాలను వారికి అందించి అందులో వైద్యాన్ని మెరుగు పరచడం జరిగింది. ప్రభుత్వ వైద్యం మీద ప్రజలకు నమ్మకం ఏర్పడి, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఒక్క సంవత్సరంలోనే రోగుల సంఖ్య 20 శాతం పెరిగినందుకు గాను ఈ సారి ప్రభుత్వానికి, హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు నేషనల్ అవార్డ్ కూడా వచ్చిందని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది.

ఇన్ని రోజులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు 15 నుంచి 20 శాతం ఉంటే, ఇప్పుడు 30 శాతం పెరిగి, దాదాపు 45 నుంచి 50 శాతం డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్నాయి. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో సౌకర్యాలు బాగా లేవని అందరూ అంటున్నా, పెరిగిన డెలివరీల సంఖ్యే బాగున్నామని తెలిసేందుకు అందుకు నిదర్శనము. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ప్రసవించే గర్భిణీలకు రూ.12 వేలు ప్రోత్సాహకంగా ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయించారు. ఈ రూ.12 వేల రూపాయలను ఇంకొంత మొత్తం పెంచే విధంగా అభివృద్ధి చేస్తే, డెలివరీల కోసం ఎవ్వరూ కూడా ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వెళ్లకుండా, అందరూ పి.హెచ్.సి., ఏరియా హాస్పిటల్, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్, ప్రభుత్వ మెటర్నిటీ హాస్పిటల్స్‌కు రావడానికి సుముఖత చూపిస్తారు. దీని వల్ల డెలివరీల సంఖ్య ఇంకా 20 శాతం పెరిగే అవకాశం ఉందని మీ ద్వారా అందరికీ తెలియజేస్తున్నాను. దీన్ని బట్టి చూస్తే మన గౌరవ ముఖ్యమంత్రి గారు, ఆరోగ్య శాఖ మంత్రి గారు, టి.ఆర్.ఎస్. ప్రభుత్వము స్త్రీల సంక్షేమం పట్ల, ఆరోగ్యం పట్ల ఎంత నిశితంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నారో అర్థం అవుతోంది.

ఈ సారి బడ్జెట్‌లో మొట్టమొదటిసారిగా రూ.605 కోట్లు ఖర్చు చేస్తూ, కె.సి.ఆర్. కిట్ పేరుతో పుట్టిన బిడ్డకు తల్లికి కావాల్సిన 16 రకాల వస్తువులను అందులో చేర్చడం చాలా అభినందనీయము. బడ్జెట్ రూ.5,900 కోట్లు, అదేదో 2 శాతం, 3 శాతం పెరిగిందని అందరూ అంటున్నారు. కానీ, గత సంవత్సరం కంటే ఈ సారి బడ్జెట్‌ను పది శాతం పెంచారు. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా కె.సి.ఆర్. కిట్లు, ప్రసవించిన గర్భిణీ స్త్రీలకు రూ.12 వేలు, టీచర్లకు హెల్త్ కార్డులు, ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు, ఇవన్నీ కూడా డైరెక్ట్‌గా కాకుండా ఇన్ డైరెక్ట్‌గా హెల్త్ మీదనే ఖర్చు అవుతుందనే విషయాన్ని మనం ఆలోచించాలి.

ఎక్కడా లేని విధంగా ఏజన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజన మహిళలను పభుత్వ ఆసుపత్రులకు తరలించడానికి అమ్మ ఒడి పేరిట 102 సర్వీసుల కోసం 41 వాహనాలను కొనడం జరిగింది. మృత దేహాలను హాస్పిటల్ నుంచి ఇంటికి తరలించడానికి 50 వాహనాలు, 108 సౌకర్యం కోసం 141 వాహనాలను సమకూర్చడం జరిగిందని తెలియజేశారు. ఇన్ని రోజులు డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లో ఒక ఐ.సి.యు.

కూడా ఉండేది కాదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లో 20 ఐ.సి.యు.లను కొత్తగా ప్రారంభించింది. మా నారాయణ్‌పేట్ ఏరియా హాస్పిటల్‌కు కూడా ఐ.సి.యు. ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో, జిల్లా హాస్పిటల్స్, ఏరియా హాస్పిటల్స్‌లో 40 డయాలసిస్ సెంటర్లు, 40 డయాగ్నొస్టిక్ సెంటర్లను కూడా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అన్ని రకాల సదుపాయాలు, ట్రీట్‌మెంట్, మెరుగు పరచారు అనడానికి ఇదొక నిదర్శనం.

వైద్య విద్య విషయానికి వస్తే, తెలంగాణలో ప్రతిసారి ఇన్ని పి.జి. సీట్లు, ఇన్ని యు.జి. సీట్లు కట్ అయ్యాయని వినే వాళ్లము. మొదటిసారి రికార్డు స్థాయిలో 132 పి.జి. సీట్లు మన తెలంగాణకు వచ్చాయి. అందరూ ఉస్మానియా బాగో లేదని అంటున్నారు. కానీ ఒక్క సంవత్సరంలోనే ఉస్మానియా మెడికల్ కాలేజీకి 92 మెడికల్ పి.జి. సీట్లు అదనంగా వచ్చాయని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది. ఇది మన ముఖ్యమంత్రి గారు మరియు ఆరోగ్య శాఖ మంత్రి గారి కృషికాదా? అని నేను అడుగుతున్నాను. నిమ్స్ హాస్పిటల్‌కు మేము ఎవరమైనా వెళ్లి ఇన్‌ఫ్లూయెన్స్ చేసినా, సార్, ఎమర్జెన్సీ బెడ్ లేదు. వెంటిలేటర్ లేదు, మిషన్లు లేవని చెప్పేవారు. అలాంటి నిమ్స్ హాస్పిటల్‌ను 1,500 పడకల సామర్థ్యానికి పెంచడం జరిగింది. 40 పడకల ఎమర్జెన్సీ వార్డును, 100 పడకల సామర్థ్యానికి పెంచడం జరిగింది. ఇదంతా అభివృద్ధి క్రిందకే వస్తుంది. అర్బన్ హెల్త్ సెంటర్లను కూడా పి.హెచ్.సి. స్థాయికి తీసుకు వెళ్లాలనే నిర్ణయం చాలా మంచిది.

నేషనల్ హెల్త్ మిషన్ కోసం కూడా రూ.1,112 కోట్లు ఖర్చు చేయడం జరుగుతోంది. దాంట్లో కేంద్ర ప్రభుత్వం యొక్క ఫండ్ కూడా ఉంటుంది. గత సంవత్సరంతో ఈ సంవత్సరాన్ని పోలిస్తే, కేంద్ర ప్రభుత్వం వారు 2 శాతం మాత్రమే పెంచితే, మన ప్రభుత్వం 29 శాతం పెంచినట్లుగా గణాంకాలు తెలియజేస్తున్న విషయాన్ని మీ అందరికీ తెలియజేస్తున్నాను. ఇప్పుడు ఉస్మానియా హాస్పిటల్, ఉస్మానియా మెడికల్ కాలేజీల్లో పెద్ద ఎత్తున ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరుగుతోంది. ఇతర రాష్ట్రాల వారు ప్రభుత్వ హాస్పిటల్స్‌లో కూడా ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేస్తున్నారా అని ఆశ్చర్య పోతున్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్ అభివృద్ధి బాటలో ముందడుగు వేస్తున్నాయని చెప్పడానికి ఇదొక నిదర్శనం. గాంధీ హాస్పిటల్లో అత్యాధునికంగా ట్రాంబో లైటిన్ అనే వైద్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు నిన్న పేపర్లో చూశాను. పక్షపాతం వచ్చిన వారికి 4 గంటల్లో రూ.50 వేల సూది మందు ఇచ్చి బ్రతికించే న్యూరాలజీ డిపార్ట్‌మెంట్ కూడా గాంధీ హాస్పిటల్లో ఉంది. ప్రభుత్వం చేస్తున్న ఇలాంటి మంచి పనులను వదిలి పెట్టి వీల్ ఛైర్ ఇవ్వలేదనో, ఇంకేదో ఇవ్వలేదనో పేపర్లో వచ్చిన వార్తలు చూసి రాద్ధాంతం చేయడం, పేపర్ వాళ్లకు కూడా వ్రాయడానికి ఏమీ దొరకడం లేదు. చిన్న చిన్న విషయాలను గోరంతలు కొండంతలు చేసి మాట్లాడుతూ, అసెంబ్లీ సమయాన్ని వృథా చేస్తున్నారు.

**2.40 మ.** మన ముఖ్యమంత్రిగారు ప్రాజెక్ట్స్ మీద పెట్టే ఖర్చు ఏదైతే ఉంది ఖర్చు కాదనీ, పెట్టుబడి అని అన్నారు. మన ఆరోగ్య శాఖమంత్రిగారు My mission is Healthy Telangana and Wealthy Telangana అని ఎప్పుడూ చెబుతూ ఉంటారు. హెల్త్ బాగుంటేనే తెలంగాణ కూడా బాగుంటుందని చెబుతున్నాము. హాస్పిటల్స్‌కు సంబంధించి ఇంతవరకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎక్విప్‌మెంట్స్ అన్నీ బాగున్నాయి. కాని ఒక సభ్యుడు బెడ్ ఉంటే బెడ్ షీట్ ఉండదని, బెడ్ షీట్ ఉంటే బెడ్ ఉండదని చెబుతున్నారు. ఒక్కొక్క రోజు ఒక్కో రకమైన బెడ్ షీట్ వేస్తారు. వాళ్లు ప్రభుత్వం మీద బురద చల్లాలని అలా మాట్లాడుతున్నారు. 2118 మంది డాక్టర్స్‌ను మన పబ్లిక్ సర్వీస్ కమీషన్ నుండి తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నామని మంత్రిగారు కూడా సభకు తెలిపారు. అలాగే ప్యారా మెడికల్ స్టాఫ్‌ను నర్సింగ్ స్టాఫ్‌ను ఇంప్రూవ్ చేస్తే బేసిక్ హాస్పిటల్స్‌లో సామర్థ్యం పెరుగుతుంది. దాని గురించి కొంచెం ఆలోచించాలని కోరుతున్నాను. కొత్తగా 21 జిల్లాలు ఏర్పడ్డాయి. వాటిలో ఉన్న ఏరియా హాస్పిటల్స్‌ను జిల్లా హాస్పిటల్ స్థాయికి తీసుకు వెళ్లడానికి చర్యలు తీసుకుంటే మంచిది. మా దగ్గర ఏరియా హాస్పిటల్ ఉంది. దానికి రూ.2 కోట్లతో రిపేయిర్స్ నడుస్తున్నాయి. దానిని జిల్లా హాస్పిటల్ స్థాయికి తీసుకు వెళ్లాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

శ్రీ జలగం వెంకట్రావు:- అధ్యక్షా, ఈ రోజు డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

ముఖ్యమంత్రిగారు ఒక మంచి విద్యావేత్తను తన క్యాబినెట్‌లో పెట్టుకున్నారు. వారు విద్యా రంగంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం మొదలు పెట్టారు. ఉస్మానియా యూనివర్సిటీ సెంటినరీ సెలబ్రేషన్స్‌కు డబ్బులు కేటాయించడం చాలా సంతోషంగా ఉంది. దానితోపాటు నాణ్యమైన చదువు అందరికీ అందించాలనే ఆలోచనతో ఎస్‌టి గురుకులాలు, మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేశారు. దానితోపాటు బిసిలకు కూడా గురుకులాలను ఈ సంవత్సరం కొత్తగా పెట్టారు. వాటితో పాటు ఎస్‌సి వుమెన్స్ కాలేజీలు పెట్టారు. నా

నియోజకవర్గంలో కూడా ఎస్‌సి ఆడపిల్లల కోసం మైనారిటీ ఆడపిల్లల కోసం, మగపిల్లల కోసం మూడు కాలేజీలు ప్రారంభం అయ్యాయి. చాలా ఆనందంగా ఉంది. ఎందుకంటే ఎస్‌సి వుమెన్స్ డిగ్రీ కాలేజీ ప్రయివేటు అకామిడేషన్‌లో పెట్టి స్టాండర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చాలా బాగా మెయింటెయిన్ చేస్తున్నారు. దాని నిర్మాణం చేయడానికి మేము పది ఎకరాల స్థలం కేటాయించడం జరిగింది. దానితోపాటు ఎస్‌టి ఆడపిల్లల కాలేజీ కోసం, మైనారిటీ ఆడపిల్లల కోసం కాలేజీల కోసం ఏడు ఎకరాలు కేటాయిస్తున్నాము. బిసి హాస్టల్ కోసం ఈ మధ్యనే స్థలం కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం మనం డిజిటలైజేషన్ విద్యాబోధన ప్రారంభం చేశాము. దానిని ముందుకు తీసుకువెళ్ళవలసిన అవసరం ఉంది. కాని ఇంకా ఇంగ్లీష్‌మీడియమ్ ఓరియంటేన్‌తో ఇంకా ముందుకు తీసుకువెళ్లాలి.

ఆడపిల్లల కోసం కెవిబి పాఠశాలలు చాలా బాగా నడుస్తున్నాయి. కాని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగా ల్యాగింగ్ ఉంది. అక్కడ పిల్లలు ఒకే రూమ్‌లో చదువుకుని, పడుకుంటున్నారు. క్లాస్‌రూమ్స్‌లో బెంచెస్ కావాలి, పడుకోవడానికి మంచాలు మొదలైన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. ఆ సదుపాయాలు కల్పిస్తే ఇప్పుడున్న భవనాలు సరిపోవు, మరికొన్ని భవనాలు నిర్మించాలని కోరుతున్నాను.

టిఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఒక మైనింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని వ్రాయడం జరిగింది. దానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు ఒక ఎక్స్‌పర్ట్‌కమిటీని ఏర్పాటు చేశారు. వారు తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారితో స్టడీ చేయించారు. ఆ కమిటీ మైనింగ్ యూనివర్సిటీ కాకుండా, సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రికమండ్ చేశారు. దానిలో భాగంగా School of Applied Sciences. School of Engineering. School of Environmental Studies. School of Humanitarian and Social Studies, School of Inter-Disciplinary Research and Development, School of Skill Development and School of Life Long Learning. ఏర్పాటు చేయమని చెప్పారు. ఇప్పటికే అక్కడ కావలసినంత భూమి ఉంది. 390 ఎకరాలు కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైనింగ్ క్రింద ఏర్పాటు చేసిన కళాశాల, కాకతీయ యూనివర్సిటీలో భాగంగా నడుస్తుంది. దానిని ఒక డీమ్డ్ యూనివర్సిటీ చేయమని కోరుతున్నాము. ముఖ్యంగా ఆ ప్రాంతంలో గిరిజనులు ఎక్కువ. ఆ ఏరియా మైనింగ్, పవర్ జనరేషన్ ఎక్కువగా ఉన్న ప్రాంతం. ముఖ్యంగా విద్యా రంగంతోపాటు లైబ్రరీలను బాగా స్ట్రెంగ్తెన్ చేయాలని కోరుతున్నాను. చాలా లైబ్రరీలకు భవనాలు కట్టారు కాని అక్కడ పుస్తకాలు లేవు, స్టాఫ్ లేరు అందువల్ల వాటిని స్ట్రెంగ్తెన్ చేయాలని కోరుతున్నాను.

మెడికల్ అండ్ హెల్త్ రంగంలో పి.జి. కోర్సులతో పాటు డిఎన్‌బి అనే ప్రోగ్రామ్‌ను డెవలప్ చేయాలి. చాలామంది నేర్చుకొని, అడిషనల్ మెడికల్ సర్వీసెస్ అందచేస్తారు. హెల్త్ రికార్డ్‌లను కంప్యూటరైజ్ చేయాలి. పిహెచ్‌సి, యుహెచ్‌సి పరిధిలో ఉన్న వారి హెల్త్ రికార్డ్‌లను మెయింటెయిన్ చేయాలి. దానితోపాటు వాక్సినేషన్స్, హెల్త్ ప్రాబ్లమ్స్ వచ్చినా ఏ విధంగా రియాక్ట్ అవుతున్నారో చూడడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వ రంగంలోని పిహెచ్‌సిలలో శానిటేషన్ సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. దానితోపాటు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ పరిధిలో అర్బన్ పార్క్స్ ఇప్పటికే నిర్మాణం చేస్తున్నారు. జిల్లాలలో అర్బన్ పార్క్‌లను ఏర్పాటు చేయాలి. కొత్తగూడెంలో ఈ మధ్యనే మొదలు పెట్టడం జరిగింది. దానిని బాగా డెవలప్ చేయాలని కోరుతున్నాను. అర్బన్ పార్క్స్‌లో ఎడ్యుకేషన్‌కు కూడా ప్రాముఖ్యం ఇవ్వాలి. అటవీ సంపద వల్ల లాభాలేమిటి, చెట్లను ఎందుకు పెంచాలనే వాటి గురించి పార్క్‌లలో బోర్డ్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. పార్క్స్‌లో ఎడ్యుకేషన్ కూడా ఒక భాగంగా ఉండాలి. పార్క్‌లను ఆ విధంగా డెవలప్ చేస్తారని ఆశిస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగూడెంలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేయాలని కోరడం జరిగింది. ముఖ్యమంత్రిగారు దానిని అంగీకరించారు. దాని గురించి ఢిల్లీకి ప్రతిపాదన పంపించారు. దాని మీద సానుకూలంగా స్పందించి, దానికి కావలసిన డిఫెన్స్ క్లియరెన్స్, మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ క్లియరెన్స్ ఇవ్వడం, ఇంకా కొన్ని స్టడీస్ అయిన తరువాత తప్పనిసరిగా ఎయిర్‌పోర్ట్ నిర్మాణం ప్రారంభం అవుతుంది.

**2.50 ప.** అధ్యక్షా, "ఉడాన్" అనే కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టింది. జరిగింది. ఆ కార్యక్రమంలో కొత్తగూడెం ఏయిర్‌పోర్టును చేర్చే విధంగా చర్య తీసుకుంటే బాగుంటుంది. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చెందే ఎయిర్‌పోర్ట్ అది ఒక్కటే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగూడెంలో ఒక టూరిజం హోటల్ నిమిత్తం, అదే విధంగా కిన్నెరసాని ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం నిధులు తెచ్చుకొని పెద్దఎత్తున కార్యక్రమాలు చేస్తున్నారు. ఇప్పటికే టూరిస్ట్‌ల ఇన్‌ఫ్లో బాగా ఉంది. ఫస్ట్ వన్ ఇయర్‌లో అరవై అయిదు వేల మంది టూరిస్టులను ఆకర్షించాము. ఇప్పుడున్న పరిస్థితులలో కెపాసిటీని పెంచితే, దాదాపు నెలకు 3040 వేల మందిని ఆకర్షించ గలమని ఆశిస్తున్నాము. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రసాద్ అనే

స్కీమ్‌లో భాగంగా, భద్రాచలాన్ని టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధిపరచి, భద్రాచలం కనెక్టివిటీని పెంచడానికి అనేక కార్యక్రమాలు చెయ్యాలి. వాటికి సంబంధించి కేంద్రప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించి తప్పనిసరిగా సాధించాలని కోరుతున్నాను. టాస్క్ అనే పథకం ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ ఏవైతే మొదలుపెట్టారో వాటిని వినియోగించుకుంటూ, కొత్తగూడెంలో కాన్స్‌టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్స్ నుండి రూ. 46 లక్షలు కేటాయించి, సెపరేట్ భవనాన్ని నిర్మించాలని కోరుతున్నాను. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఆయా కుటుంబాలకు ఉపాధి కల్పించాలని కోరుతున్నాను. చాలా మంది సపోర్ట్ కోసం వచ్చారు. ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహించి వారిని సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలోని నియోజకవర్గాలలో తీసుకుంటే, రెండు నియోజకవర్గాలలో రెండు, మున్సిపాలిటీలున్నాయి. అవి కొత్తగూడెం, కోరుట్ల అధ్యక్షా. అదృష్టవశాత్తు ఆయా నియోజకవర్గాల ఎం.ఎల్.ఏలు ఇద్దరం పక్కపక్కనే కూర్చున్నాము. ఒక నియోజకవర్గానికి నిధులిచ్చి అభివృద్ధి చేస్తున్నారు, మరొక దానికి ఇవ్వలేదు. ఇంకొక దానికి కూడా ఇవ్వాలి. తప్పనిసరిగా ఇవ్వాలి. ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌లో యాదాద్రి టెంపుల్‌కి సంబంధించి చెప్పాలి. వేముల వాడ టెంపుల్‌ని డెవలప్ చేయడానికి కృషి చేస్తున్నారు. అదే పద్ధతులలో భద్రాచలం టెంపుల్‌ని పెద్దఎత్తున డెవలప్ చెయ్యాలని, టూరిజంకి సంబంధించి ప్రసాద్ స్కీమ్ ద్వారా అభివృద్ధి చేయాలని, ఎండోమెంట్స్, టూరిజం డిపార్ట్‌మెంట్స్ సహకారంతో ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ విషయానికి సంబంధించి 1961 సంవత్సరంలో కొత్తగూడెంలో ఐటీఐని ఏర్పాటు చేయడం జరిగింది. 635 మంది పిల్లలు అక్కడ చదువుకుంటున్నారు. ఆ బిల్డింగ్స్ శిథిలావస్థలో ఉన్నాయి. ఎప్పుడు కూలిపోతుందో తెలియదు. పిల్లలకు హాని జరుగుతుందనే భయం ఉంది. తప్పనిసరిగా మినిస్టర్ గారు చర్యలు తీసుకొని కొత్త భవన నిర్మాణాలను చేపట్టాలని కోరుతున్నాను. దీనికి సంబంధించిన ప్రతిపాదన ఆల్‌రెడీ గవర్నమెంట్‌లో ఉంది. దయచేసి మేము అడిగిన కోరికలను, డిమాండ్స్‌ని అంగీకరిస్తారని తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను

శ్రీ సిహెచ్. వంశీచంద్ రెడ్డి : ధన్యవాదాలు అధ్యక్షా. అదే విధంగా స్పీకర్ స్థానంలో కూర్చున్నందుకు మీకు (శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్) శుభాకంక్షలు తెలియజేస్తున్నాను. వైద్యో నారాయణో హరి అని అంటాము. దేవుడు జన్మనిస్తే వైద్యుడు మనకు పునర్జన్మనిస్తాడు. అందుకే వైద్యులన్నా, వైద్య వృత్తి అయినా అపారమైన గౌరవం మన సమాజంలో ఉంది. ఈ రోజు ఈ వైద్య వృత్తిని చూస్తే, ఆసుపత్రులు కాసుల పేరుతో తహతహలాడిపోతున్నాయి. రోగాన్ని చూసి రోగిని పరీక్షించి వైద్యం అందించే రోజులు పోయి రోగి జేబులను చూసి వైద్యం అందించే రోజులు వచ్చాయి. రాష్ట్రంలో ఉన్నటువంటి పెద్ద గవర్నమెంట్ ఆసుపత్రులైన ఉస్మానియా, గాంధీ, ఈఎన్‌టి, నీలోఫర్, చెస్ట్ హాస్పిటల్స్, సరోజినిదేవి ఐ హాస్పిటల్, ఫీవర్ హాస్పిటల్, మెటర్నిటీ హాస్పిటల్ ఈ విధంగా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు చూస్తే, గతంలో వైద్యో నారాయణో హరి అనుకున్న మనం ఇప్పుడు ఆ ఆసుపత్రులకు వెళ్తే ప్రాణాలు హరి అనే పరిస్థితికి ఈ రోజు ప్రభుత్వ ఆసుపత్రులు వచ్చాయి. ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం, అశ్రద్ధ, తప్పులు, అసమర్థత వల్ల మొత్తం వైద్య, ఆరోగ్య శాఖకే రోగం వచ్చినటువంటి పరిస్థితి మనకు కనబడుతోంది. చాలా బాగా నిధులు కేటాయించాము. చాలా బాగా పోస్టులు క్రియేట్ చేశామని మిత్రులు చెప్పడం జరిగింది. ఇక్కడ నుండి అక్కడికి వెళ్లిన తరువాత మాట మారింది. ఇవే పద్దులపైన గత సమావేశాలలో ఇక్కడ నుండి మాట్లాడి అక్కడికి వెళ్లినవారు చెప్పిన విషయాలు నా దగ్గరున్నాయి. రూ. 4900/ కోట్లు కేటాయిస్తే, కేవలం రూ. 370/ కోట్లు ఖర్చు పెట్టారని ఇక్కడ నుండి అక్కడికి చేరిన వారు గత సంవత్సరం చెప్పారు. అలాగే శాఖలో సలభై శాతం ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయనే మాట ఆ రోజు చెప్పి, ఈ రోజు దానికి విరుద్ధంగా మాట్లాడుతున్నారనే విషయం మీ దృష్టికి తీసుకొస్తున్నాను. నగరంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలంటే అందరికీ భయం వేస్తోంది. ఆసుపత్రులన్నీ కూడా అవినీతికి అడ్డాలుగా, అక్రమాలకు నిలయాలుగా మారి, నిర్లక్ష్యపు వైద్య సేవలకు నిలయాలుగా నిలిచాయి. అధ్యక్షా అనేక ఉదాహరణలున్నాయి. మనం గొప్పగా చెప్పుకునే గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులలో విద్యుత్, నీటిసరఫరా లేదు. హాస్పిటల్స్‌లో ఆపరేషన్స్ చేసే పరిస్థితి ఉండడం లేదు. మనం తరచూ చూస్తున్నాము. గత నెలలో అక్యూట్ న్యూరో సర్జికల్ యూనిట్‌లో ఫ్లో మీటర్స్ పనిచేయక, ఆక్సిజన్ అందక, లక్ష్మణ్, రాజు, శర్మ అనే వ్యక్తులు చనిపోయారు. ఆసుపత్రుల నిర్వాకం వల్ల అలా జరిగింది. నీలోఫర్‌లో ఈ మధ్యనే సిజేరియన్ చేసిన మహిళలకు బ్లీడింగ్ ఆపడానికి ఇవ్వవలసిన మందులను జాప్యం చేయడం వల్ల పది మంది చనిపోయారు. అదే విధంగాసాయి ప్రవల్లిక అనే అమ్మాయికి సెలైన్ ఇవ్వకపోవడం వల్ల చనిపోయింది. గాంధీ, ఉస్మానియా, నీలోఫర్ ఆసుపత్రులు ఈ విధంగా ఉన్నాయి. ఇది నేను ఒక్కడినే చెప్పడం లేదు. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలు చెబుతున్నారు. మన నియోజకవర్గాలకు సంబంధించిన పేషెంట్స్

కోసం మనం తరచూ ఈ ఆసుపత్రులకు వెళ్తుంటాము. ఆసుపత్రులలో ఉన్న పరిస్థితులను మనం చూస్తున్నాము. ఆ ఆసుపత్రులలోని స్థితిగతులను మార్చడానికి మనం ఏమి చెయ్యాలో ఆలోచించవలసిన అవసరం ఉంది.

**3.00 మ.** అలాగే హాస్పటల్స్ అన్నీ లంచాలకు నిలయాలుగా మారుతున్నాయి. ప్రైవేట్ హాస్పటల్‌లో ఒక్కొక్క హాస్పటల్ ఒక్కొక్క మాదిరిగా డబ్బులు వసూలు చేస్తున్నాయి. కానీ ప్రభుత్వ హాస్పటల్స్‌లో మాత్రం లంచాలకు ఫిక్స్‌డ్ రేట్లు ఉన్నాయి. వీల్ చైర్ కావాలంటే రూ.100, పేషెంటుకు ఆక్సీజన్ సిలిండర్ పెట్టాలంటే రూ.150, స్ట్రెచర్ ఇవ్వాలంటే రూ.50, అంబులెన్స్‌లో డెడ్‌బాడీ తీసుకెళ్లాలంటే రూ.500, నార్మల్ డెలివరీకి రూ.500, హాస్పటల్‌లో సిజేరియన్ చేసి మగబిడ్డను ఇవ్వాలంటే రూ.3,000, ఆడ బిడ్డను ఇవ్వాలంటే రూ.2,000, బెడ్‌షీట్లు మార్చాలంటే రూ.50. శాసనసభ్యులం కూడా ఖద్దరు బట్టలు లేకుండా పేదవాడ మాదిరిగా హాస్పటల్ లోపలికి వెళ్లడానికి మనం కూడా రూ.10 ఇవ్వనిదే సెక్యూరిటీ లోపలికి వెళ్లనివ్వడు. ఈ మధ్యనే చెస్ట్ హాస్పటల్‌లో క్రిష్ణానాయక్ అనే ఒక పేద గిరిజనుడికి ఆక్సీజన్ సిలిండర్ పెట్టడానికి రూ.150 ఇవ్వకపోవడం వలన హస్పటల్‌సిబ్బంది ఆక్సీజన్‌సిలిండర్ పెట్టనందున అతను మరణించాడు. ఈ సంఘటనలో చర్యలు ఎవరి మీద తీసుకున్నారంటే ఇద్దరు వార్డు బాయ్‌లు ధన్‌రాజ్, నయీం అనే వారిమీద చర్యలు తీసుకున్నారు.

దేశం మొత్తంలో కూడా మాది తెలంగాణ రాష్ట్రం అని చెప్పుకోవడానికి సిగ్గు పడే విధంగా గాంధీ హాస్పటల్‌లో రాజు అనే పెయింటర్‌కి రూ.100 వీల్‌ఛైర్ కోసం అడిగితే ఆ డబ్బు ఇవ్వలేకపోవడంతో ఆ రాజు భార్య ఇంటికెళ్లి తన పిల్లవాడి టాయ్‌కారును తీసుకొచ్చి అతనిని హాస్పటల్ లోపల డాక్టరు గదిలోకి తీసుకెళ్లింది. ఇక్కడ కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉన్నప్పటికీ తీసుకోలేదు. హాస్పటల్ సూపరింటెండెంట్‌ని గవర్నర్ గారు పిలిచి జరిగిన సంఘటన ఎంత దురదృష్టకరం, నేను వార్తా పత్రికల్లో చూశాను, జరిగిన ఘటన మీద ఏమైనా చర్యలు తీసుకున్నారా అంటే గవర్నర్ గారు ఆదేశాలిచ్చిన తరువాత అప్పుడు మేల్కొని వెంకటరమణ, మహేంద్రాభాయ్ అనే ఇద్దరిని సస్పెండ్ చేశారు. వీరిద్దరూ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు. ఇక్కడ జరిగిన తప్పు సరిదిద్దుకోవడానికి అవుట్‌సోర్సింగు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. ఛెస్ట్ హాస్పటల్‌లో ఇద్దరు వార్డు బాయ్‌లను సస్పెండ్ చేశారు. జరిగిన సంఘటనలకు బాధ్యులు కేవలం వారేనా? వీరిమీద పర్యవేక్షణ ఎవరు చేయాలి? హాస్పటల్‌లో ఉన్న లంచావతారాలను ఎవరు అరికట్టాలి? జరిగిన సంఘటనలకు హాస్పటల్‌కి సంబంధించిన ఉన్నతాధికారులు, సీనియర్ డాక్టర్ల బాధ్యత కాదా అని అడుగుతున్నాను. హాస్పటల్ సూపరింటెండెంట్ బాధ్యత కాదా అని అడుగుతున్నాను. నేను రాష్ట్రంలోని ప్రజలందరి తరుపున అడుగుతున్నదేమిటంటే ఆరోగ్యశాఖా మంత్రిగారి బాధ్యత కాదా? అవుట్‌సోర్సింగు ఉద్యోగులనే ఎందుకు సస్పెండ్ చేయాలి? పెద్ద మనుషులను ఎందుకు సస్పెండ్ చేయకూడదు? మనమెందుకు బాధ్యత తీసుకోకూడదు. గౌరవ ఆరోగ్య శాఖామంత్రిగారు కూడా దీనిపైన బాధ్యత తీసుకున్నప్పుడే మనం మొత్తం రాష్ట్రానికి నమ్మకం ఇవ్వగల్గుతాము. ప్రభుత్వం కూడా నమ్మకం ఇచ్చే పరిస్థితిలో ఉంటుంది.

అలాగే ఉస్మానియా హాస్పటల్‌లో చనిపోయిన వారి డెడ్‌బాడీలను తీసుకెళ్లడానికి కూడా లంచాలు అడుగుతున్నారు. లంచాలు ఇవ్వనిదే డెడ్‌బాడీలను అంబులెన్స్‌లోకి ఎక్కించడం లేదు. అలాగే బంగారు తెలంగాణ గురించి మనం మాట్లాడుకుంటున్నాము. బంగారు తెలంగాణ ఏమో కానీ రాష్ట్రమైతే వైరల్ జ్వరాల తెలంగాణ మాదిరిగా మారుతున్నది. మన రాష్ట్రాన్ని డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ, మలేరియా, బ్రెయిన్ ఫీవర్ వంటి జ్వరాలు పట్టిపీడిస్తున్నాయి. ఇది నేను చెప్పేది కాదు. లోక్‌సభలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్రప్రభుత్వం సమాధానం చెబుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం రాష్ట్రంలో 3,160 స్వైన్‌ఫ్లూ కేసులు నమోదు కాగా వాటిలో 142 మంది చనిపోయారని లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం సమాధానమిచ్చింది. కానీ మన రాష్ట్రంలోనేమో మన ఉన్నతాధికారులు గానీ పెద్ద మనుషులు గానీ అంతా సవ్యంగా ఉంది. ఎవరేం బాధ పడాల్సిన అవసరం లేదని చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.

ఫండ్స్‌కి సంబంధించి మా ప్రభుత్వం గొప్పగా వేలకోట్ల ఫండ్స్ ఆరోగ్య శాఖకు ఇస్తున్నదని చెబుతున్నారు. కానీ వాస్తవానికి నేషనల్ హెల్త్‌పాలసీ 2002 ప్రకారం ఏ రాష్ట్రప్రభుత్వమైనా, కేంద్రప్రభుత్వమైనా వారి బడ్జెట్‌లో 7 శాతానికి తగ్గకుండా వైద్య ఆరోగ్య శాఖకు కేటాయించాలి. ఈ సంవత్సరం మనం ఎంత కేటాయించుకున్నామని చూస్తే కేవలం 4 శాతం. నేషనల్ హెల్త్ పాలసీ ప్రకారం మన రాష్ట్రంలో మొత్తం బడ్జెట్‌లో మనం కేటాయించుకోవలసింది రూ.10,475 కోట్లు. కానీ ప్రభుత్వం కేటాయించింది కేవలం రూ. 5,976 కోట్లు. ఇవి కేవలం కేటాయింపులు మాత్రమే తప్ప ఖర్చు కాలేదు. కేటాయించిన డబ్బులో 50 శాతం కచ్చితంగా ప్రైమరీ హెల్త్‌సర్వీసెస్ కోసం కేటాయించుకోవాలి. కానీ మనం దీనిని ఎక్కడా

పాటించడం లేదు. అసలు ఖర్చు ఎంత పెడుతున్నామనేది ఒకసారి చూద్దాం. గత సంవత్సరం మా పార్టీ నుంచి అధికార పార్టీకి వెళ్లిన వారే ఒప్పుకున్నారు. 2016-17లో TSMSIDC మొత్తం కేటాయించింది రూ.1493 కోట్లు కానీ దాంట్లో ఖర్చు పెట్టింది కేవలం 10.66 శాతమంటే కేవలం రూ.160 కోట్లు మాత్రమే. ఒకవేళ నేను తప్పు చెబితే కరెక్ట్ చేసుకుంటాను. TSMSIDCకి రూ.1493 కోట్లు కేటాయిస్తే ఖర్చు పెట్టింది రూ.160 కోట్లు. మన రాష్ట్రంలో ఉండే పిహెచ్‌సిలు, సబ్‌సెంటర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటలళ్లు, జిల్లా హాస్పటలు, మెటర్నిటీ హాస్పిటళ్లు, టీచింగ్ హాస్పిటళ్లు అన్నింటిలో ఉన్నటువంటి మెడికల్ సప్లయర్స్, ఎక్విప్‌మెంటు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసేది కేవలం 10.66 శాతం నిధులతోనే. దీంట్లో ఎస్సెన్షియల్ మెడిసిన్స్ కోసం కేటాయించింది రూ.223 కోట్లు అయితే ఖర్చు పెట్టింది రూ.55 కోట్లు. ఈ మధ్యనే మా మాడుగుల మండలంలోని పిహెచ్‌సి నుంచి ఒక ఫోన్ వచ్చింది. ఒకరైతు నాకు ఫోన్ చేసి సార్ హాస్పటల్ ఇలాగేనా ఉండేది అని అడిగితే, నేను ఏమైందని అడిగితే, నా మనువడికి జ్వరమొచ్చి హాస్పటల్ తీసుకెడితే పరీక్షించడానికి థర్మామీటర్ లేదని చెబితే నాకు నిజంగా బాధ కలిగింది. ఎందుకంటే మందులు, ఎస్సెన్షియల్ కమోడిటీస్ కోసం రూ.223 కోట్లు కేటాయిస్తే ఖర్చు చేసింది కేవలం రూ.55 కోట్లు. అలాగే కన్జ్యూమబుల్స్ అంటే సిరంజీలు గానీ బ్యాండేజీలకు గానీ రూ.70 కోట్లు కేటాయించుకుంటే ఖర్చు చేసింది మాత్రం రూ.5 కోట్లు. హాస్పటల్ బిల్డింగుల కోసం రూ.500 కోట్లు కేటాయించుకుంటే ఖర్చు చేసింది రూ.100 కోట్లు. అలాగే సి.టి స్కాన్ గానీ ఎమ్మారై స్కాన్ గానీ ఎక్స్‌రే కోసం గానీ రూ.700 కోట్లు కేటాయించుకుంటే 2016 17 ఆర్థిక సంవత్సరంలో ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు.

ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారం మన రాష్ట్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లు 7001 ఉండాలి. కానీ ఉన్నవి 4,197 అంటే ఇంకా 2,204 సబ్‌సెటర్లను మనం నిర్మించుకోవాలి. ప్రైమరీ హెల్త్ సెంటర్లు 1167 ఉండాల్సిన చోట 876 ఉన్నాయి. ఇంకా 291 నిర్మించుకోవాలి. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు 291కి గాను 107 ఉన్నాయి. ఇంకా 184 కావాలి. జిల్లా హాస్పటల్స్ కానీ ఏరియా హాస్పటల్స్ విషయం కానీ ఇదే పరిస్థితి ఉన్నది. గడచిన మూడు సంవత్సరాలలో ఎన్ని హాస్పటల్ భవనాలు నిర్మించుకున్నామంటే నాకు తెలిసి ఒక్క కొత్త ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను కూడా మనం నిర్మించుకోలేకపోయాము.

3.10 మ. కొత్తవి నిర్మించుకోకపోగా, గతంలో మా ప్రభుత్వం హయంలో నిర్మించిన పిహెచ్‌సిలను కూడా ఇంకనూ ప్రారంభం చేయలేదు. ఉదాహరణకు మా నియోజకవర్గంలోని చారగొండి, మైసిగండి, తోటపల్లి, సంపతన్న నియోజకవర్గంలోని రాజోళి, రావూపురంలో పిహెచ్‌సిలు నిర్మించి మూడు సంవత్సరాలైనప్పటికీ, వాటిని ప్రారంభించుకోకపోవడం వల్ల వాటి కిటికీలు, తలుపులు తీసుకుపోతున్నారు. ఆ పిహెచ్‌సిలను ప్రారంభిస్తే, అక్కడ డాక్టర్లని, పారామెడికల్ స్టాఫ్‌ని నియమిస్తే ప్రభుత్వంపై భారం పడుతుందనే ఉద్దేశంతో ఈరోజు ప్రభుత్వం ఉంది. మనం ఏం చెబుతున్నాము, ఏమి చేస్తున్నామనే విషయాన్ని ప్రజలు ప్రశ్నిస్తారు.

నేషనల్ హెల్త్ మిషన్ నుంచి రూ.1196 కోట్లు వస్తాయని ప్రభుత్వం చెబుతోంది. గత సంవత్సరం కేంద్రం మనకు రూ.750 కోట్లను శాంక్షన్ చేసి రూ.250 కోట్లనే రిలీజ్ చేసింది. కేంద్రం రిలీజ్ చేసే డబ్బులో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 40 శాతం మ్యాచింగ్ గ్రాంటుని రిలీజ్ చేయకపోవడం వల్ల మిగతా నిధులను రిలీజ్ చేయలేదు. మన డబ్బులను మనం ఖర్చు చేయము. కేంద్రం శాంక్షన్ చేసే నిధులకు కావాల్సిన మ్యాచింగ్ గ్రాంట్‌ని కూడా రిలీజ్ చేయకపోయినందున కేంద్రం ఇచ్చే నిధులను మనం పొందులేకపోతున్నాము. ప్రజా వైద్యం పై మనకు ఎంత చిత్తశుద్ధి ఉందనే విషయాన్ని మనం అర్థం చేసుకోవాల్సి ఉంది.

**మిస్టర్ స్పీకర్:-** ప్లీజ్ కంక్లూడ్.

**శ్రీ సి. వంశీ చంద్ రెడ్డి:-** ప్రభుత్వ పర్య వేక్షణ మరియు నియంత్రణ లేకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రుల వారు పేద రోగుల రక్తాన్ని పీల్చుకు త్రాగుతున్నారు. ఎత్తు పెంచడం కోసం నిఖిల్ రెడ్డి అనే సాఫ్ వేర్ రంగానికి సంబంధించిన యువకుడికి ఆపరేషన్ చేసిన విషయం, ఠాగూర్ సినిమాను తలపించేలా, యశోద ఆసుపత్రిలో చనిపోయిన రోగికి వైద్యం చేశామని బిల్ వేసిన విషయం ఈ విధమైన అనేక ఉదంతాలు చూశాము. తప్పు పరిస్థితులను సరిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే కదా.

**మిస్టర్ స్పీకర్:-** ప్లీజ్ కంక్లూడ్, లాస్ట్ వన్ మినట్.

**శ్రీ సి. వంశీ చంద్ రెడ్డి:-** అధ్యక్షా, పేద ప్రజలకు సంబంధించిన వైద్యం గురించి మాట్లాడుతున్నాను. ప్రైవేట్ ఆసుపత్రుల గురించి గవర్నర్ గారే కామెంట్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. క్యాన్సర్ కేర్ ఇండియా 30వ వార్షికోత్సవ సందర్భంగా, రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రుల్లో నైతికత లోపించిందని, మన రాష్ట్రం రోగిగా మారుతుందా, అనే ప్రశ్నను గవర్నర్ గారు వేయడం జరిగింది. రోగులను మానవత్వం చూడాలని చెబుతూ, మనిషికి రోగం కన్నా ఆసుపత్రిలో ఇచ్చే బిల్లును చూసే ఆ మనిషి చనిపోయే పరిస్థితి మన

రాష్ట్రంలో వస్తోంది అని గవర్నరు గారుమాట్లాడిన విషయాలను గుర్తుకు తెస్తున్నాను.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: మీరడిగిన విధంగా రెండు నిమిషాల్లో పూర్తి చేయండి.

**శ్రీ సి. వంశీ చంద్ రెడ్డి:-** అధ్యక్షా, ప్రైవేట్ ఆసుపత్రులకు స్టంట్లపై 800 శాతం లాభం వస్తోందని, నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ స్టంట్ల రేట్లపై ప్రైస్ క్యాప్‌ని పెట్టినప్పటికీ, అంజియోప్లాస్టిక్‌కు సంబంధించిన కాస్ట్‌ను అధికంగా చేసి, ప్రైస్ క్యాపింగ్ లాభాన్ని రోగులకు అందకుండా ఆసుపత్రులు ప్రయత్నం చేస్తున్న విషయమై తగు చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను. రాష్ట్రంలో పుట్టగొడుగుల్లా వెలసిన డయాగ్నస్టిక్ సెంటర్లల్లో ఒక్కో వైద్య పరీక్షకు ఒక్కో డయాగ్నస్టిక్ సెంటర్ ఒక్కో రేటును తీసుకొనే విషయంలో పర్యవేక్షణ చేయాలని, రాష్ట్రంలోని ప్రతి డయాగ్నస్టిక్ సెంటర్‌లో ఏపరీక్షకు ఎంత రేటు వసూలు చేయాలనే ధరల పట్టికలను విధిగా ప్రదర్శించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను. 13,933 వైద్యుల పోస్టులకు 4167 ఖాళీలు ఉన్నందున వాటిని వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను. గ్రామాల్లో పని చేసే 40 శాతం మంది వైద్యులు డిప్యుటేషన్‌పై వచ్చి హైదరాబాద్‌లో పని చేస్తున్నారు. తక్షణమే ఈ 40 శాతం డిప్యుటేషన్‌లను తొలగించాలని మంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఆరోగ్య శ్రీ, 104,108లను బలోపేతం చేయాలని మంత్రి గారిని కోరుకుంటున్నాను.

**మిస్టర్ స్పీకర్:-** దయచేసి ఒక నిమిషంలో పూర్తి చేయండి.

**శ్రీ సి. వంశీ చంద్ రెడ్డి:-** అధ్యక్షా, మహబూబ్‌నగర్‌లో ఎవరిని అడిగినా వైద్య శాఖ మంత్రి గారు మంచి వారని చెబుతారు. కానీ, వారి శాఖ పనితీరు మాత్రం అంత మంచిగా లేదు. మన రాష్ట్రంలో కాన్పులకు పోతే కడుపుకోతే అనే పరిస్థితి ఉంది. భారతదేశం మొత్తంలో సిజేరియన్ విభాగంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది, మొత్తం జరిగే కాన్పుల్లో 58 శాతం సిజేరియన్ల ద్వారా కాన్పులు జరుగుతున్నాయనే విషయాన్ని ఆలోచించాల్సి ఉంది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో 74.9 శాతం, ప్రభుత్వాసుపత్రుల్లో 40.6 శాతం సిజేరియన్ కాన్పులు జరుగుతున్నాయి. కొత్త పాలసీని తీసుకువచ్చి వచ్చే సంవత్సరం నాటికి మన రాష్ట్రం నార్మల్ డెలివరీస్‌లో దేశంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా చూడాలని,

(మైక్ కట్ చేయబడింది )

**శ్రీ సున్నం రాజయ్య:-** అధ్యక్షా, ఈరోజు పాఠశాల విద్య, వైద్య, ఆరోగ్య శాఖ పద్దులపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. 529 గురుకుల పాఠశాలలను మంజూరు చేశామని ఉపముఖ్యమంత్రి గారు తెలియజేసినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. మానసిక వికాసానికి విద్య ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రభుత్వం కేజి టూ పీజి విద్య అందిస్తామని తెలియజేసిన దానిలో భాగంగా గురుకుల పాఠశాలలతో సరిపెట్టకుండా, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి తరగతి నుంచి పదోతరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధన చేపట్టే విధంగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రభుత్వ పాఠశాలలు చాలా దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయి. మండల మరియు జిల్లా స్థాయిల్లో పాఠశాలల పర్యవేక్షణకై ఎమ్ఈఓలు లేరు. మా భద్రాద్రి కొత్త గూడం జిల్లాల్లో 17మంది ఎమ్ఈఓలకు 17మంది ఎఫ్ఏసీలే. హైస్కూల్ ఉపాధ్యాయులు వాళ్ల పాఠాలను ఎప్పుడు బోధిస్తారు, ఎప్పుడు 60 నుంచి 70 గ్రామాల్లోని పాఠశాలలను పర్యవేక్షణ చేస్తారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో ఖమ్మంకు ఒకటే ఎమ్ఈఓ పోస్టు ఉన్నది. భద్రాద్రి కొత్త గూడం జిల్లాల్లో మొత్తం ఇన్‌చార్జ్‌ల పాలనే నడుస్తోంది. కావున, తక్షణమే పోస్టులను మంజూరు చేయలని కోరుతున్నాను. భవనాలు, కనీస మౌలిక వసతులు, ఉపాధ్యాయులు లేక పాఠశాలలు చాలా దయనీయ స్థితిలో పాఠశాలలు ఉన్నాయి. భూపాలపల్లి జిల్లా, వాజేడు మండలం, గుమ్మడిదొడ్డి గ్రామంలో ఒక రెగ్యులర్ టీచర్ మరియు నలుగురు వలంటీర్లు ఉన్నారు. అక్కడ పాఠశాల భవనం కూలిపోయే దిశలో ఉంది, అక్కడ ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవు, రేషనలైజేషన్ పేరుతో ఉన్న పాఠశాలలను, ఉపాధ్యాయలను తొలగించే పరిస్థితే కానీ, అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేరు. 1998వ సంవత్సరం డిఎస్సీ ద్వారా సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులను 2006,08,10,14వ సంవత్సరాల్లో డిఎస్సీలు వేసినప్పటికి వారిని ఇప్పటికీ తీసుకోలేదు. స్పెషల్ డిఎస్సీని మరియు జనరల్ డిఎస్సీని నిర్వహించాలి. భూపాలపల్లి, ఏటూరు నాగారం, ఆదిలాబాద్, భద్రాద్రి జిల్లాలో స్పెషల్ డిఎస్సీలను పెట్టి,

**3.20 ని.** ఈ మూడు జిల్లాల్లో స్పెషల్ ఏజెన్సీ డి.ఎస్.సి. ఏర్పాటు చేసి అన్ని పాఠశాలల్లో టీచర్లను నియమించాల్సిన అవసరం ఉంది. ఉన్నత విద్యకు సంబంధించి 405 జూనియర్ కాలేజీలు ఉంటే అందులో 250 జూనియర్ కాలేజీల్లో ఇన్‌ఛార్జ్‌లే ఉన్నారు. ఉదాహరణకు మా భద్రాచలంలో శేషుబాబు అనే పేరు గల ఒక లెక్చరర్

ఉన్నారు. ఆయన ఒక్కడే పాఠాలు ఎప్పుడు చెప్పాలి, కాలేజీని ఎప్పుడు మానిటర్ చేయాలి? మొత్తం అన్ని చోట్ల ఎఫ్.ఏ.సి. లతో నడిపిస్తున్నారు. కనుక రెగ్యులర్ టీచర్లను నియమించాల్సిన అవసరం ఉంది. ఉన్నత విద్యకు సంబంధించి జూనియర్ కళాశాలకు, డిగ్రీ కళాశాలకు వేర్వేరుగా ప్రిన్సిపాల్స్ ఉండాల్సిన అవసరం ఉంది. ఈ టీచర్ పోస్టులకు సంబంధించి ప్రస్తుతం ఉన్న వారికి ప్రమోషన్లు ఇస్తారా లేక పబ్లిక్ సర్వీస్ కమీషన్ నుండి కొత్త పోస్టులను తీస్తారా అనే విషయం ఆలోచించాలని కోరుతున్నాను. జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో కాంట్రాక్ట్ లెక్చరర్లు ఉన్నారు. ఈ మధ్య కాలంలో ఉప ముఖ్యమంత్రి గారు చర్చోపచర్చలు జరిపి వారికి మినిమమ్ వేతనాలు పెంచారు. కానీ వారందరినీ రెగ్యులర్ చేస్తే ఉపయోగముంటుందని నేను అంటున్నాను. కళాశాలల్లో పని చేస్తున్న సిబ్బంది 20 నుండి 40ఏళ్లుగా పని చేస్తున్నారు. 88మంది స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్ చేసే వారికి 2006 సంవత్సరంలో రూ.8వేల వేతనం ఇచ్చారు. జూనియర్ లెక్చరర్లకు రూ.37వేల నుండి రూ.42వేల వరకు ఇచ్చారు. కానీ, స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్ చేసే సిబ్బంది మొత్తం పీ.జి.లు, డిగ్రీలు, డబుల్ ఎమ్.ఏ.లు చేసిన వాళ్లు ఉన్నారు. 88 మంది మాత్రమే ఉన్నారు, కాబట్టి వారి విషయంలో కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది.

భద్రాచలంలో డిగ్రీ కాలేజి అవసరం ఉంది. అక్కడ ఉన్న 550 మంది గిరిజన ఆడ పిల్లలు వేరే ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలంటే డిగ్రీ కాలేజి కావాలి. చర్లలో 750మంది జూనియర్ కాలేజీలో చదువుతున్న విద్యార్థులు ఉన్నారు. వాళ్లు మొత్తం ఎస్.సి., ఎస్.టి., బి.సి. కులాలకు సంబంధించిన పిల్లలు ఉన్నారు. వాజేడు, వెంకటాపురం, చర్ల 60 నుండి 70 కిలో మీటర్ల దూరం ఉంటుంది. వెంకటాపురానికి ఆనాడు 1999 సంవత్సరంలో కడియం శ్రీహరి గారు విద్యాశాఖా మంత్రిగా ఉన్నప్పటి నుండి మొత్తుకుంటున్నప్పటికీ ఒక్క జూనియర్ కాలేజి కూడా లేదు. విద్యార్థులందరూ ప్రైవేటు కళాశాలలకు వెళ్లిపోతున్నారు. కాబట్టి, తక్షణమే జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. భద్రాచలంలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయండి. ఆంధ్ర తెలంగాణ విభజనలో ఉన్న ఒక్క పాలిటెక్నిక్ కాలేజీ ఆంధ్ర రాష్ట్రానికి వెళ్లిపోయింది. భద్రాచలానికి పాలిటెక్నిక్ కాలేజి లేదు. సాంకేతిక విద్య చాలా అవసరం కాబట్టి, భద్రాచలంలో పాలిటెక్నిక్ కాలేజీని ఏర్పాటు చేయాలి.

ఆట పాటలతో విలు విద్యలో అంతర్జాతీయంగా ముందుకు పోతూ రాణించిన మిడియం బొజ్జ, కన్నారావు గార్లకు ఎటువంటి గుర్తింపూ లేదు. భద్రాచలంలో ఒక ఇండోర్ స్టేడియం అవసరం ఉంది. వైద్యం అందని ద్రాక్ష పండుగా తయారైంది. భద్రాచలంలో ఉన్న ఏరియా ఆసుపత్రిని మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. అదిలాబాదు నుండి భద్రాచలం వరకు చూస్తే ఏ ఆసుపత్రిలో కూడా డాక్టర్లు, మిగిలిన సిబ్బంది, కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవు. మూడు నెలల క్రితం వెంకటాపురం ఆసుపత్రిని నేను విజిట్ చేసినప్పుడు అక్కడ బెడ్స్ లేకపోతే అప్పటికప్పుడు పీ.ఓ. గారితో మాట్లాడి ఆరు బెడ్లు ఏర్పాటు చేయించాను. వెంకటాపురం ఆసుపత్రి సిథిలావస్థలో ఉంది. కనీస మౌలిక సదుపాయాలు చేకూర్చాల్సిన అవసరం ఉంది. వాజేడు, చర్ల, వెంకటాపురం, దుమ్ముగూడెం, నర్సాపురం, పర్వతాల ఆసుపత్రుల్లో డాక్టర్లను నియమించాల్సిన అవసరం ఉంది. రాజధాని నగరమైన హైదరాబాదులో ఉస్మానియా, గాంధీ, నిమ్స్, ఎమ్.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రుల్లో చాలా దయనీయ పరిస్థితి ఉంది. బడ్జెట్‌ను గురించి ఆశాజనకంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు చెప్పారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాల్సిన అవసరం ఉంది. ఆశా వర్కర్లు అరణ్యరోదనలో ఉన్నారు. అడవుల్లో, పుట్టల్లో, కొండల్లోని ప్రజలకు సేవ చేసే ఆశ వర్కర్లకు వేతనాలు పెంచాల్సిన అవసరం ఉంది. సెకెండ్ ఎ.ఎన్.ఎమ్.ల విషయంలో కూడా సరైన ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. భద్రాచలం ఏరియా ఆసుపత్రి చాలా ముఖ్యమైనది. మొత్తం ఇండియాలోనే రాష్ట్రపతి అవార్డు తీసుకున్న ఆసుపత్రి అది. కంటి ఆసుపత్రిలో కంటి డాక్టరును నియమించాల్సిన అవసరం ఉంది. భద్రాచలానికి అనుసంధానంగా ఒక పి.హెచ్.సి. ఉండాల్సిన అవసరం ఉంది. తెలంగాణలోని అన్ని రాష్ట్రాల ఆసుపత్రుల్లో కన్నా మా భద్రాచలం ఆసుపత్రికి ఎక్కువ మంది గిరిజన రోగులు వస్తారు. అడవులు అంతరించిపోయే పరిస్థితి ఏర్పడుతుంది కనుక అటవీ హక్కుల చట్టం అమలు చేయాల్సిన అవసరం ఉంది. భద్రాచలం పుణ్య క్షేత్రాన్ని టూరిజం పరంగా అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉంది.

***డా. జెట్టి గీతా :-** అధ్యక్షా, నేను పరిశ్రమల శాఖకు సంబంధించి మాట్లాడతాను. సమయం ఉంటే టూరిజం మరియు కల్చర్ గురించి కూడా మాట్లాడతాను. పరిశ్రమల శాఖకు ప్రపంచం మొత్తం మీద చాలా ప్రాధాన్యత ఉంది. ఉపాధి కల్పన కావాలంటే పరిశ్రమల మీద ఆధారపడవచ్చు. ఇందులో ముఖ్యంగా మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టారులో ఉత్పాదనలు ఎక్కువగా జరిగితే ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభిస్తాయి. ఆ విషయాన్ని గుర్తించే మన

---

* An asteriswk before the name idicates confirmation by the Member

ప్రధాన మంత్రి మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా అనే ఒక నినాదాన్ని తీసుకొచ్చారు. అదే విధంగా ఇక్కడ కూడా మేక్ ఇన్ తెలంగాణ అన్నారని నేను పేపర్లలో చూడడం జరిగింది. మేక్ ఇన్ తెలంగాణ అన్నప్పుడు తప్పని సరిగా మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టారుకు ఊతం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు వస్తున్న పెట్టుబడులను బట్టి, మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టారులో ఒక పెద్ద కంపెనీ వచ్చినట్లు నాకు కనపడడంలేదు. అటువంటి కంపెనీలు ఏమైనా వచ్చాయా అని మంత్రి గారిని అడుగుతున్నాను. వారు లెక్కలు చెప్పారు. అంతకన్నా ముందు నేను మా బ్యాక్‌గ్రౌండ్ కూడా చెప్పాలి. వన్ సైడెడ్ అయిపోతున్నది. మేము కూడా ఏమి చేశామో చెప్పుకోక పోతే బ్యాలెన్స్‌డ్‌గా ఉండదు. మంత్రి వర్యులు హైదరాబాదును విశ్వ నగరంగా చేస్తామని అంటున్నారు. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చేనాటికే హైదరాబాదుకు విశ్వ నగరంగా పేరు ఉందని వారికి నేను గుర్తు చేయాలి. చాలా పెద్ద పెద్ద పెట్టుబడులు వచ్చాయి. Preferred destination అని కూడా మమ్మల్ని అనడం జరిగింది. "Rankings on the Ease of Doing Business in India." during the year 2007 అనే పుస్తకంలో వ్రాసిన ప్రకారం ఆరోజుల్లోనే హైదరాబాదు నెంబర్ వన్‌లో ఉంది.

3.30 మ. అంతే కాకుండా మేము వచ్చేలోపే successive Congress regimeలో Government of India నుంచి చాలా పెద్ద Research Laboratories మన ప్రాంతానికి రావడం జరిగింది. అంటే, మీ ప్రభుత్వం వచ్చే సరికే C.C.M.B., D.R.D.L, D.M.R.L., N.I.N., N.G.R.I., I.I.C.T., N.F.C., వచ్చాయి. Public sector యూనిట్‌లో కూడా B.H.E.L., H.M.T., H.I.L., I.D.P.L., ఇప్పుడు ఇది మూతపడింది. H.C.L., E.C.I.L., ఇవన్నీ కూడా ఇందిరమ్మ ఇచ్చిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు వి.వి. రావుతో సహా చాలా Ancillaries వచ్చాయి. Ancillaries అంటే, అవసరమైన components create చేసే పరిశ్రమలు, మరియు వాటికి అనుబంధమైన పరిశ్రమలు వచ్చినందుకే, ఇప్పుడు పెద్ద B.H.E.L town ship, E.C.I.L. town ship లు తయారయ్యాయి. ఈ విధంగా గమనిస్తూ పోతే higher learning institutions చాలా వచ్చాయి.

Films also is an Industry. అదే విధంగా ఫిల్మ్స్‌కి సంబంధించిన సెటప్స్ అన్నీ కూడా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా పేరుగాంచిన Asian Institute of Gastroenterology, Appollo, Care, L.V.Prasad Eye Institute, Cancer Centres వంటివి మన ప్రాంతంలో చాలా వచ్చాయి. మొదటి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ 1991వ సంవత్సరంలో మన వద్ద వచ్చింది. మీరు వచ్చేలోపే we were known as the Bulk Drug Capital of India. అంటే, 1/3rd of the bulk drugs were being produced from Andhra Pradesh. అదే విధంగా సిమెంట్ పరిశ్రమలు, బయోటెక్నాలజీ genome Valleyని మా ముందు **ప్రభుత్వం** కట్టినప్పటికీ, మేము మూడవ ఫేజ్‌లో కర్కపట్ల గ్రామం, ములుగు మండలం, నా పాత నియోజక వర్గం గజ్వేల్‌లో, ప్రస్తుత ముఖ్యమంత్రి గారి నియోజకవర్గమైన కర్కపట్లలో third phase biotechnology° 300 ఎకరాల భూమిలో ఏర్పాటు చేశాము. అదే విధంగా మీరు Momentum keep up చేయండి.

ఇవే కాకుండా మా ప్రభుత్వం పాలనలో ఉన్న పది సంవత్సరాల్లో International Airport, P.V. Narasimha Rao Express Flyover, పెద్ద 160 కిలోమీటర్లు O.R.R.ని వేయడం. మెట్రో రైల్ ప్రాజెక్టుని కూడా మేము తేవడం జరిగింది. ఇవే కాకుండా మెదక్‌లో I.I.T., BITS Pilani, Tata Institute of Fundamental Research, Tata Institute of Social Sciences, Tata Energy Research Centre, Symbiosis Institute of Management, NAPIER ఇలాంటి వాటిని కూడా మా ప్రభుత్వం ఉన్నప్పుడు తెచ్చాము. మా ప్రభుత్వం **వచ్చినప్పుడు** I.T. exports 8శాతం ఉంటే, ఒక్క 2004 సంవత్సరంలోనే 12 శాతానికి ఇంప్రూవ్ అయ్యింది. తెలంగాణ రాష్ట్రం కావాలని అందరం కోరుకున్నవారమే, తెలంగాణ నుంచి ఉన్న కాంగ్రెస్ మంత్రుల మందరం పోరాడినవారమే, ఢిల్లీలో సమయం పెచ్చించి, రాజీనామాలు చేసి, అక్కడ మా అందరి అధినేతల్ని ఒప్పించి, మెప్పించి ప్రయత్నాల్లో అప్పుడు ఉన్నాము. Ease of doing business లో తెలంగాణ ప్రభుత్వానికి first rank వచ్చిందని అన్నారు. చాలా సంతోషం. కానీ I have to add a fact, మన రాష్ట్రంతోపాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కూడా ప్రథమ స్థానంలో వచ్చింది. రెండు తెలుగు రాష్ట్రాలు ప్రథమ స్థానంలో పోటీపడి రావడం జరిగింది.

అదే విధంగా మహేంద్ర, మహేంద్ర విషయంలో అందరం గర్వించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, Government is a continuous process. మేము చేసిన వాటిని చేయలేదని, అదే విధంగా మీరు చేసిన వాటిని చేయలేదని చెప్పకూడదు. You can take the credit for this. Mahendra & Mahendraలో ఎంతోమందికి ఉపాధిని కల్పిస్తున్నాము. అదే విధంగా మా నియోజక వర్గం జహీరాబాద్‌కి వచ్చి ఫోర్ వీలర్స్ వాహనాలను తయారు చేసే దాని కోసం ముఖ్యమంత్రి గారు ప్రారంభోత్సవం కూడా చేశారు.

అదే విధంగా N.I.M.Z. National Investment Manufacturing Zone. ఇదొక కొత్త పాలసీ యూ.పి.ఏ-2 రావడం జరిగింది. అప్పుడు ఒక రాష్ట్రానికి ఒక నిమ్జ్ ఇస్తుంటే, 12,500ఎకరాలు భూమి ఇవ్వాలని చెప్పడం జరిగింది. దానికోసంమని అప్పటి ముఖ్యమంత్రి గారు, తన నియోజకవర్గానికి తీసుకువెళ్లాలనుకుంటే, యు.పి.ఏలో తెలిసిన మంత్రుల ద్వారా, ఈ విషయంపై ఒత్తిడి తెచ్చి తెలంగాణ ప్రాంతానికి తెచ్చుకున్న విషయాన్ని ఎవరూ కాదనలేరు. కానీ నిమ్జ్ విషయాలను మంత్రి గారు మీ ద్వారా నాకు తెలియచేస్తున్నాను. నిమ్జ్ ఎందుకో స్లోడౌన్ అయ్యింది. ఇప్పుడు ఫార్మా సిటీపై దృష్టి పెట్టినందును నిమ్జ్‌ని పట్టించుకోవడం లేదు. మొదటి ఫేజ్‌లో అక్కడ మూడు గ్రామాల నుంచి రైతుల వద్ద భూమిని తీసుకుని డబ్బును అప్పజెప్పారు, కానీ, తక్కిన ప్రాసెస్ ఏమి జరగడం లేదని తెలియజేస్తున్నాను. ఆ విషయాలను మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

మా ప్రభుత్వం 2004 సంవత్సరంలో ఉన్నప్పుడు రెవెన్యూ డెఫిసిట్ 22 వేల కోట్ల రూపాయలు ఉన్నాయి. ఎనిమిది సంవత్సరాలుగా మేము సర్‌ప్లస్‌గా ఉంటూ, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత సర్‌ప్లస్ రాష్ట్రాన్నే మీకు అప్పజెప్పడం జరిగింది. Per capita income 22 వేలు ఉన్న దానిని ఇంప్రూవ్ చేస్తూ ఒక లక్షకు పైగా 2014వ సంవత్సరంలో మీకు అప్పజెప్పాము. అదే విధంగా పర్ క్యాపిటాను మీరు ఇప్పుడు పెంచారు సంతోషం. We have also done our bit. Us based institute by name CATO మా ప్రభుత్వం గురించి 2009వ సంవత్సరంలోనే వ్రాస్తూ between 2005 and 2009, Andhra Pradesh and Gujarat were the two states that registered the biggest improvement in economic freedom with their overall scores being 0.11 each. Andhra Pradesh score went up from 0.40 to 0.51 which is proportionately faster than Gujarat. 2005 సంవత్సరంలోనే ఏడవ స్థానం నుంచి మూడవ స్థానానికి రావడం జరిగిందని వారు చెబుతున్నారు. ఇలాంటి విషయాలు మేము చెబుతూపోతే చాలా ఉన్నాయి. Ease of doing business లో మాకు రికగ్నిషన్ వచ్చిందనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా GSDP లో కూడా manufacturing sector మీద మంత్రి గారు దృష్టిసారించాలని కోరుతున్నాను. ఇప్పుడు **<u>50 నుంచి 60</u>** శాతం ఉన్న జి.ఎస్.డి.పి.ని, 25శాతం వరకు తీసుకువెళ్లాలనే విజన్ వుందని, అదే విధంగా manufacturing sector ని ప్రోత్సహించాలని కోరుతున్నాను. మా సమయంలో కూడా పెట్టుబడులను బాగానే అట్రాక్ట్ చేశాము. This is from the Economic Survey Outlook 2017. As per that, the number of industries that came up were 3,327, number of investments which came are .51,358 **crores** number of people who got employment was 2,12,0,33. ఇక్కడ ఒక చిన్న విషయాన్ని తమ ద్వారా మంత్రి గారికి తెలియపరుస్తున్నాను. Industries department లో విద్యుత్‌ను చేర్చడం సరికాదు. ఎందుకంటే, మొత్తం **రు.51,358 కోట్లు** అయితే, అందులో 87 పవర్ యూనిట్స్‌లోనే 21,856 crores. Almost 50% of your investments have come from the power sector. I.T. సెక్టార్ కూడా ఇందులోకి రాదు. I.T., Sector is entirely different. IT means employment generation. ఇక్కడ 5 యూనిట్లు మాత్రమే వచ్చాయి. ఎంప్లాయిమెంట్ జనరేషన్ 22,300 అంటే, ఎంప్లాయిమెంట్ జనరేషన్ ఎంతగా ఉంటుందో అర్థం చేసుకుంటే, ఈ రెండింటినీ కూడా ఇందులో నుంచి తీసివేస్తే అప్పుడు మనకు కరెక్ట్ ఫిగర్స్ వస్తాయని మంత్రిగారికి నేను తెలియజేస్తున్నాను.

బడ్జెట్ ఏదైతే పెట్టారో, ఇది చాలా లెస్ అని associations నుంచి information తీసుకుని వచ్చాను. ఇది సరిపోని బడ్జెట్ అని, బడ్జెట్‌ని ఇంకా పెంచాల్సిందని, అదే విధంగా ప్రాధాన్యత కూడా ఇవ్వాలని చెప్పారు.

**3.40 మ.** ఎంప్లాయిమెంట్ జనరేషన్ casscading ఎఫెక్ట్ ఎంత ఉంటుంది, ఒక్క ఇండస్ట్రీ వచ్చిందంటే కూరగాయలు అమ్ముకునే వారి దగ్గర నుంచి గడ్డం గీసే వారి వరకు ఎంతో మందికి అందులో ఉద్యోగాలు వస్తాయి. This has a big cascading effect. Spill-out effect ఇండస్ట్రీస్‌కు ఉంటుంది. వాళ్లందరికి కూడా సరైన వసతులు కావాలి కాబట్టి the budget has to be increased. ఇప్పుడున్న బడ్జెట్ సరిపోదు. రూ.895కోట్లు వీళ్లకు ఏమి సరిపోతుంది. దానికి లెక్కలు చెప్పాలంటే వెయ్యికి పైగా ఇంకా ఇవ్వని రాయితీలు ఉన్నాయి. M.S.M.E. లకు, చిన్నసూక్ష్మ మధ్య పరిశ్రమలకు 810కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. తక్కిన దాంట్లో ఎస్.సిలకు రూ.100కోట్లు, ఎస్.టిలకు రూ.125కోట్లు కేటాయించారు. ఈ డబ్బు వారికి ఎలా సరిపోతుంది. ఇందులో టి.పి.ఐ.ఐ.సికి కేటాయింపులు లేవు. వాళ్లకు పెద్ద పెద్ద ప్రాజెక్టులు అప్పజెప్పారు. నిమ్స్, ఫార్మాసిటిని కూడా వాళ్లకే అప్పజెప్పారు. కొన్ని వేల కోట్లు వాళ్లకే పోతాయి. వాళ్లకి కూడా బడ్జెట్ కేటాయిస్తేనే కదా, వాళ్లు కూడా స్పీడప్ అవుతారు. డబ్బు లేకుంటే ఆ రైతులకు వాళ్లు ఏమి ఇస్తారు. దాని మీద ఇన్వెస్ట్‌మెంట్ ఎట్లా వస్తుంది.

కేంద్రప్రభుత్వం చాలా వరకు నిధులు కేటాయిస్తున్నది. కేంద్రప్రభుత్వం మాస్టర్ ప్లానింగ్‌కి అంతా ఖర్చు పెట్టబోతుంది. కాబట్టి అది కూడా మనం సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. ఎస్.సి, ఎస్.సి ఎంట్రప్రెన్యూర్స్ బిల్లు ఈ రోజు రాబోతుంది. వాళ్ల డబ్బు వాళ్లకు ఉంది. డబ్బు ఎందుకు ఖర్చు పెట్టడం లేదు. ఏ బడ్జెట్‌లో చూసినా ఎస్.సి, ఎస్.టి బడ్జెట్‌కి 30శాతం, 27శాతం, మ్యాగ్జిమమ్ 40శాతం ఖర్చు పెట్టి ఉంటారు. దాదాపు రూ17వేల కోట్లు గత మూడు సంవత్సరాలుగా నాన్ ఎక్స్‌పెండిచర్‌లో ఉన్నది. పరిశ్రమలకు వచ్చినటువంటి ఎస్.సి, ఎస్.టిలకు ఆ డబ్బు ఉండగా ఖర్చు ఎందుకు పెట్టరు. బిల్లు పెట్టిన తర్వాత ఇలాంటి పరిస్థితి లేకుండా ఇంప్లిమెంటేషన్ సక్రమంగా జరిగితే ఎస్.సి, ఎస్.టిల జీవితాలు తప్పకుండా బాగుంటాయని నేను విశ్వసిస్తున్నాను. తప్పకుండా మీరు ఆ విధంగా చేస్తారని నేను ఆశిస్తున్నాను.

ఇండస్ట్రీ సెక్టారు గురించి మరో ముఖ్యమైన విషయం చెబుతాను. కేంద్రప్రభుత్వంలో స్కిల్ ఇండియా మిషన్ ఫర్ ది అన్ ఎంప్లాయిడ్ యూత్ అనే నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్ ఉన్నది. అందులో మనం కూడా జాయిన్ అయితే ఎంప్లాయిమెంట్ జనరేషన్‌కి అనుకూలంగా ఉంటుంది. మన యూత్ **ఎంప్లాయి** చేసుకోవాలంటే వాళ్ల స్టాండర్డ్స్ కానీ, స్కిల్ డెవలప్‌మెంట్ అంతగా ఉండదని చాలా మంది పెద్ద పారిశ్రామిక వేత్తలు ఫీల్ అవుతుంటారు. ఆ విధంగా స్కిల్ డెవలప్ చేస్తే, that should be your mantra Mantriji, దాని తర్వాత ఎంతో మందికి ఎంప్లాయిమెంట్ వస్తుంది. అందరు ప్రభుత్వ ఉద్యోగాలు కావాలంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు అందరికి ఇచ్చే పరిస్థితి ఉండదు కాబట్టి మీరు నియామకాల్లో తప్పకుండా వారికి సహకరిస్తారని నేను భావిస్తున్నాను. We have also got enough investments. 2010 నుంచి 2014 వరకు సమాచారం నా దగ్గర ఉన్నది. 2015 -2016లో టి.ఆర్.ఎస్. ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. We have had good investments. ఎడవ ర్యాంకింగ్ వచ్చింది. ఒకసారి 12వ ర్యాంకింగ్, మరొకసారి 10 ర్యాంకింగ్ వచ్చింది, మళ్లీ ఆరవ ర్యాంకింగ్‌కి వెళ్లిపోయాము. 2014లో కూడా మంచి ర్యాంకింగ్ ఉన్నది. అప్పుడు ర్యాంకింగ్ చూస్తే Department of Industrial Policy & Promotion నుంచి నేను సమాచారం తెచ్చుకున్నాను. ఈ రిపోర్టును చూస్తే కొంచెం బాధ అనిపించింది. మన కంటే ముందుకు గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణ లేటేస్ట్‌గా వచ్చేసరికి ఆల్‌మోస్ట్ లోయెస్ట్‌లోకి వచ్చేశాము. 6వ స్థానానికి వచ్చాము. ఆంధ్రప్రదేశ్‌ను కలిపి చూసుకుంటే బానే ఉంది. అలాంటప్పుడు అభివృద్ధి చాలా ఉండాలని నేను భావిస్తున్నాను. ఇండస్ట్రీస్ M.S.M.E., లను బాగా ఉత్సాహపరిచే విధంగా చూడాలి. మనకు మ్యాగ్జిమమ్ ఎంప్లాయిమెంట్ M.S.M.E ల నుంచే వస్తుంది.

**మేము** అధికారంలోకి వచ్చినప్పుడు కరెంట్ కష్టాలు చాలా ఉండేవి. కరెంట్ ఉత్పాదన మన దగ్గర మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా కరెంట్ జనరేషన్ ఎనర్జీ సెక్టారులో చాలా పూర్‌గా ఉండేది. కోల్ ధరలు బాగా ఉండేవి. కోల్ దొరికేది కాదు. అలాంటప్పుడు transition of one Government to another సపరేషన్ తర్వాత అయింది. అలాంటప్పుడు M.S.M.E లు కొంత బాధపడ్డాయి. వాళ్లకు కష్టాలు, నష్టాలు వచ్చాయనే మాట నిజమే. మా ప్రభుత్వం కూడా అప్పుడు ఎక్కడ నడిచిందీ peak of the agitation ఉండేది. 2013లో, 2014లో ఈ ప్రభుత్వం వచ్చింది. 2012-2013 peak of agitation. మధ్యలో సకల జనుల సమ్మె. ఆ తర్వాత రాష్ట్రపతి పాలన వచ్చింది. మా ప్రభుత్వం ఎక్కడ నడిచింది. మేమంతా ఢిల్లీలో కూర్చొని తెలంగాణ కొరకు మొర పెడుతుంటిమి. అలాంటప్పుడు, కొన్ని బ్యాక్‌లాగ్స్ వచ్చినప్పుడు మీరు M.S.M.E లను ఆదుకున్నారు. నేను దాన్ని మరచిపోలేను. I accept the facts. ఇప్పుడేమవుతుంది. మళ్లీ కూరుకుపోయింది. మళ్లీ అదే విధంగా కొనసాగుతోంది. అటెన్షన్ వాళ్లకు లేదు. ఇంత పెద్ద లిస్ట్ వాళ్లు నాకు రాసి ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 4 లక్షల పైచిలుకు చిన్న మధ్య తరగతి పరిశ్రమలు ఉన్నాయి. మైనింగ్ వ్యవసాయాధారిత పరిశ్రమలన్నీ కూడా చాలా కష్టాల్లో ఉన్నాయి. జిన్నింగ్ మిల్లులు, స్పిన్నింగ్ మిల్లులు, రైస్ మిల్లులు, గ్రానైట్ పరిశ్రమలు, ఇవన్నీ కూడా నల్గొండ, కరీంనగర్, ఖమ్మం, వరంగల్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మేడ్చల్ ప్రాంతాల్లో ఇంజనీరింగ్ రసాయన మరియు ఔషధ పరిశ్రమలు చాలా ఉన్నాయి. వీటిలో ఎక్కువ సిక్ అయినటువంటి పరిశ్రమలు ఉన్నాయి, కాబట్టి తప్పకుండా మీరు ఆ పరిశ్రమలను ఆదుకుంటారని వారు అనుకుంటున్నారు. కొత్త పరిశ్రమల వెంట మీరు పరిగెత్తకుండా, ఉన్న వాటికి జీవం పోసి వాళ్లకు ఆక్సిజన్ అందించి వాళ్లను బ్రతికించాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని నేను అడుగుతున్నాను.

వాళ్ల సమస్య ఏమంటే, ఉత్పత్తులను వాళ్లు అమ్మితే, కొనుగోలుదారులు వాళ్లకు డబ్బులు ఇవ్వడం లేదు. డబ్బులు సక్రమంగా అందడం లేదు కాబట్టి వాళ్లు పెట్టుబడి పెట్టకుండా, లోన్లు రీపే చేయకుండా ఉంటున్నారు. లోన్ రీపేయింగ్ చేయకపోతే **ఒక్క 90** రోజుల్లో వాళ్లను ఎన్.పి.ఏ గా ప్రకటిస్తున్నారు. ఈ విధంగా

చేయడం వలన వాళ్లు రోడ్డున పడిపోతున్నారు. వాళ్ల ప్రాపర్టీస్ జప్తు అయిపోతున్నాయి. మంత్రిగారు ఈ విషయాన్ని తప్పకుండా వినాలి. This is a very important issue. ఇక్కడ ఎవర్ని తప్పు పట్టడం లేదు. జరిగేది, జరుగుతూ ఉంటుంది. 24గంటలు మాకు చెప్పకుండా కరెంట్ కట్ చేస్తున్నారని వాళ్లు అంటున్నారు. కట్ చేయగానే పిల్లా జల్లా రోడ్డున పడాల్సి వస్తుంది. వాళ్లను మీరు ఏవిధంగా పునరుద్ధరిస్తారో చెప్పండి, revival and restructuring వాళ్లకు ఉంది. కానీ తప్పకుండా మీరు సహాయం చేస్తారని అనుకుంటున్నాను. కోర్టు కేసులు కూడా చాలా ఉన్నాయి. వాళ్లు మంత్రిగారిని కోరేదేమంటే ఈ కోర్టు కేసులను ఉపసంహరించుకొని పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడాలని వాళ్లు అంటున్నారు. వాళ్లు willful defaulters కాదు. సెక్యూరిటీస్‌గా ఇళ్లను 200 నుంచి 300శాతం తాకట్టు పెట్టి డబ్బు తెచ్చుకున్నటువంటి వాళ్లు ఉన్నారు. రోడ్డున పడ్డవాళ్లు చాలా మంది ఉన్నారు. ఎస్.ఎల్.బి.సిలు కూడా వాళ్లకు సహాయం చేయడం లేదు. బ్యాంకులు సహాయం చేయడం లేదు. పవర్ డిస్‌కనెక్ట్ అవుతున్నది. వాళ్లకు సహకరించే వాళ్లు ఎవరు లేరు. కాబట్టి మీరు వాళ్లను ఆదుకుంటే చాలా వరకు మేలు చేసిన వాళ్లవుతారు. వాళ్లు చాలా చిన్నవాళ్లు. కొత్తగా వచ్చే వాళ్లను మనం తెచ్చుకుంటాము, కానీ ఉన్న వాళ్లను కూడా మనం కాపాడుకోవాలి.

3.50 ని. మీరు ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ అని పెట్టారు. ఆ హెల్త్ క్లినిక్‌కు ఇక్కడే మాకు ఆక్సిజన్ ఇస్తే మేము బ్రతికి బట్ట కడతాము కదా అంటున్నారు. స్పెషల్ ఎస్.ఎల్.బి.సి.ని వెంటనే ఏర్పాటు చేయాలనేది వారి డిమాండ్. ఆ విషయం మీద ఆలోచించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. రూ.1,025 కోట్లు ఉన్న ఇన్సెంటివ్స్‌ను వెంటనే విడుదల చేయమని అడుగుతున్నప్పటికీ, పరిస్థితిని అర్థం చేసుకుని వాళ్లు అనేదేమిటంటే అందులో ఎమ్.ఎస్.ఎమ్.ఇ.లకు రూ.450 కోట్లు ఇవ్వాల్సి ఉంది. వాటినైనా ఒక స్లాట్‌లో ఇవ్వమని వారు కోరుకుంటున్నారు. ఎన్.పి.ఎస్.లపై తీసుకునే చర్యలను వెంటనే ఆపివేసి 3 నెలలు కాకుండా కనీసం 6 నెలల సమయం ఇవ్వాలని వారు కోరుతున్నారు. పిటీషన్ మరియు ప్రివిలెజ్ కమిటీల్లో ఈ ఎన్.పి.ఎ. కేసుల మీద డిస్కస్ చేయాలని వాళ్లు అనడం, ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు, డిస్ట్రిబ్యూషన్ ఛార్జీలు కడుతున్నాము కాబట్టి ఫిక్స్‌డ్ పవర్ ఛార్జీలు మాకు లేకుండా ఎత్తివేయాలని వారు కోరుతున్నారు. ఇది ఎస్.ఎమ్.ఇ.ల మొర. మంత్రి గారు మంచి మనసుతో వారి మొర విని తప్పకుండా వారికి సహకరిస్తారని నేను కోరుకుంటున్నాను.

అసలే పేద వారైన ఎస్.సి. వర్గాల వారు, ప్రభుత్వం వారికి సహకరిస్తుందన్న ఆశతో వాళ్లందరూ కూడా వస్తే,... మా టైంలో నేను ఇండస్ట్రీస్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు స్పెషల్ ఎస్.సి., ఎస్.టి., పాలసీ తీసుకు రాగలిగాను. మహిళలను కూడా అందులో కలపగలిగాను. అందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. I am very happy.

**MR.SPEAKER:-** Please conclude.

**DR. JETTY GEETHA:-** Please Sir, I saw how much time you gave to everybody. I also need more time Sir. మీరు ఓ.కె. అంటే నేను మాట్లాడగలుగుతాను. వీళ్ల గురించి గవర్నమెంట్ పాలసీలో ఏమంది అంటే, I hope the Minister is listening. Government will create Rs.200 crore from SCSP funds for directly lending to SC entrepreneurs and Rs.100 crore from TSP funds for directly lending to ST entrepreneurs. ఇప్పుడు ఏమైంది, no guidelines were framed and no budget is allocated. బడ్జెట్ అలకేట్ కాకుండా రూల్స్‌లో గైడ్‌లైన్స్ లేకుండా ప్రామిస్ చేసి ఆ హామీని **నెరవేర్చలేకపోయారు** అనేదే ఒక బాధ. ముఖ్యమంత్రి గారు బిల్లు ప్రవేశ పెడుతున్నారు. చాలా సంతోషం. ఇవన్నీ అందులో కరెక్ట్ అవుతాయని నేను ఆశిస్తున్నాను. Secondly, C.G.T.S.M.E., క్రెడిట్ గ్యారంటీ స్కీమ్ తరహాలో Government will create Rs.100 crore from SCSP funds and Rs.50 crore from TSP funds like State level C.G.T.S.M.E., type of Scheme for the benefit of SC/ST entrepreneurs. దీనికి కూడా there are no operational guidelines and no budget was allocated. మనం పాలసీలో పెట్టి జి.ఓ.లు ఇచ్చిన తరువాత కూడా అది జరగకపోవడం అంత మంచిది కాదు.

సీడ్ క్యాపిటల్, మార్జిన్ మనీ, చిన్న వాళ్లకు ఫస్ట్ జనరేషన్ ఎంట్రప్రెన్యూర్స్‌కు, మైక్రో వాళ్లకు మిషనరి కాస్ట్‌లో 20 శాతం ఇస్తామని చెప్పారు. కానీ అది జరగడం లేదు. That is also not happening. It is not being implemented at all. TSIIC rates are very high అంటున్నారు. పేదవారైన ఎస్.సి.లను మార్కెట్ రేట్ వాల్యూని చెల్లించమంటే కుదరదు. మనం ఆలోచించుకుని దాన్ని చాలా తగ్గించాలి. They are not getting any finance. మనం కేవలం 10 సంవత్సరాల లీజుకు ఇస్తామని పెట్టుకున్నాము. ఎస్.సి. ఎంట్రప్రెన్యూర్స్‌కు టి.ఎస్.ఐ.ఐ.సి. 10 సంవత్సరాలకు మాత్రమే లీజుకు ఇస్తానంది. 10 సంవత్సరాలకు రుణాలు ఇవ్వడానికి ఏ బ్యాంకు కూడా ముందుకు రావడం లేదు. ఎక్విప్‌మెంట్ ఇస్తాము, కానీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌కు మాత్రం మేము

డబ్బులు పెట్టలేమని వాళ్లు చెబుతున్నారు. లీజును 10 సంవత్సరాల నుంచి 33 సంవత్సరాల కాలానికి పెంచితే బాగుంటుంది. వాళ్లకు సహాయం చేసినట్లుగా కూడా ఉంటుది. It will be a good gesture. నాకు తెలిసిన ఇన్ఫర్మేషన్ ఏమిటంటే, ఎ.పి.లో వాళ్లకు 33 సంవత్సరాల లీజుకు ఇవ్వడం జరిగింది. ఎస్.సి.లో ఎస్.ఎమ్.ఇ.లు అయిపోయాయి.

సిక్ ఇండస్ట్రీలు కూడా చాలా ఉన్నాయి. ఒక మహిళా పారిశ్రామికవేత్తగా I am very happy and I feel very proud in my 30 years of political career. ఎస్.సి.లకు చేశాను, మహిళలకు కూడా ఏమైనా చేయాలని అనుకున్నాను. తూప్రాన్‌లో మరియు గజ్వేల్ వైపు ఇండస్ట్రీనే వచ్చేది కాదు. ఇండస్ట్రీలు అన్నీ పటాన్‌చెరువు, రామచంద్రాపురం నుంచి సంగారెడ్డి సదాశివపేట్ కొంత వరకు జహీరాబాద్ కూడా పోయాయి. ఈస్టర్న్ సైడ్ ఆఫ్ ది డిస్ట్రిక్ట్ అసలు ఏమీ రాలేదు. హరీష్ రావు గారు కూడా సిద్దిపేటకు పంపించమని అడిగారు. నేను ఎంతో ప్రయత్నం కూడా చేశాను. మాకు గజ్వేల్‌కు హైవే ఉంది కాబట్టి తూప్రాన్ హైవే నెం.7 మీద ఇండస్ట్రియల్ పార్క్ పెడితే చాలా సక్సెస్ అయింది. మహిళలకు ప్రతి ఒక్క ఇండస్ట్రియల్ పార్కులో 10 శాతం ల్యాండ్ కేటాయించాలని నేను మొదలు పెట్టాను. కానీ ఆ రోజుల్లో నాకు స్ఫూర్తి పెద్దాయన విజయ్ భాస్కర్ రెడ్డి గారు. ఎప్పుడో వారికి గుర్తు కూడా లేదు. మియాపూర్‌లో 30 ఎకరాలు ఇస్తే, వందల మంది మహిళా పారిశ్రామికవేత్తలు వచ్చారు. నేను నా నియోజకవర్గంలోని తూప్రాన్ ఇండస్ట్రియల్ పార్క్, కూచారంలో, మరియు కర్కపట్లలో మూడు చోట్ల 30 ఎకరాల చొప్పున మొత్తం 90 ఎకరాలు వారికి ఇవ్వడం జరిగింది. మొన్న మహిళా పారిశ్రామికవేత్తలు కోవే వాళ్లు, అలీప్ వాళ్లు చాలా మంది వచ్చి మంత్రి గారిని కలిశారు. మంత్రి గారు, మీరు తప్పకుండా వారికి సహకరించాలని నేను కోరుకుంటున్నాను.

ఎమ్.ఎస్.ఎమ్.ఇ. గ్రాఫ్ గురించి చెప్పకపోతే, I will not have done my job. ఈ సంవత్సరం ఎకనామిక్ ఔట్‌లుక్‌లో it is clearly mentioned that M.S.M.E., in the State of Telangana both in number of units and investments have drastically come down from the year 2013-14. It clearly indicates that the progress in the industrial front is not much. It is completely on negative trend. అని చెప్పి వాళ్లు చెబుతున్నారు. కాబట్టి this is one area which we have to take care of. నేను మళ్లీ దాన్ని స్ట్రెస్ చేస్తున్నాను. మీరు ఇండస్ట్రియల్ పార్కులు పెట్టాలి. తెలంగాణ రాష్ట్రంలో 128 ఇండస్ట్రియల్ పార్కులు మాత్రమే ఉన్నాయి. ఇండస్ట్రియల్ పార్కులు మరియు క్లస్టర్లను తప్పకుండా క్రియేట్ చేయండి. ఫెర్రో ఎల్లాయిస్ కూడా మనకు చాలా అవసరం. ఫెర్రో ఎల్లాయిస్ అన్నీ మూత పడుతున్నాయి. Of course, it is an electricity/ power intensive industry కాబట్టి, అప్పుడు పవర్ తక్కువగా ఉంది. ఇప్పుడు పవర్ బాగుంది. దేశ వ్యాప్తంగా పవర్ సర్‌ప్లస్ ఉంది, మన రాష్ట్రంలో కూడా పవర్ సర్‌ప్లస్ ఉంది. థ్యాంక్ గాడ్. క్లోజ్ అయిపోయిన ఫెర్రో ఎలైజ్‌లన్నీ రివైవ్ చేయడానికి మనం సహకరించాలని కోరుకుంటున్నాను. Please take care of them.

షుగర్ గురించి ఒక విషయం చెప్పాలి. I was Minister for Sugar also. ప్రైవేట్ ఫ్యాక్టరీలతో కలిపి మనకు మొత్తం 11 షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. అందులో ఒకటి జాయింట్ వెంచర్‌లో పోయింది. అది సిక్ అయి మూత పడే పరిస్థితికి వచ్చింది. అక్కడ పని చేసే వారందరినీ కూడా లే ఆఫ్ చేయడంతో వారందరూ రోడ్డున పడ్డారు. ఎక్కడైతే చెరకు ఉంటుందో అక్కడ నుంచి దాన్ని ఇతర ఫ్యాక్టరీలకు ఇతర ప్లేస్‌లకు ట్రాన్స్‌పోర్ట్ చేస్తే, ఆ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు తాము కడతామని ముఖ్యమంత్రి గారు అన్నారు. చెరకు ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను ఇంతవరకు చెల్లించ లేదు. దయచేసి వారికి గుర్తు చేయాలి, ఎన్నో విషయాలు ఉంటాయి. మర్చిపోవొచ్చు. వాళ్లు ఆఫీసుల చుట్టూ, మంత్రుల చుట్టూ తిరుగుతున్నారు. వెంటనే చెరకు ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను చెల్లించాలని కోరుతున్నాను.

మన దగ్గర ఒక్కటే కో – ఆపరేటివ్ సొసైటీ ఉండేది అది కూడా నిర్వీర్యం అయిపోయింది. ఏదో ఒక విధంగా ఆ రోజు హౌస్ కమిటీని వేస్తే, హౌస్ కమిటీ దాన్ని రివైజ్ చేయాలని చెప్పింది. ఎన్.డి.ఎస్.ఎల్. జాయింట్ వెంచర్ విషయంలో అలా జరగడం లేదు. కొంత బాధాకరంగా ఉంది. ఆ విషయంలో కూడా మీరు పునరాలోచించాలని కోరుతున్నాను. గతంలో మన దగ్గర 45 వేల హెక్టార్ల విస్తీర్ణంలో చెరకు పండేది. ఇప్పుడు అది దిగజారి పోయి 23 వేల హెక్టార్లలోకి వచ్చింది. అది కూడా చాలా బాధాకరమని నేను వారికి తెలియజేస్తున్నాను.

**4.00 సా.** టూరిజమ్ **అండ్** కల్చర్‌ను ఇంకా ఇంప్రూవ్ చేయవలసిన అవసరం ఉంది. దీని అభివృద్ధి కోసం ఇంకా ఫండ్స్ ఇచ్చి ఎంకరేజ్ చేయాలని కోరుతున్నాను. కొంత వరకు అభివృద్ధి చేశారు. వే సైడ్ అమినిటీస్, గెస్ట్ హౌసెస్ చాలా అవసరం . మనకు మంచి రోడ్స్, నేషనల్ హై వేస్, స్టేట్ హై వేస్ వచ్చాయి.

ఇప్పుడు చాలా మంది బై రోడ్ వెళుతున్నారు. వేసైడ్ అమినిటీస్ క్రియేట్ చేసినట్లయితే లోకల్‌గా ఉండే వారికి ఎంప్లాయ్‌మెంట్ జనరేట్

అవుతుంది. మనకు ఆదాయం కూడా పెరుగుతుంది. టెంపుల్ టూరిజవ్‌కు సంబంధించి మన రాష్ట్రంలో పెద్ద పెద్ద ఆలయాలున్నాయి. ముఖ్యమంత్రిగారు పెద్ద పెద్ద ఆలయాలకు ఎంతో డబ్బు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారు. కాబట్టి టెంపుల్ టూరిజమ్ అనే దానిని ఎంకరేజ్ చేస్తే బాగుంటుంది. అలాగే మన రాష్ట్రంలో ఎన్నో ప్రాచీన కట్టడాలున్నాయి. అలాంటి వాటిలో ఆర్కిటెక్ట్, ఆర్కియాలజీలు చాలా బాగున్నాయి. వాటిని కాపాడాలి. మరియు వాటిని ఇంప్రూవ్ చేసుకోవలసిన అవసరం ఉంది. టూరిజమ్ అనేది చాలా మందికి ఎంప్లాయ్‌మెంట్ జనరేట్ చేస్తుంది. ఇటువంటి వాటిని చిన్న శాఖలుగా చూడకుండా వాటికి ప్రాముఖ్యత ఇవ్వాలి. ఆ దిశగా టూరిజమ్, కల్చర్‌ను ఇంప్రూవ్ చేస్తే బాగుంటుంది. I just want to bring this to the notice of the Hon'ble Minister before I end my speech. హెల్త్ టూరిజమ్, ఫిల్మ్ టూరిజమ్ అనేవి కూడా ముఖ్యమైనవి. **Convention** Tourism is also important. We want to become Convention Tourism Hub in **Mice.** టూరిజమ్‌లో కూడా ఇవన్నీ చేయవచ్చు. ఈ అవకాశం ఇచ్చి, నాకు సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

***SMT. N. PADMAVATHI REDDY:*** Respected Speaker Sir, The formation of Telangana State was premised on a historical struggle for recognition of our unique culture as valuable and to be preserved, to protest the loss of human dignity, felt by all Telanganites, on account of cultural imperialism by elite exploiters from outside; and to ensure that we can bring our native sense of justice and fairness in how we govern ourselves and bring the benefits of Constitutional Governance to our people who were deprived. So, I thought it would only be appropriate to remind this House of essential elements of that sacred covenant – stated to be foundational to the State and yet often overlooked: the Directive Principles of State Policy.

Without going into all of them, but to grasp the soul of our National task encoded in our Constitution, we need to reconsider again and again the metrics and values by which we, have to necessarily be guided by social justice in all walks and public institutions of our Country and minimization of inequalities in income and endeavour to eliminate inequalities in status, facilities and opportunities. As recognized by one of the greatest sons of India Dr. B. R. Ambedkar unless we are guided by a sense of urgency to eliminate inequalities in the social and economic sphere, the political freedoms we guaranteed for ourselves – both as individuals and as fraternal beings in a harmonious social order would themselves prove to be illusory.

Article 39 of the Constitution of India provides an invaluable road map that all citizens men and women equally have the right to an adequate means of livelihood; that the ownership and control of material resources are so distributed as to best sub-serve common good; that children are given opportunities to develop in a healthy manner and in conditions of freedom and dignity and that childhood and youth are protected against exploitation.

Sir, some of its other specific provisions relate to our sense of being "a people" with shared pride and understanding of our physical environment and our culture and inculcating in our citizen as an inheritor and equal claimant to the knowledge produced by human endeavor. In particular, let us remind ourselves: Right to education, with particular emphasis on the educational and economic interests of scheduled castes and when read together with Fundamental Duties, the inculcation of scientific temper and a deep desire to search for new knowledge and Protection of Monuments and Places and objects of National importance.

Sir, as a new State formed after a bitter struggle, waged over many decades for a right to more fully govern ourselves and abide by those guiding principles, I believe, every Session of this Legislature and more importantly every Budget is an opportunity to rededicate ourselves to the wisdom encoded in those principles that I have outlined.

**4.10 సా.**

The specific areas from the Budget that I will be touching upon are Information Technology, Environment, Forests and Science & Technology and Administration of Religious Endowments.

Information Technology field is vital to our economy and has the potential to generate lakhs of well paying jobs if we are careful about it. Consequently, it is a sector that needs to be constantly monitored, to be protected and advantages should be enlarged. But it also goes beyond mere economic factors. RAND Group, a major Think tank, in its Report "Global Technology Revolution' recognizes Information Technology as one of the four key elements of knowledge revolution along with Biotechnology, Materials Sciences and Nanotechnology. In fact RAND report also goes on to say that it is a key enabler of search for new knowledge.

Moreover, with the rapid pace of spread of Information Technology in every field – from cashless transactions to mobile banking, it presents opportunities and challenges to our people. Hence, making a proper study of what our people need in terms of skills to be able to operate even as ordinary citizens is vital in fulfilling our role in Constitutional governance. If Information Technology determines in a vital fashion what we can or cannot do, to pursue our lives objections in whichever field or arena, not having the knowledge and skills to deal with Information Technology would be tantamount to limiting the lives possibilities for our citizens.

Hence, I would like to ask as a clarification from the concerned Hon'ble Minister as to what comprehensive and detailed plans are in place to train our people to not only learn a particular technology, but also make them capable of learning the constantly changing technologies in this field. I would request that the following factors be kept in kind:

(i) How much of a Fund has been allocated for this?

(ii) And given the population, along with differences across gender, age and social status, has any feasibility and Funds requirement study been done, to achieve universal or near universal coverage?

(iii) What steps are being proposed to enable people in rural areas to have access to this Technology – meaningful access that couples physical access with ability to use?

(iv) What are the Funds allocated, and has any study been done as to what the actual Funds required are for getting as many as possible to become IT literate?

(v) May I make a suggestion Sir, why not enable the development of mobile training kiosks wherein youngsters with some qualifying levels of aptitude are trained as trainers to provide training to all segments of our population?

(vi) Could we not develop, in combination with IIIT, or many of our famed educational centers, a comprehensive and effective course content with specific target achievement metrics?

(vii) Could we not then train or enable the training of the same youngsters to become implementers and on hand trouble shooters of newer and emerging technologies that use IT in large measure?

(viii) Implementing small scale schemes will not suffice. We need to look at creating an army of trained IT specialists with knowledge of other technologies such as solar, or modern micro irrigation based agriculture, to provide support to our people. This could potentially create jobs by many lakhs, and also encourage entrepreneurship in small towns and rural areas.

Sir, the allocation of a mere Rs.250.00crores to this Sector may not be suffice for the effort that would be required to really take IT to the people, and make their lives better.

As I said protecting our advantage in this field is vital which means we must also recognize and anticipate challenges. Sir, it is in this regard, I feel that the concerned Department and the approach of the Government could have been better. One principle and glaring hole I see in the presentation is the non-recognition of the threat and opportunities posed by Artificial Intelligence and Machine Learning to the kinds of jobs that our youngsters have been getting for the past two decades.

The Budget and supporting Documents given to us does not make clear if the Government is already cognizant of this and is working on meeting the challenge it poses. Many Experts have been saying that in the next 3 to 5 years, there is a likelihood of a paradigm change in the aspects of 'how Software is produced, Data is crunched and how Knowledge and Knowledge based Solutions are developed and implemented? To some degree, it is said that some of these impacts are already being felt. For instance just recently some major IT Companies were reported to be laying off people by the thousands. And there also seems to be a secular trend in lessened job creation. Many Experts feel that this could have a major impact on entry level jobs for all our fresh Graduates who are coming out of Colleges.

In the light of the above, I would like to ask - what view is the Government taking about the threat of such developments especially in artificial intelligence? What programs of re-skilling, and new skill development is the Government looking at in this respect? What feed back is the Government seeking from our Institutions of Higher Learning particularly in the IT Sector and related Engineering Fields about the skills needed by our youngsters that need to be taught to be able to engage in world more informed by Artificial Intelligence?

The above is particularly vital which I have just mentioned. As we all know, because of privatization of Education, and increasing costs of quality Education, the Social Groups that could take advantage of higher earning potential offered by the first two decades of IT revolution have essentially come from the richer and upper social segments. However, we cannot let the newer revolution to leave behind the poor, and the historically socially marginalized segments, nor our Minorities.

4.20 సా. Consequently, I would like to ask some questions: Has the Government visualized the changes that need to be effected in terms of the syllabus of our Engineering Graduates and other Science Graduates to make the learning of Artificial Intelligence and Data Analytics compulsory? Why doesn't the Government start working with Private Institutes, the IT Giants in Hyderabad and Scholars in this Field from across the Globe in formulating a proper plan of action, if one is not already in place with respect to Artificial Intelligence? And if the Government has already begun making preparation in this regard, could this Hon'ble House be informed of the same?

Sir, coming to the aspect of Science and Technology, let me preface my critical observations in this regard with a statement: No Region or Group of people can hope to benefit from Science and Technology without inculcating a scientific temper. Science is not merely about a body of established knowledge but science is also about an attitude. An attitude about how knowledge is validated, and new knowledge developed. Scientific temper is about the ability to question, developing testable abstractions/ hypothesis, and validating/invalidating them in experiments it through replication and formulating scientific laws. About all to believe that empirical data is necessary to arrive at conclusions.

Sir, yet I feel that little is being done to inculcate this. I am more worried about whether the TS Council for Science and Technology charged with promotion of Science and Technology is doing enough to change the way our children are taught Science especially in rural schools. This cannot be about having one or two small schemes that no one has heard about and very few get access to. This has to be about a mammoth push by the Government to put the people of our State – a new State –at the forefront of Scientific revolution. To make our children be active participants of the ever expanding knowledge curve.

Sir, I understand that the responsibility for education lies with the Education Department. However, TSCOST and Department of Education need to work in close cohesion and systematically target ever increasing number of schools. In this regard, I would like to ask certain questions. What research and studies have been conducted by the TSCOST to develop a proper pedagogy that inculcates a scientific temper? For implementation in Schools, Junior Colleges and at the College level? Are there any plans of coordinating the deployment of any such plan or model in hand in conjunction with Department of Education?

Sir, I feel and I am sure many Members of this august House will agree with me across the aisle – one of the principal obstacles to development of a Scientific Culture in our youngsters has been the horrendous pedagogic atmosphere being created by the "Entrance Examinations Oriented Learning" and the training centers that promote it. I submit to this Hon'ble House that there are serious cultural, social and economic ramifications from the "Entrance Examinations Oriented Learning".

Sir, Let us not just look at the few bright youngsters who do not withstand such training to do well. But let us look at many lakhs of students who are adversely affected by such training every year. Each second, each week, each month and each year we allow such Institutions to continue – continue to kill the spirit of enquiry, stunt the ability to understand and destroy their curiosity. We continue to be a part of a cultural genocide that we are enabling such Institutions to commit against our people.

So, in the name of the Constitution, and whichever God we may believe in, I beseech the TSCOST, in conjunction with Department of Education to make a thorough assessment of (a) the teaching methodologies of such Institutes (b) the damage it does from a pedagogic point of view and (c) what rules and regulations may be put in place, which are observable and enforceable, to get such Institutions to move from memory based learning to pedagogic methods that emphasis conceptual learning involving the wonder of application.

Sir, coming to the aspect of Environment and Forests, I was alarmed to read in the Budget that the State Government intends to promote or is actively promoting the growing of "scully grass" in forests. This alarms me. I know that scully grass can be great feed for sheep, cows etc., and also a

fantastic nitrogen fixer when used in between cropping. However, it is also designated as “invasive weed” in many countries like Korea, Australia etc., which I believe.

Sir, consequently, I would like to know and be given information regarding the following: (a) Any studies and Research undertaken by the State Government or Agricultural University about the care needed to be taken in its widespread use especially in forests? (b) As an “invasive weed” it has the potential to thwart the growth of native grasses. Has the potential impact of such an invasive weed/grass in forests on the feed/nutrition and diet and health of forest animals been studied? (c) It has also come to my attention that scully grass is not as effective in preventing soil erosion as native grasses and shrubbery. By encouraging its plantation in forests, and given its nature of being an “invasive weed” are we risking greater soil erosion in our forests thereby risking the health of our cant forests?

Sir, Afforestation is a topic that is close to my heart. Apart from the environmental reasons, my father served in the Forest Department and hence I grew up hearing about umpteen number of afforestation drives. I do remember all my childhood in the Forests viz., Pakala, Warangal and Eturunagaram going up to the trees and sitting there and waiting for tigers to come and I used to stay all nights and now I remember all those wonderful memories and I wish to see that Telangana will be back again like that - - like 33% forest cover.

Sir, the Flagship Program of Haritha Haram which the Government has taken up is a very good concept. Since I think that I belong to Forest Department by birth, I would like to reiterate certain things. In previous two years, the Forest Department was allotted much more than what it has been allotted this year which is Rs.50.00 crores for planting 30.00 crores plantation. Though the Government has said that they have achieved the target, the ground reality is that it is not more than 10 per cent of the total plantation which has been planted and survived. Enumerate the survivals and fix up the responsibility immediately. So, we do not continue to commit the same mistake.

For making this Program really goes effective, we need to plan properly, plant almost six months before the plants need to be shifted and planted on the ground and the Nurseries to be raised should be 5.00 kms. away or less where they have to be finally shifted to the ground for planting. Also Sir, very sadly, according to the Forest Reports , we have seen that many plants which were distributed for planting were not the indigenous varieties. We have lot of trees like that viz., Neem, Tamarind, Pomeranian etc., All these are hardy plants which really withstood long summer months in our Telangana area. But sadly, if we look at the list of plants that was displayed in GHMC Website, 95 per cent of these plants in the list are not hardy plants. That’s why I think, our survival rate was so low.

We have great efficient Forest Officials who know fully about the subject. I think we should concentrate on it. It is not about how many plants we have planted, but how many plants have survived through the years to become a big Forest for our future Generations. It is not about how much money we leave behind. But Environment-wise, how much oxygen we leave behind, how much water we leave behind and how much better soil we leave behind.

Endowment is something which again is close to my Heart. In the sense I am an Architect. All the Ancient Structures and Monuments are part of my growing up in Telangana.

Sir, one small thing I would like to tell. I will not go into details as to how we must take up the issues. But the very thing that is bothering me nevertheless is about Yadadri Complex. This is the Home for the God. Generally as human beings we look out if we have a problem. మనకేమైనా బాధ వస్తే ఎవరు బెస్ట్ డాక్టరని చూస్తాము. మన బిడ్డ ఎడ్యుకేషన్ గురించి బెస్ట్ స్కూల్ ఎక్కడుందని వెతుకుతాము. Anything personal that we require దునియాలో ఏది బెస్ట్ అని చూసుకొని మనం ముందుకు పోతాము. కానీ భగవంతునికే ఆలయం కట్టించేటప్పుడు ఆప్రాజెక్టుకు కావలసిన బెస్ట్ ఆర్కిటెక్ట్‌కు ఇవ్వకుండా Non Professional person called Mr. Anand Sai who is actually not a Director in the Films. I fail to understand. We have fantastic Architects and Professionals. వాళ్లు Of course, they have hired వాస్తుశిల్పి, ఆగమశాస్త్ర, వాస్తువాళ్లు అందరూ ఉన్నారు. కానీ ఇంత ప్రెస్టీజియస్ ప్రాజెక్టుకు ఒకవాస్తుశిల్పి, ఆగమశాస్త్ర, హెడ్ చేస్తే ఎంత బాగుంటుంది. అలా కాకుండా సినిమా రంగానికి చెందిన ఒక డైరెక్టర్‌కు ఇస్తే ఎలా ఉంటుందనేది బాధ ఉన్నది. Because I am sure you are almost trying to spend Rs.2,000.00 crores for the Temple, Queue Complexes and Cottages. If entrusted to good Architects who are the Professionals, I believe, we would have got better product and with much lesser quantum of funds. So, I kindly request as an Architect. When we build

an Alayamm తనకు అన్నింటిలో శ్రేష్టము అంటే మనం భగవంతునికి నైవేద్యం పెట్టినా బెస్ట్ నెయ్యి, బెస్ట్ పప్పులతో పెడతాము. కానీ ఆర్కిటెక్ట్‌కు సంబంధించి ఎందుకు ఇలా చేశారని చాలా బాధగా ఉన్నది. I request the Government to consider this and put a proper Architect in place to head the Project. There are many Architectures looking for it. I thank you for giving me this opportunity.

جناب کوثر محی الدین (Janab Kausar Mohiuddin): اسپیکر صاحب! آج ڈیمانڈس پر بات کرنے کا جو موقع دیا گیا، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں اور میری پارٹی کے فلور لیڈر صاحب کا بھی شکریہ ادا کرتا ہوں، جس پر میں Tourism, Forests, Endowments and Labour کے ڈیمانڈس پر بات کرنا چاہ رہا تھا۔ اسپیکر صاحب!

నేను అడవులు, పరిశ్రమలు, కార్మిక, పర్యాటక శాఖలకు సంబంధించిన డిమాండ్లపై మాట్లాడదల్చుకున్నాను. తెలంగాణ రాష్ట్రంలోని అడవుల విస్తీర్ణం కేవలం 24 శాతమే ఉన్నాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రం మొత్తంలో అడవుల విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచే ప్రయత్నంలో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ప్రజలు కూడా భారీగా పాల్గొని చెట్లు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి మా ఎంఐఎం పార్టీ మద్ధతు పూర్తిగా ఉంటుంది. ఎవరి ప్రాంతంలో వారు మొక్కలు నాటడానికి ప్రభుత్వమే మొక్కలను భారీఎత్తున ఉచితంగా పంపిణీ చేసింది.

కొన్ని జిల్లాలలో అడవుల విస్తీర్ణం నిర్ధేశించిన ప్రమాణాల ప్రకారం ఉన్నప్పటికీ కొంతమంది స్వార్థపరులు అడవులలోని చెట్లను విచక్షణారహితంగా నరికి అటవీ భూములను ఆక్రమించు కుంటున్నారు. దీనిని అరికట్టడానికి అటవీ శాఖలో పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటుచేసి అడవులను రక్షించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

అలాగే ఎండోమెంటు అధికారుల ఉదాసీనత వలన దేవాలయాలకు సంబంధించి ఎండోమెంటు భూములు ఈ రాష్ట్రంలో పెద్దఎత్తున అన్యాక్రాంతమవుతున్నాయి. కావున ప్రభుత్వం ఈ విషయంలో చర్యలు తీసుకొని ఎండోమెంటు భూములను కాపాడాలి.

ఈ రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించడానికి టీఆర్ఎస్ ప్రభుత్వం టి ఐడియా అని అలాగే దళిత పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి టి ప్రైడ్ పథకాన్ని అలాగే మైనారిటీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి టి ప్రైమ్ అనే పథకాన్ని రాష్ట్రప్రభుత్వం ప్రారంభించింది. ఎంఐఎం పార్టీ ఈ పథకాల అమలును స్వాగతిస్తున్నది. గత పాలకుల నిర్లక్ష్యం వలన చిన్న, మధ్యతరహా పరిశ్రమలు చాలావరకు మూతపడ్డాయి. ఖాయిలాపడిన మరియు మూతపడిన పరిశ్రమలను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించడానికి ప్రభుత్వం సత్వరమే చర్యలు చేపట్టాల్సిన అవసరమున్నది.

వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్న నిజాం షుగర్ ఫ్యాక్టరీ, సిర్పూర్ పేపర్‌మిల్స్, ఐడిపిఎల్, ప్రాగాటూల్స్ మూతపడటం వలన కార్మికులు రోడ్డున పడ్డారు. కావున ఈ ఫ్యాక్టరీలను పునఃప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

హైదరాబాదు నగరంలో పురావస్తు కట్టడాలైన గోల్కొండ కోట, చార్మినార్ మరియు ఖులీకుతుబ్‌షా సమాధులను సందర్శించడానికి ప్రతిరోజూ వందల సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. కానీ ఈ ప్రదేశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేనందున పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ పాలకులు వీటిని నిర్లక్ష్యం చేయడం వలన సమస్యలు మరింత ఎక్కువయ్యాయి. కావున ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన కోసం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఆగాఖాన్ ట్రస్టు నిధులతో ఖులీకుతుబ్‌షా సమాధులను పరిరక్షించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుంది. నా విజ్ఞాపన ఏమిటంటే ఇతర హెరిటేజ్ భవనాలైన మన పాత శాసనసభా భవనం, నగరంలోని సెంట్రల్ లైబ్రరీ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలోని ఆర్ట్స్ కళాశాల భవనం మరియు నిజాం ప్రభుత్వం స్థాపించిన ఉస్మానియా హాస్పటల్ భవనాన్ని పరిరక్షించాలని కోరుతున్నాను.

మన రాష్ట్రంలో పురావస్తు శాఖ ఆధ్వర్యంలో హెరిటేజ్ భవనాలుగా గుర్తించిన కోటలు, మసీదులు, దేవాలయాలు, చర్చీలు, చారిత్రాత్మక కట్టడాలు సుమారు 347 రక్షిత స్మారక చిహ్నాలుగా గుర్తించబడి ఉన్నాయి. ఉదాహరణకు మెదక్ కేథలిక్ చర్చి జహంగీర్‌పీర్ దర్గా, పహాడీషరీఫ్ వద్ద షర్ఫుద్దీన్ దర్గా, దర్గా హుస్సేన్ షావలీ, బడా పహర్, యాకూబ్‌షహీ దర్గా, సాదుల్లా హుస్సేనీ దర్గా వంటి ప్రసిద్ధ కట్టడాలను రాష్ట్ర ప్రభుత్వం యాదగిరిగుట్ట, వేములవాడ ఆలయాలను అభివృద్ధి చేస్తున్న విధంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

4.30 సా. **శ్రీ జి. కిషన్ రెడ్డి:-** అధ్యక్షా, ఈ రోజు ఉదయం నుంచి అనేక ముఖ్యమైన పద్దుల గురించి చర్చ జరుగుతోంది. ఉద్యోగస్థులకు సంబంధించిన ఫిట్‌మెంట్ బకాయిల విషయంలో చర్యలు తీసుకోవాలిని కోరుతున్నాను. అనేక సంవత్సరాలుగా యూనివర్సిటీల్లో, జూనియర్, డిగ్రి కళాశాల్లో టీచింగ్ సిబ్బంది, వైద్య

శాలలో పనిచేసే పారామెడికల్ సిబ్బంది, రూరల్ డెవలప్‌మెంట్, పంచాయతీరాజ్, అగ్రికల్చర్ మొదలైన అన్ని శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ వర్కర్లందరూ తమకు కనీస వేతనాలు వస్తాయని, కొంతమంది రెగ్యులరైజ్ అవుతామని, మా జీవితాల్లో వెలుగులు వస్తాయని, మా కుటుంబాలతో ఆనందంగా ఉంటామని వారందరూ చాలా పెద్ద ఎత్తున టిఆర్ఎస్ ప్రభుత్వం పై ఆశ పెట్టుకున్నారు. ఈ రాష్ట్రంలో పని చేస్తున్న మొత్తం కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమమ్ వేజ్ ఇచ్చేవిధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది.

23 ఫిబ్రవరి, 2015న తెలంగాణ స్టేట్ మినిమమ్ వేజ్ అడ్వయిజరీ బోర్డు మొదటి సమావేశం జరిగిన నాటినుంచి ఈ రోజు వరకు 11 సమావేశాలను నిర్వహించి, అనేక సెక్టార్లకు సంబంధించిన కార్మికులకు మినిమమ్ వేజ్‌ను ఇంప్లిమెంట్ చేయాలని ప్రభుత్వానికి రికమెండ్ చేసినప్పటికీ, ఇప్పటికీ ఒక్క రికమెండేషన్‌ని కూడా మన ప్రభుత్వం యాక్సెప్ట్ చేయలేదు. దీనిలో గాజు పరిశ్రమ, బేవరీస్, ఎలక్ట్రానిక్, కన్‌స్ట్రక్షన్స్, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ మొదలైన అనేక శాఖలు ఉన్నాయి. ప్రభుత్వం నియమించిన బోర్డే ఆయా శాఖల్లో మినిమమ్ వేజెస్‌ను ఇంప్లిమెంట్ చేయాలని చెప్పినా ఏ ఒక్క శాఖలోనూ మినిమమ్ వేజెస్‌ను ఇంప్లిమెంట్ చేయకుండా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

2-06-2014న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ట్రాన్స్‌ఫర్స్‌ని బ్యాన్ చేశాము. స్పౌస్ కేసులు విషయంలోనూ మానవత్వం లేకుండా ట్రాన్స్‌ఫర్స్‌ని బ్యాన్ చేశాము. భర్త రామగుండంలో పనిచేస్తే భార్య హైదరాబాదులో పని చేస్తారు, భర్త ఖమ్మంలో పనిచేస్తే, భార్య హైదరాబాద్‌లో పని చేస్తున్నారు. మూడు సంవత్సరాలు దాటినందున బ్యాన్ ఎత్తేసి, భార్యభర్తలు ఒకే ప్రాంతంలో పనిచేయాలనే ప్రభుత్వ నిబంధనకు అనుగుణంగా వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న మహిళ ఉద్యోగస్థులు ఈ విషయంలో చాలా బాధపడుతున్నారని మనవి చేస్తున్నాను.

గత బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక శాఖ మంత్రి న్యూ పెన్షన్ స్కీము గురించి మాట్లాడుతూ, ఇది మంచి స్కీము అని, ఈ స్కీము ద్వారా ఉద్యోగులకు లాభం జరుగుతుందని మీ సమక్షంలోనే మాట్లాడారు. కానీ, ఈ పెన్షన్ స్కీము విషయమై ఢిల్లీలో టిఆర్ఎస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్రాన్ని విమర్శిస్తూ మాట్లాడుతూ, ఇక్కడ మాత్రం సమర్థిస్తూ మాట్లాడుతున్నారు. ఈ విధమైన పద్ధతి ఉద్యోగస్థులను గందరగోళంలోకి నెడుతోంది. కావున, కార్మికులను గందరగోళంలోకి నెట్టకుండా ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. దీనిని చాలా రోజులు ఆరకంగా వాయిదా వేయడం కూడా మంచిది కాదు.

సింగరేణికి సంబంధించిన కోల్‌మైన్స్‌లో నేను ఆరు రోజులు పర్యటించాను. అధ్యక్షా, మీ నియోజకవర్గంలో కూడా ప్రయాణించాను. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్న విషయం మీకు కూడా తెలుసు. అధ్యక్షా, గతంలో కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేసిన అంశానికి సంబంధించిన జీ.ఓని కూడా మీకు అందించాను. ఈ సింగరేణిలో వేసవి కాలంలో కనీసం యూనిఫామ్ కూడా లేకుండా చాలా కష్ట పడి పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం లభించడం లేదు. కావున, ఆ ఉద్యోగులందరికి న్యాయం జరగాల్సి ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, కంపెనీల్లో కానీ మరెక్కడ పని చేసినప్పటికి ప్రతిఒక్కరికి మినిమమ్ వేజెస్‌ను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. దీనిని ఖచ్చితంగా అమలు చేయాల్సి ఉంది. ఎమ్మెల్యేలుగా మనం ఇంతగా జీతాలు పెంచుకుంటున్నాము, కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన మినిమమ్ వేజెస్ యాక్ట్ ప్రకారం జీతాలను చెల్లించాల్సిన అవసరం ఉంది. సింగరేణి కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, 665 ఎస్టీల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాల్సిందిగా కోరుతున్నాను.

సింగరేణి ద్వారా ప్రతి సంవత్సరం రాయితీ రూపంలో మన రాష్ట్ర ప్రభుత్వానికి రూ.2000కోట్ల ఆదాయం వస్తోంది. సింగరేణి కార్మికులు జీతంలో పన్ను కడుతున్నామని బాధపడుతున్నారు. సింగరేణి కార్మికుల నుంచి ప్రతి సంవత్సరం దాదాపుగా రూ.215 కోట్ల ట్యాక్స్‌ను వసూలు చేయడం జరుగుతోంది. కావున, సింగరేణి కార్మికులుకు ఆ మొత్తాన్ని రియింబర్స్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పెర్క్స్‌పై కోల్ ఇండియా ఇన్‌కమ్ ట్యాక్స్‌ను రియింబర్స్‌మెంట్ చేసిన విధంగా మనం కూడా రియింబర్స్ చేయాల్సిన అవసరం ఉంది. సింగరేణి కార్మికులు, కోల్‌ఇండియా జెబిసిసిఐ నిర్ణయం మేరకు పదోన్నతులు క్యాడర్ స్కీమును అమలు చేయాల్సిన అవసరం ఉంది. నర్సులు, క్లర్కులు, ఫార్మాసిస్టులు, మైనింగ్‌స్టాఫ్‌ను వాళ్లందరికి ఇబ్బందులు కలుగుతున్నందున క్యాడర్ స్కీమ్‌ని అమలు చేయాల్సి ఉందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వారసత్వ ఉద్యోగాల విషయంలో నిన్న హైకోర్టు స్టే ఇచ్చింది. మనందరం ఖచ్చితంగా, సింగరేణి కార్మికుల వారసత్వ

ఉద్యోగాల విషయంలో రాజకీయాలకు అతీతంగా పోరాడి వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

4.40 సా. అదే విధంగా అంబేద్కర్ జయంతి, క్రిస్మస్, రంజాన్, విశ్వకర్మ జయంతి వంటి వాటికి కూడా వేతనంతో కూడిన సెలవును సింగరేణి సంస్థలో ఇవ్వడం లేదు. అటువంటివి మనకు చిన్న విషయాలే కావచ్చు. కానీ, కార్మికుల దృష్టిలో పెద్ద విషయాలు. సింగరేణి కార్మికులు మొత్తం కలిపితే లక్ష మంది కూడా ఉండరు. కాబట్టి, వాళ్లకు హౌసింగ్ స్కీమును అవలంభింప చేస్తే బాగుంటుంది. సింగరేణి కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ స్కీమ్ ద్వారా ఇళ్లు ఇప్పించండి. అందుకు అదనంగా ఖర్చు అయ్యే సొమ్మును కేంద్ర ప్రభుత్వం షేర్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి తెప్పించే విధంగా ప్రయత్నించండి. మీతోబాటు నేను కూడా కేంద్ర ప్రభుత్వం వద్దకు వచ్చి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పిస్తాను. సింగరేణి కార్మికులకు అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను. సింగరేణి సంస్థకు సంబంధించి ఒక మెడికల్ కాలేజి ఏర్పాటు చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. మెడికల్ కాలేజీకి సంబంధించి ప్రస్తుత బడ్జెట్‌లో వస్తుందేమోనని చూశాము.

తెలంగాణ రాష్ట్రంలో చాలా పరిశ్రమలు వస్తున్నాయి, చాలా మందికి ఉపాధి దొరుకుతుందని గౌరవ మంత్రి గారు చెబుతూ ఉంటే మాతో బాటు ఈ రాష్ట్రంలోని యువకులందరూ సంతోష పడ్డారు. మంత్రి గారు చెప్పినట్టుగా ఆ పరిశ్రమలన్నీ రావాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం రానున్న రోజులో ఇన్వెస్ట్‌మెంట్స్ తీసుకురాడానికి ప్రయత్నం చేస్తోంది. మన తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రయత్నిస్తోంది, చాలా మంది మనతో చర్చలు జరుపుతున్నారు. ఆ చర్చలు విజయవంతం కావాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. తెలంగాణలోని గ్రామీణ ప్రాంత్రాల్లో, అసెంబ్లీ కేంద్రాల్లో, మున్సిపల్ కేంద్రాల్లో చిన్న చిన్న ఎంట్రప్రెన్యూర్స్ వచ్చే విధంగా, పరిశ్రమలను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎమ్.ఎస్.ఎమ్.ఇ. చెప్పిన దాని ప్రకారం, గత రెండు సంవత్సరాలుగా ఇన్వెస్ట్‌మెంట్స్ 50శాతానికి పడిపోయాయి. మీరు ఇచ్చిన సోషియో ఎకనమిక్ సర్వే ఆధారంగా చూస్తే 50శాతం పరిశ్రమలు మూత పడ్డాయి. రానున్న రోజుల్లో ఆ పరిస్థితి నుండి తెలంగాణను బయటకు తీసుకువచ్చి పెద్ద పరిశ్రమలను ప్రోత్సహించాలి.

ఎమ్.ఎస్.ఎమ్.ఇ.కి సంబంధించిన పరిశ్రమలను తెలంగాణ రాష్ట్రంలో పేజ్‌నెం.73లో ఉన్న దాని ప్రకారం 2013-14లో 6844 యూనిట్స్ ఉంటే ప్రభుత్వం ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం 3779కి పడిపోయాయని చెప్తున్నారు. 2013-14 సంవత్సరంలో పెట్టుబడులు మూడు వేల కోట్ల రూపాయలు ఉంటే 2015-16 సంవత్సరంలో పదిహేను వందల కోట్ల రూపాయలకు పడిపోయింది. ఇది చాలా ప్రమాదకరం. మనం ఎన్ని ఐ.టి. కంపెనీలు పెట్టినా కూడా భూపాల్‌పల్లిలో, ఇల్లెందులో, ఖమ్మంలో, భద్రాచలంలో పరిశ్రమలు రావాలి. ఈ రకంగా ఎమ్.ఎస్.ఎమ్.ఇ.ని ప్రోత్సహించడం కోసం ఒక సమగ్రమైన కార్యాచరణ, ప్రణాళిక రూపొందించాల్సిందిగా కోరుతున్నాను. ఎంత వీలైతే అంత ఎక్కువగా ఐ.టి. పరిశ్రమలను రింగ్ రోడ్డు బయట ఏర్పాటు చేయండి. ఐ.టి. పరంగా ఇప్పటికే వరంగల్, కరీంనగర్ జిల్లాలను గుర్తించారు. నల్గొండ జిల్లాను కూడా ఐ.టి. పరంగా ప్రోత్సహిస్తే చాలా ఉపయోగం ఉంటుంది. ఐ.టి. రంగాన్ని అన్ని జిల్లాల్లో ప్రోత్సహించడం వలన అక్కడి ప్రజలకు మేలు జరుగుతుంది, టూరిజమ్ పరంగా అభివృద్ధి చెందుతుంది. ఖమ్మం, అదిలాబాదు, మంచిర్యాల వదిలిపెడితే అన్ని జిల్లాల నుండి రెండు మూడు గంటల్లో హైదరాబాదు చేరుకునే అవకాశం ఉంది. అన్ని జిల్లాల్లో చిన్న తరహా పరిశ్రమలను, ఐ.టి. పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించినట్లైతే చాలా బాగుంటుంది. హైదరాబాదులో దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నాము కనుక ఆయా జిల్లాలను మెరుగు పరిస్తే బాగుంటుంది.

బెల్ట్, పేపర్ మిల్ వంటి కొన్ని పరిశ్రమలు మూత పడ్డాయి. నిజాం షుగర్ ఫ్యాక్టరీని మేము ఓపెన్ చేయలేము, అది మా పాలసీ కాదు, ఎవరైనా నడుపుకుంటే ఇస్తామని ముఖ్యమంత్రి గారు ఒక విషయం చెప్పారు. మ్యానిఫెస్టోలో పెడతామని చెప్పిన తర్వాత మీ స్వానుభవంతో చేయలేమని చెప్పారు. వరంగల్‌లో ఉన్న బెల్ట్ పరిశ్రమ రెండు సంవత్సరాల నుండి కొనసాగడం లేదు. బెల్ట్‌కి సంబంధించిన వెయ్యి మంది కార్మికులు పిల్లా జల్లలతో మా ఇంటి వద్దకు వచ్చి వారి బాధను చెప్పుకున్నారు. అటువంటి పరిశ్రమలను ఏ విధంగా ఓపెన్ చేయగలము, ఇంకా ఏం చేయడానికి అవకాశం ఉంది, వారిని ఏ రకంగా ఆదుకుంటామో ఆలోచించి వాళ్లకు న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వ అవసరాల కోసం ఎన్నో రకాల వస్తువులు కొంటూ ఉంటాము. తెలంగాణ ప్రభుత్వ సెక్టారులో కావాల్సిన అన్ని వసతులు ఎమ్.ఎస్.ఎమ్.ఇ.లో సేకరించే విధంగా ఒక సమగ్రమైన ప్రణాళిక రూపొందించాల్సిందిగా నేను ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

హరితహారంలో భాగంగా నాటిన కోట్ల మొక్కల్లో ఎన్ని మొక్కలు బ్రతికాయో నాకూ తెలుసు, ప్రభుత్వానికి కూడా తెలుసు. మొక్కలు

నాటలేదని అనడం లేదు. నాటిన మొక్కలు బ్రతకడం లేదు. హైదరాబాదు మున్సిపాలిటీల్లో గాని, గ్రామ పంచాయతీల్లో గాని ట్రీగార్డ్ లేకుండా ఒక్క మొక్క కూడా బ్రతకదని హరితహారం గురించిన చర్చ జరిగినప్పుడే నేను చెప్పాను. టెండర్లు వేసిన తర్వాతనే రోడ్లు త్రవ్వాలని మున్సిపల్ శాఖా మంత్రి గారు చెప్పారు. అదే విధంగా మొక్కలు పెట్టే ముందు ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయండి. హైదరాబాదులో నాటిన మొక్కల్లో ట్రీగార్డులు ఉన్న మొక్కలు మాత్రమే బ్రతికాయి. ఉస్మానియా యూనివర్సిటీలో నాటిన కొన్ని వేల మొక్కలను పశువులు తినేసాయి. ఆ మొక్కలకు నీళ్లు పోసే దిక్కు కూడా లేదు. వచ్చేది ఎండాకాలం కాబట్టి, ఒక సమగ్రమైన కార్యాచరణ రూపొందించడానికి ఒక మీటింగ్‌ను ఏర్పాటు చేసి తమరిని (స్పీకర్ గారిని) కూడా ఆ మీటింగ్‌కు పిలుస్తామని ముఖ్యమంత్రి గారు అన్నారు. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ దగ్గర ఓపెన్‌గా ట్రీగార్డులను కొంటామని చెప్పండి. వెల్డింగ్ షాపుల వాళ్లను ట్రీగార్డులను తయారు చేసి ఇవ్వమనండి. వాళ్లు చాలా తక్కువ రేటుకు తయారు చేసి ఇస్తారు. ట్రీగార్డులను ఫలానా మున్సిపల్ ఆసుపత్రిలో గాని, సర్కిల్-3 ఆఫీసులో గాని, అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో కొంటామని చెప్పి తర్వాత బ్యాంకులో డబ్బులు డిపాజిట్ చేస్తామని చెప్పండి చాలా తక్కువ ఖర్చుతో ట్రీగార్డులు వస్తాయి.

**4.50 సా.** దేవాదాయ ధర్మాదాయ శాఖ విషయంలో ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ముఖ్యంగా అర్చకుల విషయంలో, గత అనేక సంవత్సరాలుగా వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి అర్చకుల వేతనాలను, ట్రెజరీ ద్వారా ఇవ్వమని డిమాండ్ చేస్తూనే ఉన్నారు. అదే విధంగా అర్చకులు అనేక ఊరేగింపులు, ఉద్యమాలు చేసినప్పుడు, ఇక్కడ గల పెద్దలు ఈటల రాజేందర్ గారు, నాయిని నర్సింహారెడ్డి గారు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో వారు ధూపదీప నైవేద్యాలను ఆపివేసి, గుడి గంటలు ఆపి, తెలంగాణ ఉద్యమంలో గుడి గంటలు మ్రోగించిన చరిత్ర వీరిది, కనుక వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

నేను తెలియజేస్తున్న అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా తీసుకోవాలి. జయశంకర్ జిల్లాలో మార్చి19వతేదీ, అర్ధరాత్రి సమయంలో (ఫోటోను చూపుతూ) హైదరాబాద్ నుంచి వెళ్లిన కొంతమంది, అడవిలో పెద్ద పెద్ద జింకల్ని చంపేశారు. అదే విధంగా వారు మూడు కార్లల్లో వచ్చి, దుప్పులను ఒక ఇండికా కారులో వేసి, జీపుల్లో వారందరూ తుపాకులతో సహా అక్కడ నుంచి వెళ్లిపోయారు. అక్కడి పత్రికల్లో వచ్చిన ఆర్టికల్స్ ఇవి. వారు నిజమైన దోషుల్ని తప్పించారు. ఒక ఇండికా కారు డిక్కీలో ఇన్ని దుప్పులు పట్టే అవకాశం లేదు, వాటి కాళ్లు కూడా బయటకు ఉన్నాయి. ఈ విషయం వెనుక అనేక మంది పెద్దల హస్తం ఉంది. ఎవరు ఉన్నారో తెలియదు, కనుక ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరుకుంటున్నాను. అదే విధంగా వన్యప్రాణుల్ని రక్షించవలసిన అవసరం ఉంది.

ఈ విధంగా రాజస్థాన్‌లో సినిమా హిందీ యాక్టర్ చేసినందుకు, దేశ వ్యాప్తంగా ఎంత గొడవ జరిగిందో అందరికీ తెలుసు. కనుక వన్యప్రాణుల సంరక్షణ కోసం అనేక రకాల కఠినమైన చట్టాలు ఉన్నప్పటికీ, ఈ రకంగా ఎన్ని రోజుల నుంచి తతంగం నడుస్తున్నదో, ఎన్ని వన్యప్రాణుల్ని ఈ రకంగా హత మారుస్తున్నారో తెలియడం లేదు. అదే విధంగా కారులో ఫారిన్ ఫ్లైట్ టికెట్స్, ఐ.డి.కార్డులు, కత్తులు దొరికాయి. అయినప్పటికీ మిగిలిన రెండు కార్లు, జీపులు ఎక్కడికి వెళ్లాయనే విషయాలు, బయటపడాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ, ఈ ఫోటోలను మీకు పంపుతున్నాను.

అదే విధంగా కాగజ్‌నగర్‌లో చెట్లను విపరీతంగా నరికేస్తున్నందున పులులు మాయమౌతున్నాయి. గతంలో శాసనసభలోని వైల్డ్ లైఫ్ కమిటీలో సురేష్ రెడ్డి గారు, కిరణ్‌కుమార్ రెడ్డి గారు, మనోహర్ గారు ఉన్నప్పుడు, ఆ కమిటీ అనేక అటవీ ప్రాంతాలను తిరిగింది. ఆ క్రమంలో విశాఖపట్నం వెళ్లి వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ కోసం, ఆ రోజు మనం పనిచేశాము. కనుక ఇప్పుడు కూడా వన్యప్రాణ సంరక్షణ కమిటీని వేయాల్సిన అవసరం ఉందని, అదే విధంగా వన్యప్రాణులను సంరక్షించే అవసరం ఉందని, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(బెల్)

అనేక సెక్టార్లలో ఉద్యోగస్థులు చాలా తక్కువ జీతంతో పని చేస్తున్న వారికి మినిమమ్ వేజెస్ యాక్ట్‌ను ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను. ఈ విషయాలను ఇప్పుడు మాట్లాడకుండా కూర్చుంటే, చాలామంది బయట ఉన్న ఉద్యోగస్థులు ఈ విషయంపై మాట్లాడమని స్లిప్‌లు పంపిస్తున్నారు. కనుక ప్రభుత్వం ఆ రకంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను. అదే విధంగా మేనిఫెస్టోలో పెట్టిన అంశాల విషయంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, మండల కేంద్రాల్లో, అసెంబ్లీలో పని చేస్తున్న జర్నలిస్టులకు మినిమమ్ వేజస్ యాక్ట్‌ను అమలు చేయాల్సిన అవసరం ఉంది. అదే విధంగా వారికి న్యాయం జరగాల్సిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

బాసర దేవాలయంలో ఎ.ఇ.ఓ లేక స్టాఫ్ వల్ల చాలా పొరపాట్లు జరుగుతూ ఉంటే, దానిని అరికట్టడం కోసం శాఖ తరపు నుంచి చర్యలు తీసుకున్నారు. కానీ అతను కోర్టు స్టే ద్వారా అధికారం తీసుకున్నాడు. నేను అక్కడికి వెళ్లినప్పుడు అక్కడ గల అర్చకులు, ఉద్యోగస్థులు నన్ను కలిసి, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లమని తెలిపారు. కనుక తప్పకుండా ఆ విషయాన్ని ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

బయోడైవర్సిటీ, పరిశ్రమలు రావడానికి ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఉంది. దానికోసం ప్రభుత్వం ప్రయత్నం చేయాల్సిందిగా కోరుతున్నాను. ఈ శాసనసభలో ప్రధానమైన డిమాండ్స్‌పై రానున్న రోజుల్లో మరికొంత చర్చ జరిగే విధంగా, అంటే ఏ విధంగా పార్లమెంట్‌లో స్టాండింగ్ కమిటీలు ఉన్నాయో ఆ విధంగా, గతంలో శాసనసభలో కమిటీని ఏర్పాటు చేసేందుకు కొంత ప్రయత్నం చేశాము. కనుక అన్ని విషయాలను సమగ్రంగా ఆలోచించడం కోసం శాఖల వారీగా సబ్జెక్ట్ కమిటీలను ఏర్పాటు చేస్తే, వారు బడ్జెట్‌పై ఆలోచన చేసి, మీ ద్వారా ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందచేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

సబ్జెక్ట్ కమిటీలను కొన్నింటిని ఫార్మ్ చేయాలనీ, అదే విధంగా శాసనసభలో సభ్యులు అన్ని విషయాలను చర్చించేందుకు అవకాశం ఉండదు, డిటేల్డ్‌గా మాట్లాడేందుకు అవకాశం ఉండదు, కనుక సభ్యులకు ఏ ఏ సబ్జెక్టుల్లో ఇంట్రెస్ట్ ఉందో, వారికి ఆ సబ్జెక్ట్ కమిటీల్లో ఈ పద్దులపై మాట్లాడేందుకు రెండు, మూడు రోజుల సమయం సరిపోతుంది. ఆ కమిటీ ద్వారా ప్రభుత్వానికి సలహాలు ఇస్తే బాగుంటుంది. సభలో అయితే మేము రాజకీయ ఉపన్యాసాలు ఇస్తాము. కనుక ఆ రకంగా కాకుండా కన్‌స్ట్రక్టివ్ సూచనలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. కనుక రానున్న రోజుల్లో ఆ ప్రయత్నం చేయవలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER:- Reply by the Hon'ble Deputy Chief Minister (Education).

**శ్రీ కడియం శ్రీహరిః-** అధ్యక్షా, ఈ రోజు విద్యాశాఖ పద్దులపై గౌరవసభ్యులు శ్రీమతి డి.కె.అరుణ గారు, శ్రీ మొజాంఖాన్ గారు, డా.కె.లక్ష్మణ్ గారు, శ్రీ కిషోర్ గారు, ఆర్.కృష్ణయ్య గారు, జలగం వెంకట్రావు గారు, సున్నం రాజయ్య గారు మాట్లాడడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సమితి తమ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యా రంగానికి సంబంధించి, అనేక అంశాలను పొందుపరచి ప్రజల ఆదరాభిమానాలను చూరగొని అధికారంలోకి వచ్చిన తరువాత మేనిఫెస్టోని పట్టించుకోవడం లేదనే మాటను సభ్యులు మాట్లాడడం జరిగింది. అందులో ప్రత్యేకించి కే.జి టు పి.జి. ఉచిత నిర్బంధ విద్యను ప్రవేశ పెడతామని అన్నారు, దానిపై ఇంత వరకూ పాలసీని కూడా రూపొందించలేక పోయారనే విషయాన్ని గౌరవ సభ్యులు తెలియజేయడం జరిగింది.

అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా తగ్గిపోతున్నది. వీటిపై కూడా ప్రభుత్వం దృష్టి సారించలేదనే, విమర్శలు కూడా చేయడం జరిగింది. సభ్యులు గణాంకాలతో సహా సభ దృష్టికి కొన్ని అంశాలను తీసుకు వచ్చారు. I really appreciate their home work. అయితే ఒక విషయాన్ని గమనంలోకి తీసుకోవాలిసిన అవసరం ఉంది.

స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 70 సంవత్సరాలు కావస్తున్నది. రేపు ఆగస్టు 15 వస్తే మనం 70వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోబోతున్నాము. కానీ, ఈ 70 సంవత్సరాల కాలంలో భారతదేశంలోనే విద్యాభివృద్ధి, మానవ వనరుల అభివృద్ధి, ఏ మేరకు జరిగాయనే విషయాలను ఒకసారి ఆలోచిస్తే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి ఏ మేరకు ప్రాధాన్యత ఇచ్చాయి, ఏ రకంగా విద్యా రంగంపై ఇన్‌వెస్ట్‌మెంట్స్ చేశారనేది స్పష్టంగా అర్థమౌతున్నది.

**5.00 సా.** మీరు గత ప్రభుత్వాల మీద చెప్పి, తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారనే మాటను మాజీ మంత్రి అరుణ గారు అన్నారు. 70సంవత్సరాల అనర్థాల గురించి కూడా మనం మాట్లాడుకొని, విశ్లేషించుకొని, ఇక ముందు రోజుల్లో, అభివృద్ధి పథంలోకి ఏ విధంగా తీసుకుపోవాలన్న ప్రణాళికను రూపొందిచుకోవాల్సి ఉంటుంది. కాబట్టి ఆ 70సంవత్సరాల అభివృద్ధి కూడా చెప్పవలసి ఉన్నది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేశాయని చెప్పడంలో నాకు ఎలాంటి సందేహం లేదు. విద్యారంగాన్ని అనుత్పాదక రంగంగానే భావించాము. విద్యారంగంపైన పెట్టే డబ్బును ఖర్చు క్రింద చూశారే తప్ప, పెట్టుబడి క్రింద చూడలేదు. పెట్టుబడి క్రింద చూసి ఉండి ఉంటే మానవ వనరుల అభివృద్ధి జరిగి ఉండేది. మానవవనరుల అభివృద్ధి సమాజాభివృద్ధికి, దేశాభివృద్ధికి తోడ్పడుతుందని పెద్దలు గ్రహించి ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. మన తర్వాత స్వాతంత్ర్యం పొందిన దేశాలు కూడా విద్యారంగంలో మన కంటే గణనీయమైన ప్రగతిని సాధించాయి. మంచి ఫలితలను సాధించాయి. ప్రధానంగా అక్షరాస్యతలో, హెచ్‌ఆర్‌డి లెవల్స్‌లో, ఎచీవ్‌మెంట్ లెవల్స్‌లో, మనం దేశ సగటుతో

వెనుకబడి ఉన్నామని అరుణగారు చెప్పారు. వెనుకబడి ఉన్న మాట వాస్తవమే. కానీ, మేము ఇంతకు ముందు చెప్పినట్లుగా గత ప్రభుత్వాల యొక్క నిర్లక్ష్యం ఫలితంగా ఈ రోజు ఈ స్టేటస్ మన ముందు ఉన్నది.

తెలంగాణలో 31 జిల్లాలు ఉన్నాయి. 31 జిల్లాలల్లో జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షరాస్యతలో అన్ని జిల్లాల కంటే వెనుకబడి ఉన్నది. 50శాతం మంది అక్షరాస్యులు లేరంటే దానికి డి.కె.అరుణగారు కారణమని నేను అనుకోను. ఎందుకంటే అనేక సంవత్సరాలుగా వస్తున్న పరిణామాల కారణాల వలన ఆ పరిస్థితి ఉందని నేననుకుంటున్నాను. తెలంగాణలో కూడా గత పాలకుల యొక్క నిర్లక్ష్య వైఖరి వల్లనే ఈ పరిస్థితి ఉంది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో బోగస్ ఎన్‌రోల్‌మెంట్ ఎక్కువగా ఉండేది. విద్యార్థుల సంఖ్యను పెంచి చూపించే వారు. దాన్ని నిరోధించడానికి ఈ సంవత్సరం మేము కేంద్రప్రభుత్వం యొక్క సూచనల మేరకు ఆధార్ లింక్డ్ ఎన్‌రోల్‌మెంట్ చేశాము. దానికి నేను గర్వపడుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో 95శాతం ఆధార్ లింక్డ్ ఎన్‌రోల్‌మెంట్ చేశాము. ఆధార్ లింక్డ్ ఎన్‌రోల్‌మెంట్ చేయడం లోకల్ బాడీ, రెసిడెన్షియల్ స్కూళ్లలో 28లక్షల మంది పిల్లలు ప్రభుత్వ ఫోల్డ్‌లో ఉన్నారు. 30లక్షల మంది పిల్లలు ఇప్పటికి ప్రైవేటు సెక్టారులో ఉన్నారు. ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా పడిపోతున్న క్రమంలో మేము గత సంవత్సరం ప్రొఫెసర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాము. ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్న ఎన్‌రోల్‌మెంట్‌కు సంబంధించి తగ్గుదలను మేము కొంత వరకు కంటేన్ చేయగలిగాము. ప్రతి సంవత్సరం లక్షా, లక్షా ఇరవై నాలుగు వేలు, లక్షా ఇరవై అయిదు వేల ఎన్‌రోల్‌మెంట్ తగ్గుతూ వచ్చేది. గత సంవత్సరం మేము తీసుకున్న చర్యల వలన 50వేలకు మేము కంటేన్ చేయగలిగాము. 50వేలు కూడా ఎందుకు తగ్గిందంటే, కొత్తగా 264 గురుకుల పాఠశాలలను 5,6,7 తరగతుల వరకు ప్రభుత్వ ప్రారంభిస్తే, ప్రభుత్వ పాఠశాల్లో చదివే ఎక్కువ మంది పిల్లలు గురుకుల పాఠశాలలకు వెళ్లడం వలన ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ తగ్గినట్టుగా మీకు కనిపిస్తున్నది.

ఈ సంవత్సరం మీరందరి సహకారంతో ఏప్రిల్ మాసంలో మొదటి విడుత, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నాము. అగేన్ సెకండ్ టర్మ్ జూన్‌లో రెండవ సారి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంచడానికి మన ప్రభుత్వ పాఠశాలలపైన ప్రజలకు నమ్మకం కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రమును విద్యాభివృద్ధికి తోడ్పడాలని, నాణ్యమైన విద్యను అందించాలని అనుకుంటున్నారు. లక్ష్మణ్‌గారు ఒక మంచి మాట చెప్పారు. ఒకప్పుడు అందరికి విద్య అనేది ఒక స్లోగాన్‌గా ముందుకు తీసుకుపోయాము. ఈనాడు అందరికి నాణ్యమైన విద్య అని దేశవ్యాప్తంగా ఒక స్లోగాన్‌గా ముందుకు తీసుకుపోవాలన్నారు. తెలంగాణ బిడ్డలకు, అందులో ప్రత్యేకించి బడుగు, బలహీన వర్గాల బిడ్డలకు, నాణ్యమైన విద్యను అందించాలనే ఆలోచనతోనే ముందుకు వెళుతున్నాము. ప్రభుత్వ పాఠశాలలపైన, జిల్లా పరిషత్ స్కూల్స్ పైన ప్రజలకు ఎందుకు నమ్మకం కలగడం లేదో మనందరికి తెలుసు. ప్రభుత్వ పాఠశాలల్లో బేసిక్ ఫెసిలిటీస్ ఉండవని, రెగ్యులర్‌గా టీచర్లు రారని, ఇంగ్లీషు మీడియం లేదని, సరైన సూపర్‌విజన్, మానిటరింగ్ లేదనే ఒక ఆలోచనతో పేదవాళ్లు సైతం పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చదివించే ప్రయత్నం చేస్తున్నారు. మేము ఖచ్చితంగా విశ్లేషించి ఎక్కడ వాస్తవంగా గ్యాప్స్ ఉన్నాయో గుర్తించి, అసెస్‌మెంట్ చేసుకొని ఆ గ్యాప్స్‌ను ఫిల్ చేసే ప్రయత్నం చేస్తున్నాము.

మన పాఠశాలలపైన ప్రజలకు నమ్మకం కలిగించే ప్రయత్నం చేస్తున్నాము. నేను ఈ రోజు సభలో గౌరవ శాసనసభ్యులందరికి కూడా ఒక విజ్ఞప్తి చేయదలచుకున్నాను. మేము స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ పరంగా ఒక ఛాలెంజ్‌గా తీసుకున్నాము. ప్రధానంగా మాకు వచ్చే మొట్టమొదటి విమర్శ ఏమంటే పాఠశాలల్లో మూత్రశాలలు లేవు. ఒక వేళ మూత్రశాలలు ఉన్నా కూడా అవి పనిచేయడం లేదు. వాటిని నిర్వహణ సరిగా చేయడం లేదు. రన్నింగ్ వాటర్ లేదనే ఒక విమర్శ మేము ఎదుర్కొంటున్న మాట వాస్తవం. దాన్ని మేము ఛాలెంజ్‌గా తీసుకొని మీరందరి సహకారంతో కనీసం 15జూన్ 2017కి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు అన్ని జిల్లా పరిషత్ స్కూళ్లల్లో కనీసం ఒక టాయిలెట్ బాలురకు, ఒక టాయిలెట్ బాలికలకు ఏర్పాటు చేసి రన్నింగ్ కండీషన్‌లో ఉండే విధంగా చర్యలు చేయబోతున్నాము. దానికి గాను, మేము నిధులను కేటాయించుకున్నాము. జిల్లా కలెక్టర్లకు లెటర్‌లు అడ్రస్ చేస్తున్నాము. ఎంఎల్ఏలందరికి లెటర్‌లు అడ్రస్ చేశాము. చాలా మంది ఎంఎల్ఏలు ముందుకు వచ్చి వారి వారి నియోజకవర్గాల్లో టాయిలెట్స్ పని చేసే విధంగా అవసరమున్న చోట కొత్త టాయిలెట్స్ నిర్మాణం చేసుకునే విధంగా వారు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. 2016-2017లో విద్యాశాఖపైన స్కూల్ ఎడ్యుకేషన్, హైయర్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్, యూనివర్సిటి ఎడ్యుకేషన్, మొత్తం కలిపి రూ.10738కోట్ల బడ్జెట్ పెట్టుకుంటే 2017-2018 బడ్జెట్‌కి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు ఆర్థిక శాఖ మాత్యులు

ఈటల రాజేందర్‌గారు విద్యారంగాన్ని పటిష్టపరచాలనే ఆలోచనతో మా అభ్యర్థనతో ఏకీభవిస్తూ మాకు ఈ సంవత్సరం రూ.12705కోట్లను బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ప్రత్యేకించి ఇందులో క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ క్రింద రూ.2682కోట్లు ఈ సారి మాకు కేటాయించారు. మొట్ట మొదటిసారిగా ఇంత పెద్దమొత్తం క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ క్రింద మాకు రావడం జరిగింది. ఈ రూ.2682కోట్లును ఉపయోగించి ఎక్కడైతే పాఠశాలల్లో బేసిక్ ఫెసిలిటీస్, టాయిలెట్స్ , రన్నింగ్ వాటర్, ఫర్నిచర్ కావచ్చు, వీటన్నింటిని సమకుర్చుకుంటాము.

మేడమ్ అరుణగారు మాట్లాడుతూ చాలా పాఠశాలల్లో పవర్ సప్లై లేదన్నారు. అటలీస్ట్ ఫస్ట్ ఫేజ్‌లో మొత్తం హైస్కూళ్లలో వందశాతం పవర్ సప్లై ఉండే విధంగా మేము చర్యలు తీసుకుంటున్నాము. ఆ రకంగా ఎక్కడెక్కడ బేసిక్ ఫెసిలిటీస్‌ను క్రియేట్‌చేయవల్సిన అవసరం ఉన్నదో వాటన్నింటిలో బేసిక్ ఫెసిలిటీస్ క్రియేట్ చేయడానికి ఈ నిధులను వినియోగించబోతున్నామని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

**5.10 సా.** ఇంగ్లీష్ మీడియం చదువు మీద తల్లిదండ్రులు శ్రద్ధ కనబరుస్తున్న క్రమంలో వారు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి ఆకర్షించేందుకు గాను 5,400 ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం క్లాసులను ప్రారంభించడం జరిగింది. ఈ సంవత్సరం మరొక 5,000 పాఠశాలల్లో 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశ పెట్టాలనుకుంటున్నాము. ఇంగ్లీష్‌మీడియంలో చెప్పగలిగే టీచర్లను జిల్లాల వారీగా గుర్తించాము. ఆ టీచర్లందరికీ ఈ వేసవి కాలంలో ట్రైనింగ్ క్లాసులను కండక్ట్ చేస్తున్నాము. గత సంవత్సరం ప్రారంభించిన 5,400 స్కూళ్ళు, ఈ సంవత్సరం ప్రారంభించబోయే 5,000 స్కూళ్లు దాదాపు 10,000 స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియాన్ని ప్రాక్టికల్ బేసిస్ మీద, ఎక్స్‌పెరిమెంటల్ బేసిస్ మీద ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులతోనే మేము ఇంట్రడ్యూస్ చేయిస్తున్నాము. అవన్నీ విజయవంతంగా నడిస్తే వాటిని దశల వారీగా హై స్కూళ్లుగా అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

చాలా పాఠశాలల్లో రెగ్యులర్ టీచర్లు లేక విద్యా వాలంటీర్లతోనే విద్యా వ్యవస్థ నడిపించడం వల్ల కూడా ప్రమాణాలు పాటించబడడం లేదని అన్నారు. ఉదయమే వంశీ చంద్ రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ నెలలోనే తెలంగాణ రాష్ట్రంలో 8,792 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. 20 మార్చి, 2017 నాడు మూడు రోజుల క్రితమే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు మీరు నోటిఫై చేయండి రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌ను స్టార్ట్ చేయండని ఉత్తర్వులు కూడా ఇవ్వడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 2016-17, 2017-18 ఈ రెండు విద్యా సంవత్సరాలకు కలిపి 529 గురుకుల పాఠశాలలను ప్రారంభించే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు అడ్మినిస్ట్రేషన్‌కు శాంక్షన్ ఇవ్వడం జరిగింది. అన్ని పాఠశాలల్లో 5, 6, 7 తరగతులను ప్రారంభించాము. 119 నియోజక వర్గాల్లో నియోజకవర్గానికి ఒకటి చొప్పున బి.సి. గురుకుల పాఠశాలతో పాటు, దేశంలో ఎక్కడా లేని విధంగా 200 మైనారిటీ గురుకుల పాఠశాలలను కూడా ప్రారంభించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని గర్వంగా చెబుతున్నాను.

జనాభా పరంగా చూసినా, బలహీన వర్గాలు, బలహీన కులాల జనాభా పరంగా చూసినా, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జనాభా పరంగా చూసినా మన కన్నా పెద్ద రాష్ట్రాలు చాలా ఉన్నాయనే విషయాన్ని మనమందరం గమనించాలి. షెడ్యూల్డ్ కులం నుంచి వచ్చిన వ్యక్తిగా, సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో చదువుకుని ఈ స్థాయికి వచ్చిన వ్యక్తిగా నేను చాలా గర్వపడుతున్నాను. 529 గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మేడమ్ గారు 800 పైన ఉన్నాయన్నారు. కానీ నేను కె.జి.బి.లను, మోడల్ స్కూళ్లను రెసిడెన్షియల్‌స్కూల్‌సిస్టమ్‌లో చూడడం లేదు. అవి సపరేట్. అవి కాకుండా తెలంగాణలో ఇప్పటికే ఉన్న 248 గురుకుల పాఠశాలలకు అదనంగా ఈ రెండు సంవత్సరాల్లో 529 గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తున్నాము. ఆ స్కూళ్లకోసం 7,600 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు వ్రాయడం జరిగింది.

రెసిడెన్షియల్ స్కూళ్ల కోసం 7,600 పోస్టులు, ప్రభుత్వ జిల్లా పరిషత్ స్కూళ్లలో 8,792 ఉపాధ్యాయ పోస్టులు, మొత్తంగా కలిపి 16 నుంచి 17వేల మధ్య ఉపాధ్యాయ పోస్టులను ఈ విద్యా సంవత్సరంలోనే రిక్రూట్‌చేసి పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధనను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. ప్రధానంగా ఒకవైపు బేసిక్ ఫెసిలిటీలను కల్పిస్తూనే, అక్కడ రెగ్యులర్‌గా ఉపాధ్యాయులు ఉండేందుకు గాను రెగ్యులర్ ఉపాధ్యాయుల నియామకము చేపడుతున్నాము. పెరుగుతున్న విద్యా ప్రమాణాలను

దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులకు కూడా వారి టీచింగ్ స్కిల్స్‌ను అప్‌గ్రేడ్ చెయ్యాల్సిన అవసరం ఉంది. దాని కోసం teacher training for in-service teachers కూడా ఇవ్వబోతున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. టాయిలెట్ల విషయంలో, రన్నింగ్ వాటర్ విషయంలో, పవర్ సప్లై, ఫర్నిచర్, కాంపౌండ్ విషయంలో, డిజిటల్ క్లాస్‌రూమ్స్ వీటన్నింటిని తప్పకుండా అన్ని పాఠశాలల్లో కాకపోయినా కనీసం హైస్కూళ్లలో అయినా ఏర్పాటు చేయాలని నేను మా అధికారులకు చాలా స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

ప్రస్తుతం మనం లిటరసీలో వెనుకబడి ఉన్నాము. ఇంతకు ముందు పద్మావతి మేడం మాట్లాడుతూ ఐ.టి. గురించి మాట్లాడారు. ఆ ఐ.టి. విషయంలో మన పిల్లలు రేపు డిజిటల్ ఇల్లిటరేట్స్ కావొద్దనే ఉద్దేశంతో డిజిటల్ క్లాస్ రూమ్‌లను కూడా తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభిస్తున్నాము. తెలంగాణలో ఉన్న దాదాపు 5,600 హై స్కూల్స్‌లో 15 జూన్, 2017 నుంచి డిజిటల్ క్లాస్‌లను ప్రారంభిస్తున్నామని చెప్పడానికి నాకు చాలా సంతోషంగా ఉంది. 2016-17లో దాదాపు 3,400 పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లను ప్రారంభించాము. మిగిలిన ఉన్నత పాఠశాలల్లో కూడా జూన్ 15 నుంచి డిజిటల్ క్లాసులను ప్రారంభిస్తున్నాము. ఆ రకంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని హై స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూళ్లలో, మోడల్ స్కూళ్లలో, కె.జి.బి. స్కూళ్లలో డిజిటల్ క్లాస్‌లను ప్రారంభిస్తున్నాము.

టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్‌ల సరఫరా విషయంలో, ప్రతి విద్యా సంవత్సరం ఎన్నో రకాల విమర్శలు ఎదుర్కొంటున్నది. ఈ సంవత్సరం మార్చి 21 నుంచి నూతన విద్యా సంవత్సరాన్ని ప్రారంభించాలనే ఉద్దేశంతో ఆ సమయం వరకు అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలను పంపించగలిగాము. గౌరవ శాసన సభ్యులను కూడా కోరేదేమిటంటే మీ మీ నియోజక వర్గాల్లో, ఇంకా ఎక్కడైనా ప్రాథమిక పాఠశాలలకు కానీ, హై స్కూళ్లకు కానీ టెక్స్ట్ బుక్స్ రాకపోయినా, ప్రత్యేకమైన టైటిల్ కలిగిన పుస్తకము రాకపోయినా please inform to me. మీకు త్వరగా ఆ పుస్తకాలు పంపించే ఏర్పాట్లు చేస్తాము.

జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభం అయితే, యూనిఫామ్‌లు ఇవ్వడానికి డిసెంబర్ వరకు సమయం పట్టేది. ఈ సంవత్సరం ఫిబ్రవరిలోనే క్లాస్‌లకు సప్లై చేయాల్సిన పరిస్థితి వచ్చింది. దాన్ని దృష్టిలో పెట్టుకొని మేము ముఖ్యంగా ఒక నిర్ణయానికి వచ్చాము. అందుకు ప్రత్యేకంగా ఆర్థిక శాఖమంత్రి గారు అడ్వాన్స్‌గా డబ్బులు ఇవ్వడం వల్ల ఈ సంవత్సరం 15 జూన్, 2017 లోపున విద్యార్థులకు కుట్టిన బట్టలను సరఫరా చేస్తున్నాము. టెక్స్‌టైల్ మినిస్టర్ తారక రామారావు గారితో, ఈటల రాజేందర్ గారితో మాట్లాడి, పవర్‌లూమ్స్ మరియు హ్యాండ్లూమ్స్ నుంచి మే నెలలో సప్లై చేసే క్లాత్‌ను తీసుకొని, పిల్లల మెజర్‌మెంట్స్ తీసుకొని కుట్టించి జూన్ 12, 2017 వరకు అందించగలుగుతామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

స్కూళ్లలో మెయిన్‌టెనెన్స్ సరిగ్గా లేదు. టాయిలెట్స్‌ను కడిగే వారు లేరు. నీళ్లు పెట్టే వారు లేరు. మొక్కలుంటే నీళ్లు పోసే వారు లేరు. పాఠశాలల్లో ఉన్న ఫర్నిచర్‌ను కాపాడేవారు లేరు. కంప్యూటర్లను పెడితే వాటిని కూడా ఎత్తుకుపోతున్నారు. కిటికీ ఊచలను కూడా పీక్కు పోతున్నారని విమర్శలు వస్తున్నాయి. దాన్ని దృష్టిలో పెట్టుకొని ఎస్.ఎల్. సైడ్ నుంచి, ఆర్.ఎమ్.ఎస్. నుంచి, సేవింగ్స్ నుంచి, మొబిలైజ్ చేసుకొని స్కూల్ గ్రాంట్స్‌ను గణనీయంగా పెంచాము. ఎక్కడైతే హైస్కూల్స్‌లో వందకు పైన ఎన్‌రోల్‌మెంట్ ఉన్నదో అక్కడ సంవత్సరానికి లక్ష రూపాయలు స్కూల్ గ్రాంట్ క్రింద ఇస్తున్నాము. ఆ లక్ష రూపాయల నుంచి హెడ్ మాస్టర్‌ను ఇద్దరు స్కూల్ వర్కర్లను ఎంగేజ్ చేసుకోమని అక్కడున్న స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీకి చెప్పాము. ఒక వర్కర్ రాత్రి పూట వాచ్‌మెన్ డ్యూటీ చేయడమే కాకుండా, ఉదయమే లేచి టాయిలెట్స్‌ను శుభ్రపరిచి, వాటర్ పెట్టి, స్కూల్‌ను కూడా శుభ్రం చేసి వెళ్లిపోతే, మరొక వ్యక్తి మధ్యాహ్నం సమయంలో అటెండర్ డ్యూటీ చేసే విధంగా ఇద్దరు వర్కర్లను పెట్టుకోమన్నాము.

ఎక్కడైతే ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూళ్లు ఉన్నాయో, అక్కడ ఒక్క మనిషినే ఎంగేజ్ చేసుకొని ఈ పనులన్నీ వారితోనే చేయించుకోమని చెప్పాము. ప్రైమరీ స్కూళ్లకు, అప్పర్ ప్రైమరీ స్కూళ్లకు రూ.50 వేల స్కూల్ గ్రాంట్ ఇస్తున్నాము. హై స్కూళ్లకు లక్ష రూపాయల గ్రాంట్ ఇస్తున్నాము. ఆ విధంగా మీ మీ నియోజక వర్గాలలో ఉన్న స్కూళ్లకు గ్రాంట్ వచ్చిందా, లేదా? మంత్రి గారు సభలో ఈ రకంగా చెప్పారని మీరు తెలుసుకోవాలి. మీకు స్కూల్ గ్రాంట్ వస్తే మీరు ఇద్దరు వర్కర్లను పెట్టుకున్నారా? అలా పెట్టుకుంటే వారు ఎందుకు టాయిలెట్స్‌ను శుభ్రం చేయడం లేదు. ఎందుకు స్కూల్ శుభ్రం చేయడం లేదని మీరు అక్కడ స్కూల్ తనిఖీ చేసినప్పుడు దయచేసి తెలుసుకోవాలని కోరుతున్నాను. ఏమైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకు రావాల్సిందిగా మిమ్మల్ని అందర్నీ అభ్యర్థిస్తున్నాను.

గత సంవత్సరం గౌరవ శాసన సభ్యులందరికీ ఒక లేఖ వ్రాశాను. మీ మీ నియోజక వర్గాల్లో ఉన్న పాఠశాలల్లో మౌలిక వసతులను

పెంచుకోవాల్సిన అవసరం ఉంది. చాలా పాఠశాలల్లో టాయిలెట్స్, రన్నింగ్ వాటర్ లేదు. ఫర్నిచర్ లేదు. కాంపౌండ్ లేదు, పవర్ సప్లై లేదు. అడిషినల్ క్లాస్ రూమ్స్ లేవు. వీటన్నింటిని సమకూర్చుకోవడం ఒక్క సంవత్సరంలో చేయలేని పని కాబట్టి మీరు కూడా కొంత కంట్రిబ్యూట్ చేయండని శాసన సభలో ఉన్న గౌరవ సభ్యులందరికీ, అదే విధంగా శాసన మండలి సభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు, కలెక్టర్లకు అందరికీ కూడా నేను లెటర్ వ్రాయడం జరిగింది. 119 శాసన సభ్యులు ఉన్న ఈ సభలో 44 మంది మాత్రం నా లెటర్‌కు రెస్పాండ్ అయ్యారు. ఆ 44 మంది కూడా శాంక్షన్ ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. వాళ్లు కోటి రూపాయలు ఇస్తే, మేము 2 కోట్లు, 3 కోట్ల రూపాయలు మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తాము.

**5.20 సా.** కొందరు లీడర్స్ ఇచ్చారు. కాని ప్రాపర్‌గా కలెక్టర్ ద్వారా ప్రాసెస్ అయి రాలేదు కాబట్టి ఇవ్వలేకపోతున్నాము. లక్ష్మణ్‌గారు మాకు ప్రొసీడింగ్స్ రాలేదని అన్నారు. హైదరాబాద్‌లో పదిహేను మంది శాసనసభ్యులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. మెజుమ్‌ఖాన్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. మాకు ఫండ్స్ వచ్చాయి, we are thankful to the Government అని అన్నారు. హైదరాబాద్‌లో పదిహేను నియోజకవర్గాలకు రూ.60కోట్లు బేసిక్ ఫెసిలిటీస్ కోసం కేటాయించడం జరిగింది. మిడ్ డే మీల్స్‌కు సంబంధించి నాకు చాలామంది కంప్లైంట్ చేస్తుంటారు. తమకు కుకింగ్ కాస్ట్ రాలేదని , ఆనరోరియమ్ కూడా రాలేదని అప్పుడప్పుడు నాకు చెబుతూ ఉంటారు. మేము ఆనరోరియమ్‌కు సంబంధించిన ప్రొసిజర్‌ను చాలా సింప్లిఫై చేశాము. దాని మీద ఎలాంటి ఫైనాన్షియల్ కంట్రోల్ లేదు. As and when bills are submitted the treasury has to accept the bills అనేది కూడా చాలా స్పష్టంగా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌తో చెప్పడం జరిగింది. వేరే జిల్లాలకు చెందిన కలెక్టర్స్‌కు, ట్రెజరీలకు ఇన్‌స్ట్రక్షన్స్ వచ్చాయి. తమ నియోజకవర్గాలలో మిడ్ డే మీల్స్ కుకింగ్ కాస్ట్ విషయంలో, ఆనరోరియమ్ పే చేసే విషయం ఏడెనిమిది నెలల నుండి పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఇప్పటికీ అలాంటి సమస్యలుంటే నా దృష్టికి తీసుకురండి. దానిని వెంటనే సార్టవుట్ చేస్తానని చెప్పి ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను. మన ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ స్కూల్స్‌లో ఉన్న చిన్న చిన్న సమస్యలన్నింటినీ కూడా పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాము. దానికి పరిస్థితి మెరుగుపడాలంటే తప్పకుండా మీరందరూ చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.

ఇంటర్మీడియట్‌కు సంబంధించినంత వరకు ఉన్న వ్యవస్థను పటిష్ఠపరచాలనే ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం ఉంది. దాదాపు 404 జూనియర్ కాలేజీలున్నాయి. వాటిలో రాష్ట్రవ్యాప్తంగా 2007-08 నుండి 2014 వరకు గత ప్రభుత్వం 69 కళాశాలలకు మంజూరు ఇచ్చింది. అరుణగారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ ఇచ్చారు. కాని టీచర్స్‌ను ప్రొవైడ్ చేయలేదని అన్నారు. వాస్తవమే. మేము ఇప్పుడు రిక్రూట్ చేయబోతున్నాము. We will positively position all the Teachers in the schools atleast after six months. కాని దురదృష్టం ఏమిటంటే 2007-08 నుండి 69 కళాశాలలు ఇచ్చారు. కాని వాటికి ల్యాండ్ ఇవ్వలేదు, బిల్డింగ్ ఇవ్వలేదు, ఫ్యాకల్టీ ఇవ్వలేదు. ఇప్పుడు నేను విద్యాశాఖ మంత్రి అయిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడి ఆర్ఐడిఎఫ్ నుండి నిధులను సమీకరించుకొని, 69 కళాశాలలు మంజూరు చేసిన కాలేజీలకు ల్యాండ్ అవేలబుల్‌గా ఉంటే బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించి రూ.307కోట్లు డబ్బులు ఇచ్చామని మీ ద్వారా సభ్యులకు తెలియ చేస్తున్నాను.

అంతేకాక ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అట్రాక్టివ్‌గా ఉండాలని ఆలోచించి, ఇంటర్మీడియట్‌ను ఫ్రీ ఎడ్యుకేషన్ చేయడం జరిగింది. ఒక్క రూపాయి కూడా రుసుము లేకుండా విద్యార్థి దరఖాస్తు చేసుకుంటే అడ్మిషన్ ఇచ్చే విధంగా మేము ఒక ప్రొసిజర్ అడాప్ట్ చేసుకున్నాము. ఫ్రీ ఎడ్యుకేషన్‌తో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్యపుస్తకాలు సప్లై చేస్తున్నాము. అంతేకాకుండా గౌరవ ముఖ్యమంత్రిగారు, మా ఆర్థిక శాఖ మంత్రిగారు మేమందరం ఆ విషయం గురించి ఆలోచిస్తున్నాము. ఈ సంవత్సరం నుండి ఏ మాత్రం అవకాశం ఉన్నా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలనే ఆలోచనతో ఉన్నామని మీకు తెలియ చేస్తున్నాను. ఇంటర్మీడియట్‌లో కార్పోరేట్ కాలేజీల హవా తగ్గించడానికి గతంలో డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్ చేశాము. మోజుమ్‌ఖాన్‌గారు ఒకమాట అన్నారు. మాకు మీరు ఆన్‌లైన్ అడ్మిషన్ చేయడం వల్ల ఓల్డ్ సిటీలో ఉన్న విద్యార్థులకు సీట్స్ దొరకడం లేదని, సికింద్రాబాద్ నుండి వచ్చి ఓల్డ్ సిటీలో అడ్మిషన్ తీసుకుంటున్నారని అన్నారు. ఆన్‌లైన్‌లో అడ్మిషన్ తీసుకున్నప్పుడు ఏమవుతుందంటే ఏ కాలేజీలో బెటర్ ఫెసిలిటీస్, బెటర్ ఫ్యాకల్టీ, బెటర్ రిజల్ట్స్ ఉంటాయో అక్కడ విద్యార్థి ఆయొక్క కాలేజీని ఎంచుకునే ప్రయత్నం చేస్తాడు. మనం ఆన్‌లైన్‌లో stop చేయడానికి అవకాశం ఉండదు.

కార్పోరేట్ కాలేజీలలో ఆన్‌లైన్ ఎన్‌రోల్‌మెంట్ ద్వారా బోగస్ ఎన్‌రోల్‌మెంట్ తగ్గించడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఇంటర్మీడియట్‌లో కూడా ఆన్‌లైన్ అడ్మిషన్ ఈ సంవత్సరం ప్రారంభించబోతున్నామని మీ అందరికీ సవినయంగా మనవి

చేస్తున్నాను. చాలా మంది కార్పొరేట్ కాలేజీలను నియంత్రించలేక పోతున్నారని మాట్లాడుతున్నారు. This is an indirect way of curtailing the harassment by the corporate colleges. మీకు ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను. ఆ రకంగా ఆన్‌లైన్ అడ్మిషన్ కూడా ఈ సంవత్సరం ప్రారంభిస్తూ లోకల్ క్యాండిడేట్స్‌కు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, బేసిక్ ఫెసిలిటీస్ కల్పించడానికి వీలుగా రూ.300కోట్లు ఖర్చు పెడుతున్నాము. లెక్చరర్స్ రెగ్యులరైజేషన్ గురించి మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కాంట్రాక్ట్ లెక్చరర్స్‌గా పని చేస్తున్నారు. మినిమమ్ టైమ్ స్కేల్‌లో కొంతమంది పని చేస్తున్నారు. వీళ్ళ సర్వీసెస్ అన్ని రెగ్యులరైజ్ చేయాలని టిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టుకున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. కాంట్రాక్ట్ ఏమిటి? ఈ అరిష్టం వారిని ఊరికే కాంట్రాక్ట్ ఉద్యోగులు అని పిలుస్తారు, వారిని రెగ్యులరైజ్ చేయలేమా, వారికి క్వాలిఫికేషన్స్‌లేవా? తెలంగాణలో కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండకూడదని జి.ఓ. నెం.16ను విడుదల చేయడం జరిగింది. ఆ జీఓ నెం.16 ఆధారంగా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ప్రాసెస్ ప్రారంభిస్తే కొంతమంది కోర్టుకు వెళ్లారు. అందులో స్టే వచ్చింది, ఆ స్టేను వెకేట్ చేయించడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాము. నాకున్న సమాచారం ప్రకారం ఆ కోర్టులో కేసు వేసిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉంటాడని నాకు తెలిసింది. వీలైతే ఉత్తమ్ కుమార్ రెడ్డి సార్‌కి నాదొక రెక్వెస్ట్. ఆయనను ఒకసారి పిలిచి మాట్లాడి ఆ కేస్ విత్‌డ్రా చేయిస్తే బాగుంటుంది.

(మేడమ్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

**శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:-** గౌరవ మంత్రిగారు చెప్పిన విషయంలో వాస్తవం లేదని మనవి చేస్తున్నాను. ఇది ఉస్మానియా యూనివర్సిటీలోని నిరుద్యోగ జెఎసి వాళ్లకు సంబంధించిన వాళ్ల కేసు వేసి ఉండవచ్చు. వాళ్లు కాంగ్రెస్ పార్టీకి ఏ విధంగా అయినా సంబంధం ఉండవచ్చు. కాని ఈ కేసు విషయంలో నేను ఆన్ రికార్డ్ మీకు క్లారిఫై చేస్తున్నాను. ఈ కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదు.

**శ్రీ కడియం శ్రీహరి:-** మీ పలుకుబడిని ఉపయోగించి వీలైతే సహకరించమని కోరుతున్నాను. అదే విధంగా వాళ్ల సర్వీస్‌లను కూడా రెగ్యులరైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. అది కాకుండా ఇంకా రెగ్యులర్ వేకెన్సీస్‌ను ఫిలప్ చేయవలసిన అవసరం ఉంది. వాటిని త్వరలోనే ఫిలప్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. 2007-08 మధ్య నుండి 2014 వరకు 55 డిగ్రీ కళాశాలలను తెలంగాణ ప్రాంతంలో మంజూరు చేశారు. అవన్నీ పేపర్ మీదనే ఉన్నాయి. వాళ్లందరికీ తెలుసు. పేపర్ మాత్రమే ఇచ్చారు. ల్యాండ్ లేదు, బిల్డింగ్ లేదు, ఫ్యాకల్టీ లేదు. ఆ 55 డిగ్రీ కళాశాలలకు రూ.216 కోట్లు వెచ్చించి పక్కా భవనాలు కడుతున్నామని తెలియ చేస్తున్నాను. ఇంకా మూడు డిగ్రీ కళాశాలలకు ల్యాండ్ దొరకలేదు. ఆ మూడు కళాశాలలకు ల్యాండ్ లభ్యం కాగానే కలెక్టర్స్‌నుండి విద్యాశాఖకు లేఖ రాగానే పర్మినెంట్ బిల్డింగ్స్ నిర్మాణం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. రాష్ట్రంలో 130 గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలున్నాయి. వీటిలో 30 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారి యొక్క విద్యా ప్రమాణాలను పెంచే క్రమంలో భాగంగా ప్రతి డిగ్రీ కాలేజీలో తెలంగాణ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అవి చాలా బ్రహ్మాండంగా పని చేస్తున్నాయని చెప్పడానికి నాకు ఎంతో సంతోషంగా ఉంది. డిగ్రీలో కూడా ఆన్‌లైన్ అడ్మిషన్స్ పెట్టడం జరిగింది. వాటితో పాటుగా ఛాయెస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్‌ను అన్ని యూనివర్సిటీలలో ఇంప్లిమెంట్ చేస్తున్నాము, తద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని తెలియ చేస్తున్నాను.

1917లో ఉస్మానియా యూనివర్సిటీని ఫర్మానా ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. 2017వ సంవత్సరంలో ఏప్రిల్ 26వ తేదిన వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సెంటినరీ సెలబ్రేషన్స్ జరుపుకో బోతున్నాము. ఇక్కడ ఉన్నవారందరం కూడా డైరెక్ట్‌గా, ఇండైరెక్ట్‌గా ఉస్మానియా యూనివర్సిటీ ప్రాడక్ట్స్ అని చెప్పడంలో నాకు ఎలాంటి సందేహం లేదు. అప్పుడు entire Telangana ఉస్మానియా యూనివర్సిటీ క్రిందనే ఉండేది. కాకతీయ యూనివర్సిటీ, ఎంటైర్ తెలంగాణ నిజాం ఏరియా అంతా కూడా ఉస్మానియా యూనివర్సిటీ క్రిందనే ఉండేది కాబట్టి డైరెక్ట్‌గా గాని, ఇండైరెక్ట్‌గా ఉస్మానియా ప్రాడక్ట్ అని చెప్పడానికి నాకు చాలా సంతోషంగా ఉంది.

**5.30 సా.** ఆ మాటకు వస్తే, 1975లో ఉస్మానియా యూనివర్శిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్, హనుమకొండ నుండి ఎం.ఎస్.సి కెమిస్ట్రీలో పట్టా తీసుకున్నానని చెప్పుకోడానికి నాకు గర్వంగా ఉందని తెలియజేస్తున్నాను. అలాంటి యూనివర్శిటీ సెంటినరీ సెలబ్రేషన్స్‌ను మన ఇంట్లో జరుగుతున్న పండుగలాగ మీరందరూ భాగస్వాములవ్వాలని, మీ అమూల్యమైన సలహాలు, సూచనలు అందించాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు

సెంటినరీ సెలబ్రేషన్స్‌ను చాలా ఘనంగా నిర్వహించాలని ఆరు మాసాల ముందే వీసితో, మా అందరితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సెంటినరీ సెలబ్రేషన్స్‌కి మన ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాను పిలిస్తే చాలా గౌరవంగా, సంతృప్తికరంగా ఉంటుందని, వారు మమ్మల్ని స్వయంగా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా దగ్గరకు తోడ్కొని వెళ్లారు. 26 ఏప్రిల్, 2017 న సెంటినరీ సెలబ్రేషన్స్ ఉన్నాయి, మీరు రావాలని చెబితే, వారు అందుకు అంగీకరించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేస్తున్నాను. ఆయనతోబాటు కేంద్ర హెచ్‌ఆర్‌డి మంత్రి ప్రకాశ్‌జవ్‌దేకర్ గారి దగ్గరకు కూడా వెళ్లాము. వారిని కలిసాము. వారిని కూడా ఇన్వైట్ చెయ్యడం జరిగింది. వారు కూడా వస్తామని మాట ఇచ్చారు. వారు, 27వ తేదీ వస్తామని, డేట్ ఇచ్చారని తెలియజేస్తున్నాను. లక్ష్మణ్ గారు అన్నారు. కేంద్రప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం కావాలన్నా అడగండి, మా వైపు నుండి మీకు తప్పకుండా చేస్తామని అన్నారు. అందుకు వారికి నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మనకు జనరల్‌గా ఒక ఆనవాయితీ ఉంది. ఏదైనా యూనివర్శిటీ సెంటినరీ సెలబ్రేషన్స్ చేసుకుంటే కనుక, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫైనాన్షియల్ సపోర్ట్ ఇస్తుంది. చెన్నై, ముంబై, కోల్‌కత్తా, బెనారస్ హిందూ యూనివర్శిటీ వంటి ఆరు యూనివర్శిటీలు సెంటినరీ సెలబ్రేషన్స్ చేసుకున్నాయి. మనది 7వ యూనివర్శిటీ అవుతుంది. ముఖ్యమంత్రి గారు స్వయంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఫైనాన్షియల్ సపోర్ట్ అడిగారు. మీరు కూడా వారికి చెప్పాలి. మనం రూ. 200/ కోట్లు బడ్జెట్‌లో పెట్టుకున్నాము. కేంద్రం నుండి ఫైనాన్షియల్ సపోర్ట్ వచ్చేందుకు మీరు కూడా కృషి చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. లక్ష్మణ్ గారు ఒక మాట చెప్పారు. గవర్నమెంట్ ఇఫ్ ఇండియా ట్రైబల్ యూనివర్శిటీని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది, కేజీబీవీలను మండల స్థాయిలో ఏర్పాటు చేయడానికి ముందు వచ్చిందని చెప్పారు. ట్రైబల్ యూనివర్శిటీ విషయంలో, కొత్తగా ఏర్పడిన జిల్లాలలో కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని, కొత్తగా ఏర్పడిన మండలాలలో కేజీబీవీలను ఏర్పాటు చెయ్యాలని మన ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రి గారిని కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చారు, ప్రకాశ్ జవ్‌దేకర్ గారిని కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చారు. నేను ఇప్పటికీ మూడు సార్లు కలిసి చెప్పాము. రాష్ట్రంలో మేము జిల్లాల పునర్విభజన చేసుకున్నాము, కొత్త జిల్లాలు వచ్చాయి, కొత్త మండలాలు వచ్చాయి, మాకు సహకరించండని అడిగాము. మీరు, మేము అందరం కలిసి ఈ విషయంలో ముందుకు వెళ్దాము. నాకు వేరే ఉద్దేశ్యం లేదు, రాజకీయాలు అంతకంటే లేవు. అందుకు మీరు సహకరించండి.

**డా.కె.లక్ష్మణ్ :–** అధ్యక్షా, గౌరవ మంత్రి గారు కేంద్రమంత్రిని కలిసినట్టుగా కేంద్ర మంత్రి గారు మాకూ చెప్పడం జరిగింది. మేము కూడా పార్టీ నుండి వినతి పత్రం ఇచ్చాము. కొత్త జిల్లాలు, కొత్త మండలాలు ఏర్పాటయ్యాయి, కేజీబీవీలలో పర్టిక్యులర్‌గా రూరల్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న బాలికలు వచ్చి చేరుతారు, నాణ్యమైన విద్య, వీటి ద్వారా వారికి అందుతుంది కాబట్టి మీరు కన్సిడర్ చెయ్యాలని అడిగాము. అప్పుడు వారు నా లెటర్‌కు రెస్పాండ్ అవుతూ ఒక రిప్లై ఇచ్చారు. ఆ రిప్లై వచ్చిన తరువాత నేను మళ్లీ మంత్రి గారికి ఒక లెటర్ రాసాను. వారిచ్చిన రిప్లైలో ఏముందంటే, ఏ మండలాలలో ఫీమేల్ లిట్రసీ తక్కువగా ఉందో ఐడెంటిఫై చేసి ఆ మండలాల లిస్ట్‌ను పంపించండి, డెఫినెట్‌గా నేను కన్సిడర్ చేస్తాను అని చెప్పారు. నేను మీకు కూడా ఉత్తరం రాసాను. నాకు ఎటువంటి సమాచారం రాలేదు. తప్పకుండా మాకు డీటెయిల్స్‌ను పంపించినట్లయితే డెఫినెట్‌గా కన్సిడర్ చేస్తామన్నారు. అన్ని మండలాలలో తప్పకుండా ఇస్తామన్నారు. Government is prepared to sanction even KGBVs in all the mandals where female literacy rate is less.

**శ్రీ కడియం శ్రీహరి :–** అధ్యక్షా, ఎడ్యుకేషనల్లీ బ్యాక్‌వర్డ్ మండలాలను వాటి డాటా ఫర్నిష్ చెయ్యమన్నారు. ఆల్‌రెడీ ఫర్నిష్ చేశాము. ఆ డాటా ఇప్పుడు హెచ్.ఆర్.డి మినిస్ట్రీ దగ్గర ఉంది. మీరు సహకరిస్తామన్నందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కిషన్ రెడ్డి గారూ వినాలి. 15 ఆగష్టు, 2014న ఎర్రకోట నుండి ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు మాట్లాడుతున్నప్పుడు నేను ఎం.పీగా ఆయన ప్రసంగాన్ని వినడానికి అక్కడికి వెళ్లాను. అప్పుడు వారు ఒక గొప్ప మాట చెప్పారు. దేశానికి ఒక నినాదాన్ని ఇచ్చారు. బేటీ పడావో, బేటీ బచావో.. అని ఒక నినాదం ఇచ్చారు. ఆ రోజు నేను నిజంగా చాలా సంతోషపడ్డాను. గర్ల్ ఛైల్డ్ ఎడ్యుకేషన్‌ను అవుట్‌రైట్‌గా ఎంకరేజ్ చెయ్యాలి, అది జరిగితేనే ఈ సమాజం, ఈ దేశం బాగుపడుతుందని నమ్మే వ్యక్తిని నేను. ఆ నాడు వారు బేటీ పడావో, బేటీ బచావో.. అన్నారు కాబట్టి, అందులో బేటీ పడావో అని ఉంది కాబట్టి డెఫినెట్‌గా ప్రధానమంత్రి గారు స్పెషల్ స్కీమ్ కాని, స్పెషల్ ప్రోగ్రామ్ గాని కన్సీవ్ చేస్తారని ఆశపడ్డాను. కాని, ఈరోజు వరకూ ఏ రకమైన ప్రోగ్రామ్‌ని కన్సీవ్ చెయ్యలేదు. నేను ఒక రిప్రజెంటేషన్ మొన్న ఇచ్చాను. దేశ వ్యాపంగా కేజీబీవీలను కేంద్రప్రభుత్వం సర్వశిక్ష అభియాన్ అనే కార్యక్రమం ద్వారా నడిపిస్తున్నాయి. ఆ కేజీబీవీలలో ఆడపిల్లలు చదువుకుంటున్నారు. వారు ఆర్ఫన్స్. తల్లి దండ్రులు

లేని వారు, పేద కుటుంబం నుండి వచ్చిన వారు, తల్లి ఉండి తండ్రి లేనివారు, తండ్రి ఉండి తల్లి లేని పిల్లలు అక్కడ చదువుకుంటున్నారు. అసలు వారి అడ్రెస్ కూడా ఏమిటో తెలియని వారు కేజీబీవీలలో చదువుకుంటున్నారు. కేంద్రప్రభుత్వం 6,7,8 తరగతులకు మాత్రమే ఫైనాన్షియల్ సపోర్ట్ ఇస్తుంది. But, fortunately in combined Andhra Pradesh, 9,10 తరగతులకు కూడా, స్టేట్ గవర్నమెంట్ ఓన్ ఫండ్స్‌తో ఆ స్కీమ్‌ను ఎక్స్‌టెండ్ చేశారు. ఇవ్వాళ తెలంగాణలో 6-10వ తరగతి వరకూ ఆ స్కీమ్‌ను నడిపిస్తున్నాము. ప్రధానమంత్రిగారికి, ప్రకాశ్ జవ్‌దేకర్ గారికి నేను పర్సనల్‌గా రిప్రజెంటేషన్ ఇచ్చాను. To encourage girl child education కి సంబంధించి రిప్రజెంటేషన్ ఇచ్చాను. మన రాష్ట్రంలో పరవా లేదు మేడమ్. వేరే రాష్ట్రాలలో గర్ల్ ఛైల్డ్ ఎడ్యుకేషన్, వారి ఎన్‌రోల్‌మెంట్ దయనీయంగా ఉందని డీటెయిల్డ్ రిప్రజెంటేషన్‌ని తయారుచేసి మా స్పెషల్ సీ.ఎస్ ద్వారా డాటాను across the country కలెక్ట్ చేసి, ఒక లెటర్ రాసాను. ఆరవ తరగతి నుండి పన్నెండవ తరగతి వరకూ కేజీబీవీలను మీరు అప్‌గ్రేడ్ చెయ్యండి, ఫైనాన్షియల్ సపోర్ట్ ఎక్స్‌టెండ్ చెయ్యండి అని చెప్పాము. దానికి ప్రకాశ్ జవ్‌దేకర్ గారు చాలా పాజిటీవ్‌గా రిసీవ్ చేసుకున్నారు. It is a very good idea. చాలా చక్కటి ప్రతిపాదనలతో మీరు ముందుకు వచ్చారు, ఏమాత్రం అవకాశం ఉన్నా తప్పకుండా చేస్తామని చెప్పారు. నాకు ప్రకాశ్ జవ్‌దేకర్ గారి పైన నమ్మకం ఉంది. ఈ కేజీబీవీలను ఆరవ తరగతి నుండి పన్నెండవ తరగతి వరకూ ఎక్స్‌టెండ్ చేస్తే మన సమాజంలో ఉన్న అత్యంత పేద బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఆర్ఫన్స్, ఒకే తల్లి లేదా తండ్రి ఉన్న అమ్మాయికి పెద్ద సేవ చేసిన వారమవుతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఒకవేళ దేశవ్యాప్తంగా చేయలేకపోతే at least, permit the Government of Telangana, అవసరమనుకుంటే మేము కొంత బర్డన్ షేర్ చేస్తాము, మీరు మాకు పర్మిషన్ ఇవ్వమని అడిగాను. కనీసం తెలంగాణ రాష్ట్రానికి అయినా పర్మిషన్ ఇచ్చినా I will be the happiest person. దానికి మీరు సహకరించవలసిందిగా కోరుతున్నాను అని చెప్పాను. ట్రైబల్ యూనివర్శిటీకి కూడా మేము ప్రపోజల్స్ పంపించాము. వరంగల్ అంటే, మా జిల్లాలోనే ల్యాండ్ ఐడెంటిఫై చేశాను. వరంగల్, ఖమ్మంలో ట్రైబల్స్ ఎక్కువగా ఉన్నారు. మేము ల్యాండ్‌ని ఐడెంటిఫై చేశాము. ఈరోజు వరకూ బడ్జెట్ అలకేషన్ రాలేదు. ఇదమిద్ధమైన అప్రూవల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి రాలేదు. దానికి కూడా మీరు సహకరించవలసిందిగా నేను కోరుతున్నాను. యూనివర్శిటీ విద్యకు సంబంధించి రోజురోజుకూ స్టాండర్డ్స్ పడిపోతున్న మాట వాస్తవం. రీసర్చ్ లేకుండా పోతున్న మాట వాస్తవం. విచిత్రమైన విషయం ఏమిటంటే, రెండు దశాబ్దాలుగా యూనివర్శిటీలలో రిక్రూట్‌మెంట్ లేదు. Since last 20 years, there was no recruitment in the Universities. ఎట్లా మీరు రిజల్ట్స్, ప్రమాణాలను ఎక్స్‌పెక్ట్ చేస్తారు? ఆ పరిస్థితులలో మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు ఆల్‌మోస్ట్ 2 months back, వీసీలందరితో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేశారు. వారికి చాలా స్పష్టంగా చెప్పారు. నేను మీకు బడ్జెట్‌లో నిధులిస్తాను. మీరు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పెంచుకోండి, యూనివర్శిటీ వాతావరణాన్ని పెంచుకోండి, మీకు కావలసిన ఫ్యాకల్టీ, ఏం కావాలో రాయండి, నేను శాంక్షన్స్ ఇస్తాను అని అన్నారు. దానికి అనుగుణంగా బడ్జెట్‌లో యూనివర్శిటలకి రూ. 420/ కోట్లు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

5.40 సా. ఒకవైపు యూనివర్శిటీలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చరు యాడ్ చేయడంతో బాటు ఫ్యాకల్టీని కూడా మంజూరుచేస్తూ యూనివర్శిటీలకు పూర్వ వైభవం తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నామని తెలియజేస్తున్నాను. దాంతోబాటుగా చాలా విజ్ఞప్తులొస్తున్నాయి. కొత్త జూనియర్ కళాశాలలు, కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు కావాలని చాలా డిమాండ్లు ఉన్నాయి. మేం మ్యాపింగ్ కూడా చేశాము. వాస్తవంగా ఒక్క డిగ్రీ కళాశాల కూడా లేని నియోజకవర్గాలు ఇప్పటికి కూడా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి. ఒక్క జూనియర్ కళాశాల కూడా లేని మండలాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి. దానిని మొత్తం మ్యాపింగ్ చేసి దశలవారీగా ప్రతి నియోజకవర్గానికి ఒక డిగ్రీ కళాశాల, మండలానికొక జూనియర్ కళాశాల కనీసం ఇవ్వాలని ప్రభుత్వ పాలసీగా తీసుకొని ముందుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాము. ప్రతీసారి అటు రాజకీయ నాయకులు గానీ మన ప్రజాప్రతినిధులు గానీ అదే విధంగా మన మీడియా మిత్రులు గానీ విద్యాశాఖలో ఉండే లోపాలను ఎత్తిచూపే ప్రయత్నం చేస్తుంటారు. విమర్శలలో ఉన్న వాస్తవాలను నేను పాజిటివ్‌గా తీసుకొని ఉన్న గ్యాపులను, పొరపాట్లను గ్రహించి వాటిని సర్దుబాటుచేసే ప్రయత్నం చేస్తాను. కానీ నేను కోరేదేమిటంటే మనందరం సమిష్టిగా విద్యా రంగంపైన దృష్టి పెడితేనే మన విద్యా రంగం బాగుపడుతుంది. ప్రభుత్వం నిర్ణయం తీసుకునేటప్పుడు ప్రజాప్రతినిధుల పార్టిసిపేషన్ లేకుండా మీడియా సపోర్టు లేకుండా, పేరెంట్స్ పార్టిసిపేషన్ లేకుండా, లోకల్ బాడీస్ పార్టిసిపేషన్ లేకుండా మనం మంచి ఫలితాలను సాధించలేము. కాబట్టి 2017-18 ఆర్థిక సంవత్సరానికి కూడా సిడిఎఫ్ కొంత ఇవ్వమని గౌరవ సభ్యులను కోరుతున్నాను. కొంత మ్యాచింగ్ మీరు ఇవ్వండి. గౌరవ సభ్యులు వారి నియోజకవర్గాలలో వారే ప్రియారిటీ వర్క్స్ ఐడెంటిఫై చేసి మీ

సిడిఎఫ్ నిధుల నుంచి మ్యాచింగ్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. నేను తప్పకుండా 60, 40 రేషియోలో SSA నిధుల నుంచి గానీ RMS నిధుల నుంచి గానీ ఇద్దాం. అందరం కలిసి మన ప్రభుత్వ పాఠశాలలను, జిల్లా పరిషత్ పాఠశాలలో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొందాం. ఆ విధంగా ప్రజలకు మన ప్రభుత్వ విద్యా వ్యవస్థపైన నమ్మకం కలిగించే ప్రయత్నం చేద్దామని గౌరవ సభ్యులందరికీ మీద్వారా తెలియజేసుకుంటూ, చాలామంది సభ్యులు కట్‌మోషన్స్ ఇచ్చారు, వాటన్నింటిని విత్‌డ్రా చేసుకొని విద్యాశాఖ పద్దులను ఆమోదించాల్సిందిగా మీద్వారా గౌరవ సభ్యులను అభ్యర్థిస్తున్నాను.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:-** అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన విషయం చాలా మంచిది. ప్రజాప్రతినిధులుగా మనందరం భాగస్వాములైతే పాఠశాలలు ఎలా బాగుపడతాయో నేనొక ఉదాహరణను మంత్రిగారికి కూడా చెప్పాను. 2004లో రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నా నియోజకవర్గంలో వెయ్యి గజాల పోలీస్ ల్యాండు తీసుకొని పాఠశాల భవనం నిర్మాణం చేశాము. ఇప్పుడు ఆ పాఠశాలలోని ప్రతి క్లాసులో a,b,c,d సెక్షన్లతో 1300 స్ట్రెంగ్త్ ఉన్నది. ప్రతి సంవత్సరం అడ్మీషన్ల కోసం పేరెంట్లు వచ్చి గొడవపడుతుంటే పోలీసు బందోబస్తు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. అంబర్‌పేటలోని సిపిఎల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల చాలా సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్నది. రిజల్ట్స్ కూడా చాలా బాగున్నాయి. కానీ అక్కడ 1300 మంది విద్యార్థులు ఉన్నారు కాబట్టి టాయిలెట్స్ రోజుకొకసారి క్లీన్ చేస్తే సరిపోదు. కాబట్టి గంటకొకసారి క్లీన్ చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే పేద కుటుంబాల నుంచి వచ్చిన పిల్లలకు టాయిలెట్ల యూసేజీ తెలియదు కాబట్టి రెగ్యులర్‌గా క్లీన్ చేస్తుండాలి. సదరు పాఠశాల మంచిగా సక్సెస్ అయినందున ఆ చుట్టుపక్కల ఉన్న ప్రైవేట్ పాఠశాలలన్నీ మూతపడ్డాయి. అదే మాదిరిగా అన్ని పాఠశాలల మీద శాసనసభ్యులు దృష్టికేంద్రీకరిస్తే ప్రభుత్వ పాఠశాలలు కూడా బాగా నడుస్తాయి. ప్రభుత్వ పాఠశాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి మౌలిక వసతులన్నీ ఉంటే పేరెంట్స్ కూడా వారి పిల్లలను కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తారనడానికి అంబర్‌పేటలోని సిపిఎల్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలనే ఒక ఉదాహరణ.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, కిషన్‌రెడ్డి గారు వాస్తవంగా చాలా ఇంట్రస్ట్ తీసుకొని ఆ పాఠశాలను డెవలప్ చేశారు. అదే మాదిరిగా డా.లక్ష్మణ్ గారు ప్రాతినిధ్యం వహిస్తున్న ముషీరాబాద్‌లో కూడా ఒక పాఠశాలను సందర్శించాను. అక్కడ కూడా వారు చాలా ఇంట్రస్ట్ తీసుకొని ఆ పాఠశాలను అభివృద్ధి చేశారు. ఎమ్మెల్యేల పార్టిసిపేషన్ ఉంటే అంటే రెగ్యులర్‌గా మానిటరింగ్ చేస్తే బాగుంటుంది. నిధులకు సంబంధించి పెద్ద ప్రాబ్లమ్ కాదు కానీ స్థానిక శాసనసభ్యులు రెగ్యులర్‌గా మానిటరింగ్ చేస్తే ఆ పాఠశాల ఉపాధ్యాయులు జాగ్రత్తగా ఉంటూ మంచిగా పనిచేస్తారు. కాబట్టి ప్రజాప్రతినిధులందరూ ఇంట్రస్ట్ తీసుకోమని మాత్రమే నేను కోరుతున్నాను.

**డా. సి. లక్ష్మారెడ్డి:-** అధ్యక్షా, వైద్య ఆరోగ్య శాఖ పద్దుపై చర్చలో భాగంగా డి.కె.అరుణ గారు, మౌజంఖాన్ గారు, డా. లక్ష్మణ్ గారు, ఆర్. కృష్ణయ్య గారు, సున్నం రాజయ్య గారు, చల్లా వంశీచంద్ రెడ్డిగారు, రాజేందర్ రెడ్డి గారు, కిషోర్‌గారు, వెంకట్రావు గార్లు మాట్లాడుతూ పలు సూచనలు, సలహాలతోబాటలు విమర్శలు కూడా చేయడం జరిగింది. పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేస్తున్నది చెబితే చాలు గత ప్రభుత్వం ఏం చేసిందనేది ఎందుకని అంటుంటారు. దాని ప్రకారం కేవలం మేం చేసింది చెబుదామనే ప్రిపేరై వచ్చాను. కానీ వంశీచంద్‌రెడ్డి గారు మైకు దొరికింది కదా అని చాలా గొప్పగా మాట్లాడారు.

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, వంశీచంద్‌రెడ్డి గారు మాట్లాడేటప్పుడు నేను గానీ మా గౌరవ సభ్యులు గానీ ఎవ్వరు కూడా వల్లెత్తి మాట్లాడలేదు. ఆయన ఇష్టమొచ్చినట్లు మాట్లాడినా మేం ఏమనలేదు కాబట్టి మేం చెప్పేది కూడా కొంచెం వినండి. విన్న తరువాత మళ్లీ క్లారిఫికేషన్‌లో ఏమైనా మాట్లాడాలనుకుంటే మాట్లాడండి. వైద్యశాఖ పనితీరు పట్ల ఒక్క మెతుకు పట్టుకొని చూస్తే అన్నం ఉడికిందా లేదా అనేది తెలుస్తుందని గౌరవ సభ్యులు అన్నారు. ఆయన తెలిసి మాట్లాడారా, తెలియక మాట్లాడారా మెతుకు పట్టుకుంటేనో, అన్నం చూస్తేనో, సున్నం చూస్తేనో అర్థమయ్యే సబ్జెక్టు కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఈ ఆరోగ్య వ్యవస్థ పనితీరుకు కొన్ని ఇండికేటర్లు, సూచికలు ఉంటాయి. అవి ఐఎమ్ఆర్ కావచ్చు, ఎమ్ఎమ్ఆర్ కావచ్చు, మెయిన్‌గా ఈ సూచికలపైననే రాష్ట్రంలో హెల్త్ డిపార్ట్‌మెంటు పనితీరు అనేది నిర్ధారించబడుతుంది. ఐఎమ్ఆర్ భారతదేశ యావరేజ్ 50 అయితే ఉమ్మడి రాష్ట్రంలో ఐఎమ్ఆర్ (ఇన్‌ఫ్యాంట్‌మోర్టాలిటీరేటు) 32 అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ రెండు సంవత్సరాలలో అది 28కి తగ్గింది. అంటే వెయ్యి బర్తులయితే దాంట్లో చనిపోయిన వారిని ఐఎమ్ఆర్ అంటారు.

ఎమ్ఎమ్ఆర్ అంటే మెటర్నల్ మోర్టాలిటీ రేటు. ఇది దేశం యావరేజ్ 167 అయితే ఉమ్మడి రాష్ట్రంలో 92, మన రాష్ట్రం వచ్చిన

తరువాత ఈ రెండు సంవత్సరాలలో దానిని 71కి తగ్గించాము. ఇవన్నీ కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో వారి సూచనల ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమ్లాతోబాటు విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యమివ్వాలనే ఉద్దేశంతో ఎప్పటికప్పుడు మాకు సూచనలివ్వడం మూలంగా ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఆ కార్యక్రమాల కారణంగానే ఈరోజు ఈ యొక్క సూచికలు తగ్గడం జరిగింది. అట్లాగే, ఈ మధ్యనే జాతీయ స్థాయిలో మన రాష్ట్రానికి ఒక అవార్డు వచ్చింది. మన రాష్ట్రంలో 20 శాతం పేషెంట్ల రేటు ప్రభుత్వ ఆస్పత్రులలో పెరిగింది. ఇది కేంద్రవైద్య ఆరోగ్య శాఖామంత్రి నడ్డాగారి చేతులమీదుగా మా వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగారు అందుకోవడం జరిగింది.

5.50 సా. దీనిని బట్టి మనవైద్య శాఖ పని తీరు అర్థమౌతోంది, ప్రజలు కూడా దీనిని గమనిస్తున్నారు. మీరు చేసిన ఘనకార్యాల గురించి చెప్పడం సరికాదని మీరు చెప్పిన విధంగా ఆవిషయాల్లోకి పోకుండా మాట్లాడుతాను. చిన్న చిన్న సంఘటనలు చూపించి ప్రజలను భయానికి గురిచేసి మన ఆసుపత్రులను మనమే బద్నాం చేసుకొని, మన బీద ప్రజలు ప్రభుత్వాసుపత్రులకు రాకుండా కార్పోరేట్ ఆసుపత్రికి పోయే పరిస్థితి కల్పించొద్దని కోరుతున్నాను. గౌరవ సభ్యులు రాష్ట్రంలో అక్కడక్కడ జరిగిన కొన్ని అంశాల గురించి మరియు మరణాల గురించి, వార్తా పత్రికల్లో వచ్చిన అంశాల గురించి ప్రస్తావించడం జరిగింది. మొదటి రోజు 21 మంది, మరుసటి రోజు 15 మంది నీలోఫర్ ఆసుపత్రిలో చనిపోయారని టైమ్స్ ఆఫ్ ఇండియా పేపర్‌లో 2012 ఆగస్టు 17న రావడం జరిగింది. 2010వ సంవత్సరంలో నీలోఫర్‌లో 100 మంది ఇన్‌ఫాంట్స్ చనిపోయారని వార్తా పత్రికల్లో రావడం జరిగింది.

ఈ రకంగా గతానికి పోకుండా నేను మంత్రిగా పదవి స్వీకరించగానే గాంధీ ఆసుపత్రికి వెళ్లాను. అక్కడి ఆసుపత్రి వాతావరణం, శానిటేషన్ పరిస్థితులు, పనితీరు, అక్కడి దుర్వాసనను చూస్తే నాకు సిగ్గైంది. గతంలో చేసిన నిర్వాకం వల్ల ఆ పరిస్థితులు ఉన్నాయి. ఇప్పుడు మనం వెళ్లి ఆసుపత్రి ఎలా ఉందో చూద్దాము. టాయిలెట్స్ అన్నింటిని రిప్లేస్ చేసి కొత్త టాయిలెట్స్‌ని ఏర్పాటు చేశాము, శానిటేషన్‌ను మెరుగుపరిచాము, కొత్త పరికరాలను, కొత్త లిఫ్ట్‌లను ఏర్పాటు చేశాము. గతంలో లిఫ్ట్‌లు చెడిపోయిన సందర్భంలో వాటిని రిపేర్ చేయించడం కోసం ఆ తయారీ కంపెనీని వెతికితే ఆ లిఫ్టుల కంపెనీనే దేశంలో లేదు, అరకమైన లిఫ్టులను ఏర్పాటు చేశారు. కరీంనగర్ జిల్లా ఆసుపత్రి పర్యవేక్షణ సందర్భంలో ఆసుపత్రిలో ఐసియూ వార్డుల గురించి అడిగితే ఐసియూ వార్డులు లేవని చెప్పడంతో సిగ్గు పడాలా, బాధపడాలా అనే విషయం అర్థం కాలేదు.

జిల్లా ప్రభుత్వాసుపత్రుల్లో ఐసీయు విభాగాలు లేకపోవడమనేది దురదృష్టకరం. గత ప్రభుత్వాలు కార్పోరేట్ ఆసుపత్రులకు లాభం జరిగే విధంగా, వారికి కొమ్ము కాసే విధంగా,ప్రభుత్వాసుపత్రులన్ని నిర్వీర్యం చేసి బీద ప్రజల ఉసురు త్రాగారు. ఇప్పుడు అన్ని జిల్లా మరియు ఏరియా ఆసుపత్రుల్లో ఐసియూలను ఏర్పాటు చేస్తున్నాము. ఇప్పటికే నాలుగు ఆసుపత్రుల్లో ఐసియూలను ప్రారంభించాము. డి.కె. అరుణ గారి గద్వాల ఆసుపత్రిలో పనులు ప్రారంభమయ్యాయి, ఈ రకంగా అన్ని ఆసుపత్రుల్లో ఐసియూలు ఏర్పాటు చేశాము.

కలరింగ్, ఫర్నిచర్, కొత్త ఎక్విప్‌మెంట్స్, కొత్త కర్టెన్స్‌ని అందించి తెలంగాణలోని 694 పిహెచ్‌సిలను పూర్తిస్థాయిలో ఇంప్రూవ్ చేసి అన్ని ఏరియా ఆసుపత్రులకు కొత్త ఎక్విప్‌మెంట్‌ని అందించాము. కొత్త కాట్స్, మాట్రెసెస్, కొత్త ఐవి స్టాండ్‌లను, కొత్త బెడ్‌షీట్స్‌ని అన్ని రకాలుగా ఇంప్రూవ్ చేసి ఫేస్ లిఫ్టింగ్ చేశాము. మన రాష్ట్రంలో గల 20,000 బెడ్స్‌కు గాను కొత్తగా పదివేల కాట్స్ కొని పాతవాటిని మార్చడం జరిగింది. ప్రతి రోజు బెడ్‌షీట్స్ మార్చాలనే ముఖ్యమంత్రి గారి సూచన మేరకు తెలుపు రంగు, పింకురంగు బెడ్‌షీట్స్‌ని పంపిణీ చేసి ఒకరోజు తెలుపు మరొక రోజు పింక్ కలర్ బెడ్‌షీట్స్‌ని అందించడం జరుగుతోంది.

(అంతరాయం)

పింక్ అనేది ఆరోగ్యానికి సూచిక. మన రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులకు కలిపి లక్ష బెడ్‌షీట్స్‌కై ఆర్డర్ ఇవ్వగా, ఇప్పటికే మొదటి విడతగా 8000 బెడ్‌షీట్స్ రావడం జరిగింది. ఈరోజు గాంధీ ఆసుపత్రిలోని అన్ని కాట్స్‌కు కొత్త బెడ్‌షీట్స్‌ని వేయడం జరిగింది. ఈరోజు బెడ్‌షీట్స్ వేసిన తరువాత తీసిన ఫోటో ఇది. ఈరకంగా, గాంధీ ఆసుపత్రికి రూ.12 కోట్ల విలువైన ఎక్విప్‌మెంట్‌ని అదందంచడం జరిగింది. దేశంలోనే అత్యాధునిక డయాగ్నస్టిక్ ల్యాబరేటరీని, కొత్త థియేటర్ కాంప్లెక్స్‌ని త్వరలోనే ఏర్పాటు చేసి కాస్మొటిక్ మరియు అన్నిరకాల అడ్వాన్స్డ్ సర్జరీలను చేయడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నాము.

నాలుగవ తరగతి ఉద్యోగులు రూ.50, రూ.100 లంచాలు అడిగారని చెబుతున్నారు. ఈ విషయాన్ని నేను సమర్థించడం లేదు, 100 శాతం వాటిని నియంత్రిస్తాము, అన్ని ఏరియాల్లో సిసిలు ఏర్పాటు చేస్తాము, ఎవరు లంచం తీసుకున్నా, లంచం ఇచ్చినా వాళ్లపైన

చర్యలు చేపట్టడం జరుగుతుంది. చాలా సంవత్సరాలుగా వాళ్లకి జీతాలు ఇవ్వకపోవడం వల్ల, డబ్బులు లేకపోవడం వల్ల,వాళ్లు రోగుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసేలా పరిస్థితి మీది కాదా (కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి) అధ్యక్షా, ఇటువంటి పరిస్థితి తీసుకురావడం చాలా దురదృష్టకరం.

సాధారణ పేషంట్లతో బాటుగా ఆసుపత్రిలో డెలివరీలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. డబ్ల్యూహెచ్ఓ నార్మ్స్ ప్రకారం రాష్ట్రంలోని లేబర్ వార్డులను, లేబర్ రూమ్‌లను ఇంప్రూవ్ ఏర్పాటు చేయడం జరిగింది. నీలోఫర్, పేట్లబుర్జు, సుల్తాన్‌బజార్ లాంటి ముఖ్యమైన ప్రసూతి ఆసుపత్రుల్లో ఐసియూలు లేకపోవడం దురదృష్టకరం, అక్కడ మొన్న ఒక సంఘటన జరిగితే ఐసియూలను వెంటనే ఏర్పాటుచేయాలని తగు చర్యలు తీసుకుంటున్నాము. ఎస్ అండ్‌సి స్పెషల్ న్యూ బార్న్ కేర్ యూనిట్లు 21ఉన్నాయి. వీటిలో ఏడింటింటిని ఇప్పటికే ఏర్పాటు చేశాము, మరో ఏడింటిని పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. దీనితోబాటు గవర్నమెంట్ ఆసుపత్రుల్లో డెలివరీలు పెంచే విధంగా, బీద ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా, ఏజెన్సీ ప్రాంతాల్లో 102 సర్వీసులను ఏర్పాటు చేయడం జరిగింది. వీటికి చాలా చక్కటి స్పందన లభిస్తోంది. బీద ప్రజలు ఆసుపత్రికి వచ్చి చెకప్ చేయించుకోవడానికి, తల్లిబిడ్డలను ఇంటికి చేర్చడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

**6.00 సా.** ముఖ్యమంత్రి గారి ఆలోచన ప్రకారం కే.సి.ఆర్. కిట్ అనే పేరుతో పుట్టిన బిడ్డకు, తల్లికి కలిపి 16 వసతులతో కూడిన కిట్స్‌ను ఇవ్వడం గురించి మొన్ననే బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. బీద మహిళకు ఎంకరేజ్‌మెంట్‌గా ఉండడం కోసం మహిళ ప్రసూతిగా ఉన్నప్పుడు రూ. 4 వేలు, డెలివరీ సమయంలో రూ. 4 వేలు, డెలివరీ అయిన తర్వాత రూ. 4 వేలు ఇవ్వడంతోబాటు ఆడపిల్ల పుడితే మరొక వెయ్యి రూపాయలు అదనంగా ఇవ్వడం జరుగుతుంది. రాష్ట్రం ఏర్పడినప్పుడు బడ్జెట్‌లో రూ .114 కోట్లు ఉంటే, దానిని గత సంవత్సరం రూ. 225 కోట్లు, అన్ని రకాల మందులు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రస్తుత బడ్జెట్‌లో రూ. 300 కోట్లకు పెంచడం జరిగింది. అవయవ మార్పిడి సర్జరీ జరిగిన తర్వాత అధిక ధరతో కూడిన మందులు వాడవలసి ఉంటుంది. బీదవాళ్లు ఎక్కువ ధరతో కూడిన మందులను కొనలేరు. కాబట్టి, లైఫ్ సేవింగ్ డ్రగ్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నాము.

గ్రామీణ ప్రాంతాల్లో కన్నా పట్టణ ప్రాంతాల్లో డెలివరీలకు చాలా ఇబ్బందిగా ఉంది. సుల్తాన్ బజార్, నీలోఫర్ వంటి ఆసుపత్రుల్లో డెలివరీల శాతం ఎక్కువగా ఉండడాన్ని దృష్టిలో పెట్టుకుని హైదరాబాదులో ఉన్న అర్బన్ పి.హెచ్.సి.లతోబాటు అర్బన్ సి.హెచ్.సి.లను అభివృద్ధి పరచడానికి నిర్ణయం తీసుకుని నిధులను కూడా కేటాయించడం జరిగింది. ఈ మధ్య కాలంలోనే సభ్యులు కిషన్ రెడ్డి గారితో కలిసి అంబర్‌పేటలో ఆసుపత్రిని విజిట్ చేయడం జరిగింది. ఆ ఆసుపత్రి పరిస్థితి భయంకరంగా ఉంది. కాబట్టి, ఆ ఆసుపత్రికి కూడా నిధులు కేటాయించడం జరిగింది. ఎక్కడికక్కడ అర్బన్‌సి.హెచ్.సి.లను అభివృద్ధి పరిస్తే అక్కడే డెలివరీలు చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా చేయడం వలన మెయిన్ ఆసుపత్రుల్లో రద్దీ తగ్గుతుంది. ఈ విధంగా పి.హెచ్.సి.లను, అర్బన్ పి.హెచ్.సి.లను, ఏరియా ఆసుపత్రులను, జిల్లా ఆసుపత్రులను పూర్తి స్థాయిలో అభివృద్ధి పరచడం జరుగుతోంది. హైదరాబాదులో ప్రసిద్ధి గాంచిన నిమ్స్ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ బెడ్లు కేవలం 40 మాత్రమే ఉండేవి. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత 100 బెడ్లకు పెంచడం జరిగింది. 1000 పడకలు ఉన్న దానిని 1500లకు పెంచడం జరిగింది. గతంలో 80 వెంటిలేటర్లు ఉంటే వాటిని 140కి పెంచడం జరిగింది. లెవెల్-1 ట్రామా సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. నిమ్స్ ఆసుపత్రిని ఇంకా అభివృద్ధిలోకి తీసుకురావడానికి టవర్‌ను ఏర్పాటు చేస్తున్నాము. అందుకోసం బ్యాంక్ లోన్ ప్రాసెస్ జరుగుతోంది. బీబీ నగర్‌లో చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న ఓ.పి.ని మొదలు పెట్టాము. ఓ.పి.ని మొదలు పెట్టిన కొద్ది రోజుల్లోనే 20వేల మంది ట్రీట్‌మెంట్ తీసుకోవడం, 40వేల మంది టెస్టులు చేయించుకోవడం జరిగింది. హైదరాబాదులో చాలా సంవత్సరాలుగా ఉస్మానియా, గాంధీ తప్ప వేరే జనరల్ ఆసుపత్రి లేదు కాబట్టి, కొత్తగా నిమ్స్ తరహా జనరల్ ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందులో 750 పడకలతో ఒక్కొక్క ఆసుపత్రిని రూపొందించాలని ఔట్ ఆఫ్ బడ్జెట్ బ్యాంకులతో మాట్లాడుతున్నాము. తొందరలోనే ఆ ఆసుపత్రులను మొదలు పెట్టడం జరుగుతుంది. గతంలో ఏడు డయాలసిస్ సెంటర్లు మాత్రమే ఉన్నాయి. కొత్తగా మరో 33 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసి మొత్తం 40కి పెంచడం గురించి టెండర్ ప్రాసెస్ జరుగుతోంది. ఎంప్లాయీస్ జనరల్ స్కీమ్‌కి సంబంధించి ఒక్క ఎంప్లాయి హెల్త్‌కార్డు కూడా పని చేయడం లేదని సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడారు. అది సరైనది కాదు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత నాన్ ఎన్.ఇ.హెచ్. ఆసుపత్రిలో 1,06,000 మందికి ట్రీట్‌మెంట్ చేయడం జరిగింది. మార్చ్ 18 నాడు కార్పొరేట్ ఆసుపత్రులతో అగ్రిమెంట్ చేసుకున్న నాటి నుండి

మూడు నెలల్లో 4,200 మంది రిటైర్డ్ ఎంప్లాయీస్‌కు జనరల్ ట్రీట్‌మెంట్ జరిగింది. అందులో 2,000 మందికి సర్జరీ చేయడం జరిగింది. మార్చ్ 18వ తేదీన అగ్రిమెంట్ చేసుకున్న నాటి నుండి నుండి అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో హెల్త్‌కార్డులు పని చేస్తున్నాయి. ఇటువంటి నిజాలు జరుగుతున్నప్పటికీ, హెల్త్‌కార్డులు పని చేయడం లేదని మాట్లాడడం దురదృష్టకరమైన విషయం.

బీద ప్రజలు ఆసుపత్రికి వచ్చి దురదృష్టవశాత్తు అక్కడ చనిపోయిన పరిస్థితుల్లో డెడ్ బాడీని వారి గ్రామాలను తీసుకెళ్ల చాలా ఇబ్బందిగా ఉందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు మానవీయ కోణంలో ఆలోచించి 50 పార్థివ వాహనాలను ఏర్పాటు చేసి, దాదాపుగా నెలకు ఒకవెయ్యి మంది రోగులను, అంటే ఈ మూడు నెలల్లో 4,500 బాడీస్‌ను షిఫ్ట్ చేయడం జరిగింది. ఇంత బ్రహ్మాండంగా ఈ కార్యక్రమాలు జరుగుతూ ఉంటే, ప్రతిపక్ష పార్టీలు, ఇతర పార్టీలు కార్యక్రమాలు జరగడం లేదని, చెప్పడం దురదృష్టకరం. ఇప్పటికీ ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమాల వల్ల చాలా ఇంప్రూవ్‌మెంట్స్ చేస్తున్నాము.

**6.10 సా.** ఇప్పటికీ ప్రభుత్వం చేస్తున్న చర్యల వల్ల చాలా ఇంప్రూవ్‌మెంట్స్ వచ్చాయి. మొత్తం పనులని చేశామని మేము చెప్పలేదు. ఇంకా చాలా చేయవలసింది ఉంది అధ్యక్షా. ఇప్పటి వరకూ ఉన్న పరిస్థితులను అధిగమించి, కొద్దికొద్దిగా ఇంప్రూవ్‌మెంట్ చేస్తూ ఒక స్థాయికి తేగలిగాము. కచ్చితంగా ఈ రాబోయే రెండు సంవత్సరాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తి స్థాయిలో బీద ప్రజలందరికీ, ఉచితంగా మంచి వైద్యం అందించడానికి, అన్ని రకాల చర్యలు చేపడతామని, తప్పకుండా ఆచరణలోకి తెచ్చి చేసి చూపిస్తామని మనవి చేస్తున్నాను.

సభ్యులు గద్వాల ఆసుపత్రి గురించి సభ్యులు అడగడం జరిగింది. గద్వాల ఆసుపత్రిలో రూ.1.44తో ఐ.సి.యూలో రిపేర్ పనులు జరుగుతున్నాయి. అదే విధంగా రూ.70లక్షలతో పరికరాలను అందచేస్తున్నాము. జిల్లా హెడ్ క్వార్టర్ కనుక తప్పకుండా ఆసుపత్రిని అప్‌గ్రేడేషన్ కూడా చేస్తాము.

అదే విధంగా మొజాంఖాన్ గారు, లక్ష్మణ్ గారు అడిగిన విషయాలకు సమాధానాలు తెలిపాను. అదే విధంగా కిషోర్ గారు తుంగతుర్తిలో వంద పడకల ఆసుపత్రి గురించి అడిగారు, ఈ విషయం పరిశీలనలో ఉంది. తప్పకుండా చేయడం జరుగుతుంది. క్రిష్ణయ్య గారు మంచి సలహాలు, సూచనలు చేశారు. చికిత్స కంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని చెప్పారు. అది వాస్తవం అధ్యక్షా. చాలా రోగాలు, చాలా వ్యాధులు, కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే, వ్యాధులు రాకుండా చూసుకునే అవకాశం ఉంది, కనుక ఆ విషయంలో మా శాఖ పూర్తిగా పని చేస్తున్నది. ఈ విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎన్నో రకాల కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా అదిలాబాద్ ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజల్లో అవగాహన తీసుకురావడం కోసం కళా బృందాలను పంపడం వల్ల, వ్యాధుల పట్ల అవగాహన కల్పించి, కొన్ని రోగాలు రాకుండా అరికట్టడం జరిగింది.

వైద్య విధానాన్ని మూడు భాగాలుగా విభజించుకుంటే, 1. ప్రివెంటివ్ మెజర్స్, 2. అర్లీ డయగ్నోస్, 3. చికిత్స అధ్యక్షా. కనుక ప్రివెన్షన్‌తోపాటు అర్లీ డయగ్నోస్ కూడా చాలా అవసరం. చాలా రోగాలను ముందుగానే గుర్తిస్తే పూర్తి స్థాయిలో చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుంది. ఉదాహరణకు క్యాన్సర్ మరియు ఇతర రోగాలను మొదటి దశలోనే గుర్తిస్తే వాటికి వందశాతం చికిత్స అందించడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే వ్యాధి అడ్వాన్స్ దశకి వచ్చిన తరువాత అయితే చికిత్సకు లొంగవు కనుక చికిత్స చేయడానికి వీలులేక చనిపోయే పరిస్థితులు ఏర్పడుతాయి. కనుక రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో డయగ్నోసిస్ సర్వీసులను ఇంప్రూవ్ చేసి కొత్త 40 పరీక్ష కేంద్రాల్లో అడ్వాన్స్ ఎక్విప్‌మెంట్స్‌ను ఏర్పాటు చేసి, అందరికీ ఈ సదుపాయాలను కల్పించే విధంగా, అదే విధంగా వారు అక్కడ పరీక్షలు చేయించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాము.

రాజేందర్ రెడ్డిగారు నారాయణపేటలో ఆసుపత్రి అప్‌గ్రేడేషన్ గురించి అడగడం జరిగింది, తప్పకుండా ఈ విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది. జలగం వెంకటరావు గారు డి.ఎన్.బి కోర్సులు కొత్తకోటలో ఏర్పాటు చేయమని కోరడం జరిగింది. ఈ విధంగా అన్ని ఏరియా ఆసుపత్రుల్లో చేయాలనే ఆలోచన ఉంది, తప్పకుండా మీ విజ్ఞప్తిని కూడా తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా హెల్త్ రికార్డ్స్‌ను మెయిన్‌టేన్ చేయమని కోరారు, వాటి ప్రక్రియ జరుగుతూ ఉంది. గౌరవ సభ్యులు అందరూ, ప్రతిపక్ష సభ్యులు కట్ మోషన్స్ ఇచ్చిన వాటిని ఉపసంహరించుకుని ఈ పద్దుకు ఆమోదం తెలపాలని మనవి చేస్తున్నాను.

**MEDAM DEPUTY SPEAKER:-** Minister for Excise and Sports.

**శ్రీ టి.పద్మారావు:- అధ్యక్షా,** స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ గురించి గౌరవ సభ్యులు మొజాం ఖాన్ గారు, డా. కె.లక్ష్మణ్ గారు, గాదరి కిషోర్ గారు, ఆర్. క్రిష్ణయ్య గారు, జలగం వెంకటరావు గారు,

సున్నం రాజయ్య గారు, ఒ.వైసి గారు (స్లిప్‌ను ఇచ్చారు) ప్రతి శాసనసభ నియోజకవర్గములో స్టేడియంల గురించి పలు అంశాలు ప్రస్థావించడం జరిగింది.

గౌరవ సభ్యులు మొజాంఖాన్ గారు హైదరాబాద్‌లో ప్రతి నియోజకవర్గములో స్టేడియంలు లేవని అన్నారు. మన స్పోర్ట్స్ పాలసీ ప్రకారం ప్రతి నియోజకవర్గంలో ఒక స్టేడియం ఉండాలి. హైదరాబాద్ సిటీలో దాదాపు 15 నియోజకవర్గములలో, 6 నియోజకవర్గములలో స్టేడియములు ఉన్నాయి. మిగతా 9 నియోజకవర్గములలో ల్యాండ్ అలాట్‌మెంట్ గురించి అడిగాము. స్థలసమస్య వల్ల కొంత జాప్యం జరిగింది. ఇప్పుడు ల్యాండ్ అలాట్‌మెంట్ వచ్చిన తర్వాత స్టేడియంల నిర్మాణాల పనులను చేపట్టడం జరుగుతుంది.

అదే విధంగా సెట్విన్ సంస్థలో కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్‌ను రెగ్యులరైజ్ చేయాలని అడిగారు, వారికి జీ.ఓ. 14 ప్రకారం జీతములు ఇవ్వబడుతోంది. అదనంగా బడ్జెట్ మంజూరు చేసి వేతనాలను పెంచే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

అదే విధంగా యూత్ సర్వీసెస్‌లో బడ్జెట్ తక్కువగా కేటాయించారని ప్రస్థావించారు, యూత్ సర్వీసెస్‌లో బడ్జెట్‌ను పెంచి కావలసిన ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు కె.లక్ష్మణ్ గారు ఎల్.బి. స్టేడియంలో స్పోర్ట్స్ ఆడుకునే పరిస్థితి లేదని, అన్నీ కమర్షియల్ షాపులకు ఇచ్చారని, వాటిని తీయవలసి ఉంటుందని, మరియు 5 నుంచి 6 గేమ్స్‌కు ఒక స్పోర్ట్స్ అకాడమీ పెట్టాలని వారు ప్రస్థావించారు. వారు తెలిపిన మాటలతో నేను ఏకీభవిస్తున్నాను. ఎల్.బి. స్టేడియంలో దగ్గర ప్రాంతమంతా షాపింగ్ కాంప్లెక్స్‌లా తయారై, షాపుల వారికి ఇచ్చిన స్థలంలోనే కాకుండా సగభాగం స్టేడియమ్‌ను వారు ఆక్రమించడం జరిగింది. అదే విధంగా షాప్స్ వారందరూ కోర్టులో తీసుకువచ్చారని ఎమ్.డి గారు తెలిపారు. అడ్వకేట్ జనరల్ గారితో మాట్లాడి ఈ విషయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. అదే విధంగా స్టేడియమ్‌ను స్పోర్ట్స్ ఆడేందుకు పనికి వచ్చే విధంగా సుందరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. షాప్స్ అన్నింటినీ 1969-70 సంవత్సరంలో లీజుకు ఇవ్వడం జరిగింది. దానిపైన సమగ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తప్పకుండా ఎల్.బి.స్టేడియంను అంతర్జాతీయ పరిమాణముకు అనుగుణంగా తయారు చేయడానికి చర్యలు తీసుకోబడుతుంది.

సభ్యులు సెట్విన్ గురించి, ట్రైనింగ్‌లో స్కిల్ డెవలప్‌మెంట్‌ను విస్తృతపరచే అవసరం ఉన్నదా, దానిపై చర్యలు ఏమి తీసుకున్నారో తెలపాలని కోరారు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల కోసం రూ.1.25కోట్లు కేటాయించడం జరిగింది. ట్రైనింగ్ కార్యక్రమం విస్తృత పరచడానికి ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ వెల్ఫేర్ శాఖల ద్వారా సమన్వయ పరచి కార్యక్రమాలను రూపొందించడం జరుగుతోంది. ఇప్పుడు 7 విభాగాల్లో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. అదనపు ట్రైనింగ్ కోర్సులను ఏర్పరచడానికి ప్రయత్నం జరుగుతున్నది. సెట్విన్ లో రెగ్యులర్ ఎంప్లాయిస్‌కు తెలంగాణ ఇంక్రిమెంట్‌ను ఇవ్వడం జరిగింది. పి.ఆర్.సి 2015 అమలుకు ప్రభుత్వ పరిశీలనలో వున్నది. ముషీరాబాదులో సెట్విన్ సెంటర్‌లో ఎక్కడా లేని విధంగా బిల్డింగ్‌ను నిర్మించడం జరిగింది. ముషీరాబాద్ లక్ష్మణ్ గారి బిల్డింగులోని కొంత భాగం రోడ్డు వైడెనింగ్‌లో పోయినప్పుడు, మెట్రో వారితో సంప్రదింపులు జరిపి, దాని వెనకాల మరొక కొత్త బిల్డింగును నిర్మించి, ఆ నూతన బిల్డింగ్ ప్రారంభోత్సవం నాతోనే చేయించారు. ఆ ప్రాంతంలో అటువంటి పెద్ద బిల్డింగులు లేవు. కనుక లక్ష్మణ్ గారిని మోడల్‌గా తీసుకుని హైదరాబాద్ సిటీలో ఇటువంటి బిల్డింగుల నిర్మాణాలు జరపాలని మా స్పోర్ట్స్ శాఖ అభిలషిస్తోంది.

గాదరి కిషోర్ కువార్ గారు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించవలెనని, తుంగతుర్తి నియోజక వర్గంలో స్టేడియం మంజూరు గురించి అడిగారు, మండల మరియు జిల్లా వారి క్రీడలు ఖేలో ఇండియా క్రింద నిర్వహించబడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం జరుగుతుంది. తుంగతుర్తిలో స్టేడియం మంజూరు చేయడం జరిగింది.

సభ్యులు క్రిష్ణయ్య గారు స్పోర్ట్స్ హాస్టల్స్‌ను పెంచవలసి వున్నదని, క్రీడలను తగినంత బడ్జెట్ కేటాయించవలసి ఉన్నదని అన్నారు, ఇప్పుడున్న మూడు హాస్టళ్లకు అదనంగా ఒక హాస్టల్‌ను వనపర్తిలో మంజూరు చేయడం జరిగింది. క్రీడలకు సముచిత బడ్జెట్ కేటాయించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

సభ్యులు జలగం వెంకటరావు గారు ఒక నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు ఉన్న నియోజక వర్గాలు రెండు. 1. కొత్తగూడెం 2. కోరుట్ల. వాటిలో స్టేడియమ్‌లు ఇవ్వగలరా అని అడిగారు, కోరుట్ల నియోజక వర్గ పరిధిలో కోరుట్ల మరియు మెట్‌పల్లి పట్టణాల్లో మినీ స్టేడియమ్‌లు మంజూరు చేయడం జరిగింది. అలాగే కొత్తగూడెంలో ఒక స్టేడియమ్ మంజూరు చేయడం జరిగింది. ఇంకొకటి మంజూరు చేయడానికి ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుందని తెలియజేస్తున్నాను.

గిరిజన విలువిద్య క్రీడాకారులకు ప్రోత్సాహం ఇవ్వాలని మిడియం బుజ్జి, కన్నారావ్ లాంటి క్రీడాకారులకు గుర్తింపునివ్వాలని సున్నం రాజయ్య గారు కోరారు, ఇప్పుడున్న స్పోర్ట్స్ పాలసీ ప్రకారం, వారి ప్రతిభ ప్రకారం ప్రభుత్వం తరపున వారికి తప్పకుండా సహాయం చేస్తాము.

భద్రాచలంలో ఇండోర్ స్టేడియం నిర్మించాలని కోరారు, భద్రాచలంలో ఇండోర్ స్టేడియం మంజూరు చేశాము. సైట్ అలియనేషన్ కావాల్సి ఉంది. సైట్ అలియనేషన్ కాగానే వెంటనే నిర్మాణ పనులు ప్రారంభిస్తాము.

గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓ.వైసి గారు వారి నియోజకవర్గమైన పాత బస్తీలో స్టేడియం నిమిత్తం స్థలం ఉందని తెలిపినందున, వారి ప్రాంతంలో కూడా తప్పకుండా స్పోర్ట్స్ స్టేడియమ్‌ను అలాట్ చేస్తామని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు అందరూ కూడా కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకుని, ఈ పద్దుకు ఆమోదం తెలపాలని మనవి చేస్తున్నాను.

6.20 సా.

**MADAM DEPUTY SPEAKER:** Ministr for House and Labour.

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి:-** అధ్యక్షా, ఆర్.కృష్ణయ్యగారు, వెంకట్రావ్‌గారు, కిషన్‌రెడ్డిగారు లేబర్ డిపార్ట్‌మెంట్ డిమాండ్‌పైన మాట్లాడి, కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. చాలా సంతోషం. కిషన్‌రెడ్డిగారు అసంఘటిత కార్మికులకు మినిమమ్ వేజెస్ ఇవ్వాలని చెప్పారు. 2009 సంవత్సరం నుంచి మినిమమ్ వేజెస్ బోర్డు పది సంవత్సరాలు లేదు. మేము వచ్చిన తర్వాత మళ్లీ ఏర్పాటు చేసి అందులో మాగ్జిమమ్ 60 శాతం షెడ్యూల్స్ ఫైనలైజ్ చేశాము. మిగతా 40శాతం షెడ్యూల్ ఫైనల్ చేసి అతి త్వరలో ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, మినిమమ్ వేజెస్ బోర్డు ద్వారా మినిమమ్ వేజెస్ తప్పకుండా ఇప్పించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని మనవి చేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో దేశంలోనే మొదటిస్థానంలో ఉంది. దీనిలో ముఖ్య పాత్ర కార్మిక శాఖ పోషించింది. దీనిలో భాగంగా కార్మిక శాఖ అందించే దాదాపు అన్ని సేవలు కంప్యూటర్ ఆన్ లైన్ ద్వారా అందిస్తున్నాము. కంపెనీలు, ఎస్టాబ్లిష్‌మెంట్లను తనిఖీల పేరుతో అధికారులు ఇబ్బందులు పెట్టకుండా ఉండేందుకు సెల్ఫ్ సర్టిఫికేషన్ పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగింది. ట్రాన్స్ పోర్ట్ మరియు నాన్ ట్రాన్స్‌పోర్ట్ మరియు హోం గార్డుల కోసం జర్నలిస్టుల కోసం ఐదు లక్షల రూపాయల ప్రమాద మరణ బీమా పథకాన్ని అమలు చేస్తున్నాము. దీని ద్వారా దాదాపు పదమూడు లక్షల మంది లబ్ధి పొందుతున్నారు. రాష్ట్రంలో 2009 తరువాత కనీస వేతనాల సలహా మండలి ఏర్పాటు చేయలేదు. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వివిధ కంపెనీలు సంస్థలలో కనీస వేతనాల సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ మినిమం వేజెస్ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపు 60శాతం ఎస్టాబ్లిష్‌మెంట్లకు సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగింది. అందరితో చర్చించి త్వరలోనే తుది నోటిఫికేషన్లు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నాము.

బాల కార్మికులను గుర్తించి వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు రాష్ట్రంలోని మొత్తం 31 జిల్లాలలో కలెక్టర్ గారి ఆధ్వర్యంలో నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరిగింది. 1.1.2017 నుంచి 31.01.2017వరకు పోలీసు, కార్మిక శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ స్మైల్-3 ప్రత్యేకదాడిలో 575 మంది బాలకార్మికులను రక్షించి, పునరావాసం కల్పించడమైంది. ఇప్పటి వరకు, తెలంగాణ భవన మరియు నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో 9,87,489 మంది భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు నమోదు చేసుకున్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలను అనుసరించి భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు వివిధ పథకాల క్రింద చెల్లించే మొత్తాలను రెట్టింపు కన్నా ఎక్కువగా పెంచడం జరిగింది. గత ప్రభుత్వంలో రెండు లక్షలు ఉండేది. టి.ఆర్.ఎస్.ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.6లక్షలు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. పూర్తిగా వికలాంగుడు అయిపోతే రూ . 5లక్షల రూపాయలు, పాక్షికంగా వికలాంగుడు అయితే 4 లక్షల రూపాయలు, భవన నిర్మాణ కార్మికుల యొక్క పిల్లల పెళ్లిళ్లు అయితే 20 వేల రూపాయలు, వాళ్ల చావు ఖర్చులు కూడా ఇవ్వడం జరుగుతుంది. ఎవరైన మహిళలు ప్రసూతి ఆసుపత్రిలో ఉంటే మూడు నెలలకు గాను, 9 వేల రూపాయాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మనవి చేస్తున్నాను.

గత సంవత్సరం ఆరు వేల ఆరు వందల అరవై ఎనిమిది భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు వివిధ పథకాల క్రింద ఇరవై నాలుగు కోట్ల, అరవై నాలుగు లక్షల, అరవై రెండు వేల, ఎనిమిది వందల, యాభై నాలుగు రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అరవై మూడు ప్రభుత్వ పారిశ్రామిక ఐ.టి.ఐలు ఉన్నాయి. 235 ప్రైవేటు ఐ.టి.ఐలు ఉన్నాయి. ఈనాడు ఈ ప్రైవేటు ఐ.టి.ఐల ద్వారా మన రాష్ట్రప్రభుత్వం ఐ.టి.ఐ.లలో ప్రవేశాలను పూర్తిగా పారదర్శకతతో కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్

పద్ధతిలో నిర్వహించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. తద్వారా మోసాలను నివారించడం జరిగింది. ప్రతి సంవత్సరం 72,031 మంది విద్యార్థులకు వివిధ గ్రేడ్‌లలో శిక్షణ ఇవ్వడంతోబాటు, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జాబ్ మేళాలు మరియు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాము. విదేశాలలో ఉద్యోగాల పట్ల ఆసక్తి ఉన్న యువత దళారుల చేతిలో మోసపోకుండా కేంద్ర ప్రభుత్వ అనుమతులతో తెలంగాణ ఓవర్‌సీస్ మాన్ పవర్ కంపెనీ 'టాంకాం' కంపెనీ ఏర్పాటు చేయడం జరిగింది. టాంకాం ద్వారా విదేశీ ఉద్యోగాలకు వెళ్లే వారికి చట్టబద్ధమైన రక్షణ ఉంటుంది. టాంకాం ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అనేక విదేశీ కంపెనీలు ఇప్పటికే ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. కొన్ని విదేశీ ఉద్యోగాల కొరకు నోటిఫికేషన్లు ఇప్పటికే ఇవ్వడం జరిగింది. త్వరలో మరిన్ని విదేశీ ఉద్యోగాల కొరకు నోటిఫికేషన్లు ఇస్తున్నాము. జనవరి 2017 సంవత్సరంలో ఖతర్, బహ్రెయిన్, కువైట్ దేశాలలో పర్యటించి అక్కడి 17 సంస్థలతో పరస్పర అవగాహన ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. అర్హతల ఆధారంగా సుమారు రెండు వేల మందికి నిర్మాణ మరియు ఆరోగ్య రంగాలలో ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలో నమోదు చేసుకున్న పంతొమ్మిది వేల ఐదు వందల ఎనభై ఫ్యాక్టరీలలో ఆరు లక్షల తొంభై మూడు వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. ఫ్యాక్టరీలలో పని చేస్తున్న కార్మికుల భద్రత, ఆరోగ్యం మరియు సంక్షేమం కొరకు ఫ్యాక్టరీల శాఖ వారు కృషి చేస్తున్నారు.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ఆన్‌లైన్ ద్వారా ఏడువందల అరవై ఎనిమిది ఫ్యాక్టరీలకు అనుమతులు ఇవ్వడం జరిగింది. అలాగే టి.ఎస్.ఐ.పాస్ ద్వారా అనుమతులు కోరిన ఒక వేయి పన్నెండు ఫ్యాక్టరీలకు అనుమతులు ఇవ్వడం జరిగింది. వాటిలో మూడు వందల పంతొమ్మిది ఫ్యాక్టరీలు ఇప్పటికే ప్రారంభించడం జరిగింది. చట్టాలను సరిగా వర్తింపచేయని నూట తొంభై మూడు యాజమాన్యాలపై కేసులు నమోదు చేసి ప్రాసిక్యూషన్‌కు ఇవ్వడం జరిగింది. వారి నుండి జరిమానా రూపంలో ఎనభైనాలుగు లక్షల పన్నెండు వేల ఐదు వందల రూపాయలు వసూలు చేయడం జరిగింది.

**6.30 సా.** బాయిలర్ డిపార్ట్‌మెంట్ ద్వారా బాయిలర్ అటెండెన్స్ క్లాస్-I, క్లాస్-II పరీక్షలు నిర్వహించి వేల మందికి ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలు చేసుకునేందుకు అవకాశాలు కల్పించడం జరిగింది.

ఇన్సూరెన్స్ మరియు మెడికల్ సర్వీసెస్ డిపార్టుమెంటు ద్వారా " పది లక్షల తొంభై మూడు వేల మంది" కార్మికులకు వైద్య సేవలు అందిస్తున్నాము.

రెండు వందల తొంభై నాలుగు కొత్త ప్రాంతాలకు ఈ.ఎస్.ఐ. సేవలు విస్తరించి "ఒక లక్ష పదమూడు వేల రెండు వందల ఎనభై ఎనిమిది" మందిని కొత్తగా లబ్దిదారులుగా చేర్చుకోవడం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి ఫలితంగా ఈ.ఎస్.ఐ. కార్పొరేషన్ (కేంద్ర ప్రభుత్వం) వారి ఆధ్వర్యంలో ఒక మెడికల్ కాలేజి ని సనత్ నగర్‌లో ప్రారభించడం జరిగింది. ఇందులో యాభై శాతం (50%) సీట్లు తెలంగాణ లోని భీమా కలిగిన పేషంట్ల కుటుంబాల పిల్లల కొరకు రిజర్వ్ చేయబడి వుంటాయి.

ముఖ్యంగా మేము ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత, లేబర్ డిపార్ట్‌మెంట్‌లో వివిధ సంస్కరణలు తీసుకు రావడం ద్వారా "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" దేశంలోనే బ్రహ్మాండంగా మొదటి స్థానంలో ఉంది. ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో భవన నిర్మాణ కార్మికులకు, ఇ.ఎస్.ఐ. కార్మికులకు అందరికీ అన్ని సౌకర్యాలు కల్పించి బ్రహ్మాండంగా సేవలు అందిస్తున్నాము. మినిమమ్ వేజెస్ ఒక్కటే పెండింగ్ ఉంది. ఆ విషయంలో నేను తప్పకుండా ముఖ్యమంత్రి గారితో మాట్లాడి మిగతావన్నీ కంప్లీట్ చేయించి, అతి త్వరలో మినిమమ్ వేజెస్ ఇంప్లిమెంట్ అయ్యే విధంగా చూస్తానని కిషన్ రెడ్డి గారికి తెలియజేస్తున్నాను. కార్మికులు అందరూ కూడా క్షేమంగా ఉండి, ఉత్పత్తి జరిగితేనే దేశానికి ఆర్థికాభివృద్ధి చేకూరుతుంది. కార్మికులు బాగుండేందుకు గాను మీరందరూ కూడా వారికి సపోర్ట్ చేయాలి. లేబర్ డిపార్ట్‌మెంట్ లేనిదే ప్రభుత్వం లేదు. తప్పనిసరిగా అన్ని రంగాల్లో అందరికీ సేవలు అందించడానికి లేబర్ డిపార్ట్‌మెంట్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. శాసనసభ్యులు కట్ మోషన్స్ ఇచ్చారు. దయచేసి వాటిని విత్ డ్రా చేసుకుని లేబర్ డిపార్ట్‌మెంట్ డిమాండ్స్‌ని యునానిమస్‌గా పాస్ చేయమని కోరుతున్నాను.

వెంకట్ రావు గారు కొత్తగూడెంలోని ఐ.టి. భవనం కూలిపోయే పరిస్థితుల్లో ఉందని చెప్పారు. అది మైనింగ్ ఏరియాలో ఉండడంతో దాన్ని యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కాలేజీ ఏరియాకు మార్చడానికి నిర్ణయం తీసుకున్నాము. ఆ భవనాన్ని అక్కడ నుంచి మార్చి తప్ప కుండా వారికి న్యాయం చేకూరేలా ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. ఆర్. కృష్ణయ్య గారు ప్రభుత్వ కళాశాలల్లోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా రెగ్యులర్ చేయమని కోరారు. తప్పకుండా దీని గురించి ఆలోచిస్తాము. కిషన్

రెడ్డి గారు కోరినట్లుగా మినిమమ్ వేజస్‌ను కూడా ఇంప్లిమెంట్ చేసి, వారికి న్యాయం జరిగే విధంగా చూస్తామని మనవి చేస్తున్నాను.

***శ్రీ ఎ. ఇంద్ర కరణ్ రెడ్డి:-** అధ్యక్ష, గౌరవ సభ్యులు జలగం వెంకట్ రావు గారు, రాజేందర్ రెడ్డి గారు, కృష్ణయ్య గారు, సున్నం రాజయ్య గారు, శ్రీమతి పద్మావతి గారు, శ్రీమతి గీతా రెడ్డి గారు, శ్రీ కిషన్ రెడ్డి గారు, వివిధ పద్దుల మీద మాట్లాడుతూ దేవాలయాల గురించి కూడా మాట్లాడ్డం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 12,302 దేవాలయాలు ఎండోమెంట్‌లో రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయి. ఈ దేవాలయాలకు 87,235 ఎకరాల భూములు ఉన్నాయి. వీటి ధార్మిక దేవాలయాలు 8,151, ధార్మిక మరియు హిందూ సంప్రదాయం ప్రకారం 3,505 దేవాలయాలు. సమైక్య రాష్ట్రంలో దేవాలయాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గోదావరి, కృష్ణా పుష్కరాలు, సమ్మక్క సారలమ్మ జాతర, ఎక్కడ చూసినా ఏ మంచి రోజు వచ్చినా దేవాలయాలన్నీ కూడా భక్తులతో కిటకిట లాడుతున్నాయి. ప్రతి ఒక్కరూ భక్తిపర్వంలో మునిగి తేలుతున్నారు.

అధ్యక్ష, మీ నియోజకవర్గంలోని 7 పాయల జాతరకు అందరం రావడం జరిగింది. గతంలో 15, 20 వేల మంది భక్తులు వస్తే, ఇప్పుడు లక్షల్లో భక్తులు రావడం జరుగుతోంది. ఆ విధంగా ప్రభుత్వం కూడా వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతోంది. మన గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారు అందరి కంటే ఎక్కువగా భక్తి పరులు వారే. తెలంగాణలో కూడా తిరుపతి ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో, యాదగిరి గుట్ట లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి బ్రహ్మాండమైన రూపురేఖలు దిద్దడం జరుగుతోంది. యాదగిరి గుట్టను సంవత్సరం లోపున తెలంగాణ తిరుపతిగా తీర్చిదిద్దడానికి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతోంది.

వేములవాడ రాజరాజేశ్వరి ఆలయానికి కూడా ఈ మధ్యనే శృంగేరి పీఠాదిపతి యొక్క ఆమోదం తీసుకోవడం జరిగింది. దానికి కూడా త్వరలోనే పునరుద్ధరణ కార్యక్రమాలు జరుగుతాయి. వేములవాడ దేవస్థానం పునరుద్ధరణ కోసం భూమి సేకరణ, ఇతర కార్యక్రమాలు కూడా జరిగాయి. భద్రాచలం, కొండగట్టు, కాళేశ్వరం ఈ దేవాలయాలకు ఇప్పటికే ముఖ్యమంత్రి గారు నిదులు కేటాయించి, పనుల పర్యవేక్షణ మరియు ప్రణాళిక దిశగా కార్యక్రమాలు జరుగుతున్నాయి.

దళిత బస్తీలోని రామాలయానికి గతంలో 3 లక్షల రూపాయలు ఇస్తే, ఆ రూ.3 లక్షలతో ఆలయం పూర్తి కాదని, కామన్ గుడ్ ఫండ్ నుంచి రూ.10 లక్షలను తీసుకోవడం జరిగింది. రూ.10 లక్షలు కాకుండా, సి.జి.ఎఫ్. ఫండ్‌కు ప్రజలు ఎవరైనా 2 లక్షల 50 వేల రూపాయలు సమకూర్చినట్లైతే, ఆ మొత్తం రూ.12.50 లక్షల్లో రూ.12 లక్షలతో గుడి, కాంపౌండ్ వాల్ పూర్తైతే, మిగిలిన రూ.50 వేలను ఏదో ఒక రకంగా నిల్వ ఉంచుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది.

ధూప దీప నైవేద్యం గురించి చాలా మంది అడగడం జరిగింది. గత ప్రభుత్వం మంజూరు చేసిన 1,805 ఆలయాల్లోని దూపదీప నైవేద్యాలకు రూ.2,500 ఇస్తే, మన ప్రభుత్వం వచ్చిన తరువాత, ముఖ్యమంత్రి గారు అర్చకులకు జీతభత్యాలు పెరగాలనే ఉద్దేశంతో ఈ ధూపదీప నైవేధ్యాలకు ఇచ్చే మొత్తాన్ని రూ.2,500 నుంచి రూ.6,000 ప్రతి నెల కచ్చితంగా ఇచ్చే విధంగా నిర్ణయించడంతో, ప్రతి నెల 1,805 ఆలయాలకు డబ్బులు వెళుతున్నాయి. ఇంకా వాటిని పెంచాలని గౌరవ సభ్యులు అడుగుతున్నారు. ముఖ్యమంత్రి గారు గతంలో 5మంది సభ్యులతో సబ్ కమిటీ వేయడం జరిగింది. దాని మీద నిర్ణయం తీసుకున్న తరువాత, పురాతన గుళ్లు ఎక్కడైతే ఉన్నాయో వాటికి కూడా అనుమతుల ప్రకారం దూపదీప నైవేద్యాల కోసం తప్పకుండా నిదులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

అర్చకుల జీతాల విషయంలో కిషన్ రెడ్డి గారు ఇతర సభ్యులు చాలా సార్లు అడగడం జరిగింది. 010 పద్దు ప్రకారం ఇది అమలు చేయడం జరగదు. ఎందుకంటే వారు ప్రభుత్వ ఉద్యోగులుగా రోస్టర్ సిస్టమ్‌లో అపాయింట్ అయిన వారు కాదు. టెంపుల్‌కు అపాయింట్ చేయబడ్డ ఫైర్మన్ తీసుకున్న సభ్యులు వారు. రిజర్వేషన్ ప్రకారం లేదా ప్రభుత్వ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం వారు అపాయింట్ అయిన వారు కాదు. కాబట్టి వారు జీరో అవర్ క్రిందకు రారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే మా అందరినీ పిలిచి సెక్రటరీలతో, ఫైనాన్స్ సెక్రటరీలతో అందరితో మాట్లాడి, వారికి ఏ విధంగా న్యాయం చేయాలి, వారికి జీత భత్యాలు ఏ విధంగా పెంచాలి, ప్రభుత్వ ఉద్యోగులతో దరిదాపుగా వారికి కూడా జీతాలు పెంచాలని ఈ బడ్జెట్‌లో రూ.50 కోట్లు కేటాయించడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గతంలో ఏ ప్రభుత్వం కూడా దేవాలయాల అభివృద్ధి కోసం నిదులు ఇచ్చిన దాఖలాలు లేవు. గౌరవ ముఖ్యమంత్రి గారు గత బడ్జెట్‌లో రూ.50 కోట్లు ఈ సంవత్సరం కూడా రూ.50 కోట్లు కేటాయించడం జరిగింది. అర్చకుల కోసం

* An asteriswk before the name idicates confirmation by the Member

కూడా ప్రత్యేకంగా మరొక రూ.50 కోట్లను ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. సి.జి.ఎఫ్. నిధుల నుంచి జీర్ణావస్థలో ఉన్న 864 ఆలయాలకు రూ.139 కోట్ల, 46 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అదేవిధంగా 158 ఆలయాలను రూ. 36.31 లక్షలతో పునర్నిర్మాణం చేయడానికి కార్యక్రమం తీసుకోవడం జరిగింది. పురాతన దేవాలయాల పునర్నిర్మాణానికి కూడా రూ.61 కోట్లు మంజూరు చేయడం జరిగింది.

6.40 సా. ఈ విధంగా మరెన్నో దైవిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. దేవాదాయ శాఖలో బడ్జెట్ తక్కువ ఉంటుంది. గౌరవ ముఖ్య మంత్రిగారు వచ్చిన తరువాత రూ.50 కోట్లు ఇచ్చారు. ఏ గుడికి భక్తులు సమర్పించే డబ్బులను ఆ గుడికే ఖర్చు చేస్తారు. ఏ గుడి నుండి ప్రభుత్వం డబ్బులు తీసుకోదు. వెల్ఫేర్‌కు ఇచ్చే ఐదు శాతం తప్ప ఎక్కువ తీసుకోము. అర్చకులకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలకు కొన్ని మంచి పనులకు ఇవ్వడం జరుగుతుందని తెలియ చేస్తున్నాను. గౌరవ సభ్యులందరూ కట్‌మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని ఎండోమెంట్ పద్దులను ఆమోదించాలని కోరుతున్నాను.

**శ్రీ జోగు రామన్న:-** అధ్యక్షా, గాదరి కిషోర్‌గారు, ఆర్. కృష్ణయ్య గారు, వెంకట్రావ్‌గారు, పద్మావతిగారు, కౌసర్ మొయినుద్దీన్ గారు, కిషన్‌రెడ్డిగారు ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ విషయంలో కొన్ని ప్రశ్నలు అడిగారు.

హరిత కార్యక్రమం అనేది చాలా గొప్ప కార్యక్రమం. అది ఒక బృహత్తరమైన కార్యక్రమం. వారు ముఖ్యమంత్రిగారు సాహసోపేత మైన నిర్ణయాలు తీసుకొని యావత్ సమాజానికి సంబంధించి నటువంటి సమస్య కాబట్టే వారు హరిత హారం ప్రోగ్రామ్‌ను ముందుకు తీసుకుపోతున్నారు. ఆ కార్యక్రమాన్ని కిషోర్‌గారు అభినందించారు. వారికి నా ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. అలాగే మిగతా సభ్యులు కూడా కొన్ని సూచనలు చేశారు. కృష్ణయ్యగారు ఫారెస్ట్, ఫారెస్టేతర ప్రాంతాలలో తెలంగాణకు హరిత హారం కార్యక్రమం చాలా మంచిదని అన్నారు. ఇంకా కొన్ని రకాల చెట్లు పెట్టాలని వారు సూచించారు. రావి, నేరేడు, మామిడి లాంటి పండ్ల చెట్లను పెంచితే బాగుంటుందని వారు సూచించారు. తప్పకుండా ఈ సంవత్సరం ఒక్కొక్క జిల్లాకు రెండు లక్షల చెట్లు కేటాయించాలని చూస్తున్నాము. వన్యప్రాణులు బయటకు రాకుండా అడవిలోనే ఉండడం కోసం ఒక్కొక్క జిల్లాకు రెండు లక్షల చెట్ల చొప్పున ఫ్రూట్ బేరింగ్ ప్లాంట్స్ పెట్టడానికి కేటాయించడం జరిగింది.

అలాగే కౌసర్ మొయినుద్దీన్ మాట్లాడుతూ ఎమ్ఐఎమ్ పార్టీ తరుపున ఈ కార్యక్రమానికి తమ మద్దతు తెలుపుతున్నామని చెప్పారు. వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నాము. అలాగే ఫారెస్ట్ భూములలో కొంత లే అవుట్ చేస్తున్నట్లు వారు చెప్పడం జరిగింది. గతంలో అటువంటివి మా దృష్టికి వచ్చినప్పుడు జిల్లాల్లో కాని హైదరాబాద్‌లోని అత్తాపూర్‌లో కొంత ఫారెస్ట్ ల్యాండ్‌లో అలా జరిగినట్లు మా దృష్టికి వచ్చినప్పుడు మేము వాటి మీద దృష్టిపెట్టడం జరిగింది. అటువంటి వాటిపై కూడా మేము దృష్టి పెడతాము. పద్మావతిగారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న హరితహారం అనేది చాలా గొప్ప కార్యక్రమమని కొన్ని సలహాలు ఇచ్చారు. వన్యప్రాణులకు సంబంధించిన వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం 1972 ప్రకారం తగు చర్యలు తీసుకొంటున్నాము. కాగజ్‌నగర్‌లో పులుల సంరక్షణకై చర్యలు తీసుకుంటున్నాము. 2014లో ఆ రోజు అక్కడున్న పులుల సంఖ్య ఎక్కడా లేదు. 2017 నాటికి పులులు 9 మాత్రమే మిగిలి ఉన్నాయి. కాగజ్‌నగర్ ప్రాంతంలో ఐదు పులులు ఉన్నట్లు అధికారులు చెప్పడం జరిగింది. అమ్రాబాద్‌లో ఇప్పటికీ 14 పులులు సంచరిస్తున్నాయి.

పట్టణ ప్రాంతంలో, గ్రామ ప్రాంతంలో మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా చాలా ముఖ్యం. ఫారెస్ట్ శాఖ ద్వారా కాని డ్వామా ద్వారా కానీ ఆ చెట్లకు నీళ్లు పోసి సంరక్షించాలని చూస్తున్నాము. వారంలో ఒకసారి వాటిని నీళ్లు పోస్తే, వాటికి పేమెంట్ ఇస్తూ ఆ చెట్లను రక్షించాలని చూస్తున్నాము. ఒక గౌరవ సభ్యులు అటవీయేతర ప్రాంతాలలో పది శాతం కూడా మొక్కలు లేవని అన్నారు. అది సత్యదూరం. అటవీయేతర ప్రాంతాలలో 50 శాతం పైగా మొక్కలున్నట్లు మా సర్వే రిపోర్టు ఉంది. గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా ఎక్కడ ఉందో చెప్పాలి. రాష్ట్రంలో 32 కోట్ల మొక్కలు నాటాము. అటవీయేతర ప్రాంతాలలో 50 శాతం పైన బాగా ఉన్నాయి. అటవీ ప్రాంతాలలో 80 శాతం బాగున్నాయి. రోడ్ అవెన్యూ ప్లాంటేషన్ చేశాము. వాటిలో 87 శాతం బాగున్నాయని తెలియ చేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు గంట సమయం తీసుకొని హరిత హారం యావత్ సమాజానికి అవసరం, తప్పకుండా దీనికి అందరి సహకారం కావాలి. పార్టీలకు అతీతంగా పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, మండలి సభ్యులందరిని సహకరించవల్సిందిగా ముఖ్యమంత్రిగారు రిక్వెస్ట్ చేశారు. ఎందుకంటే 230 కోట్ల మొక్కలు రాబోయే మూడు నాలుగు సంవత్సరాలలో పెట్టాలి. పట్టణ ప్రాంతాలలో ట్రీ గార్డ్ లేకపోతే

మొక్కలు బ్రతుకవు. కాబట్టి వాటిని రక్షించాలి. రామ చంద్రారెడ్డిగారు తన నియోజకవర్గంలో వాటి కోసం కోటి రూపాయలు ఖర్చు చేస్తానని ప్రకటించడం జరిగింది, వారికి నా ధన్యవాదాలు. దయచేసి శాసనసభ్యులకు అందరికీ రెక్వెస్ట్ చేస్తున్నాము. శాసనమండలి సభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు ఎసిడిపి నిధులలో మీకు తోచినంత అమౌంట్‌తో హరిత హారం మొక్కలకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేసుకుంటే మేము మొక్కలు సప్లై చేస్తాము. ప్రజాప్రతినిధులందరు సహాయ సహకారం అందించాలని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. దానికి మీరు సహకరించి ఎసిడిపి నిధుల నుండి పెట్టుకుంటే బాగుంటుందని ముఖ్యమంత్రిగారు కోరారు. నేను కూడా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మేము పెద్దయెత్తున ఫ్రూట్ బేరింగ్స్ మొక్కలు సప్లై చేస్తున్నాము . గ్రామీణ ప్రాంతాలలో ట్రీగార్డ్స్ లేకున్నా, కంచెపెట్టి వాటిని కాపాడుతున్నాము. పట్టణ ప్రాంతాలలో ట్రీగార్డ్స్ అవసరం ఉంటుంది. వాటి కోసం ఎసిడిపి నిధులను ఖర్చు పెడితే బాగుంటుందని సభ్యులందరినీ రెక్వెస్ట్ చేస్తున్నాను.

జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో జరిగిన సంఘటన చెప్పడం జరిగింది. అక్కడ మీరన్నట్టు, ఆల్‌రెడీ స్మగ్లింగ్ జరుగుతున్న రూట్స్‌లో శాఖాపరమైన నైట్ టీమ్స్ ఉంటాయి. అక్కడ ఎఫ్ఆర్ఒ రమేష్ గారితోపాటు ఐదుగురు సభ్యులు ఉన్నారు. ఆ కారు వస్తున్నప్పుడు కారును ఆపినా ఆగకుండా వెళ్లిపోవడం జరిగింది. ఆ తరువాత మా వాళ్లు వెంబండించారు. ఒక గ్రామం వద్ద రోడ్ ఎండ్ అయితే అక్కడ ఆ కారు వదలి వేసి, వారి వెపన్స్‌తో భయపెట్టి పారిపోయిన మాట వాస్తవం . అక్కడ ఒక ఆధార్ కార్డ్ దొరకడం జరిగింది. ఆధార్‌కార్డ్‌తో పాటు, చెక్‌బుక్ లీఫ్ కూడా మా వాళ్లు గుర్తించారు. అదే రోజు మంథని ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వద్ద కేస్ బుక్ చేయడం జరిగింది. ఆధార్ కార్డ్ ఉన్న వ్యక్తి హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. అక్కడికి పోలీస్ వాళ్లు వెళితే ఇంటికి తాళం వేసి వెళ్లడం జరిగింది. ఇండికా కారు దాని నెంబర్ కూడా నోట్ చేసుకోవడం జరిగింది. ఇండికా కారులో రెండు జింకలు ఎలా ఉంటాయని అనుమానించారు. ఇండికా కారు వదలి వేసి పారిపోయిన మాట వాస్తవం . అది ఛేజ్ చేసి పట్టుకున్నారు . కాబట్టి దానిలో ఎంతటి వారున్నా, ఎవరున్నా వదలము. కేసు దర్యాప్తు జరుగుతుంది. త్వరలోనే వారిని పట్టుకొని శిక్షించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఈరోజు టిఎస్ కాస్ట్ గురించి మాట్లాడారు. అది పర్ఫెక్ట్‌గా పని చేయడం జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వచ్చిన తరువాత రూ.5 కోట్లతో వరంగల్‌లో రీజనల్ సైన్స్ సెంటర్‌ను నిర్మాణం చేయడం జరిగింది. అలాగే ప్రతి స్కూల్‌లో కూడా వాళ్ల సైన్స్ కాంగ్రెస్ ఎప్పుడూ నిర్వహిస్తూ ఉంటాము. మిగతా రాష్ట్రాలకు కూడా పంపడం జరిగింది. తెలంగాణ విద్యార్థులు అవార్డులు పొందడం జరిగింది. పాఠశాలల్లో నేషనల్ గ్రీన్ గ్రూప్ ద్వారా 2500 స్కూళ్లకు రూ.2500 చొప్పున రూ.63 లక్షలు వారికి ప్రతి సంవత్సరం ఇస్తూ ఉన్నాము. ఈ రకంగా టిఎస్ కాస్ట్ ద్వారా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గౌరవ సభ్యులందరికి సమాధానం ఇచ్చాను. వారంతా సంతృప్తి చెందారని అనుకుంటున్నాను. కట్‌మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకుంటూ నా పద్దులను ఏకగ్రీవంగా ఆమోదిస్తారని కోరుతున్నాను.

6.50 సా. **శ్రీ ఏ. చందూలాల్ :** అధ్యక్షా, ఈ శాసనసభలో పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖల డిమాండ్స్ మీద సమాధానం చెప్పే అవకాశాన్ని నాకు కల్పించిన తెలంగాణ రాష్ట్రప్రధాత, గౌరవనీయ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నూతన రాష్ట్రం పర్యాటక, సాంస్కృతిక మరియు పురపాలక శాఖల అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టడమైనది. తెలంగాణ రాష్ట్రసాధనలో కీలక పాత్ర పోషించిన 550 మంది కళాకారులకు నెలకు రూ.24,514 / రూపాయలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం దాదాపు రూ. 18 కోట్లు ఖర్చు చేసి సాంస్కృతిక సారధి అనే కొత్త వ్యవస్థ ఏర్పాటు చేశాము. తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలైన బతుకమ్మ, బోనాలు రాష్ట్రపండుగలుగా ప్రకటించడమే కాక జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వీటిని నిర్వహిస్తున్నాము. జానపద కళల ఖజానా మన తెలంగాణ. జానపద కళలను గిరిజన కళలను మరియు హైదరాబాదు దక్కనీ కళలను ఎంతో ప్రోత్సహించుచున్నాము. పేరణి లాంటి కళారూపాలకు పూర్వ వైభవం తీసుకొచ్చాము. తెలంగాణ వైతాళికులు దాశరధి, కాళోజి పేరిట సాహితీ పురస్కారాలు ప్రతి సంవత్సరం ప్రధానం చేస్తున్నాము. ఇటీవల జాతీయ స్థాయిలో కాశ్మీర్ ఉత్సవాలు, కేరళ ఉత్సవాలు, ఒడిస్సీ ఉత్సవాలు, ఆదివాసీ గిరిజన ఉత్సవాలు మరియు అంతర్జాతీయ నాటక ఉత్సవాలు నిర్వహించాము. దీనివల్ల దేశం మొత్తం మీద తెలంగాణ సాంస్కృతిక రంగంలో ఒక బ్రాండ్‌ని సాధించాము. కేంద్రప్రభుత్వ సహకారంతో మహబూబ్‌నగర్‌లో 91 కోట్ల 62 లక్షల రూపాయలతో సోమశిల ఎకో టూరిజం ప్రాజెక్టును, 84 కోట్ల 40 లక్షల రూపాయలతో ఏటూరు నాగారం గిరిజన పర్యాటక వలయాన్ని చేపట్టడం జరిగింది. అదే విధంగా పాత ఆదిలాబాద్ జిల్లాలో గిరిజనాభివృద్ధి, పర్యావరణ పర్యాటక వలయం కోసం రూ. 141 కోట్లతో ఢిల్లీకి ప్రతిపాదనలు పంపాము. త్వరలోనే అనుమతులు రావచ్చు. పర్యాటక శాఖ అనేక

అంతర్జాతీయ, జాతీయ వేదికల మీద చేసిన ప్రచారం వల్ల రాష్ట్రానికి విదేశీ పర్యాటకుల సంఖ్య పెరిగింది. అంతర్జాతీయ పతంగుల పండుగను, హెలీటూరిజం ఐపా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాము. దేశీయంగా అనేక నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించి తెలంగాణలోని పర్యాటక ప్రదేశాలను దేశ ప్రజల దృష్టికి తీసుకొచ్చాము. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల్లో అనేక మౌలిక వసతులు కల్పించబడ్డాయి. పర్యాటకస్థలాలు మరియు పర్యాటకుల సంరక్షణ కొరకు పర్యాటక పోలీసులు మరియు గైడులను నియమించాము. TSTDC ఆధ్వర్యంలో నడుపుతున్న హోటళ్లను ఆధునీకరించి అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రముఖ సంస్థల్లో శిక్షణ ఇచ్చి వారి నైపుణ్యాలను అభివృద్ధి చేశాం. అధ్యక్షా, ఈ సభలో అందరికీ ఒక విషయం చెప్పదలచుకున్నాను. ముఖ్యమంత్రి గారి నివాసం వద్ద ఉన్న ప్లాజా హోటల్‌ను ఒకసారి దర్శించి అక్కడ భోజనం చేస్తే ఆ క్వాలిటీ మీకే తెలుస్తుంది. తక్కువ రేటుతో పాటు మన ప్రభుత్వ కార్యక్రమాలకు ఇరవై శాతం వరకూ తగ్గింపు ఉంటుందని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాలను హైదరాబాద్ నగరానికి అనుసంధానిస్తూ, TSTDC ప్యాకేజ్‌టూర్లను ఏర్పాటు చేస్తూ, 44 బస్సులు నడుపుతుంది. 31 జిల్లాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాలను సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించడమైనది. అనేక సంవత్సరాలు పట్టించుకోకుండా గత ప్రభుత్వాలు వదిలేసిన నా నియోజకవర్గంలోని పంచికూట ఆలయాన్ని పునః నిర్మించాము. గౌరవ సభ్యులు గీతారెడ్డి గారు, మౌజమ్ ఖాన్ గారు, పద్మావతి గారు మొదలగు సభ్యులు పర్యాటక పద్దుపై మాట్లాడుతూ అనేక సూచనలు చేశారు. గీతారెడ్డిగారు ఫిలిం టూరిజం మరియు హెల్త్ టూరిజం గురించి మాట్లాడారు. ఐపా అవార్డుల నిర్వహణ సెన్సేషన్ వైట్ అనే కార్యక్రమాలు నిర్వహించాము. అవి ఫిలిం టూరిజంలో భాగం. అదే విధంగా హెల్త్ టూరిజం కూడా అంతర్జాతీయ వేదికల ద్వారా ప్రచారం చేస్తున్నాము. హైదరాబాదులో గత సంవత్సరం హెల్త్ టూరిజం మార్టు నిర్వహించామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు మౌజంఖాన్ గారు హైదరాబాదు వారసత్వ సంపదలు గూర్చి మాట్లాడారు. TSTDC, కేంద్రప్రభుత్వానికి హైదరాబాదులోని పురాతన వారసత్వ సంపదలైన కట్టడాలను కలుపుతూ వారసత్వ వలయం క్రింద నిధులు విడుదల చేయమని డీపీఆర్ పంపించామని తెలియజేస్తున్నాను. అదే విధంగా గౌరవ సభ్యులు మేసిన కోత తీర్మానాలను ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు :-** అధ్యక్షా, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ, మైనింగ్ అదే విధంగా చేనేత మరియు జౌళి శాఖకు సంబంధించిన పద్దులపై గీతారెడ్డి గారు, పద్మావతి గారు, సున్నం రాజయ్య గారు, కృష్ణయ్య గారు, కిషన్ రెడ్డి గారు, వెంకట్రావు గారు మాట్లాడారు, చాలా విషయాలు ప్రస్తావించారు. ఇండస్ట్రీస్, ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్స్ ఏవైతే ఉన్నాయో, అవి సహజంగానే రాష్ట్రప్రభుత్వానికి సంబంధించినంతవరకూ ఎక్స్‌టర్నల్ ఫేస్ ఆఫ్ ది గవర్నమెంట్. అంటే దాదాపుగా మన రాష్ట్రానికి, ప్రపంచానికి మధ్య అనుసంధానంగా పనిచేసే వేదికగా మంచి అవకాశంతో కూడుకున్న డిపార్ట్‌మెంట్‌గా ఈ డిపార్ట్‌మెంట్ ఉంది. గడచిన 33 నెలలుగా తెలంగాణ ప్రభుత్వం చాలా విస్తృతంగా మంచి కార్యక్రమాలను తీసుకోవడంలో భాగంగా గణనీయమైన పురోగతిని ఈ డిపార్ట్‌మెంట్ సాధించిందని తమరి ద్వారా గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచ వ్యాప్తంగా పెంచే క్రమంలో చక్కటి పాలసీలను, చాలా విప్లవాత్మకమైన నిర్ణయాలను, పురోగమనశీల, ప్రగతిశీల ఆలోచనలు, విధానాలు తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో పురోగమిస్తున్నాము. టీఎస్ఐపాస్ పేరుతో భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే అతి తక్కువ దేశాలలో ఉండే ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని తీసుకొని సెల్ఫ్ సర్టిఫికేషన్, స్వీయ ధృవీకరణ యంత్రాంగాన్ని తీసుకొచ్చాము. దేశంలోని ఇతర రాష్ట్రాల అధికారులు ఇక్కడికి వచ్చి ప్రత్యేకంగా ఈ పాలసీ అద్భుతంగా ఉంది, దీని వల్ల మీరు ఇంటర్నేషనల్ అటెన్షన్‌ని కూడా డ్రా చేస్తున్నారని అన్నారు. మేము కూడా దీని నుండి నేర్చుకుంటామని అన్నారంటే ఇది ఎంత ఎఫెక్టీవ్ పాలసీనో అర్థం చేసుకోండి. టీఎస్ఐపాస్ ద్వారా కేవలం 15 రోజులలోనే సింగిల్ విండో సిస్టమ్ ద్వారా అనుమతులు రావడం, 15 రోజులలో అనుమతులు ఇవ్వకపోతే 16 వ రోజు డీమ్డ్ అప్రూవల్, అంటే ఇచ్చినట్లుగా లెక్క అన్నమాట. చట్టప్రకారం, ఇన్వెస్టర్‌కి పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు ఒక హక్కును కల్పించడం ఈ పాలసీ యొక్క అతి ముఖ్యమైన విషయం. ఒకవైపు ఇన్వెస్టర్‌కి హక్కును కల్పిస్తూ మరొకవైపు అధికారుల మీద పెనాల్టీలు విధించే అవకాశాన్ని ఈ చట్టం ద్వారా మనం తీసుకున్నాము. ఈ చట్టానికి సంబంధించి ఇతర రాష్ట్రాల నుండి పెద్దలు మన రాష్ట్రానికి వచ్చారు. సున్నం రాజయ్య గారు ఇక్కడే ఉన్నారు. వారి పార్టీకి సంబంధించి ఒక సమావేశాన్ని హైదరాబాదులో పెట్టుకున్నారు. కేరళ ముఖ్యమంత్రిని, వారి పార్టీ నాయకుడిని ఆ సమావేశానికి ఆహ్వానించారు. ఆ విధంగా ఆహ్వానించినప్పుడు, సహజంగానే వారు

ఆశించేది ఏమిటంటే, ఈ రాష్ట్రప్రభుత్వం మీద విమర్శలు చేస్తారు, తద్వారా రాజకీయ లాభం ఉంటుందని అనుకుంటారు. కేరళసీయం గారు మన ముఖ్యమంత్రి గారిని కలిసారు. అప్పుడు ఆయన ఒక మాట అన్నారు. ఆ మాట నాకు గుర్తు ఉంది. మీ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చాలా బాగుంది, ప్రపంచంలోనే నంబర్ వన్‌గా ఉందన్నారు. దేశంలోనే నంబర్ వన్ స్థానం మీ రాష్ట్రానికి వచ్చింది అని అన్నారు. we would like to copy your policy అని అన్నారు. స్వయంగా వారి నోటి నుండి వచ్చిన మాట అధ్యక్షా అది. ఇతర రాష్ట్రాలకు, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు, ఇతర ముఖ్యమంత్రులకు మన విధానాలు పురోగమనశీలంగా, ప్రగతిశీలంగా కనబడుతుంటే మన రాష్ట్రంలోని కొంతమంది పెద్దలు దీనిని విమర్శించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది కేవలం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని చెప్పడానికి ఇదొక ఉదాహరణ. గీతారెడ్డి గారు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్‌ను ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్‌ని ఎంకరేజ్ చేసే క్రమంలో, ఈ మధ్య కాలంలో మైక్రో మ్యాక్స్ అనే ప్రముఖ మొబైల్ సంస్థని ఇక్కడికి ఆహ్వానించి, వారికి, ఇక్కడున్న పరిస్థితులను వివరించి, పెట్టుబడులు పెట్టాలని కోరినప్పుడు, వారు ముందు సంకోచించారు, తరువాత మన పాలసీ గురించి విన్న తరువాత పెట్టుబడులు పెట్టడానికి ఒప్పుకున్నారు.

**7.00 రా.** ఆయన ఆనాడు ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించారు. నాతోబాటు ఐటి శాఖ సెక్రటరీ మరియు అధికారులందరూ ఉన్నారు. వేలాది మంది ఆ సంస్థ ఉద్యోగులు కూడా ఉన్నారు. వారందరి ముందు రాజేష్ అగర్వాల్ మైక్రోమ్యాక్స్ సంస్థ కో ఫౌండర్ అండ్ సి.ఇ.ఓ చెప్పిందేమిటంటే ఇలాంటి సంస్థ, ఇలాంటి పరిశ్రమను నేను ఉత్తరాఖండ్ రాష్ట్రంలో పెట్టాను. కానీ అక్కడ పరిశ్రమ అనుమతుల నుంచి మొదలుపెడితే చివరికి మ్యాన్యుఫ్యాక్చరింగ్ మొదలుపెట్టడానికి రెండున్నర సంవత్సరాలు పట్టింది. కానీ తెలంగాణ రాష్ట్రంలో స్క్రాచ్ నుంచి మ్యాన్యుఫ్యాక్చరింగ్ మొదలుపెట్టడానికి కేవలం ఆరు మాసాల సమయంలోనే ఒక్క పైసా లంచం ఇవ్వకుండా పూర్తి చేశానని చెప్పారు. మన రాష్ట్రానికి ఒక పారిశ్రామికవేత్త వచ్చి అతనికి ఇక్కడి వాతావరణం నచ్చితే he will become biggest Ambassador for our state. దానికనుగుణంగానే మన రాష్ట్రానికి వచ్చే పారిశ్రామికవేత్తలకు మంచి అనుభవం కలగాలనే ఉద్దేశంతోనే అవినీతి లేని పాలసీని తీసుకొచ్చి, పారదర్శకంగా ఆన్‌లైన్ వ్యవస్థను తీసుకొచ్చి సమయపాలన పాటించి అనుమతులిస్తాం, ఒకవేళ టైంబౌండ్ ప్రకారం ఇవ్వకపోతే ఇచ్చినట్లుగా లెక్క అనే విధంగా డీమ్డ్ అప్రూవల్‌సిస్టంను తీసుకొచ్చి దేశం మొత్తానికే ఆదర్శంగా ఉన్నాము. అక్టోబర్,2015లో నేను అమెరికా దేశానికి వెళ్లినప్పుడు కెపిఎమ్‌జి అనే ఒక ప్రముఖ కన్‌సల్టింగ్ సంస్థ ఉన్నది. ఈ సంస్థ ప్రపంచంలోనే టాప్ 5లో ఉన్నది. ఆ సంస్థ గ్లోబల్ ఛైర్మన్ జాన్‌వైమార్ అనే పెద్దాయనను నేను న్యూయార్క్ సిటీలో కలిసి మా రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ పాలసీలో ఉన్న వినూత్నమైన విధానాల ప్రకారం పరిశ్రమ ఏర్పాటుకు కేవలం 15 రోజుల్లోనే అనుమతులిస్తాం, ఒకవేళ ఇవ్వకపోతే 16వ రోజు అనుమతులిచ్చినట్లుగానే లెక్క అని చెప్పడమే కాకుండా సదరు అనుమతుల విషయంలో ఎవరైనా జాప్యం చేసినట్లైతే రోజుకి రూ.1000 చొప్పున వారికి పెనాల్టీ కూడా వేస్తామని చెప్పి మొత్తం పాలసీని వారికి వివరించి no other State in India is offering this అని చెప్పాను. ఇంతవరకు మా దేశంలో ఇంత సులభతరంగా పరిశ్రమల అనుమతులు ఇచ్చే పాలసీని ఏ రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాలేదని చెప్పారు. మీ దేశంలోని మీ రాష్ట్రాలలోనే కాదు అమెరికాలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి వ్యవస్థ లేదు కాబట్టి అమెరికా పర్యటన క్రమంలో ఆ మాటను గట్టిగా చెప్పమని జాన్‌వైమార్ నాకు చెప్పడం జరిగింది. అంటే ఒక మంచి పాలసీని తీసుకొస్తే ఏ రకమైన అభినందనలు వస్తాయనే దాని కోసమే నేను చెబుతున్నాను.

ఇందాక పెద్దలు గీతారెడ్డి గారు మాట్లాడుతూ ఇతర దేశాలు తిరిగి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నారు, సంతోషం. కానీ ఇక్కడ ఉన్న పారిశ్రామికవేత్తలను ముందు పిలిచి మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించమని చెప్పారు. నేను కానీ మా గౌరవ ముఖ్యమంత్రిగారే స్వయంగా ఇక్కడ ఉండే అన్ని సంఘాలతో అవి సిఐఐ గానీ ఫిక్కీ గానీ, డిక్కీ గానీ ఫ్యాప్సీ గానీ కోవె గానీ ఎలిప్‌లతోబాటు మహిళా పారిశ్రామికవేత్తలున్నారు, దళిత, గిరిజన పారిశ్రామికవేత్తలందరినీ పిలిచి అధికారులతో పూర్తి సమాచారాన్ని సేకరించిన తరువాతనే చాలా చక్కటి వినూత్నమైన కార్యక్రమాలకు రూపకల్పన చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం దళిత, గిరిజన పారిశ్రామికవేత్తలను ఎంకరేజ్ చేసే క్రమంలో టి ప్రైడ్ పేరిట ఒక కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా టి ప్రైడ్ తీసుకున్న నాటినుంచి నేటివరకు రూ.409 కోట్ల 62 లక్షలు దళిత పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది.

అదే విధంగా స్మాల్ అండ్ మీడియం పరిశ్రమల గురించి మాట్లాడారు. ఈ స్మాల్ అండ్ మీడియం పరిశ్రమలు అనేవి మొత్తం వ్యవస్థలో అధిక ఉద్యోగాలు సృష్టించగలుగుతాయి. కాబట్టి వాటికి

ప్రభుత్వం ఊతమివ్వాలని గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డి గారు మరియు ఇతరులు చెప్పారు. టి ఐడియా ద్వారా మనం ఇప్పటివరకు రూ.1 వెయ్యి 82 కోట్ల 90 లక్షల నిధులను 6,490 యూనిట్లకు మంజూరు చేశామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. టి ప్రైడ్, టి ఐడియా తరహాలోనే ఈసారి బడ్జెట్‌లోనే గౌరవ ఆర్థిక శాఖామంత్రిగారు చెప్పిన ప్రకారం టి ప్రైమ్ పేరిట గతంలో మన మజ్లిస్ పార్టీకి చెందిన ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ గారు గానీ డెప్యూటీ సీఎం మహమూద్ ఆలీ గారి విజ్ఞప్తి మేరకు మైనారిటీ పారిశ్రామికవేత్తలకు ఒక కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈరోజు సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాలు ఎవరని గమనిస్తే ఎస్.సి, ఎస్.టిలు ఏ పరిస్థితిలో ఉన్నారో మన రాష్ట్రంలో ఉన్న ముస్లిం సోదరులు కూడా అదే పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి ఎస్.సి, ఎస్.టిలకిచ్చే రాయితీలన్ని ముస్లింలకు కూడా ఇవ్వాలని అడిగితే వారి ఆలోచనకు అనుగుణంగా ఈరోజు టి ప్రైమ్ అనే ఒక కొత్త పథకాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రవేశబెట్టబోతున్నామని తెలియజేస్తున్నాను.

పెద్దలు గీతారెడ్డిగారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించింది, ఈ ప్రభుత్వం కూడా వారిని ప్రోత్సహించాలని కోరారు. కోవే, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్, ఎలిప్ వంటి వారందరికి సంబంధించి నందిగామ, తూప్రాన్, పటాన్‌చెరువు దగ్గరున్న సుల్తాన్‌పూర్‌లో 100 ఎకరాల స్థలంలో ల్యాండు రేటు మీద 33 శాతం సబ్సిడీనిచ్చి మార్కెట్‌రేటును టిఎస్ఐఐసి నిర్ణయించిన ధరకంటే తక్కువ ధరకు ప్రపంచ మహిళా దినోత్సవంనాడు మహిళా పారిశ్రామిక వేత్తలకు కూడా మూడు పార్కుల విషయంలో సబ్సిడీలు, రాయితీలు, వివిధ ప్రభుత్వ శాఖల అనుమతులన్నింటిని సకాలంలో మంజూరుచేసి మహిళా పారిశ్రామికవేత్తలకు కూడా పెద్దపీట వేసే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్నదని తెలియజేస్తున్నాను.

తెలంగాణ ప్రాంతంలోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే క్రమంలో MSME అండ్ SME లను ప్రోత్సహించే క్రమంలో ఒక బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నాము. ప్రస్తుతమున్న యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దండుమల్కాపూర్ అనే గ్రామంలో దాదాపు 400 ఎకరాల స్థలంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ అని ఒక సంస్థను ఏర్పాటు చేశాం. గతంలో ఉద్యమ సమయంలో కూడా వీరు బాగా ఉద్యమానికి ఊతమందించారు. ఆనాడే ప్రొఫెసర్ జయశంకర్ గారి విగ్రహాన్ని ఆ గ్రామంలో ఏర్పాటుచేసి గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. కాబట్టి వారందరికి ప్రోత్సాహమివ్వాలనే ఉద్ధేశంతోనే కాకుండా ఆ ప్రాంతంలో పరిశ్రమలు వస్తే వేలాది మందికి ఉద్యోగావకాశాలు వస్తాయనే భావనతో కొత్తగా దండుమల్కాపూర్‌లో తెలంగాణ ఇండస్ట్రియల్ ఫెడరేషన్‌కు వారిపేరు పెట్టడంతోబాటు SMEని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ TIFSME గ్రీన్‌పార్క్ పేరిట ఒక పారిశ్రామిక పార్కుకు కూడా త్వరలోనే అంకురార్పణ చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి చాలామంది సభ్యులు ప్రస్తావించారు. గత ప్రభుత్వాలు కూడా పారిశ్రామిక అభివృద్ధి కోసం పనిచేశారు. గత ప్రభుత్వాలు ప్రయత్నం చేసి కొన్ని కొత్త పరిశ్రమలను తీసుకురాగలిగారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతున్నప్పటి వాతావరణాన్ని మనం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరమున్నది. ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడే క్రమంలో అంటే 2012-13 ప్రాంతంలో చిన్న, మధ్య తరహా పారిశ్రామికవేత్తలు SMEలకు సంబంధించిన వారు ఇందిరాపార్కులోని ధర్నాచౌక్ వద్ద ఆనాడు పరిశ్రమలకు కూడా కరెంటునివ్వండి, కావాలంటే టారిఫ్ ఎక్కువ పెట్టయినా సరే కానీ క్వాలిటీ పవర్, అన్ ఇంటరప్టెడ్ పవర్‌నివ్వమని ధర్నా చేశారు. తదనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడే క్రమంలో భయంకరమైన విషప్రచారమేమొచ్చిందంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు కాదు ఇప్పుడున్న పెట్టుబడులే పోతాయని, పారిశ్రామికవేత్తలందరూ తట్టా బుట్ట సర్దుకొని వెళ్లిపోతారని, ఇక్కడ అంతా అశాంతి చెలరేగుతుందని, శాంతిభద్రతలుండవని, కొత్తగా అధికారంలోకి వచ్చేవారికి అడ్మినిస్ట్రేషన్ చేతనవుతుందా, తెలంగాణ వారికి ప్రభుత్వాలు నడపడం కూడా వస్తుందా అని ఎద్దేవా చేసిన పరిస్థితులు మనం చాలా చూశాము. కానీ అలాంటి పరిస్థితి నుంచి అంటే అనుమానాల నీలినీడల నుంచి బయటపడి శరవేగంగా మొత్తం భారతదేశం అబ్బురపోయి చూసే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నంబర్ వన్ స్థానానికి వచ్చామంటే ఇది సామాన్యమైన విషయం కాదు. ఎందుకంటే పరిస్థితులు అన్ని చక్కగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆఖరి కిరణం, అప్పటి ముఖ్యమంత్రి స్థానంలో ఉండే వ్యక్తి తెలంగాణ ప్రజలను భయపెట్టేందుకు ప్రయత్నం చేసినా ఈ ప్రభుత్వం ఆ అనుమాలన్నింటిని పటాపంచలు చేసింది.

**7.10 రా.** మనం సాధించింది సామాన్య విషయం కాదు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్- డిఐపిపి, కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉంది. వారు అన్ని రాష్ట్రాల మధ్య సంస్కరణలు తీసుకురావాలని

మేక్ఇన్ ఇండియా క్యాంపేన్‌లో భాగంగా ప్రధానమంత్రి గారు ప్రపంచమంతంటా పర్యటించి భారతదేశంలో పెట్టుబడులు రావాలని చెబుతున్న విధంగానే, రాష్ట్రాలు పోటీపడినప్పుడు ఒక ఆరోగ్యకరమైన పోటీ వస్తే బాగుంటుందని వారు డ్యాష్‌బోర్డుని ఏర్పాటు చేసి రాష్ట్రాల మధ్యన ఒక ఆరోగ్యకరమైన పోటి ఏర్పడేలా చేశారు. ఆ క్రమంలో, ఆనాడు పాలసీ బాగుందనే ధీమాతో ఉన్నప్పటికీ, ఆపరేషన్స్ విషయంలో కొంత ఇబ్బంది జరిగి 13వ ర్యాంకు రావడం జరిగింది.

ఆరోజు గౌరవ ముఖ్యమంత్రిగారే చొరవతో నడుంబిగించి ఆదేశాలు ఇవ్వడంతో 22 శాఖలతో 66 సమావేశాలు ఏర్పాటు చేశాము,26 చట్టాలను సవరించి, 58 కొత్త జీ.ఒలు ఇచ్చాము,121 కొత్త డిపార్టుమెంట్‌సర్క్యులర్స్ ఇచ్చాము, 19 కొత్త పోర్టల్స్‌ని క్రియేట్ చేశాము, మొత్తం 113 ఆన్‌లైన్ సర్వీసులను ఏర్పాటు చేశాము. వీటన్నింటిని చేశామంటే ఏదో పేపర్ మీద చేస్తే సరిపోదు, ఇవన్నీ ఫంక్షనల్‌గా ఉన్నాయా, లేదా, సరిగ్గా పనిచేస్తున్నాయా లేదా అని చెక్ చేసే యంత్రాంగం కూడా వారికి ఉన్నది, ఇవన్నీ చేసిన తరువాత డిఐపిపి పరిక్షల్లో 98.78 శాతంతో 13వ స్థానం నుంచిఒకటవ స్థానానికి శరవేగంగా ఎగబాకి, గుజరాత్‌ని కూడా వెనక్కు నెట్టివేసింది తెలంగాణ రాష్ట్రమని గర్వంగా చెబుతున్నాను.

మన రాష్ట్రానికే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా మొదటి ర్యాంకు వచ్చిందని గీతారెడ్డి గారు చెప్పినట్లుగా వారికి కూడా రావడం సంతోషకరం. సహచర తెలుగు రాష్ట్రానికి వచ్చినందుకు ఎటువంటి ఇబ్బంది లేదు. కానీ, ఇది ఏవిధంగా ఉందంటే**, నకల్ మార్నేకోబి అకల్** చాహియే అనే ఒక సామెత ఉంది. వాళ్లు ఎంత తెలివి తక్కువ పని చేశారంటే, ఆంధ్ర ప్రదేశ్‌వారు మన వెబ్‌సైట్‌లోని లీగల్ సిస్టమ్స్ అనుమతులకి సంబంధించి తయారు చేసిన ఇంటర్ ఫేస్ విండోను యథాతథంగా, మన దాంట్లో టైప్ మిస్టేక్ ఉంటే దానిని కూడా అదేవిధంగా 100 శాతం కాపీ కొట్టారు. ఈ విషయమై కేంద్ర మంత్రి గారికి లేఖ రాశాను. అదే విధంగా ఆ సాఫ్ట్‌వేర్ సంస్థను నిలదీసి అడిగేసరికి...

(అంతరాయం)

సహచర తెలుగు రాష్ట్రం ఎలా ర్యాంకు తెచ్చుకున్నప్పటికీ ఇబ్బంది లేదు, definitely madam, we present from thirteenth to one, within a short span, కేవలం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించే కాకుండా, వారు చెప్పినట్లుగా సిసిఎమ్‌బి, ఎన్ఎన్ఐ, ఎన్‌జిఆర్ఐ, డిఆర్‌డిఎల్ మొదలైన సంస్థలు వచ్చాయనేది వాస్తవమే.

భారతదేశంలోనే తెలంగాణలోని హైదరాబాద్‌కు అనువైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయి, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో this was considered impregnable location, మన ప్రక్కనే ఉన్నటువంటి శత్రుదేశాలైన పాకిస్థాన్, చైనా ఇతర దేశాలు దీనిని శత్రుదుర్భేద్య ప్రాంతంగా చెప్పడం జరిగింది. స్వాతంత్ర్యానికి పూర్వమే డా.బి.ఆర్. అంబేద్కర్ గారు భారతదేశానికి రెండో రాజధాని అవ్వడానికి అన్ని హంగులు ఉన్న నగరం హైదరాబాద్ అని చెప్పడం జరిగింది. ఈనగరానికి ఉన్న వ్యూహాత్మక పరిస్థితుల దృష్ట్యా, ఆనాటి భారత ప్రభుత్వం ఇక్కడ పెద్ద మొత్తంలో సంస్థలు పెట్టారు. ఈరోజు బ్రహ్మాండంగా ఎమ్.ఎస్.ఎమ్.ఈ, ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీస్ వచ్చాయి. గీతారెడ్డి గారు ఈ పరిశ్రమలన్ని గతంలో వచ్చాయని చెప్పడం వాస్తవం, సంతోషకరం. సి.సి.ఎమ్.బి, ఐ.ఐ.సి.టి, సి.డి.ఎఫ్.డి మొదలైన 30 కి పైగా ల్యాబ్స్‌లో జరిగే రిసెర్చ్ కేవలం అకడామిక్‌గానే ఉండిపోయింది. దీని వల్ల మన పేద దేశంలోని సామాన్య ప్రజలకు ఫలితాలు పూర్తిగా అందడం లేదు. ఈ విధానాన్ని మార్చాలని రిసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ – రిచ్ పేరుతో ఒక కార్యక్రమాన్ని తీసుకొని నిన్నటి వరకు ఐఎస్‌బి డీన్‌గా పని చేసిన అజీత్‌రామ్‌లేకర్‌గారిని డైరక్టర్ జనరల్‌గా నియమించుకొని, రీసెర్చ్ ఇనిస్టిట్యూషన్సన్నింటిని ఇండస్ట్రీస్ కొల్లాబొరేషన్‌తో మార్కెట్ ఒరియంటెడ్ రీసెర్చ్ రావాలి. రిచ్ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం కూడా ఒక్కటే. Research should lead innovation, innovation should lead to further industrialization and industrialization should lead to further progress, further job creation, పరిశోధన నుంచి ఆవిష్కరణలవైపు అడుగేయాలి, ఆ ఆవిష్కరణల నుంచి కొత్తపారిశ్రామికీకరణ జరగాలి, ఆ పారిశ్రామికీకరణ నుంచి మనకు కొత్త సంపద సృష్టించబడి తద్వారా లక్షలాది ఉపాధి అవకాశాలు సృష్టించాలనే మంచి ఆలోచనతో రిచ్ అనే కాన్సెప్ట్‌ని తీసుకురావడం జరిగింది.

టిహబ్ మాదిరిగానే, ఈరిచ్ ద్వారా కూడా తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు తప్పకుండా ఆదర్శంగా నిలుస్తుందనే విశ్వాసం మాకు ఉంది. ఈరోజు తెలంగాణలో పారిశ్రామిక పురోగతిని అంకెల వారిగా వివరిస్తాను. గౌరవ ముఖ్యమంత్రి గారే స్వయంగా, ఒక స్పెషల్ టీంను, సీనియర్ ఐ.ఏ.ఎస్. శాంతి కుమారి గారిని వారి కార్యాలయంలో నియమించి టిఎస్ఐపాస్ అనుమతుల, పరిశ్రమలకు అనుమతులు ఇచ్చే విషయంలో, నేరుగా ముఖ్యమంత్రి గారే ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, పూర్తి స్థాయి యంత్రాంగాన్ని వారి కార్యాలయంలో నియమించడం వల్ల ఒక స్పెషల్ ఫోకస్ వచ్చింది. పరిశ్రమలను ఆకర్షించే విషయంలో మనం శరవేగంగా ముందుకు పోతున్నాము.

గౌరవసభ్యులు గ్రోత్ నెమ్మదించిందని అడిగిన విషయంలో కూడా వివరాలుతెలియజేయాల్సిన బాధ్యత నాపై ఉంది. 2001-02 నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే 2013-14 తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు, ఈ మిలీనియమ్‌లో ఇప్పటివరకు గడిచిన 14 సంవత్సరాల సరాసరిన తెలంగాణ ప్రాంతంలోని 10 జిల్లాల వివరాలను తెలియజేస్తున్నాను. ఈ విషయాలను గౌరవసభ్యురాలు గీతారెడ్డిగారికి మరియు ఇతర సభ్యులందరికి పంపిస్తాను.

తెలంగాణలోని 10 జిల్లాలో 2001 నుంచి 2014వరకు ప్రతిసంవత్సరం సరాసరి 2809 యూనిట్లు, 2868 కోట్ల రూపాయల పెట్టుబడులు, 46,200 ఉద్యోగాలు వచ్చాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014-2017వ సంవత్సరం మొన్నటి వరకు మన దగ్గర ఉన్న లెక్కల ప్రకారం, ప్రతి సంవత్సరం 4893 యూనిట్లు, రూ.7652 కోట్ల పెట్టుబడులు, 71,163 ఉద్యోగాలను సృష్టించడం జరుగుతోంది. ఆరోజు సంవత్సరానికి 2800 యూనిట్లు స్థాపించగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ సంఖ్య దాదాపు రెట్టింపు అయ్యింది, 4893 యూనిట్లు వస్తున్నాయి. గ్రోత్ నెమ్మదించిందని గౌరవసభ్యులు చెప్పిన విషయం సత్య దూరం. 3154 యూనిట్లు ఆపరేషనలైజేషన్ కాకుండా వివిధ దశల్లో ఉన్నాయి, వీటినీ కలుపుకుంటే మరో 37,299 కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించనున్నాము. Growth has been impressive and therefore, to day we are one of the recognized states in the country అని గౌరవ సభ్యులకు గుర్తు చేస్తున్నాను. మన రాష్ట్రంలో పారిశ్రామికీకరణను ప్రోత్సహించే దిశలో కొత్తగా జూన్2,2017 నుంచి బెస్ట్ పర్‌ఫార్మింగ్ ఇండస్ట్రీస్‌కి అవార్డులు కూడా ఇవ్వబోతున్నాము, they are the biggest ambassadors, వారిని ప్రోత్సహించే క్రమంలో ఆ కార్యక్రమాన్ని చేయబోతున్నాము. సిక్ అవుతున్న స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ గురించి ఏరకమైన చర్యలు తీసుకుంటున్నారని చాలా మంది సభ్యులు అడిగారు. కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ స్థాయిలో తెలంగాణ స్టేట్ ఎస్ఎమ్ఈ ఫెసిలిటేషన్ కౌన్సిల్ అనే సంస్థను ఏర్పాటు చేశాము. బ్యాంకులు ఎస్ఎమ్ఈ ల విషయంలో దుర్మార్గంగ ప్రవరిస్తున్నాయి. ఈ విషయం చాలా బాధాకరం, కేవలం మాటల్లోనే చెప్పకుండా,

**7.20 రా.** ఆర్.బి.ఐ. గవర్నర్ రఘురామ్ రాజన్ గారు ఉన్నప్పుడు నేను స్వయంగా వారిని కలిసి ఎస్.ఎల్.బి.సి. డేటాను వారికి నివేదించాను. బ్యాంకుల వాళ్లు చాలా దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారు. ఆర్.బి.ఐ. ఇచ్చినగైడ్‌లైన్స్ కూడా పాటించడంలేదు. దయచేసి మీరు వారిని నియంత్రించండని చెప్పాను. సర్ఫేస్ యాక్ట్‌ను ఇష్టారీతిన ఇన్‌వోక్ చేస్తున్నారు. సర్ఫేస్ యాక్ట్ ప్రకారం చిన్న పారిశ్రామికవేత్త మూడు నెలల వరకు డబ్బులు కట్టకపోతే టెక్నో ఎకనామికల్ వయబిలిటీ స్టడీ చేయాలి. ఆ విధంగా స్టడీ చేయాలన్న సోయ కూడా లేకుండా వారి ఇష్టా రీతిని సర్ఫేస్ యాక్టును ఇన్‌వోగ్ చేయడం, నాన్ పర్‌ఫెక్ట్ ఎసెట్ క్రింద కుప్పకూలే విధంగా, ఎంప్లాయీస్ రోడ్డున పడే విధంగా బ్యాంకులు చాలా దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నాయని ఆర్.బి.ఐ. గవర్నర్ గారికి మూడు ఉత్తరాలు ఇచ్చి వచ్చాను. దురదృష్టమేమంటే రఘురామ్ రాజన్ గారు మారిపోయారు, కొత్తగా పటేల్‌గారు వచ్చారు. తప్పకుండా తెలంగాణ ప్రభుత్వం తరపున మళ్లీ వెళ్లి ఇష్టారీతిన బ్యాంకుల వారు చేయకుండా వారిని నియంత్రించడని చెప్పడానికి వారిని కూడా కలుస్తాను. నన్ను కలవడానికి వచ్చిన మొట్టమొదటి రాష్ట్రపరిశ్రమల శాఖ మంత్రి మీరు మాత్రమే అని రఘురామ్ రాజన్ గారు నాతో చెప్పారు. నేను కూడా ఒక్క తెలంగాణ గురించి మాత్రమే వారిని అడగలేదు. దేశం మొత్తం మీద ఇదే పరిస్థితి ఉందని నేను వారికి చెప్పాను. ఎస్.ఎమ్.ఇ. ఫెసిలిటేషన్ కౌన్సిల్‌ని ఏర్పాటు చేసి ఎక్కడెక్కడ టెక్నో వయబిటీ స్టడీస్ జరగని చోట ఆ పరిశ్రమల విషయం మా దృష్టికి వచ్చినప్పుడు 266 కేసులు మేము టేకప్ చేశాము. బ్యాంకు అధికారులను పిలిచి, కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఆఫీసులో కూర్చోబెట్టి, 120 కేసులను అక్కడికక్కడే సామరస్యంగా పరిష్కారం చేసి బ్యాంకులను ఒప్పించాము. మరొక 144 కేసులు ప్రోసెస్‌లో ఉన్నాయి. వాటిని కూడా తప్పకుండా పరిష్కరిస్తాము. ఈ ప్రక్రియ ఒకవైపు కొనసాగుతూ ఉండగానే తెలంగాణ ప్రభుత్వం ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ పేరిట మరో కొత్త కార్యక్రమాన్ని చేపడుతున్నాము. సాధారణంగా మనుషులకు జబ్బు వస్తే ఆసుపత్రులు ఉంటాయి. అదే విధంగా పరిశ్రమలు సిక్ అయినప్పుడు వాటిని కూడా బాగు పరచే విధంగా ఒక కొత్త సంస్థను ఏర్పాటు చేస్తున్నాము. ఆ సంస్థకు రూ.100కోట్ల మూల నిధిని ఇచ్చి సిక్ అవుతున్న, ఇన్‌సిపియంట్ యూనిట్స్‌ని వెంటనే రివైవ్ చేసే కార్యక్రమం చేపట్టబోతున్నాము.

సిక్ యూనిట్‌ల గురించి ఏం చేస్తున్నారని గౌరవ సభ్యులు అడిగారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సిక్ అయిన ప్రముఖ పరిశ్రమలు రామగుండం ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కలిసి ఆ యూనిట్‌ను రివైవ్ చేయడం ద్వారా పనులు జరుగుతున్నాయి. రాష్ట్రప్రభుత్వ పరంగా ఈక్విటీ తీసుకుని మనం కూడా పెట్టుబడి పెట్టాము. ఆదిలాబాదులో మా మంత్రి జోగు రామన్న గారు, నేను కలిసి కేంద్రమంత్రి అనంత్ గీతా గారిని కలిసాము. మొన్నటికిమొన్న నితిన్ గడ్కరీ గారిని కలిశాము. సిమెంట్ కార్పొరేషన్

ఆఫ్ ఇండియా యూనిట్‌లో మూడు వేల మంది రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. ఆర్.ఎఫ్.సి.ఎల్. తెరిపించిన రీతినే అవలంభించి అవసరమైతే రాష్ట్రప్రభుత్వ పక్షాన పెట్టుబడులు పెట్టి, కొత్తపరిశ్రమలకు ఇచ్చే ఇన్సెంటీవ్స్‌ను ఆ యూనిట్‌కి కూడా ఇచ్చి కాపాడతామని లిఖిత పూర్వకంగా అక్కడ ఇచ్చి వచ్చాము. సిర్పూర్ పేపర్ మిల్ విషయంలో ఎమ్.ఎల్.ఏ. కోనేరు కోనప్ప గారు శాసన సభ్యుడైన నాటి నుండి నేటి వరకు కాలికి కట్టుకుని తిరుగుతున్నారు. ఈ 33 నెలల నుండి ఆయన కనబడితే మాకు భయమౌతుంది. ఆయన కనబడితే చాలు సిర్పూర్ పేపర్ మిల్ గురించి తప్ప మరొకటి అడగరు. ఇప్పటికి ఒక 50 సార్లైనా ఈ విషయాన్ని నివేదించారు. ఇప్పటికే నాలుగు అంతర్జాతీయ కంపెనీలతో చర్చలు ప్రారంభించాము. అప్పల్, ఐ.టి.సి. నేను, అటవీ శాఖా మంత్రి గారు కలిసి ఆరు ప్రముఖ కంపెనీలతోను, బ్యాంకర్లతోను ఒక సమావేశం ఏర్పాటు చేసి దానిని రివైజ్ చేసే గట్టి ప్రయత్నం చేస్తున్నాము. ఈ సభ ద్వారా సిర్పూర్ కార్మికులకు, ప్రజలకు మాట ఇవ్వదలచుకున్నాను. సిర్పూర్ పేపర్ మిల్ తెరిపించే విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారి కమిట్‌మెంట్ ఎంతగా ఉంది అంటే ఒక కొత్త పరిశ్రమ పెట్టినప్పుడు ఏ రాయితీ ఇస్తున్నామో ఆ సంస్థను పునరుద్ధరించే విషయంలో చిత్తశుద్ధితో అన్ని రాయితీలు ప్రతీ అణా పైసాతో సహా చెల్లిస్తామని తమరి ద్వారా సిర్పూర్ ప్రజలకు తెలియజేస్తున్నాను.

"బిల్ట్" విషయంలో గౌరవ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు నాయక్ గారు, చందూలాల్ గారు చాలా సందర్భాలో ఈ సంస్థను రివైవ్ చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారిని కలిసారు. ఆ సంస్థ యాజమాన్యం కోరిక మేరకు 14.12.2015 నాడు జీ.ఓ.నం.91ని ఇచ్చి రూ. 30 కోట్ల నిధిని వెంటనే ప్రకటించాము. ఆ యాజమాన్యం చేస్తున్న ప్రస్తుతం ఉత్పత్తికి మార్కెట్‌లో డిమాండ్ లేదు. కాలానుగుణంగా వచ్చిన మార్పుల వలన వారి ఉత్పత్తికి డిమాండ్ లేకుండా ఒక సహజమైన ఇబ్బంది తప్ప మరొకటి కాదనే వియయాన్ని గౌరవ సభ్యులు గుర్తించాలని తెలుపుతూ, ప్రభుత్వం చిత్తశుద్ధితో తన ప్రయత్నాన్ని తాను చేస్తోంది. యాజమాన్యానికి ఇన్ని ప్రోత్సాహకాలు ఇచ్చినప్పటికీ ముందుకు రావడం లేదు కాబట్టి, ప్రత్యామ్నాయంగా ఏం చేయాలనే విషయంలో మా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఔటర్ రింగ్ రోడ్డు వెలుపలనే పారిశ్రామికీకరణను ప్రోత్సహించమని చెప్పారు. కొత్త పరిశ్రమలను రిసోర్స్ మ్యాపింగ్ చేసి మరీ ఆహ్వానిస్తున్నాము. ఏ జిల్లాలో ఏ వనరులు ఉన్నాయి, ఎక్కడ ఏ పరిశ్రమ పెడితే బ్రహ్మాండంగా ముందుకు పోయే ఆస్కారం ఉంది అనే దిశగా ముందుకు పోతున్నాము. వెనుక బడిన జిల్లాల్లో పరిశ్రమలు పెట్టినట్లైతే ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తారు. ఆ దిశగా మేముకూడా ఆలోచిస్తున్నాము. వెనుకబడ్డ తెలంగాణ జిల్లాల్లో జి.ఎస్.టి.పి. ఫెరామీటర్‌లో వెనుకబడ్డ జిల్లాను గుర్తించి అక్కడ పరిశ్రమలు నెలకొల్పడానికి ఎవరు ముందుకు వచ్చినా ప్రత్యేకమైన రాయితీలు ఇవ్వడానికి ఒక ప్రణాళిక రూపొందిస్తున్నాము. హైదరాబాదు మహా నగరాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో మొన్న ఢిల్లీలో ఏర్పడిన ఇక్కడ ఏర్పడకూడదనే ఉద్దేశంతో హైదరాబాదులోని కాలుష్య కారక పరిశ్రమలు కుత్బుల్లాపూర్ శాసన సభ్యుడు మా ప్రాంతంలో విపరీతమైన కాలుష్యం ఉంది పరిశ్రమలను వేరే ప్రాంతాలకు తరలించండని చెప్తూ ఉంటారు. మొత్తం స్టడీ చేస్తే జీ.ఓ.నం.20 ప్రకారం హైదరాబాదు మహా నగరంలో రెడ్ క్యాటగిరీ పరిశ్రమలు, ఆరెంజ్ క్యాటగిరీ పరిశ్రమలు 1,140 ఉన్నాయి. వీటన్నింటినీ దశల వారీగా నగరం వెలుపలికి తరలించాలనే నిర్ణయం తీసుకున్నాము. ఇప్పటికే ఎనిమిది స్థలాలను గుర్తించాము. అక్కడికి ఈ పరిశ్రమలన్నింటినీ తరలిస్తామని తెలియజేస్తున్నాను. ఇక్కడ ఉన్న కాలుష్యాన్ని తీసుకెళ్లి అక్కడ పెట్టడం ఉద్దేశం కాకుండా అక్కడ అఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసి తదనంతరం పరిశ్రమల వారిని అక్కడికి వెళ్లమని చెప్తున్నాము. నగరం వెలుపల ఉన్న పరిశ్రమలకు చుట్టు ప్రక్కల పరిశ్రమల్లో పని చేస్తున్న వారికి నివాసాలు ఏర్పాటు చేయడానికి సుముఖంగా ఉన్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గతంలో జరిగిన విచ్చలవిడి భూకేటాయింపుల విషయంలో చాలా సీరియస్‌గా వ్యవహరించాము. గతంలో జరిగిన కేటాయింపులకు సంబంధించి చాలా సీరియస్‌గా ఆ భూములను తిరిగి తీసుకున్నాము. లెక్కలు చూడాల్సి వస్తే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందు 1995 సంవత్సరం నుండి 2004వ సంవత్సరం వరకు 2,435ఎకరాల స్థలాన్ని 1799 యూనిట్ల కోసం కేటాయించారు. మే, 2004 నుండి మార్చి 2014 వరకు 2993 యూనిట్ల కోసం 7787ఎకరాలు కేటాయించారు. భూమి అన్నది ప్రజలకు సంబంధించిన సంపద కాబట్టి, విచ్చలవిడిగా కేటాయించడమనేది మంచిది కాదనే ఉద్దేశంతో ఒకవైపు పారిశ్రామికీకరణను ప్రోత్సహిస్తూనే, ఏ పరిశ్రమలైతే అవసరమో వాటిని మాత్రమే ప్రోత్సహిస్తూ, 397.51 ఎకరాలను ఇప్పటికే కేటాయించాము.

7.30 రా. చాలా అగ్రెసీవ్‌గా, సీరియస్‌గా, గతంలో కేటాయించిన భూముల్లో ఆపరేషనలైజ్ కానివి, వినియోగంలోనికి రానటువంటి వాటిని స్వాధీనం చేసుకున్నాము. గతంలో 984 యూనిట్లకు, 1975ఎకరాలు కేటాయింపులు ఇచ్చారు. వారందరికీ పరిశ్రమలు ప్రారంభిస్తారా, లేక కేటాయించిన భూమిని వెనక్కి తీసుకోమంటారా అని నోటీసులు ఇవ్వడం జరిగింది. అందులో ఈ విషయానికి కొంతమంది స్పందించారు, కొంతమంది స్పందించలేదు. దానికి అనుగుణంగా 2004, మే నెల నుంచి 2014, మే నెల వరకు, 216 ఎకరాలు మీరు వెనక్కి తీసుకుంటే, మేము ఈ జూన్ 2014వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు 790ఎకరాలు ప్రజల సొమ్ము ప్రజలకు చెందే విధంగా వెనక్కి తీసుకున్నామని తెలియజేస్తున్నాను. అంటే, ఈ ప్రభుత్వం పరిశ్రమలకు పెద్ద పీట వేసే క్రమంలో, పరిశ్రమలను ముందుకు తీసుకువెళ్లేందుకు రాయితీలు ఇస్తూ, మరోవైపు ప్రజల ప్రయోజనాల విషయంలో రాజీపడలేదనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యురాలు గీతారెడ్డి గారు హైదరాబాద్ ఫార్మాసిటీ గురించి మాట్లాడుతూ, Bulk drugs and Chemicals కి క్యాపిటల్‌గా ఉన్నామన్నారు. ఆ మాట వాస్తవం అధ్యక్షా. Bulk drugs and Chemicalsలో కానీ, formulations లో కానీ, life sciences లో కానీ, vaccines లో కానీ, హైదరాబాద్ డెఫినెట్‌గా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటే కూడా ముందంజలో వున్నాము. అదే విధంగా Bulk drugs Capital of India అని కూడా చెప్పవచ్చు. Bulk drugs కానీ, Chemicals కానీ, Bio-tech కానీ, Bio-pharma కానీ, pharmaceuticals కానీ, ఈ కంపెనీలన్నీ కూడా పెద్ద ఎత్తున మన ప్రాంతానికి రావాలని, అదే విధంగా మనకున్న అనుకూలతలను strategic advantagesని ఇంకా ముందుకు తీసుకువెళ్లి, పెద్ద ఎత్తున ఉపాధిని నెలకొల్పాలన్న ఉద్దేశంతో, అంతర్జాతీయ ప్రమాణాలతో చైనాలో Suchov Industrial Parkలో జరిగిన డెలిగేషన్‌లో ముఖ్యమంత్రిగారితో మంత్రి జగదీష్ రెడ్డిగారు, స్వయంగా వెళ్లి అక్కడి పరిస్థితులను చూసి వచ్చారు. 70 వేల ఎకరాల స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఒక అద్భుతమైన పార్క్ నిర్మాణం చేశారు. అటువంటి పార్క్ భారతదేశంలో కానీ, ఏసియాలో కానీ, మొత్తం ఫార్మా సిటీ అంటే, హైదరాబాద్ అనే అడ్రస్ ఉండాలన్న ఉద్దేశంతో, ఇక్కడ గల strategic advantage ని కొనసాగించాలన్న ఉద్దేశంతో, ముచ్చెర్ల వద్ద ఫార్మా సిటీ కార్యక్రమం కోసం దాదాపు 5,800 ప్లస్ ఎకరాల భూమిని సేకరించాము. మిగిలిన కార్యక్రమం కోసం అక్కడ గల ప్రజల్ని, ఒప్పించి, మెప్పించి వారికి దీని వల్ల వచ్చే లాభాలను వివరిస్తాము. అదే విధంగా ఏ పరిశ్రమలనైతే షిఫ్ట్ చేస్తున్నామో, zero effluent discharge ఉండే విధంగా, అక్కడ నివసించే ప్రజలకు కాలుష్యం విషయంలో అనుమానం కానీ, సంకోచం కానీ లేకుండా, మాపై కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే విధంగా zero liquid discharge facility ని అంతర్జాతీయ ప్రమాణాలతో, అంతర్జాతీయ సంస్థలతో ప్లానింగ్ చేయించి, ఒక లక్షమందికి ప్రత్యక్షంగా, రెండు లక్షలమందికి పరోక్షంగా ఉపాధావకాశాలు వెనుకబడ్డ పాలమూరు, రంగారెడ్డి జిల్లాల్లో కల్పించే విధంగా మంచి కార్యక్రమాన్ని తీసుకుని, దానికనుగుణంగానే ముందుకు వెళుతున్నాము.

అదే విధంగా కొత్త initiates ను చాలా తీసుకున్నాము. Specific verticals, medical devices park సంగారెడ్డిలోని సుల్తాన్‌పూర్ దగ్గర ప్రారంభించబోతున్నాము. తుమ్మల నాగేశ్వర రావు గారు ఖమ్మం జిల్లాలో పారిశ్రామీకరణ జరగాలని కోరిన విధంగా, అదే విధంగా వెంకటరావు గారు సత్తుపల్లి నియోజకవర్గ వాస్తవ్యులు వారు కూడా పారిశ్రామికీకరణ కోసం డిమాండ్ చేశారు. వారి కోరికకు అనుగుణంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో బుగ్గపాడులో ఫుడ్ పార్క్‌ను ప్రారంభించాము. అక్కడ మూడు యూనిట్లు ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి. తప్పకుండా రాబోయే ఆరు నుంచి తొమ్మిది నెలల్లో ఆపరేషనలైజ్ అవుతాయని తెలియజేస్తున్నాను. ఫుడ్ పార్క్‌ని నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కూడా తొందరలోనే ఏర్పాటు చేయబోతున్నామని తెలియజేస్తున్నాను. నిజామాబాద్ జిల్లాలో బాల్కొండ ప్రాంతంలో ప్రశాంత్‌రెడ్డి గారి విజ్ఞప్తి మేరకు, ముఖ్యమంత్రి గారు ఒక స్పైస్ పార్క్ కోసం అనుమతిచ్చారు. దానిని కూడా తొందరలోనే ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను.

ప్లాస్టిక్ ఉత్పత్తుల డిమాండ్‌ను దృష్టిలో వుంచుకుని, ఒక ప్లాస్టిక్ పార్క్‌ను రంగారెడ్డి జిల్లాలో ప్రతిపాదిస్తున్నాము. దానిని తొందరలో ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఒక ఆటో పార్క్‌లకు సంబంధించి, ఒకటి రామగుండంలో ఆటోనగర్‌ని 20వ తేదీనాడు, ఎల్లుండి ప్రారంభించుకుంటున్నాము. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో మరొక దానిని ప్రారంభం చేసుకోబోతున్నాము. మానకొండూరు నియోజక వర్గంలోని బెజ్జంకి మండలంలో ఒక గ్రనైట్ క్లస్టర్‌ని కూడా ఏర్పాటు చేసుకుని, తొందర్లోనే ప్రారంభించుకోబోతున్నాము.

ఎయిరోస్పేస్ విషయంలో, గతంలో ఉన్న Adibatla SEZ కానీ, G.M.R కానీ, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు కిషన్ రెడ్డి గారి విజ్ఞప్తి

మేరకు, అక్కడ ఒక్క కొత్త పార్కును ప్రతిపాదిస్తున్నాము. హైదరాబాద్ ప్రాంతానికి గల అనుకూలతల దృష్ట్యా Aerospace, Defence రంగంలో భారత ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ కూడా బాగా ఉంది. కనుక ఈ మూడు రంగాల్లో పెట్టుబడులు పెద్ద ఎత్తున ఆహ్వానించి ప్రారంభించబోతున్నామని తెలియజేస్తున్నాను. ఈ రకంగా పరిశ్రమల విషయంలో చురుకుగా, ఉత్సాహంగా ముందుకు పోతున్నాము. వృద్ధి రేటు కూడా చాలా బాగుంది.

పరిశ్రమల్లో భారతదేశ వ్యాప్తంగా చూసినట్లైతే, మన కున్న ప్రయారిటీ సెక్టార్ Handlooms and Textiles విషయంలో, భారతదేశంలో మొత్తంలో వ్యవసాయం తరువాత చేనేత మరియు జౌళి రంగం అంతమందికి ఉపాధి కల్పిస్తున్నదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. కనుక ఈ రంగంలో అపారమైన ఉపాధి అవకాశాలు సృష్టించే అవకాశం ఉంది. కనుక ముఖ్యమంత్రి గారి సూచన మేరకు పద్మశాలి సోదరులు నేర్చుకున్న స్కిల్స్ కలిగిన వారందరికీ ఊతం అందించే విధంగా, ఉపాధి భద్రత కల్పించే విధంగా, తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా చరిత్రలో ఏనాడు లేని విధంగా ఈ బడ్జెట్‌లో రూ.1200కోట్లు పైచిలుకు కేటాయించిందని గర్వంగా తెలియజేసున్నాను.

(టి.ఆర్.ఎస్.సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

గతంలో చేనేత జౌళి శాఖకు సంబంధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు 2004 నుంచి 2014 వరకు తెలుపుతున్నాను. 2004-05 సంవత్సరంలో రూ. 50 కోట్ల, 69 లక్షలు, 2005-06 సంవత్సరంలో 76 కోట్ల, 85 లక్షలు, 2006-07 సంవత్సరంలో 99.52కోట్లు, 2007-08 సంవత్సరంలో రూ. 150 కోట్లు, ఈ రకంగా చెప్పుకుంటూ పోతే, ఏనాడు రెండు వందల కోట్ల రూపాయలు దాటని పరిస్థితి ఉంది. కానీ, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి కమిట్‌మెంట్‌కి అనుగుణంగా, తెలంగాణలోని నేత, జౌళి రంగంలో ఉన్న సోదరులందరి ఆశయాలకు అనుగుణంగా రూ.1200 కోట్లు పైచిలుకు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రి గారికి దక్కుతుందని తెలియజేస్తున్నాను.

(టి.ఆర్.ఎస్.సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

ఇందులో రూ.1283 కోట్లకు గాను చేనేత శాఖకు వేరుగా, జౌళి శాఖకి వేరుగా కేటాయించాము. ఎందుకంటే మంత్రి గారి నియోజకవర్గమైన సిరిసిల్లలో పవర్‌లూమ్ ఉన్నందున, బడ్జెట్ అంతా తీసుకువెళతారేమోనన్న అనుమానం చేనేత సోదరుల్లో ఉంది. కనుక వారి అనుమానాలను నివృత్తి చేయడానికి ఈ విషయాలను తెలియజేస్తున్నాను. చేనేత రంగానికి సంబంధించిన సరైన గణాంకాలు మన వద్ద సరిగా లేవు. రాష్ట్రంలో ఎన్ని మగ్గాలున్నాయి అనే విషయంలో మా శాఖ వద్ద సరైన సమాచారం లేకపోవడం చాలా దురదృష్టం. కనుక ఈ విషయం కోసం కార్వి అనే సంస్థను నియమించి ప్రతి మగ్గానికి కూడా ఒక్క డిజిటల్ కోడ్‌ను ఇచ్చి, నెలరోజులపాటు ఒక సర్వేని చేశాము. తెలంగాణలోని 31 జిల్లాల్లో, 17 వేల చేనేత మగ్గాలు ఉన్నాయి. 50 వేల పవర్ లూమ్స్ ఉన్నాయి. చేనేత వారికి చేయూత ఎక్కువ ఇవ్వాలన్న ఉద్దేశంతో రూ. 1283 కోట్లలో, రూ. 401 కోటి, 75 లక్షలు ప్రత్యేకంగా చేనేత కార్మికులకు మాత్రమే కేటాయిస్తున్నామని తెలియజేస్తున్నాను.

చరిత్రలో ఏనాడు లేని విధంగా చేనేత కార్మికుల కోసం, వారు కొనే నూలు రసాయనాలు, దారం కోసం, 50 శాతం సబ్సిడీతో, వంద కోట్ల రూపాయలను కేటాయిస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి, ఉపాధి భద్రతా, మార్కెటింగ్ భద్రత కల్పించడానికి రూ. 147 కోట్లు కేటాయించాము. నేత కార్మికులు చేస్తున్న 8 శాతం త్రిఫ్ట్‌ను డబుల్ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ కాంట్రిబ్యూషన్‌ను యాడ్ చేస్తూ 16 శాతానికి పెంచుతూ, రూ. 60 కోట్లు అందుకు ప్రతిపాదించాము. అదే విధంగా ప్రత్యామ్నాయ ఉపాధి కోసం అంటే, ఈ వృత్తిలో ఉండదలచుకోలేదనే వారికోసం, అదే విధంగా వేరే వృత్తి చేసుకోడానికి ప్రభుత్వం చేయూతనివ్వాలంటే, దానికోసం రూ. 40 కోట్లు కేటాయించామని తెలియజేస్తున్నాను.

వీటితోపాటు వ్యక్తిగత రుణ మాఫీ కోసం ఒక అంచనా వేసి, బ్యాంకులతో మాట్లాడి, రూ. 15 కోట్లు కేటాయించాము. అదే విధంగా బ్రాండ్‌కి ప్రచారం కలిగించడం కోసం రూ. 10 కోట్లు కేటాయించాము. గత శాసనసభ సమావేశాల్లో ప్రతి ఒక్కరికీ చేనేత వస్త్రాలను నేను పంపాను, అదే విధంగా ప్రతి సోమవారం విధిగా చేనేత వస్త్రాలను ధరించాలని విజ్ఞప్తి చేసిన మేరకు, జిల్లా కలెక్టర్లు, ప్రభుత్వ ఉద్యోగులు అందరూ సహకరిస్తున్నారు. కానీ, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు దయచేసి ఈ విషయంలో అందరూ సహకరించి ప్రతి ఒక్కరు, ఇతరులకు ప్రేరణగా నిలిచే విధంగా ముందుకు రావాలని కోరుతున్నాను.

పవర్ లూమ్స్‌కి కార్మికులకు సంబంధించి, నేను ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గం, ఒకనాడు మంచి సిరిసాలగా ఉన్న ప్రాంతం సుసైడ్స్ జరిగినందున unpopular గా, infamous గా పత్రికల్లోకి ఎక్కిన పరిస్థితి ఉంది. కనుక వారి సమస్యను శాశ్వతంగా

పరిష్కరించాలన్న ఉద్దేశంతో, మరియు ఒకమానవీయ కోణంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ బడ్జెట్‌లో 8వందల, 63కోట్ల రూపాయలు పవర్‌లూమ్ కార్మికుల కోసం కేటాయించడం జరిగింది.

7.40 రా. పవర్‌లూమ్స్ అప్‌గ్రేడేషన్ కోసం, మాడ్రనైజేషన్ కోసం రూ. 297 కోట్లు, సబ్సిడి ద్వారా ల్యాండ్ ఇవ్వడం కోసం రూ.145కోట్లు కేటాయించారు. పేదవారికి రంజాన్‌కు కొత్త బట్టలు ఇస్తున్నాము, క్రిస్‌మస్‌కు కొత్త బట్టలు ఇస్తున్నాము. రాబోయో బతుకమ్మ, దసరా నుంచి పేదవాళ్లకు బట్టలు పంపిణి చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. 65లక్షల కుటుంబాల కోసం రూ.160 కోట్ల రూపాయలను ఇందులోనే కేటాయించుకున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక అపారెల్ పార్క్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు దాని కోసం 30 కోట్లు కేటాయించారు. మొత్తంగా మరమొగ్గాల కార్మికుల థ్రిఫ్ట్ కోసం రూ.15 కోట్లు కేటాయించారు. విద్యార్థులకు కావల్సిన స్కూల్ యూనిఫామ్స్ మనమే కొనుగోలు చేస్తున్నాము. ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించే బెడ్‌షీట్లు, వస్త్రాలు, ఏది కొన్నా వాటిని చేనేత మరియు పవర్‌లూమ్స్ సొసైటీల నుంచి కార్మికుల నుంచి కొనాలనే ఒక ప్రయత్నం చేస్తున్నాము. గతంలో 5.65 కోట్ల రూపాయలు వ్యక్తిగత ఋణాలు పవర్‌లూమ్ కార్మికులకు మాఫీ చేశాము. దానితోపాటు అప్‌గ్రేడేషన్ విషయంలో 25 కోట్ల రూపాయల పైచిలుకు ఖర్చు పెట్టాము. సిరిసిల్లలో ఉండే టెక్స్‌టైల్ పార్క్‌కు సంబంధించి రూ. 7 కోట్లు వారికి కూడా సబ్సిడి క్రింద ఇచ్చాము. చెప్పుకుంటూ పోతే ఇంకా చాలా ఉన్నాయి. ఈ రకంగా చేనేత రంగానికి జౌళి రంగానికి పెద్దపీఠ వేస్తున్నాము.

ముఖ్యంగా వరంగల్ జిల్లా యొక్క దశ తిరిగే విధంగా రూపురేఖలు మార్చే విధంగా మన ముఖ్యమంత్రిగారి ఆలోచనకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాము. తెలంగాణలో 60 లక్షల బేళ్ల కాటన్ ఉత్పత్తి అవుతుంది. ప్రపంచం మొత్తంలోనే అత్యంత ఎక్కువ పత్తిని పండిస్తున్న దేశం భారతదేశం. దురదృష్టం ఏమంటే అత్యధిక మొత్తంలో కాటన్ పండిస్తున్నప్పటికి, మన రైతన్నలు కష్టపడుతున్నప్పటికి, భారతదేశంలో ఉత్పత్తి అవుతున్న వస్త్రాలు చూస్తే, కేవలం ప్రపంచ మొత్తంగా 3.86 శాతం మాత్రమే. మన కంటే చిన్నదైన బంగ్లాదేశ్ ఈ రోజు దాదాపు 10 శాతం వరకు ప్రపంచానికి సంబంధించి టెక్స్‌టైల్ ఉత్పత్తి చేస్తున్నది. కాబట్టి టెక్స్‌టైల్ రంగానికి ఊతం ఇవ్వాలి. Make in India అంటున్నాము. ఇక్కడ మన వస్త్రాలు మనమే తయారు చేసే పరిస్థితి లేదు. ఆ ఉద్దేశంతోనే ఈ పరిశ్రమకు ఊతం ఇవ్వాలనే ఉద్దేశంతో ఫామ్ టు ఫ్యాషన్, ఫైబర్ టు ఫ్యాబ్రిక్ అనే ఒక కాన్సెప్ట్‌తో ముందుకుపోతున్నాము. 60 లక్షల బేళ్ల కాటన్ ఉత్పత్తి అవుతున్నదో, అందులో పది లక్షల బేళ్ల కాటన్ మాత్రమే తెలంగాణలో మనం వినియోగించుకుంటున్నాము. మిగతా 50 లక్షల బేళ్ల కాటన్ గుజరాత్‌కి, తమిళనాడు, కర్ణాటకకు పంపిస్తున్నాము.

మొన్న సౌత్ ఇండియా మిల్స్ అసోసియేషన్ వాళ్లు ఇక్కడకు వచ్చారు. వాళ్లు ఏమన్నారంటే ఒకప్పుడు గుజరాత్ కాటన్ క్వాలిటీలో దేశంలో టాప్‌లో ఉండేది. కానీ, ప్రస్తుతం టాప్ మోస్ట్ క్వాలిటిగా తెలంగాణ కాటన్ ఉందని వాళ్లు చెబుతున్నారు. అందుకే పత్తిరైతులు ఉత్పత్తి చేస్తున్న పత్తిని కొనుగోలు చేసి అటు జిన్నింగ్ మిల్స్‌కు, స్పిన్నింగ్ మిల్స్‌కు, బట్ట ఉత్పత్తికి, అపారెల్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు ఊతం ఇవ్వాలనే ఉద్దేశంతో బ్రహ్మాండంగా మనం వరంగల్ జిల్లాలోని గీసుకొండ వుండలం శాయంపేట గ్రావుంలో పార్క్‌ను ఏర్పాటు చేసుకోబోతున్నాము. గౌరవ శాసనసభ్యులు ధర్మారెడ్డిగారు స్థల సేకరణ విషయంలో చాలా శ్రమ పడ్డారు. గౌరవ ఉపముఖ్యమంత్రిగారు ఈ విషయంలో ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారు. మొదటి దశ పార్క్ నిర్మాణం కోసం స్థలం సేకరించాము. వచ్చే నెలలో గౌరవ ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా అక్కడ శంకుస్థాపన కార్యక్రమం చేయబోతున్నాము. శంకుస్థాపన చేసిననాడే 10 నుంచి 15 యూనిట్ల కోసం సంసిద్ధత వ్యక్తం చేసిన వారికి ల్యాండ్ అలాట్‌మెంట్ చేయబోతున్నామని తెలియజేస్తున్నాను. ఈ మోగా టెక్స్‌టైల్ పార్క్ పూర్తి స్థాయిలో వినియోగంలోకి వచ్చేసరికి లక్షా పదమూడు వేల మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు వస్తాయని మేము అంచనా వేస్తున్నాము. ఈ రకంగా చేనేత మరియు జౌళి శాఖకు సంబంధించి ముందుకు పోతున్నాము.

మైనింగ్ విషయానికి వస్తే తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ రకమైన సంస్కరణలు తీసుకున్నాము. ఒక్కమాటలో చెప్పాలంటే గతంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి ఆదాయమే రాకపోయేది. ఇసుక అంటే కాంట్రాక్టర్లు, కొంత మంది నాయకులు, కొంత మంది లీడర్లు, ఎక్కడిక్కడ పంచుకోవడం తప్ప ప్రభుత్వానికి ఆదాయం వచ్చిన పరిస్థితి లేదు. ఈ లెక్కను సాధికారంగా చెబుతున్నాను. నేను ఆషామాషిగా చెప్పడం లేదు. 2007-2008 సంవత్సరం ప్రభుత్వానికి ఇసుక ద్వారా సమకూరిన ఆదాయం కేవలం రూ. 96 లక్షలు మాత్రమే. 2008-2009వ సంవత్సరంలో ప్రభుత్వానికి ఇసుక ద్వారా సమకూరిన ఆదాయం ఎనిమిది కోట్ల నలభై ఒక్క లక్షలు మాత్రమే. 2009-2010వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఆనాడు ఇసుక

ద్వారా సమకూర్చుకున్నది కేవలం రూ.1.95 కోట్లు మాత్రమే. 2011-2012 సంవత్సరంలో మీరు కాంట్రాక్టర్లకు ఆక్షన్ చేసి మరీ ఇచ్చారు. ఆ కాంట్రాక్టర్లు ఇసుకను ఎటు తీసుకొని పోయారు ఏమి చేశారు, ప్రభుత్వానికి ఆదాయం వస్తుందా, ఖజానాకు ఆదాయం వస్తుందా, ప్రజల సొమ్ము ప్రజలకు చేరుతుందా ,కాంట్రాక్టర్లకు పోతుందా, నాయకుల చేతుల్లోకి పోతుందా అని ఏనాడు పట్టించుకోలేదు. అందుకే ఈ పరిస్థితి వచ్చింది.

(కొంత మంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు పెద్దలు, మంత్రులుగా పని చేసిన వారు, డిప్యూటి స్పీకర్‌గా చేసిన వాళ్లు ఉన్నారు. వినండి, విని ప్రశ్న అడగండి. నేను చెప్పింది కరెక్ట్ కాకపోతే వారిని ప్రశ్నించమనండి, నేను సమాధానం చెబుతాను. 2007-2008 సంవత్సరంలో 96 లక్షలు, 2008-2009 సంవత్సరంలో 8.41 కోట్లు, 2009-2010వ సంవత్సరంలో ఎనిమిది కోట్ల నలభై ఒక్క లక్షలు, 2010-2011వ 1.95 కోట్లు, 2011-2012 7.92 కోట్లు, 2012-2013లో 10.88 కోట్లు అంటే వాళ్లు ఎంత గొప్పవాళ్ళు, ఇసుక ద్వారా ప్రభుత్వానికి ఏనాడు సింగిల్ డిజిట్ దాటి ఆదాయం రానివ్వలేదు. పది కోట్లు దాటిన పరిస్థితి లేదు. అతి కష్టం మీద పదికోట్ల ఎనభై ఎనిమిది లక్షలు చివరి సంవత్సరంలో వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏమి జరిగిందో చెబుతాను. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత వీరు మాకు బాధ్యతలు అప్పజెప్పిపోతే దానికి సంస్కరణలు తీసుకొని వచ్చి ప్రజల సొమ్ము ప్రజలకు చెందాలనే ఉద్దేశంతో, ఇసుక అనేది సహజవనరు, జాతి సంపద, నాయకుల చేతుల్లోకి, కాంట్రాక్టుల చేతుల్లోకి, ఇంకా కొంత మంది పైరవికారుల చేతుల్లోకి పోకూడదనే ఉద్దేశంతో ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల 2015-2016 సంవత్సరంలో ఇసుక నుంచి వచ్చిన ఆదాయం 375 కోట్లు. ప్రజల సొమ్ము ప్రజలకు వాపస్ వచ్చింది. ఈ సంవత్సరం 2016-2017లో గత సంవత్సరం రికార్డును తిరగరాస్తూ, ఇప్పటికే 436కోట్లు రూపాయలు వచ్చింది, 50 కోట్ల రూపాయల దాక వస్తుందని మా అంచనా. ఇసుక విషయంలో ఏమి జరిగింది. ప్రజల పరంగా ఆలోచిస్తే ఏమవుతుందనడానికి ఇదొక్క ఉదాహరణ చాలు. అవినీతి అని ఇంకొకటి అని ఇప్పుడు వీళ్లు మాట్లాడుతున్నారు. నేను సాధికారంగా ఈ లెక్కలను చెబుతున్నాను. తప్పు అయితే వారిని చెప్పమనండి. కేవలం ఇసుక మాత్రమే కాదు. మైనింగ్‌లో మేజర్ మినరల్స్‌కానీ, మైనర్ మినరల్స్‌లో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ రకంగా ఆదాయం పెరిగిందో ఒకసారి చూసుకోవాలని కోరుతున్నాను. తెలంగాణ ప్రభుత్వం రాకముందు గతంలో 1780కోట్ల రూపాయలు సంవత్సరానికి ఆదాయంగా వస్తే, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం పెరుగుతూ, 2014-2015లో 1970 కోట్లు, 2015-2016లో 2800 కోట్లు, ఈ సంవత్సరం 2016-2017లో దాదాపు మూడు వేల కోట్ల రూపాయలు వచ్చింది. అంటే దాదాపు పన్నెండు కోట్ల రూపాయల ఆదాయం పెరిగిందని వారికి నేను తెలియజేస్తున్నాను. ఇది నేను ఒక మంత్రిగా, డిపార్ట్‌మెంట్‌కు బాధ్యుడిగా సాధికారంగా చెబుతున్నాను. తప్పు అయితే మైకు తీసుకొని మాట్లాడండి. కానీ, ఇష్టారీతిన గోల చేస్తామంటే కుదరనే విషయాన్ని వారికి నేను తెలియజేస్తున్నాను.

చివరగా తెలంగాణ ప్రభుత్వం ఇంతకు ముందు నేను చెప్పినట్లు ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజి విషయంలో ఈ రోజు భారతదేశంలోని మొత్తం అన్ని రాష్ట్రాలు కూడా మనల్ని చూసి మన నుంచి నేర్చుకునే విధంగా ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజి ఉన్నది. అంటే పాలసి ఈ రకంగా ఉండాలనే విధంగా ఈ రోజు హైయెస్ట్ గ్రోత్ రేట్‌తో ముందుకు పోతున్నాము. మొత్తం భారతదేశంలో ఐ.టి. ఎక్స్‌పోర్ట్స్ ఈ రోజు పదకొండు శాతంగా పెరుగుతుంటే తెలంగాణ రాష్ట్రంలోని ఐ.టి. ఎక్స్‌పోర్ట్స్, 13.2శాతంగా పెరుగుతున్నాయి. ప్రపంచంలో టాప్ 5 టెక్నాలజి కంపెనీల్లో అందులో టాప్ 4 కంపెనీలు ఆపిల్, గూగుల్, ఫేస్‌బుక్, మైక్రోసాఫ్ట్ అవన్నీ కూడా హైదరాబాద్‌లో వారి కేంద్ర కార్యాలయాలు బయట, in terms of number of employees, their largest office, outside their Head office, is right here. అంటే తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలు తీసుకున్న విధానాల వల్ల ఈ రోజు ఇవి పెరుగుతున్నాయి. ఇది మేము చెప్పడం కాదు. హైదరాబాద్, బెంగుళూరుతో పోల్చినా, ఇతర నగరాలతో పోల్చినా, టాప్ పొజిసన్ ఉన్నది. జెఎల్ఎల్ అనే సంస్థ మొన్న ఒక నివేదికను విడుదల చేసింది.

**7.50 రా.** జె. ఎల్. ఎల్. సంస్థ వారు వరల్డ్ మొమెంటంలో హైదరాబాద్‌ను 5వ మోస్ట్ డైనమిక్ సిటీగా గుర్తించారు. 40 శాతం ఆఫీస్ స్పేస్ అబ్‌జార్ప్షన్ ప్రతి సంవత్సరం పెరుగుతోందని చెబుతున్నారు. ఈ రకంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రోగ్రెసీవ్ నిర్ణయాల వల్ల చాలా కార్యాక్రమాలు జరుగుతున్నాయి. ఇప్పటికే T-Hub is become a national model. ఇది నేను చెప్పడం కాదు. నీతి ఆయోగ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్ (డి.ఐ.పి.పి.) దాని సి.ఇ.ఓ. అమితాబ్‌కాంత్ గారు, 8 రాష్ట్రాల అధికారులు వచ్చి టి-హబ్‌ను మా రాష్ట్రాల్లో కూడా ఏర్పాటు చేయడానికి సహకరించండి, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ కానీ, నాలెడ్జ్

ట్రాన్స్‌ఫర్ కానీ చేయండని అడుగుతున్నారు. టి-హబ్ ఫేజ్-2 ను కూడా ప్రారంభించాము. అది కూడా రాబోయే సంవత్సరంలో ఫంక్షనల్ కాబోతోంది. టి-హబ్ వల్ల ఈ రోజు హైదరాబాద్ మహా నగరంలో మనకున్న ఇక్రిశాట్ సంస్థ వారు కూడా ఐ-హబ్ పేరిట వ్యవసాయంలో పరిశోధనల కోసం ఇంక్యూబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. నల్సార్ వారు లీగల్ సైడ్, ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ సైడ్ వారు కూడా ఇన్నోవేషన్ కోసం ఒక ఇంక్యూబేటర్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఐ.ఐ.టి. కందిలో, హైదరాబాద్ ఐ.ఐ.టి.లో కూడా ఈ రోజు హెల్త్‌కేర్ రంగంలో వారొక ఇంక్యూబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వారు సృజన సెంటర్ ఫర్ ఐ ఇన్నోవేషన్ పేరిట అప్తమాలజీ రంగంలో ఇన్నోవేషన్ కోసం వారు కూడా ఏర్పాటు చేసుకున్నారు. మొత్తం భారత దేశంలోనే the highest number of incubators are today in the city of Hyderabad, after Telangana Government has taken charge అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

స్కిల్ డెవలప్‌మెంట్ గురించి కొంతమంది మిత్రులు మాట్లాడారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా చాలా కార్యక్రమాలు చేస్తున్నాము. 40 వేల మంది విద్యార్థులకు గత సంవత్సరం ట్రైనింగ్ ఇచ్చాము. ఈ సంవత్సరం కొత్తగూడెం శాసన సభ్యులు వెంకట్రావు గారి విజ్ఞప్తి మేరకు కొత్తగూడెంలో టాస్క్ కోసం ఒక కేంద్రాన్ని ప్రారంభిస్తున్నాము. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు, వరంగల్ వెస్ట్ అండ్ ఈస్ట్ శాసన సభ్యులు వారి కోరిక మేరకు వరంగల్ పట్టణంలో ఒక టాస్క్ సెంటర్‌ను ప్రారంభించబోతున్నాము. వరంగల్‌లో కూడా టి-హబ్ సెంటర్‌ను కూడా ప్రారంభించ బోతున్నామని తెలియజేస్తున్నాను.

తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న రూరల్ టెక్నాలజీ పాలసీ వలన టియర్ టు సిటీస్‌కు ఐ.టి. వెళ్లాలి. హైదరాబాద్‌కే పరిమితం కాకూడదు. I agree. ఆ ఉద్దేశంతోనే రూరల్ టెక్నాలజీ పాలసీ పేరు మీద బ్రహ్మాండంగా ఈ కార్యక్రమాన్ని తీసుకు వచ్చాము. ఈ కార్యక్రమం వల్ల చిన్న చిన్న పట్టణాల్లో గౌరవ ఆర్థిక శాఖ మంత్రి గారి నియోజక వర్గం అయిన హుజూరాబాద్, జనగామ, కామారెడ్డి పట్టణాల్లో, కరీంనగర్ మరియు వరంగల్ పట్టణాల్లో సెయింట్ అనే సంస్థ, బి.పి.ఓ. సంస్థలు ప్రారంభం అయ్యాయి. త్వరలో జడ్చర్లలో కూడ ఒక క్రొత్త సంస్థ ప్రారంభం అవబోతోంది. ఈ రకంగా టియర్ టు ఖమ్మం, వరంగల్, కరీంనగర్ ఈ మూడు చోట్ల క్రొత్తగా ఐ.టి. పార్కులను, ఐ.టి. ఇంక్యూబేషన్ సెంటర్లను కూడా ఏర్పాటు చేయబోతున్నాము. ఖమ్మం పట్టణంలో ఎన్.ఆర్.ఐ.లకు సంబంధించిన 15 సంస్థల వారు కూడా సుముఖత వ్యక్తం చేశారు. త్వరలోనే అక్కడ కూడా ఈ కార్యక్రమానికి శంఖుస్థాపన చేయబోతున్నాము.

టి ఫైబర్ అనే కార్యక్రమం ద్వారా ఇంటింటికి ఇంటర్‌నెట్ ఇచ్చే కార్యక్రమం వాటర్ పైపు లైను తో పాటు టి ఫైబర్ ద్వారా చేస్తున్నాము. దాని వల్ల కూడా విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో పద్మావతి గారు మాట్లాడుతూ, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరగాలి, డిజిటల్ లిటరసీ పెరగాలని అన్నారు. ఆ క్రమంలో వాటర్ పైపు లైన్‌తో పాటుగా టి ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్ వేయడం వల్ల ఇంటింటికీ ఇంటర్నెట్ ఇచ్చిన తరువాత ఈ లెర్నింగ్ ఎడ్యుకేషన్‌లో కానీ, హెల్త్‌లో కానీ ఇంకా ఇతర రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చే అవకాశం ఉంది. Eventually each of the televisions in our homes is going to be converted into smart PCs. ఒకసారి మీ టి.వి.ని స్మార్ట్ పి.సి.గా మార్చిన తరువాత ప్రభుత్వ రంగంలో కానీ, ఇతర రంగాల్లో కానీ అద్భుతాలు సృష్టించే అవకాశం ఉంది. ఆ కోణంలో భారత దేశంలోనే ఏ ప్రభుత్వము చేయని విధంగా ఇంటింటికి ఇంటర్‌నెట్‌ను ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము.

మన టి.వి. ద్వారా కొన్ని కె.యు. బ్రాండ్‌లతో 3, 4 వేల టి.వి.లకే ఆ సంస్థ ప్రసారాలు వెళ్లేవి. మేము కేబుల్ టీవీ ఆపరేటర్లను, ఎమ్.ఎస్.ఓ వాళ్లను పిలిచాము. తెలంగాణలోని చాలా మంది మధ్య తరగతి వారు ఎక్కువగా ఖర్చు పెట్టేది పిల్లల విద్య మీద. ఎమ్.సెట్ కోచింగ్ పేరిట, ఐ.ఐ.టి కోచింగ్‌ల పేరిట పొద్దున్నే 3 గంటలకు లేచి పిల్లలను తయారు చేసి నారాయణగూడ, అశోక్ నగర్లలోని కోచింగ్ సెంటర్లకు పంపిస్తున్నారు. వాటిని అరి కట్టి వారికి డబ్బులు సేవ్ అయ్యే విధంగా చూడ్డానికి మన టి.వి.లో ఐ.ఐ.టి. ఎమ్.సెట్.లతో సహా అన్ని పోటీ పరీక్షలకు కూడా ఇంట్లోనే కూర్చొని వారి పిల్లలు చక్కటి పాఠాలు నేర్చుకునే విధంగా బ్రహ్మాండంగా ఇంటింటికి మన టి.వి. ద్వారా బ్రాడ్ కాస్ట్ చేస్తున్నాము. తద్వారా లక్షలాది మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనాలు కల్పిస్తున్నాము.

మా గౌరవ లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గౌరవ హరీష్‌రావు గారి నేతృత్వంలో తెలంగాణ అసెంబ్లీకి ఒక వెబ్‌సైట్‌ను ఇంగ్లీష్, ఉర్దూ, తెలుగులో లాంచ్ చేశాము. రాబోయే సమావేశాల కల్లా మీ మీ డెస్క్‌ల మీదనే ఇక్కడే టి.వి.లను అమర్చి క్వశ్చన్స్ చూసుకునే విధంగా, దాంట్లోనే మీరు బిజినెస్ కండక్ట్ చేసుకునే విధంగా నిర్ణయం

తీసుకుంటామని తెలియజేస్తున్నాను. భట్టి గారు మీ జిల్లాలో క్రొత్త ఎయిర్‌పోర్ట్‌ను కూడా సాధించాము. రీజినల్ కనెక్టివిటీ స్కీమ్‌లో చేరడం వల్ల, హుడాన్ పథకం ద్వారా కొత్తగూడెంలో క్రొత్త ఎయిర్‌పోర్ట్ కూడా వచ్చింది. మంచి పని చేసినప్పుడు అప్రిషియేట్ చేయండి.

అధ్యక్ష, ముఖ్యమంత్రి గారు, ఐ.టి. పార్కులు కేవలం గచ్చిబౌలీకో, మాదాపూర్‌కో, కొండాపూర్‌కో పరిమితం కాకుండా ఐ.టి.ని నలుదిశలాకు తీసుకు వెళ్లండని చెప్పారు. దానికి అనుగుణంగా బుద్వేల్ ప్రాంతంలో ఒక క్రొత్త ఐ.టి. పార్కును ప్రతిపాదిస్తున్నాము. అక్కడ ఇప్పటికే 20 సంస్థలు మౌఖికంగా అంగీకరించాయి. త్వరలోనే ఈ ఎలక్షన్ కోడ్ ముగిసిన తరువాత ఒక లక్షమందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా అక్కడ ఐ.టి. పార్కును ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఏర్పాటు చేస్తాము. తప్పకుండా ఆ కార్యక్రమాలకు కూడా త్వరలోనే శ్రీకారం చుడతాము.

డీమానిటైజేషన్ అయిన తరువాత చాలా మంది అనుమాన పడ్డారు. తెలంగాణలో క్యాష్‌లెస్ ట్రాన్‌జాక్షన్స్ అన్నప్పుడు గందరగోళ పడ్డారు. ఈ రోజు సగర్వంగా చెబుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు సిద్దిపేట నియోజక వర్గాన్ని ప్రయోగాత్మకంగా ఒక పైలట్ ప్రాజెక్టుగా బ్రహ్మాండంగా మొత్తం క్యాష్‌లెస్ ట్రాన్‌జాక్షన్స్ చేసే నియోజక వర్గంగా మార్చే కార్యక్రమాన్ని గౌరవ ఇరిగేషన్ మంత్రి గారు ప్రారంభించారు. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఇబ్రహీంపూర్ అనే గ్రామాన్ని క్యాష్‌లెస్ గ్రామంగా మార్చాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్ అంతరాయం కలిగిస్తూ, క్యాష్‌లెస్ కాదు, కరప్షన్ లెస్ చేయండి అని నినాదం చేశారు.)

**శ్రీ కె. తారక రామారావు-**(కాంగ్రెస్ పార్టీ సభ్యులను ఉద్దేశించి) మీరు జన వేదన జన వేదన, అని మీ ఆవేదన చెబుతూ తిరిగారు. కానీ ఏమైంది మొన్న ఉత్తర్‌ప్రదేశ్‌లో ప్రజలు ఇచ్చిన తీర్పును చూశారు కదా. డీమానిటైజేషన్ తరువాత మీరు చాలా గలాటా చేశారు. మేము ఎన్.డి.ఎ.లో లేకపోయినా దేశానికి మంచి అనుకున్నప్పుడు సహకరించాలనుకున్నాము, సహకరించాము. ముఖ్యమంత్రి గారు ఇక్కడే నిలబడి చెప్పారు. మా మంత్రి గారి నియోజక వర్గంలోనే ఆ మార్పును కూడా ప్రారంభించాము. కాబట్టి లేని సమస్యలను సృష్టించి, మీ స్వీయ మానసిక ఆందోళనలను ప్రజల ఆందోళనలు అనుకోకండి. ఇప్పటికే ఒకసారి భంగపడ్డారు. మళ్లీ భంగ పడకండి.

అల్టిమేట్‌గా నేను చెప్పదలుచుకున్నది ఏమిటంటే, ఎలక్ట్రానిక్ ట్రాన్‌జాక్షన్స్ విషయంలో, డిజిటల్ ట్రాన్‌జాక్షన్స్ విషయంలో భారతదేశంలోనే తెలంగాణ అగ్రభాగాన ఉంది. ఈ విషయాన్ని గౌరవ శాసన సభ్యులందరూ, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులందరూ గుర్తించాలి. డిజిటలైజేషన్ ప్రక్రియ వల్ల చాలా మార్పులకు చేర్పులకు అవకాశం కలిగిందని వారు కూడా గుర్తించాలని కోరుతున్నాను.

డా. గీతా రెడ్డి గారు మాట్లాడుతూ, కొన్ని ప్రశ్నలు అడిగారు. జహీరాబాద్ ఎన్.ఐ.ఎమ్.జెడ్ విషయంలో మీరు లాస్ట్ టైమ్ అడిగారు ఆ పేరు కూడా మార్చాము. మెదక్ నిమ్స్ కాదు. జహీరాబాద్ నిమ్స్ అన్నారు ఆ విధంగా పేరు కూడా మార్చాము. ఎన్.ఐ.ఎమ్.జెడ్ విషయంలో ల్యాండ్ అక్విజేషన్ కొద్దిగా స్లో అయిందన్నారు. అక్కడ ల్యాండ్ అక్విజేషన్ స్లో ఏమీ కాలేదు. హుడ్కో నుంచి కూడా రూ. 745 కోట్లు లోన్ తీసుకున్నాము. ప్రస్తుతము రూ.200 కోట్లు రెడీగా ఉన్నాయి. We are going ahead with land acquisition. Subject to correction, ఇప్పటికే 3 వేల ఎకరాల వరకు సేకరించాము. మిగతాది కూడా తప్పకుండా సేకరిస్తామని వారికి తెలియజేస్తున్నాను.

స్కిల్ డెవలప్‌మెంట్ మీద ఫోకస్ చేయమన్నారు. దాని గురించి ఇప్పటికే చెప్పాము. ఎన్.పి.ఎస్. గురించి చెప్పారు. ఇన్సెంటివ్స్ రావడం లేదన్నారు. వాటి గురించి కూడా ఒకసారి చెప్పాల్సిన అవసరం ఉంది. మేము పదవీ బాధ్యతలు చేపట్టే నాటికి 02-06-2014న రూ. 764.48 కోట్లు ఆనాడు బకాయీలు ఉన్నాయి. వాటితో పాటు ఇప్పటి వరకూ ఆ రోజు నుంచి ఈ రోజు వరకు మేము చెల్లించిన మొత్తం రూ. 1,200 కోట్లు. ఈ మధ్య కాలంలో మేము తీసుకున్న పాలసీ కానీ, దళిత, గిరిజన పారిశ్రామికవేత్తలలో ఉన్న ఉత్సాహం కానీ short span of 2 years లో మాకు ఈ రెండు సంవత్సరాల్లో రూ.1,480 కోట్లు అదనపు డిమాండ్ వచ్చింది. ఇప్పటి వరకు రూ.1,050 కోట్లు ఔట్‌స్టాండింగ్ ఉందని మీరు చెప్పిన విషయము వాస్తవము. ఇంతకు ముందు మీరు మాట్లాడినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు విని, వెంటనే మా సెక్రటరీ గారికి ఆదేశాలు ఇచ్చారు. ఫైనాన్స్ మినిస్టర్‌ను కూడా పిలిచి మాట్లాడారు. ఈ ప్రోత్సాహకాలను వీలైనంత త్వరగా విడుదల చేయమని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలు కూడా ఇచ్చారు. We will expedite the releases and do it as early as possible.

**8.00 రా.** వెంటనే ఫైనాన్స్ మినిస్టర్‌గారిని పిలిచి మాట్లాడారు. ఈ ప్రోత్సాహకాలు సాధ్యమైనంత త్వరగా విడుదల చేయమని చెప్పి ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. We will expedite releases and we will do it as early as possible. మీరు ఎస్‌సి, ఎస్‌టి డైరెక్ట్ లెండింగ్ గురించి అడిగారు. అది మీరు చెప్పింది

వాస్తవమే. ఆ విషయంలో We are not very proud of it with what we have accomplished so far. I will definitely call for SLBC very soon. డెఫినెట్‌గా ఎస్ఎల్‌బిసి సమావేశానికి మిమ్మల్ని కూడా ఆహ్వానిస్తాను. As a PAC ఛైర్‌పర్సన్ you can join us, you can guide us to find a way out. అది కూడా త్వరలోనే చేస్తాను. దానితోపాటు టిఎస్ఐఐసి రేట్సు ఎక్కువ ఉన్నాయని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, వుమెన్‌కు సంబంధించినంత వరకు 33 శాతం సబ్సిడీ ఇచ్చాము. సుల్తాన్‌పూర్‌లో రూ.63 లక్షలు ఎకరం ఉంటే రూ.45 లక్షలకే ఇచ్చాము. 33 శాతం సబ్సిడీతో వారికి ఇచ్చాము. లీజ్ కేవలం పది సంవత్సరాలకే ఇస్తున్నారు, సరిపోదన్నారు. అది కరెక్ట్ కాదు మేడమ్ మేము దానిని రివైజ్ చేశాము. డిక్కీతో సమావేశం పెట్టుకున్నాము. దానిని 33 సంవత్సరాలకు మార్చాము. ఆ విషయంలో ఏ ఇబ్బంది లేదు, బ్యాంకులు కూడా లోన్స్ ఇస్తున్నాయని డిక్కీ చెబుతుందని తెలియ చేస్తున్నాను. దానితో పాటు షుగర్ గురించి ప్రస్తావించారు. I think it was amply addressed in the last Session. గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా చెప్పారు. రైతులు కోపరేటివ్ ఫార్మేట్‌లో ముందుకు వచ్చినట్లయితే తప్పకుండా దానిని ముందుకు తీసుకుపోతామని చెప్పారు. దానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు ఇప్పటికే అబండెంట్ క్లారిటీ ఇచ్చారు కాబట్టి షుగర్ విషయంలో రైతులకు ఇవ్వవలసిన ఇన్సెంటివ్స్ కాని డబ్బులు కాని ఇప్పటికే చెల్లించి ఉన్నాము. ఏమైనా పెండింగ్ ఉంటే మిగతావి చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మీకు తెలియ చేస్తున్నాను.

పద్మావతిగారు స్కిల్ డెవలప్‌మెంట్ గురించి అడిగారు. I think I have addressed it. డిజిటల్ ఇన్‌ఫ్రా, డిజిటల్ లిట్రసీ గురించి మాట్లాడారు. డిజిటల్ లిట్రసీ is our goal to ensure that at least one person from every household is made digitally literate in the next five years. ఒకవైపు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెంచుతూ, ఇంటింటికి ఇంటర్‌నెట్‌ను బ్రాడ్‌బ్యాండ్ ద్వారా ఇస్తూ ఇంకోవైపు లిట్రసీ పెంచే ప్రయత్నం చేస్తున్నాము. You asked me to consider Mobile Training . It is a very good idea. We will certainly take it up. Some large Organizations like CISR may sponsor it. We can certainly look at it. దానితోపాటు మీరు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వస్తోంది, భవిష్యత్తులో ఐటి రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గుతాయి, మన పిల్లలకు ఉపాధి అవకాశాలు లేకపోతే ఎలా అన్నారు. We are abundantly clear as to what needs to be done. In fact we have launched sub sectoral policies. We have focused on new Sectors which are going go create new employment. We have focused on Data Neltex, we have focused on Innovation, we have focused on Animation, we have focused on Gaming, we have focused on Cyber Security, we have focused on Data Centers and we have focused on Data Warehousing. మొదలైన రంగాలలో కూడా అపారమైన ఉపాధి అవకాశాలున్నాయి. ఈ రంగాలకు సంబంధించి కూడా ఇప్పటికే అన్నింటిలో సెపరేట్ పాలసీస్ తెచ్చాము. వాటికి అనుగుణంగా ఇండస్ట్రీస్‌ను అట్రాక్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. వెంకట్రావ్ టాస్క్ గురించి అడిగారు. త్వరలో ప్రారంభిస్తాము. మీరు మీ సిడిపి నుండి రూ. 46 లక్షలు ఇచ్చారు. దానికి మీకు ధన్యవాదాలు. ఉడాన్ గురించి మీరు అడిగారు. రీజినల్ కనెక్టివిటీ స్కీమ్‌లో భారత ప్రభుత్వం సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీ తీసుకువచ్చింది. అందులో మనం కూడా చేరాము. తరువాత కొత్తగూడెంలో ఫీజిబిలిటీ ఉందంటే ఆ స్థలాన్ని ప్రతిపాదించాము. అక్కడ కూడా ఎయిర్‌పోర్ట్ తీసుకువచ్చే విషయంలో అందరి సహకారం కోరుతున్నాము. దానితోపాటు కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ అవుట్ సైడ్ ఒఆర్ఆర్ ఎంకరేజ్ చేయమన్నారు. I think I have addressed it. ఎస్ఎమ్ఎస్ ఎంకరేజ్ చేయమన్నారు, తప్పకుండా ఎంకరేజ్ చేస్తాము. ఐటి గురించి మాట్లాడారు.

గోవా రాష్ట్రానికి లక్ష్మీ కాంత్ పారేకర్‌గారు మొన్నటి వరకు ముఖ్యమంత్రిగా ఉన్నారు. వారు స్వయంగా నాకు ఫోన్ చేసి ఆహ్వానించారు. తెలంగాణ ఐటి రంగంలో సాధిస్తున్న పురోగతి చాలా బాగుంది. మా గవర్నమెంట్‌తో మీరు ఒక ఎమ్ఒయు చేసి మాకు కూడా ఐటి విషయంలో మీరు కొంత గైడెన్స్ ఇవ్వండని అడిగారు. నేను స్వయంగా అక్కడకు వెళ్లాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఐటి చూస్తున్నారు. కాబట్టి ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న పారేకర్‌గారితో స్వయంగా ఒక ఎమ్ఒయుతో ఎంటర్ అయ్యాము. కేరళ ముఖ్యమంత్రిగారు కూడా అడిగారు. He said: “We have to learn a lot from your IT Progress.” ఐటిలో మేము మీకు సహకరిస్తాము, టూరిజమ్‌లో మీరు మాకు సహకరించండని మేము వారికి చెప్పడం జరిగింది. తరువాత ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలనుకున్నాము. తప్పకుండా ఆ దిశగా ముందుకు పోతున్నాము.

సిక్ యూనిట్స్ గురించి అడిగారు. ప్రొక్యూర్‌మెంట్ లోకల్ ఇండస్ట్రీ నుండి చేస్తున్నాము. జి.హెచ్.ఎమ్ సి.లో లక్షల బిన్స్ కొంటే 45 లోకల్ ఇండస్ట్రీల నుండి కొన్నాము. 2000 ఆటో టిప్పర్స్‌ను కొంటే జహీరాబాద్‌లో ఉత్పత్తి అవుతున్న మహీంద్రా కర్మాగారం నుండి

కొంటున్నాము. అదే రకంగా, అశోక్‌లేల్యాండ్ తూప్రాన్ వద్ద యూనిట్ ప్రారంభం చేయబోతోంది. బస్సులు కూడా అక్కడి నుండే కొంటాము. లోకల్ మేన్యుఫ్యాక్చరింగ్‌ను ఎంకరేజ్ చేయాలనేది ఒక విధానంగా తీసుకొని ముందుకు పోతున్నాము. ఇంత వివరంగా సమాధానం చెప్పాను. కాబట్టి గౌరవ సభ్యులు వారు ఇచ్చిన కట్‌మోషన్స్‌ను ఉపసంహరించుకొని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

**డా. జి. చిన్నారెడ్డి:-** అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రి విద్యాశాఖమంత్రి కడియం శ్రీహరిగారు చాలా వివరంగా సమాధానాలు చెప్పడం జరిగింది. ముందుగా తెలంగాణకే తలమానికమైనటువంటి ఉస్మానియా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు జరుపుకోబోతోంది. మనం భారత రాష్ట్రపతిని కూడా ముఖ్య అతిథిగా ఆహ్వానించాము. తమ ద్వారా గౌరవ మంత్రిగారికి నా మనవి ఏమంటే, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ప్రభుత్వంపై చాలా కోపంగా ఉన్నారు. ఎందుకంటే, ఈ మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం పట్టించుకోలేదని చాలా కోపంగా ఉన్నారు. నా మనవి ఏమిటంటే, భారత రాష్ట్రపతిగారి ముందు మనం అవమానపడకుండా, ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం ఎలా తెస్తామో దానికి సంబంధించిన రూట్‌మ్యాప్ ప్రకటించమని కోరుతున్నాను. దానిని బాగు చేయడానికి ఏమి చేయబోతున్నామో తెలపాలి. రూ.200 కోట్లు ఇచ్చామని, ప్రకటిస్తారు కాని ప్రకటించిన తరువాత రిలీజ్ చేయరు. మేము మూడు సంవత్సరాల నుండి చూస్తున్నాము. ఆ యూనివర్సిటీని ఎలా బాగు చేస్తారనే మాట చెబితే బాగుంటుంది.

నా నియోజక వర్గంలో వనపర్తిలో 2008లో పిజి సెంటర్ హయ్యర్ ఎడ్యుకేషన్ తరపున ఏర్పాటు చేసుకున్నాము. పాలమూరు యూనివర్సిటీ వచ్చిన తరువాత పాలమూరు యూనివర్సిటీకి హయ్యర్ ఎడ్యుకేషన్ నుండి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. గవర్నమెంట్‌లో ఉన్నప్పుడు రూ.4.5కోట్లు ఆ పిజి సెంటర్‌కు భవనాలు కట్టడానికి కేటాయించారు. కాని యూనివర్సిటీకి మార్చడం వల్ల ఆ డబ్బులు ల్యాప్స్ అయ్యాయి. అందువల్ల వనపర్తి ఎడ్యుకేషన్ హబ్‌గా ఉంది. పీజి సెంటర్‌కు వచ్చిన డబ్బును రివైవ్ చేసి ఆ పీజి సెంటర్‌ను డెవలప్ చేయాలని కోరుతున్నాను. మంత్రిగారు లైబ్రరీలు కూడా చూస్తున్నారు. పది జిల్లాలకు అదనంగా 21 జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాము. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్‌లోఒక చక్కటి లైబ్రరీని ఇవ్వమని కోరుతున్నాను. ఇది ఆ ప్రజలకే కాకుండా విద్యార్థులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పెబ్బేరులో ఒక పాలిటెక్నిక్ నడుస్తోంది. టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల ప్రతిపాదన గురించి ప్రభుత్వానికి సర్క్యులేట్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారి అప్రూవల్ కోసం పెండింగ్‌లో ఉంది. పిల్లలు నష్టపోకుండా టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను పెబ్బేరు వుమెన్ పాలిటెక్నిక్ కాలేజీకి ఇవ్వాలని కోరుతున్నాను.

**8.10 రా.** ఈ పది జిల్లాలతోబాటు 21 జిల్లాలు ఏవైతే కొత్తగా మనం ఏర్పాటు చేసుకున్నామో, ప్రతి జిల్లాహెడ్ క్వార్టర్‌లో ఒక ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చెయ్యమని కోరుతున్నాను. జిల్లాలో ఉన్నటువంటి నేచురల్ రిసోర్సెస్‌ను దృష్టిలో పెట్టుకొని మీరు ఒక ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయగలిగితే మనం ఈ ఉపాధి అవకాశాలను నిరుద్యోగ యువకులకు చూపించడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. టెక్స్‌టైల్స్ శాఖ కూడా వారే చూస్తున్నారు. అమరచింత, మక్తల్ నియోజకవర్గంలో ఉంది, కొత్తకోట దేవరకద్ర నియోజకవర్గంలో ఉంది. ఈ రెండూ టెక్స్‌టైల్స్‌కి, అంటే చీరలకి చాలా ప్రసిద్ధి అని తెలియజేస్తున్నాను. నా నియోజకవర్గం వనపర్తిలో మరమగ్గాలు కావాలని కోరుతున్నారు. అదే విధంగా అక్కడున్నటువంటి చేనేత మగ్గాల వారికి సరిపడా ప్రోత్సాహకాలిచ్చి ఎంకరేజ్ చెయ్యవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

**డా.కె. లక్ష్మణ్ :-** అధ్యక్షా, ఉప ముఖ్యమంత్రి గారు ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి సెంటినరీ సెలబ్రేషన్స్ గురించి మాట్లాడారు. చిన్నారెడ్డి గారు కోరినట్లు, సమయం ఎక్కువ లేదు కాబట్టి, ఒక రోడ్ మ్యాప్‌ను ఏర్పాటు చేసి, పూర్వ విద్యార్థులను అందులో భాగస్వాములను చెయ్యండి. ఏకపక్షంగా కాకుండా, అందరూ ఆ ఉత్సవాలలో పాల్గొనాలి. పూర్వవైభవం సంతరించుకునే విధంగా ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ పొలిటికల్ పార్టీస్, దయచేసి, ఈ అల్యూమినీలో అందరినీ ఇన్‌వాల్వ్ చెయ్యండి. సెంటినరీ సెలబ్రేషన్స్ విషయంలో మీరు చెప్పినట్లుగా మేము కూడా కేంద్రాన్ని సంప్రదిస్తాము. కేంద్ర సహాయం వచ్చే విధంగా ప్రయత్నం చేస్తాము. ఘట్‌కేసర్‌లో ముప్పై ఎకరాల ల్యాండ్‌లో ఉన్న గురుకుల భవనం శిథిలావస్థలో ఉంది. చాలా ప్రఖ్యాతి గాంచిన గురుకులం అది. దాని అసెట్స్‌తో అక్కడ ఎడ్యుకేషన్ హబ్‌గా క్రియేట్ చేసుకొని, డెవలప్ చేసుకోడానికి ఆస్కారం ఉంది. ముప్పై ఎకరాల భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉంది. మీరు ఎక్కడైతే రెసిడెన్షియల్ స్కూల్స్‌ని ప్రపోజ్ చేస్తున్నారో, అక్కడ ఎడ్యుకేషన్ హబ్‌గా మారే అవకాశం ఉంది. దాని పైన కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆ రోజు ఆర్య సమాజం వారు ఏర్పాటు చేసిన

గురుకులం ఇప్పటికీ హిస్టారికల్ రెసిడెన్షియల్ స్కూల్‌గా పేరు గాంచింది. అది పూర్తి శిథిలావస్థలో ఉంది. దాని గురించి ఆలోచించండి. ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌లో మంత్రి గారు స్పష్టత ఇవ్వలేదు. ఇవ్వాళ పత్రికలలో చూశాము. ప్రొఫెసర్ తిరుపతి రావు గారి నేతృత్వంలో ఒక కమిటీని వేశారు. అకడమిక్ ఇయర్ స్టార్ట్ అయ్యింది. సో కాల్డ్ కార్పొరేట్ స్కూల్స్‌ని అరికట్టడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు? పదవ పీఆర్సీ బకాయిలకు సంబంధించి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు. గౌరవ మంత్రి వర్యులు హరీష్‌రావు గారు ఈ మధ్య టీచర్స్ కాన్స్‌టిట్యుయెన్సీ ఎలక్షన్స్ అప్పుడు బడ్జెట్‌లో నిధులు కేటాయించి, తొమ్మిది నెలల పీ.ఆర్.సి బకాయిలు చెల్లిస్తామని ఊరూరా ప్రచారం చేశారు. ఎన్నికలు అయిపోయాయి, వాళ్ల అభ్యర్థి గెలిచాడు, బడ్జెట్‌లో ఎక్కడా ఈ విషయం గురించి పొందుపరచలేదు, దాని మీద స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. ఇంగ్లీష్‌మీడియంలో డైట్ కోర్సెస్ ఉండడానికి మన ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి స్పష్టంగా చెప్పాలి. డైట్ కోర్సెస్ ఇంగ్లీష్‌మీడియంలో స్టార్ట్ చేస్తే బాగుంటుంది. వెల్ ట్రైన్డ్ టీచర్స్ ప్రీ ప్రైమరీ లెవల్‌లో లేకపోయినట్లయితే ఇది సాధ్యం కాదని తెలియజేస్తున్నాను. రెండవది హెల్త్‌మినిస్టర్‌కి సంబంధించినది. వారు చాలా విషయాలు చెప్పారు. మంత్రి గారు ముషీరాబాద్ జూనియర్ కాలేజ్ గురించి హామీ ఇచ్చారు. దాని విషయంలో ఇంత వరకూ అనుమతి రాలేదు. దయచేసి, అకడమిక్ ఇయర్‌లో అనుమతి వచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను. ఎం.ఎల్.ఏ.గా మా వంతు సహకారం విద్యా విషయంలో అందజేస్తాము. పొలిటికల్ యాంగిల్‌లో కాకుండా, మానవ వికాసం కోసం, భవిష్యత్ కోసం ఏ రకంగా సహకారాన్ని అందజేస్తున్నామో మీకు తెలుసు కాబట్టి మీరు కూడా అదే పద్ధతులో చెయ్యాలి. అక్కడ పూర్తిగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలుంటారు. అక్కడ డిమాండ్ చాలా ఉంది. ఆ ప్రాంగణాన్ని చూశారు కాబట్టి ఆ విషయమై కూడా ప్రకటించాలని కోరుతున్నాను. రామాంతపూర్‌లో ఉమెన్ పాలిటెక్నిక్ కాలేజ్‌కి అనుమతులిచ్చారు. ఆ ఫైల్ ఇంకా పెండింగ్‌లో ఉంది. దానిని క్లియర్ చెయ్యాలని కోరుతున్నాను. హైదరాబాద్‌లో ఉన్నటువంటి అర్బన్ సెంటర్స్ విషయంలో కేర్ టేకర్ లేరు. అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. Neither municipal corporation of Hyderabad కాని మీ శాఖ వారు పట్టించుకోకపోవడం వల్ల ఈ విషయమై అనేక సందర్భాలలో మీ దృష్టికి తీసుకొచ్చాను. జీ.హెచ్.ఎం.సీ. దానిని టేకోవర్ చేస్తుందని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. కావలసిన డాక్టర్స్, స్టాఫ్‌ను వైద్యవిధాన పరిషత్ నుండి ఇస్తామని చెప్పారు. ఇప్పటికైనా దానిని టేకోవర్ చేశారా? నార్మల్ డెలివరీస్ అర్బన్ హెల్త్ సెంటర్స్‌లో జరుగుతున్నాయి. బస్తీలలో దాదాపు 450 అర్బన్ హెల్త్ సెంటర్స్ ఉన్నాయి. వాటి మీద దృష్టి పెట్టవలసిందిగా కోరుతున్నాను. క్రీడా శాఖ మంత్రి గారికి సంబంధించి, సెట్విన్ ఎంప్లాయిస్‌కి 2015 పీఆర్సీని అమలు చేయడం లేదు. వారందరూ అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. దాని మీద కూడా దృష్టి సారించాలి. తెలంగాణలో ఒలంపిక్ అసోసియేషన్‌కి సంబంధించి చెప్పాలి. పార్లమెంట్ సభ్యులు జితేందర్ రెడ్డి గారు అధ్యక్షుడిగా, నేను ఉపాధ్యక్షుడిగా ఆ అసోసియేషన్ కొనసాగుతుంది. పేరలల్‌గా ఇంకొక అసోసియేషన్ కూడా కొనసాగుతుంది. ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్‌కి సంబంధించి అనేక క్రీడల ద్వారా చాలా మంది మెడల్స్ సాధిస్తున్నారు. అసోసియేషన్‌ల సమస్యలను పరిష్కరించడానికి క్రీడా మంత్రి గారు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. గౌరవ మంత్రి గారు డిజిటలైజేషన్ విషయంలో చాలా చెప్పారు. ఐటీ టెక్నాలజీని కామన్ మ్యాన్‌కి అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. సిటీ సెంట్రల్ లైబ్రరీని, డిజిటలైజేషన్ చెయ్యడానికి గౌరవ మంత్రి గారు టెక్నాలజీని తీసుకొస్తే బాగుంటుంది. అశోక్‌నగర్‌కు అనేక మంది కోచింగ్ తీసుకోడానికి వస్తున్నారు. వారందరూ హాస్టల్స్‌లో ఉంటూ చాలా ఇబ్బంది పడుతున్నారు. కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోసం లక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. కెరీర్ గైడెన్స్ సెంటర్‌గా అశోక్‌నగర్‌ని మార్చాలని విజ్ఞప్తి చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

**శ్రీ ఆర్. కృష్ణయ్య :-** ప్రధానంగా ఉప ముఖ్యమంత్రి గారు టీచర్స్ రిక్రూట్‌మెంట్ మీద కొన్ని విషయాలు చెప్పారు. ఎనిమిది వేలకు పైగా టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కి లేఖ రాసామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఫస్ట్, ఇరవై వేల పోస్టులని చెప్పారు, ఆ తరువాత కేబినెట్‌లో 15 వేల పోస్టులను భర్తీ చేస్తామన్నారు, మరో సంవత్సరం పది వేల పోస్టులన్నారు, ఇప్పుడు ఎనిమిది వేల పోస్టులంటున్నారు. రానూ రానూ పెరగాలి. నాలుగు విద్యా సంవత్సరాలకు సంబంధించి నలభై వేల టీచర్ పోస్టులు వస్తాయి. ఎనిమిది వేల టీచర్ పోస్టులనేవి కరెక్ట్ కాదు. దీని గురించి ఆలోచించాలి. పీఈటి, ఆర్ట్స్, క్రాఫ్ట్, లైబ్రేరియన్ అదే విధంగా కంప్యూటర్ టీచర్ పోస్టులను ఇందులో కలిపారా లేదా?

**8.20 రా.** వాటిని కూడా ఇందులో కలిపితే దాదాపు 40 వేల నుంచి 50 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడానికి అవకాశముంటుంది. కాబట్టి దానిమీద మరింత స్పష్టతనివ్వాలి. మొత్తం పోస్టులన్నింటిని భర్తీ చేయాలి. ఎందుకంటే నాలుగైదు లక్షల

మందికిపైగా బి.ఇ.డి., డి.ఇ.డి., ల్యాంగ్వేజీ పండిట్, పిఇటి టీచర్ల ట్రైనింగు చేసినవారందరూ ఉద్యోగాల కోసం వెయిటింగ్ చేస్తున్నారు. కాబట్టి దీనిమీద మరింత స్పష్టతతో సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రెండవది బిసిలకు కూడా బిసి పాలసీని ప్రకటించాలని గతంలో ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేశాము. ఇప్పుడు కూడా ఈ పాలసీలో వస్తుందని ఎంతో ఎక్స్‌పెక్ట్ చేశాం. కాని దాని గురించి మంత్రిగారు స్పష్టం చేయలేదు. బిసి కులాలకు సంబంధించిన కులవృత్తులలో కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, మేదరి వంటి అనేక కులవృత్తులు యాంత్రీకరణ జరిగిన తరువాత ఆ వృత్తుల మీద ఆధారపడిన వారి జీవనోపాధి దెబ్బతిన్నది. ఐరన్ మరియు స్టీల్ పరిశ్రమ వచ్చిన తరువాత కుమ్మరి, కమ్మరి పని దెబ్బతిన్నది. ప్లాస్టిక్ పరిశ్రమ వచ్చిన తరువాత మేదరి, కుమ్మరి పని దెబ్బతిన్నది. చేనేత పరిశ్రమ, కాటన్ మిల్స్ వచ్చిన తరువాత చేనేత కార్మికుల పని దెబ్బతిన్నది. బ్రీవరీస్, వైన్స్ ఫ్యాక్టరీలు వచ్చిన తరువాత గీత వృత్తి దెబ్బతిన్నది. క్రషింగ్ మెషినరీ వచ్చిన తరువాత వడ్డెర, ఉప్పెర పని దెబ్బతిన్నది. ఈ విధంగా ప్రతి పరిశ్రమ దెబ్బతిన్నది కాబట్టి ఒకవైపేమో కులవృత్తులకు సంబంధించిన పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని చెప్పి గొర్రెలు, మేకలు పంపిణీ చేయడానికి బడ్జెట్‌లో రూ. 4 వేల కోట్లు కేటాయించడం నిజంగా అభినందిస్తున్నాను. ఇదే తరహాలో ఇతర కులవృత్తులకు సంబంధించిన పరిశ్రమలను ప్రోత్సహించాలి. ఎందుకంటే పరిశ్రమల స్థాపనకు సంబంధించి బిసిల పర్సెంటేజీ చూస్తే ఒక్క శాతం కూడా లేరు. 52 శాతం జనాభా ఉన్న బిసిలకు ఒక్క శాతం కూడా లేదంటే పరిశ్రమల పాలసీలో ఈ కులాలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకతను, అవసరాన్ని ప్రభుత్వం గుర్తించాలి. కాబట్టి పరిశ్రమల విషయంలో ప్రభుత్వం తప్పనిసరిగా బిసి పారిశ్రామిక పాలసీని డిక్లేర్‌చేసి ఐరన్ అండ్ స్టీల్, ప్లాస్టిక్ పరిశ్రమ, కాటన్‌మిల్స్, బ్రివరీస్, సా మిల్స్, జువెల్లరీస్, సిమెంట్ మిక్సింగ్‌కు సంబంధించిన పరిశ్రమలను ఆయా కులవృత్తులకు సంబంధించిన వారికిస్తే తప్పనిసరిగా పారిశ్రామిక పాలసీ కులవృత్తుల వారికి ఉపయోగపడుతుంది.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

బీ.సి. లకు సంబంధించిన సబ్జెక్టు వినడానికి ఇష్టం లేదంటే చెప్పండి. జనాభాలో బీసిలు కూడా ఒక భాగమే. ఆ విధంగా మాట్లాడితే మేం కూడా మాట్లాడతాము. బిసిల నోరుకొట్టే ముచ్చట్లు బంద్‌చేసి, రన్నింగ్ కామెంట్రీని బంద్‌చేయాలి. బీసిలంటే అంత చులకనగా ఉందా? బిసిలు మనుషులు కాదా? బీసిలకు పారిశ్రామిక పాలసీలు వద్దా? బీసిలు ఎప్పటికీ చాకలి పని, మంగలి పని వంటి కులవృత్తులతో ఊడిగం చేయాలా? ఈ పద్ధతి బాగాలేదు. పద్ధతి మార్చుకోవాలి. ఒకవైపు సమాజం, నాగరికత అభివృద్ధి చెందుతుంటే బీసిల జీవనోపాధికి సంబంధించి చెబుతుంటే దానిని అడ్డుకోవడం సరైంది కాదు.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, కృష్ణయ్య గారు బడ్జెట్ ప్రసంగంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ గారి నాయకత్వంలో వెనుకబడిన తరగతులకు బడ్జెట్‌లో పెద్దపీట వేసిందని చెప్పారు. కానీ ఇప్పుడు వారు మాట్లాడే తీరు ఎలా ఉన్నదంటే తెలంగాణ ప్రభుత్వం బిసిలంటే పట్టించుకోదు, బీసిల గురించి మాట్లాడినా పట్టించుకోదు, బీసిల గురించి మా ప్రభుత్వం ఆలోచన చేసింది కాబట్టే బీ.సి జాబితాలోని అన్ని కులాలకు, అన్ని వర్గాలకు వారి చేతివృత్తులను ప్రోత్సహించే విధంగా, కులవృత్తులను ప్రోత్సహించే విధంగా ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి చేసే విధంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేశాము. దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో నియోజకవర్గానికి ఒక బీ.సి గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తున్నాము. ఇది బీసి బడ్జెట్, వెనుకబడిన తరగతుల బడ్జెట్ అని కూడా పత్రికలలో రాశారు. మాకెవరూ చెప్పాల్సిన అవసరం లేదు. బీసిల పట్ల, వారి అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. క్లారిఫికేషన్‌లో ఎక్కువ సమయం తీసుకొని మాట్లాడుతున్నారని మా సభ్యులు అభ్యంతరం చెప్పారు తప్ప బీసిల పట్ల వ్యతిరేకంతో మా సభ్యులు మాట్లాడలేదు. మాకు బిసిలంటే అత్యంత గౌరవమని తెలియజేస్తున్నాను.

**శ్రీ ఆర్. కృష్ణయ్య:-** అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు బీసిలకు పారిశ్రామిక పాలసీని డిక్లేర్ చేస్తామని చెప్పలేదు. బీసి పాలసీ ఒకటి ఉన్నది. కాబట్టి దానికి రిలేటెడ్ ఇండస్ట్రీస్ ఇవ్వమని చెప్పాం. ఉదాహరణకు ఐరన్ అండ్ స్టీల్ ఇండస్ట్రీకి సంబంధించి మా కులాలకు సంబంధించిన లింకు ఉన్నది. కాబట్టి దాంట్లో కొంత భాగమివ్వమని అడిగాము. అలాగే ప్లాస్టిక్ పరిశ్రమలో, కాటన్ మిల్స్‌లో కూడా బీసిలను ఎంకరేజ్ చేయమని అడుగుతున్నాను. బ్రీవరీస్ గౌడ్లకు సంబంధించింది కాబట్టివారిని ఎంకరేజ్‌చేయమని అడుగుతున్నాను. క్రషింగ్ క్వారీ వడ్డెరలకు సంబంధించింది కాబట్టి వారిని ఎంకరేజ్ చేయమని అడుగుతున్నాను. సా మిల్స్ వడ్లోళ్లకు సంబంధించింది కాబట్టి వారిని ఎంకరేజ్ చేయమని అడుగుతున్నాను. కాబట్టి

పారిశ్రామిక విధానంలో బీసి పారిశ్రామిక విధానం కావాలని అడుగుతున్నాను తప్ప కొత్తసబ్జెక్టు లేదు. రెండవది ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాన్ని అప్పుడు అప్రీషియేట్ చేశాను, ఇప్పుడు కూడా అప్రీషియేట్ చేస్తున్నాను. మేం పారిశ్రామిక పాలసీ కావాలని అడుగుతున్నాం తప్ప ఇంకొకటి కాదు. కాబట్టి ఆ విషయంలో ప్రభుత్వం పాజిటివ్‌గా ఆలోచించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఫారెస్ట్ డిపార్ట్‌మెంటుకు సంబంధించి హరితహారం ప్రోగ్రాంలో భాగంగా చెట్లను నాటేటప్పుడు వేప, రాగి, టేకు, నేరేడు, చింత, మామిడి వంటి చెట్లను ఎక్కువ సప్లై చేయాలి. ఎందుకంటే ఫారెస్ట్ డిపార్ట్‌మెంటు ఈ చెట్లను సప్లై చేయడం లేదు. కాబట్టి వాటి ప్రొడక్షన్ ఎక్కువ చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

అర్చకుల జీతాలకు సంబంధించి ప్రభుత్వ ఎక్స్‌చెకర్ ద్వారా ఇచ్చేటట్లుగా ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. గుడిలో వచ్చే ఆదాయాన్ని బట్టి కాకుండా ప్రభుత్వం అన్ని డిపార్ట్‌మెంట్లకు ఆదాయం ఉన్నా లేకపోయినా వారికి ప్రభుత్వ ఎక్స్‌చెకర్ నుంచి జీతాలిస్తున్నది. మన భారతదేశం హిందూ సాంప్రదాయం పాటించే దేశం. కాబట్టి కచ్చితంగా హిందూ దేవాలయాలు గానీ ఇతర దేవాలయాలు గానీ ఇతర మతస్థుల దేవాలయాలకు వారియొక్క జీతాలు ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య:** అధ్యక్షా, విద్యాశాఖ మంత్రిగారు చెప్పిన సమాధానంలో పూర్తి సమాధానం రాలేదు. 250 జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపల్స్ లేరు. అంతా FACలుగా చేస్తున్నారు. అవి ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడిగితే దానికిసమాధానం రాలేదు. అట్లాగే నా నియోజకవర్గంలోని చెర్లలో 750 మంది ఎస్.సి, ఎస్.టి, బి.సి విద్యార్థులున్నారు. అక్కడ ఉన్న జూనియర్ కళాశాల చాలా పెద్ద విస్తీర్ణంలో అంటే సుమారు 20 ఎకరాలలో ఉన్నది. కాబట్టి అక్కడ డిగ్రీ కళాశాలను కూడా ఏర్పాటు చేయడానికి అధికారులు వెళ్లి పరిశీలించి మంత్రిగారు, మేము ఒక కాంప్లెక్స్ బిల్డింగు నిర్మాణం కొసం శంకుస్థాపన కూడా చేశాము. వెంకటాపురం చాలా ముఖ్యమైన కేంద్రం. కాబట్టి అక్కడ జూనియర్ కళాశాల చాలా అవసరం. కానీ ఈ కళాశాల 2002 నుంచి నిర్లక్ష్యానికి గురవుతున్నది. కాబట్టితక్షణమే అక్కడ జూనియర్ కళాశాల అవసరమున్నదని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. అట్లాగే 82 మంది JKC స్కిల్‌డెవలప్‌మెంట్ చేస్తున్న పిల్లలు 88 డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్నారు. కానీ వారికి నెలకు కేవలం రూ. 8 వేలు మాత్రమే ఇస్తున్నారు. వీళ్లు కొంత మందే ఉన్నారు కాబట్టి లెక్చరర్ల జీతాలు పెంచినట్లుగా వీరికి కూడా సుమారు 40 వేలకు పెంచితే బాగుంటుంది. ఎందుకంటే వీరు పదిహేను, ఇరవై సంవత్సరాల నుంచి అక్కడే పనిచేస్తున్నారు.

హాస్పటల్స్ భవనాలను తక్షణమే మెరుగుపర్చాల్సిన అవసరమున్నది. బడ్జెట్ కేటాయింపులు కూడా పెంచాల్సిన అవసరమున్నది. ఉస్మానియా, నీలోఫర్, గాంధీ, నిమ్స్ వంటి ఆస్పత్రులలో వెంటిలేటర్లు లేవు. అంతే కాకుండా అపరిశుభ్రంగా ఉన్న ఉస్మానియా, నీలోఫర్, గాంధీ, నిమ్స్ వంటి ఆస్పత్రులను వెంటనే పరిశుభ్రం చేయాల్సిన అవసరమున్నది.

**8.30 రా.** మా భద్రాచలం ఏరియా ఆసుపత్రి తెలంగాణ రాష్ట్రంలోనే ఒకటవ స్థానంలో ఉండి ఢిల్లీ నుంచి అవార్డ్‌ను తీసుకోవడం జరిగింది. మా ఆసుపత్రిలో డాక్టర్లు, సూపరింటెండెంట్ బాగా పనిచేస్తున్నప్పటికీ ఇంకా నాలుగైదు సివిల్ మరియు జనరల్ సర్జన్ పోస్టులు, కంటి మరియు చెవు, ముక్కు, గొంతు డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి, ఔట్‌సోర్సింగ్‌లో పని చేస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలని కోరుతున్నాను. డాక్టర్లతోబాటుగా 24 గంటలు గుట్టలోని, అడవుల్లోని పేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల పాత్ర చాలా కీలకమైనది, కావున వారికి కూడా వేతనాలను పెంచాల్సిన అవసరం ఉన్నది.

నా నియోజకవర్గంలోని భద్రాచలం, పర్ణశాల, గుమ్మడిదొడ్డి దగ్గరి ఛీకుపల్లి వాగుకు ఇప్పటికే రూ.12 కోట్లు ఇచ్చారు దానిని చాలా పెంచి టూరిజమ్‌ని అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నాను. భద్రాచలం దేవాలయానికి దాదాపుగా రెండు వందల కోట్లు కేటాయించి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నాను. అర్చకులు ఆర్తనాదలతో జీవిస్తున్నారు. దాదాపుగా ముప్పై, నలభై సంవత్సరాల నుంచి అర్చకులు దేవాలయాల్లో దీప, ధూప నైవేద్యాలతో దేవుడికి పూజలు చేస్తున్న వీరికి 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని కోరుతున్నాను. భద్రాచలం దేవాలయం తెలంగాణలో ఉన్నప్పటికీ, దేవాలయ భూములన్నీ ఆంధ్ర ప్రాంతంలో ఉన్నందున దేవాలయ పరిసర ప్రాంతాలైన కన్నయ్యగూడం, పిచ్చుకలపాడు, ఎగబాకు మొదలైన 5 గ్రామాలన్నింటిని తెలంగాణలో కలిపితే ఆ ప్రాంతంలోని దేవుడికి సంబంధించిన వెయ్యి ఎకరాలు దేవాలయానికి వస్తాయి. కావున ఈ విషయాన్ని ఆలోచించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ జలగం వెంకట్ రావు:–** అధ్యక్షా, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారు రికమెండ్ చేసిన విధంగా మరియు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా యూనివర్సిటి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీని కొత్తగూడెంలో శాంక్షన్ చేయాలని మీ ద్వారా ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కె. జానారెడ్డి:–** అధ్యక్షా, ఇప్పటికే సమయం రాత్రి 8.30 గంటలు అయ్యింది. ఇంత సేపు ఒక్కొక్క మంత్రి గారు ఇన్ని గంటల సేపు మాట్లాడిన మా సభ్యులందరూ ఓపికగా వినడంతోబాటుగా ఆఖరికి వారి క్లారిఫికేషన్స్‌ని నివృత్తి చేసుకోవడం వారి ధర్మం, మేము ఇంత ఓపికగా ఉన్నందున అధికార పక్షం వాళ్లు రాత్రి పదిగంటలైన పూర్తిగా విని క్లారిఫికేషన్స్‌ని పూర్తి చేసేంతవరకు ఉంటె మంచిదని తెలియజేస్తున్నాను. మావైపు ఇంకా కొంత మంది సభ్యులు క్లారిఫికేషన్స్ అడిగే సభ్యులు ఉన్నారు.

ఈ విషయాన్ని క్లారిఫికేషన్స్‌లో భాగంగానే తీసుకోవాలని పరిశ్రమల శాఖ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. 2013-14వ సంవత్సరంలో మైనింగ్ ద్వారా రూ.1700 కోట్లే రాగా 2017-18వ సంవత్సరంలో రూ.2800 కోట్లు వచ్చాయంటే ఎంత పెరిగిందో చూడండి అంటే ట్రెజరీ బెంచీల నుంచి హర్షం, మా వైపు నుంచి (అంతరాయం) నేను చెప్పిన పాయింట్‌ని మీరెవరూ క్యాచ్ చేయలేదనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. గతంలో వచ్చిన 1700 కోట్ల రూపాయలకు ప్రతి సంవత్సరం 20 నుంచి 30 శాతం ఆదాయం పెరుగుతుందని బడ్జెట్‌లో మీరు పెట్టుకున్న విధంగా, మీరు చెప్పిన లెక్క ప్రకారమైన 15 నుంచి 16 శాతం వృద్ధి వస్తోంది. 1700 కోట్ల రూపాయలకు 16 శాతం కలుపుకుంటే మరుసటి సంవత్సరం 2000 కోట్లు, దీనికి మరల 16 శాతం వేసుకుంటే రూ.2400 కోట్లు మరల దీనికి 16 శాతం వేసుకుంటే రూ.2800 అవుతుంది ఆటోమెటిక్‌గా ఆ విధంగా ప్రతి సంవత్సరం పెరిగే దానిలో భాగంగానే పెరిగింది కానీ మీరు పెంచారా, లేకపోతే మీ మూలంగా పెరిగిందా అనే విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలి.

ఈ మధ్య కాలంలో ధరలు పెరగడం మొదలైన విషయాలు నాకు తెలియదు. మీరు సమాధానం చెప్పే ముందర మీరు సాధించలేదు, మేము సాధించాము అనే రెండు అంశాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడండి. ఒకవేళ మీరు చెప్పినట్లుగా రూ.2800 కోట్లు వచ్చిందనే విషయాన్ని నేను కాంట్రాడిక్ట్ చేయడం లేదు. కానీ, ఆటోమెటిక్‌గా అది వస్తుంది, అది మీ గొప్పతనం కాదని చెబుతున్నాను. మా సభ్యులు అరుణ గారికి, వంశీచంద్ రెడ్డి గారికి ఇచ్చిన తరువాత మరెవరైనా కావాలంటే వారికి మైక్ ఇవ్వండి అధ్యక్ష.

**శ్రీ కె. తారకరామా రావు:–** అధ్యక్షా, మిగతా సభ్యులందరికి తరువాత సమాధానం చెబుతాను. గౌరవ ప్రతిపక్ష పెద్దలు జానారెడ్డి గారిపై ఉన్న గౌరవంతో వారు లేవనెత్తిన అంశానికి మొదటగా సమాధానం చెబుతాను. ప్రతి సంవత్సరం ఆటోమాటిక్‌గా పెరుగుతుందని, మీరు చేసిందేమి లేదని అన్నారు. ఇసుక లెక్క చెప్పమంటే మరల చెబుతాను. 2007వ సంవత్సరం నుంచి 2016-17వరకు,( అంతరాయం )

**శ్రీ కె. జానారెడ్డి:–** అధ్యక్షా, నేను ఇసుక గురించి మాట్లాడలేదు. మైనింగ్‌లో రూ.1700కోట్లకు పైగా వచ్చిందని తెలియజేసిన విషయం గురించి చెప్పండి.

**శ్రీ కె. తారకరామా రావు:–** అధ్యక్షా, సంతోషం ఏమంటే ఇసుక గురించి కాదని ఒప్పుకోవడం సంతోషం. వారున్న సమయంలో ఇసుక ద్వారా పదికోట్లకు ఎన్నడు మించలేదు, మేమున్నప్పుడు గత సంవత్సరంలో రూ.370 కోట్లు వచ్చింది, వచ్చే సంవత్సరం రూ.470 కోట్లు అవుతుంది, వారు చెప్పిన లెక్క ప్రకారమే ఒకసారి 37 రెట్లు మరోసారి 47 రెట్లు పెరిగిన విషయాన్ని వారు అంగీకరించినందుకు ధన్యవాదములు. గత 15 సంవత్సరాలుగా మీరు ప్రభుత్వంలో ఉన్నారు ఇసుక కూడా మైనింగ్‌లో భాగమే కదా. 2004వ సంవత్సరం నుంచి చెప్పాలా? ఈ మధ్య కాలం గురించి చెప్పమంటారా.

**శ్రీ కె. జానారెడ్డి:–** అధ్యక్షా, మేము అధికారం నుంచి దిగిపోయిననాడు రూ.1700 కోట్లు మీరు వచ్చిన తరువాత రూ.2800 కోట్లు, సాలీనా రూ.15,16 శాతమే పెరిగిందా లేదా, అది సాధారణంగా పెరిగేదేనా కాదా, అంతకు ముందు అలానే పెరిగింది, ఇప్పుడు అలానే పెరుగుతోంది.

**శ్రీ కె. తారకరామా రావు:–** అధ్యక్షా, 2013-14వ సంవత్సరం మీ పార్టీ అధికారం నుంచి దిగిపోయిన సమయంలో రూ.1800 కోట్లు. 2014-15వ సంవత్సరంలో మేము అధికారంలోకి వచ్చిన కేవలం మూడు నెలలకు రూ.1968 కోట్లు, ఆ తరువాత సంవత్సరం 2015-16వ సంవత్సరంలో కొత్త మినరల్ పాలసీ తీసుకురావడం వల్ల 41.70 శాతం పెరిగి రూ.2800 కోట్లకు పెరిగింది. ఆటోమాటిక్‌గా పదిహేను, పదహారు శాతం పెరుగుతుంది, మీరు చేసిందేముందని అన్నారు కానీ, 41.7 శాతం పెరిగిందని మనవి చేస్తున్నాను. మీరు పెద్దలు, మీకు అన్ని విషయాలు తెలుసు, మేము మంచి పనులు చేసినప్పుడు మమ్మల్ని గతంలో అభినందించారు. ఈ వివరాలను మీకు పంపిస్తాను, దయచేసి చూడండి. 41.7 శాతం పెరగడమనేది అసాధారణమే కదా, ఈ

వివరాలను చూసి మమ్మల్ని అభినందిస్తారని, మీ హుందా తనాన్ని నిలుపుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ చల్లా వంశీ చంద్ రెడ్డి: అధ్యక్షా, ఆరోగ్య శాఖ మంత్రి గారు మంచి వారని నేను చెప్పాను. కానీ, మైక్ తీసుకొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారనీ వారు చెప్పింది విని సిగ్గుపడాలా, నవ్వాలా అనే డౌట్ నాకు కలిగింది. ఆసుపత్రుల్లో అవినీతి, లంచగొండి తనం ఉన్నా ఫర్వాలేదు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, మందులు లేకపోయిన ఏమీ లేకపోయినా నా శాఖకు కొన్ని హెల్త్ ఇండికేటర్స్ ఉన్నాయని, దాని ప్రకారం నా శాఖ మంచిగా పనిచేస్తుందని చెప్పారు. బహుశా, మంత్రిగారికి ఎవరో రాసిచ్చిన సమాచారాన్ని చదివారని అనుకుంటున్నాను. గౌరవ మంత్రిగారు ఎమ్ఎమ్ఆర్-మెటర్నటి మోర్టాలిటి రేట్, 2011-13 రికార్డు తీసుకొని ఎమ్ఎమ్ఆర్‌ని తగ్గించామని, అది 71 శాతం అని చెప్పిన విషయం కరెక్టు కాదు, ప్రస్తుతం ఉన్న ఎమ్ఎమ్ ఆర్.

**8.40 & 8.50 రా.** 2011-2013 సంవత్సర Socio-economic outlook ప్రకారం ఎమ్.ఎమ్.ఆర్. రిపోర్టే రాలేదు. National Family Health Surveyలో వచ్చిన లేటెస్ట్ రిపోర్ట్ 2015-16 ప్రకారం The Telangana State is under-performing on the nutrition front. Mal-nutrition is very high among the children in the State. అలాగే Anemia is there among the children and women. NH – 4. 61% of the children in the age group of six to fifteen months in the State are anemic. 56.9% of the non-pregnant women and 49.9% of pregnant women are anemic. మంత్రి గారు 2011-13 ప్రకారం తగ్గిందని చెప్పారు. 2015-16 National Family Health Survey ప్రకారం రాష్ట్రంలో ఉన్న న్యూట్రీషియన్ లెవెల్స్ అండర్ పెర్‌ఫార్మింగ్‌గా ఉంది. మాల్ న్యూట్రీషియన్‌లో తెలంగాణ రాష్ట్రం ఎక్కువ స్థాయిలో ఉందనీ, అనిమిక్ లెవెల్స్ కూడా ఎక్కువ ఉన్నాయని చెప్తున్నారు. సిజేరియన్ విషయంలో భారత దేశం మొత్తం మీద చూస్తే అత్యధిక ఎక్కువ శాతం అంటే 58శాతం మన తెలంగాణ రాష్ట్రంలో ఉంది. ఇవన్నీ వాస్తవాలైతే, మైక్ దొరికితే ఇష్టం వచ్చినట్లు మాట్లాడేది నేనా లేక చూసుకోకుండా ఏది పడితే అది మాట్లాడిన మంత్రి గారా? అవినీతి విషయంలో కేవలం థర్డ్ గ్రేడ్ ఎంప్లాయీస్‌లో అవినీతి ఉందని చెప్పడం జరిగింది. 108 అంబులెన్సుల కొనుగోలు విషయంలో అవకతవకలు జరిగాయనీ, వాటి కొనుగోళ్ల విషయంలో కమీషన్లు మాట్లాడుకున్నారని నా వద్దకు వచ్చింది అని అప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉండి ఇప్పుడు టి.ఆర్.ఎస్. పార్టీలో ఉన్న గౌరవ శాసన సభ్యులు చెప్పారు. అంటే 108 వాహనాల విషయంలో అవినీతి జరిగిందంటే, టెండర్ల విషయంలో ముడుపులు ముట్టాయంటే ఆ పని చేసింది థర్డ్ గ్రేడ్ ఎంప్లాయీస్ కాదు, ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి వాళ్లు చేశారు. ఈరోజు ఒక బాధ్యత గల మంత్రి గారు మాట్లాడే పద్ధతి గాని, సభను తప్పు దోవ పట్టించడానికి తప్పుడు లెక్కలు . . .

(మైక్ కట్ చేయబడింది.)

**శ్రీమతి డి.కె.అరుణ :-** అధ్యక్షా, డి.ఎస్.సి. నోటిఫికేషన్ గురించి విద్యా శాఖా మంత్రి గారు స్పష్టత ఇవ్వలేదు. డి.ఎస్.సి.కి సంబంధించి నెల, రెండు నెలలు లేక వచ్చే విద్యా సంవత్సరం లోపల ఖాళీలను భర్తీ చేస్తారా అనే విషయం చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. గత సంవత్సరం 9335 మంది విద్యా వాలెంటీర్లను నియమించారు. ఇప్పుడు 8వేల మందికి డి.ఎస్.సి. నోటిఫికేషన్ ఇస్తామని అంటున్నారు. ఉన్న ఖాళీలన్నింటినీ కచ్చితంగా నోటిఫై చేయాలని కోరుతున్నాను. మొత్తం 529 గురుకులాలను శాంక్షన్ చేశామని చెప్పారు. ఈ సంవత్సరం 244 గురుకులాలను ప్రారంభించామని చెప్పారు. ఎన్ని గురుకుల పాఠశాలల్లో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు, ఎన్ని గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు ఉన్నాయి, ఎన్నింటికి భవనాలు లేవు, పక్కా భవనాలను ఎప్పటిలోగా నిర్మిస్తారనే విషయం చెప్పాలని కోరుతున్నాను. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున కేంద్రం నుండి నిధులు సమకూర్చుకుంటున్నారు. ఇంత పెద్ద ఎత్తున రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభిస్తున్నప్పుడు వాటికి కావాల్సిన భవనాలకు కూడా ఆరు నెలల లోపల నిధులు కేటాయించి భవన నిర్మాణాలు చేపట్టాలని కోరుతున్నాను.

మా జిల్లాలోని ఉర్దూ మీడియం జూనియర్ కాలేజీ గురించి మంత్రి గారిని అడిగాను. కాని వారి పరిధిలోకి వస్తుందో లేదో మరి సమాధానం చెప్పలేదు. మా వద్ద చాలా పెద్ద ఎత్తున మైనారిటీ పాపులేషన్ ఉంది. ఈ విషయమై మంత్రి గారు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను. నా నియోజక వర్గంలో గత ప్రభుత్వ హయాంలో Junior Colleges for Girls శాంక్షన్ అయ్యింది. అప్పుడే ల్యాండ్ కూడా గుర్తించడం జరిగింది. అమౌంట్ కూడా శాంక్షన్ అయింది కాని ఆ ల్యాండ్ ఏమైందో, బిల్డింగ్ ఏమైందో ఇప్పటి వరకు తెలియడం లేదని మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఈ విషయమై క్రింది స్థాయి అధికారులతో మాట్లాడి తక్షణమే ఆ పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. జూనియర్ కాలేజీల్లో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని మొదలు పెడతామని అన్నారు. గత సంవత్సర బడ్జెట్ సమావేశాల్లో కూడా జూనియర్ కాలేజీల్లోని

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారభిస్తామని చెప్పారు. కానీ, ప్రస్తుత బడ్జెట్‌లో ఆ విషయాన్ని ప్రస్థావించలేదు. అంటే మధ్యాహ్న భోజన పథకం ఉందా లేదా అనే విషయం మంత్రి గారు చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ జి.కిషన్ రెడ్డి :–** అధ్యక్షా, మొదటిది, మన తెలంగాణ రాష్ట్రంలో దేవాదాయ భూమి ఎంత ఉంది? ఉన్న భూమిలో ఎంత భూమి కబ్జాలో ఉంది, ఎంత భూమి కోర్టు కేసుల్లో ఉంది, ప్రస్తుతం దేవాదాయ శాఖ వద్ద ఎంత భూమి ఉందనే విషయమై ఏమైనా లెక్క వేసిందా అని అడుగుతున్నాను. రెండవది, యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ సోలార్ యూనిట్స్ మొదలు పెడుతున్నారు. వాళ్లు ఇప్పటికే తెలంగాణ గ్రిడ్‌కు కనెక్టివిటీ ఇచ్చారు. కానీ, వాళ్లు ఇంత వరకూ అగ్రిమెంట్ చేసుకోవడం లేదు. ఎస్.సి., ఎస్.టి.కి సంబంధించిన స్టార్టప్ క్రింద కేంద్ర ప్రభుత్వం ప్రతి బ్రాంచ్ విధిగా ఒక ఎస్.సి.కి, ఒక మహిళకు స్టార్టప్ క్రింద ఇండస్ట్రియల్ లోన్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఆదేశించింది. మన ఇండస్ట్రియల్ పార్కులను వాటికేమైనా లింక్‌అప్ చేశారా? సెంట్రల్ గవర్నమెంట్ తీసుకున్న పాలసీలో భాగంగా ఏమైనా కో-ఆర్డినేట్ చేస్తున్నారా అనే విషయం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

ప్రభుత్వం పాఠశాలల్లో 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్‌లు ఇవ్వడం లేదు. 8వ తరగతి వరకు యూనిఫామ్ వేసుకుని అదే స్కూల్‌లో 9,10వ తరగతికి సివిల్ డ్రెస్ వేసుకుని వస్తే బాగుండడంలేదు. కనుక వారికి కూడా యూనిఫామ్ ఇచ్చే ఆలోచన చేయాలి. సమైక్య ఆంధ్ర ప్రదేశ్‌లో 1972 సంవత్సరంలో నల్గొండ జిల్లాలో మొదటి గురుకుల పాఠశాలను ప్రారంభించడం జరిగింది. ఇప్పుడున్న కమీషనర్ మహేందర్ రెడ్డి గారు, రెడ్డి సుబ్రహ్మణ్యం గారు అక్కడ చదివినందున మంచి ఆఫీసర్లుగా తయారయ్యారు. టీచర్ల రిక్రూట్‌మెంట్‌లో చాలా జాగ్రత్త తీసుకోవాలి. ఆదరాబాదరాగా క్వాలిటీ లేని టీచర్లను తీసుకున్నట్లైతే కొన్ని వేల మంది విద్యార్థులకు నష్టం కలిగిస్తుంది. ఇంత కష్టపడి డబ్బులు ఖర్చు పెట్టి రిక్రూట్‌మెంట్ చేసినప్పుడు టీచర్లు సరిగా లేకపోతే విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి, ఈ విషయంలో విద్యాశాఖా మంత్రి గారు దృష్టికేంద్రీకరించాలి. జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలలు కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఇంతకు ముందు డా. లక్ష్మణ్ గారు చెప్పినట్లు అన్ని వర్గాలతో కూడిన మాడల్ స్కూల్స్, ప్రతి జిల్లాకు ఒక బాలికల పాఠశాల, జూనియర్ కాలేజీ, మూడు నాలుగు జిల్లాలకు కలిపి ఒక డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేస్తే గురుకుల పాఠశాలలు బాగుంటాయి. మా అంబర్‌పేట నియోజక వర్గంలో ఒక జూనియర్ కాలేజి గాని, డిగ్రీ కాలేజి గాని లేదు. కాలేజీలను ఏర్పాటు చేయడానికి సి.పి.ఎస్. స్థలం తప్ప అక్కడ వేరే స్థలం కూడా లేదు. కాబట్టి, ప్రభుత్వం ఈ విషయమై ఆలోచించాలి.

రెండు జింకలను చంపి, తుపాకులు చూపించి మన సిబ్బంధిని భయపెట్టిన వాళ్ల బండి వదిలిపెట్టి వెళ్లిపోయారు. ఇది ఆషామాషీగా తీసుకోవాల్సిన విషయం కాదు. కాబట్టి, ఈ కేసును సి.బి.సి.ఐ.డి.కి ఇస్తారో లేక టాస్క్ ఫోర్స్ పోలీసులకు ఇస్తారో అని అడుగుతున్నాను ఈ కేసును వారికి అప్పగించి నిందితులను ఎట్టి పరిస్థితుల్లోనైనా పట్టుకోవాలి. మూడు టీములుగా వచ్చి బండ్లను మార్చుకుని వెళ్లిపోయారు కాబట్టి, ఈ విషయమై కఠినంగా ఉండి ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :–** అధ్యక్షా, మా మహబూబ్ నగర్ హెడ్ క్వార్టర్లో రీసెంట్‌గా మినీ స్టేడియం శాంక్షన్ అయ్యింది. అక్కడ ఇంటర్‌నేషనల్ ప్లేయర్స్ ఉన్నారు కాబట్టి, వెంటనే పూర్తి చేయాలి. గతంలో ఉన్న పాత స్టేడియంకు రెండున్నర కోట్ల రూపాయల నిధులు విడుదల అయ్యాయి. ఆ పనులు కూడా వెంటనే ప్రారంభించాలని అడుగుతున్నాను. లేబర్ ఎంప్లాయ్‌మెంట్‌కు సంబంధించి మా జిల్లాలో 40 వేల మంది మేస్త్రీలు ఉన్నారు. లేబర్ డిపార్ట్‌మెంట్‌లో ఒక శాతం సెస్ అమౌంట్ కూడా ఉంది. స్కిల్ డెవలప్‌మెంట్ క్రింద వారికి ట్రెయినింగ్ ఇచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను. మా జిల్లాలో ఉన్న మన్యంకొండలో ఒక దేవస్థానం, కందూరులో ఒక దేవస్థానం, కురుమూర్తిలో ఒక దేవస్థానం ఉన్నాయి. ఈ మూడు దేవస్థానాలు చాలా ప్రాముఖ్యత కలిగినవి. ఆంధ్ర ప్రదేశ్ ఉన్నప్పుడు ఎవ్వరూ వాటిని పట్టించుకోలేదు. తెలంగాణ తిరుపతి అని మన్యంకొండ దేవస్థానాన్ని అంటారు. కాబట్టి, ఆ దేవస్థానానికి ప్రత్యేక నిధులు బడ్జెట్‌లో పెట్టాలని కోరుతున్నాను. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో జోగు రామన్న గారు పెద్ద పార్కును డెవలప్‌మెంట్ చేస్తున్నారు. అక్కడ గుట్టలు, వాటర్ ఫాల్స్ కూడా ఉన్నాయి. ఈ ప్రదేశం హైదరాబాదుకు చాలా దగ్గరగా ఉంటుంది కనుక దానికి ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయడం ద్వారా టూరిజం అభివృద్ధి చెందుతుంది. మహబూబ్ నగర్ నుండి ఎయిర్‌పోర్ట్‌కు నలభై ఐదు నిమిషాల్లో రావచ్చు. ఔటర్ రింగు రోడ్డుకు నేషనల్ హైవేకు మధ్యలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. అక్కడ ఐ.టి. గాని, పరిశ్రమలు గాని పెట్టినట్లైతే బాగుంటుంది. మహబూబ్ నగర్ జిల్లా వలసలు పోయే జిల్లా కనుక మరల చాలా మంది అక్కడికి వచ్చి ఉద్యోగులుగా మారే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి :–** అధ్యక్షా, వనపర్తిలో పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్ ఉంది. దానికి నిధులు లేవు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు, అక్కడి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి నిధులు విడుదల చేస్తే బాగుంటుందని గౌరవ శాసన సభ్యులు చిన్నా రెడ్డి గారు చెప్పారు. పాలమూరు యూనివర్సిటీకి ఈ బడ్జెట్‌లో ఆ రూ.40వేల కోట్లు కేటాయించాము. రూ.40కోట్ల నుండి రూ.4కోట్లను వనపర్తికి కేటాయించి, భవన నిర్మాణాలు టేకప్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

పెబ్బేరు పాలిటెక్నిక్ కాలేజీలో వేకెన్సీలు ఉన్నాయి, వాటిని ఫిలప్ చేయమని సభ్యులు అడిగారు. ప్రస్తుతం టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ స్టాఫ్ ఉన్నారు. వారిని రెగ్యులరైజ్ చేసిన తర్వాత ఇంకా వేకెన్సీలు ఉంటే ఫిలప్ చేస్తాము. డిస్ట్రిక్ట్ లైబ్రరీస్ విషయంలో డిస్ట్రిక్ట్ రీ-ఆర్గనైజేషన్ ద్వారా 31 జిల్లాలను ఏర్పాటు చేసుకున్నాము. 10 జిల్లాల్లో మాత్రమే డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరీలు ఉన్నాయి. మిగిలిన 21 జిల్లాల్లో కూడా డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తూ, మేము ఇన్‌స్ట్రక్షన్స్ కూడా ఇచ్చాము. కొత్తగా ఏర్పడిన ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్లో డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరీని ఏర్పాటు చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు చిన్నా రెడ్డి గారు, లక్ష్మణ్ గారు ఇరువురూ ఓ.యు. సెంట్రల్ యూనివర్సిటీ సెలబ్రేషన్స్‌కి సంబంధించిన విషయాన్ని మళ్లీ లేవనెత్తడం జరిగింది. దీనికి సంబంధించి ఒక రోడ్ మ్యాప్ తయారు చేస్తే బాగుంటుందని, అలుమినీని కూడా ఇన్వాల్వ్ చేస్తే బాగుంటుందని చెప్పారు. యూనివర్సిటీ వైస్ ఛైర్మన్ ఇప్పటికే అలుమినీలతో సమావేశం జరిపారు. ఓ.యు.లో ఉన్న విద్యార్థులు సెలబ్రేషన్స్‌కి వ్యతిరేకంగా ఉన్నారు, సెలబ్రేషన్స్ చేస్తే వారు అడ్డుకుంటారేమో అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అది ఏ మాత్రం వాస్తవం కాదు. ఓ.యు. సెలబ్రేషన్స్‌కి సంబంధించి 5k రన్ ఏర్పాటు చేస్తే వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు సంబంధించిన సమస్యలు కూడా ఉంటే సార్టౌట్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. లక్ష్మణ్ గారు ఘటకేసర్‌లో ఉన్న గురుకులాన్ని గురించి మాట్లాడారు. గతంలో కూడా వారు నాకు ఈ విషయాన్ని గురించి చెప్పారు. తప్పకుండా లక్ష్మణ్ గారిని ప్రత్యేకంగా పిలిపించుకుని, ఈ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలనే విషయమై మా అధికారులతో మాట్లాడి చేస్తాము. ల్యాండ్ ప్రభుత్వ ఆధీనంలో ఉంటే ల్యాండ్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నాము. తప్పకుండా దీనిని పరిగణనలోకి తీసుకుంటాము. సిటీ సెంట్రల్ లైబ్రరీని 100శాతం డిజిటలైజ్ చేయమన్నారు. అదే పని మీద ఉన్నామని తెలియజేస్తున్నాను.

డైట్స్‌కి సంబధించి 10 డైట్స్‌లో ట్రెయినింగ్ ఇవ్వడానికి ఒక్కొక్క సెక్షన్‌లో 50మంది విద్యార్థులతో ఈ విద్యా సంవత్సరం నుంచే ఒక్కొక్క సెక్షన్‌లో 50 మంది విద్యార్థులతో ఇంగ్లీష్‌మెథడాలజీలో ట్రెయినింగ్ ఇవ్వబోతున్నామని తెలియజేస్తూ, దానితోబాటు, ప్లేస్కూల్స్ మరియు ప్రీ-ప్రైమరీ స్కూల్స్ కూడా ఎన్.సి.టి.ఇ. ద్వారా ప్రీ స్కూల్ ట్రెయినింగ్ ఇవ్వడానికి పర్మిషన్ తీసుకున్నాము. ఈ సంవత్సరం నుండి ఇంటర్‌డ్యూస్ చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

దాదాపు 40వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయాలనీ, ఖాళీల సంఖ్య తగ్గిస్తున్నారనీ సభ్యులు ఆర్. కృష్ణయ్య గారు అన్నారు.

**9.00 రా.** వారికి ఆ ఫిగర్ ఎక్కడ నుంచి వచ్చిందో నాకు తెలియదు. మీకు కావాలంటే, టీచర్ పీపుల్ రేషియో ఇన్ తెలంగాణ లిస్టను మీకు ఇస్తాను. మీరు చూడండి. మీరు చూసి దాన్ని అసెస్ చేసుకొని నాకు చెబితే బాగుంటుంది. మీరు చెప్పినట్లుగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు రాసిన నోటిఫికేషన్‌లో పిఇటి పోస్టులను పెట్టాము. ఇతర క్యాటగిరిలకు సంబంధించిన ఉపాధ్యాయ పోస్టులు కూడా ఉన్నాయని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 8792 ఉపాధ్యాయ పోస్టులు ఉంటే, అందులో 900 ఉర్దూ మీడియం కోసం పెట్టాము. అందులో పిఇటి పోస్టులకు కూడా పెట్టాము. సున్నం రాజయ్యగారు మాట్లాడుతూ, అనేక జూనియర్ కాలేజీల్లో రెగ్యులర్ ప్రిన్సిపల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. పరీక్షలు ఉన్నాయని మేము ఆగాము. ఏప్రిల్ మాసంలో జూనియర్ లెక్చరర్లను, జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్స్‌గా ప్రమోట్ చేయబోతున్నామని మ్యాగ్జిమమ్ 15రోజుల లోపు ప్రమోషన్ ప్రక్రియ పూర్తవుతుందని తెలియజేస్తున్నాను. తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్లో మెంటర్స్‌గా పని చేసే వారికి జీతం రూ.8వేలు మాత్రమే ఇస్తున్నారు. దాన్ని పెంచాలని అన్నారు. వాస్తవంగా గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్‌గారు కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్స్, కాంట్రాక్ట్ లెక్చరల్స్ యొక్క వేతనం సమాన పనికి సమాన వేతనం అనే ప్రిన్సిపుల్ ఆధారంగా వాళ్లందరికి కూడా బేసిక్ పే ను ఇస్తూ, వారికి ఉత్తర్వులు కూడా ఇచ్చారు. అది కూడా అమలు చేస్తున్నాము. వీళ్ల గురించి తప్పకుండా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాము. సున్నం రాజయ్యగారి నియోజక వర్గంలో ఉన్న జూనియర్ కాలేజీని డిగ్రీకాలేజ్‌గా అప్‌గ్రేడ్ చేయాలన్నారు.

వెంకటాపురంలో జూనియల్ కాలేజీని ఏర్పాటు చేయాలన్నారు. తప్పకుండా పరిశీలిస్తామని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

జలగం వెంకట్రావ్‌గారు కొత్త గూడెంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్‌ను మొదలుపెట్టాలన్నారు. దానికి అనుగుణంగా స్టేట్ కౌన్సిల్ ఒక రెకమెండేషన్ ఇచ్చిందన్నారు. ఆ రెకమెండేషన్‌ను నేను కూడా చూశాను. ఒక సింగిల్ డిసిప్లింగ్‌లో మనం యూనివర్శిటీని మొదలు పెట్టడానికి వీలు కాదని మేము అనుకోవడం జరిగింది. తప్పకుండా కొత్తగూడెంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్‌ను మంజూరు చేద్దామని గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో చెప్పారు కాబట్టి తప్పకుండా దాని కోసం ప్రాసెస్ మొదలుపెడుతాము. మేడమ్ అరుణగారు ప్రధానంగా రెసిడెన్షియల్‌స్కూళ్లలో అకామడేషన్ లేదు. ఏ రకంగా ఇన్ని గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తున్నారని అడిగారు. వాస్తవంగా మేము టెంపరరీ అకామిడేషన్‌లోనే ఈ గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తున్నాము. రెగ్యులర్ టీచర్లు కూడా లేరు. ఔట్‌సోర్సింగ్ ద్వారా రిటైర్డ్ టీచర్ల ద్వారా స్కూల్స్ నడుపుతున్నాము. 7600 టీచర్ పోస్టులను కొత్తగా ఏర్పడిన గురుకుల పాఠశాలల్లో నియమించడానికి ఇప్పటికే టిఎస్‌పిఎస్సీ కి నోటిఫై చేశాము. విద్యా అర్హతల్లో కొన్ని మార్పులు చేయవల్సి వచ్చినందున నోటిఫికేషన్ విత్‌డ్రా చేసుకొని మళ్లీ ఫ్రెష్ నోటిఫికేషన్ విత్ రివైజ్డ్ క్వాలిఫికేషన్స్‌తో ఇవ్వడం జరుగుతుంది. మ్యాగ్జిమమ్ ఆరు నెలలు లోపు ఈ టోటల్ ప్రాసెస్‌కు సమయం పడుతుంది. మీరు కూడా మంత్రిగా పని చేశారు. అడ్మినిస్ట్రేషన్ ఏట్లా ఉంటుందో మీకు తెలుసు కాబట్టి ఆరు మాసాల లోపల వీళ్లను నియమించే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. డిఎస్సీకి సంబంధించి 8792 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి మేము తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఇది వరకే లేఖ రాసి ఉన్నాము. వాళ్లను వెంటనే ప్రాసెస్ చేయమని చెప్పాము. బహుశ ఇది కూడా ఆరు మాసాల సమయం తక్కువ కాకుండా తీసుకునే అవకాశం ఉంది.

పెద్దలు కిషన్‌రెడ్డిగారు ప్రధానంగా 9,10 వతరగతి విద్యార్థులకు యూనిఫామ్ ఇవ్వడం లేదన్నారు. వాస్తవంగా ఈ యూనిఫామ్స్‌ను సర్వశిక్షఅభియాన్‌నుంచి ఇస్తాము. కేంద్రప్రభుత్వం నుంచి 8వతరగతి వరకే సపోర్ట్ వస్తున్నది. మిడ్‌డే మీల్ కూడా 8వతరగతి వరకే సపోర్ట్ వస్తున్నది. అయినా కూడా 9,10వ తరగతుల వారికి మిడ్‌డే మీల్ పెడుతున్నాము. మీరు అడిగినట్లుగా 9,10వ తరగతి విద్యార్థులకు స్టేట్‌ఫండ్స్ నుంచే ఇచ్చే అవకాశం ఏమైనా ఉంటుందా అని ఒకసారి రాష్ట్రఆర్థికమంత్రిగారితో మాట్లాడి ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను. మీరు జనరల్‌రెసిడెన్షియల్‌పాఠశాలల గురించి కూడా మాట్లాడారు. సర్వేల ద్వారా చాలా మంచి ఫలితాలు వచ్చాయనే విషయాన్ని మీరు చెప్పారు. జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించాలనే ఆలోచన చేస్తున్నాము. ఈ సంవత్సరం తెలంగాణ స్టేట్‌రెసిడెన్షియల్ స్కూల్స్ అన్నీ కూడా 5వ తరగతి నుంచి పదవ తరగతి వరకే రన్ అవుతున్నాయి. ముందుగా వాటన్నింటిని జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసి ఆ తరువాత జనరల్‌రెసిడెన్షియల్‌స్కూల్స్ కొత్త వాటికి పోతే బాగుంటుందనే ఆలోచనతో మేము ఒక ఫైల్ కూడా గౌరవ ముఖ్యమంత్రిగారికి సర్క్యులేట్ చేయడం జరిగింది. అంబర్‌పేట్ నియోజకవర్గంలో కొత్త డిగ్రీ కాలేజీ, జూనియర్ కాలేజీ లేదన్నారు. డిగ్రీ కాలేజీ లేని నియోజకవర్గాలు మన తెలంగాణ రాష్ట్రంలో ఇంకా ఉన్నాయి. ప్రాధాన్యత క్రమంలో ఒక్క డిగ్రీ కాలేజీ కూడా లేని నియోజకవర్గాల్లో డిగ్రీ కాలేజీని ప్రారంభించాలని ఆలోనలో ఉన్నాము. లక్ష్మణ్‌గారు ముషీరాబాద్‌లో జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలని అడిగారు, తప్పకుండా ఈ విషయాన్ని పరిశీలిస్తాము. కొంచెం ముందుకు ఎగ్జిస్టింగ్ జూనియర్ కాలేజీలను, ఎగ్జిస్టింగ్ డిగ్రీ కాలేజీలను స్టెబిలైజ్ చేసుకొని అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను, ఫ్యాకల్టీని ఇచ్చి కొత్త వాటికి వెళ్లాలనేది మా ఆలోచన, గతంలో లాగ పేపర్లలో కాలేజీలు ఇచ్చి బిల్డింగ్ ఇవ్వక ఫ్యాకల్టీ ఇవ్వక ఇప్పుడు వాటన్నింటిని ఇబ్బందులకు గురి చేసే పరిస్థితికి వస్తున్నది. ఆ పరిస్థితి రావద్దనే ఉద్దేశంతోనే ఎగ్జిస్టింగ్ ఇనిస్టిట్యూట్స్ అన్ని కూడా స్ట్రెంగ్తెన్ చేయడానికి స్టెబిలైజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తు సెలవు తీసుకుంటున్నాను.

**డా.సి.లక్ష్మారెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ, వనపర్తి ఏరియా ఆసపత్రిని అప్‌గ్రేడ్ చేయమని అడగడం జరిగింది. తప్పకుండా కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన తర్వాత అన్ని కొత్త జిల్లా హెడ్‌క్వార్టర్‌లో ఉన్నా ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడానికి ఆలోచన చేస్తున్నాము. అలాగే పెబ్బేర్ సిహెచ్‌సిని 30బెడ్స్‌గా మార్చాలని అడగడం జరిగింది. గుమ్మడంలో పిహెచ్‌సిని ఏర్పాటు చేయాలని అడగడం జరిగింది. తప్పకుండా పరిశీలిస్తాము. లక్ష్మణ్‌గారు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్స్‌ని స్ట్రెంగ్తెన్ చేయమని అడగడం జరిగింది. ఆ దిశగానే గతంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌తో కంబైన్డ్‌గా మీటింగ్ పెట్టుకోవడం జరిగింది. మళ్లీ ఒకసారి వారితో మాట్లాడి దాని నిర్వహణ ఎవరు చేస్తే బాగుంటుందని నిర్ణయం తీసుకుంటాము. ఇప్పుడైతే మేమే చేస్తున్నాము. ఇప్పటికే హైదరాబాద్‌లో ఉన్న అన్ని అర్బన్ హెల్త్‌సెంటర్లను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించడం జరిగింది. కొన్ని చోట్ల పనులు జరుగుతున్నాయి. అలాగే మీరు

అన్నట్లు నార్మల్ డెలివరీలను ఎంకరేజ్ చేయాలంటే ఈ సిపిసిలు అంటే 30బెడ్స్ ఆసుపత్రులు ఉన్నాయి. హైదరాబాద్‌లో మొత్తం 12 ఆసుపత్రులు ఉన్నాయి. వాటన్నింటికి నిధులు కేటాయించడం జరిగింది. పనులు జరుగుతున్నాయి. త్వరలోనే వాటన్నింటి పనులు పూర్తి చేసి అందులోనే డెలివరీలన్నీ కూడా అయ్యే విధంగా చూస్తాము. ఎక్విప్‌మెంట్స్ మిగతా అన్ని కూడా అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు చేపడుతాము. దీని ద్వారా మెయిన్ ఆసుపత్రులకు లోడ్ కూడా తగ్గుతుంది. తప్పకుండా దీని మీద చర్యలు చేపడుతాము. రాజయ్యగారు మాట్లాడుతూ, ఉస్మానియా, గాంధీ, మిగతా మెయిన్ ఆసుపత్రుల్లో శానిటేషన్ గురించి చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులందరికి నేను కోరేదేమనగా రొటీన్‌గా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రత లేదనే మాటను అనకండి, దయచేసి గతానికి ఇప్పటికి చాలా అభివృద్ధి చెందాయి. ఈ మధ్యన కొత్తగా శానిటేషన్ పాలసీ తీసుకురావడం జరిగింది. శానిటేషన్ అండ్ సెక్యూరిటీ, పేషెంట్ కేర్, పర్ బెడ్‌కు రూ.5వేలు కేటాయిస్తున్నాము. గతంలో ఉన్న రూ.2500 ఉండేది. భద్రాచలం ఏరియా ఆసపత్రిలో స్టాఫ్ గురించి అడగడం జరిగింది. తప్పకుండా త్వరలోనే తక్కువగా ఉన్న స్టాఫ్‌ను ఫిల్ చేయడం జరుగుతుంది. వంశీచంద్‌రెడ్డి గారు మాట్లాడుతూ, నేషనల్ ఫ్యామిలి హెల్త్ సర్వేఫోర్‌బుక్‌ను చూపించడం జరిగింది. నేను ఐ.ఎమ్.ఆర్ , ఎమ్.ఎమ్.ఆర్ గురించి చెప్పాను. ఐ.ఎమ్.ఆర్ ఈ బుక్ ప్రకారం 28, పాతది 32 ఉండింది, ఇప్పుడు 28కి వచ్చింది.

**9.10 రా.** రాష్ట్రంలో జరిగిన మెటర్నల్ డెత్‌ల రికార్డు తీసుకు వచ్చి సర్వే చేసి దాని ప్రకారం ఎమ్.ఎమ్.ఆర్.లు 71గా నిర్ణయించి చెప్పడం జరిగింది. ఈ మాల్ న్యూట్రీషన్ గురించి చెప్పాలంటే, మీ నిర్వాకం వల్లనే రాష్ట్రం ఇలాంటి సమస్య ఎదుర్కొంటున్నది. ఆ రకమైన మాల్ న్యూట్రీషన్ వల్ల అనీమియా అధికం అవుతోందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా గర్భిణీ స్త్రీలకు ఆహారం అందించాలని ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. గర్భిణీ స్త్రీలలో న్యూట్రీషన్ ఇంప్రూవ్ చేయడానికి 12వేల రూపాయలతో ఒక పథకాన్ని కూడా ఈ బడ్జెట్‌లో ప్రవేశ పెట్టడం జరిగింది. భారత దేశం మొత్తంలో తెలంగాణ రాష్ట్రంలో "మిషన్ ఇంద్ర ధనుస్సు" పథకం ద్వారా ఇమ్యూనైజేషన్ కార్యక్రమం బ్రహ్మాండంగా జరిగిందని, సాక్షాత్తు ప్రధాన మంత్రి గారు ప్రశంసించడం జరిగింది. మిగతా విషయాలకు వస్తే, అవినీతి గురించి నేను చెప్పింది కాదు. మీరు మాట్లాడిందే చెబుతున్నాను. వీల్ ఛైర్‌కు రూ.10, ఇంకొక దానికి రూ.5, వేరొక దానికి రూ.50, 100 రూపాయలు ఇదంతా మీరు నేర్పిందే. గతంలో మీరు సరిగ్గా జీతాలు ఇవ్వకపోవడం వల్ల వారు ఆ రకంగా అలవాటు అయ్యారు. అదే ఇప్పుడు కంటిన్యూ అవుతోంది. కాబట్టి దాన్ని తగ్గించడానికి ప్రయత్నం జరుగుతోంది.

108 సర్వీసులకు సంబంధించిన వాహనాలు మరియు మిగతా కొనుగోళ్లకు సంబంధించి, గతంలో జరిగిన కొనుగోళ్లతో పోల్చుకుంటే, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత చాలా మాడిఫికేషన్లు రిఫార్మ్స్ తీసుకు వచ్చాము. గతంలో గాంధీ హాస్పిటల్లో కమీషన్‌కు కక్కుర్తి పడి, మంచి కంపెనీని కాకుండా లోకల్ కంపెనీ లిఫ్ట్‌లు కొనేవారు. ఈ వాహనాల కొనుగోళ్లకు సంబంధించి ఎక్కడ కూడా చిన్న అవకతవకలు కూడా జరగ లేదు. ఈ విషయంలో మీరు నవ్వుతారో, ఏడుస్తారో అది సభ్యుల విజ్ఞతకే వదిలేస్తున్నాను.

**శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:-** అధ్యక్ష, శ్రీనివాస్ గౌడ్ గారు రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులకు ట్రైనింగ్ ఇప్పించాలని కోరారు. కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు కన్‌స్ట్రక్షన్ బోర్డు నుంచి శిక్షణ ఇప్పించడం కోసం ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని న్యాక్ సంస్థకు ఈ సంవత్సరం రూ.10 కోట్లు కేటాయించడం జరిగింది. కల్వకుర్తి, మహబూబ్ నగర్, వనపర్తి, గద్వాల్ సెంటర్లలో ఇప్పటి వరకు 800 మందికి శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది. అదే విధంగా మహబూబ్‌నగర్ సెంటర్లో 263 మందికి శిక్షణ ఇస్తున్నాము. కార్మికులకు లేదా వారి కుటుంబ సభ్యులకు ఇంకా అవసరమైతే ఎంత మందికైనా ఎవరికైనా శిక్షణ ఇప్పించడానికి, మేము సిద్ధంగా ఉన్నాము. తప్పకుండా ఇప్పిస్తాము.

**శ్రీ జోగు రామన్న:-** అధ్యక్ష, గౌరవ సభ్యులు ఆర్. కృష్ణయ్య గారు అడిగిన దానికి ముందే సమాధానం చెప్పడం జరిగింది. వారు చెప్పినట్లుగా కొన్ని రకాల మొక్కలు ఉదాహరణకు, రాగి, వేప, మర్రి మొదలైనవి అన్నీ కూడా ఈ సంవత్సరం నర్సరీలో పెట్టి, సప్లై చేస్తామని చెప్పడం జరిగింది. కిషన్ రెడ్డి గారు అడిగిన దానికి కూడా నేను ముందే సమాధానం చెప్పాను. ఎంత పెద్ద వారైనా కచ్చితంగా వారిని అరెస్ట్ చేస్తాము. వంద శాతం చర్యలు తీసుకుంటాము. మేము ఏదైతే చెప్పామో, దాన్ని తప్పకుండా వారం రోజుల్లోగా చేసి రిపోర్టు చూపిస్తామని చెబుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు:-** చిన్నా రెడ్డి గారు మాట్లాడుతూ, ఇండస్ట్రియల్ పార్కులను క్రొత్త జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి జిల్లా కేంద్రంలో కూడా కావాల్సిన ల్యాండ్ బ్యాంక్ టి.ఎస్.ఐ.ఐ.సి. కి ఉంది. తప్పకుండా ఆ ప్రతిపాదనలు

పరిశీలిస్తాము. రిసోర్స్ మ్యాపింగ్ చేసి, దానికి సంబంధించి అక్కడున్న వనరులు ఏమిటో ఆలోచించి, కేవలం పార్కులు పెట్టామంటే పెట్టామని కాకుండా అక్కడ పరిశ్రమలు వచ్చే విధంగా ఆచరణాత్మకంగా, ప్రాక్టికల్‌గా, వాస్తవంగా చేస్తాము. ఆ ప్రాంతంలో పవర్ లూమ్స్‌ను కూడా క్రొత్తగా అడుగుతున్నారని అన్నారు. త్వరలోనే వనపర్తి, మరియు గద్వాల్ జిల్లాలకు రావాలని అనుకుంటున్నాను. వారితో స్థానికంగా సంప్రదించి, అధికారులు మనమందరం కూర్చొని మాట్లాడుకుని ఆ విషయంలో కూడా ఒక నిర్ణయం తీసుకుందామని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు డా. లక్ష్మణ్ గారు మాట్లాడుతూ, చిక్కడపల్లి లైబ్రరీని డిజిటలైజేషన్ చేయమని అన్నారు. విద్యా శాఖతో గౌరవ ఉప ముఖ్యమంత్రి గారి సహకారంతో ఆ కార్యక్రమాన్ని తప్పకుండా చేస్తామని నేను మీకు హామీ ఇస్తున్నాను. కృష్ణయ్య గారు మాట్లాడుతూ, టి-ప్రైమ్ మాదిరిగా బి.సి.లకు కూడా ఇవ్వాలని అన్నారు. వారికొక విషయం నేను చెప్పదలుచుకున్నాను. చరిత్రలో ఏనాడు లేని విధంగా పెద్ద మొత్తంలో రూ.1,200 కోట్ల బడ్జెట్‌ను ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్ట్‌మెంట్లో అంతర్భాగమైన హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్ డిపార్ట్‌మెంట్‌కు కేటాయించడం ద్వారా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకున్నది. మీరు అన్నట్లుగా టి ప్రైమ్ గురించి కూడా తప్పకుండా పరిశీలిస్తాము. టి-ఐడియాలో కూడా ఇన్సెంటివ్‌లు ఇచ్చామని చెప్పాను. అందులో సింహ భాగం బి.సి.లకే వచ్చిందని కూడా మీరు గుర్తించాలని కోరుతున్నాను. కావాలంటే ఆ లిస్టు తమరికి పంపిస్తాను. క్రొత్తగా బి.సి.ల పేరు మీద పెట్టడానికి అభ్యంతరం లేదు. కాకపోతే అల్టిమేట్‌గా ఇప్పుడున్న దాన్నే ఇంకొక ప్యాకేజీ రూపంలో చూపెట్టాల్సి వస్తుందేమో ఆలోచించాలని కోరుతున్నాను.

గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డి గారు మాట్లాడుతూ, పవర్ విషయంలో అగ్రిమెంట్‌లు కాలేదని చెప్పారు. అది ఎనర్జీకి సంబంధించిన విషయం, కాబట్టి ఆ వివరాలు కనుక నాకు ఇచ్చినట్లైతే నేను ఎనర్జీ మినిస్టర్ గారితో మాట్లాడి సార్టౌట్ చేస్తానని కూడా తెలియజేస్తున్నాను. ఇన్‌సెంటివ్స్ విషయంలో కూడా ఇంతకు ముందే వివరంగా చెప్పినట్టుగా తప్పకుండా ఇస్తామని చెబుతున్నాను. శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ, ఐ.టి.కి సంబంధించి మహబూబ్ నగర్లో ఇండస్ట్రియల్ పార్క్ పెట్టమన్నారు. మాకు స్థలం ఉంది. కాబట్టి వారి వద్ద ప్రతిపాదనలు ఉంటే తప్పకుండా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

**శ్రీ టి. పద్మా రావు:-** డాక్టర్ లక్ష్మణ్ గారు రెగ్యులర్ పి.ఆర్.సి. అమలు గురించి అడగడం జరిగింది. నేను ఇంతకు ముందు నా సమాధానంలోనే సెట్విన్ ఎంప్లాయిస్ డిమాండ్ ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పాను. సెట్విన్ అనేది ఒక సొసైటీ, దాంట్లో కొన్ని సాంకేతిక సమస్యలున్నాయి. ఆ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మహబూబ్ నగర్ ఎమ్.ఎల్.ఎ. శ్రీనివాస్ గౌడ్ గారు స్టేడియం నిర్మాణం పూర్తి కావాడానికి ఇంకా కొన్ని నిదులు అవసరం అవుతాయని అన్నారు. మీరు ఆ ప్రపోజల్‌ను పంపించండి కావల్సిన నిదులు మంజూరు చేయడం జరుగుతుంది.

**Deputy Speaker :-&** Endowment Minister Please address the Chair.

**శ్రీ ఇంద్ర కరణ్ రెడ్డి:-** అధ్యక్ష, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు మట్లాడుతూ, దేవాదయ శాఖలో ఉన్న భూముల వివరాలతో పాటు, అన్యాక్రాంతం అయిన భూముల వివరాలు కూడా అడగడం జరిగింది. మన రాష్ట్రంలో 3,546 దేవాలయాలకు గాను, 87,235 ఎకరాల భూమి ఉంది. ఇట్టి భూముల్లో 24,058 ఎకరాల భూమి అర్చకులకు ఇతర సర్వీసు ఇనాందారులకు, దేవాలయాలకు వివిధ రకాలుగా సేవలు అందించుటకు నిర్దేశించబడింది. 20,415 ఎకరాల భూమి వ్యవసాయ నిమిత్తం కౌలుకు ఇవ్వడం జరిగింది. 824 ఎకరాల్లో వాణిజ్య పరమైన దుకాణాలకు మరియు ఇతర కార్యకలాపాల నిమిత్తం లైసెన్సులు జారీ చేయడం జరిగింది. 17,222 ఎకరాల భూమి కొండలు, గుట్టలు, వాగులు, పొదలు బంజరు భూములతో ఉండడం వల్ల వ్యవసాయం మరియు ఇతర వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగకరంగా లేవు. 20,124 ఎకరాల భూమి ఆక్రమణలో ఉంది. ఈ భూమి కోసం వివిద న్యాయస్థానాల్లో మరియు రెవెన్యూ కోర్టుల యందు 1,124 కేసులు దాఖలు చేయగా 387 కేసులు పరిష్కరించబడ్డాయి. ప్రధానంగా దేవాదయ శాఖ భూముల నిర్వహణ మరియు ఫౌండర్ ట్రస్టీలకు సంబంధించిన వ్యవహారాల సత్వర పరిష్కారం కోసం 2010వ సంవత్సరంలో దేవాదయ శాఖ ట్రైబ్యునల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి ట్రైబ్యునల్ నందు ఇప్పటి వరకు 179 భూ వివాద కేసులు పరిష్కరించబడ్డాయి. 16 కేసుల్లో 85 ఎకరాల 20 గుంటల భూమిని దేవాదయ శాఖ స్వాధీన పరుచుకుంది. మిగతా కేసుల్లో హైకోర్టు నుండి స్టే ఆర్డరు ఉండడం మరియు ఇతర కారణాల వలన అట్టి భూములను స్వాధీనపరుచుకోవడంలో ఇబ్బందులు ఎదురౌతున్నాయి.

దేవాదయ శాఖ భూమి మీద హక్కులను నిరూపించుకోవడానికి గాను సహాయ కమీషనర్, సేతువారి ఖాస్రా, వసూలు బాకీ, మరియు ఇనాము రిజిష్టర్ మొదలగు రెవెన్యూ రికార్డులు, మరియు దేవాదాయ శాఖ రికార్డులు, మంతకాబులు మొదలగు వివరాలతో సరి పోల్చుకొని ఆక్రమణలు తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నాము. దేవాదయ శాఖ భూములు అన్యాక్రాంతము కాకుండా ఎప్పటికప్పుడు దేవాదయ శాఖలోని ఉన్నతాధికారులతో పాటుగా ఆయా జిల్లాల సహాయ కమీషనర్, దేవాదయ శాఖ కార్య నిర్వహణ అధికారులతో నిర్ణీత కాల వ్యవధిలో సమీక్ష జరుపుతున్నాము. అంతేగాక మొత్తం దేవాదయ శాఖ భూముల వివరాలు జిల్లా కలెక్టర్లకు పంపుతూ, అట్టి భూములకు సంబంధించిన కేసుల సత్వర పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటూ, మొత్తం భూములకు సంబంధించిన పట్టాదారు పాస్ బుక్‌లను జారీ చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

**9.20 రా.** దేవాదాయ భూములు అవసరమైన పక్షంలో ఆయా ప్రభుత్వ శాఖలు హైకోర్టు వారి అనుమతి పొందిన తరువాత భూసేకరణ నియమాలకు అనుగుణంగా డబ్బులు చెల్లించుటకు అనుమతులు ఇవ్వడమైనది. దేవాదాయ పరిరక్షణ కోసం పూర్తి స్థాయి చర్యలు గైకొనబడుతుంది.

అదే విధంగా సున్నం రాజయ్య భద్రాచలం గురించి అడిగారు. 1048 ఎకరాల భూమి ఆంధ్ర ప్రాంతంలో ఉంది. కృష్ణా జిల్లాలో 14ఎకరాల 61గుంటలు , గుంటూరులో 26 ఎకరాల 45 గుంటలు, ప్రకాశం జిల్లాలో 34 ఎకరాల 13 గుంటలు, తూర్పు గోదావరి జిల్లాలో 911ఎకరాల 78 గుంటలు, పశ్చిమ గోదావరిలో 20 ఎకరాలు, కర్నూలులో 41 ఎకరాలు. ఈ భూముల ద్వారా సంవత్సరానికి రూ.7.8 లక్షల ఆదాయం వస్తుంది. పురుషోత్తమ పట్నం ఎంక్రోచర్స్ ద్వారా రూ.15 లక్షల ఆదాయం వస్తుంది. ఈ విధంగా ప్రభుత్వానికి దేవాలయాల భూములకు సంబంధించి కౌలు రూపంలో దేవస్థానానికి ఆదాయం రావడం జరుగుతుంది. కృష్ణయ్యగారు 010 పద్దు క్రింద అర్చకులకు జీతాల గురించి అడిగారు. 010 పద్దు ఉత్పన్నం కాదు. అదే రకంగా జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు వస్తుంది.

పద్మావతిగారు ఆర్కిటెక్ట్‌ల గురించి అడిగారు. భద్రాచలం దేవాలయం గురించి చెప్పారు. తప్పకుండా ఆర్కిటెక్ట్‌ల సలహా తీసుకుంటాము. యాదగిరి గుట్టకు సంబంధించిన దానిలో యాదగిరి గుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ వారు చూస్తున్నారని, దేవాదాయ శాఖకు సంబంధం లేదని తెలియ చేస్తున్నాను. సభ్యులు ఇచ్చిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎ. చందూలాల్: అధ్యక్షా, సున్నం రాజయ్యగారు పర్ణశాల గురించి అడిగారు. వివరాలు పంపిస్తాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, పరిశ్రమల శాఖమంత్రిగారు నాకు ఇప్పుడే పంపినారు. వారు చెప్పిన దానిలో 2013-14లో రూ.1800కోట్లు , 2014-15లో రూ. రూ.1900కోట్లు అంటే నేను చెప్పిన విధంగా సుమారు రూ.2000కోట్లు అయింది. 2015-16లో రూ.28 వచ్చింది. దానిలో ఇసుకతో కలిపి అని మీరు వ్రాశారు అది 400 అయితే 2400 అవుతుంది. అది 2400 అయితే ఈసారి 2900 అదే 16, 17, 18 శాతం పెరిగింది కదా. ఇది గుర్తుంచుకోండి.

## 2017-2018 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

**(ఆమోదించబడినవి)**

**MADAM DEPUTY SPEAKER:-** The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 10,215,30,47,000/- under Demand No. 12 – School Education. "

"That the Government be granted a sum not exceeding Rs. 2110,57,25,000/- under Demand No. 13 – Higher Education. "

"That the Government be granted a sum not exceeding Rs. 379,85,08,000/- under Demand No. 14 – Technical Education. "

"That the Government be granted a sum not exceeding Rs. 104,30,28,000/- under Demand No. 15 – Sports and Youth Services. "

"That the Government be granted a sum not exceeding Rs. 5976,16,78,000/- under Demand No. 16 – Medical & Health. "

"That the Government be granted a sum not exceeding Rs. 625,57,97,000/- under Demand No. 20 – Labor & Employment. "

"That the Government be granted a sum not exceeding Rs. 134,69,17,000/- under Demand No. 26 – Administration of Religious Endowments. "

"That the Government be granted a sum not exceeding Rs. 331,60,57,000/- under Demand No. 29 – Forest, Science & Technology and Environment. "

"That the Government be granted a sum not exceeding Rs. 985,14,79,000/- under Demand No. 36 – Industries and Commerce. "

"That the Government be granted a sum not exceeding Rs. 252,88,53,000/- under Demand No. 39– Information, Technology and Communications."

"That the Government be granted a sum not exceeding Rs. 1,39,97,000/- under Demand No. 40 – Public Enterprises. "

"That the Government be granted a sum not exceeding Rs. 93,73,12,000 under Demand No.37 – Tourism and Culture. "

(PAUSE)

The motion was adopted and the Demands were Granted. **(అనుబంధం-2)**

## DEMAND No. XII
## SCHOOL EDUCATION

**MADAM DEPUTY SPEAKER :** The question is:

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలోని పలు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్ సంఖ్య పెరుగుతున్నప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉన్నప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీగా ఉన్న బోధనా మరియు బోధనేతర సిబ్బంది ఖాళీలను లను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాథమిక పాఠశాలల భవనాలు శిధిలావస్థకు చేరుకుంటున్నప్పటికి వాటి పున : నిర్మాణానికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాథమిక పాఠశాలలో త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

హైదరాబాదు నగరంలోని Bapunagar Government స్కూల్‌కు ఇచ్చిన Land ఇంత వరకు తిరిగి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామ ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లో తరగతి గదుల కొరతను ఇప్పటికి తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

వికారాబాద్ జిల్లా పరిగిలో ప్రభుత్వ ITI కళాశాల ఏర్పాటు గురించి.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

వికారాబాద్ జిల్లా, పరిగిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం కొరకు.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

భూపాల పల్లి మొగిళ్ళ పల్లి మండలం కొర్కిశాల గ్రామం పాఠశాల మరుగుదొడ్లు నిర్మించనందుకు.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో గల రాంనగర్ ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

నల్లగొండ జాల్లా చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలోని పాఠశాలలో మరుగుదోడ్లను నిర్మించినా సరిగా నిర్మహించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/

భూపాలపల్లి జిల్లా, మొగిల్ల పల్లి మండలం పోరుగల్లు గ్రామంలోని పాఠశాలలో బాలికలకు మరుగుదొడ్డు మరియు ప్రహారి గోడ నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

మేడ్చెల్ మండలం శ్రీ రంగవరం గ్రామంలో స్కూల్ కాంపౌండ్ నిర్మాణం పూర్తి కానందుకు.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

హైదరాబాదు నగరంలో అంబర్ పేట ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీటి సరఫరా, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచకపోవడం భవనాల కొరత ఏర్పడటంపట్ల నిరసగనా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

For not Sanctioning Government Jr. College Musheerabad Assembly Constituency as assured by Education Minister.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

For not upgrading Jawaharnagar Primary School to High School in Musheerabad Assembly Constituency.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

For not Constructing Compound Wall to the Primary School, Jawaharnagar In Gandhingar Division Musheerabad Assembly Constituency.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

జూబ్లీహిల్స్ - ఫిలింనగర్, వినాయక్‌నగర్‌లో కొత్త పాఠశాల భవనం నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కె.జి. టు పి.జి విద్యను ఇంకా ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

1998 డి. ఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలిస్తామని హామీ యిచ్చి అమలు పర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో పి. ఇ.టి. పోస్టుల భర్తీ చేసి క్రీడలపట్ల ఆసక్తి వున్న పేద విద్యార్థులకు తగిన ప్రోత్సాహం కల్పించనందుకు, అన్ని రకాల ఆట వస్తువులు, పాఠశాల మైదానం వంటి సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ శిక్షణ లైబ్రరీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యా ప్రమాణాలు మెరుగుపర్చే చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న భాషా పండితులకు ప్రమోషన్లు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ, టాయిలెట్స్, భవనాల నిర్వహణ,బెంచీలు, ఫ్యాన్లు, మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ మోడల్ స్కూల్స్ నందు సబ్జెక్ట్ టీచర్స్ లేకపోవడం, యితర మౌలిక వసతులు సక్రమంగా కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయ నియామకాలు - నాణ్యతా ప్రమాణాలు పెంచాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న స్వీపర్లు, అటెండర్లు, నాన్ - టీచింగ్ సిబ్బందికి కనీస వేతనాలు, సిబ్బంది - నియమామకం చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టు ప్రతి సంవత్సరం భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

1994,1996, 1998 డి.యస్.సి. అర్హతగల అభ్యర్థులకు ఉపాధ్యాయ నియామకాలు కల్పిస్తామని యిచ్చిన హామీని అమలుపర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తండాలలోని పాఠశాలలకు కె.జి. టు పి.జి.లో భాగంగా ఇంగ్లీష్ టీచర్‌ను కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10215,30,47,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ఫ్లెక్సీ ప్రింటర్స్‌కు ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా ఈ రంగంలో 3 లక్షలమంది జీవనోపాధి పొందుతుంటే, వారి ఉపాధిని పట్టించుకోకుండా ఫెక్సీల నిషేధం విధించి ఆర్థిక యిబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

**DEMAND nO. XIII**

**HIGHER EDUCATION**

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

ఉస్మానియా యూనివర్సిటి పాలకమండలి ప్రతిపాదనలకు అనుగుణంగా ఉస్మానియా యూనివర్సిటి శతాబ్ది ఉత్సవాలకు తగినన్ని నిధులను విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

విద్యార్థుల సంఖ్యను సాకుగా చూపి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి గ్రామ ప్రాంతాలకు దూరంగా క్లస్టర్ పాఠశాలలను ప్రారంభించే ఆలోచనలను చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

రాష్ట్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న బోధనా మరియు బోధనేతర సిబ్బంది భర్తీకి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ఉన్నత పాఠశాలల్లో ప్రమాణాలకు అనుగుణంగా క్రీడల అభివృద్ధికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

వివిధ జిల్లాలలో అనేక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో క్రీడా ప్రాంగణం లేనప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయులు లేనప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

హైదరాబాదు నగరంలోని అంబర్‌పేట అసెంబ్లీ నల్లకుంట ప్రాంతంలోని తెలుగు ప్రాంచ్య కళాశాల భవనం పాతబడిపోయి శిధిలం కావడం, సంస్థలో రోజురోజుకు విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నా, నూతన భవనం అక్కడే నిర్మించడానికి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

కామారెడ్డి జిల్లా బాన్స్‌వాడ జూనియర్ కళాశాల దగ్గర రోడ్డు, డ్రైనేజి సరిగ్గాలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

మేడ్చెల్ మండలంలో డిగ్రీ కళాశాల మంజూరైనా నేటికి స్థాపించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

మెదక్ జిల్లా అల్లాదుర్గ్ మండల కేంద్రంలో శంఖుస్థాపన చేసిన జూనియర్ కాలేజీ నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

Allocating Rs. 200/- Crores only for O.U during Centenary Celebrations.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక, నాన్ – టీచింగ్ పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతనం, వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నా నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

విద్యార్థులకు ఫీజు రీ – ఇంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ సమయానికి యివ్వకుండా యిబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వ తీరుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

ప్రభుత్వ కళాశాలల్లో ల్యాబ్స్, లైబ్రరీ, క్రీడా వస్తువులు, గ్రౌండ్, ప్రహరీ గోడ వంటి సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను జూనియర్ కాలేజిగా మంజూరు చేయమని విన్నవించుకున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గ కేంద్రంలో గిరిజన గురుకుల ప్రభుత్వ జూనియర్ కాలేజిలో 500 మంది గిరిజన విద్యార్థులున్నారు. ఉన్నత చదువు కొరకు డిగ్రీ కాలేజీ అక్కడే ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఎన్ని విన్నపాలు పెట్టుకున్నా మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2110,57,25,000/- for Higher Education Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గం, చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మంజూరు చేయాలని ప్రభుత్వానికి ఎన్ని విన్నపాలు పెట్టుకున్నా మంజూరు చేయనందుకు నిరసనగా.

## DEMAND No. XIV
## TECHNICAL EDUCATION

To reduce the allotment of Rs. 379,85,08,000/- for Technical Education Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ఉపాధి అవకాశాలను పెంపొందించే వృత్తి కళాశాలల ఏర్పాటుకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 379,85,08,000- for Technical Education Rs. 100/-

ప్రాథమిక ఉన్నత పాఠశాలల స్థాయిలోనే సాంకేతిక విద్యకు సంబంధించిన పాఠ్యాంశాలను ప్రవేశపెట్టనందుకు నిసనగా.

To reduce the allotment of Rs. 379,85,08,000/- for Technical Education Rs. 100/-

రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో సాంకేతిక విద్యను బోధించే కళాశాలలను తగినంతగా ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 379,85,08,000/- for Technical Education Rs. 100/-

రాష్ట్రంలో ప్రతి జిల్లా కేంద్రంలోను ఐ.టి.ఐ. శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 379,85,08,000/- for Technical Education Rs. 100/-

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత యువతకు కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణను ఇచ్చేందుకు ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 379,85,08,000/- for Technical Education Rs. 100/-

రాష్ట్రంలో మరిన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ రంగంలో పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 379,85,08,000/- for Technical Education Rs. 100/-

రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో ఉన్న వృత్తి విద్యా కళాశాలల్లో ఖాళీగా ఉన్న బోధనా భోధనేతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 379,85,08,000/- for Technical Education Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గవర్నమెంట్ సాంకేతిక శిక్షణా కేంద్రాలకు సొంత భవనాలు లేనప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 379,85,08,000/- for Technical Education Rs. 100/-

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మేజర్ గ్రామ పంచాయితీలో (పట్టణం) లో సాంకేతిక విద్యకు సంబంధించి అవకాశాలు,మౌలిక వసతులు కల్పించనందుకు.

To reduce the allotment of Rs. 379,85,08,000/- for Technical Education Rs. 100/-

ప్రభుత్వ ఐ.టి. ఐ. పాలిటెక్నిక్ కాలేజీల్లో మౌలిక వసతులు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 379,85,08,000/- for Technical Education Rs. 100/-

ప్రతి జిల్లా మరియు నియోజకవర్గకేంద్రల్లో ఐ.టి. ఐ. పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటుచేసి, విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

## DEMAND NO. XV
## SPORTS AND YOUTH SERVICES

To reduce the allotment of Rs. 104,30,28,000/- for Sports and Youth Services Rs. 100/-

రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలోను మిని స్టేడియం నిర్మాణాన్ని చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 104,30,28,000/- for Sports and Youth Services Rs. 100/-

ప్రభుత్వ రంగ అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ క్రీడలకు సంబంధించిన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 104,30,28,000/- for Sports and Youth Services Rs. 100/-

క్రికెట్, టెన్నిస్, బాడ్మింటన్ అకాడమీల ఏర్పాటు తరహాలోనే మిగిలిన క్రీడల అకాడమీల ఏర్పాటుకు తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 104,30,28,000/- for Sports and Youth Services Rs. 100/-

పలు క్రీడలకు సంబంధించిన జాతీయ – అంతర్జాతీయ పోటీల నిర్వహణను రాష్ట్రంలో కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 104,30,28,000/- for Sports and Youth Services Rs. 100/-

రాష్ట్రంలోని వివిధ జిల్లా కేంద్రాలలో భారీ స్టేడియాల నిర్మాణానికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 104,30,28,000/- for Sports and Youth Services Rs. 100/-

G.H.M.C. పరిధిలోని స్టేడియంలలో జరిగే వివిధ క్రీడలకు సంబంధించిన అంతర్జాతీయ పోటీలను సామాన్య ప్రజలు వీక్షించేందుకు తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 104,30,28,000/- for Sports and Youth Services Rs. 100/-

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలో క్రీడల అభివృద్ధికి ఎటువంటి ప్రోత్సాహక చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 104,30,28,000/- for Sports and Youth Services Rs. 100/-

రాష్ట్రవ్యాప్తంగా యువతకు మానసిక వికాస అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 104,30,28,000/- for Sports and Youth Services Rs. 100/-

మేడ్చెల్ మండలంలో స్టేడియం నిర్మాణం పూర్తి కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 104,30,28,000/- for Sports and Youth Services Rs. 100/-

వరంగల్ రూరల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం / స్టేడియం నిర్మించని కారణమున.

To reduce the allotment of Rs. 104,30,28,000/- for Sports and Youth Services Rs. 100/-

For encroaching the Revenue Land by Excise Department at Ranganapur Slum, Musheerabad meant for SC's Welfare Community Hall.

To reduce the allotment of Rs. 104,30,28,000/- for Sports and Youth Services Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి, క్రీడల పట్ల ఆసక్తి కలిగిన వారికి తగిన ప్రోత్సాహం యివ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

## DEMAND No. XVI
## MEDICAL AND HEALTH

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో బాలింతల మ రణాలను అరికట్టలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలో స్వైన్ ఫ్లూ వ్యాధి వ్యాప్తిని నియంత్రించలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కల్పనను పెంపొందించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలోని PHC లలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనను చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య మరియు వైద్యసేవ సిబ్బంది ఖాళీలను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

ప్రతి జిల్లా కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న నర్సుల సర్వీసులను క్రమబద్ధీకరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలో డెంగీ వ్యాధి వ్యాప్తిని నియంత్రించలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలోని ప్రయివేటు మరియు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులలో అవాంఛిత చికిత్స విధానాల పోకడను నియంత్రించలేకపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

హైదరాబాదు నగరంలోని అంబర్‌పేట అసెంబ్లీ పరిధిలోని ప్రభుత్వ వైద్య శాలకు వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం వహిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

రంగారెడ్డి జిల్లా యాచారంలో ప్రభుత్వ వైద్య శాల భవనాలు రిపేర్ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 379,85,08,000/- for Technical Education Rs. 100/-

ఖమ్మం జిల్లా కొర్లగూడెం గ్రామం నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం అన్నకొండ గ్రామంలో ప్రతిపాదిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC) నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

ఎర్రగడ్డ అయుర్వేద వైద్యశాలలో కనీస మందులు సకాలంలో సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

ఎర్రగడ్డ అయుర్వేద వైదశాలలో కనీస కరెంటు బిల్లులు, ఇతర వసతుల కోసం సకాలంలో చెల్లింపులు జరుపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

చార్మినార్ నిజామియా టి.బి. వైద్యశాల ప్రాంగణంలోని ఆయుర్వేద వైద్య శాల O.P. విభాగం యొక్క నిర్మాణంలో ఆలస్యం జరుగుతున్నందున నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

ఉస్మానియా వైద్యశాలలో పరిశుభ్రతను పాటించడం కోసం కాంట్రాక్టర్ బాధ్యత నిర్వహణ లోపాలను అరికట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

ఖైరతాబాద్‌లో ప్రభుత్వ వైద్యశాల ప్రారంభం చేయనందుకు (పని పూర్తయినా) నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు, సిబ్బంది కొరత తీర్చకుండా పేద, మధ్య తరగతి రోగుల ప్రాణాలు కాపాడలేని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

ఉస్మానియా హాస్పిటల్ యందు సి.టి. మరియు ఎం.ఆర్.ఐ. స్కాన్ మిషన్ తరచు రిపేర్లకు గురై రోగులు యిబ్బంది పడుతున్నందున, రోగుల సౌకర్యార్థం రెండు సి.టి. మరియు, ఎం. ఆర్. ఐ స్కాన్ మిషన్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

తెలంగాణా రాష్ట్రంలో కార్పోరేట్ ఆసుపత్రుల ధన దాహానికి అడ్డుకట్ట వేయాలని, ఫీజులను నియంత్రించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

గాంధీ జనరల్ హాస్పిటల్, సికింద్రాబాద్ నందు ఔట్ సోర్సింగ్ నర్సులుగా చేరి 15 సంవత్సరాలనుండి పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న వారిని ఖాళీ పోస్టుల్లో అబ్జార్బ్ చేయాలని, వేతనం పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆందోళన చేస్తున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

317,108 అంబులెన్స్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులను, ఆరోగ్యశ్రీ, 104, ఎన్. హెచ్. ఎం., ఐ.కె.పి. కాంట్రాక్టు ఉద్యోగులను మాదిరిగా పరిగణించాలని కోరుతున్నా ప్రైవేటు ఉద్యోగులుగా పరిగణిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

నీలోఫర్ ఆసుపత్రిలో ప్రభుత్వ వైఫల్యం కారణంగా మరణించిన 5 మంది మహిళల కుటుంబాలకు పరిహారం అందించాలని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

నీలోఫర్ ఆసుపత్రిలో టి. ఆర్. ఎస్. అధికారంలోకి వచ్చిన తర్వాత 2016 నుండి ఇప్పటి వరకు ఒక్క సంవత్సరంలోనే 1091 మంది పసి పిల్లలు మరణించిన మరణాల నియంత్రణకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

నిలోఫర్ హాస్పిటల్ యందు కొత్తగా నిర్మించిన భవనం పూర్తి చేసి 5 సంవత్సరాలు గడుస్తున్న పేద రోగులకు వినియోగించకుండా వసతి, మెరుగైన వైద్యం లేకుండా రోగులు యిబ్బంది పడుతున్నా భవనాన్ని ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్ర సచివాలయానికి కిలో మీటర్ దూరంలో వున్న నీలోఫర్ హాస్పిటల్ యందు వసతి సౌకర్యం లేక రోగులకు కనీస వైద్య సౌకర్యాలు లేక రోగులు యిబ్బందులు పడుతూ, ప్రాణాలు పోతున్నా పాలకులు గుళ్లు, గోపురాలకు యిస్తున్న ప్రాధాన్యత ప్రజల ప్రాణాలకు యివ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో నాలుగు తాండాలను ఒక జోన్‌గా గుర్తించి 24 గంటలు రెగ్యులర్‌గా ఒక డాక్టర్‌ను నియమిస్తామని చెప్పి, అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

ప్రభుత్వ ఆస్పత్రులలో సిబ్బంది, మౌలిక సదుపాయాలు కలిచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

ఉస్మానియ జనరల్ హాస్పిటల్‌కు తగిన నిధులు కేటాయించి, పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో వైద్య సౌకర్యాలు మెరుగుపర్చేందుకు తక్షణం కృషి చేయాలని, పేదలకు ఆర్థిక భారం లేకుండా వైద్యం చేయించుకునే అవకాశం కల్పించాలని కోరుతున్నా నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

గిరిజన ప్రాంతాల్లో పి.హెచ్.సి.లలో కనీస సౌకర్యాలు కల్పించి, గిరిజనులకు వైద్యం అందుబాటులోకి తేవాలని కోరుతున్నా, పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

ప్రవేటు అస్పత్రుల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని కోరుతున్నా పట్టించుకోకుండా కార్పోరేట్ యాజమాన్యానికి ప్రభుత్వం తీరుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

108 అంబులెన్స్ సర్వీస్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులను ఆరోగ్యశ్రీ, 104, ఎన్.హెచ్. ఎం. ఐ.కె.పి. ఉద్యోగుల మాదిరిగా ప్రభుత్వ రంగంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతున్నా పట్టించుకోకుండా ప్రైవేట్ ఉద్యోగులుగా చూస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5976,16,78,000/- for Medical and Health Rs. 100/-

భద్రాచలం పట్టణంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఒక్కటే వున్నది. పట్టణంలో 46 శివారు కాలనీలున్నాయి. కాలనీల ప్రజలకు పి.హెచ్.సి. హాస్పిటల్ అవసరం ఉన్నదని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోనందుకు నిరసనగా.

## DEMAND No. XX
## LABOUR AND EMPLOYMENT

To reduce the allotment of Rs. 625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న అనేక మంది కార్మికులకు కనీస వేతనాల చెల్లింపు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న వివిధ కేటగిరీల పోస్టుల భర్తీకి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మహిళా కూలీలకు పురుష కూలీలతో సమానంగా వేతనాలను చెల్లించే ప్రక్రియను సమర్థవంతంగా అమలు పరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

రాష్ట్రంలో బి.డి. తయారీ రంగంలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలు సమర్థవంతంగా అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

రాష్ట్రంలో పెద్ద పెద్ద సూపర్ మార్కెట్లు, మరియు బట్టల దుకాణాల్లో పనిచేసే కార్మికులకు అనేక చోట్ల పనివేళలు మరియు కనీస వేతనాల చెల్లింపు చట్టాలు సక్రమంగా అమలు కానప్పటికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

రాష్ట్రంలో పలు హోటల్స్ మరియు దుకాణాల్లో Child Labour తో పనిచేయిస్తున్నప్పటికి అట్టి సంఘటనల నియంత్రణకు ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

రాష్ట్రంలో అనేక ప్రయివేట్ పరిశ్రమల్లో కార్మికులకు తక్షణ వైద్య అవసరాలకు సంబంధించిన సౌకర్యాల కల్పన లేనప్పటికీ ప్రభుత్వం ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

నిర్మల్ జిల్లా యందు హోళి విషయంలో ముస్లింలకు వ్యతిరేకంగా పండుగ నిర్వహిస్తున్నారంటు అరెస్ట్ చేసినందుకు.

To reduce the allotment of Rs. 625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

జనగామ పట్టణంలోని 2వ వార్డు సూర్యాపేట రోడ్డులో గల ఏసిరెడ్డి గుడిసె వాసులకు పట్టలిచ్చి గుడిసె వాసులను అందుకోవాలని కోరుతున్నా యివ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

తునికాకు సేకరిస్తూ మరణించిన లేదా అటవీ జంతువుల బారిన పడి మరణించిన వారి కుటుంబాలను ఆదుకునుందుకు 5 లక్షలు, గాయపడ్డ వారికి 1 లక్ష రూపాయలు చెల్లించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 625,57,97,000/- for Labour and Employment Rs. 100/-

తునికాకు కూలీలకు పెండింగ్‌లో వున్న బోనస్ బకాయి వేల కోట్లు ఒక్క ఖమ్మం జిల్లాలో 70 కోట్లు యివ్వనందుకు నిరసనగా.

## DEMAND No. XXVI

## ADMINISTRATION RELIGIOUS ENDOWMENTS

To reduce the allotment of Rs.134,69,17,000/- for Administration of Religious Endowments Rs.100/-

రాష్ట్రంలో జీర్ణావస్థలో ఉన్న అనేక పురాతన దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.134,69,17,000/- for Administration of Religious Endowments Rs.100/-

రాష్ట్రంలో అన్యాక్రాంతం అయిన వివిధ దేవాలయాలకు చెందిన భూముల స్వాధీనానికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.134,69,17,000/- for Administration of Religious Endowments Rs.100/-

రాష్ట్రంలోని దేవాలయ మరియు ధర్మాదాయ శాఖలో కాంట్రాక్ట్ మరియు out sourcing ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసులను క్రమ బద్ధీకరించేందుకు ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.134,69,17,000/- for Administration of Religious Endowments Rs.100/-

రాష్ట్రంలోని అనేక దేవాలయాల్లో ధూప, దీప నైవేద్య కార్యక్రమాలు సక్రమంగా అమలు పరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.134,69,17,000/- for Administration of Religious Endowments Rs.100/-

రాష్ట్రంలోని అటవీ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా చెట్లు నరికివేత, కలప అక్రమ రవాణా వంటి సంఘటనలను అరికట్టలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.134,69,17,000/- for Administration of Religious Endowments Rs.100/-

రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో డబల్ బెడ్ రూంలు కట్టిస్తామని చెప్పి కట్టించనందుకు.

**DEMAND No. XXIX**

**FOREST, SCIENCE, TECHNOLOGY AND ENVIRONMENT**

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Sceience Technology and Environment Rs.100/-

పారిశ్రామిక వ్యర్థాల కారణంగా GHMC పరిధిలోని అనేక నీటి వనరులు కలుషితం అవుతున్నప్పటికి తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Sceience Technology and Environment Rs.100/-

రాష్ట్రంలోని అటవీ ప్రాంతంలో నిబందనలకు విరుద్ధంగా చెట్లు నరికివేత, కలప అక్రమ రవాణా వంటి సంఘటనలను అరికట్టలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Sceience Technology and Environment Rs.100/-

రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో హరితహారం కార్యక్రమం క్రింద నాటిన మొక్కల పర్యవేక్షణకు సరైన ఏర్పాట్లను చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Sceience Technology and Environment Rs.100/-

GHMC పరిధిలోని పలు కార్మాగారాలు నిబంధనలకు విరుద్ధంగా వదులుతున్న విషవాయువుల కారణంగా పర్యావరణానికి హాని కలుగుతున్నప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Sceience Technology and Environment Rs.100/-

రాష్ట్రంలోని అటవి శాఖకు చెందిన అనేక చెక్‌పోస్టులలో మౌలిక సదుపాయాల కొరత ఉన్నప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Sceience Technology and Environment Rs.100/-

రాష్ట్రంలోని అటవిశాఖ పరిధిలో అనేక చెక్‌పోస్టుల నిర్వహణకు సంబంధించిన పర్యవేక్షణ లోపం ఉన్నప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Sceience Technology and Environment Rs.100/-

రాష్ట్రంలోని వర్షాబావ పరిస్థితులు ఉన్న అనేక ప్రాంతాలలో సామాజిక అడవుల పెంపకానికి సంబంధించిన కార్యక్రమాలను అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Sceience Technology and Environment Rs.100/-

పొరుగు రాష్ట్రాల ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణ కారణంగా ముంపుకు గురవుతున్న తెలంగాణా రాష్ట్రంలోని అటవీ భూముల పరిరక్షణకు మరియు ప్రత్యామ్నాయాలకు ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Sceience Technology and Environment Rs.100/-

భువనగిరి యాదాద్రి జిల్లా పోచంపల్లి మండల పరిధిలోని కాలుష్య పరిశ్రమల పై చర్య తీసుకోనందుకు.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Sceience Technology and Environment Rs.100/-

భువనగిరి యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలో గల పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టనందుకు.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Sceience Technology and Environment Rs.100/-

మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని మాడ్గుల మండలం, కొల్కుల పల్లి గ్రామ పరిధిలోని కాలుష్య పరిశ్రమలపై చర్య తీసుకోనందుకు.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Sceience Technology and Environment Rs.100/-

భద్రాచలం నియోజకవర్గం, వెంకటాపురం మండలం, సీతారాంపురం, తిప్పాపురం, ముత్తారం, కొత్తగుంపు గ్రామాల గిరిజనులు పోడు భూములను 30 సంవత్సరాలుగా సాగు

చేసుకుంటున్న వారిపై ఫారెస్టు, పోలీసుల నిర్బంధాన్ని ఆపాలని విన్నవించుకున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Sceience Technology and Environment Rs.100/-

భద్రాచలం నియోజకవర్గం, చర్ల మండలం, సుందరయ్య కాలనీ, రామంజాపురం గిరిజన గ్రామాల ప్రజలు 30 సంవత్సరాల నుండి పోడు సాగు చేస్తున్న గిరిజనులను వ్యవసాయం చేయకుండా భూములను ఖాళీ చేయలని ఫారెస్టు, ఐ.టి.డి. ఎ. అధికారులు బెదిరిస్తున్నారు. ఫారెస్టు ఐ.టి.డి. ఎ. అధికారుల నిర్భంధాన్ని ఆపాలని విన్నవించుకున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Sceience Technology and Environment Rs.100/-

భద్రాచలం నియోజకవర్గం, వాజేడు మండలం, కొప్పునూరు గ్రామ పరిధిలో 7 గ్రామాల గిరిజనులు 40 సంవత్సరాల నుండి సాగు చేస్తూ గిరిజన యితర పేదలు 800 ఎకరాలు సాగుచేస్తున్న రైతులను భూముల నుండి ఖాళీ చేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. రైతులు లిఫ్టు ఇరిగేషన్ స్కీం, బోరు మోటార్లు ఏర్పాటు చేసుకొని వ్యవసాయం చేస్తున్నారు అయినా అధికారులు భూములను ఖాళీ చేయాలని బెదిరిస్తున్నందుకు నిరసనగా..

To reduce the allotment of Rs.331,60,57,000/- for Forest, Sceience Technology and Environment Rs.100/-

గిరిజనులు సాగుచేస్తున్న పోడు భూముల పోడు సాగుదారులపై పెట్టన కేసులు ఎత్తివేసి, ఫారెస్టు, పోలీసుల నిర్బంధాన్ని ఆపాలని కోరుతున్నా అటవీ హక్కుల చట్టాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

**DEMAND No. XXXVI INDUSTRIES AND COMMERCE**

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs.100/-

నిజాం షుగర్ కర్మాగారం పునరుద్ధరణకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs.100/-

సిర్‌పూర్ – కాగజ్‌నగర్‌లోని కాగిత పరిశ్రమ బలోపేతానికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs.100/-

రాష్ట్రంలో ఖాయిలా పడుతున్న అనేక చిన్న మధ్య తరహా పరిశ్రమల పునరుద్ధరణకు ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs.100/-

రాష్ట్రంలోని అనేక పరిశ్రమలలో కార్మిక చట్టాల అమలుకు సంబంధించిన ఉల్లంఘనలు జరుగుతున్నప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోనందుకు నరిసనగా.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs.100/-

రాష్ట్రంలోని అనేక పరిశ్రమలు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నిభంధనల అమలుకు తిలోదకాలను ఇస్తున్నప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs.100/-

రాష్ట్రంలోని పరిశ్రమల శాఖలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs.100/-

రాష్ట్రంలోని అనేక పరిశ్రమలలో ప్రమాద కరమైన ప్రదేశాలలో వృద్ధుల్లు, మహిళలను పనిచేయిస్తున్నప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs.100/-

రాష్ట్రంలోని పలు పెద్ద పరిశ్రమలకు అనుబంధంగా చిన్న పరిశ్రమల స్థాపనకు తగిన ప్రోత్సాహకాలను అందించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs.100/-

For not releasing Library Cess due to City Central Library by GHMC in Musheerabad.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs.100/-

For not sanctioning Community Hall at Bheema Maidan slum, Kavadiguda, Musheerabad.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs.100/-

వరంగల్ నగరంలోని పారిశ్రామికవాడలో సరైన మౌలిక వసతుల కల్పన తేనందుకు / కల్పించనందుకు.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs.100/-

వరంగల్ రూరల్ జిల్లా (సూచన) భీమదేవరపల్లిలో ఐరన్ ఓర్ ఆధారిత పరిశ్రమలు స్థాపించనందుకు.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs.100/-

మల్కాజిగిరి సఫిల్‌గూడ ప్రాంతంలో స్ట్రీట్‌లైట్స్ లేనందున 200/- తగ్గిస్తున్నాము.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో నిజాం షుగర్స్, సిర్పుర్ పేపర్ మిల్లు, తదితర అనేక ఖాయిలా పరిశ్రమలను తెరిపించి ఉపాది కోల్పోయి రోడ్డున పడ్డ కార్మికులను పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.985,14,79,000/- for Industries and Commerce. Rs.100/-

చేనేత, టెక్స్‌టైల్స్ రంగాలకు వేరువేరు పాలసీలను రూపొందించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించనందుకు నిరసనగా.

**DEMAND No. XXVII**

**TOURISM, ART AND CULTURE**

To reduce the allotment of Rs.93,73,12,000/- for Tourism, Art and Culture Rs.100/-

తెలంగాణ గ్రామీణ ప్రాంతానికి చెందిన కళల అభివృద్ధికి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,73,12,000/- for Tourism, Art and Culture Rs.100/-

రాష్ట్రంలోని రార్యటక ప్రాంతాల గురించి విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రామాలను చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,73,12,000/- for Tourism, Art and Culture Rs.100/-

పర్యాటక రంగ విభాగంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,73,12,000/- for Tourism, Art and Culture Rs.100/-

రాష్ట్రంలోని అనేక పర్యాటక ప్రాంతాలలో పర్యాటకులకు సరైన సౌకర్యాలను కల్పించలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,73,12,000/- for Tourism, Art and Culture Rs.100/-

రాష్ట్రంలోని అనేక పర్యాటక ప్రాంతాలకు సరైన రవాణా సౌకర్యాలను కల్పించేందుకు తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.93,73,12,000/- for Tourism, Art and Culture Rs.100/-

జనగాము జిల్లా పాలకుర్తి గ్రామంలో దేవాలయ సందర్శనకు వచ్చే పర్యాటకులకు సరైన వసతులు కల్పించనందుకు.

**DEMAND No. XXVII**

**INFORMATION TECHNOLOGY AND COMMUNICATIONS**

To reduce the allotment of Rs.252,88,53,000/- for Information Technology and Communications Rs.100/-

రాష్ట్రంలోని అనేక గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్‌నెట్ మరియు వైఫై సౌకర్యాన్ని కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.252,88,53,000/- for Information Technology and Communications Rs.100/-

ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖల వ్యవహార కార్యకలాపాలను పూర్తి స్థాయిలో కంప్యూటరీకరణ చేయనందుకు.

To reduce the allotment of Rs.252,88,53,000/- for Information Technology and Communications Rs.100/-

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో I.T. వినియోగానికి సంబంధించిన అవగాహన సదస్సులను నిర్వహించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.252,88,53,000/- for Information Technology and Communications Rs.100/-

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రభుత్వ కార్యలయాల్లో ఉచిత వైఫై మరియు ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని కల్పించ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.252,88,53,000/- for Information Technology and Communications Rs.100/-

ప్రభుత్వానికి చెందిన అనేక వెబ్‌సైట్‌లలో అధికార తెలుగు భాషలో పూర్తి స్తాయిలో సమాచారాన్ని ఉంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.252,88,53,000/- for Information Technology and Communications Rs.100/-

నిర్మల్ జిల్లాలో మార్కెట్ పరిధిలో రోడ్లు సరిగ్గా లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.252,88,53,000/- for Information Technology and Communications Rs.100/-

నిర్మల్ జిల్లాలో ప్రధానమైన అన్ని ఏరియాల్లో సానిటేషన్ లేనందుకు నిరసనగా.

(PAUSE)

The motion was negatived and the cut motions were lost.

**ప్రభుత్వ బిల్లులు**

**తెలంగాణ జీతాలు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు, 2017**

**(ఎల్.ఎ.బిల్లు నెం.1/2017)**

**(ఆమోదించబడినది)**

**SRI TUMMALA NAGESWARA RAO (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):-** Speaker Sir, I beg to move:

"That the Telangana Payment of Salaries, Pensions and Removal of Disqualification (Amendment) Bill, 2017 be taken into consideration."

**MR. SPEAKER:-** Motion moved. Minister Garu Please explain the salient features of the Bill.

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:–** అధ్యక్షా, ఇప్పటికి తెలంగాణ శాలరీస్ పెన్షన్స్‌కు సంబంధించి 120 సంస్థలున్నాయి. వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా ఎమ్.ఎల్.సి. సలీంగారిని నియమించడం వల్ల ఈ యాక్ట్‌లో 121 మెంబర్‌గా ఈ యాక్ట్‌లో పొందుపరచవలసి ఉంది. దీనికి పెద్ద డిస్కషన్ కూడా అవసరం లేదు. వెంటనే పాస్ చేయాలని కోరుతున్నాను.

**శ్రీ జి. కిషన్‌రెడ్డి:–** అధ్యక్షా, వక్ఫ్‌బోర్డ్ భూములను పరిరక్షించవలసిన అవసరం ఉంది. వక్ఫ్‌బోర్డ్ భూములు ఈరోజు కబ్జాలకు గురవుతున్నాయి . ఇదే శాసనసభలో చాలామంది సభ్యులు వక్ఫ్‌బోర్డ్ భూముల గురించి మాట్లాడారు. వక్ఫ్‌బోర్డ్ భూములను కాపాడాలని, అనేక ప్రాంతాలలో కేసులు కూడా వేయడం జరిగింది. ఇంత చెప్పినప్పటికీ వక్ఫ్‌బోర్డ్ భూములు రోజు రోజు తరిగిపోతున్నాయి. అలాంటి వక్ఫ్‌బోర్డ్‌కు ఛైర్మన్‌గా ఎవరిని వేశారనే విషయం గురించి అందరం ఆలోచన చేయాలి. వక్ఫ్‌బోర్డ్ భూములను రక్షించవలసిన బాధ్యత వక్ఫ్‌బోర్డ్ మీద ఉంటుంది. దానికి ఛైర్మన్‌ను ఈరోజు నియమిస్తున్నాము. శాసనసభలో సభ్యుడు కాదు కాబట్టి నేను పేరు తీసుకోవడం లేదు. ఈ రోజు ఆయనకు జవాబు చెప్పుకునే అవకాశం లేదు. ఇక్కడ చట్టం వచ్చినప్పుడు మాట్లాడకపోతే ఒక శాసనసభ్యుడిగా తప్పు అవుతుంది. ఈ రోజు శ్లాటర్ హౌస్ నడుపుతున్నారు. అక్కడ రోజుకు 300 జంతువులను ఇల్లీగల్‌గా శ్లాటరింగ్ జరుగుతుంది. వక్ఫ్‌బోర్డ్‌కు సంబంధించిన భూమి ఆయన .............

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:–** అతను ఎన్నిక ద్వారా ఎన్నికయ్యారు. ఇది ఆయన జీతానికి సంబంధించిన విషయం . ఆయన ఎన్నికైన అధ్యక్షులు. అది అసందర్భం అని కిషన్‌రెడ్డిగారికి చెప్పదలచుకున్నాను.

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి–** అధ్యక్షా, .......

**శ్రీ జి. కిషన్‌రెడ్డి:–** అన్నా, హోమ్ డిపార్ట్‌మెంట్ భూములను రక్షించవలసిన బాధ్యత నీది. వక్ఫ్‌బోర్డ్ భూములు నిర్వీర్యం కావడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తిని ఛైర్మన్‌గా నియమించడం ఎంతవరకు కరెక్ట్. ఆయనను ఛైర్మన్‌గా నియమించడమేమిటి? ఈరోజు ఆయన ఇల్లీగల్ యాక్టివిటీస్ నడపడం, దానిని సమర్థించడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, మీ అనుమతితో బిల్ కన్సిడరేషన్‌లోకి తీసుకోవడం జరిగింది. A Bill to further amend the Telangana Payment of Salaries, Pensions and Removal of Disqualification Act, 1953 కి చిన్న అమెండ్‌మెంట్. దానికి సంబంధించిన బిల్ ఇది. కిషన్‌రెడ్డిగారు ఎవరో ఛైర్మన్ అయ్యారు, ఆయన మీద ఆరోపణలున్నాయని అనడం. It is only an amendment proposed to the Bill. The Hon'ble Member should confine himself to the amendment to the Bill.

**9.30 రా.** ఈ అమెండ్‌మెంట్ ఎవరి కోసమో కాదు. రేపు ఎక్స్, వై, జెడ్ ఎవరు వచ్చినా సరే, డిస్‌క్వాలిఫికేషన్ అట్రాక్ట్ అవుతుంది కాబట్టి అమెండ్‌మెంట్ తీసుకొచ్చాము. It is not for a particular person. బిల్ కంటెంట్, సబ్‌స్టాన్స్ తెలియకుండా మాట్లాడితే ఎలా కిషన్‌రెడ్డి గారూ?

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** నేను అనేదేమిటంటే, ఇందులో పేరు లేకపోతే నేను అడిగే వాడిని కాదు, నేను మాట్లాడే వాడిని కాను. మీరు ఎవరికైనా ఇచ్చుకోండి. ఇందులో ఆయనను వక్ఫ్ బోర్డ్‌కి ఛైర్మన్‌గా చేస్తున్నామని అని రాసారు.

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, వక్ఫ్ బోర్డ్ ఎంపికలో ఒక ప్రక్రియ ఉంది. అందులో 6 సభ్యులు లెజిస్లేటర్స్ ద్వారా, ఇతర మాధ్యమాల ద్వారా ఎన్నిక కాబడ్డారు. నామినేట్ చేయలేదు. అందులో ప్రస్తుత ఛైర్మన్‌గా ఎన్నిక కాబడ్డ వ్యక్తి లెజిస్లేటర్స్ కోటాలో ఎంపికయ్యారు. ఎలక్షన్ జరిగింది వారు ఎన్నిక అయ్యారు. మెంబర్స్ అందరూ ఎన్నుకోబడ్డ తరువాత ఛైర్మన్ఎంపిక జరుగుతుంది. మెంబర్స్ అందరూ కూర్చొని ఛైర్మన్‌ని ఎంపిక చేసుకుంటూరు. వక్ఫ్ బోర్డ్ అనేది ఒక ప్రధాన ప్రతిపత్తి కలిగిన సంస్థ. ఆ ఎంపిక ఎందుకు జరిగింది, ఎవరు ఛైర్మన్ అయ్యారు అనే విషయాలపైన, ఛైర్మన్ గుణగణాలను చర్చించుకోడానికి ఇది వేదిక కాదు. మీరు ఏ వ్యక్తిని అయితే నిందిస్తున్నారో, మేము ఛైర్మన్‌ని చేశామని మీరు అంటున్నారో, ఆ వ్యక్తి గతంలో కూడా ఛైర్మన్‌గా పని చేశారు. తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌కి ఛైర్మన్‌గా చేశారు. ఈరోజు మీరు భాగస్వాములుగా ఏ పార్టీతో ఉన్నారో, ఆనాడు ఆ పార్టీ నాయకత్వంలో వక్ఫ్ బోర్డ్‌కి ఛైర్మన్‌గా చేశారు. ఆనాడున్నది ఈ వ్యక్తి కాదా? అతని గుణగణాలకు సంబంధించిన బిల్ కాదు ఇది. బిల్లులో ప్రతిపాదిస్తుంది కేవలం ఒక సవరణ మాత్రమే. ఆ సవరణ ఏమిటి? రెండు పోస్టులలో ఒక వ్యక్తి ఉన్నప్పుడు ఆయన ఒక్క జీతమే తీసుకోవాలి, రెండు జీతాలు తీసుకుంటే డిస్‌క్వాలిఫై అవుతారు కాబట్టి ఒక సవరణ తెచ్చాము. ఆ వ్యక్తి యొక్క గుణగణాల మీదనో, ఆయన చరిత్ర మీదో మాట్లాడవలసిన బిల్ కాదు. ఇంకొకటి, ఆయన ఇక్కడ సభ్యుడు కాడు. మీరు ఆయన గురించి ప్రస్తావించదలకుంటే, ఒక నోటీసు ఇవ్వాలి. మీరు అంబర్‌పేట నుండి శాసనసభ్యునిగా ఎన్నుకోబడ్డారు. ప్రజల చేత మీరు ఎన్నుకోబడ్డారు. కిషన్ రెడ్డి గారు నాకు నచ్చ లేదు కాబట్టి నేను మీ గురించి ఎట్లా బడితే అట్లా మాట్లాడొచ్చా? ఆయన ఎన్నుకోబడ్డ వ్యక్తి. ఎలక్టెడ్ మెంబర్, ఛైర్మన్ అయ్యాడు. మెజారిటీ అభిప్రాయంతో ఛైర్మన్ అయ్యారు. దాన్ని కాదనడానికి, ఆయన గుణగణాలకు చర్చించుకోడానికి, ఆయన వృత్తి రీత్యా చేసే కార్యక్రమాలను చర్చించడానికి ఇది వేదికా? మీరు సీనియర్ మెంబర్, అలా ఎలా మాట్లాడతారు?

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, వారి పేరు మీద ఎగ్జెంప్షన్ తీసుకుంటున్నాము. ఈ శాసనసభలో చర్చకు వచ్చింది కాబట్టి అడుగుతున్నాను. లేకపోతే ఎందుకు అడుగుతాను. ఆయన పేరు రాశారు, ఆయన ఛైర్మన్ అవుతున్నాడు కాబట్టి ఎగ్జెంప్షన్ కోసం బిల్ వచ్చినప్పుడు ఒక ఎం.ఎల్.ఏగా నా స్పందన తెలియజేయవలసిన అవసరం ఉంది. అల్టిమేట్‌గా, మీరు నిర్ణయం తిసుకోండి, మేము కాదనడం లేదు. స్లాటర్‌హౌస్ విషయంలో మేము పోరాటం చేస్తున్నాను. ఆయన ప్రభుత్వం కన్నుగప్పి ఏ రకంగా మోసం చేస్తున్నాడో, ప్రభుత్వానికి ట్యాక్స్ రాకుండా ఏమి చేస్తున్నాడో, నాకు తెలుసు. మీరు ఎంక్వైరీ చేసుకోండి. నేను నిరూపిస్తాను. ఇదే శాసనసభలో ఆ విషయంలో వేరే పార్టీ వాళ్లు కూడా మాట్లాడారు. వక్ఫ్ బోర్డ్ విషయంలో చాలా భూములుంటాయి. ఆ భూములను పరిరక్షించాలనే బాధ తప్ప మరొకటి కాదు. భూములు ఎంక్రోచ్ అవుతున్నాయి. వాటిని పరిరక్షించాలనే తప్ప వేరే కారణం లేదు.

**శ్రీ టి. హరీష్ రావు:–** అధ్యక్షా, నిరాధారమైన ఆరోపణలు ఒక వ్యక్తి పైన చేస్తున్నారు. ఆయన ఎగువ సభలో సభ్యునిగా ఉన్నారు. అటువంటి వారిపై వ్యాఖ్యలు ఏమైనా అనుచితంగా చేసి ఉంటే, వాటిని పరిశీలించి తొలగించవలసిందిగా కోరుతున్నాను.

**MADAM DEPUTY SPEAKER:-** It will be expunged. ఒకవేళ అలాంటివి ఏమైనా ఉంటే definitely it will be expunged.

Motion moved. The question is:

"That the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2017. (L.A. Bill No.1 of 2017), be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**MADAM DEPUTY SPEAKER:-** I shall now put the clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Title and they are before the House.

The question is:

"That Clauses 2, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(PAUSE)

Clause 2, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

**SRI THUMMALA NAGESHWAR RAO:-** (Deputizing the Hon'ble Chief Minister) : Madam Deputy Speaker, I beg to move:

"That the Telangana Payment of salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2017. (L.A. Bill No.1 of 2017), be passed.

**MADAM DEPUTY SPEAKER:-** Motion moved. The question is:

"That the Telangana Payment of salaries and Pension and Removal of Disqualifications

వారు ఆ సమ్మేళనంలో పాల్గొన్నప్పుడే నల్గొండ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీలు బాగా బలంగా ఉన్నాయి, అక్కడ సాయుధ పోరాటం జరుగుతున్నదని భూస్వాములకు, జమీందారులకు వ్యతిరేకంగా భూమిలేని వారు సాయుధ పోరాటం చేస్తున్నారంటే మహాత్మాగాంధీ గారి సిద్ధాంతమైన అహింసకు కట్టుబడి ఉండే వ్యక్తిగా ఎందుకు ఈ రకంగా జరుగుతుందనేది ఒకసారి ప్రత్యక్షంగా చూద్దామని వారు శివరాంపల్లి నుంచి నల్గొండ జిల్లాలో ఉండే పోచంపల్లికి పాదయాత్ర ద్వారా 17వ తేదీనాడు చేరుకుని ఆరోజు రాత్రి వారు అక్కడే బసచేసి మరుసటి రోజు ఉదయం కూడా వారు ప్రతిరోజూ చేసిన ప్రేయర్ మీటింగును పోచంపల్లిలో చేసేటప్పుడు ఆ గ్రామంలో ఉండే దళితులు 44 కుటుంబాలొచ్చి మాకు ఎలాంటి భూమి లేదు, ఎలాంటి ఆధారం లేదు, మేం కూలీపైన ఆధారపడి జీవిస్తున్నాము. కానీ మా గ్రామంలో కొన్ని వేల ఎకరాలభూమి కల్గిన జమీందార్లు ఉన్నారు. కాబట్టి వారి నుంచి కొంత భూమిని ఇప్పిస్తే బాగుంటుందని చెబితే అప్పుడు ఆ ప్రేయర్ సమావేశంలోనే ఈ గ్రామంలో ఎవరైనా భూమి దానం చేయడానికి ముందుకొస్తారా అని అడిగితే మన గౌరవ ఉప ముఖ్య మంత్రిగారు చెప్పినట్లుగా వెదిరె రాంచంద్రారెడ్డిగారు బాగా చదువుకున్న వ్యక్తివారు ఫర్గ్యూసన్ కాలేజీలో లా అభ్యసించి ఆరోజుల్లో ప్రాక్టీస్ కూడా చేశారు. వారు 3,500 ఎకరాల భూస్వామి. కాబట్టి వంద ఎకరాల భూమి తక్షణమే ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఆ వందెకరాల భూమిని 44 దళిత కుటుంబాలకు వినోభా బావే గారు అదే రోజు పంచారు.

అంటే వినోభా బావేగారు కూడా భూదాన మూమెంట్‌ను మొదలు పెట్టాలని పోచంపల్లికి రాలేదు. కానీ దళితుల బాధ విన్న తరువాత భూమి దానం చేస్తారా అని అడిగితే వెదిరె రాంచంద్రారెడ్డి గారు తక్షణమే ఒప్పుకొని ఇచ్చిన తరువాత వారు దేశమంతా తిరిగి భూమిని సేకరించి దళితులకు పంచితే బాగుంటుందనే ఉద్దేశంతో 18 రాష్ట్రాలలో పాదయాత్ర చేయాలని 13 సంవత్సరాలు పాదయాత్ర చేశారు. అంటే కంటిన్యూయస్‌గా కాకుండా కొంత గ్యాప్‌నిచ్చి వేరే పనులున్నప్పుడు ఆ పనులను చూసుకొని 13 సంవత్సరాలు 18 రాష్ట్రాలలో 70వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి 44 లక్షల ఎకరాల భూమిని సేకరించారు. అదే సమయంలో ఆనాడు ఉండే ప్లానింగ్ కమిషన్ ద్వారా ఒక రిపోర్టు తెప్పించుకున్నారు. ఈ భారతదేశంలో భూమిలేని నిరుపేదలు మరీ ముఖ్యంగా దళిత గిరిజనులకివ్వాలంటే ఎంత భూమి అవసరమవుతుందని రిపోర్టు తెప్పించుకుంటే 5కోట్ల ఎకరాల భూమి అవసరమవుతుందని ఆ రిపోర్టు ద్వారా తెలిసింది. కానీ వారు 40వేల కిలోమీటర్లు భారతదేశమంతా పాదయాత్ర చేస్తే కేవలం 44 లక్షల ఎకరాల భూమిని సేకరించగలిగారు. ఆ 44 లక్షల ఎకరాల భూమిని కూడా సాధ్యమైనంతవరకు భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేశారు.

అదే విధంగా, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1లక్షా 95వేల ఎకరాల భూమిని ఈ భూదానం ద్వారా సేకరించడం జరిగింది. 1 లక్షా 95వేల ఎకరాలలో దాదాపుగా 80వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా లేని భూమి అంటే రాళ్లు, రప్పలు ఎక్కువగా ఉండే భూమి. కొంతమంది భూస్వాములు వారిముందు దానమిస్తామని చెప్పి ఆ తరువాత తహశీల్దార్ గారి దగ్గర రాజీనామా పత్రం ఇవ్వకపోవడం వలన అది అమలులోకి రాలేదనే మాట మనవి చేస్తున్నాను. దాదాపుగా 1 లక్షా 20వేల ఎకరాలు మన ఆంధ్రప్రదేశ్‌లో వారు భూదానం ద్వారా భూమిని సేకరించడం జరిగింది. ఇందులో దాదాపుగా 1 లక్షా 80వేల ఎకరాలు తెలంగాణ రాష్ట్రం నుంచే వారు భూమిని సేకరించారు. మిగతా 40వేల ఎకరాలు సీమాంధ్ర ప్రాంతం నుంచి సేకరించారు. 1 లక్షా 20 వేల ఎకరాలలో దాదాపుగా మొత్తం భూమిని పేదలందరికీ పంచడం జరిగింది. దాని తరువాత మిగిలింది కేవలం 10వేల ఎకరాలు మాత్రమే రాళ్లు, రప్పలతో కూడి ఉన్నందున పంచడానికి అవకాశం లేకుండా ఉన్నది.

1951లో భూదాన్ పోచంపల్లి నుంచి మొదలైన ఉద్యమం 1980 వరకు చూస్తే భూమిని పంచిన ప్రతి ఒక్క వ్యక్తి వ్యవసాయం చేసుకుంటూ సంతోషంగా వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. కానీ 1985లో గ్లోబలైజేషన్ వచ్చిన తరువాత గ్యాట్ ఒప్పందం జరిగిన తరువాత వ్యవసాయం సంక్షోభంలో పడిన తరువాత వ్యవసాయం లాభసాటిగా లేకపోవడం అదే కాలంలో 1980 నుంచి అర్బనైజేషన్ పెరిగి రియల్ ఎస్టేట్ వ్యాపారం రావడం వలన ముఖ్యంగా ప్రధాన పట్టణాల చుట్టూ ఉండే భూములను బీదలకు డబ్బు ఆశ చూపి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాళ్లు కొనుగోళ్లు మొదలుపెట్టారు. ఆ ప్రకారంగా కొంత భూమి అన్యాక్రాంతమై ఇతరుల చేతులు మారాయి. ఆ భూమిని వ్యవసాయానికి తప్పితే ఇతర వాటికి వాడితే మాత్రం ఆ భూమిని క్యాన్సిల్‌చేసి భూమి లేని నిరుపేదలకు పంచే అవకాశమునన్నదని వారు చెప్పారు. ఈ భూమిని కేవలం గతంలో ఉండే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే కాకుండా భారతదేశం మొత్తం మీద మరియు మిగతా రాష్ట్రాలలో కూడా భూమిని అడ్మినిస్ట్రేషన్‌చేయడానికని వినోభా భావేగారు బ్రతికున్నంత కాలం అంటే 1982 వరకు ప్రతి రాష్ట్రంలో ఒక భూదాన యజ్ఞ్‌బోర్డును

వారు ఏర్పాటుచేసి దానికి ఒక ఛైర్మన్, వైస్ ఛైర్మన్, మెంబర్లు ఉండే విధంగా ఏర్పాటు చేశారని తెలియజేస్తున్నాను.

9.50 రా. ఈ భూమిని అడ్మినిస్ట్రేట్ చేయడానికి వినోభా బావే గారు బ్రతికి ఉన్నంత కాలం వారు ఛైర్మన్‌గా ఉన్నారు. 1982వ సంవత్సరంలో వారు చనిపోయే వరకే ప్రతి రాష్ట్రంలో భూదాన్ యజ్ఞ బోర్డును ఏర్పాటు చేశారని తెలియజేస్తున్నాను. బోర్డులో ఛైర్మన్ మరియు మెంబర్స్ ఉండే వారని, వారు చనిపోయిన తదనంతరం నిర్మలా దేశ్ పాండే గారు వారి సక్సెసర్‌గా ఉండటం జరిగింది.

2008వ సంవత్సరం వరకు అనగా నిర్మలా దేశ్ పాండే గారు బ్రతికి ఉన్నంత కాలం ఈ అడ్మినిస్ట్రేషన్‌కి ఎటువంటి ఆటంకం లేకుండా చక్కగా సాగింది. ఆ తరువాత వారి సక్సెసర్‌గా నిర్మలా బెహన్ రావడం జరిగింది. వారి సూచన మేరకు ఈ రాష్ట్రాలు భూదాన యజ్ఞ బోర్డును కానిస్టిట్యూట్ చేయడం జరిగినప్పటికీ, ఆ ఆచార్య వినోభా బావే గారు, వారి తరువాత నిర్మలా దేశ్ పాండే గారు లేరని, ఈరోజు నిర్మలా బెహన్ గారు కానీ ఆ తరువాత ఎవరు వచ్చిన ఆథెంటిసిటి ఏమున్నది, వాళ్లనడిగి ఎందుకు వేయాలనే మాట ఈరోజు ప్రవేశ పెట్టే బిల్లులో వ్యక్తం అవుతోంది.

ఈ భూమి ప్రభుత్వానిది కాదని, ఆచార్య వినోభాబావే గారు మొదలు పెట్టిన ఉద్యమానికి ఆకర్షితులై ఆనాటి జమీందర్, భూస్వామి వారి పట్టాపొలాలన్ని దానం ఇచ్చారని తమకు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం తరఫున బోర్డును ప్రారంభించే సమయంలో, వినోభాబావే గారి సెంట్రలైజ్డ్ కమిటికి సంబంధం లేకుండా, మీరు అపాయింట్ చేసే వ్యక్తి ఈ భూమిని అన్యాక్రాంతం చేసే ప్రయత్నం చేస్తే, వాటికి అడ్డుకట్ట వేసే విధంగా చెక్స్ అండ్ బ్యాలెన్స్ ఉండాలని సవినయంగా మనవి చేస్తున్నాను. గతంలో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ మరియు 9మంది సభ్యులతో కూడిన బోర్డు ఉండేది. మీరు ప్రతిపాదించిన ఈ చట్టంలో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ గురించి చెబుతున్నప్పటికీ సభ్యుల సంఖ్య గురించి ఎక్కడా స్పెసిఫై చేయలేదు. అవసరమని భావించిన ఇతర సభ్యులతో కూడి ఉండవలెను మరియు వీరు ప్రభుత్వ అధిసూచనచే నియమించబడాలనే మాట చెబుతున్నారు. మీరు అన్ లిమిటెడ్ మెంబర్స్‌ని తీసుకుంటారా, ఎంత మందిని మెంబర్లుగా తీసుకుంటారనే విషయాన్ని స్పెసిఫై చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

గత కాంగ్రెస్ ప్రభుత్వం 2012వ సంవత్సరంలో వీణబహెన్‌గారి కోరికమేరకే రాజేందర్ రెడ్డిగారిని నియమించడం జరిగిందని, వారి నాలుగు సంవత్సరాల టర్మ్ 2016 డిసెంబర్‌కు పూర్తైందని తెలియజేస్తున్నాను. టిఆర్ఎస్ ప్రభుత్వం జూన్2,2014న నాడు అధికారంలోకి రావడం జరిగింది. కానీ, వారు అధికారంలోకి వచ్చిన నెల మూడు రోజుల తరువాత అనగా జులై 5,2014 నాడు గాంధీ భవన్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన ఈ భూదాన్ యజ్ఞ బోర్డు కార్యాలయంపై రాత్రి 8 గంటలకు అటాక్ చేసి పోలీసులు ఆఫీసు తాళాలు విరగ్గొటి, బీరువాలు పగలగొట్టి మొత్తం రికార్డుని తీసుకువెళ్లారు. అంత దుర్మార్గానికి పాల్పడాల్సిన అవసరం ఏమిటనే విషయాన్ని తెలియజేయాలని అని నేను కోరుకుంటున్నాను.

ఆ తరువాత మే 13,2017వ సంవత్సరం నాడు ఆ బోర్డుని రద్దు చేసి తెలంగాణ ప్రభుత్వంలో ఉండేటువంటి రెవెన్యూ ముఖ్య కార్యదర్శికి ఇన్‌ఛార్జ్ బాధ్యతను అప్పగించారనే విషయాని మీ ద్వారా సభ దృష్టికి తెలియజేస్తున్నాను. ఈ చట్టంలో ఉండే విధంగా ఏవిధమైన కారణాల చేత బోర్డుని ఏర్పాటు చేయలేకపోతే ఆరు మాసాల వ్యవధిని తీసుకునే వెసలు బాటు మనకు ఉన్నప్పటికీ గత మూడు సంవత్సరాలుగా బోర్డు వేయకుండా మీరు సవరణ ప్రతిపాదిస్తున్నారని తెలియజేస్తున్నాను. ఇవి మన ప్రభుత్వ పొలాలు కావు. దీనిని డిఫరెంట్ చూడాల్సిన అవసరం ఉంది.

ఆచార్య వినోబాబావే గారి మూవ్‌మెంట్‌పై నమ్మకం ఉండి దానపూర్వకంగా ఇచ్చిన భూములపైన ప్రభుత్వం బరితెగించి వ్యవహరించడం బాగుండదని నేను సవినయంగా తెలియజేస్తున్నాను. సామాజిక ప్రయోజనం అనే క్లాజ్ ఉంది. 14వ పరిచ్ఛేదనకు సవరణ అని చెబుతూ, ఒకప్పుడు గ్రామీణ ప్రాంతం అని వ్యవసాయానికి అలాట్ చేసిన భూములు పట్టణీకరణ పెరగడం వల్ల ఆ భూములు పట్టణాల్లోకి వచ్చినప్పుడు ఆ భూములను బీదవారికే హౌస్‌సైట్స్‌గా ఇవ్వడానికి అప్పటి రెవెన్యూ కార్యదర్శిగారు 1977వ సంవత్సరంలో ఒక వెసలుబాటు ఇస్తూ, ప్రభుత్వం తరఫున జీ.ఓ ఇవ్వడం జరిగిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

(బెల్)

ప్రజా సామాజిక ప్రయోజనము, బీద వ్యక్తుల ఇండ్ల స్థలాల ప్రయోజనం కోసం, బలహీన వర్గములకు కూడా అని చెబుతుండటంలో ఎటువంటి అభ్యంతరం లేదు. 1997వ సంవత్సరంలోనే అలాంటి నిర్ణయం తీసుకొని వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఇంటి స్థలాల గురించి, వ్యవసాయ నిమిత్తం అలాట్‌చేసిన పొలాన్ని రెండు సంవత్సరాల వరకు కంటిన్యూగా వ్యవసాయం చేయకపోయినట్లైతే ఆ పొలాన్ని ఆ ప్రాంతంలోని తహశీల్దార్ వారు రెజ్యూమ్ చేసుకొని అదే గ్రామంలో

ఎవరైతే, పొలంలేని బీద వ్యక్తికి అలాట్ చేసే అవకాశం ఉందని చెబుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ :–** ప్లీజ్ కంక్లూడ్, రెండు, మూడు నిమిషాల్లో పూర్తి చేయండి.

**డా.జి.చిన్నారెడ్డి:–**అధ్యక్షా, ఇంటికి కేటాయించిన స్థలం అన్యాక్రాంతం కాకుండా, అమ్ముకోకుండా చూడాలని, ఒక వేళ తప్పుడు విధంగా ఉపయోగించుకున్నట్లైతే సదరు భూమిని రెజ్యూమ్ చేసుకోవచ్చనే అంశం గత బిల్లులో మరియు ఈ బిల్లులో సూచించారని మనవి చేస్తున్నాను. 24 –డి పేరా చాలా అభ్యంతరకరంగా ఉందని తమరికి మనవి చేస్తున్నాను. ఈ చట్టం క్రింద కేటాయించిన భూమి పట్టణ పరిధిలోకి వచ్చినప్పుడు లేదా వ్యవసాయ భూమిగా లేనప్పుడు సదరు భూమి బోర్డులో నిహితం అవుతుంది మరియు అట్టి భూమిని బోర్డు తాను యుక్తమని భావించునట్టి వ్యవసాయేతర ప్రయోజనం కోసమై వినియోగించుకోవచ్చని మీరు అంటున్నారు. ప్రభుత్వం ఈ భూమిని కార్పొరేట్ కార్యాలయాలకు ఇవ్వాలనుకుంటున్నదా లేదా అవసరమైన సందర్భంలో ప్రభుత్వ పొలాలు అమ్మినట్లుగా, బడ్జెట్‌లో డబ్బులు తక్కువగా ఉన్నందున ఈ పొలాలు అమ్మితే బడ్జెట్‌ను సమాకూర్చుకుందామనే మాటను చెబుతున్నారా అనే విషయాన్ని క్లారిఫై చేయాలని కోరుతున్నాను. 24–డిని తప్పకుండా సవరించాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:–** ప్లీజ్ కంక్లూడ్, ఒక్క నిమిషంలో పూర్తి చేయండి.

**డా.జి.చిన్నారెడ్డి:–** అధ్యక్షా, ఆచార్య వినోబాబావే గారే సర్వోదయ మూవ్‌మెంట్‌ని నమ్మి ఇచ్చిన భూమి కావున వారి సలహా, సూచనలకు అనుగుణంగా, ఇప్పుడున్న ఆర్గనైజేషన్ సలహా మేరకే, గతంలో ఛైర్మన్ మరియు సభ్యులను నియమించిన విధంగానే ప్రస్తుతం దీనిని కంటిన్యూ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

10.00 & 10.10 రా.

***శ్రీమతి గొంగిడి సునీత :–** అధ్యక్షా, భూదాన్ యజ్ఞ బోర్డ్ నియామకానికి ఈ రోజు అమెండ్‌మెంట్ తీసుకువస్తున్న సందర్భంగా, ఈ బిల్లుపై మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఇప్పుడే డిప్యూటీ స్పీకర్ గారు ఈ అమెండ్‌మెంట్ బిల్లును పాస్ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ, భూదాన్ బోర్డ్‌లో ఉండాల్సిన వివరాలను చాలా స్పష్టంగా తెలియజేశారు. కానీ, సభ్యులు చిన్నారెడ్డి గారు మాట్లాడిన, కొన్ని అంశాలు తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నందున, నేను మాట్లాడేందుకు సమయం అడిగాను అధ్యక్షా.

వినోబభావే గారు భూదాన్ ఉద్యమాన్ని మొదలుపెట్టాలను కోలేదు. శివరాంపల్లిలో జరుగుతున్న ఒక సభకు వారు ఆహ్వానం మేరకు వచ్చినప్పుడు, ఆ ప్రాంతంలో కమ్యూనిస్టు ప్రభావం ఉందని తెలిసి, ఆ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో పర్యటిస్తానని నిర్ణయం తీసుకున్నప్పుడు, వారి వెంట ఉన్న కార్యకర్తలంతా కూడా పోచంపల్లిలో ఏప్రిల్ 17నాడు, 1951లో ఏర్పాట్లు చేశారు. అక్కడికి చేరుకుని విశ్రమించి తెల్లవారిన తరువాత హరిజన వాడకు వెళ్లి, హరిజన వాడలో ఉన్న వారిని పలకరిస్తూ వెళుతున్నప్పుడు, అక్కడున్న హరిజనులు ఒక విషయాన్ని వారి దృష్టికి తీసుకువచ్చారు. మాకు వ్యవసాయం చేయడానికి, పని చేసుకోవడానికి భూములు లేవని, మాకు తోచిన వృత్తిలో మేము బ్రతకాలనుకుంటున్నామని, ఒక 40ఎకరాలు వెట్ భూమి, 40 ఎకరాలు డ్రై భూమి ఇవ్వాలని కోరారు.

ఈ విధంగా కోరినప్పుడు వినోబా భావే గారు అన్నమాట ఏమిటంటే, 700 కుటుంబాలు ఉండి, 2/3 వంతు కుటుంబాలకు భూమి లేదో, ఆ భూమి ఇస్తే వారు బ్రతుకుతామని అంటున్నారు. ప్రభుత్వం ఆ విధంగా చేయలేని సందర్భంలో గ్రామస్థులు ముందుకు వచ్చి సహాయం చేస్తే బాగుంటుంది కదా అని వారు ఒక అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. వెంటనే ఆ గ్రామంలో ఉన్న వెదిరె రామచంద్రారెడ్డి గారు, ఎవరూ ఊహించని విధంగా వంద ఎకరాల భూమిని దానం చేస్తానని, పేదలకు ఆ భూమిని పంచిపెట్టమని ఆయన ముందుకు వచ్చారు. ఆ సమయంలో వినోభాబావే గారు అబ్బురపడిపోయి, వెంటనే ఆ భూమిని తీసుకుని, అక్కడ గల దళితులకు ఆ భూమిని పంచిపెట్టారు.

కొన్ని సంవత్సరాల తరువాత, భూదాన ఉద్యమం చాలామంచిదని భావించి, గాంధీ గారు కోరుకున్నట్టు, శాంతి, ధార్మిక చింతన, అహింస బాటలో నడవాలంటే, భూదానం మంచిదనే ఉద్దేశంతో భూదాన్, గ్రామ దాన్ అనే ఒక మంచి ఆలోచనతో ఒక ఉద్యమాన్ని మొదలుపెట్టారు. అదే విధంగా 18 రాష్ట్రాలు తిరుగుతూ......

(బెల్)

**మిస్టర్ స్పీకర్:–** అమెండ్‌మెంట్ గురించి మాట్లాడండి.

* An asterisk before the name indicates confirmation by the Member

**శ్రీమతి గొంగిడి సునీత :–** అధ్యక్షా, సభ్యులు చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ భూదాన్, గ్రామ ధాన్ యాక్ట్ 1965సంవత్సరంలో ఉన్న దానిని కావాలని, గాంధీ భవన్‌లో ఉన్న ఆఫీసు వచ్చి తాళాలు పగులకొట్టి, ఆఫీసు రికార్డుల్ని ఎత్తుకెళ్లారనే, తప్పుడు సమాచారాన్ని సభకు ఇచ్చినందునే నేను ఈ విషయాలు మాట్లాడుతున్నాను. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, ఆంధ్రప్రదేశ్ రీ–ఆర్గనైజేషన్ యాక్ట్ 2014 ప్రకారం, తప్పనిసరిగా దీనిని తెలంగాణ భూదాన్, అండ్ గ్రామదాన్ అనే యాక్ట్ ద్వారా ఎనాక్ట్‌మెంట్ తీసుకురావాలన్న ఆలోచనతో ప్రభుత్వం జీ.ఓ. నెం.11ను జూలై 5, 2014 సంవత్సరంలో జారీ చేసింది.

ఈ బోర్డ్‌కి రాజేందర్‌రెడ్డిగారు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. తప్పుడు సమాచారంతో ప్రజల్ని తప్పుదోవ పట్టించడం, సభను తప్పుదోవ పట్టించడం, మంచి పద్ధతి కాదు. తదుపరి రాజేందర్‌రెడ్డిగారు జీ.ఓ. నెం.11ను వ్యతిరేకిస్తూ కోర్టుకు వెళ్లినా కానీ, ఆ తరువాత వారి టర్మ్ 13 మే, 2013, పూర్తైనందువల్ల, వెంటనే జీ.ఓ. నెం.59 ద్వారా తెలంగాణ బోర్డుగా దానిని డిజాల్వ్ చేస్తూ ,ఆ తరువాత జీ.ఓ. నెం.60 ద్వారా తెలంగాణ భూదాన్ బోర్డ్‌గా ఆ రోజు ప్రకటించడం జరిగింది.

వాస్తవంగా చెప్పాలంటే, ఆరు నెలలలోపు బోర్డును తీసుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ కూడా అమెండ్‌మెంట్ బిల్లు ద్వారా మూడు సంవత్సరాల్లోపు బోర్డును నియమించాలనే ఒక ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళుతున్నది. ఈ రాష్ట్రంలో ఎవరైతే భూదానం చేశారో, ఆ భూమి సంరక్షించి పేదలకు పంచిపెట్టాలన్న ఆలోచన అధ్యక్షా. ఈ రోజు ముఖ్యమంత్రిగారు, భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. దళితులు ఎవరైతే వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారో, వారికి మూడెకరాల భూమిని ఇవ్వాలని ఈ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుని వెళుతున్న సందర్భంలో, బోర్డ్ దగ్గర ఉన్న భూమిని వ్యవసాయ దళితులకు ఇవ్వాల్సిన అవసరం ఉందని గుర్తించడమే కాకుండా, అదే విధంగా ఈ బోర్డ్‌కు వినోబభావే గారి వారసులు ఛైర్మన్‌గా ఎన్నుకోవాల్సిన అవసరం ఉంటుంది. కానీ అనేక మంది మేము వారసులం, మేము వారసులం, అని క్లైమ్ చేస్తున్నందున, భూమి తప్పుదోవలోకి పోతుందన్న ఆలోచనతో ప్రభుత్వమే బోర్డు నియామకం చేయడానికి, ముందుకు వచ్చింది. కానీ, దీనిని వేరే విధంగా సభ్యులు చిన్నారెడ్డిగారు సభ దృష్టికి తేవడం సమంజసం కాదని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అమెండ్‌మెంట్ బిల్లును తప్పకుండా ఆమోదించాలని, ముఖ్యంగా పేదలకు ఈ భూమిని పంచే విధంగా కేవలం వ్యవసాయ యోగ్యమైన భూమిని వ్యవసాయదారులకు, అదే విధంగా వ్యవసాయ యోగ్యం కాని భూమిని హౌస్ సైట్స్‌గా ఇవ్వాలని కోరుతున్నాను. సభ్యులు మాట్లాడుతూ, కార్పొరేట్ సంస్థలకి భూమిని అమ్ముకుంటారా అని అడిగారు. ఈ రోజు ఎన్నో ఇన్‌స్టిట్యూట్‌లను నిర్మించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. కనుక మంచి కార్యక్రమాలను ప్రజల కోసం చేయాల్సిన బాధ్యత ఉంది. కనుక బిల్లును పాస్ చేసే విధంగా సహకరించాలని చిన్నారెడ్డి గారిని కోరుతున్నాను.

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:–** ప్లీజ్ సైలెన్స్. చిన్నారెడ్డిగారు కూర్చోండి. ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్స్.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! تھوڑا ہاؤز کو آرڈر میں کیجئے صاحب۔ صاحب! آج جو بھودان ترمیمی بل ہاؤز میں لایا گیا ہے، میں اس پر میری پارٹی کی طرف سے یہ کہنا چاہتا ہوں کہ 1951ء کے اندر آچاریہ ونوبا بھاوے صاحب نے اس بھودان کو اس لئے لایا کہ جو بھودان بورڈ تھا ہے اس کا اہم مقصد بھومی دان تھا کوئی آدمی اپنی بھومی دان کرنے کے لئے، ایک اچھے noble cause کے لئے 1951ء میں آگے بڑھے۔ آہستہ آہستہ جیسا کہ محترم ڈپٹی سی ایم صاحب نے کہا کہ 1,61,000 ایکڑ بھودان زمین تلنگانہ میں ہے، جس میں حیدرآباد کے اندر بھی آج جو balance land ہے وہ 659 ایکڑ ہے۔ یہ جو بھودان لینڈ تھی اس کو agriculture کے لئے دیا گیا تھا۔ مگر آج ہم 2017 میں ہیں۔ آج ان شہروں میں جو بھودان لینڈ ہے وہ اب تقریباً agricultural land نہیں رہی تو آپ کے پاس جتنی بھی vacant land ہے خصوصاً حیدرآباد کے 659 ایکڑ زمین ہے تو اس کو کوئی اچھے اور noble cause کے لئے استعمال کرنا چاہئے۔ ان زمینات پر دواخانے اور اسکولس بنانا چاہئے۔ اس زمین کو public use کے لئے استعمال کرنا چاہئے۔ آج حکومت تلنگانہ Two Bedroom houses بنانا چاہتی ہے۔ اگر ایسی کوئی زمین ہو تو اس کو Two Bedroom housing کے لئے بھی استعمال کرنا چاہئے۔ کیونکہ بھودان لینڈ ایک اچھے اور noble cause کے لئے دی گئی تھی۔ یہ زمین کوئی دوسروں کو نہ دے کر اچھی طرح سے استعمال کرنا چاہئے۔ ہم ہماری پارٹی کی جانب سے اس بل کی تائید کرتے ہیں اور جو بورڈ بن رہا ہے ہم اس کی تائید کرتے ہیں، اور ہم اچھے cause کے لئے ہمیشہ حکومت کے ساتھ ہیں۔ شکریہ صاحب۔

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )

**శ్రీ జి.కిషన్ రెడ్డి:– అధ్యక్షా,** భూదాన్ యజ్ఞ కార్యక్రమానికి సంబంధించి, ఆచార్య వినోబభావే గారు, ఆ కాలంలో పాదయాత్ర చేసి, ప్రజల్ని చైతన్యం చేసి, ఒక సామాజిక స్పృహతో ఆయన ఈ భూసేకరణను భూస్వాముల వద్ద చేపట్టి, ఆరోజు భూమి లేనటువంటి బడుగు, బలహీన వర్గాలకు, ముఖ్యంగా దళితులకు పంపిణీ చేసే ఒక పవిత్రమైన కార్యక్రమాన్ని చేపట్టారు. భూమి అనేది ఒక వ్యక్తికి, కుటుంబానికి, ఎంత లాభం వస్తుందనేది, ఉపాధి వస్తుందనేది కాదు, ఆ వ్యక్తి కుటుంబ గౌరవానికి సంబంధించినటువంటిది. పోచంపల్లి గ్రామంలోని ప్రజలు స్పందించి, వినోబాబావేగారి దృష్టికి ఆ విషయాన్ని తీసుకువచ్చినప్పుడు, ఆ రోజు రామచంద్రారెడ్డి గారైన భూస్వామి ఇచ్చినటువంటి స్ఫూర్తితో, దానిని ఒక ఉద్యమంగా వినోభాభావే గారు చేపట్టి, దేశ వ్యాప్తంగా భూసేకరణ చేసి పేద ప్రజలకు, భూమి లేని వారికి పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఇది నిజంగా చాలా సంతోషకరమైనటువంటి విషయం.

ప్రభుత్వం కొద్దిగా ఆలోచన చేసి, ఆ రోజు కార్యాలయంపై దాడి చేయడం కానీ, రికార్డ్స్ తీసుకోవడం కానీ, కొంత విచక్షణతో ఉన్నట్లైతే బాగుండేది. ఎందుకంటే, ఎవరో నామినేట్ చేసినటువంటి, ట్రస్టు కాకుండా ప్రభుత్వం ద్వారా ఉంటే మంచిదే, ఇందులో తప్పేమి లేదు. కానీ, ఆ రకంగా ప్రభుత్వం తొందరపాటుతో కాకుండా, ఈ రోజు ఉన్నటువంటి భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన అవసరం ఉంది. గ్రామ సభ జరగడానికి ఆరు నెలల సమయం పడుతుంది, కనుక ఆ సమయంలోపు భూమి తీసుకోవాలనే తొందరపాటు అవసరం లేదు. కనుక ఈ విషయాలను గ్రామ సభలోనే చర్చించి, గ్రామ సభలో భూమి తీసుకుంటామని ఇందులో పొందుపరచారు. ఎక్కువగా దళితుల భూములు చాలా ఉన్నాయి. ఒకవేళ కొంతమంది దళితులు రెండు, మూడు ఎకరాల భూమిని కలిగిన వారు, కరవు కారణంగానో, కూలి పనుల నిమిత్తం వేరే ప్రాంతాలకు వెళ్లిన కారణంగా, అదే విధంగా అక్కడ ఆ భూమిపై ఆధారపడి వ్యవసాయం చేసి బ్రతకలేని కారణంగా, గ్రౌండ్ వాటర్ లేని కారణంగా సాగు చేయలేనటువంటి వారు, హైదరాబాద్‌కి వచ్చి ఉంటారు, అటువంటి భూమిని తీసుకుంటే ఏ విధంగా ఉంటుందనే విషయాలను దయచేసి ఆలోచన చేయాలని కోరుతున్నాను. కనుక ఈ క్లాజు విషయంలో కొంత పునరాలోచన చేయాలని కోరుతున్నాను.

పేద ప్రజలకు ఇప్పటి వరకు ఇచ్చిన భూమిని, కొంతమంది అమ్ముకుని ఉంటారు. కొంతమంది భూమిని అలానే ఉంచుకుని, హైదరాబాద్ ప్రాంతానికి ఉపాధి కోసం వచ్చి వుంటారు. కనుక వారి వద్ద నుండి భూమిని వెనక్కి తీసుకుని, మరొకరికి పంచడం, లేదా ఆ భూమిలో ప్రభుత్వం సాగు చేసుకోవడమో చేయడం వల్ల ఏ రకమైన సమస్యలు వస్తాయనే విషయాలపై ప్రభుత్వం కొంత విచక్షణతో ఆలోచించాలని కోరుతున్నాను. అవసరమనుకుంటే, గ్రామ సభ ద్వారా భూ యజమానిని పిలిపించి, గ్రామ సభలో చర్చించిన తరువాత భూమి తీసుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను. గ్రామ సభకు సమయం పడుతుందని భూమి తీసుకుని, ఆ లోపు తహసీల్దారుతో భూమిని కేటాయించే ప్రతిపాదన ఇందులో పొందుపరిచారు. ఇన్ని సంవత్సరాల నుంచి ఉన్న విషయాన్ని మూడు నుంచి ఆరు నెలల్లో చేయాల్సిన తొందరేమీ లేదు. ఈ విధంగా తొందరపాటుతో పనిని చేసినట్లైతే, అనేక పొరపాట్లు జరిగే అవకాశం ఉంటుంది, కనుక ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

**MR. SPEAKER:-** Now reply by the Hon'ble Deputy Chief Minister (Revenue)

**శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ:-** గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు, సునీత గారు, జాఫర్ హుస్సేన్ గారు, కిషన్ రెడ్డి గారు అందరు సభ్యులు మంచి అభిప్రాయాలను తెలిపినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వాలు పేద వారి కోసం ఆలోచించలేదు. కానీ, మా ముఖ్యమంత్రి గారు కమిటీని ఏర్పాటు చేసిన దానిలో, ఒక వైస్ ఛైర్మన్‌ను నియమించారు, అదే విధంగా ఎంతమంది సభ్యులు ఉండాలన్న విషయంలో అభిప్రాయాన్ని తెలియజేయమన్నారు. ఎందుకంటే, బోర్డ్‌లో ఏమైనా గోల్‌మాల్ చేస్తే కలెక్టర్స్, సెక్రటరీగా మా ప్రభుత్వ అధికారి ఉన్నారు. ఆయన తప్పకుండా అన్ని విషయాలపై ఎంక్వైరీ చేస్తారు.

**10.20 రా.**

اور ہمارے جعفر حسین صاحب کا میں دل کی گہرائیوں سے شکریہ ادا کرتا ہوں کہ انہوں نے پوری تائید کی۔ ہم یہ زمین صرف غریبوں کے لئے استعمال کریں گے۔ ابھی جو 24(d) کی بات کہے ہیں، اگر urban land میں کہیں زمین آرہی ہے تو government purpose کے لئے یا educational purpose کے لئے یا housing purpose کے لئے یا double bedroom کے لئے استعمال کی جاسکتی ہے۔ اس زمین پر کافی لوگ کافی زمانہ سے قبضہ کر چکے ہیں، اسے حاصل کرنا بہت مشکل کام ہے۔ ضرور ریونیو ڈپارٹمنٹ اس کو حاصل کرے گا۔ ایسا نہیں ہے کہ صرف چیرمین ہی کو اختیارات دے گئے، پورے کلکٹرس کو اختیارات رہیں گے۔ کیونکہ چھوٹے اضلاع ہونے سے پہلے سی ایم صاحب نے بھودان زمینات پر تقریباً ایک گھنٹہ discuss کیا۔ یہ بھودان لینڈ گئی تو کدھر گئی؟ ہم کیوں بھودان لینڈ کو چھوڑ رہے ہیں؟ کیونکہ پہلے کی کمیٹی میں ہم کنٹرول نہیں کر سکے۔ اب نئی کمیٹی بنائی جائے گی تو ضرور کنٹرول کریں گے۔ اور ہمارے کشن ریڈی صاحب نے جیسا کہا کہ گرام سبھا میں پہلے بھی گرام سبھا کی میٹنگ ہوتی تھی مگر اگر کسی زمین پر ناجائز قبضہ ہے یا برسوں سے اس پر کوئی کام نہیں کر رہے ہیں تو اسے حاصل کرنے کے لئے گرام سبھا کی میٹنگ میں رکھنا پڑتا تھا اور ریونیو کی جانب سے اسے باضابطہ نوٹس دے کر اس زمین کو حاصل کیا جائے گا۔ گرام سبھا کا مطلب یہ نہیں ہے کہ ریونیو والے فوری زمین لے لیں گے۔ ضرور تحقیقات کرتے ہوئے پہلے گرام سبھا کی میٹنگ میں رکھیں گے۔ اگر آپ بول رہے ہیں تو اس پر ایک بار غور کریں گے۔ اس کے علاوہ ریونیو ڈپارٹمنٹ والے انکوائری کرنے کے بعد جو دوسرے لوگ زمین پر قابض ہیں ان کو نوٹس دے کر تحصیلدار سے حاصل کیا جاسکتا ہے۔ ان دو سالوں میں اگر زراعت نہ کریں تو انہیں فوری نہیں ہٹایا جائے گا کیونکہ جب غریب کو دے رہے ہیں تو ایک سال بارش نہ ہو، دو سال بارش نہ ہو تو زراعت نہیں بھی کر سکتا۔ ہم غریب سے کوئی چیز چھین نہیں رہے ہیں۔ یہ غریب کی مدد کرنے کے لئے بنایا گیا ہے کیونکہ اس سے پہلے ہم مدد کرنے سے قاصر تھے۔ اب چونکہ چھوٹے اضلاع بن چکے ہیں، جہاں دس اضلاع تھے وہاں 31 اضلاع ہو چکے ہیں، کوئی بھی کلکٹر صبح سے شام تک پورا ضلع گھوم سکتا ہے۔ کسی بھی ضلع میں پچاس کلومیٹر سے زیادہ نہیں ہے۔ یہ جتنی بھودان زمین ہے وہ سب غریبوں کے لئے ہے۔ ان غریبوں کو واپس دینے کے لئے کوشش کر رہے ہیں۔ حکومت کا اس میں کوئی فائدہ نہیں ہے۔ ابھی جیسا کہ جعفر حسین صاحب اور ڈاکٹر چنا ریڈی صاحب نے بھی کہا کہ ان کے قریب جو لینڈ ہے جیسا کہ حیدرآباد کی ہے وہ ہمارے residential houses کے لئے، دو بیڈروم کے مکانات کے لئے یا government purpose کے لئے کوئی اسکول کے لئے یا کوئی آفیسوں کے کام آئے تو ہم اسے استعمال کیا جائے گا۔ میں تمام بھائیوں کا شکریہ ادا کرتے ہوئے اپنی بات ختم کرتا ہوں۔

(కొంత మంది కాంగ్రెస్, బిజెపి సభ్యుల నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:–** మీరు అడిగిన విషయానికి క్లారిఫై చేశారు కదా. కిషన్ రెడ్డిగారు బిల్ మూవ్ చేసినతర్వాత .........

جناب جی۔ کشن ریڈی (Janab G.Kishan Reddy): آج جو زمین لیں گے اس کو صرف agriculture غریبوں کو دلتوں کو دینا یا پھر Two bedroom کے لئے دینا، آپ corporate offices and companies کو الاٹ نہیں کرنا۔ آچاریہ ونوبا بھاوے کا جو مقصد ہے وہ corporate offices and companies کو زمین دینے کا مقصد نہیں ہے۔ آچاریہ ونوبا بھاوے نے محنت کرکے جس مقصد کے لئے زمین حاصل کی ہے، یہ اسی مقصد کے لئے دینا چاہئے۔ غریب دلتوں کو دو، دو ایکڑ دے دو جو آپ کی اسکیم ہے، ورنہ two bedroom houses بناؤ۔ مگر اس میں زمین باقی رکھنا چاہئے۔ دوسرے ریونیو منسٹرس آتے، کوئی دوسرا سی ایم آتا، کوئی دوسری پارٹی اقتدار میں آتی تو وہ اس کو تبدیل کردیں گے۔ اسی لئے میرے بولنے کا مطلب یہ ہے کہ

నేను చెప్పాలనుకున్నదేమంటే ఈ భూమి ఖచ్చితంగా దళితుల కోసమే ఇవ్వాలి. లేకపోతే వినోభాబావే ఆత్మ క్షోభిస్తుంది. రెండు బెడ్‌రూమ్ ఇళ్లను కార్పొరేట్ కంపెనీకో, కెటిఆర్‌గారు చాలా మందిని తెస్తున్నారు. అటువంటి వాళ్లకు ఇస్తే ఇబ్బందవుతుంది. ఈ క్లాజును ఖచ్చితంగా పెట్టాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

**డా.చిన్నారెడ్డి:–** అధ్యక్షా, గౌరవ విప్ సునీత గారు, ఆవిడంటే మా అందరికి గౌరవం. చదువుకున్న ఆవిడ, నేను మాట్లాడే మాటలు సభను తప్పుదోవపట్టిస్తున్నాని ఆవిడ అన్నారు. నేను కాదు, ఆవిడే సభను తప్పు దోవ పట్టిస్తున్నారు. రాజేందర్‌రెడ్డిగారిని 2012లో ఛైర్మన్‌గా అపాయింట్ చేశారు. సంవత్సరం తిరగకుండానే ఆఫీసుపైన రాత్రి 8గంటల సమయంలో అటాక్ చేసి తలుపులు పగలగొట్టి, బీరువాలు పగలగొట్టి, రికార్డు ఎత్తుకెళ్లి, మళ్లీ సంవత్సరం తిరగకుండా జి.వో. తీసివేయాలని పదవీచ్యుతుని చేసింది ప్రభుత్వమా కాదా. ఏ కారణం చేత మీరు తీసారు, తప్పు చెబుతోంది ఆవిడ సార్ నేను కాదు.

**మిస్టర్ స్పీకర్:–** చిన్నారెడ్డి గారు చర్చ అమెండ్‌మెంట్‌కు సంబంధించింది. దాని గురించి మాట్లాడండి. మీరు చరిత్రలోకి పోకండి.

**డా.చిన్నారెడ్డి:–** ఆవిడసార్ చరిత్రలోకి పోయింది, నేనుకాదు. అంత స్వీపింగ్ రిమార్క్స్ చేయాల్సిన అవసరం లేదు.

**మిస్టర్ స్పీకర్:–** అమెండ్‌మెంట్ బిల్లుకు సంబంధించిన విషయం గురించి మీరు మాట్లాడండి.

**డా. చిన్నారెడ్డి:–** మేము ఇక్కడికి ఎందుకోసం వచ్చాము సార్. ఏం పని లేక వచ్చామా?

(కొంత మంది కాంగ్రెస్, సభ్యుల నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:–** చిన్నారెడ్డిగారు, ఇంత టైమ్ ఇచ్చిన తర్వాత మీరు మాట్లాడేవన్నీ మాట్లాడిన తర్వాత మేము పని లేకుండా వచ్చామా అని చెప్పి మీరే గరమ్ కావడం అయితే అది మీ సంస్కారానికి సంబంధించిన విషయం.

**డా. చిన్నారెడ్డి:–** సార్, మర్యాదగా ఉన్నంత వరకు ఉంటాము. కానీ, మా మర్యాద, సహనాన్ని పరీక్షించవద్దు. సభా సాంప్రదాయాలను తప్పకుండా పాటిస్తాము.

**శ్రీ టి. హరీష్‌రావు:–** గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు డాక్టరు, బాగా చదువుకున్నారు. పోస్ట్‌గ్రాడ్యూయేట్ అనే పేరు ఉంది. ఒక మహిళా శాసనసభ్యురాలి పట్ల వారు మాట్లాడే పద్ధతి అదేనా? కనీసం మహిళల పట్ల గౌరవం, మర్యాద, చిన్నారెడ్డిగారికి కాంగ్రెస్ పార్టీకి లేదా. మీరు బేషరత్‌గా వారిని పట్టుకొని ఆవిడ అనేటువంటి పదం వాడారో అది మంచి పద్ధతి కాదు. గౌరవ సభ్యురాలిని వారి పేరుతో సంభోదించండి కానీ, మీరు మాట్లాడిన దాన్ని మేము చాలా తీవ్రంగా ఖండిస్తున్నాము. మీరు మాట్లాడిన భాష మీరు మాట్లాడిన తీరు గౌరవ సభ్యురాలిని అవమానపరిచే విధంగా ఉంది. వెంటనే బేషరతుగా మీరు క్షమాపణ చెప్పాలని కోరుతున్నాము. వారు చెప్పినదాంట్లో ఏమి తప్పు లేదు. ప్రభుత్వం ఎంత బాగా సభ నడుపుతుందంటే రాత్రి 10.30 అయ్యింది ఉదయం 10గంటలకు వచ్చాము. పన్నెండున్నర గంటలైనా కూడా మీరు ఎన్ని క్లారిఫికేషన్లు అడిగినా, మీరు ఎంత సేపు మాట్లాడినా ప్రతి ఒక్కరికి అవకాశం ఇస్తూ మీరు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పి ఎంత బాధ్యతాయుతంగా ఈ ప్రభుత్వం సభ నడుపుతుందో ఒకసారి గుర్తు తెచ్చుకోండి. ఇంత బాగా మీకు మైకు ఇచ్చి, ఇన్నిసార్లు టైమ్ ఇచ్చి ఇంత మంది సభ్యులు మాట్లాడినా మీ సభ్యుల సంఖ్యకు మించి సమయం ఇస్తే కూడా కనీసం గౌరవం లేకుండా మాట్లాడుతున్నారు. ఇది పద్ధతి కాదు. ఈ రాష్ట్ర శాసనసభ చరిత్రలో ఏనాడైన అన్ని పద్దుల మీద చర్చలు జరిపిన సందర్భం ఉందా? ఏనాడైన ప్రతిపక్షాలకు ఇంత సమయం ఇచ్చి గౌరవ మంత్రులు సమాధానం చెప్పిన సందర్భం ఎప్పుడైనా ఉందా? ఈ ప్రభుత్వం మా ముఖ్యమంత్రిగారు ఎంత నిజాయితీగా, ఎంత పద్ధతిగా ఈ సభ నడిపే ప్రయత్నం చేస్తున్నాము. ప్రతి అంశం మీద చర్చ జరగాలి. ప్రతి బిల్లు మీద చర్చ జరగాలని ప్రతి పద్దు మీద చర్చ జరగాలని ప్రభుత్వం చాలా బాధ్యతగా సభను నడుపుతుంది. మీరు

మంత్రిగా ఉన్నప్పుడు మేము అక్కడ ఉన్నాము. ఒక్క పద్దు మీద చర్చ జరిగితే వాయిదా వేసుకొని పోవడమే, ఒక్కసారి అటు చూసింది లేదు. మైకు ఇచ్చింది లేదు. క్లారిఫికేషన్ ఇచ్చింది లేదు. మీకు ఇన్ని సార్లు మైకు ఇచ్చినా కూడా మీరు ఈ విధంగా మాట్లాడడం భావ్యం కాదు. ఇది మంచిది కాదు. దయచేసి హుందాగా మీకు క్లారిఫికేషన్ ఉంటే సూటిగా క్లారిఫికేషన్ అడగండి చెబుతారు. సునీత గారిని అన్న వ్యాక్యలను ఉపసంహరించుకోవాలని స్పీకర్‌గారి ద్వారా మిమ్మల్ని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:–** చిన్నారెడ్డిగారు మీరడగదలుచుకున్న క్లారిఫికేషన్ సూటిగా అడగండి. అనవసరంగా లెంథీ చర్చకు పోయి మమ్మల్ని బదలాం చేసే ప్రయత్నం చేయకండి.

**డా. చిన్నారెడ్డి:–** సార్, ఈ అమెండ్‌మెంట్ బిల్లులో చాలా లుసుగులు ఉన్నాయి. ఈ బిల్లును పూర్తిగా అధ్యయనం చేయడానికి సెలక్ట్ కమిటికి పంపించమని నేను కోరుతున్నాను. ఎందుకంటే మీరిష్టం వచ్చినట్లుగా ఇందులో రాసుకున్నారు. అందుకని ఈ బిల్లును సక్రమంగా ఇంకా చదివి దీంట్లో సరైనటువంటి మార్పులు చేర్పులు చేయవల్సినటువంటి అవసరం ఉన్నది. సెలక్ట్ కమిటీకి రెఫర్ చేయండి.

**శ్రీ మహమ్మద్ మహమూద్ అలి:–** గౌరవనీయులు చిన్నారెడ్డిగారు మీరు పెద్దమనిషి, మీకు ఎందుకు ఇంత కోపం వస్తుంది. ఇందులో పెద్ద ఇష్యూ లేదు. ఎందుకు సీరియస్ అవుతున్నారు.

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): اسپیکر صاحب، جیسا کہ ابھی ہمارے کشن ریڈی صاحب نے کہا کہ فیکٹریوں اور کمپنیوں وغیرہ کو یہ زمینات دینے کا سوال ہی پیدا نہیں ہوتا۔ میٹنگ ہونے کے بعد پورا amendment بنا دیں گے ۔Amendment میں rules بنا دیں گے ۔آپ بے فکر رہئے۔ یہ دیکھئے، ہم سب کی رائے لینے کے بعد رولس بنا سکتے ہیں۔ جیسا کہ ابھی ڈاکٹر چنا ریڈی صاحب نے کہا کہ ممبرس کتنے رہنا؟ تو یہ زمین کبھی بھی کسی مالدار کو دینے کا سوال ہی نہیں ہے۔ یہ زمین یا تو SC/ST کے لوگوں کے لئے دو بیڈروم کے مکانات بنا کردیں گے یا اس کے علاوہ سرکاری مقصد کے لئے تھوڑا استعمال کر سکتے ہیں۔

10.30 రా. **శ్రీ కె. జానా రెడ్డి:–** అధ్యక్ష, మంత్రి గారు చెప్పినట్లుగా అమెండ్‌మెంట్ ఇచ్చి....

**శ్రీ టి. హరీష్ రావు:–** అమెండ్‌మెంట్ కాదు అది. గవర్నమెంట్ ఇష్యూ చేసే రూల్స్‌లో దాన్ని పొందుపరుస్తామని మంత్రి గారు చెప్పారు. No amendment. Only rules. While framing the rules we will keep in view.

**శ్రీ కె. జానా రెడ్డి:–** 24 (డి) (ఇ) చట్టం క్రింద కేటాయించిన భూమి పట్టణ ప్రాంత పరిధిలోకి వచ్చినప్పుడు లేదా వ్యవసాయ భూమిగా లేనప్పుడు సదరు భూమి బోర్డులో నిహితమవుతుంది. మరియు బోర్డు అట్టి భూమిని తాను యుక్తమని భావించినట్టి వ్యవసాయేతర ప్రయోజనాలకు ఓర్చునని ఉంది. ఇప్పుడు మంత్రి గారు చెప్పినట్లుగా ఇళ్ల స్థలాలకు, దళితులకు ఆ తరువాత డబుల్ బెడ్ రూమ్, 4 బెడ్ రూమ్ ఇళ్లస్థలాలకు, లేదా ఎమ్.ఐ.ఎమ్. సభ్యుడు కోరినట్లుగా హాస్పిటల్స్‌కు, స్కూళ్లకు, ఇవన్నీ ప్రజా ప్రయోజనం కోసమే కదా. ప్రైవేట్ కంపెనీలకు, ఫ్యాక్టరీలకు వీటిని ఇవ్వము అనే విధంగా మీరు ఇప్పుడు అమెండ్‌మెంట్‌ను తీసుకువస్తారా? లేకుంటే సెలక్టు కమిటీకి పంపిస్తారా?

SRI MOHAMMED MAHAMOOD ALI: Mr. Speaker, Sir,

(Interruptions)

**SRI T. HARISH RAO:-** Sir, as Minister for Legislative Affairs I can clarify anything. Sir, there are Andhra Pradesh Bhoodan Gramdan Act and Rules and Regulations Book. In that Para No. 14 reads like this: "The Board may, refer after taking into consideration the wishes of the donor as far as possible, grant any land which is vested with a poor person who is able to cultivate the land." పేరా నెం.14 ప్రకారం పేదవారికి ఇవ్వాలని ఉంది. ఇందులో మేము ఎలాంటి అమెండ్‌మెంట్ తీసుకు రావడం లేదు. ఉన్నది ఉన్నట్టుగా దీంట్లో కంటిన్యూ అవుతుంది. మీరు ఇప్పుడు అమెండ్‌మెంట్ గురించి మాట్లాడారు. స్పీకర్ గారు ఉదయమే చెప్పారు. ఏమైనా ఉంటే మోషన్స్ మూవ్ చేయండి. అమెండ్‌మెంట్ ఉంటే ప్రతిపాదించమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తరపున మధ్యాహ్నం రెండు గంటల వరకు సమయం ఇచ్చినా మీరు ఎలాంటి అమెండ్‌మెంట్‌ను ప్రతిపాదించ లేదు. కాంగ్రెస్ పార్టీ తరపున మీరు అమెండ్‌మెంట్ ఇవ్వలేదు. భూమి అన్యాక్రాంతం కాకుండా, కాపాడడం కోసం ప్రభుత్వం చేసే ప్రయత్నం అని మీరు దయచేసి ఆలోచించాలి. 2008వ సంవత్సరంలో రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం ఉన్నప్పుడు "అఖిల భారత రచనా మార్క్ సమాజ్ గాంధీ ఆశ్రమ్, కింగ్స్ వే దిల్లీ" పేరు మీద ఒక జి.ఓ. ఇచ్చారు. ఆ తరువాత 2012లో కిరణ్ కుమార్ రెడ్డి గారు వచ్చిన తరువాత "వీణాబేన్ ప్రెసిడెంట్ మహిళా చేతనా కేంద్ర న్యూ దిలీ" అనే పేరు మీద జి.ఓ. తీసుకు వచ్చారు. మొదలు ఒక ఆర్గనైజేషన్ ఉంది. తరువాత మళ్లీ మీరు ఒక ఆర్గనైజేషన్ తీసుకు వచ్చారు. దీని మీద రాష్ట్ర ప్రభుత్వం వీటికి సంబంధించిన సర్వ సేవా సంఘ్ వారిని

క్లారిఫికేషన్ అడిగింది. వారు వీణాబేన్ గారిని ప్రశ్నిస్తూ, మిమ్మల్ని నామినేట్ చేశారా? ఏమిటి అని అడుగుతూ ఒక లెటర్ వ్రాసారు. దానికి సమాధానంగా వీణాబేన్ గారి సంతకంతో వచ్చిన లెటర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇచ్చిన క్లారిఫికేషన్‌లో వారు ఒక మాట ఏమన్నారంటే, "On 1.12.2013 I sent a registered letter with acknowledgement due to the Principal Secretary to the Government of Andhra Pradesh in which I have clarified that I was never a nominee of the late Sri Acharya Vinoba Bhaveji and I have not acted or signed any document as nominee anywhere in my life." ఇలా రకరకాలుగా మేము నామినీ అంటే మేము నామినీ అని ఫోర్జరీ డాక్యుమెంట్లు వచ్చి మన భూములు అన్నీ కూడా వినోబా భావే గారి ఆశయాలకు విరుద్ధంగా అన్యాక్రాంతమవకుండా కాపాడడం కోసం ప్రభుత్వం ఒక చిత్తశుద్ధితో ఈ అమెండ్‌మెంట్‌ను, ఈ బిల్లును తీసుకు రావడం జరిగింది. గతంలో ఏమి జరిగిందో చరిత్రలోకి వెళ్లి చెప్పాలంటే మేము చెప్పొచ్చు. నేను ఆ విషయాలకు వెళ్లను. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు పేదల కోసం పూర్తి స్ఫూర్తితో దీన్ని అమలు చేస్తామని చాలా స్పష్టంగా చెప్పారు. మీరు కూడా అమెండ్‌మెంట్‌ను రెండు గంటల్లోపు ఇవ్వాల్సి ఉన్నా ఇవ్వలేదు. అనవసరంగా ఈ విషయంలో లేని అంశాన్ని తీసుకు రాకుండా దీన్ని కాపాడడం కోసం సహృదయంతో ముందుకు వచ్చి దీన్ని పాస్ చేయాలని కోరుతున్నాను.

MR. SPEAKER: The question is:

"That the Telangana Bhoodan and Gramdan (Amendment) Bill, 2017 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES**

MR. SPEAKER: The question is:

"That Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

SRI MOHAMMED MAHAMOOD ALI: Sir, I beg to move:

"That the Telangana Bhoodan and Gramdan (Amendment) Bill, 2017 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Bhoodan and Gramdan (Amendment) Bill, 2017 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

(At this stage, some Hon'ble Members belonging to Congress Party rose in their seats and began requesting the Chair to give them opportunity.)

MR. SPEAKER: The House is adjourned to meet again at 10.00 A.M tomorrow.

(The House then adjourned at 10.36 P.M to meet again at 10.00 A.M on Friday, the 24th March, 2017.)

*****